శ్రీమద్రామాయణ

కల్పవృక్షము

అయోధ్యాకాండము

విశ్వనాథ సత్యనారాయణ

ప్రథమ ముద్రణము : ప్రతులు ౧౦౦౦
వెల రు ౫-౦-౦

K. 7 A.
రసతరంగిణీ ముద్రాక్షరశాల,
బెజవాడ

అయోధ్యాకాండము

అభిషేకఖండము

శ్రీపరిణతత్రిచతుర్లో
కీపుణ్యాకార! బహుమఖిస్వాకారా!
గ్లౌవాండుజటాభారా!
ఔపనిషదసంవిదనితరాత్మాకారా!

గీ. అంత ముక్తనేల యవనిపాలుఁడు చంద్ర
మౌళి నృపతి వినిన లీలఁగాను
విశ్వనాథ! నీకు వినిపించెద నయోధ్య
విశ్వనాథవంశవిధుఁడ నేను

గీ. గోళకాంతిచ్ఛటల్ పెఱగోళములకుఁ
బయనముం జేయ నబ్దముల్ పట్టునట్లు
రాచదేవిడీలందు వార్తలును జేరఁ
బ్రభువు ప్రభువును మధ్య నబ్దములు పట్టు

ఉ. రామున కాత్మలో నొక విరాగము కల్గినమాట యా విరా
గామితతీవ్రతల్ చెడి తనంతన శాంతివహించు పిమ్మటన్
దా ముదిజేనికిన్ దశరథక్షితిజాని కెఱుంగ నయ్యెఁ బోఁ
బ్రామిన భీతియున్ దరతరై మనుజేశుఁడు దందశించుచున్

గీ. బ్రహ్మచారి సుతుండు విరాగియైన
జనకుఁ డూహించు సుతు గృహస్థునిఁ బొనర్పఁ
దా గృహస్థుండె సుతుఁడు విరాగియైనఁ
దండ్రి వ్యవహార మతనిని దాల్పఁ జేయు

క అని లోకతంత్ర మెంచుచు
ననఘమతిని యావరాజ్యమందున నభిషి
క్తునిఁ జేయ రామచంద్రుని
మనమున స్ఫురియించినంత మానవపతియున్

గీ. తాదృశోత్సవములకు సుతద్వయంబు
భరతశత్రుఘ్నులను బిల్వఁబంప లేదు
నొకరితోఁ జెప్ప లే దెంత చకితుఁడయ్యె
నంత తొందరపడుచు ధరాధినేత

వ ఆ సమయంబున నన్యంబైన రాజకార్యాగతులయిన కోసల నీవృత సర్వనగరస్థ రాజకార్యదక్షులును సాకేతంబున నునికిం బ్రధానసామంత నృపులును వారును మంత్రిపురోహితులును గూడిన మహాపరిషత్తునఁ దత్పరిషత్కార్యనిర్వహణానంతరంబున

గీ క్ష్మావిభుఁడు సింహాశీర్షపైఁ గదలకున్న
సభ యవిజ్ఞాతహేతువై సంభ్రమించె
నుదుటిపై రెండు మూఁడైన ముదుక చెమట
ముత్తెములు తోఁచ నిట్లనె భూమినేత

మ. తనకున్ గుండలహేమనూతనహరిద్రాకాంతి కర్ణాంత కే
శనిశీథోగ్రవమజ్జరాసితవిశేషాక్రాంతి డీల్వోయెడున్
తనకున్ షష్టిసహస్రవర్షధరణీతాత్పర్యచింతాచిరం
తనరేఖన్ బతయాళుతాలుచలితత్వక్పర్యయం బేఁచెడున్

గీ. భూమిభారంబు రాముని బుజములందుఁ
జేర్చి విశ్రాంతిఁ బొంద వాంఛింతు నేను
రాముఁడు సుబాహుతాటకాప్రాణహర్త
రాముఁడు వశిష్ఠపదసమారాధకుండు.

మ. అనయంబున్ బిశితాశి యింద్రియవశుండై రాజు బంగారు నే
లను నాగేళ్లఁ ద్వచంబు గాక గునపాలన్ గీకసంబంటఁ ద్రు
వ్వును నాథూర్తిముఁ డుత్తేంద్రియుఁడగు రాముం డీ ధరాభాగ మా
తని బాహాయుగమధ్యసీమ నభినీతంబైన మన్నింపదే? ౧౨

గీ. ధాత్రిజనపర్యధిష్ఠితధర్మనావ
గడప రామచంద్రుండు చుక్కానిబిగువు
ఆ మహాధర్మనౌకాగ్రమందు మూఁడు
జగములైనను చుక్కాని బిగువు చెడదు

చ. అతనికి యౌవరాజ్యపద మానిచి యొడ్డిగిలంగ నెంతు స
మ్మతియగునో కొ మీకును సమంజసమై కనిపించు నాకు నా
మతిహితముల్ తలంపకుఁడు మధ్యులు మీరలు క్లిశ్యమానప
ద్ధతియగు నర్థమందుఁ జనితవ్యము మధ్యులవాక్య మెంతయున్

మ. అనినంతన్ సభలో పలన్ గదలికై యంతంత వాచాలతా
ఘనమై దుందుభిమేఘనిస్వనములై క్ష్మాభృత్సభాసౌధము
క్కని మేషంబున లేచిపోవు నటులన్ గన్పించి క్షీరాబ్ధి పొం
గిన చాయన్ దగె సర్వపారిషదదృక్కేళీప్రమోదాప్తితన్

గీ సభను గల పెద్ద లందఱు సంప్రతించి
వృద్ధబ్రాహ్మణక్షత్రియవీరు లొక్క
కొంతమంది ధరాపతి చెంతఁ జేరి
సుప్రసన్నాననములతో శోభ తేరి

శా నీ మాటాడినసన్వనుల్ తరఁగలై నీరేజబంధ్వంశమా
లామార్గంబులు వ్రక్కలించినవి మాలాబద్ధనానందబా
ష్పామందచ్ఛటఁ గందళించినవి సర్వాప్తదృక్శ్రేణులున్
రాముం డింతకు మున్నె కావలయు మా రాజన్న భావంబునన్

క. వేలాదియేండ్లు లో భూ
పాలా! పాలించి మిన్నులబడలితి వేలా?
హేలామాధవు రాఘవు
బాలార్కప్రతిముఁ జేయు బాలనృపాలున్

ఉ. అనిన దశరథుండు నిభృతవదనుండై సూచ్యగ్రంబులైన చూపులతో
క నె నన్నాననని యందుకో
కానీ రాముండు మీకుఁ గడుఁ గూర్చునొ? వాఁ
డైన నృపభావయోగ్య
స్థానం బగునంచు మీరు చర్చించితిరో?

వ. అనిన బ్రాహ్మణు లిట్లనిరి

గీ. వనము కాదయ్య కాదు మాలాశతాంగ!
వనమునుం గాదు దృష్టి హేలాకురంగ!
మా యనిన యెల్లమాటలు మా యెడంద
లాఁచికొన్నవి యరితమి స్రాపతంగ!

గీ. ఇతర దుష్టారినృపులపై నెత్తిపోయి
యనుజునును దా నయోధ్యకు నరుగుదెంచి
రామచంద్రుండు ప్రేమతో జేసుమరయుఁ
బేరుపేరున మఱి పిల్లపిల్ల వరుస

శా. నానావేదశిఖారహస్యమయనిష్ణాతుండు శ్రీరాముఁడౌ
నానాస్వాదుసుధావచస్సమయనిష్ణాతుండు శ్రీరాముఁడౌఁ
తానై రాముఁ డజాంబరీషరఘుమాంధాత్రాదిరాజన్యతే
జోనిర్ణీతనృపాలభావమతిసంశుద్ధుం డవిద్ధాత్ముఁడున్

వ. అనిన క్షత్రియు లిట్లనిరి

మ. చదురేదన్ దితిజార్తి నొడ్డగెడవై చన్నన్ సురశ్రీ, పదం
బొద్దుగన్ దానొకఁడే సపాటముగఁ జేయున్ రామచంద్రుండు పా
యదు శ్రీరామునినేత్రయుగ్మమున ధైర్యశ్రీమహారేఖా పా
యదు శ్రీరాముని బాహుయుగ్మమున శౌర్యశ్రీమహారేఖయున్

ఉ. చివ్వకునెత్తి జోదెవఁడు చేద్వాడఁ డీసునఁ గాలుదువ్వి తా
నెవ్వఁడొ కాని గాధికొడు కిచ్చిన యంపలువెల్లి మున్గఁ డా
మవ్వపుఁ జేతిలావరికుమారుఁడు రాముఁడు నీతిబుద్ధికిన్
నివ్వరిముల్లు తా నమలినీకృతిఁ దార్చెడు యౌవరాజ్యమున్

వ. అంతఁ గోశాగారనిర్వాహకు లయిన వైశ్యోత్తము లిట్లనిరి

గీ. నేలనీటిమార్గంబుల నేలునట్టి
బహుళవాణిజ్యబహుసభాపతులు సఖులు
రామచంద్రున కతఁడు వార్తానయార్థ
శాస్త్రధిషణాపయోరాశిచంద్రరేఖ

ఉ. చిట్టిరఘూద్వహుండు దయచేసిన చిక్కని యొక్కమాట తా
కట్టఁగ నీమహాఖిలజగద్వణిజుల్ తమ హేమరత్నముల్
బుట్టలఁదట్టలన్ గొలిచిపోయుమరే వెనుదీయకుండఁగా
గుట్టలుగాఁగ రాఘవుఁడు కూరిమి తేఁడగునంచుఁ బట్టదే?

వ. అనిన రాజమహోద్యోగులై నయఃపాండిత్యవృద్ధులైన యుత్తమ
శూద్రు లిట్లనిరి

గీ. అలుగఁ డలుగునేమొ యతఁడె యాత్మనెఱుంగు
నుఱుమఁ డుఱుమునేమొ యెఱుఁగు నతఁడె
యతనిమాట మోము నమితప్రసన్నముల్
రాజు రాముఁడైన రాజు రాజు

మ. పదిరెండేండ్లగునాఁటి బాణ మసురీప్రాణంబు ఘోరాంబుగాఁ
జదియన్ దూసెనఁటే మహానటమహాచాపం బరూపంబుగాఁ
జదురుల్ చూపెనఁటే త్రిలోకపదవీసామ్రాజ్య మర్పించున
ట్టిదికా నీయొక కోసలంబులకు తేఁడే యింతయూహించుటో!

వ. అనినంతఁ బట్టరాని యాహాద్ధాహాజయరావంబులనసుమ సుయ.
జ్ఞుండు లేచి

మ. కడఁకన్ రాజయి తాను గోసలపుఁ జెక్కన్, చాఁచినన్ జాలదే
గుడుసైగుప్పిలి పెచ్చువిల్లుడుము డక్కుంగాకముల్లోక మా
వడిఁకాఁ డేమియొనర్చు నాతని ప్రభావం బెందు సాకేతమున్
వీడి యూరీకృతదోఃపరాక్రమరసావిర్భాతి యేపారునో!

మ. జన్నంబుల్ పొనరించునో గుణమణిస్థానంబు కానోపునో
మిన్నుల్ ముట్టిన బ్రహ్మవేత్తయగునో మేలెంచి పాలించునో
యన్నన్ సర్వము సిద్ధ మాతని దెసన్ బ్రారంభముల్ దోఃప్రభా
సన్నక్లిష్టము లన్యదుర్లభములన్ సాధింపనే కావలెన్

వ. అనిన నెల్లరు సెబా సని రంత

ఉ. భూపతి కంటికోసలను బొల్చిన చిన్నరి మోదబాష్పబిం
దూపరిదృశ్యమానకలితోజ్జ్వలరత్నమణిప్రదీపికా

శ్రీ, పరిదీప్తమై వెలువరించెను భూపతిగుండెలోని ర
త్నాపణవద్ధగద్ధగితమైన మహోత్సవకాంతి యెల్లయుఁ

గీ. పారిషదహృత్సరోరాశి పరమశయ్యా
సుఖశయానునకును మధుసూదనునకు
ద్రుతకృతాంజలిఁ నోశమాత్రుండు రాజు
నుడిగిపోయెఁ బ్రత్యర్చనశక్తి లేక

గీ. జయనినాదఘోష చనుచున్న సభతోడ
దూరవీధియందుఁ దోఁచుదాఁక
వ్రాలి మఱల మాట రాలేదు పులకిత
ప్రమదవివశుఁడైన రాజు నోట

వ. అంత శ్రీవశిష్ఠులు తత్తదధికార్యావలోకనంబుగా నిట్లనిరి రేపాడి రామయ్యకు యౌవరాజ్యంపుఁబున్నెంపు నీరాడియుత్సవంబుగావున సువర్ణరత్నబల్యౌషధులు శుక్లమాల్యాలాజమధుసర్పిస్సులు, పట్టుసీరలు, రథసర్వాయుధచతురంగబలంబులు కట్ట్రాయితరంబు సేయుఁడు, పల్లనిగుర్తులుగల యేనుఁగు, తెల్లని చమరితోఁకయు, వెల్లని పడగయుఁ జల్లని గొడుగును నెఱ్ఱగా నెఱుఁగు తెచ్చిన వంద బంగారు కుండలును బైడికొమ్ముల యెద్దును సనఖదంష్ట్రావాలంబైన పులితోలును నగ్నిగృహంబున రేపాడి సమకూర్పఁజను

గీ. కపురఁపు ద్రుమ్ముగ్గు మంచిగందఁపుఁగలాపి
ప్రసవమాలాతతోరణప్రచయములును
వాసనావధు లగురుధూపములు నింట
నింట ముంగిట ముంగిట నెసఁగవలయు

శా. సర్వబ్రాహ్మణయాయజూకపరిషత్సంతర్పణప్రక్రియా
సర్వాన్నాదికపాకయత్నఫణితుల్ శాసింప నంతఃపురం
బుర్వీశుండు సుమంత్రుతోఁ జని సుమంత్రోహోత్తదృక్పక్ష్మలాం
తార్వాచీనకళానుమానకలితస్వాకూతి నీ రీతిగన్

చ. పొలుపునఁ బల్కెఁ దమ్మిపువుచుట్టపువంగసపింటిదివ్వియన్
బిలుచుచునుంటి నంచుఁ జని వెంబడిఁ దెమ్ము ప్రజాప్రియంబు నేఁ

దెలిపెద నీవ కొంచు నరుదెమ్ము సుఖాసుఖసర్వవైఖరిన్
జలజహితాన్వయంబునకు సాక్షివి నీవకదా యుగాదిగన్

క ఒక తెలియ్యని కనుబొమకద
లికతోఁడ సుమంత్రుఁడున్ ఁలించెను బిత్రా
జ్ఞకు వచ్చె రాముఁడును సూ
ర్యకరాహూతికిని వార్షకాభ్రముఁబోలెన్

సీ. మరకత వైదూర్య మాణిక్య నీలచ్ఛ
ఁగాప్తిచే బర్హిబర్హాభమూను
సహజ నిశ్చల మనస్సంచారధీర తా
ప్రతిభచే శ్రీగజరాజగమను
స్వాంతస్సలీనబ్రహ్మజ్ఞానకీర్తిచే
నిశ్చలసౌదామనీదృశాకను
మందవీచీపరిస్పందానిలాధ్వరం
జన బలాకాగరుత్సదృశచేలు

వర్షలక్ష్మీసమాసన్నవక్షుఁడైన
ప్రౌఢపర్జన్యదేవుఁ డభ్రంబు వదలి
నడచి వచ్చెడు చందాన నయనసర్వ
మోదమును గాంచెఁ బతి మేడమీఁది నుండి

గీ. శ్రీఘమ రథావతరణంబు చేసి సాంజ
లియు సుమంత్రుండు నొత్తిగిలి మునురాఁగ
మేడనెక్కి రాముఁడు ప్రణమిల్లుదాఁక
పుత్త్రుఁగాంచిన తొలిసొక్కు పోదు పతికి

సీ. చిటికెనవ్రేలితో శివుని విల్విఱిచిన
ఘోరబాహుని నెత్తికోను నగునె
ఘనుభూతదనుజమర్దనకాలవికటత్వ
మీతని బుగ్గ ముద్దిడఁగ నగునె
కోసలరాజ్య సింహాసనాధ్యాసన తి
ర్కితుఁ దొడ నితని నెక్కింప నగునె ౪౭

తన కాలిచెప్పు రాముని కాల సరిపోవు
వయసులోఁ గౌఁగిలింపంగఁ దగునె
రామచంద్రుని వయసు కారణముగాఁగ
నవనిపతి పొంగులగు ప్రేమ వ్యర్థమైన
నతఁడు పూనిన యంజలి నంజలించి
యతని యంజలిలో ముద్దులాడె నృపతి

వ. అంత నాసీనుఁడై తండ్రిచెంక సాకూతమ్ముగఁ గాంచు రామచం
ద్రునితో సుమంత్రుండు, 'ఆర్య' ప్రకృతిజనంబులు మిమ్ము యౌవ
రాజ్యమం దభిలషించి'రని వచియింపఁగా దశరథుం డిట్లనియె

క. భయసహితుఁ డగును భూపతి
నయేతర ప్రకటవర్తనమునఁ జటిలు మృ
ణ్మయపాత్ర కాల్పుతగ్గిన
నయశాస్త్రము గీసినట్లు నడువఁగవలయున్

గీ. గ్రామ్య పశువులఁ బొలిమేరఁ గాచి చంపు
పులుల మందిడి యాటవికులు వధించు
నట్లులు ప్రజాపకారపర్యాప్తుఁడైన
క్షితిపతికి బిట్టుసిలుఁగు తెచ్చెదరు ప్రజలు

గీ. క్షితిపతియు మహోవ్యసని పుచ్చి నుసి రాలు
దూల మట్టులు తొలుత మంత్రులును నిలువఁ
బెట్టినను బోటిగా నిల్చి తుట్టతుదకుఁ
గుప్పకూలంగఁ జను నింటికప్పువోలె

గీ. పాళముగఁ బాకమారిన పాత్రవోలెఁ
గహనసంచారియైన వ్యాఘ్రంబువోలె
జేవ తఱుగని దూలంబు రేవ నీవు
నయపరాక్రమస్థైర్యరత్నాకరమవు

వ. పట్టమహిషి కౌసల్యాగర్భమవు నీవు యౌవరాజ్యపదవీయోగ్యుఁడ
నైతి వన

ఉ. తా నిటువంటిమాట వసుధాపతినోట వినిర్గమించు వే
ళానిరతప్రతీక్ష యెద లాగిన రాముని మిత్రముల్ ప్రమో
దానిలధూతులైనటుల నంతనఁ గోసలరాజపుత్రికా
శ్రీనిలయంబునం జని వచించి రచించి రనంత శోభలన్

శా. కౌసల్యాగృహసీమలందున నలంకారంబు లానందరే
ఖాసంపాదితహాస్యలాస్యరచనాకాంతాకృతిప్రస్ఫుర
ద్దాసీదాసజనంబులున్ బహుళగోదానాదికస్వీకృతి
వ్యాసక్తద్విజమంత్రవర్ణనినదప్రారంభముల్ సెల్లెడిన్

క. రాముఁడు తండ్రిని వీడ్కొని
శ్రీమంతములౌ స్వగేహసీమలఁ జేరన్
రాముని పోయినత్రోవ జ
నామోఘాశీర్జయజయనాదము లేచెన్

ఆ. భూమిపతియు రేపు పుష్యయోగంబునఁ
గొడుకు సింహపీఠిఁ గూరుచుండు
నని వినిశ్చయించి యాత్మఁ దేలికపడె
బరువుతీరినట్లు ప్రశ్వసించి

వ. అంత గ్రాజ్ఞాంతర్గృహంబు సేరి పునఃపునారామదర్శనాకాంక్షియై
రాముని మఱలఁ గొనిరమ్మని పరిచారకుం బంచిన

శా. శంకించెన్ మది రాముఁడున్ గడియయున్ జన్నెంచి కాలేదు పో
యింకన్ వెంటనె యేల రమ్మనియె భూమీశుండునా, లెంక, మీ
నాంకాకారుని నిన్నుఁ జూచుటకె దేవా! యన్న మీమాంసలన్
సుంకుల్ తేరిన రాఘవుండు పదమంచున్ వెంటనే పోవఁగన్

ఉ. లేచి తనూభవున్ గవుఁగిలించి నృపాలకుఁ డిన్నినాళ్లుగా
వేచిన రాజ్యలక్ష్మి యొదవెన్ నినుఁ బొందుట రేపు పుష్యయో
గోచితపుణ్యలగ్నమున నొందుము నేఁ డుపవాస ముండి ని
ష్ఠాచతురత్వ మేర్పడఁ గడంగు హృషీకములన్ నియంతవై

వ. నీవు యజ్ఞమవు నీవు బ్రహ్మమవు నీవు తపస్సు వనఁ దండ్రియొక్క

సంప్రత్తికకర్మాభిముఖమైన మనస్సుంగాంచి రామచంద్రుండు క్షళవళంపడిన దశరథుండు

గీ. నీ వయసుకల్మి నేను నిందింతునో యి
నేఁడు నిన్నెత్తికొంచు ముద్దాడలేక
నీవయసుకల్మి నేను నందింతు నేఁడు
నీవు కోసలరాజ్యమ్ము నిర్వహింప

శా. నేనుం జేసితి జన్నముల్ ధరణిఁ బండింపించితిన్ ధర్మముల్
నేనుం జేసితి సత్క్రియాతతి సురానీకంబు కార్యంబులున్
నేనుం దాల్చితి బిట్టుగా నటితిఁ దండ్రీ! యో యికాకుత్స్థ! కా
గా నేఁ డీ తల తెల్లనైనది శరత్కాశప్రతీకాశమై

ఉ. ఊరుపు తీసికో నను వొప్పని యీ ధరణీభరంబు నీ
సారభుజాస్థలంబునఁ బ్రసన్నతఁ దాల్పుము శ్రావణాంబుద
శ్రీరుచిరాకృతిన్ సవదరింపుము చల్లనివాన శౌర్యరే
ఖారయనిర్జితాసురనికాయ! ప్రశాంతధరిత్రి నేలవే!

చ. తులితశమాన్వితుండు భరతుండును దా నల మేనమామ లిం
ట్లలఁ జనె తేపుదాఁటెనఁ గదున్ శుభలగ్నము లే దరిష్టముల్
బలముగఁ జెప్పుచుండిరని వత్సరమంతయు రాజసంతుయ్యం
బులు మొదలిడ్డె శీఘ్రముగఁ బూనుము రాజ్యము మాటు చెప్పకన్

ఆ. చిట్టితల్లితోడ సీతమ్మతోడ నీ
వాచరింపు తీవ్రమైన వ్రతము
ముగురుతల్లులకును మ్రొక్కి యాశీర్వాద
ములను బొందు మయ్య ముద్దుతండ్రి!

చ. కలితమహత్త్వమా బామిషేకంబు శిరస్సున వెల్లివీవనల్
నలపల దాపలన్ నృపతిభావము మోహనమూర్తి తాల్చిన
ట్లు లలితుఁ జూచి నిన్ గనులలో నమృతంబులు పోసికొందురా
తెలతెలవారినన్ బుషులదీవన లన్నియు సార్థకంబుగా

వ. పోయి నిష్ఠాపరుండవు కమ్మని పంచిన రాముండు కౌసల్యాగృహాం బులు సేరి ఉ

శా. తల్లిన్ బ్రక్కల నిల్చి లక్ష్మణసుమిత్రాజానకుల్ భక్తిదీ
వ్యల్లీలాకృతులై మనోజ్ఞపరిచర్యాతంద్రులై యొప్పఁగన్
దల్లిన్ రంగనివాసిపాదజలజాతధ్యానసంలగ్నదృ
గ్వల్లిన్ విఘ్నసమూహపాటనమతిన్ గండ్లారఁగాఁ గాంచుచున్

క. అమ్మా! యనుటయు సాష్టాం
గమ్ముగఁ బ్రణమిల్లుటయును కౌసల్య దృగ
ద్వమ్ముల రంగనివాసియుఁ
గ్రమ్మిన కొడుకు కొక్కరొకరుగాఁ గననగుటన్

గీ. యాగపద్యసమాచారమైన నామె
నిష్ఠ నిలిచెనో చెదరెనో నేరదయ్యె
రాముఁ డభినవజలధరశ్యాముఁ డెదుర
స్వామి నిల్చినయట్లు సాక్షాత్కరించె

శా. అమ్మా! నాకును రేపు భూమిపతి తానై యౌవరాజ్యాభిషే
కమ్మంచాడెను నెల్లయున్ బ్రకృతివర్గంబున్ దదంగీకృతిన్
సమ్మోదంబును జూపె జానకియు నిష్ఠాదీప్తి మానవ్రతా
ద్యమ్మున్ సద్వ్రతపాళి నెలవలె నీవై యామెఁ జేయింపుమా!

మ. అనినన్ గోసలరాజకన్య దరహాసాందోళితాకారయై
చనఁగా మైథిలి యామెవంకఁ దిలకించన్ రాముఁ డానందల
జ్జను బొందెన్ దను గాంచ సీత, మఱి లజ్జానందమున్ బొందెఁ ద
న్ననఁగా రాముఁడు సీత, తల్లులకుఁ జిరునవ్వుల్ విసాళింపఁగన్

ఆ. అత్తగారి చీరయంచును బూని ల
జ్జానతాస్యయైన జనకదుహితఁ
జేరఁదీసి రాణి చిన్నారికొడుకుతో
నోయి రామ! యోయియోయి బిడ్డ!

చ. ఇఱువదినాలుగేండ్లుగ నిదెప్పుడిచెప్పుడటంచుఁ గన్నులం
దెఱచి ప్రతీక్ష చేయుదుగదే జగదేకధనుష్కళానిధీ!
విఱిచిన వెండికొండదొరవింటెని నింటెనిగాని చూడలే
దఱితనహింస ధాత్రిఁ గనులారగఁ జూతునురా కుమారకా! ౭౫

చ. ఎడపఁగరాద యూర్మిళకు సీతని నిన్నునుండి వీఁడు నీ
కుడిబుజమైన లక్ష్మణునకుఁ జెలి సీతలపాగసీడకై
విడుగవరానిదా గొడుగుబత్తముగా ధర యేలికొండు ద
వ్వుడికిన మేము నీదు గొడుగూనిన చల్లదనానఁ దేరఁగన్

క. అన రాముఁడు లక్ష్మణుఁ జే
కొని కౌఁగిలిగాఁగ నెదురుకొని 'లచ్చీ' రా
జని రాముఁడైన యెడ రా
జని లక్ష్మణుఁడేలకాఁడురా యని యొత్తెన్

వ. అమ్మఱునాఁడు దశరథార్థితుఁడై వశిష్ఠముని లోపలిహజారమ్ము
దాఁక రథమ్ముపై వచ్చి రామునిచే స్వాయమ్ముగా నవతరింపించికొని
యుపవాసాదివ్రతమ్ముపదేశించి చనినంత

ఉ. శ్రీరఘురామచంద్రు గృహసీమ సుయజ్ఞుఁడు నాది మిత్రబృం
దారభమాణహాస్యమధురాలపనంబులు నాగతోత్సవా
ధారభమాణనూత్నమృదుయత్నములున్ గలనాదగీతికా
వారము వారవారము రువారపు నవ్వులతోఁ జెలంగఁగన్

సీ. ఒక్కరొక్కరుగ రాజోద్యోగు లరుదెంచి
రమణీయనూత్నగౌరవము నెఱప
నాత్మీయులౌ సఖు లభిమతాభరణముల్
రామచంద్రున కిష్టరచన సేయఁ
దీయకుండఁగ నొక్కటేయైన వార్తలు
పితృమాతృగేహసంతతులు పంప
మరియాదలను సహామహామికాకృతములఁ
బరిచారికలు ప్రియంపడి మెలంగ

నానిశాత్యయంబు నాదినాత్యయమును
మోదరేఖ కలనినాదరేఖ
యగురుఖండచందనామోదరేఖయు
గృహములందు నేకరేఖ యయ్యె

సీ. ఎప్పుడు తెలవారునే యంచు నంతతోఁ
దరపడలేదు సుందరులు మున్ను
అంత కంటె చెప్పమూయక పోవుటను గాద
లేకపోవుట చూడలేదు మున్ను
అంత జే జాము జామై నిమేషము నిమే
షమ్మైన యొరయిక చనదు మున్ను
అంత యుత్సవరేఖదగు రాత్రికాలఝ
రీదారణము పుట్టలేదు మున్ను
ఆ మహోనిశఁ గల నినాదాభిరామ
మైన సాకేతపురముఁ రాజ్యరమ కళి ని
నాదమధురసంకేతవనాంతరమ్య
వీధి వోలెఁ బ్రతీక్షాబ్ధివేల యయ్యె

వ. అంత నుపవాసి రాముండు ప్రాణాయామ మ్మానిన త్రియామ శేష రాత్రంబున

క. కాలమయమైన ప్రాణం
బాలో బ్రహ్మమయమైన ప్రాణము తానై
కాలము బ్రహ్మము దివిష
జ్జాలోపరిదృష్టి రామచంద్రుని మెదలో

ఉ. దేవతలై రమామదవతీవ్రతతీమధుకృత్కుమారకా!
దైవతలోక కార్యచరితవ్రత! నిత్యదశావతారధా
రావిదితాఖిలోత్తమపురాణకథాకమనీయమూర్తి! దే
వావలికంటకాపనయనా! యని పిల్చినయట్లు తోఁచినన్

ఉ. ఆరని యచ్చమైన తెలివై చని, లోన వివర్తమానుఁడై
శ్రీరఘురామమూర్తి తనచేతముఁనందునఁ దన్ త్రివిక్రమా
కారునిగా రచించి సురకాండము లోచనపుండరీకమా
లారుచిరచ్ఛవిన్ గని విలాసహారింబలె నైనయట్లుఁగా

ఉ. స్వామికి నిష్ఠ స్థితియుండదు ప్రసన్నత కల్గదు నిర్వికారస
త్త్వామహనీయవార్ధికిని దానవసింహము పంక్తికంధరుం

డేమయిపోయె నా మనవు లేమయిపోయె భవత్ప్రతిజ్ఞ తా
నేమయిపోయెఁ గోసలనరేశ్వరు యజ్ఞహవిస్సమాహృతిన్

ఉ. ఏలికకున్ ధరావలయ మేలుట యిష్టమయేని వేలయేం
డ్లేలఁగవచ్చు నేడుజగ మేలఁగవచ్చును ధర్మకాష్ఠపై
వ్రాలిన దానవేశు నొక వాలికతూపునఁ గూలనేసి యా
పై లసమానధాత్రిసతిపావనగర్భముతో సుఖింపుమా!

ఉ. ఆడిన దైవతోక్తి ప్రభునాత్మకు బందుగు లేగుదెంచి యా
టాడినయట్లుగా నయి సమాధియు విశ్లథమై యెడందలో
గాడి యొనర్చినట్టు లిరుకక్షులుగా నిట రాజ్యవాంఛయున్
వాడిన కోర్కెగా నటుల భావము రెండుగఁ జీలి తోఁచినన్

శా. సీతాప్రేమము మై మరల్చికొనియెన్ జేవంబు దచ్చేత మా
నీతం బై చను రాజ్యకాంక్షకును బూనెన్ లోని బ్రహ్మత్వము
ద్యోతంబై వెనువెంటరా నడుచు నేదో వేఱ యొక్కింక తా
నై తోతెంచిన దేవతావిషయమై యంతంత దాగాడుచో

ఉ ఆయపరాత్రమున్ రఘువరాన్వయదీపకుఁడు మెల్ల లేచి కై
కేయిగృహంబులన్ జనియెఁ గేకయరాజతనూజ మోదరే
ఖాయతి శోభవిష్యదధికప్రియపుత్రనవాభిషేకవా
ర్తాయుతభావనానుగతయై తన మేడకు ముందె యొప్పఁగన్

క. అమ్మైఁ గన్గొని రాముం
డమ్మా యని పిలువఁ గేకయాధిపసుత 'రా
అమ్మా' యని తోడ్తోఁ ద
తమ్మా భయమందెఁ దద్వ్రతస్ఖలనమతిన్

చ. చెలువుగ యౌవరాజ్య మభిషేక మిదేమిటి కేఁప్రొద్దునన్
వెలువడి నీవు సద్వ్రతము వీటనుబుచ్చి యిదేమి రాక ? లో
కులు నను నాడిపోసెదరు కుబ్జని సద్వ్రతభంగకారిణిం
బలె మఱి యేమి ముంచుకొనివచ్చిన దీ నడిరాతివేళలో

గీ. అనిన రాముండు తల్లి! సమాధి నిలువ
దాయె నేనేమి చేయుదునమ్మ యనుచు

జేపుమొదలుగ బద్ధవాకీగజేంద్ర
మట్లు కదలఁగ వీలులేదనుకొనెదను

ఉ. అమ్మ! సమాధిలో నిటలమందున వేల్పులువచ్చి నన్ను రా
జ్యమ్మును జేయవద్దనిన యట్లుఁ దోఁచిన నేమి తోఁచ కే
నిమ్మెయి నచ్చితిన్ నిజమదేమియొ నాకును గూడ నట్లె రా
జ్యమ్మునయందుఁ గోర్కె యనునట్టిది గుండియఁబట్టి లేమనన్

మ. అనినన్ గైకయి యుప్పు డట్లెయను జే పంకస్థయా జానకిం
గని సింహాసనసీమ వేఁడ్కగతిన్ గన్పించుఁ బొమ్మన్న రా
ముని నేత్రంబుల నొక్కతీవ్రకళ దైయున్నివు నువ్వెత్తు నే
ర్పిన కోదండకళావిచిత్రగమన శ్రీ యేమనుం జెప్పవే!

చ కనలున నెమ్ములన్ బొమిడికంబున బొమ్మలు చెక్కికొందునా?
నను నతిసేయవచ్చిన జనంబుల వ్యాహములన్ బగుల్తునా?
యనినను కేకయాత్మసుత యబ్రము పొందినయట్లు చూచి నీ
ధనువునన్నన్న చిక్కన సుతారము లెందునకో వచింపునాన్

వ. శ్రీరామచంద్రుండు, తల్లీ! అదికాదమ్మా!

గీ. నేను రాజ్యమ్ముసేయుట నిక్కువముగ
లేదు వేల్పుల కిష్టము లేదనంగ
రామచంద్రుని తీక్ష్ణనేత్రములు చూచి
తాను గైకేయి సౌధములోని కేగె

సీ. ఉయ్యాల లూచిన ట్లుదితంబులైన నా
నావాద్యఘోషసంతతులు నిగుడఁ
బూలదండలు ప్రేలుపోల్కి భూషాంబర
స్థగితాకృతులు పౌరతతులు నడువ
కుంకుమపోసిన ట్లంకోజ్ఝితశశాంక
లలితాననల మొత్తములు సెలంగ
నమృతంబు వాఱిన ట్లాసారితాసార
తానందరేఖామహస్సు వెలుఁగ—

ప్రొద్దు కెంజాయ తొలికొండ నద్దినంత
విస్ఫుటీకృతసాకేతవీథులందు
నరదములు గుఱ్ఱములు నేన్గులైన కాల్వ
తూము వదలినరీతిగాఁ దోఁచినంత

మ. నడివర్షర్తువునందు సైతము నిరంతస్వేదధారాళమౌ
నొడలన్ మాఁగెడునట్టి మంధర వసంతోపాంత కాలంబునన్
జడిమై చెమ్మట చల్లనై యనిలముల్ సాగించు నప్పొద్దునన్
సుడియన్ సౌధముపైకి నాగుబయలంచుంబోయి తాఁ గాంచుచున్

మ. దళముల్ కట్టిన పౌరసంతతు లయోధ్యావీథులం దెట్టచీ
మలబారుల్ బలె గుమ్ములై చని వియన్మధ్యంబునన్ దిఙ్ముఖం
బులఁ బేడెత్తిన సర్వవాద్యనినదంబుల్ మిన్ను గీపెట్టుటం
బలెఁగాఁ గన్నులు పైరులెక్కి చెవులున్ భగ్నంబులై పొల్చినన్

చ. తన జనిహేతువై చనిన దైత్యగుణంబది పొంగి రామచం
ద్రుని యభిషేకమంచని యెఱుంగకయే సహజక్రుధాహతిన్
జని పరిచారికాసమితి సంగతి కన్గొని కర్ణవీథిఁ దా
కిన యభిషేకవార్త భుజగీవిష మెక్కినయట్టు లెక్కినన్

చ. కమరినయట్టులై నుదురు కన్నులఁ బాపలు తావు తప్పి ము
చ్చెమటలుపోసి మూర్ఛఁగొని సీత్కృతి లేచి రయమ్ముగాఁగఁ గై
కమ గదికేగి నీలితెరగప్పి సుఖాసుఖనిద్రపోవఁ గై
కమఁ గని కొంపమున్గిచనుకైవడి పాదవిఘట్టయానయై

వ. చని యామె మొగముమీఁది ముసుఁగుదీసి యామె యరదెఱ
చిన కనులలోఁ జూచుచు

గీ. అవునె దౌర్భాగ్య మాకారమైనదాన!
నీకు నిద్దుర యెటుపట్టునే దరిద్రు
రాల! యొకవంక నింటిమూరలటుకొనిన
సొగసుగాఁ జల్లి కాఁగెడుఁ బగది తోఁప

క. మి న్నొకక పెడపెడ చీలుచు
కొన్నది యామేమి గుబులుకొన్న సవంబో ౧౦౫

నిన్నను లేఁడభిషేకిపు
పన్నయ్యు నేమంత దొంగచాటుతనంబో!

గీ. పిల్లవానిని భరతుఁ బంపించినాఁడు
మేనమామల యిండ్లకుఁ దానెఱుంగు
మన్నుదిన్నపాము వటంచు నిన్న రాజ
ఇంక భయమేటికో? దాచుటేలొ యింక?

మ. తనకుం గన్నులు విప్పకోల్పడవటే, తావచ్చి పెద్దమ్మ నె
త్తినిఁ గూర్చున్నది యేమొ కావలయు, ధాత్రీజాని రాముండె య
య్యైనయేని తినఁగూడు లేదు జమి నాకే కాదు నీకున్ బురా
తన వైరంబులు సర్వమున్ సవతి పంతాల్పాతరల్ తీసెడున్

క. అనుచున్న దాదిమాటలు
వినీవినక యర్ధనిద్ర వెడలి ప్రమోదా
నన కైకయి యభిషేకం
బున కంగీకార మంచుఁ బూనెనె చెపుమా!

చ. చెడుకల వచ్చె నాకు నభిషేకము వద్దనిసట్లు రాముఁడి
ప్పుడు తెలిసెన్ సమస్తశుభమూర్తికి రామున కేమిలోపమే?
నడు నడు సర్వభూషణసనాథతనూనతనూతనాకృతిన్
వడివడిఁ బోయి బాలునిశుభంబుఁ గనుల్ తెరదీయఁ జూచెదన్'

వ. అనిన వ్రేటువడ్డ పసరంబుపగిది కుంచుకపోయిన మంథర తెప్పిలి,

గీ. గిడసబారుమనిసి వడికాఁడు నీపతి
వెలఁదికంటె దూదిపింజె నయము
గాచకోలముచేటు రాక వేళావేళ
మేది యెట్లొ సుంత యెఱుఁగ వెట్లు?

క. నివంతు కల్లబొల్లి వృ
ధావాక్యము లర్ధమెల్లఁ దనసంతైె ధా
త్రివిభుని పెద్దభార్య సు
ఖావధి యగు రాజు చేసినట్టి గరగరన్ ౧౩

చ. మొగమున లేఁతనవ్వులును మూఁతలు వెట్టిన గుండెద్రాఁచుపా
ము కరణినైన రాముఁడును భూపతి యాచు సమస్తజంతుమ
స్తకములఁ గాలువెట్టిన వృథాకుపితుం డగు పుత్త్రు తోడుగా
సకి! పరిచారికాధమవిషాదమహార్ణవ మెట్లు లీదెదో

వ. అనిన నర్థతిరస్కృతిమందహాస యైన కైకేయి

శా. రాజే పాము నిజంబుగా భరతుఁడో రాముండో యెవ్వండో! వి
భ్రాజచ్చాపకలావిలాసనిధియౌ రాముండె రాజౌట మేల్
రాజై నీభరతుండు నాభవితుఁడున్ రాఁదీయునో స్వర్గముల్
రాజై రాముఁడు నంపవాపర సముద్రాంభస్సు లింకించెడున్

క. ప్రియమైనమాట చెప్పితి
రయమున నీ నగను గొమ్మ రావే యనినన్
భయకోపవివశ మంధర
'యయో యయో' యనుచు నేడ్వ నారంభించెన్

గీ. అంతఁ గైకయిచేత నున్నట్టి భూష
పెటికికొని దూరముగఁ బాఱవేసి విసరి
యేడ్వవలసిన వేళలో నిట్లు నవ్వు
దాని నిన్గంటి నీ సముద్రాలనడుమ

గీ. సవతి శత్రువైన సవతిపుత్త్రుం డేమి
యౌనె తెలివికలుగుదాన! చెపుమ
నృపుఁడు గద్దెపైని నిలువఁద్రొక్కికొనంగ
నేమి యేమి చేయు నెట్లు చెప్పు?

మ. ఒకదాయాదియె నిప్పుతో సమము పైనూహించుమా! నీ కుమా
రకుఁ డాసన్నతగల్గు నారొఁకఁడు, నారాముం డసృక్సర్వబిం
దుకవైశ్వానరుఁ డింకఁ దోఁకకలఁడా తో డుగ్రధన్వుండు పా
యక సౌమిత్రి తదీయశంబులు త్వమూహ్యాపాంగభద్రంబులున్

వ: అని మఱల నేడ్చుచున్న మంధరయెడఁ బ్రసన్నయై కైకేయి,

శా. ఓసీ! మోసి! యిదేమి దుఃఖమె విచిత్రోదంతవాచాల! స
ర్వాసుప్రాంగణముగ్ధదీపికకు దేవ్యాభిడ్డ శ్రీరాముఁ డా ౧౨౨

శాసంపాదకుఁ డెల్లజీవులకు దీక్షాధర్మపారంపరీ
వ్యాసంగుండ నతఁ డొండు రాజయిన నెగ్గా? నీకునుఁ నాకునుఁ

క. భరతుఁడు రాజై నాకును
నొరిగించెడి దేమి రాముఁ డొరిగించని దే
మి, రమాసర్వస్వాస్యుఁడు
నరోత్తముని రాముఁజూచినం జాలుఁగదే!

ఉ. మాండవికన్న జానకియె మన్ననసేయును నన్ను, బిడ్డ రా
ముండును దల్లికంటె ననుఁ బూజలుపట్టును దానిమాట య
ట్లుండఁగనిమ్ము, రాముఁ డొకయో ? మఱిఁ దితిజోగ్రవారిమా
ర్తాండుఁడు దానికై తనువుఁదాల్చె రహస్యముసుమ్ము మంథరా!

మ. అనినఁ మంథర యోగినైన యెడ నేలా రాజ్యవాంఛల్? మహా
దనుజోగ్రాంబుపతంగుఁ డైనను నయోధ్యావీధులం దుండినో
దనుజుల్? రామునిచేతఁ జంపఁబడగాఁ, దావచ్చి తాఁ బైకి న
వ్వినమాత్రాన భ్రమింతు వేమిటికొ హృద్వేధీసుధావాహినుల్

మ పరమార్థంబును జూడఁజాలరు మతిభ్రాంతుల్ సమాయాశభీ
కరదుఃఖాంబుధివీచితాశితమతిఁ గాసంగలే వేది యే
కరణిఁ దెల్పునో, వేలయేండ్లగనునై కౌసల్యతో నైన నీ
విరసం బూరక తెలిపోవునటె యో విజ్ఞానవారాన్నిధీ!

చ. ధరణియు రామునందు ననుదాశత దారతఁ గాంచెనేని నీ
భరతుఁడు ధాత్రి సేసకుఁడు, ధారణినాథుఁడు జ్యేష్ఠపుత్రునిఁ
ధరణికి రాజుఁజేయునుగదా? ఇటపుత్త్రిలు యోగ్యతాగుణా
భరణులు నైననుఁ జనువు పంచిన దోషపథ ప్రతారితుల్

చ. కడువడి నీకనుంగె యగుఁగాక నిజంబుగ రాముఁ డక్కటా
కడుపునఁబడ్డ బిడ్డ యవ్వఁగా భరతుం, డవమానవారిధిం
బడియెడు వానికైన నొకపాటిప్రయత్నము సేయవచ్చు, నీ
తడబడుబుద్ధి నీకుఁగల ధైర్యము నాకునులేదె కైకయా!

మ. చని నీవై పరిచర్యసేయుదువు కౌసల్యామహారాజ్ఞికిఁ
చని నన్నుఁ బరిచర్యసేయుమనెనో చానైనఁజత్తుఁ దుదిఁ

నినుఁ జేసేతను బెంచినందుకు ఫలానీకంబు సిద్ధించె. నా
యన రాజ్యై చనఁ దొత్తుక్రింద బడిపోత్తై యొత్తు లే నొత్తఁగన్

క. ఎక్కడ భరతుఁడు ప్రజలకు
మిక్కిలిప్రియుఁడౌనో యంచు నేగినిపతి దే
యొక్కపరి పట్టుమని తా
నిక్కడ నీకొడుకు నిలువనీయఁ డయోధ్యన్

క. నల్లని వన్నియు నీళ్లలు
తెల్లనియవి పాలటంచుఁ దెలిసినదానా!
అల్ల తొలినాటినుండియుఁ
జెల్లించిన రాజనీతి చివరి కెఱుఁగవో ?

ఉ. ఆతఁడు రామభద్రుఁడు మహోశమవార్ధికదా! ప్రజాద్విధా
భూతము గౌరవంబు తన ముద్దులతమ్మునికోసమై ధురా
నీతి సహించియుండు, ధరణీపతి యెవ్వఁడుగాని వానికిన్
మూతిని గట్టునో వలసవుచ్చునొ రాముఁడు చేయఁ డాగతిన్

గీ. కలసిమెలసియున్నఁ, గైదోడు వాదోడు
కలిగియున్న సొత్తు కలియకున్నఁ
బైమేఱుంగు వలపు పచరించు లోకంబు
దానికైన నిచట దారి లేదు.

గీ. త్రోవకడ్డమైన తులసి ద్రోహమైనను
బెల్లగించు నటవె పృథ్వీజనము
పడగలెత్తి పైకి వచ్చు సర్పంబును
రాముఁ డొకఁడె ప్రేమఁ బ్రామునాఁడు

సీ. ఈసేగి సౌమిత్రి కేలలేదన్న చీ
మును నెత్రు చచ్చినవనిత తల్లి
ఆతల్లికొడుకు తా నంటఁగ్రాఁగెను రాము
నటరాజ్యకాంక్ష లేదా కతాన
నగు భీతియును లేద యూ సర్వమయినట్టి
భయమును సిద్ధించె భరతునంద ౧౩౫

పట్టమ్ము లేనట్టి భరతునకును ప్రాణ
ములు దక్కవలెనన్నఁ బోలు వనము
లందు నివసింప మేలు రామాగ్నిసక్త
మైన నేల సోపద్రవ మ్మహితాత్మశ్రే..
జుట్టుపట్టులఁ బెఱ మొక్క నెట్టనీదు
సార మాకట్టుకొను నారికేరవిటపి

శా. ఇన్నాళ్లున్ గజరాజకన్యనైన యడవిన్ హేలాత్వరాలంఘనా
పన్నక్లిష్టమహీజశాఖలసడిన్ సాధ్యంబు కాకుండఁ బో
వు నీపుత్త్రుఁడు సింహభీతికి ద్వీపంబున్ బోలె నిర్వృత్తుఁడా
మన్నుంబీడున నేమిచేసెదవొ కుంభత్క్షోదనాదార్భటిన్

వ. అనిన దీర్ఘోపన్యాసంబునకుఁ బ్రతివాదశూన్యయైన కైకేయి నవ్వి యిట్లనియె.

శా. నవనీతంబునకంటె మెత్తనయి సంధ్యాచంద్రరేఖాసము
ద్భవచాంద్రీసుకుమారమా నెదపరీపాకంబు శ్రీరామచం
ద్రవిలాసామృతమూర్తి వానియెడ మాత్సర్యంబు వాటించు నీ
చివురాకున్ మెదువైన గుండియకు నాశీర్వాదమే మంథరా!

వ. అని నిరాదరశ్రమసూచిగా శయ్యాగతయైన కైకయిం దీక్ష్ణం
బుగాఁ జూచి యెక్కపెట్టున శోకావేగంబున బద్ధయై చీరయంచు
చించి సన్ననియురి పోసికొనుచున్న మంథర యాథార్థ్యంబుఁ జూచి
మనస్సహజదౌర్బల్యవశంవదయయి కైకేయి యామెను వారించి,

క. నిజమా యనినను మంథర
నిజమే యనె, నొట్టె? యనిన నీపయినొట్టే
గిజిగాడు గూడు లేనిది
రజనిన్ బెనుగూబపజ్జ రాజై చనునా?

గీ. అనినఁ గైకేయి సూచీదృశాంత, యోసి
యోసి మంథర! యూహించి యూది చెప్పుమ!
అసలు నాయది యెంచిప ట్టంతవఱకు
నీడ్చుకొనిపోకువే నన్ను నూడ్చుపొట్టె ౧౪౧

రథోద్ధతము—

పద్దొ పూసినట్లు లేచి కైకయుఁ, బోవఁ జంపుటకు 'తన్ను చూపిన'
యేదిచేయుటకు నింత లేక శో, భాదరిద్ర మగు వాక్యపైఖరిన్

శా. ఈ యెల్లన్ ధర నాకుమారకుఁడు తానేలుంజుమీ రాఘవా!
తొమ్మోయోషన్ విడి నివుపొమ్మన, శిరఃకల్హారమాలాకృతిన్
నాయాజ్ఞంగొని రాముఁ డేగుఁజుమి కాంతారమ్ము, ధాత్రీశుఁడే
లా యంగీకృతిఁజూపు నో, నెపము వాలాయంబు కల్పించెదన్

వ. అనిన మంధర నీకిష్టమేని యుపాయమ్మో లేదా యనఁ గైక యగ్ని
జ్వాలవలె నా కిష్టమని యెవరు చెప్పిరి? యుపాయమ్ము చెప్పుమన
మంథర పగముసగమైన ప్రాతికూల్యానుకూల్యములు స్ఫురించి
యిట్లనియె.

ఉ. శంబరుఁడన్న రాక్షసుఁ డసాధ్యుఁడు దక్షిణవీధి నైజయం
తంబను పట్టణంబున నితాంతపరాక్రమరేఖ నొప్ప స్వ
ర్గంబునఁ గన్నుకుట్టి, సురకాండము నాని నెదుర్పఁబోవ నా
లంబనమే యెల్లరు నిలాపతులున్ రణమాచరింపఁగాన్

చ. పవలు రణాన గాయపడి పట్టని నిద్దుర పట్టియున్న భూ
ధవులను రాత్రిరాత్రియె వ్రతంబుగ దీర్ఘసుషుప్తిఁబుచ్చుచున్
దివిజులగుండె దివ్వియలు దిగ్గన నార్పుచు దైత్యసైన్య మా
హవపథమెల్లఁ గ్రిక్కిఁదలునట్లు విజృంభణ చేయు వేళలన్

శా. వింటం జిక్కని మర్మముల్ గను ధనుర్విద్యానిధానంబు నిన్
వెంటంగైకొని యేగెఁబో దశరథోర్వీనేత దైత్యావలిన్
గెంటన్ యుద్ధధరిత్రి దైత్యవిశిఖాకీర్ణాంగుఁడై మూర్ఛయుం
గంటన్ బెన్మిటి సొమ్మసిల్లుటకు దుఃఖంబంది నీవంతటన్

గీ. సారథికిఁ జేతగాని కౌశలమెసంగ
రథము మఱలించుకొంచు దూరమ్ముపోవ
దేరుకొని ఱేఁడు మెలపునఁ దేరుకొంచుఁ
జన్న నీ విక్రమమునకు సంతసించి

చ. అరదము నేర్పుమైఁ దిగిచినందుల కొక్కఁడును, నా యపుప్రవజం
బురువడి నిల్పినందులకు నొక్కఁడు, రెండు వరంబులిత్తు సంగరా

త్వరముగ గోరుకొమ్మనిన, దానిక నిప్పుడు కాదు భీతియుం
ధరమగు వేళలో నగుగుదాన నటంచు నచించియుంటినే!

క. ఇది నీవు చెప్పినదియే
యది జ్ఞాపకముంచుకొంటి ననవరమగు నం
చుదితంబైనది భీతియు
నదీనహంసీమనోజ్ఞయానా! నీకున్

చ. అరదము నేర్పుమైఁ దివిచినందులకే ధరయెల్ల నేలఁగా
భరతుని రాజుఁ జేయవలెఁ, బ్రాణములన్ నిలఁబెట్టినందుకున్
బోరిఁ బదునాలుగువర్షములు పోవలె రాముఁడు వన్యసీమలన్
దిరుగుచు దైత్యసంహననదీక్షను, నీవనినావుగా యనన్

గీ. బిరుసు గాలిపడగ పెడగాఁగఁ దాఁచిన
బుస్సుమన్న త్రాఁచు పోలతివోలె
కైక రామమూర్తి కరినరాక్షస కీట
రాజుఁ గాలి క్రింద రాచు నన్న

ఉ. అంతటి కోపమేమిటికి? నేననియేకద చెప్పుచుంటి నే
నెంతలు దైత్యులో మఱియు నెంతయొ రాముఁడు నాకునేల? నా
చింత, కుమారుఁడౌ భరతుసేమము మాత్రము నిన్నుఁబట్టి నా
కెంతయుఁగూర్చునం దొరకదేమొ యటన్న భయంబు మాత్రమే

శా. నీ నా మేలునుగోరి చెప్పెదను గానీ నీకుఁగష్టంబు లే
దేవిన్ నాకును లేదు పో యిదియు బోనిమ్మన్న గ్రీష్మర్త్వార
ణ్యానీదానవిఘాతధూమశకలోద్యద్భ్రాంతిమత్కేకికే
కానిర్హ్రాదసుదీర్ఘహాసపృథురేఖాభిన్నగండాగ్రయై

ఉ. ఆగకు మాగ కానకుము నాగకు మిట్టె వరద్వయంబు తా
నేగతి నీయకొప్పు ధరణీశుఁడు చెప్పుచుటన్నఁ గుబ్జ, నీ
నాగము సేయఁగావలయు నాడినమాటను బెత్తు తప్పిపో
లేగిరి రాఘవుల్ కుపితరైపెయసి యొత్తిడిచేయ నందులో

చ. అపగతభూషణై యపహతాఖిలలేపనయై నిరస్తశు
భ్రపటపు లోచనాంగణపరాభవదంజనయైన నిన్ను ని

స్త్రీ)ఆను సుఖార్థమై సతిమి ప్రాణములు [illegible] యుగున్న ధా
త్రిపు డసురాజితో నయిన దీర్పను నివారణీయ [illegible]

చ. విఱుగని కామమహా ముసలి పెన్మిటి సా[illegible] వా[illegible]
న్వెఱుగున బిట్టుగా పఱచు పెం[illegible] ముసాచనవట్లు [illegible] నా
తెలివ పరారిపైన నిలు తెచ్చును జమ్మునుగా [illegible]
న్నెఱికమురోయి యట్లు వరణీయము తీర్చకి యుండె[illegible]!

గీ. అనిన గైకేయి కోపగృహంబు నన్ను
జేరుమనెదవో యనిన ప్రాసయుపె యుగు
డాది వెలగిల దుస్తులు తాల్చి [illegible]
బిచ్చగానికి బిచ్చమ్ము పెట్ట రగదు.

క. బెదరించిన బతిమాలిన
విదలించుచు మాట ప్రేమ [illegible]
ప్పదనుచు ననిపించిన డి
న్నుదు రఖిలషి[illegible] భూమిష్ఠులునున్ [illegible]

ఉ. చచ్చుట్ల [illegible] [illegible]
మెచ్చరు [illegible]
మెచ్చగ ప్రా[illegible]
మెచ్చరు భూమిపాలకులు [illegible]

ఉ. గట్టిగ జూచి మందగా[illegible]
గట్టుడు బాగులన్న [illegible]
[illegible] నీ [illegible]
ప్రామాట్టు [illegible]

క. ఒక పదికి [illegible]
యొకకొలికి [illegible] యు[illegible] మున్
వికృతుఁడు విధాత [illegible]
జ్ఞక చేసిన దాని కే [illegible]!

చ. క్షితికని నెల్ల నీ తెలివికిన [illegible] మొ[illegible]
డతుకులు లేని వుండవలె, న[illegible] మొ[illegible]

మతివిభవమ్ము నీసొగసు మంథరమైన వివేకహేతువా
న్వితవయి మంథరాఖ్యను గణించితి వూరక నీకు వచ్చెనా?

క. మా మంథర నెవరో మఱి
యేమో యేమో యటందు రేమియెఱిఁగియో?
యీ మెయఁట విరూపియఁట వె
వామనియఁట కన్నులున్నవా? వారలకున్

సీ. మేఘమ్ముచీల్చిన మెఱుపుతీవియకదా
మంథరారమ్యసీమంతరేఖ
జంటకొండలమధ్య సాగునిర్ఝరికదా
తత్కుచమధ్యముక్తాసరంబు
జంభారిమదకుంభికుంభస్థలమ్ముకా
వాని పీవరము నితంబసీమ
సెలయేఱుచుట్టి వచ్చిన పాటిలంక కా
నవకాంచివృతజఘనస్థలంబు
అవునె దాని! నీదు చెవితమ్మ చేమంతి
యడ్డబోన నీది యలిసెప్రాపు
పదుచుఁదనము పట్టపగలైన నీ యొడల్
తెలియలేదుగాక పలువమూక

క ఏకాదశగంధర్వగ
ణాకీర్ణముకాని విషమహాసాగరవీ
చీకలితావర్తము సుమి
శ్రీకారము నీదు బొడ్డుచిఱుబావి బళీ!

వ అని యొక్కపెట్టునఁ గ్రోధమూర్తియై

క. నీవడిగినయది చేసెద
నీవించుక నాదునెదుట నిలువకు మింకన్
నా విధము నేన యెఱుఁగను
నీవో నేనో చను సుపెణింపకేసున్నన్

వ. అనిన భయభీతమైన మంథర [illegible]కేయీనేత్రపథము నుండి చన్నగా

ఇంతలో

శా. లీనాంతర్వ్యథ మందు దీనపులిన్వోలెన్ గైక లోలోన లో
లోనన్ దా గుస్తుపుల్లు పొందుచు మనోలోభంబుగా, ధాత్రీవచో
దానక్లేశము, లోచరానిది యెవో దైవత్యాపా స్రేణ
గ్లానిన్ గన్నులు చింతసిప్పగ [illegible] సంధిల్లగన్

వ. గోదోహనకాలమ్ము శిలాప్రతిమవలెనై [illegible] మ్ము నేసి

ఉ. మా పనులెల్లనుం జెడునుమా! రఘునాయక! యబ్ధిమేఖలా
వ్యాపృతబుద్ధివైన నని యాడిరి [illegible] సుగ, లంతె కానలేన్
గోపన నన్నుగాని కయికే డటె [illegible] గాని యే
లా పతి బోత్రిపాంపతికులంబున మాటను [illegible]

శా. ఓహో! కైకయి! నీ ప్రయోగము విధిప్రఖ్యా [illegible] క్రియా
బాహాటంబగుబో సుధాంధసులునై పాలింగుబో నీమతి
వ్యాహారంబులు రామభద్రుని వనీపర్యాగతముం జూచి కా
నీ! హా! హా! పిత్రిల్లి కైకయి మఱిన్ నిర్ంచ దే నాటికిన్

చ. అని పరివేగితో ఉపగతమైన విభూషణవస్త్ర [illegible]
జనిచని గోప గేహము [illegible] క్రొమ్మెఱి వెలుగరేకిలా
రినయెడ బూదిరంగు వివరించిన దుప్పటిగప్పి నాలుగం
జను బాదమారు నా పుపులిచా [illegible] నిశ్వాసనోగ్రమూర్తియై

మ. తన యానందపహాస్రమార్గములలో దానై యధిష్ఠాత్రియై
చను కైకేయికిగాని చెప్పనియెడన్ సంపూర్ణసంగాంచనే
రని పుత్రాభినవాభిషేకమధువార్తం [illegible] రాజు [illegible]
రనిచో దీనకచేసి [illegible] జనె [illegible]

ఉ. కన్నులు [illegible] లీల [illegible] కాలము పాయు [illegible]
ర్వాన్నము [illegible] చెచ్చెనేమొ! లే
కున్నను నాదు [illegible] యస, రఘు [illegible] దీప్తిశతవ్యకాంతిసం
పన్నత యెల్లగల్గుకొ [illegible] దిన్నినాళ్ళకున్

మ తనతో నేఁడు వచించు నాయునికథ [illegible] తానేచు [illegible]
ప్పిన వెన్నెల [illegible] కుసుమా [illegible]
తన [illegible] నియుద్ధసంబున వినోదంబుల్ మహేచ్ఛ [illegible]
పున్ క్రొత్తల్ పితతల్లి పుత్రప్రియ [illegible] కైకేయి తా-

సీ. పొంగులుగాఁగ నిట్లు తలపోయుచు ధారణీనేత కైక యి
ల్లుంగిట సర్వశోభనవిభూతియు లేమిని గాంచి పొక్కుచుఁ
బంగరుచెప్పుకాలు తొలిద్వారముదేహళిఁ గొట్టుకొన్నచో
ముంగలఁ దూలి రా జశుభముఁ బొయిలేదిన వాన నెంచుచుఁ

ఉ. మాలిమియైన బాలశిఖి మన్నన సేయదు వచ్చి సాధువా
చాలము మత్తుమందెవరు చల్లిరొ! పంజరబద్ధశారికా
జాలము మూఁగవోయినది చాన యొకర్తుక లేదు ముంగిటం
బోలిన రాజు తానగుట పోయెనొ? రామగతప్రశస్తిచే

క. పదిపిలుపులు పిలిచిన పై
మదవతి యొకదాసి తోఁచి మానవపతిచే
నదలింపించుకొని క్రుధా
సదన క్రుధాపదనవసతి సన్నఁగఁ జెప్పన్

గీ. చెప్పుమడమలు కొట్టుకో సీలమండ
లదటుచున్ నేగి వృద్ధధరాధినేత
వెలుఁగులోనుండి వచ్చి కన్పింపరాక
తరుణిదరిఁ జేరి చీఁకటిఁ దడుముకొంచు

మ. తరుణీపీనమృదూరుభాగమున హస్తంబుంచి వేఱొక్కచే
శిరముఁ బస్పర్శచేసి యోసి మదిరాక్షీ! వారిముగ్రేఖికా
స్ఫురణంబైనను లేని వాన యిది యే చోద్యంబు? నీ నా హృదం
తరచంద్రామృతవర్తి రాముని శుభోద్యన్మంజులోపస్సునన్

ఉ. నా ప్రియురాలు నాయెదకు నచ్చిన నెచ్చెలి యిన్నియేండ్లు తా
విప్రియమం చెఱుంగకయ వేడుకనా నిది వచ్చినచ్చి రా
మప్రణుతాభిషేకసుకుమారపు వేఁకువఁ గోప మూనెనా?
కప్రపు తెల్లనన్ నలుపుఁగాననినయచ్ఛపుఁగాంతి యుండదో?

ఉ. సుందరి! నాకునై యెదురుసూచుచు నుండుదు రెల్లమంత్రు లే
నిందు నిమేషముం నిలుచు టింతయు నొప్పదు కారణంబు నే
విందు వచింపవే! వినుము ప్రేయసి! నీ వని కోప మూనినన్
వందురి కోపగేహమును బట్టుట్లయ్యుఁ వలెనా! సుధాననా! ౧౦౪

క. నీకేది వలయునో యది
యాకున వ్రాసిన నృపాజ్ఞయై చెల్లుఁగదా!
యీ కోపము కోపగృహా
య్యాకులపాటయ్యె హిమగతాంభోజాక్షీ!

వ. అనిన నా కైకేయి మనసుఁ గెడలించి లేచి దూరముగా నిలుచుండినఁ జీఁకటి కలవాటుపడిన రాజు శోకాకృతియైన ముగ్ధాంగిఁగాంచి కళవళంపడి

మ. ఉవిదా! కోపము నందియుంటి వని నే నూహించితింగాని యిం తవుశోకంబు వహించితం చెఱుఁగ నేలా యింత దుఃఖంబునాఁ జివురుంగన్నులఁ దెచ్చికోలగు క్రుధాక్షేపంబుగాఁ గైక, భూ ధవ! కోపంబును శోకమం చనెద వద్ధా! వంచనాప్రక్రియల్

చ. ఇషువుల నొడ్డుచుండఁ నిలిపి యేటికి గోటికి లాగు వారలన్ గృషిమెయి మూర్ఛితుండ నిను భయంచినదానిఁ వైజయంతపుర్ విషమమహాహవక్షితిని వేడక యిచ్చి వరద్వయంబు హా రుష మిదిగాక యిప్పటికి రూపముఁదాల్చ వహో! వరంబులున్

ఉ. వ్రాలిన చందురుం శోఁ వెలుఁగని పక్షముమాఱుగను పెట్టియున్న కో పాలయమందుఁగూడ భరపద్మసుప్రసాదము గొనుచున్న యో వేలుప! నీ కులానఁ బృథివీపతి యొక్కఁడు మాటయిచ్చెనా! వ్రాలవలెంసుమీ తనువు వాక్కులపూన్కి నుఁగ్గులునంతకున్

క. నా యెదకున్ నచ్చిన చెలి, నా యసువులలోని యసువు, నా నీ క్షేమం బే యెఱుఁగని తాదాత్మ్య శ్రీ! యాహా! యేమి పలుకరింపని మెలపో!

వ. అనిన భూపతి,

ఉ. ఘాటలలోపలంగల చమత్కృతియ యుండఁగనిమ్ము నీవ యా మాటను నెప్డు తెచ్చితివి? మాన్పిని నెప్పుడు నేనుగానిఁ నీ మాటివి క్రొత్తకల్పనల మాఁగిన నాలుక కాక, కోరు మే పాటివో నీదుకోరికలు! ప్రాంతబుధోం బివుడైన నీఁగడ్ ౯౯౨

మ. అనినం గైకయి శోకకోపములు పెల్లై యేడ్వ భూమీశుఁడున్
వనితా! చిత్తరకత్తె వాదు విడిగో! వాంఛింపు మే నిత్తు న
న్ననుగంపంబును బొంది కైక ధరణీంద్రా! యిత్తు నన్నంత చు
ల్కనగా దిచ్చుట యన్న, భూమిపతియున్ గన్నుల్ సెరల్ కెంపులై

ఉ. ఏ పసికూన మాకులము నేలెడు చిన్నరివెల్గు రాముఁ డా
పాపనిమీఁద నొట్టిడెదఁ బ్రాఁతవరంబులు నాదు ప్రాణరే
ఖాపరమావధిం జనిన గండరకత్తెర లైన నిచ్చెదన్
గోపన కైక రాఘవలకోవకు మచ్చను జెప్పకుండఁగన్

శా. ఆమాటల్ వినుచున్ లతాంగి భయభీతాక్షుల్ విదారించి, యో
హో మార్తాండముఖాఖిలామరచమూ! యో భూతసంతానమా!
మీ మీ సాక్షిరిభావముల్ గనుఁడు! భూమీనేత యీదృక్ప్రతి
జ్ఞామోహావిలపారవశ్యకలితాజ్ఞావశ్యుఁడై పల్కెడున్

క. తనబిడ్డ మీఁద నొట్టిడు
కొనినాఁడే నటంచె యెఱుఁగు క్షోణిపతి, తనం
తన రామమూర్తి క్షోణీ
జనులయెడల దివ్వెయగుటఁ జనునె యెఱుంగన్

శా. కౌసల్యాసుతుఁడైన రాము నభిషేకం బాపి యాతండు వ
న్యాసీమన్ బదునాల్గువత్సరము లుండన్ బంపఁగా నొక్కఁడున్
త్సామ్రాజ్యంబును నా సుతుండు భరతుం బ్రాపించు టొక్కండు నా
యాసల్ రెండివి తత్ప్రమాణముగఁ బాల్యంబుల్ ధరాపాలుచే

చ. పృథివికి సర్వ మగ్నియగు వేలుపు సూర్యుఁడు, సూర్యమండలీ
పృథుతరకుక్షిసంస్థమగు వేలుపు రాముఁడు, వీరు సాక్షు లీ
పృథివిపతిప్రణీతమగు బిట్టు ప్రతిజ్ఞకు సర్వభావసా
రథి యగు బాలమానవుఁడు రాముఁడు వాకున నిల్చి నిల్పెడున్

ఉ. పచ్చనిచెట్టుపైఁ బిడుగుపడ్డవిధంబునఁ గుప్పకూలి రా
జచ్చెరువున్ భయంబు హృదయంబునయం దసమప్రచారవా
యూచ్చలదుగ్రతాడనరయోద్ధతి నొప్పఁగ మేధ, దృష్టి, మ
త్యుచ్చమనీషలున్ స్మృతిక్రతుల్ మఱజూతులు లేక తూయియైరగన్

మ. ఒక విద్యుత్తు సిరాపథంబుల ననుస్యూతంబుగా నేఁగ
న్నటకటా! యయ్యో! యిదేమి యన్న నుడు లాస్యంబందు నజ్ఞాతవా
చకముల్ పుట్టఁగ దన్వ్యగా విగతసంజ్ఞం బాల్చి పైఁ గొంతకొం
తకుగాఁ దెప్పిఱి తాఁ గనంబడినయంతం గ్రైక, భీతాత్మ్యఁడై

గీ. ఓసి పులి! నన్ను భక్షింపు మొప్ప నుంచు
పైనిఁ బసివాఁడు రాముని పైకిఁ బొమ్మ
టంచుఁ జేతులు చాచి తా నష్టముగను
నిలచినట్లుగ నిలచి చంచలశిరోధి

చ. అవునవు కాదు కాదు పులి వాదనుకొంటి, నెవర్తొ యూడుదా
నవు, మఱి యేలొకో నిలచినా విటు? నేనును గోసలేశ్వరుఁ
డవుదును, నీ వహో తెలియనైనది కైకవు, నేమియయ్యో నీ
పనలున నెల్ల జ్ఞాపకమువచ్చిన దే మనినావు చెప్పుమా!

చ. ఇది నిజమాశితో హృదయ నేను యెఱుంగఁగ నాశతో మఱిన్
హృదయమెఱుంగ నాఘుఁకు నింతటి [illegible] నెవ్వరా
డుదు రిటువంటి క్రూరపుఁగటుత్వపుభావమె కాదు, వచ్చి యా
డెద రెన, రెవ్వ రంత ప్రకటింతురొ, యంత తలంపకుంఛిన్

చ. మొగిని దినంగఁ జంపుటకు మున్నసికుందెలుతోడ నాఁటిన
ట్లుగ వృకి బాలు రామునిఁ గనుంగొని దగ్గఱఁదీసి యెన్నియా
పగలను బోయినావు? వెయి వంకలఁ జూచఁగ నీళ్లులేవొ నీ
వుగ మును వాని నీ భయదపుం [illegible] మూఁగులో

మ. సవతుల్ లోకమునందు లేరటవె! [illegible] ప్రాకార[illegible]
తనరక్షస్సులు గాని యుండరు, కిరాతాం[illegible] యూహా యా
తెవ్వ లే త్రోవను బుట్టె నీకును నిషాదీ! పాముఁ బాల్పోసి పెం
చువిధానన్ నిను ద్రోహిచేసితి నయో! [illegible] లోకంబునన్

క. వరమిచ్చిన ప్రభువగు శం
కరునెత్తిని జేయి పెట్టు కరణిని నాచే
వరముఁగొని హరీ! హరి! నా
వరమున నన్నణఁగ ద్రొక్కు పాపాత్మునన్ [illegible]

చ: తెలియను జూడఁజూడఁగ నెదే నొక రాక్షసమైన భావపుం
గలమునఁగాక యీ పగిది వచ్చి యనార్తవమౌ ప్రసూనముం
బలెఁ బ్రోలివోనియంగముల ప్రౌఢియు వాడని యంద మేగతిన్
నిలుచును నీకు? నేను గమనింపఁగఁజాలక మోసపోయితిన్

ఉ. ఏయెడ నేర్పుగల్గుటయు నెంతయు నేర్పునకున్ ఫలంబు రాఁ
దీయుటయున్ సమస్తజగతిన్ మఱిచూడ బహుస్థలంబులన్
బాయకయుండు, నా ఫలముపట్ల నసాధువు, సాధువౌట దై
తేయుల కాది తేయులకుఁ దెచ్చిన భేద మిదే కదా! కనన్

ఉ. అంత త్వరాకృతాకృతఫణాగతమై చను శ్లక్ష్ణతాధురా
క్రాంతియు వేగచాలన మిసిమ్మదసన్నిభమున్ సుదీర్ఘదే
హాంతవిలాస రేఖయు నిరంతరచిక్కణమూర్తిమత్త్రతాఁ
చెంతటి యందమైనదగు ప్రాణియు నుండునటె జగంబునన్

చ. కను చెదరంగ రజ్జువుచుగాంచి భుజంగమటంచు భ్రాంతి పొం
దను దగుఁగాని, యెవ్వఁడును నావలెఁ బామునుగాంచి త్రాడటం
చనుకొనఁడద్ది భ్రాంతియయి యంతట నింతట వీడు, నిద్దర
మ్మని యుసివాటు కాటుకొని ప్రాణములన్ నిలుచున్ యమాకృతిన్

ఉ. దానివిసంబు పాప మది దష్టునిమాత్రమె యంటు, నీ విషం
బైనను జిత్రమెల్లయగు నన్వయమున్ బెనవెట్టిచుట్టుఁ, గా
లానతమత్పురాకృతమహోఘమహాగశిఖావిధాభుజం
గీ! నినుఁగాని ప్రాణగత కేవలనాకముగా భజించితిన్

వ. అని మఱియు నిట్లనియె

చ. అలయక నీవు వింటిచదువందలి సూక్ష్మములున్ రహస్యముల్
మెలకువలున్ స్వహస్తముగ నేర్పితి పేరిమిఁ దల్లికంటె నీ
వలనునఁ బ్రేమయున్ జనవు వానికి మిక్కిలి, రే బవల్ నినుం
దలచుచు నుక్కి వానిపని, దాని ప్రతిక్రియ యింత సేయుటో?

ఉ. లీలకు వేని నైనఁ గదలించినఁ జాలును వాని విద్దెలున్
శీలము గూర్చి చెప్పినది చెప్పక చెప్పుచు రింత పల్కి పం
జాలును రత్నముల్ మ లు నన్నని ము త్తము, ల బ్ధపై
నీలుపు ! యెంత గ యె మ నిక కీ ౨౧౦

ఉ. తామరపూవుబందువగు వైనముఁ దొట్టి మనస్వయ [illegible]
రాముని వంటి యందమగు రాని సుపే యుద [illegible] ంచు నూ
గీమునఁ బున్నెముల్ గృహియుగీసులు చెప్పి [illegible] బ్రాహ్మణుల్
ధీమహితుల్ వశిష్ఠముని దేవత, లేమిన [illegible]

క. తరుణి! మన సౌందర్య హృదిం
తరాంతరమునందు దాగినది యొక్క నిధి
స్ఫురణము నీ వరణీయము
మరణం బిది నాది నీవు మదినెం [illegible]!

ఉ. రాముఁడు నాకు స్థానమగు [illegible] ధ్యాన [illegible]
రాముఁడె యెల్ల నా బ్రదు [illegible] యీ
రాముని నా నిమేష [illegible] నియు
రాముని నీ [illegible]!

ఉ. రాముని యున్కి చే [illegible]!
రాముఁడు నేను నీ య [illegible]
రామున కీ ధరా [illegible] యు.
లేమికిఁ బూటయి ఛేదము లేమ! యనుగ్రహ [illegible]

చ. అరుదగు నెంత వింటిచదు [illegible] గం [illegible]
టరితనమందు సాయపడునా! వడి నా సువదృష్ట [illegible]
దిరుగనిమాటయా [illegible] గులముఁ ద్రిప్పలు [illegible] నీ
వరమున నన్నుఁగూడఁ గలుపం [illegible]

గీ. వెలఁది! హృది నేత్రువా [illegible] లు [illegible]
నడచుచున్నట్లు తో [illegible] విచ్చి [illegible]
మైన యొక [illegible] యనుభూతి [illegible]
మననుభూతము భయము నా [illegible]

క. నా మైదు ప్రాణములలో
రాయిడి నెక్కు [illegible] రాము [illegible] లో
బోయి ప్రవేశించి యని
యీ యలుపవు బొల్లు [illegible] నా!

మ. తొలియిక్ష్వాకుల వంశరక్తములు నాతో నేటికిన్ నిల్చెనో
యిల సర్వంబును వీడి పోవుటకుఁ గానీ దేహ మున్నన్ని నా
ళ్లులు ధాత్రీపరిచర్యరూపమయి నాలో నిల్చె రాజత్వ మా
వలఁ బోనైనను గాక రాముని వనీవాసంబుపర్యంతమున్

వ. అని మఱియు నిట్లనియె

ఉ. శ్రీమతి తాను బట్టమహిషీపదమందియు దాసివోలికన్
దా మసలున్ సమస్తపు నిదానపుఁబ్రో వల రామచంద్రగ
ర్భామృతవీచి కోసలనృపాత్మజ నెంతయొనర్చినాఁడ నీ
పై మరులూని యామె పతిభక్తియు నాదు విరక్తియున్ దగెన్

ఉ. వాలికచూపులున్ బసిడివాఁగుగనుండిన నున్నులీను పై
తోలును దెచ్చికోలయిన తోరపుసిగ్గును బైని ప్రేమవా
చాలతఁగాంచి మోహవివశంబగు లోకము, కాని యచ్ఛమా
శీలము గుండెలోపలివిశేషమె యక్కఱ లేదు దానికిన్

ఉ. అల్లకుమారు రాముఁగని యామెయుఁ బాపను నా నిరాదరం
బెల్లయు విస్మరించినది యిప్పటికిన్ దుది ధైర్య మద్దియున్
జెల్లెను నీకృపాగుణవిశేషము నామె యొకర్తు కాదు మే
మెల్లర మిట్లె దానిరుచి యేమొ యెఱింగినవారమైతిమే!

చ. పొలతుక! జీవులందుఁ దొలి మూఁడుయుగంబుల భావనాబలం
బలమి గుణానురూపమగు నాకృతి రాక్షససౌరభేదముల్
తెలియు నసౌమ్యసౌమ్యగతి, ధిక్కృతకాలికధర్మభావనన్
గలి సుకుమారరూపమును గల్గును రాక్షసబుద్ధికల్గియున్

ఉ. క్షుద్రమయైన బుద్ధి పొడసూపు నుపద్రవ మందెదున్ దశా
చ్ఛిద్రమునందుఁబోలె బహుజీవులకున్ యుగసంధులందు సో
పద్రవమౌచుఁ ద్రేతయును ద్వాపరమున్ గలియుంగఁబోయె నన్
భద్రత లేదు కాలమున భామ! యభద్రత నీవుగాఁ జనన్

వ. అని మఱియు ౨౨

శా. పూర్ణత్వంబుల నిన్ను నా [illegible] గణే [illegible] ప్రాన్నాగనా
• టీపీటీమదవాసనా వివశహృత్పత్రక [illegible] నిను [illegible] మ
త్సేనారూపసులె యన [illegible] నానా [illegible]
బూన్పుల్ నీ కభిషేక మార్చితిని [illegible] పుష్పంధయాంతాలకా!

చ. పొలపముదక్కి [illegible] పోరులలో [illegible] నీకిగి
ల్పల సుందంగయొక్కల [illegible] సును [illegible] నీ [illegible]
ప్పలకము కాదటే [illegible] యొ [illegible] గాదు [illegible] నీ
వలపను నాకు [illegible] రాచిన [illegible]

ఉ. నీవును నేనుమాత్రము నిల్చి [illegible] యోగసుల్
పూవులవాడు [illegible] నెల్లురల్
గేవల [illegible] చిన [illegible] నా
యీవిధి లేని ప్రార్థన [illegible] హింపగ [illegible]

ఉ. వంచనబల్కి నీవగుచు [illegible] పట్టు [illegible] నె
గ్గించితి నన్ను నింతయు [illegible] చితి [illegible] లును మం [illegible] నా పా
లించుమ యింక బట్టు [illegible] భూప్రజాన [illegible]
దంచితవాంఛితీం, [illegible] పకువే దురాగ్రహా!

చ. కొడుకన దల్లిదండ్రులన [illegible] ముకే [illegible] బట్టునా
విడువక జీవితాంతమును బెట్టెబంధము, [illegible]
బడతి నిమేషకాలకృతబంధమ యెప్పటి [illegible]
యుడిగియపోవునో యనుట తుష్మ [illegible] నిలుచుగా విచిత్రమై

వ. మఱియు రాజు కోపోద్దీపితుండై

మ. తొలిధర్మంబది ముందె [illegible] నాతో నరిహా [illegible]
జలజాతాప్తునివంశపుర [illegible] సర్వ [illegible] జే [illegible]
గలద్రె పోవునుగా [illegible] యుగ్మం [illegible] యు [illegible]
వల నేమా [illegible] ము [illegible] వ్యాప్తి [illegible]

శా. ఏతాదృగ్వరయాచనాకు [illegible] నిన్ను [illegible] చి
తాత్రీ [illegible] జ్వాలమైన మార్గములలో [illegible] ధర్మ [illegible]
ప్రదేతాంతంబున [illegible] దశర [illegible] న నవ్వారి
జేతంబు [illegible]? చండశాసనత [illegible] నా యభీష్టం [illegible] ౨౩౨

ఉ. సూనరి గొట్టియర్ బలియఁజూచిన కైవడి తొల్లి పోఁరిలో
ప్రాణమునిల్పి నేఁడిపుడు రాముననీగమనవ్యథామతిన్
ప్రాణము తీయఁజూచెదవు పట్టి వధింపఁగ నేను గొట్టియం
గాను భవద్దురాశయనికాయనిబర్హణ మాచరించెదన్

ఉ. ఇంటికిఁ బెద్దయైన కొడుకే లెడుదానికి నేవిధంబునన్
వెంట జనించువాఁడు పృథివీపతి కాఁగలఁ డెవ్వరైననున్
వింటకుఁ గంటకున్ దగవు వేఁడగ వల్దటె? యిట్టికోర్కె నీ
వంటిది కోరఁగావలయు వట్టిన సిగ్గు త్యజించు జీవమై

క. ఏకాంచెమైన న్యాయపు
టాకారము గోచరించనట్టివరంబా,
యీ కోరుట? నిర్లజ్జా
ప్రాకృతరాజ్యమున కీవు పట్టమహిషివై

వ. మఱియు రాజు పరమదైన్యంబున

చ. విడువకు రాముపైనిఁగల ప్రేముడి మూఁడవసారికూడ నీ
కడుపునఁ బుట్టెదర్ భరతుకంటెను రాముఁడు జేఁష్ఠుకావుటన్
జెడుటయుఁ గల్గునే పఱయుఁ జెప్పితి వందయుఁ జెప్పితీవ వాఁ
డొడయఁడు కాగ భూమిప్రజ యుత్సవకోటికి నెక్కుఁ ఫక్కికల్

క. ఇవి చేతులు కావే యో
పవిఘాతవచోదురంత! బతిమాలెద నిం
తవుదాఁకఁ బెంచితివి యిం
తవుదాఁక ఘటింపకే వరానన! రామున్

చ కొడుకులకోసమై దిగులుకొంటి మొగంబుకు వాచి కంటి నీ
కొఁగుకును గాంచితిన్ మువురకున్ గడుఁ బెద్దను, ప్రేంచి కాని యీ
ముడి విడఁదీయరానిదిగఁ బొందితి రామునిలో నసుప్రజం
బిసి, యిసీయించకే ప్రజల యెల్లయుఁ బ్రార్థనగాఁగ వేఁడెదన్

చ. రఘుకుల మెల్లయున్ నరతరంబులఁ గొల్వఁగ నిన్ను దేవతా
పఘనవిధాశిలాప్రతిమ భాసిలఁ జేయుమనుమ్మ దేవళం
బఘటితపూర్వమం దునిచి 'యమ్మ' యటంచును నిన్నుఁ బిల్తునే
లఘుతమమైన యీరఘుకులంబు దయారసబుద్ధిఁ గాంచవే ౨౮౪

మ. ముని శృంగారరసంబుదోషము పదాంభోజంబులన్ దాఁకినాఁ
డను గాఁబోలు నఘంబు తత్సకల మీఁడంబో శిరోజాతవే
ష్టనమూర్ధాఖిలకేతనంబుగ నమస్కారంబుఁ గావించెదన్
గనఁగోవే దయ రాముఁ గానలకుఁ గాఁగానీకువే కైకయీ!

వ. తుదకు నిస్సహాయుఁడై రాజిట్లనియె

ఉ. ప్రాంశువు లెంతయున్ భరతుభావము లాతనిబుద్ధి కే యప
భ్రంశవుఁగార్యముల్ పనికిరావు నెఱుంగుదు నేను నాని నీ
యంశమునందు నీతలచినట్లు తలంపఁడు వాని నేసునన్
వంశపుమచ్చ దెచ్చెదవు వ్యర్థమెయాఁజుచు యింతయత్నముల్

క. ఒకవేళ రాముఁ డిగు జా
నకినైనం గాంచి ఝల్లనందగ చే యే
కొకిబికిచేనిది చెప్పెనె?
యకటా! నిన్నిట్టి వరము లడుగుమటంచున్

గీ. ఆటదానికిఁ గలుగు ధనాశ యెంతొ
యచని యెగవాని కుంపఁ గీర్త్యాశ యంత
ఆదరించునొ భరతుఁ డీ యమ్మగాగ
ప్రేమ నాడ్వించిపెట్టిన పృష్వాయెల్ల

క. మొదలఁ దనకున్న రాజ్యము
వదలుకొనం బట్టువె, నమువచ్చినదానిం
బదనుగల యెదఁగలానికి
వదలుకొనుట గోటిమీఁదిపనిగదవె చెపీ!

ఉ. నీ తొలినాటి గాముపము నించిన మక్కున యాస పెంపఁ బ్రా
ణాతురుఁడైనవాఁ డకుగ్నైన సనుస్తవిధాల నన్నిక్
రాతిరి వస్నిపోయిన కరాళిక నుచ్చ్వసఁ జిక్కి ప్రోగ్దుటన్
భీతిని బ్రార్థనాక్షరలను బెట్టిన కృష్ణమృగంబు కైవడిన్

వ. అని సమాసన్నవిలయవేళాతీవ్రనిశ్వాసంబున మూర్ఛితుండునవలె నైన

గీ. పతివచోభిముఖీనమా పడఁతియాత్మ
నిముసనిముసంబునకు నేదొ నిలువరించె
ఘూర్మితలేంద్రుఁడు దుఃఖవాచాలుఁడైనఁ
దరుణి కైకేయి దుఃఖని స్తబ్ధయయ్యె

ఉ. అంత మృదుచ్ఛటల్ సునిశితాతపముల్ సెరలాడెఁ బల్లవ
ప్రాంతతటీచకచ్చకితరాగములున్ గృతతాపగోపనా
త్యంతమనోహరంబులు లతాంతనితాంత రమద్వసంతసా
మంతశకుంతకూజితసమంతతఉద్భ్రమితానిలాధ్వమై

సీ. గంగాజలాపూర్ణకనకకుంభంబులు
సాగరాగతపద్మరాగమణులు
ధగధగలాడి, నూతనసమానీతక్షీ
తాంబరంబులు హేమదామములును
దళతళలాడి, గంధాగురుదధిఘృతం
బులుఁ బౌరజనమనోంబుజము లంత
దుకతుకలాడి, యౌదుంబరంబగు భద్ర
పీఠంబు వెలవెలై వెచ్చగిల్లి

వెచ్చపేలాలు పూవులవిప్పు ముడుత
లంది తెల్లన విఱుశ్యామలత వహించి
యభినవానీతరామభద్రాభిషేక
కలితసంభారములు నెండఁ గ్రాగిపోవ

చ. అటు మధుమాసవృక్షశిఖరాగ్రకిసాలయబంధ మూడ్చి తా
మిటు రఘుదేవుభద్రభుజ మెక్కెడు భాగ్యము దూరమైనఁ ద్రో
క్కుటపడుచున్ బ్రశస్తసుమకన్యలు వాలికయెంక లింత తా
కుటకును నోర్వలేక తలక్రుంగొని వాడుచు వత్త లయ్యెడున్

ఉ. తేరునఁగట్టి నిల్చినవి తెల్లనినాలుగుగుఱ్ఱముల్ సితాం
భోరుహకాంతిహైయై పొలుచుఁ బుంగవమున్ నిలుపోపలేక మా
లూరఫలాభమంజరితలోచనకోణములందుఁ జూచుచున్
నూరెల గిట్టలుం దిగిన చోటులు హారిచి మార్చి నిల్చెదున్ విశ్ల

ఉ. పంజరమందు నూతననిబద్ధము తా నలుకోపసింహమే
యంజకురాలిచే ముఖము నానిచి పంజరధాత్రి దారువుల్
నెంజిలి ఘూర్ణిలంగ రసనిర్భర వేణిక లూగి చొచ్చినన్
మంజరితాతపంబులు కుమారిలి కోసలు చిట్లిపోయెనున్

చ. ఉదయమె మావటీడు ప్రియమొప్పగఁ దమ్మలపాకుకట్టలం
బొదిగిన నల్లమందిడినఁ బొంచినమత్తు క్రమాన జారినన్
గదలిక తొట్రుపాటగుచు గంధగజేంద్రము మందఘీంకృతిన్
బదరుచు నెండచే నదుపుపట్టగరానివిధాన నిల్చెనున్

చ. ఇతరములెల్ల గుమ్మలగు నెండల కోర్చిననైననున్ దిర
స్కృతిఁ బచరించి నిల్చినవి కొంకు, వినూతనమృష్టకాంస్యని
ర్మితనిజయష్టికాంతి నెదిరించి విదల్చు ధనుస్సు, సన్నదో
వతిపార్శ్వోని యుల్లిపొరవాదర వెల్గుఁ గల్చు కత్తియున్

గీ. క్షోణినాథు నెదురుచూచు నశ్వపాదు
లాది గసియ, పైని నగ్గఘటిక,
లిప్తపిదపఁ, జివర లేనికాలంబుప
నెదురుచూచిచూచి శౌరుపొంది

ఉ. అంత సుమంత్రునింగని మహాజనశేషలు [illegible] పోయి భూ
కాంతుని మేలుకొల్పికొని క్షకొనిరండని ప్రొద్దుచూపినన్
మంత్రిరియున్ బదస్థలననూర్గముఁ ద్రొక్కుచుఁ బిన్నరాణి శు
ద్ధాంతగృహాప్రతానముసమీపరసాలములందుఁ జొచ్చుచున్.

చ. కృతయుగమాది రాఘవుల కేవలమంత్రియు వృద్ధనూర్తియున్
హితతముఁడైనవానికిని హెగ్గడికత్తెలు దారియీయఁగా
క్షితిపతి ప్రేమపుంబాలఁగి కేళిగృహంబునఁ బొంచి యందు ని
ర్గతుఁడంబు కోపగేహమున రాజును గాంచె నసేతచేతనున్

శా. కైకేయీమతిచాతురీకలితశృంగారక్రియాకల్పనా
నేకానేకహఉదాత్తచేతసునిఁ బృథ్వీశుఁ బ్రబోధింపఁగా
నై కేకేయియు నంతయయ్యెఁ దనమాటందుం దిరస్కారమున్
జేకొందంచు నెఱింగి తేనిని బ్రశంసించెన్ మనోజ్ఞంబుగన్ ౨౬౩

చ. అజసుత! నీయుపజ్ఞ మొకఁడౌచు నవగ్రహరాజిచారముల్
ప్రజల సమస్తమౌ బ్రదుకుబాటలలో సరిచేసి యష్టది
గ్గజములు నాదిశేషుఁడు నొకండును నీవును సర్వమైన ప
ద్మజభవసృష్టికిన్ బదిరథంబులు పట్టినయట్లు పొల్చెదున్

చ. అజసుత! సృష్టి చేయవలెనన్న తలం పుదయించువేళ స
ర్గజమగు బుద్ధిపూర్వకముగాఁ బెనుమాయను గ్రమ్మనిచ్చి వా
రిజపుటగర్భమౌళి నిదురించెడు క్షీరపయోధిశాయి య
క్కజమగురీతి నీయెడలఁ గన్పడెదున్ దినరాజదీధితీ!

చ. అజతనయా! నయాత్తధిషణా! కమణాతినిశాతధీనిధీ!
రజనిచరాన్వవాయభిదురప్రతిమానభుజార్గళా! నినున్
స్వజనమనోజ్ఞ వేలుపులసంగడికాఁడును తేఁడు వానకున్
గిజురగుస్వామితోడఁ బులకించినపోలికగాఁగఁ జెప్పెదన్

చ. అజధరణీశ్వరప్రియతమాత్మజ! నీవయి మెన్నిపున్నెముల్
రజన యొనర్చితో యవియ రాజిలి దున్నినమంటిగడ్డలో
బ్రజకును బాలవెల్లిపసిపాప కనంబడు, భూసురాళియున్
ద్రిజగతిఁ బొల్చు తెల్వి గుఱుతించు ధ్రువంబగు రావిపుల్లలో

ఉ. ఇందుమతీరసానతరసైకపవిత్రఫలాకృతీ! నినుం
బొందిన సూర్యతేజములుపొంకెఁ దదంతరవర్తి మాధవుం
డిందును నందు నెందుఁ జరియించెడుఁ గోసలసర్వధాత్రిసం
క్రందన! జన్నపుంబొగలు కట్టిన నల్లనిమేను దోపఁగన్

వ. అనిన నిందుమతీశబ్దశ్రవణమందమందసంజాతసంజ్ఞాపథుండు రాజు సుమంత్రుకెలను గాంచి 'యీమాటలతో నన్నుఁజంపివేయుచుంటి' వన, మంత్రి యాకంఠదుఃఖభారుఁడై యచటినుండి తొలఁగి నిలచి రాజుతో నేమనుటకుఁ దోపకుండినఁ గైకేయి కన్నులెత్తిక సుమంత్రునితో నిట్లనియె.

ఆ. పార్థివుండు రామపట్టాభిషేకచిం
తానిరంతతీవ్రతానిలె'ంత
హృదయుఁడయ్యె నీవు నేగి శ్రీరాముని
గొంచురమ్ము పనియుఁగొంతకలదు.—

క. అనిన సుమంత్రుఁడు తనలో
నన సందిగ్ధమగు రాజనందినివాక్యం
బునఁ దన కనుకూలార్థం
బును ఘటియించుకొని వేగమునఁ జనుదేరన్

ఆ. అరుగుచున్న మంత్రి యాత్మలో మఱల భూ
పాలువద్ద కేగవలయునన్న
యూహ తోడుతోడ నూగాడుచుండఁగా
నంతిపురము వెలికి నరుగుదెంచి

వ. అచట నానాదేశాధీశులయిన సార్వభౌములును మహారాజులును
రామాభిషేకదిదృక్షాప్రియులు కనిపించి యచటనే సుమంత్రుఁ
డాయనను గనుగొందమన్న మాటలతో నచ్చి.

క. మేమందఱమును వచ్చితి
మీమమ్మును మీదుగని కలుగంగా
నేమీ! యెవ్వరు లేరట
భూమీశ్వరుఁ డెచట? నీవుపోయి తెలుపుమా!

చ. అనిన సుమంత్రుఁ డేను పృథ్వీనాథుని ... నుదేవి గాఁ
జనియెద మీరలందఱును ... రఘువంశ ... ప్రోత్రివా
రినిధులు రామపట్టమునఁ బ్రీతిని ... దునిపట్టమున్ మిమున్
దనర నిరామయం బడిగెదన్ ధర ... నిచ్చి నచ్చెదన్

క. అని మాటల లోనికిం జని
జననాథునిఁగాంచి సీతశా...
ధుని! ...లోకని...
ఘని! ...వంశగగ...ను!.

ఉ. నీ రచియించు నీతిఁ గల నేర్పునకన్ ... మెల్ల సాగెన్
భూరమణా! యనన్ ధరం... నృప... యో...
త్రీ! రఘువంశబాలశశినిం గనినిమ్మను నీ ... యే
లా రుచియించ దక్కట! నృపా ... యనన్ ...

గీ. మంత్రి తలతోఁ గృతప్రణామముగ సాఁగి
కైకయిల్లు వీడి రాజమార్గమునఁ బోవ
రాజమార్గమ్ము రత్నతోరణవిరాజ
మానమార్గమ్ము శోభాసమమ్ము పొలిచె

క. రామాభిషేకగాథా
గ్రామమ్ములు చెవులు సోకఁగా మంత్రి కనెన్
శ్రీమత్తన్ గనకాచల
సామీప్యముఁ గన్న రామసద్మము నెదుటన్

సీ. ఇనుపతల్పులగుమ్మమును దాఁటి వచ్చెదు
వారికా నరుగులు వంద దాఁటి
కస్తూరినీళ్ళల కలయంపితావుల
ముత్యాలతోరణమ్ములను దాఁటి
నీటిబెగ్గురులయు నెమళుల కూఁతల
తోడి మల్లెదటిపూవుతోఁట దాఁటి
దోయిలించినచేతఁ ద్రోవ యిచ్చిన గుమ్మ
ములనున్న బంటులమూఁక దాఁటి
మూటకట్టినయట్టు వంగిపోయి నడచు
నట్టి మఱుగుజ్జుహెగ్గళ్ళపట్టు దాఁటి
రాముని ప్రియాపవాహ్యా ముద్దామమదగ
జమ్ము శత్రుంజయమ్ముకొట్టమ్ము దాఁటి

వ. శ్రీరామచంద్రపట్టాభిషేకప్రియకథాప్రాసంగికులయిన యనేకపౌర జానపదసమూహమ్ములఁ గడచి యంతిపురము సమీపించి యప్రమత్తులు నానాయుధధారులును గాషాయధారులయిన వేత్రపాణులును దనరాకకు వేఁచి చేతులు జోడించి దారియీయఁగా.

క. తనరాక రామచంద్రున
కును దెలియంబంచి సవిధకూటము తేరం
బనిచిన గుమ్మముకాఁపున్
వెనుజని రాఘవులమంత్రి ప్రీతాకృతుండై

సీ. ఎడమప్రక్కను నిల్చి పుడమికానుపు వీచు
నెమ్మివీవనగాలి నెఱులు దూల
నీమమ్ముచే నైన కోమలతనుకార్శ్య
మందమౌ మొగమున కందమీయ
ననవరాహామునెత్తురునుబోనిదియుఁ దాపి
బుగులుకొల్పెడు మేనిపూఁత యొప్ప
మేలిదుప్పటితోడి మేలిమిబంగరు
సెజ్జపై నందమ్ముచిందువాని
రామచంద్రునిఁ గాంచి తాఁ బ్రాంజలించి
సుఖము నడిగించుకొని యూరకుండె మంత్రి
యయ్య! రఘురామచంద్ర! మీయయ్య నిన్నుఁ
జూడ వాంఛించెనని సైకతోడ నుండె

చ. అనుసను రామచంద్రమనయనాంతరగ [illegible]
చను [illegible]
యన నొక [illegible]
తను గని తండ్రిరమ్మనియె [illegible]

క. అని చనియెడి శ్రీరాముని
గొనకొని ధాత్రీతనూజ గుమ్మనుదాఁకన్
జని యట నిలచి, శ్రీరా
మునిఁ గనులం గాంచు చచ్చనుగ నిలిచియె

ఉ. మీ యలచిన్ననాఁటి [illegible] మీకును శ్రీ [illegible]
కేమి మీకు, రాఘవులు కేవల [illegible] యస్వ-
న్యాయమె [illegible] బిల్చెడిల్
పోయి మఱి [illegible] శుభములన్ బడసొత్తు [illegible]

గీ. శచిమగఁడు తూర్పుదిక్కున, జముఁడు దక్షి
ణమునఁ బడమర వరుణుఁడు, నవనిసులకు
నోడయఁడు కుబేరదేవుండు నుత్తరమున
శ్రీరఘూత్తమ! నిన్ను రక్షింత్రుగాక

క. ఏనది కానిది యగు న
వ్వైన ముఖాంచలముతోడ నవనీజాతా
పాణిస్పర్శపరామ
ర్శానూనుఁడు రామచంద్రుఁ డచ్చటు కదలెన్

ఉ. ద్వారమునందు లక్ష్మణుఁ డుదారకృతాంజలి, రమ్యమధ్యమ
ద్వారమునందు సన్నిహితులై చను సన్నిహితుల్ సఖాళి, చ
న్దేరగ వెంట, సద్గుల గణించి ప్రసంగముచేసి వారితోఁ,
శ్రీరథమెక్కెఁ బావకపరీతశిఖారుణకేతనాంశువున్

సీ. పాదరూపునాల్కలు పొలిచిన దీప్తాగ్ని
యాహవనీయాభ మరద మెక్కె
మనుజులలోఁ బులిమ్రాది నొప్పెడు రాజు
పులితోలునాసనమ్మునఁ జెలంగె
హరిమణిస్తంభబాహారమ్యుఁడగు సామి
రథరాజతస్తంభరాజిఁ బట్టె
కడువిశాలిమ్ము మేఘస్వానమును మణి
హేమకాంతము రథమెక్కె స్వామి
మిలమిలలఁ గన్నులను మిఱుమిట్లు గొలుపు
తరణివర్ణసమగు నరదమ్ము నెక్కె
నెన్నుపిల్లలవలెఁ బరువెత్తె నంత
రాజు కాల్మోపు టెఱిఁగిన వాజిచయము

స్రగ్ధరము.
పర్జన్యాకృతి యరదంబెక్కెన్ మేఘపటలి యాగున్వైబ
గర్జించెన్ బృథునినదాభీలామోఘగతి ననన్ జక్ర
స్ఫూర్జన్నాదము లోలసెన్ దా సౌమిత్రి సురియతో వింటన్
ధూర్జాగ్రన్నయనము లొప్పన్ నిల్చుండె దొరకు వెన్నెక్కన్

చంద్రశేఖ.
శ్రీరామచంద్రరత్నశ్శితౌకధారాప యెల్లన్
సారామృతాభగీతాసంతానసంతానసూన
స్ఫారోత్త నందిబృందసాక్ష్యత్తమై చాపహస్తుల్
శూరాళి పూర్ణిమెల్లన్ జోదిళ్ళ సేవించుచుండన్

మధ్యాక్కర.

సౌధాగ్రభాగస్థసతులు శారదచంద్రాభవదను
సాధుమూర్తిని రాముఁ గాంచి సంతోషజలరాసు లగుచు
నీ ధీరు హారిమణిఖండభృత్సారు నెంచి కౌసల్య
బాధలన్నియు నిల్లె వెన్కపట్టగాఁ బ్రమదంబుఁ గాంచు

మధ్యాక్కర.

జనకభూమీనాథుదుహితృసకలప్రాగ్జన్మసంపదలు
కనులకు వెన్నెలవత్తిగా నైన కౌసల్యాబిడ్డ
తనువుగా నింద్రనీలమణి తనుకాంతి గలతలల్ గాగఁ
దనరారెఁ గోసలసర్వధరారాజధానీవీథులను

మధ్యాక్కర.

ఈకోసలావనిప్రజలు నెన్నెన్ని యెన్నెన్ని నోము
లీకాలమున నొగ్గినట్లు నెన్నెదు నచ్చటఁ జేయ
శోకదా! యీరామమూర్తి యుర్వికి నోకయిఁ గాంచుండె
నేకార్యము ఫలంబు పొందు నెప్పుడో యెవ్వరి కెఱుక?

మధ్యాక్కర.

అనుచు నానందాస్య లగుచు నాఁడెటు నంగనోక్తులును
వినిపించకయు నేదో సుంత వినిపించి ప్రియమునుగా వించు
చని పురీనికటంబు రామచంద్రుండు చక్కఁగా నగరు
పునుగు కస్తురి కమ్మతావి బుగులుగాఁ బొలుచు వీథులను

మధ్యాక్కర.

నానాజనాకీర్ణమైన నగరకంసింబునం దొర
ణానేకము కాస్ఫటికనవాంశులయాపణంబులను
గానన్ మరకతరత్నఘటితసంఘంబుల దీప్తి
యానంద మందిచ్చుచుండఁ బ్రాణమూలాంగిగాంగనను

మధ్యాక్కర.

అనుభవశాలులు వృద్ధు లరుదెంచి యయ్యా! శ్రీరామ!
మనువంశపతులు మీతండ్రి మఱి తాత మఱి తాత తాత
చనినట్టి చక్కని త్రోవఁ జనుమయ్య చక్కనినామి
యని నమస్కృతి దీవనలును నాఁడి తా రంతంతఁబోవ 300

మధ్యాక్కరం.

ఏ కెలంకునను జూచినను నీప్రక్క నీప్రక్క సఖులై
సాకుఁ జల్లగను శ్రీరామచంద్రుండు సకలభూప్రజలఁ
బాకారివలె నన్నయట్టి పలుకులే ప్రబలమై తోఁచె
మూఁకలందున నెమ్మదిగనె పోఁజొచ్చె మొల్లమై రథము

చంద్రరేఖ.

శ్రీరామచంద్రుఁ గంచున్ శ్రేయోఽవధిం బొందినట్టుల్
దూరంబుఁజూచి యట్లే తూఁగాడుచుండం బ్రజాళుల్
శ్రీరాముఁ గాంచలేకన్ సీమాంతమం దున్నవారల్
వారెంతో యాత్మనిందావ్యాపారనిర్మగ్నులౌచున్

క్ష్మాహారము.

వేత్రత్రోవను జనఁగా జుట్టెనంచు వెడలి శ్రీరాముం
డా తాపుల్ బడి ప్రజ దారియన్ దగ్గరయినత్రోవం బో
నై తేనింతన్ గనియెన్ మేఘానీకవారణ మౌన్నత్యం
బేటుంబోలిన మణికాంతిశ్రీ కంట నెసఁగ మిర్మిట్లై

చ. వెలిఁగెడు రాజసౌధముఁ బ్రవేశమునంది మహాధనుస్స్వలన్
బలిసినయట్టి రేతుకు లభంగురగుప్తి వెలుంగు మూఁడుక
క్ష్యలును పదాతిరక్షణఁ గృతాంతగృహంబులువోని రెండుక
క్ష్యలును గమించి రాఘవుఁడు నంతిపురంబును జొచ్చె నంతటన్

క. తోడితోడఁ దనుబడి రాకయ
పెడపెడఁ జనుచున్న నదుపు పెట్టఁగ ముట్టెం
బొడిచిన మృతిఁగను బిడ్డం
బడి దుఃఖాకారమైన వనశలలినలెన్

క. రాహుత్తు శత్రుబాణ
వ్యాహతుఁడై కాళ్లక్రిందఁ బడీన విరాళిన్
మోహారము పోలము తోలఁగక
యాహ్లాదదృశమైన యుత్తమాశ్వము వోలెన్   ౩౦౬

క. ముక్కుం జెవులుం జేతులుఁ
జెక్కింబడి యందమెల్ల జెడి దేవళపుం
బ్రక్కను నొరిగి శిలాత్మము
దక్క మిగులనట్టి దేవతాప్రతిమ నరేశా

గీ. ఉనికిగలుగుఁ దండ్రిఁ గనుచు నిర్విణ్ణుఁడై
పాదములను జేతఁబట్టి తాఁకు
సుఖముపొంది యెడఁదనుడి బిగ్గపట్టుకి
మొగిడి కైకపాదములకు మ్రొక్కి

శా. నీయాజ్ఞంబడి వచ్చినాఁడ నని తం[illegible]ంగాంచి [illegible]
చ్ఛాయాహారముగాఁగ నున్న పితృనాస్యం[illegible] గనుం[illegible]చుఁ [illegible]
కేయిం జూచి, యిదేమి తండ్రి మఱి నా కేలంబె నన్నం[illegible]
స్థాయిం జేయఁడు జుత్తుము[illegible] డాశ్చర్య[illegible] వాటిల్లెనున్

శా. అమ్మా! నేఁ గనిపించినన్ మఱియుఁ [illegible] లా[illegible]దధీపావ
శ్యమ్ముం బొంది గవుంగిలించు[illegible]ని [illegible]డంగి నా [illegible] నే
లమ్మా! పాదములందు నాకరముతో [illegible] గన్ను[illegible] పా
దమ్ముల్ పుల్కలఁజూచు[illegible] [illegible]గాంచ [illegible]ంచెయున్

చ. తెలియక యేమిచేసితినొ [illegible] యె[illegible]యు [illegible] ముకున్
బాలమగు [illegible] కన్నులిటు పుచ్చఁడ నాయె [illegible] [illegible]
గలిగిన నేనురాకమునుగా [illegible] [illegible] [illegible]
మ్రులకును నెంతకోప మగునో [illegible] నింత[illegible] [illegible]కుంక గన్

మ. ఒకయేదో [illegible]దంపుదోస మని [illegible] నూహిం[illegible]. [illegible]
నికిఁ దానింతటి [illegible]న్యముం గలుగునే [illegible]
తకు నేఁ [illegible]లుదునా? ధరాం[illegible]తికి నేతొ[illegible] [illegible]
తక మే నేమి [illegible]యుం[illegible] [illegible]మం[illegible]బయ్యె.

గీ. తండ్రి ముఖనిర్గతము [illegible] జొక్కు.
నీలభృంగమ్మ! నేను దక్షిలవము ల
వంగపు మొగ్గయంతటి పలుకు [illegible]
వినఁగరాదట్టె? తీవ్రమే యనుచు నేను

మ. తనయా! నంబడి యగ్నిలో దుముక నే? తానింత 'ఊఁ' యన్నచో
వనధిం దూఁక నె? యేమిచేయ నని చెప్పన్ వచ్చు, నాతండ్రి నా
కును ప్రత్యక్షమురారి, యే విషవృదాకుస్వీన్న గండాంతరా
స్థిని నిద్రింపుమటన్నఁ బోయి మఱి నిద్రింపన్? వచింపంగదే

మ. అని కైకేయి మొగంబువంకఁ గని యాస్యంబందు నా రాణి పా
టున నిప్పుల్ కనుజేటలన్ జెఱిగినట్టుల్ చూడ 'నేమమ్మ!' నీ
కును నాపై నది యంత వచ్చెనటవే కోపమ్ము! నేనై పొన
ర్చిన దోసమ్మది మీదు దంపతులకుం జెప్పంగదే నావుడున్

శా. ఆకంఠమ్ముగ వచ్చు దుఃఖమును గోపావేశమున్ నేత్ర రే
ఖాకోణమ్మున యత్నమై యదిమి చిక్కంబట్టి దంతద్వయా
స్తోకాఘట్టనఁ జేసి క్రేఁబెదవి నెత్రుంజిమ్మ నల్లంత నే
పాఁకంబట్టిన పొంగునన్ వెనుకపాటావేశ కీరీతిగన్

క. అప్పనోయీ రాఘవుఁడ! పి
తృవాక్యపరిపాలనంబు దెప్పరమై పా
ల్యవిధిం గొప్పరమా వ్రత
మవినయులకుఁ జేతఁగానిదగు వ్రతముసుమీ!

క అది నీవు చేయఁగలవా?
మొదలిడి పట్టాభిషేకమునకును యువరా
ట్పదమునకు సిద్ధపడితివి,
మది నాలోచించి బదులు మాటాడు మనన్

చ. దశరథపుత్రు నేత్రములఁ దారక లీరిక లెత్తినట్లుగన్
భ్రశమితమై యెదో స్మరణభావము కొట్టినయట్లు తోఁచి ధీ
దశ పులకించి యిట్లనియెఁ దల్లి! యహల్యకు గౌతమర్షి దే
వి శమితలాలసాహృదయవీథికి నీకును నాత్మ యొక్కఁడా?

క నీ చెప్పినదవు వ్రతమును
ప్రాచీనోత్తమమహర్షిభార్య లహల్యల్
మోచాఫలమధురిమగురు
వాచాలలు చెప్పిరమ్మ! పరమహితమ్ముగన్! ౩౨౦

మ. తొలుతన్ జ్ఞాపకమున్నదో మఱియు లేదో నీకు, నే సీతఁ బెం
డ్లియై యింటికి వచ్చువో రథములన్ నే నమ్మౌనిఁ జెప్ప య
ల్లలఁ దోలించితి నామె రమ్యగ నహల్యాదేవతాపన్నశా
లల, కానాటి గురూపదేశవిధి యోలా విస్మృతిం గాంచెనన్

గీ. కైక కన్నులు చిన్నవిగాఁగఁ జేసి
చిన్నిసూదులు గ్రుచ్చిన చెలువు గాఁగ
నల్ల రాఘవు హృదయంబు యాగపద్మ
ముకుళవికసనకారియౌఁబోల్కి గాంచి

చ. మును వల నాకు రెండువరముల్ దయచేసెను నీదు తండ్రి, దా
నను నొకదాన నీవునయినన్ బదునాలుగువత్సరంబు లే
గనువలె వెంబడిం జటివి కానకు, రెండవదానఁ జేసి నా
తనుభవుఁ డిప్పుడే సకలధాత్రికి నీవలె రాజు కావలెన్'

శా. రామా! యిన్నిదినాలు దాఁచితినిరా రక్షోవిధంబై సప
త్నీమాత్సర్యము నేఁడు బ్రద్దలయి పంకేన్ గండ్రకొన్నన్ ధను
శ్శ్రీమత్పాణివి నీవు నొంటరివి నీసేమంబు క్లిష్టంబె యా
నో మాటిచ్చిన మీదు రాఘవులు పోగో సత్యవాక్యాలసన్

శా. రక్షోజాతిని నాదుయానవదశాప్రాచుర్యముం బొందు వృ
ద్ధక్షోణీపతి నీదుతండ్రికిని జేతఃకామమున్ జాన దా
రా! క్షోణీభరవారణావతరణప్రాచీనలీలాకృతీ!
దక్షుం డొక్కఁడ వీవు భూమిపతినత్రెంబా వరవ్యక్తికిన్

క. అడిగిన దేమో యడిగితి
బుడుతఁడ! మునుమాఁచి తట్టిపోయుఁను తండ్రిం
బడి నీవును దఱిమితఱిమి
యడిగించినతండ్రి యిట్టులైనాఁడుగదా!'

శా. నాకున్ నీకృతమైన యేయపకృతిన్ నాకోర్కి యిట్లు నటుం
చాకారించెదవేమొ? చెప్పితినిగాదా నేను రక్షస్సునం
తే కా దెంతయుఁ గోసలాధిపసుతా హృత్క్షేత్రకుద్దాలన
ప్రాకామ్యాకృతి నీవెఱుంగవు నన్న్, రాజో యెఱుంగున్ నన్న్

క. మా మువ్వురు రాణులకును
స్వామీ! పుత్త్రికులు మీరు జన్మింతు రటం
చేమో యెఱుఁగుదు నెప్పుడో
యీ మంచియనేహ మెంచి యిట్టులు సేయన్

శా. ఆయెంబో, నను బెంచినట్టిదికదా యా రండ, కాండీరుఁ డౌ
దో యాష్టీకుఁడ వౌదొ, యమ్ములను ముద్దాయంగ వెద్దాయన
ధ్యాయాధ్యాయము చాపశిక్షణకళల్ దైతక్కు లాడించినా
వే యా మంథర, యూరకే చనునటోయీ చిన్నికార్యంబులేల్

మ. అనుచుం జేయు ప్రసంగవాహినిబడిన్ బ్రారంభదుఃఖంబు తోఁ
పని యుద్విగ్నగళస్వనం బెసఁగ సంబంధించుఁ దల్లిన్ గనుం
గొనలన్ దెల్వని నవ్వునన్ రఘుకులాకూపారజైవాతృకుం
డును గన్గొంచును నిట్లు చెప్పె మృదుపాంసుప్రౌఢగండాగ్రుఁడై

ఉ. నీయుపకారముల్ మఱువనే మఱి యో జననీ! యెవండుగా
నీ యొకసత్కృతిన్ సలుప నీవగు దింకొక రౌదు రెవ్వరో
చేయక మే సహాయపడి చేయఁగరాదును దత్ఫలంబు రాఁ
జేయఁగరాదు లోకమున సేమము త్వాదృశులందు నిల్చెనున్

మ. జననీ! యేమహనీయులైన నుపదేశం బిచ్చినన్ దాని భా
వనయున్ భావనగాఁగ నిల్చిన ఫలంబా! దేవతామూర్తి ని
న్నునుబోలెం జనుదెంచి యాచరణమందుం జూన్పకున్నన్ నిరున్
నిను మన్నింతు నహల్యకన్నను హిమానీసత్కృపారాశిగన్

ఉ. ఏ వరయుగ్మ మీ వడిగి తే వరయుగ్మము రాజొసంగె నే
నా వరయుగ్మపాలనకృతార్థజనుష్కుఁడ నైతినేని నా
యా వరపాలనార్త్తసుకృతాఖిలదివ్యత యందుఁ దల్లి! శ్రీ
దేవత వీవు, నన్ననుమతింపుము నీదు పదార్చకుండుగా

చ వసుధయు దీనివెంటఁబడి వచ్చెడుఁ జొక్కులు తన్పు లింతయున్
ముసరవు నా మనస్సునను బున్నెపుకర్జ మొకండుసేయు నూ
హాసారెది నా యెడంద మఱి యాఁచినయట్టుల నివ్వె యాఁచ వీ
రస మది నీకునిచ్చిన వరంబున బుట్టిన సేగి కాదు చే ౩౩౮

మ. తనునాళంబుల సూర్యతేజములసంతానంబు నా యందుం బో
లెను నా తమ్మునియందునుం గలవ లక్ష్మీ నెను పూల్వంద్రిమా
టను బాలింతు నతండు మత్పితృకిరీటం బందుం బ్రాలించు నా
క్కనికిన్ రెండవపుత్రోవ లాక్కవా యేగన్ వీలటు చెప్పనూ!

క. నీ వడిగినయది మతియును
భూవిభుం డిచ్చినది యిపుడు భూపతి మానం
బే వెలయించెడు నిజ మని
నా వరపాలనమె మిగిలినది కాదటవే!

ఉ. ఇంకొకతల్లియైనయెడ నేనును గానకుం బోవు ... నా
వంకన కోరియుండు, ... యెఱింగినబ ... యాట నా
తంకములేక నేల తొలిదాని ... భూ
పాంకము తమ్మునందు నెఱపాటుగ ...!

చ. కడంకను వెంటనే జటిని ... గుం
బొడమెడు సందియా ...
గడువడి నిల్లు ముందువెనుక ... యంగా
నొడికము కల్గి చేయవలె ... భద్ర ...

చ. కొడుకునకున్ శుభం బలము ... కె యె
క్కుడుగ్రవతముల్ పొనర్చు ... తల్లికిన్
వడిం జని యెల్లదేవతల వాంఛలకున్ ... చు నే
నొడంబడంజేసి పోవనలయున్ గన యం ... నాయ నే!

మ. అభిషేకాగ్ర గృహీతపావనజల ...
శుభమూర్తిన్ జను దెంచు ... హిం ...
శుభముల్ వంగలకం ... శుభ ... ల్పి వీ
తభయుం జేసి చనంగనొం గదవె ! ... ల మార్గంగ దే!

ఉ. ఏదియు మాటయున్ బలుకు నేది శిలాకృతి రామ ...
వాదము నంతయున్ వినెడునాతండు దా విననట్టివాడుగా
గాదని యానటంచు నసం గాని విచిత్రదశావిపత్తిలో
నాదిన తండ్రికిన్ రఘుకులోత్తముం డంత ప్రదక్షిణించుచుం ౩౪౧

ఉ. నైకకుసుం బ్రదక్షిణముగాఁ జన నాయమ మానసోపరే
ఖాకృతి నిశ్చలాకృతియునై రఘుబాలు ప్రదక్షిణంబునన్
గోక చెఱంగు రాఘువునకున్ గొనతాఁకెడునట్లు వీచి కో
పాకరమానసాంతరహృదంతరమందలి ప్రేమఁ జూపఁగాన్

గీ. అంత రాముఁడు మందహాసాననార
విందసుందరదర్శనావిష్కృతాంత
రుదితతీవ్రవ్రతాచరణోహఁ డమ్మ!
పూర్ణముగ దయయుంచుము పోయివత్తు

మ. అని యానందముచేత లక్ష్మణునితో నాడన్ సుమంత్రున్ వచిం
పను వారింగని వారిమోములు క్షుధాభావంబుచే నెట్లునై
యునికిం బల్కకపోవఁగాఁ దోడఁగె సర్వోహ ప్రపంచాతివ
ర్తనుఁడై రాముఁడు లక్ష్మణుండు వెనుకన్ రాఁ గోపియై చాపియై

శా. రాముండుం జనుచుండఁగా ధరణిభృత్ప్రాసాదజాలంబులన్
వామానేకనితాంతశోకమయరావంబుల్ వినన్ వచ్చె శ్రీ
రాముండున్ దనతండ్రికిన్ గలుగు భార్యల్ వేలనున్ దల్లిఁ దా
నే మాద్రిం గను నట్లు గాంచుటను వారెంతేని శోకింపఁగన్

గీ. రాముఁడును దల్లియంతిపురంబుఁ జేరి
తొలికవాటంబునన్ ముదుసలియుఁ బూజ్యుఁ
డైన ప్రతిహారి లేవఁగా నైన లేక
లేవఁబోయినవాని శాలీనవదను

మ. కని తాతా! మఱి నీవు లేవవలెనా? కాకుత్స్థునిం జిన్నినా
టనుగోలెన్ దనయంకసీమ నునుపీటంజేసి కూర్చుండఁజే
సిన నీవున్ బళి! యంచు నాపి దయచేసెన్ లోనికిన్ దోడుతో
డన తత్రత్యు లనేక సేవకులు వెంటన్ గౌరవం బూనఁగా

వ. వేదసంపన్నులు వృద్ధులుఁ బ్రాజ్ఞు లభిసత్కృతులయిన బ్రాహ్మణులను
ద్వితీయకక్ష్యయందును ద్వారరక్షణతత్పరలైన ముదుసలియవ్వలను
బాలికలను సేమంబడుగఁబడినవారిని దృతీయకక్ష్యయందును గాంచి
తల్లియున్నచోటికిఁబోయి నిశాజాగరరక్తనేత్రను బ్రాతర్విష్ణుపూజా

వ్రతధారిణిని వ్రతపరాయణతాసంతోషవదనారవిందను హుతాశన జ్వాలాహవిర్దానయంత్రిం దల్లిని దధ్యక్షతఘృతమోదకలాజమాల్య పాయసకృసరసమిత్పూర్ణకుంభాదిసర్వహవిస్సంభారమధ్యస్థిత మహాలక్ష్మీదేవతాసదృశాకృతిని గాంచి నమస్కరించిన నామె

ఉ. ఆఁచిన ప్రేమ రాఘవుని యాస్యము చెంకన నొప్పవేయకన్
జూచి మఱింత లేచి ప్రియసూనునిఁ గౌఁగిటిఁ జేర్చి జుప్పి మూఁ
జూచి శిరంబు మున్ నిమురుచొప్పనఁ జేతులు సాఁచి కన్నులం
దోఁచిన చెమ్మతోఁ బ్రియసుతున్ గనులందుచుఁ జూచి యిట్లనెన్

ఉ. నా పసితండ్రి! పూర్వమున నా పొనరించిన సద్వ్రతాళికిన్
రూపమ! పూర్వరాఘవులు రూపితధర్మలు దిగ్దిగంతర
వ్యాపితకీర్తు లైన ఋషు లందిన యొల్లెఁటి ధర్మకీర్తులుం
జేపడుఁ గాక నీకు రఘుపుంగవ! నీదు కులానురూపమై

గీ. అన్న మాటకుఁ బిసరు వెన్కాడనట్టి
నీదు జనకుని దర్శింపఁబోదుగాక
ఆయనయు నిన్ను యౌవరాజ్యంబునందుఁ
గృతవచస్కుఁడు సమభిషేకింపఁగలఁడు

శా. ప్రౌఢైశ్వర్యజుషుఁ యంతవేళకును నాఁబూ! పంతఁ బ్రోవ రత్నపుం
గద్దెన్ వెన్నును వాల్చి రంగపతి నైగంగనొందం బు నీ యౌరపు
మ్మూర్ధన్, నీమను దోసమంటదుసుమీ! మూఁజూచి పోవయ్య, నా
యొద్దన్ గొంచెముసేపు శాంతముగఁ గూర్చున్నట్లుగా నయ్యెడిన్

చ. తనవదనంబునందుఁ బినతల్లియుఁ గోర్కె నీకు ఐశ్వర్యముం
జొనుపదు, మందహాసనవసుంపరమంథర కాంతి చెక్కులం
దున విడిపోదు నిచ్చలు కనుంగొనుతల్లికి నె గని
కనుక నిపుణ్ణిదున్ సెలవుఁ గైకొన వచ్చె నటంచు నా

శా. అంతన్ రాముఁడు తల్లి యీసేటిపు రాజ్యాశామహోదంతపున్
సంతోసంబునుఁగాంచి భీతిని మనస్సంకల్పవైరాగ్యవి
క్రాంతిన్ కొంతకుఁగొంత యొప్పిలఁగాఁ గన్పట్టె యూర్ధ్వత్వప్ర
త్యాంతంబున్ మును లోన నొంచమికిఁ జింతాక్రాంతి యల్లంత గాన్

శా. అమ్మా! యింకను నీవు పూర్వపువిధంబై పల్కుచున్నావు రా
జ్యమ్ముం గా లేదును రాజదర్శనము లే దత్యంతశీఘ్రంబుగాఁ
బోవమ్మా! వే పదునాలు గేడులు వనంబుం జేరి యందుండ రా
జ్యమ్మందా భరతుండు నేలు నను రాజాజ్ఞ గా వినంగాంచమిఁకన్

క. నీవద్ద సెలవుఁ గైకొని
పోవలెనని వచ్చినాఁడ భూనృపుత్రహు నా
జ్ఞావెఖరి జా గోపదు
నీ వింతకు ధైర్యమెల్ల నిలుపఁగవలయున్

మ. తనకుం జేరువగాఁగ నల్లధరణిన్ దా మేయుచున్నట్టి బి
డ్డను ద్రాగ్గంఘనవిద్యుదుజ్వలపటిష్ఠంబైన యే వ్యాఘ్రియో
కనుచుండంగను వేసికొంచుఁ జనఁగాఁ గాల్లాదఁగా లేకపో
యిన లేటింబలె నామె తేలుఁ గనుదోయిం గుప్పకూలంబడెన్

క. వైరాగ్యనిష్ఠుఁ డయ్యును
శ్రీరాముఁడు మాతృదేవి క్షితి నొఱగుటచే
వే రాపు పొంది తల్లిని
గారాపుంబిడ్డవోలెఁ గౌఁగిటఁ బూనెన్

గీ. ఎత్తి ప్రక్కనున్న మెత్తనిసెజ్జపైఁ
జేర్చి యమ్మ! యింత సేగి యేల
పడెదటంచు నామె పాదాంబుజమ్ముల
నూను బాహుయుగము నొత్తుచుండు

వ. అంత రామాంకమ్మున సేదదేరి నిరంగుళీయకము నల్పకంకణశాలీన
మైన హస్తద్వయమ్మున కొడుకుమేను బుజుకుచుఁ గౌసల్య యిట్లనియె

గీ. బుడుతఁడా! నీవు కడుపునఁ బడకయున్న
నే సుఖంపడియుండునోయీ కుమార!
కష్టమైనను గాసి సుఖాశ లేని
కష్టమైనను నిజము సుఖంబె యగును

ఉ. సంతును లేని చానకును సంతును లేదను టొక్కదుఃఖమే
సంతును గల్గు చానకును జక్కని నీయటువంటి బిడ్డయుం
గంతునివంటివాఁడును జగత్ప్రియపాలన పొంది తేఁడునుం
మంతిరి కాఁగలట్టేఁడు కుమారుఁడు కల్గిన వేయిదుఃఖముల్

గీ. భర్త రాజ్యమ్మది స్వరాజ్యపదవి కొడుకు
రాజ్య మది పరరాజ్య మం బ్రథయుఁ గలదు
అకట! మొదటిది విపరీతమయ్యె నాకు
రెండవది యిట్లుగా విపరీతమయ్యె

సీ. ఆయన వచ్చి తా నడుగఁగా దత్తగ
యీయమంచనుట యదేటిపాడి?
ఆ రీతిగా నీదు నప్పగానైనను
ననుఁ గష్టముల నాదుకొనఁగ లేదు
నలుసంత బిడ్డ వున్నావు నీ తలమున
నైన సుఖంపడ నగునటంచుఁ
గట్టిన యీనట్టి గాలిమేడలు నేఁడు
గాలిమేడలుగాఁగఁ దేలిపోయె
నాది యేకాకిబ్రదుకయ్యె నాయనా! యెం
కొక్కజీవికి నిద్ది యొకొక్కబ్రదుకు
సీతఁ గొనివచ్చునప్పుడు చెప్పినావు
జ్ఞాపకం బున్నదిర సమజ్ఞానిధాన!

చ. విరిగినపాలకన్న సులు నే యిటువంటిని మున్నె, నీవుగా
దొర వగుదన్న క్రొంబెరిమతో నొకనాఁటికము వచ్చె, గారికిం
విరుగుడు పుట్టినీవీటుల వెళ్ళి నేపటఁ దోఁట ...
బురుగును దుల్పినట్లు దులుపుక పోదువా! మగధానాయక!

క. ఈ రాజుకోట మునుపే
పరాగత మంచు లేదు బాలక! నాకుం
నా రాముఁడంచు లేఁడో
ఓరా! కౌసల్య యున్నదని యున్నదియా?

గీ. పడగ పగ పాము చుట్టమా పడతి కంచు
నదియు సంతోషపడితి మున్నదియు నేఁడు
మొదటఁ గ్రాచిన కాయతో ముషిణి ముషిణి
గాఁగఁ దెలియంగవచ్చినకరణి తోఁచె

ఉ. అక్కట నీ వియోగభరమంచును నేగతి నోర్చుదాన? నీ
చిక్కినమేన నోము లెవిచేసిన నిఁక మఱువంగవచ్చు? నీ
దిక్కఱు నేను నా జమునిదేశమునందును భారమౌదునో?
యెక్కడివార్త చెప్పితివి యీ యసుఖాకృతియైన తల్లికిన్

శా. నీవున్నప్పుడె దిక్కు లేదుగద తండ్రీ! నాకు నీ వెచ్చటో
యే వైదేశికుఁడై చరించెదవొ? ఆ యేవేళనో! ప్రాణముల్
పో పీ మొండికి నప్పుడీ జనములుం బూజింత్రురా నన్ను? నీ
యావేశం బౌకఁడే విచిత్రమగునయ్యా! భావనాసంయమీ!

క అని దీనకపోతింబలె
వనరుచునున్నట్టి సాధ్విఁ బట్టపురాణిం
గని యెంతకు బిగ్గంబ
ట్టిన కోపాగ్నికలును ప్రకటీకృతి పొందన్

క. సౌమిత్రి ఘూర్ణదుకొని యా
ర్యా! మానవనాథునాజ్ఞ యగ్రజుఁ డిట్టుల్
తా మన్నించుట నాకును
నేమో యిష్టమ్ముకాద యెంత తలఁచినన్

శా మాకంటెన్ మఱి పెద్దవాఁడయిన రామస్వామి యెట్లైననున్
క్ష్మాకాంతుం డది కాకతప్పదు, ప్రశస్యంబైన యా శీలమో!
యా కోదండమహోగ్రశిక్షణమొ! నాయందౌనొ? శత్రుఘ్నునం
దో? కాదా భరతుండు మాత్రము కలాఁడో? కాశ్యపీరక్షకై

క. తనతల్లియందు జనకున
కనితరమగు వలపు గలుగు టధికపుగుణమో?
మనుజేశుఁ డన్నఁ దేజ
స్సనాథుడును శీలి యగుట చనదే ప్రజకున్- 323

క. ఒక యాఁటదానిమాటకు
వికృతుండై రాజు వింతవింతలు సేయన్
చకితులయి యెల్లప్రజలును
నొక యేమియుఁ జేయ కూరకుందురె ధాత్రిన్

శా. నాకున్ రాముఁడె దేవుఁ డాయన వనాంతం బేగ నేఁ జూడలే
నీ కోదండవినిర్గతాశుగములన్ హింసింతు నెవ్వండు కా
నీ కాదన్నను, గోసలావనిఁ గలం డెవ్వండు గాధేయశి
ష్యాకూలంకషశస్త్రసంచలదుపజ్ఞన్ దట్టుకోఁజాలఁగన్

శా. దక్షత్వంబున గుంపుగుంపులయి యీ ధాత్రీప్రజల్ కైకయీ
పక్షంబూనిన నొక్క-యమ్మ విడలింపంజాలు నీ మూఁకలన్
కక్షన్ రా జెదురైనఁ దండ్రి యనువాక్యం బింతయున్ లేదు లో
కక్షోభంబయినన్ సరే సకలశిష్టాత్రివ్రతం బొల్చెదన్

చ. అనయము పంచిపోయె మనయందును వారికిలేదు, వారి యం
దున మనకేల చెప్ప, భరతుండును దమ్ముఁడు కాఁడు నీకు నా
కును మఱి కాదదేదియొ నిగూఢము గాఁగను నిన్నినాళ్లు లో
నను గుమిలించుకొన్న కరణంబులు నేటికి వెళ్లఁబట్టఁగా

చ. కడకును నేటినేళకును గాటికిఁ గాళ్లలు చాచునేళ నీ
యొడయఁడు కామరాజ్ఞపికి నూరక యిట్టుల లొంగిపోయి యీ
పుడమివెలంది మాళిపయిఁ బూడెలుకల్గిన రత్నమండనం
బొడిచినఁ జూచుచుండి యెనఁ డూరకయుండును జానహాస్యుఁ, డే

క. ఒకకొలికికిఁ దెచ్చెద నీ
సకలావని సాధుసరణిఁ జననేరని తం
డ్రికిఁ దండ్రితనము లేదును
వికృతులయెడ బంధుతావివేచన మేలో?

ఉ. కండలుసేసి కాకులకు గ్రద్దలకున్ బడవైతు నీప్రజా
తండము నడ్డపైచనిన ధారణినాథుని వారిమంత్రులన్
గొండొక యూరకుండు, కయికొన్న ధనుస్సకలాగమాస్త్రశ్రే
రుండతఁ జీల్చిచించి పెన్ప్రోవులు పెట్టెద శత్రుసంహతిన్ ౩౮౦

మ. అను సౌమిత్రివచస్సులన్ వినుచు నాశాంకూరదీప్తాస్యయై
యనెఁ గౌసల్యయు, లక్ష్మణుం డనిన వృత్తాంతంబు విన్నావుగా,
మనమం దిష్టముగాఁగ నున్నయెడ నామ్రాద్రిం బొనర్పంగ దే
ననుఁ గైకేయికి నప్పగించి చను టెన్న న్నీకునుం బాడియే?

మ. రహిం ధర్మిష్ఠుఁడవైన, ధర్మము నొనర్పం గోర్కియుం గల్గెనే
బహిర్వృత్తిగుల్ రిపురాజికిన్ వదలిపోవన్ న్యాయమా తల్లినిన్
వహాకల్పంబగు నీబుజంబు విడిపోవన్ ధాత్రి యేరీతి సం
దహనోదగ్రశుచావిదీన యగు నేత్రద్రీతి నాకుం దగున్

మ. సొరిదిన్ గాశ్యపుఁడన్నవాఁడు తొలి శుశ్రూషించి తల్లిన్ గృహాం
తరసీమం జనె దేవలోకములు, మంతవ్యంబగున్ ధర్మ మే
కరణిన్ నీజనకుండు నీకగునో, నిక్కం బాగతిన్ నేనునున్
బరమంబై చను శ్రద్ధఁ దల్లిపలుకుల్ పాలింపనౌనేకదా!

క. నీవరిగిన నే బ్రదుకను
నీ వరుగుట కనుమతింప నేను
సేవాజనసీశుశ్రూ
షావేశము తెచ్చికొనుమురా! రఘుతిలకా!

క. అన రాముం డిట్లనియెను
జననీ! నేఁ దండ్రిమాట జవదాటఁగ నో
పను గైకదోస మేమియుఁ
గనిపింపద యిందు ధరణికాంతునిమాటన్

చ. పుడమిని బావుకొన్నటుల భోగములన్నియుఁ బొందఁజూచుటల్
జడులగు కామచారులకు సాజము ధర్మ మెవండుగాని కో
రెడుఁ గడు నల్పసౌఖ్యవిధురీకృతచిత్తుఁడు, కండుమాని చో
ప్పడుఁ బితృవాక్యపాలనశుభంబును గోవధ మైనఁ జేయఁడే!

మ మనపూర్వుల్ సగరాత్మజాతు లఖిలక్ష్మోద్రవ్వి భూమిస్థజం
తునికాయంబును గోట్లు లక్షలు మృతిన్ డొంగన్ విహారంబు చే
సినదెల్లన్ బితృవాక్యపాలనభుజాక్షేపంబె ధర్మేతరం
బని చెప్పన్ గలదే తదీయకృతి నూహాక్షేతపారమ్యమున్ 3ఆ2

మ. ఒక యే యూరును జేరలేనివగు ద్వైతోద్యద్దేకముల్ మాన్పి శూ
రకదంబంబునయందు శూరుఁ డను పేరన్ నేను జెల్లన్ గృపా
ప్రకటీభూతమనస్కుఁ జేలె నను నంబా జానుదగుస్వ్యాంతు నా
యకనున్ రేణుకఁ దల్లిఁ జంపెఁగదవే, యా తంత్రియానం బడిన్

గీ. ఇది పురాదేవసములైన బుషులచేతఁ
జేయఁబడినది నే నట్లె చేయువాఁడ
నిది సనాతనధర్మంబ యిద్దిచేయఁ
దరతరమ్ముల కిద్ది యాదర్శకంబు

వ. అని సౌమిత్రిం గాంచి యిట్లనియె

క. నాయెడ నీకుం గలిగిన
ప్రేమోభావంబు ననధి పెట్టెంయది పం
స్థ్యాయధురావహము సదా
జేయము నీశౌర్యరేఖ క్షితి నెంచ్రినన్

శా. నాతల్లిం గోటిమాటలాడి కన్నన్ స్వం [illegible] గాం[illegible] నే
నీతిం [illegible] గాథపూరితస్ఫూర్తి మానిత [illegible] దేశాశ్రయం
బాకి తీర్థంకరుఁ [illegible] మాని మును నా [illegible]ంది[illegible], నీ [illegible]
[illegible]మర్మముగాఁగఁ [illegible] మదియుం [illegible]ంచునా? యిచ్చటన్

మ. ఒకధర్మంబును నాశ్రయించి మటియే [illegible] తల్లియో [illegible]యో
చకితుండై చను బ్రాహ్మణంకో పలు[illegible] [illegible] యా[illegible] [illegible]
రకపోఁ డీ మువురంను నెవ్వాగు నధన్మప్రా[illegible]యం [illegible] రే
నొక యొన్వంతును జేయ మింపలి రహ[illegible] [illegible]నుని!

ఉ. ఇంపగు నీమహార్ఘమును నెంచి వృథా జననీను [illegible]
బెంపకునుంచుఁ దల్లిఁగని పెగ్గయు దుఃఖము మాని [illegible]
పింపవె నాకు దీవనలు పెట్టవె! [illegible]పదునాలు [illegible] కే
కొంపలు మున్గెనా! తిరిగి కోసల మేగెద నింతలోపలన్

శా. సౌమిత్రింబడి నీవుచేసిన వచస్సంతాస మిం[illegible] న నీ
నీమంబున్ మతిశుద్ధియున్ సకలరాజ్యత్వం బు [illegible]చునా?
ఆమోదింపుము మాటకున్ దిగుగుమా టంపీకు మా ధర్మ[illegible]
ద్ధామం బచ్చసనాతనంబు శుభసంధాదిప్రప మ్రపాత్రతా! ౩౬౫

మ. అని సౌమిత్రిని గాంచి యొక్కరుఁడు బాహాశౌర్యదీప్రుండయేఁ
వనధుల్ నాల్గిట నంపనిప్పు లురలింపన్ జూచుటే ధర్మమా?
తనశక్తిన్ గుదియించి ధర్మకలనాతాత్పర్యమార్గంబునం
దునసే పోవుట దేవతాపథము వేర్వేరల్ సురారాతికా

మ. తనకుం జియ్యయుఁబట్టి క్రూరమృగయూథం బమ్మ నాన్నంచు నే
రని దీ మానవలోక మా పగిదివారా? ధర్మమన్నట్టి చి
క్కని యా చక్కనివస్తు వెచ్చటనో స్వర్గంబందునా కల్గు, నీ
కును నాకున్ మది సాధువైన యెడలన్ గూలంకషం బిచ్చుటన్

క. పలుమంది బాహుబలశా
లులు కల్గిన యింత మనుజలోకంబున వి
ప్లవులై బలహీనజనం
బుల విఱుచుక తీనుటలేదె ముగ్ధవిచారా!

ఉ. ఏ జనకుంకునున్ ముసలియేన్ జవసత్వము లారియుండు వీ
రో జవసత్వముల్ కలిగియుందురు పుత్రులు యావనోదయ
శ్రీజయశాలులై, పితలు చేతికి గుప్పెడు కారు త్రెంచినన్
గాఁజరలట్లు వ్రీలెదరు కాదె మఱేటికిఁ జేయ రా గతిన్

ఉ. తల్లియుఁ దండ్రితమ్ములును ధారణినాథుఁడు నన్నదెల్ల నీ
యుల్లములోపలన్ గలుగు నూహలు భావసమాశ్రితంబు లీ
యెల్లయు ధర్మ మిద్ది యెవఁడేనియుఁ బాలన సేయు మానవుం
డల్లతఁ డొక్కఁడున్, పెఱజనావళి హావళి తెచ్చు రక్కసుల్

శా. ఈ సర్వంబగుధాత్రి పాశవతనూహేలాప్రకర్షాకృతిన్
భాసించుం బయి కంతె నిక్కవముగా భావస్థితంబెల్ల నీ
యాసల్ కోపము లాది భావములు కట్టా! క్షుత్పిపాసల్ ద్వయం
బే సర్వంబగు దైహికంబు కనుమా! యీ ధర్మ మేపాటిదో

ఉ. ఒక్కఁడు కామినీవశత నొక్కొకదోస మొకండు రాజ్యపున్
మక్కువ నొక్కకిల్బిషము మానవుఁ డొక్కొకఁ డొక్కచెట్టకుం
జిక్కను ధర్మ మిప్పగిది సేఁగబడున్ దనయొక్కయిష్టమే
నిక్కము యన్ననాఁటిబట్టి నేఁగురు లేటులు ప్రా[illegible]ధ[illegible] ౪౦౨

మ. కీకురింపంబడె దొక్కభావమున నీ కీర్తెంచుమీ, సర్వభా
వకటాహంబును ధర్మ మూఁదుకొన దైవార్థ, మజ్ఞాన వా
రక నీ చేయు సమస్తకార్యములు ధర్మప్రక్రియాహ్వారభా
వకముల్ గాఁదగదయ్య నెయ్యమున నావంకన్ విడంబింపఁగా

మ. అని తల్లింగని తల్లి! యింకయిన నీ యాజ్ఞానుమోదంబు చూ
పను బాలించవె యన్న నామెయు దురాపంబైన శోకంబు త
గ్గనిదై యెన్నియునైనఁ జెప్పు మవియుం గా వేను నీపోఁకయుం
దనుమోదంబును జూపఁజాలఁ జననద్దయ్యా! వనీవీధికిన్

శా. తల్లిన్ బెబ్బులి వేసికొంచుఁ జనఁగాఁ దా లేడిపిల్లైన నో
పిల్లండా! నినుఁబోలె నిర్దయముగా పీడింగఁబో నేమి ధ
ర్మోల్లాసంబులు పల్కు నెట్లయినఁ నీయూరందు నాయక్కటల్
చెల్లన్ నేనును వత్తు నీ చను వనీసీమల్ ప్రవేశింపఁగన్

చ. నను గయికొంచుఁబొమ్ము వని నా గురు వెంటటి దాను నీకు, నే
ర్చినదగు గాధిసూనుఁడు రచించిన యస్త్రకళావిలాసమున్
జననికిఁగూడ రక్షణము సల్పఁగఁజాలనిదా! భుజింపఁగా
నొనరిన కందమూలముల నొక్కఁడు ముక్కయు నాకుఁ జాలునే

చ. జనములు నుల్కలం బెటుమ నామిజముల్ గొలిదారి పూనిన
ట్లనయము నాత్మశోకప్రళయంబును బొందిన తల్లిఁ గాంచి టెం
గొని రఘునాథుఁ డమ్మ! యిదిగో! యిది శోకము కూడదంచు ల
క్ష్మణుని దెసం గనుంగొనుచుఁ గన్నుల దైన్యము చిమ్మ మంపఁగన్

క. నీ భక్తిపరాక్రమములు
నా భాగ్యపదంబు లెఱుఁగనా? తక్కి యెటుల్
క్షోభించెదు నీవట్టులు
క్షోభపడుచు నన్ను నేల సురిగించెదవో?

చ. ముసలి గుణాంధు రాజు పిత పుట్టినరూపము మోదమో యెదో
మసలినభావమైన తనమాటను జేయుచువంగఁ బుత్రకుల్
నననపపోవువాఁడు మనినన్ మరకన్నను నొక్కచేసుమీ
కుసులు జనించు ధర్మ మనుమాన్నపథం బొకఁ డాశ్రయించినన్

గీ. జనకునాన నేను జవదాటఁగా లేను
భర్త యొకఁడె సతికిఁ బరమగతియు
భూమిభర్త ప్రాణములతోడ నుండఁగాఁ
దల్లి నాదు వెంటఁ దరలు టెట్లు?

క. నీ కన్నులయెదుటన యి
ట్లే కాంతారమున కేగి యేతెంచెదనే
నాకుఁ దర్మాచరణ
ప్రాకటఫల మబ్బ నేమి ప్రతిబంధకమో!

మ. తొలిధర్మమ్మును జేయ నెంచఁడును బుత్త్రుం డెవ్వఁడుంగాని యా
తొలిధర్మమ్మును చేయఁబూనుకొనఁగాఁ దూలింతురే తల్లిత
మ్ములు రాజ్యంబాక కారణంబుఁగొని యీపున్నెంబు వెన్ద్రోయఁగాఁ
దలఁపన్ జూచుచుఁ జూచుచున్ మఱి మహాధర్మంబు ద్రుగ్గింతునో

చ. అని బలవంత మొప్పఁ దలయట్టుల చూపక చూపినట్లు చే
సిన తనచేతయం దెడము సేయక తల్లిఁ బ్రదక్షిణించి ల
క్ష్మణునకు నప్పగించి చనఁగాఁ దనతల్లిని నెంచి యంత ల
క్ష్మణుఁ గనినంత నాతఁడు భుజంగమనిశ్వసనోగ్రమూర్తియై

గీ. ఉన్నఁ గాంచి నవ్వుచున్న మోమునఁ జేరి
చిబుకమందుఁ జిన్నిచేత నిమిరి
బుజముమీదఁ బ్రేమ పొంగారఁ జేవైచి
దగ్గరకును లాగి బిగ్గనొత్తి

ఉ. ఎవ్వనికోసమై జగమునెల్లను భస్మముసేయ నెంచెదో
యెవ్వఁడు నీ యెడందకును నెత్తగు ప్రేమపొలంబొ వాఁడు నే
నివ్వసుధాతలంబు వరియింప నటన్నను వేనికోసమై
చివ్వకుఁ జొత్తువోయి రఘుసింహమ! సింహము వట్టికోపయా?

శా. అన్యాయ్యంబు క్షమింపు మంతయిన ధైర్యం బూనఁగానే వలెన్
సన్యాసం బెద నూనువానికయి యూసంత్రాస మేలా? శుచా
దైన్యం బందిన తల్లి నేను విడి యో తమ్ముండ! నీవున్ విడన్
శూన్యంబై చనునేని నాదరువు తచ్ఛోకంబు ~~[illegible]~~తమా ౨౧౫

ఉ. ఈవును నిట్టు లున్నవఅ కేమెను బట్టుకొనంగరాదు నీ
పై వెస నెల్లయూస నీడి నచ్చిన నన్నును నిట్లువేసెదో
నీవు నెఱుంగు దింతయిన నే ననఁ దండ్రియుఁ దిల్లులందు శో
కావృతిఁ జూడఁజాలనుగదా! యొకలేశము చూడఁజాలనే

మ. అట నీవుంటివి తండ్రిదైనస్థితి యెట్లైయున్న దా రీతి సం
కటమం దుండిన తండ్రియా మనకుఁ గాఁగా శత్రు వామాట యు
త్కటమే, కైక వధింతు నందువె? సముద్యత్తాటకోన్మాథ ని
ష్పటికిఁ నీ యెద నొవ్వపోదుగద యెప్పాటం బొన ర్తా పరిఁ

చ. సరి పినతల్లి నాయెడల శత్రువటన్న నెవండు నమ్ము రా
తిరి చని యామెతోఁ బలికితిఁ నను నాయమ చూచినట్లు భా
సురలగుఁ దల్లులం దెవరుచూతురు? నేననఁ జచ్చిపోవునే
సరిసరి యామె, యీ విలయసంగతి కాయము యెట్లు హేతువౌ?

శా. నీకంటెఁ మఱిరెండు మెల్పులు ధనుర్విద్యా తాధిక్యముఁ
నా కున్నఁ బినతల్లి కైకయికదన్నా! చేసె, నీ శౌర్యముఁ
నికోపమ్మును, నీవు నాకగుఁబయుఁ నేరంగనే పోనదా!
యా కైకేయియు, నిట్లుచేసిన దిదేలా! యింత విజ్ఞాతిపై

గీ. ఇద్ది యెవ్వరు చేయలే దనరు చేసి
రందు దైవమ్ముచేసెఁ గృతాంతుఁ డన్న
నెంతటి బలీయుఁడో మహాబుద్ధులు హూసి
నతనికని లొంగిపోయిరటన్నఁ జూపు

శా. నీవుఁ నేనును బోన బల్లిలముగానిల్చుండునాతండు, చూ
దేవిఁ గౌరవ మాభిజాత్యము నీదృగ్దివ్యసంపత్తిదే
భావంబందున నిట్టియూహా కెలుగిఁ బ్రారబ్ధ మిదాని దా
దైవంబే సకలంబునందున సమర్థుం డగదా చూచినఁ

ఉ. ఊహకు నందనట్టిదియ యుర్విని వచ్చనిటందు మిగిలె నిం
దేహము నన్నుఁగూర్చియును దక్క-స్వదత్తనిఁగూర్చి యేటిం
బోహళమందు దైవ మను మొక్కలమ్మ చను శక్తిగాని, తా
నై హానిజేయు దైవమున కెట్టిము నీవును దీన? నవ్వుమా! ౪౨౩

గీ. సౌఖ్యమును సేగి లాభనష్టములు భయము
క్రోధము భవంబు నభవము క్రూరమైన
దైవకర్మ లకస్మాత్కృతంబులును న
నూహితంబులు దైవంబునుగ్రకృతులు

ఉ. ఇందలి యీరహస్యమిది యేను నెఱుంగుదు లోన నందుచే
నందియ మింత పొందదు నిజంబుగ నాయెద, నీవు నావలెన్
జిందఁగఁజేసి నొవ్వ నభిషేకముఖంబగు నూహ మాను నా
యందునఁగల్గు ప్రేమ కిది యప్పనసేయుము గొప్పకాన్కగా

క. రాఁబోయెడు సంపద యె
ట్లోఁ బోయిన దానికోస మెవ్వం డంధుం
డో బధిరుఁడో. దిగులువడున్
రాఁబోకున్నను హృదంతరములో లేదే

మ. ఇది నా నిశ్చయ మిందుఁ దల్లియును నీవేన్ దండ్రియున్ హేతుతా
పదముం బొందము, దైవమెంతయుఁ బ్రగుధాపర్యంతస్రమాట్టు నీ
విది మన్నింపుము నాదునిశ్చయము నాయీ యావరాజ్యాశ దుః
ఖద మేలా తలపోసి దానిని నశంకావృత్తిఁ బోకారుటల్

క. తల్లిం గను శోకద్రుమ
వల్లింబలెఁ బెనచుకొంచుఁ బడియెడు నీ వా
వేల్లితముగఁ దేర్చక నా
యుల్లమ్మును నిలువ దసుగు నొక్కం డిడఁగా

ఉ. బోనువనున్న మేఁతకయిపోయి తదాకృతివాగురాపరి
జ్ఞానభయంబు నష్టుకొని శౌర్యముచూపఁగ వీలుకానమిన్
లోనన ఘూర్ణిలంబడుచు లోఁగిన బెబ్బులివోలె లక్ష్మణుం
డానతమైన మోమునఁ దదగ్రజువాక్యము లాలకించుచున్

శా. కన్నుల్ నిప్పులు చెర్వ నీకరణి వక్కాణింపఁ డెవ్వండు నీ
కన్నన్ వేఱొకఁడైనవాఁడు, గతశంకాస్థానమున్ గల్పనా
సన్నద్ధంబగు బుద్ధి ధర్మకలనాసంధానముం జేయుచున్
ద న్నావేశముగొన్న యూహలను సంధర్భించ వాక్రుచ్చుచున్

క. అని నీ చెప్పెడు దైవము
నేను వచించెద నశక్తి మిది యని, యకటా
లేని పొలంబున నూరక
పూనించెదవేల దైవమును బట్టుదలన్

గీ. కమలనాళపురజ్జులకంటె మెత్త
నైన ధర్మపథలు నీకునైనఁ దెలియు
నిట్లు చేయఁగవలె నని యిట్లుచేసి
రట్టివారికి శంకయటంచుఁ గలదె?

శా. ఈపన్నాగము మున్నె పన్ని యిపుడే యెంతేనియుం గ్రొత్తఁగా
జూపింపన్ దొరకొందు గెల్లరకు నీ శుద్ధాంతరంగంబు ని
ర్లేపంబంచు నెఱుంగనైనగియె, యూలింపంచుఁ బాలింపటం-
చా పాపంబుల జేనికింకొరదు, నీ కా మున్నరే పట్టుడున్

గీ ధర్మమని సాకుఁగొంచు నధర్మకాము
నశుల వాక్యంబుపాలింపువంకఁ బోదు
నాకును బరమానసహ్యా మీ సాకులఁబడి
యభినయించెదుఁ గేతనవ్యాప్తుగు లన

గీ. ఎవ్వఁడో చేతఁగాని నాఁ డెవఁడో గావ
మంచు ముడిపెట్టుకొని జప మాచరించు,
శ్లాఘ్యవీర్యుఁడు ముసలమ్మసరణి జపము
పేనఁ డా వ్యర్థదైవమ్ము పేసవలచు

మ అతినైరాశ్యముచే నపౌరుషమతివ్యాఘాతి దైవాధిపం
హతులా వారికి నేఁడుగా నిజము నే నాదేశ మిస్తున్ నిరా
కృతి నా దైవము వింటికొప్పున నిదారింగున్ జనౌసుంబులా
హతవా దైనముఁ జూచి తా మెఱుఁగఁడా నోఁ చానుమంగట్టిదో

శా, మున్నైనతొ్లోకులు ముగ్గఁబంపి వనికిం గోనైరి రా జప్పుడే
నిన్నుంబంపఁగఁ జూచు నా తలఁపుఁ గంపింపింతు నా పౌరుషం
బెన్నన్ దైవము నొక్కగాటఁ జనగా నేతున్ ద్రిలోకీనమా
నన్నం బైన విపత్తి ముప్పు విడిలేవన్ జాలుదున్ జూడుమీ ౮౩౭

వ. అని రామచంద్రుని వదనంబుఁజూచి నొచ్చుకొని

గీ. అన్న! నాకును లేదు రాజ్యాశయన్న
నార! యెవ్వఁడు నగునొకో వీరభాజి
కౌశికుం డిచ్చినది చాపకళ త్రిలోకి
నాఁచఁగలిగినయది చేత నమరియుండ

శా. ఏలంజూడుము రాజ్యసాగరము నన్నేలయ్య బేల్వెట్ట? నే
వేలారూపమునంది నిల్చెదను నీ విస్ఫారకారుణ్యరే
ఖాలబ్ధంబగు గాధిజాగతధనుఃకళ్యాణపాండిత్యముల్
నే లోభంపడెదన్ త్వదర్థమయి పండింపంగఁ బ్రేమాకృతీ!

మ. అనినన్ రాముఁడు లక్ష్మణుం గవుఁగిటం బ్రాలంబబాహుద్వయిం
గొని నాతమ్ముఁడ! నీవునుం జనకుఁ గైకో సత్యవాగ్భంగభీ
రునిఁ దాఁ జేతికి నందినట్టి కొడుకుం బ్రోపింతకాఁడేని వృ
ద్ధునకుం దండ్రికి వాఁడు పుత్త్రుఁడును బుత్త్రుండా! కృతాంతుండగున్

వ. అనినఁ గౌసల్య రాముఁడెట్లు నడవికిఁ బోవువాఁడే యని నిశ్చయించి
యిట్లు దుఃఖించె

గీ. లక్క కగ్గి చూపులాగున సుర సుర
లాడిపోవు నాదు నంతరమున
తరములేని సిరికిఁ దానకంబగు తండ్రి
యుంఛవృత్తి పూని యుండుటెట్లు

శా. నో రెట్లాడెను బుద్ధి యెట్లుపొడమెన్ నూత్నైన కళ్యాణముల్
తా రాముం దొనగూర్చె నీకులముల్ ధాత్రీశు లన్నన్ గృపా
పారావారులు శక్తిహీనులపయిం బర్వన్ దదుద్యత్కృపా
ప్రారంభంబులు వార్ధియుం జవిటిపజ్జుంబట్టి పాఱుంగదా!

మ. క్షితిపై నెవ్వనివల్ల భీతియొ ప్రవాసింపంగఁ బంపింతు రా
యతనిన్ శూరుని రాజనీతికి నపేతాచారుఁ గ్రూరక్రియా
న్వితు, నాబిడ్డ నిరంతశాంతమతి, వానిం బంపఁగానేల? యీ
క్షితియెల్లం దమ రొక్కరే తినఁగనీ! కేలొడ్డఁడే యింతయున్ రరరఘ

సీ. ఓయి కూనా ! కౌసలేయ ! యీ యగ్ని యే
లా కుములుచునుండెరా కుమార !
నీవింకఁ గనిపింప రావన్న గాలితో
సాఁగు దుఃఖపుటూహాసమిధతోడ
నురలు బాష్పము లన్న హుతమైన యాహుతి
తో విచారోగ్రధూమావిలముగ
నూర్పు కైకొనుటయు నుజ్జనంబును సేయ
నీక యీ మంట నాయెడఁద నెల్ల
వ్యాధికై వెజ్జు వేయు లేపనము బిగిసి
పట్టుకొన్నట్లు జివ్వున బాధవెట్టు
నోయి! నా రామచంద్ర! నీ వా యటవికి
నిట్లు చను, యమపురికి నే నిట్లు చనుదు

వ. అని భరింపరాని దుఃఖమగ్నయైన తల్లిని శ్రీరామచంద్రుండు
కౌఁగిలించుకొని కన్నీరు తుడిచి యోదార్చి

శా. అమ్మా ! నీవును నేను నిద్దఱము గోత్రాధీశు వృద్ధుం బతిన్
సమ్మోహావిలచేతనున్ వదలి దిక్కాంయాత్రికత్వంబు మా
సొమ్మన్నన్, బినతల్లిమాటలబడిన్ శుష్కాత్ముఁడౌ రాజు జీ
వమ్ముల్ వాయును వారి కాదరువు నిల్వన్ నీవొ నేనో వలెన్

ఆ. ఆదికాలధర్మ మంగనకును భర్త
సకలదైవతములసంపుటమ్ము
కొడుకుచచ్చెనేనిఁ బడి తల్లి చచ్చునా?
భర్త చచ్చెనేని బడిన జచ్చు

ఉ. ఆపతి ప్రేమయుం గలఁదు నయ్యది లేఁదును సర్వజీవితా
శాపరిణామమూర్తిఁ బతి సాధ్వి యెవర్తుక వీడిపోవు నా
త్మాపతితంబులై వెలయు నన్యసుఖంబులు లౌకికంబులై
[illegible]క్షత్రోవల్ల నుండెనయేన్ బరార్థముల్ రసం

ఆ. నీవు నిలువవలయు, నీవు శుశ్రూషింప
వలయు, భర్తకంటెఁ బరము లేదు
ఇది సనాతనమ్ము నింతికి ధర్మమ్ము
సడలరాదు సాదు శాసనమ్ము

వ. అనుచున్న ప్రియగంభీరుఁడు మృదుశాసనుండగు కొడుకుం గాంచి
తల్లి యిట్లనియె

గీ. కొడుక! నీతండ్రికిఁ భయంపడితి మున్ను
నీకు భయపడుచుంటిని నేఁడుగాని
మదికి నిష్టమ్ము లేని యొప్పుదల నీకు
నొసఁగుచుంటిని బోయిరావోయి తండ్రి!

శా. రాముం డంత వచించె నీవిధమునన్ రాజాజ్ఞ నీకేమి నా
కేమీ, యెవ్వరికైన దాఁటనగునో? యేమంత చేదా? యసుల్
సౌమిత్రింబలెఁ జాపశిక్షణకళాచాతుర్యముం బూనుచో
భూమీశుండని లేదు, లేవును సతీపుత్రాదిసంబంధముల్

ఉ. ఈ పదునాలుగేండ్లు వని కేగి పితృప్రియ మూని వచ్చి నే
నాపయి నీదుమాట కెదురాడను నిక్కముగాఁగ నన్ను, లో
నాపఁగరాక దుఃఖమును నాపగవోలె బహిష్కృతంబుగా
నో పసితండ్రి! కొంచుఁజనకోయి వనంబుల నన్ను సైతమున్

వ. అని పెద్దపెట్టునఁ బగులఁబడిన తల్లిం గాంచి

శా. అమ్మా! అమ్మ! యిదెల్ల మోహముగదమ్మా! చూడనుం జూడ దే
హమ్మున్ దేహము నంత దగ్గరివటమ్మా! మోహముం ధర్మమున్
గొమ్మా! తొల్తటి దెంత బోలో తుదిదో కొమ్మంతయాఁజేవ రా
జ్యమ్ములన్ వీడఁగ నేమి విప్లవము సంప్రాప్తించె నీనేలకున్

చ. సవతులలోన నవ్వవుట చాలమిపుట్టుట యందు వేనియున్
సవతులలోపలన్ ధరణినాథునిపట్టపు దేవి వౌట మా
నవు గద నీవు నే వనమునం జనినంతన తోఁపరాని యె
గ్గవు నెదియో యనన్ భరతుఁ డంత ధర్మపు రాజు పొల్చునా?

గీ, తల్లియు సుమిత్ర యెంత శాంతాత్మ యౌనో
కొడుకు లక్ష్మణుఁ డంతటి కోపశాలి
తల్లి కైకయి యెంత సంత ప్తమతియొ
భరతుఁ డంతటి శాంతస్వభావరాశి

క. నా మేలు గూర్చి వ్రతములు
నోములు పొనరింపు మింటనుఁ దేవత లా
నోములఫలములు వనిలో
నా మసలినయవసరంబునన్ బొసగింపన్

మ. పతిశుశ్రూషయు మత్ప్రియాచరణముఁ బాలించు నీయూహలో
నితరంబున్ జొర దింతలోన వని కేగ్లి పోయి నే వచ్చెదన్
ప్రణవార్థార్క స్మృతియం బగోపన ప్రయూ వాక్యార్థసామగ్ర్యమా
నితమైనన్ యముఁ జెట్టిటో నియమ మంతే, నెంచ నోర్పంకగున్

వ. అనినఁ గౌసల్య యిట్లనియె

క. ఓరామ! నీదు బుద్ధిని
వారింపను రావటంచుఁ బావనజలమున్
దేరం బనిచి స్పృశించి ద
యారాశి రచించె మంగళాశీర్వితతుల్

గీ. వెడలి శీఘ్రమ్ముగా రమ్ము వీరసింహ!
యే మహాధర్మపాలన కింత వశుఁడ
వీవొ యామహాధర్మరతావిభూతి
నీదు నియమమ్ము ధృతి నంటి నిలుచుఁగాక

మధ్యాక్కర.
చని యే మహర్షుల యజ్ఞశాలల సవినయంబుగను
వినమచ్ఛిరుండవై నతులు వెట్టెదో వీరావతార!
వినతు లయ్యవి యే మహాస్సుప్రియమ్ములై వెడలు నా మహాసు
లనయ్యెడు రఘురాముఁగాంచ మాత్రధర్మారామ! నిన్ను ౪౬౦

మధ్యాక్కరలు.

అనపరాధప్రవృత్తుఁ డౌదువయ్య రామయ్య మాయయ్య
ముని గాధిసూతి యిచ్చినవి ముగ్ధాస్త్రముల్ సర్వవేళ
లను మొక్కవోనట్టి స్ఫురణ లక్ష్యవేళాదిప్రము లయి
యనితరాభేద్యంబు లగుచు నతిరక్షయౌఁగాక నీకు

పితృమాతృశుశ్రూష సత్యప్రథుతయుఁ బేర్చి నీ సేయు
వ్రతములఫలము నీవెంటబడి కాఁచివచ్చునుగాక
సతము నీ నిల్చినచోటఁ జరియించు జంతుపతంగ
వితతులు నీనిల్చు వీళ్ళు వీసరవెట్టవుగాక!

వేదముల్ సర్వదేవతలు వేళలు వేదాంగములును
ఆదిమహర్షులు తపము లైదగునట్టి భూతములు
నీదెసలందున నిల్చి నీదారి నిర్విఘ్నముగను
బ్రోఁదిసేసెదరుగాత పరిభూషితామోఘాచ్ఛధర్మ!

రక్షఃపిశాచసంతతులు క్రవ్యాదరౌద్రజంతువులు
పక్షివృశ్చికసర్పదంష్ట్రి పలలాదబహుసత్త్వపటలి
దీక్షితుం డైనట్టి నీదు దెస నైనఁ దేరిచూడంగ
దక్షముల్ గాకపోవుతను దశరథతనయ! శ్రీరామ!

వ. అని మఱియు ననేకానేకాశీస్సు లిచ్చి బ్రాహ్మణులచేత శ్రీరామ
చంద్రగమనము శివార్థమ్ముగా వేల్చి హవిశ్శేషమ్ము కొడుకుచేతఁ
దినిపించి బ్రాహ్మణులకు దక్షిణ లిచ్చి యిట్లనియె

సీ. వృత్రమృధావీధి సుత్రామునడిదంబు
లో నంత తీక్ష్ణత దేనివలన
నమృతాహరణవేళ నా సుపర్ణునిఱెక్క
లో నంత తీవ్రత దేనివలన
మువ్విక్రమమ్ములు పోవు వామనదేవు
ధృతి నంత విస్తృతి దేనివలన
విధుసుధోత్పాదనవేళ నాదిత్య పం
క్తికి నంత విజయమ్ము దేనివలన

వఱలెనో మాతృదేవిదీవనను దానిఁ
గొనుమురా తండ్రి! ఋతువులు వనధిచయము
ద్వీపములు వేదములు లోకవితతు లెల్ల
నో మహాబాహు! నీకు శుభోల్బణములు

ఖండాంతము

గీ. ఇద్ది యభిషేకమయ్యా! అహీనభూష!
హీనదోష! ముక్త్యాలమహీనపోష!
సంస్కృతాంధ్రసారస్వతసరసతావి
శేషశేముషీభరరసస్విన్నభాష.

చ. నిను మదిలోన నెంచుతఱి నేనొక రోగిని నీవు నామన
స్సునఁ జొరరానివేళఁ బురసూదన! నన్నును మించి పాలసుం
డని ధరనుండఁబోవఁడకటా వికటింపఁగ నెత్తికూలవే
సినగతిఁ జేయఁగా వలదు చిత్తము దేవర చిత్తమే మావరా!

వసంతతిలకము:—

ప్రావారభూతఫణి! పాలితపారికాంక్షీ!
నీవారభుక్సమితినీరజబాలజాక్షీ
ఆవర్తితాఘుఘృణి! యాప్లుతలోకకాంక్షీ!
శ్రీవేదవాక్ఫలనివృత్తిమనోవితీర్ణీ! ౪౭౪

ప్రస్థానఖండము

క. శ్రీ హైమభూమిభృత్క-
న్యా హేలాశారదికవనాంతరహేళీ!
నీహారకిరణమౌళీ
సేహానిరాకరణశేముషీరింఛోళీ!

సీ. తలపైఁ గిరీటరత్నములకు మాఱుగాఁ
దల్లియుంచిన యక్షతలవ్రజంబు
మొగముపైఁ గస్తూరిబొట్టుకు మాఱుగా
నా తల్లి యిడిన విభూతిరేఖ
బాహువులను బాజుబందులు బదులుగాఁ
దూలుచుండెడిన వ్రతతోరణంబు
నలికంబు నప్రధృష్యత్వంబు బదులుగా
శాంతసౌలభ్యప్రసన్నతయును
దోఁపఁ బార్శ్వచరులు తోఁపక వెల్లని
గొడుగులేక భర్త గుమ్మమందు
నుఱక పైని పొరగ నున్న దైన్యంబున
నునికిఁ జూచి చూచి జనకతనయ

చ. తెరలుచుకొన్న దిగ్భ్రమయు దీరఁ బకాలున నవ్వి రాఘవా!
యురవడి నాయెదన్ మొదటినుండియు నీ యనుమాన మట్టులే
జరిగిన దట్టులే జరిగె సంగతపెట్టినయట్టి హేతుతా
స్ఫురణము మాత్ర మే నెఱుఁగఁ జూచెద, దాని ననుగ్రహింపవే!

గీ. అనిన దైన్యపుఁబార దాని యంత నదియ
యుసుగఁ బొట్టఱు నువ్వాగిం జంత నవ్వి
మఱల మొగమున బిగువు క్రమ్మంగ స్వామి
యేమి యనుమాన మది, యది. యెటు జరిగె?

క. ఆమాత్రపు టనుమానము
నేమాత్రము నాకుఁ జెప్ప వేలా యనినన్
స్వామీ! మీతో నన్నియుఁ
బ్రామాదికములె యటంచు వైదేహి కడున్

చ. భయపడి పల్కి రాఘవునిపాదములందు నమస్కరింపఁగా
నయమున రామచంద్రుఁడు మనంబునఁ బుట్టిన ప్రేమచేత వి
స్మయపడియుండు లేరయినచానలు నీవును దక్క నేటి కే
మయినది నాకుఁ బట్ట మనునట్టిది చూచితివా! వధూమణీ!

ఉ. తా నొకనాఁడు పిన్నపినతల్లి వరంబులు కోరె రెండు, భూ
జానియు వాని నప్పుడు నొసంగఁడు నామెయుఁ బుచ్చుకోదు తా
నే నయి యౌవరాజ్యపద మెక్కెడు వేళను రెండు కోరికల్
కానకు నేను బోవలయుఁ గానలె నా భరతుండు రాజుగా

చ. అది యిటులయ్యె సంచనఁగ నామె యొడే ననవచ్చినట్లుగా
మొదలిచి నన్నుఁ గ్రేఁబెదవి మేలిది నాకును నేలయంచుఁ బ్రా
మొదలకయున్న రాముఁడు నిమీలితనేత్రుఁడు చెప్పవచ్చిన
ట్టిదియును జెప్ప మేనును ఘటింపను నీలగు చేమొ చూ రెవన్

చ. అని బలవంత పెట్టఁగ ధరాత్మజ, కోపమువచ్చు నీకు నై
నను వచియించు నట్టిదయినన్ మఱి యేమియు లేదటన్న, నుం
డె నయిన లేదటందు, ప్రకటింపుము, కోపమురాదు నా కటం
చని పదిసార్లు కోర్కి పలికినట్లుగ నాడిన వెంట నాడినన్

శా. ఈ యన్యాయము నింతచేసినను భూమీశుండు నీ రేల యి
ట్లే యున్నారలు లక్ష్మణుండును నన్ లేఁడా! భవచ్చాపశి
క్షాయోగ్యంబుగ నెల్లధాత్రి గెలువంగా లేరొ? యూహింపలే
దా యారీతిగ? నెట్లు లోర్వఁగలరో! యాశ్చర్య మేపారెడిన్

ఉ. జానకి యిట్టులన్న రఘుచంద్రుఁడు కోపము వచ్చుగాంత నే
నైనను బిన్నతల్లి నిటులాడు మటంచును చెప్పినట్లు, తా
నైనను దల్లియౌ యడిగినట్లును నీదగు నూహయా? యనన్
జానకి చాలు నిట్టి విడంబముగఁ బెట్టకు స్వామి నాపయిన్

ఉ. కోపమురాదు చెప్పుమనఁ గొండొక చెప్పితి మాటచొప్పునన్
గోపము చూపరా దడవికోసల నిల్చుట యెన్నియేం డ్లనన్
ధీపరిణద్ధమూర్తి సుదతీమణియాస్యము వంకఁ జూచి త
న్వీ! పదునాలుగేం డ్లనిన నిల్చిరి దంపతు లట్లె చూచుచున్

ఉ. అట్టులె చూచిచూచి యొకయంతకు నిద్దఱు నట్లె నవ్వుచున్
గట్టివ మీతలంపు లనఁగా జనకాత్మజ, రామచంద్రుఁడున్
గట్టివ నీతలంపు లిది కాని నిజంబుగ నేనుసేయ లే
దొట్టని తల్లివద్ద సెలవొంది యిదే చనుచెంచుచుంటినే

శా. నీతో నైతము చెప్పిపోవుటకుఁగానీ వచ్చితి న్నాగ నా
నాతోఁ జెప్పగనేల? నే నెవరితో నాస్వామి! చెప్పవలెన్
మీతల్లింగని మీరుచెప్పితిరి స్వామీ! నాకు లే దా భయం
బే తీర్థంబులు నే వనంబులునుగా వెంచేని నాతల్లియే!

క. అన రాముఁడు ఛీ! ఛీ! నీ
చనుచెంచుట కొప్పుకోను జానకి! నీ విం
దున నిలుపుము నీవుచు వ
చ్చినఁ దల్లినిఁ జూచువారిఁ జెప్పు మెవరినో?

క. నావచ్చువఱకు జననీ
సేవాపరతంత్ర వగుచు చెలువా! నా నూ
ఱేవుండి సేవసేయ, న
సేవాదోషంబు నన్నుఁ జేరదుసువ్వే!

ఉ నాసతివి ప్రయోగదహనంబునఁ బైకిని గందరాని నీ
యాసనుగాంచి తల్లియును నాసవహించును కైకయీవరా
భ్యాసము నెంచి కోపపద మందకు నాదెసఁ గోర్కె నేరిదా
దోసము వారిదే యెవరిదోషఫలంబును వారిదే సుమీ!

ఉ. జానకి వాడికంటెఁ బతిచాయను గన్గొని తల్లిసేవకై
నేనును నిల్వఁగావలయునే? ననుఁజూచిన నోర్పుపొందునా?
కానకు మీరుపోవుట నికామముగా స్మృతి తెచ్చుచుందునా?
యే నిను వీడ దుఃఖమున నిద్దఱు ప్రమగ్గుట, యిప్పు డొక్క నే! ౧౮

శా. తల్లింగూర్చి భయం బదేటికి సుమిత్రాదేవియుండంగ, సా
ఖ్యోల్లాసంబును దుఃఖదీనతయు లేకున్నట్టి యాదేవి మీ
తల్లిన్ బూర్వము నాదుకొన్నది, భవత్కాంతారవాసంబునం
దెల్లన్ దానయి యాదుకోఁగలదు నే నేలా తదారాధనన్

గీ. పతి ప్రవాసగతుండైనఁ బడతి యొక్క
నీతిఁ బుట్టింటియందైన నిలువవచ్చు
నాడుబిడ్డల మఱఁదుల యత్తలందు
రామ! ప్రోషితపతికి గౌరవము లేదు

శా. ఈవృత్తాంత మదెప్పుడో తెలిసి తా నేమానొ మాతల్లి, నే
నే వారింటికిఁబోయి నాముఖముగా నే మెల్లి నాక్రుత్తినా?
నీ వెన్నోటికి బోదు నా పొలమునం దేఁ బోదు, వైదేహియున్
నీవెంటంబడిరాక నీకు బరునా? నిర్వ్యాజకాత్షేయమా!

మ. అన రాముం డను ధర్మ మెద్ది యని చేయంగా వలెం దన్ంజేసి ద
ల్లిని దుఃఖాబ్ధిలసాగ నన్నతప్పుష్టిన్యాయముం బొందకుం
డను నిచ్చోటన నిల్పి సేవకు నుండెన్ ధర్మ వింకద్దియై
నను నా బుద్ధికి నీకు నిప్పటికిఁ గాంతా! ధర్మ మన్పింపదే

వ. అనిన జానకీదేవి యిట్లనియె

గీ. ఆదికాలధర్మ మంగనకును భర్త
సకలదైవతములసంపుటమ్ము
పడతి పరులవెన్నుబడి నగ్నిఁజొరదు వి
శుద్ధి భర్తనుబడిఁ జొచ్చినట్లు

మ. తన వేదంబులుపంపియున్నముని చేతన్ దాల్చి సావిత్రి భ
ర్తను వెన్నాడి పరేతరాజును బుగగ్రస్తోమసంప్రీతుఁ జే
సిన యా పాలితభర్తృసంవ్రతము నా చిత్తంబునన్ హత్తియుం
డెను శ్రీ రాఘవ! నే వనంబులకునేన్ నీవెంటనే వచ్చెదన్

చ. అనినను నవ్వి రాముఁడు మహావనవీథిఁ బరేతరాజు న
న్నునుఁ గొనిపోవరానలయునన్ జనకాత్మజకూడ నన్నుఁ బ్రో
వనుజలె వన్న, సీత రఘుబంధునిఁ జూచిన చూపువాడిమిన్
జనకతనూజఁ గౌఁగిలికిఁ జూచి రఘూద్వహుఁ డోర్పుపుచ్చుచున్

శా. ఈమాత్రంబున కింత కోపపడ నీ వేలాగు కొంతారపీ
ధీమార్గంబుల నాదుమాటలకు నాధింబొందెదో యన్న నో
స్వామీ! దండధరుండు నిన్నుఁ గొనిపోవన్ రానెరావద్దు సా
మీ! మాయామతి యేఁడో నన్నె కొనిపోనీ, వాఁడో! యింకెవ్వఁడో

వ. అనిన శ్రీరామచంద్రుండు

శా. కోపంబేచుఁ దుషారరుఙ్మృదుకలాకోటీరుచేఁ గాలుఁ డే
యాపత్తింగనెనో మృకండుసుతుప్రాణాకర్షణప్రక్రియన్
నా ప్రాణంబగునట్టి నీదెస నెలంతా! యాతఁ డౌ నెవ్వఁడే
నో పద్మాసన! యంతకంటెఁ బదిరెట్లొందున్ మహాపత్తతుల్

ఉ. న్నా విని నవ్వి జానకియు నాప్రభు! మీరట నే నిటన్ సరే
యే విలయంబొ నాకయిన నిచ్చట నచ్చట మీకెఱుంగఁగా
నేవిధిఁ గూఁకునన్నుఁ బ్రభు వీ ప్రతివాక్యసమర్థతాతతో
ష్ణావుక చాతురీప్రతిభ లచ్చట సాగవువే మహాటవిన్

మధ్యాక్కరలు.

వనమన్న బహుదోష మతివ! వనవాసవాంఛ యుజ్జనము
పొనరింపు, దుఃఖము వనము పొలతి! యింపులు సుఖంబులును
తనర వచ్చట నెల్ల కొండదరులు బ్రద్దలగునె యొక్క
వనరాజు మృగరాజు నఱవ, వల దోసి! వైదేహి! వలదు

నదులెల్ల క్రూరదంష్ట్రాసనాథగంధగ్రాహసమితి
చెదరి నీళ్లులు సుళ్ళుసుళ్ళు చేరఁగాఁ జిత్తంబు కలఁచు
పదమెత్తి యింకొకపదము ప్రసరించుఁ బర్యంత మున్నె
పద పద! క్రొత్తయాపదలె, వల దోసి వైదేహి వలదు

కంఠగతప్రాణు లగుచుఁ గాంతారగమనంబు సేఁత
కుంఠితసర్వశక్తులయి కుటిలోగ్రకుంజరయూధ
కంఠీరవవ్యాఘ్రము మయిన కానఁ బోఁగావలె రవర
వం కీవినగ్గదే యడవి, వలదోసి వైదేహి! వలదు

మధ్యాక్కఱలు.

పండిరాలినయాకు లేరి ప్రక్కగాఁ బఱచిన సెజ్జ
పండు కాయ లభించు వీలుపడకున్నఁ బస్తుండు తిండి
గండుగాలులు బిట్టుకొట్ట గప్పుకోఁ గైదోయి ద్విపటి
పండినపాపమే యడవి, వలదోసి వైదేహి! వలదు

తలనూనెలకు మఱ్ఱిపాలు తనువునఁ దాల్చు వల్వలకు
వెలిచెట్టు బెరడులు నిశల వెలుతురు వెల్లతారకలు
కలఁచువానల నిల్చు నెలవు గండువృక్షముల మొదళ్ళు
వలసపోయెదునేల యడవి, వలదోసి వైదేహి! వలదు

చల్లగా నున్నదంచును బ్రశస్తకాసారనిమ్నగల
మెల్లమా నోష్ఠల నిదురపోదుమా భుజగరాజులును
మెల్లగా వచ్చి యానుకొని మెత్తగా మెత్త నిద్రించు
వల్లగా దీ వాత్త్రిలఁగ వలదోసి వైదేహి! వలదు —

ఎచటఁజూచిననైనఁ బాములే యింతవృశ్చికములును
ఎచటఁజూచిననైన దైత్యులే పైని ఋక్షాదిజంతు
లెచటఁబోయిన దారి తోఁచ దెచటఁబోయిన ఱాలు ముండ్లు
పచరించకే యిట్టి కోర్కి, వలదోసి వైదేహి వలదు

క. ఈ కష్టంబులతోఁ పా
టోకాంతా! దేవతలు తమాహాలు వర్చల్
నీకాంతారాగతి త
న్వీ! కైకకు మూఁడువరము లిచ్చినయట్లో

వ. అని పౌనఃపున్యమున వారితమైన వానకే

ఉ. ఈ వనముల్ వసినివసనేచ్ఛలు నందలికష్టసంతతుల్
కావవి నాకుఁ గ్రొత్తలు ప్రకాశితపుష్పలు మానివచ్చ లెం
తే వినిపింపగా వలపుహెచ్చగ [illegible] మున్ను జ్ఞానశో
భావహమైన మత్పితృప్రభాగతు లాంతరసంవిదున్నతుల్ ౮౦

శా. అక్కాంతారము నీవు చెప్పిన విధంబైయున్న నో రామ! నీ
వాక్కుంజని యందునున్కికిని నేనొప్పం బ్రభూ! నేను నీ
ప్రక్కన్ మేల్కనియుందు నీవు సుఖనిద్రం గాంచు మే తిండియుం
జిక్కంబోదను మప్డు నాదుతొడపైఁ జేర్పంగనా శీర్షమున్

ఉ. అయ్యెడలందుఁ గంటకితమై చను ద్రోవలఁ గాళ్ళక్రింద నా
పయ్యెద నొడ్డెదన్ బెడగవచ్చిన ముండ్లను గ్రుచ్చుకొన్న నే
కయ్యలఁ గాలుజారినను గన్నుల వెచ్చనినీళ్ల నద్ది నీ
తొయ్యలి బాధఁదీర్చు నడతూఁకువ సాగునుగాదె రాఘవా!

గీ. వానలోనఁ జనుచు వల్లభ! గొడుగును
వదలిపోవునట్టివానిరీతి
నడవియందుఁ బోవ నక్కటా! వాంఛింతు
తల్లిపిదపఁ దల్లిఁ దరుణి వదలి

ఉ. ఓప్రభు! యెందుఁగాని వినియుంటిమె క్రూరములైనసత్వముల్
దీప్రములొంట మౌనిజనదివ్యమహఃపరిపూతభావనా
వప్రములైన యే ఋషులపల్లెలనేన్ ఋషికల్పుఁడైన నీ
శ్రీప్రదమైన తేజమె హరించు ననర్థచయంబు లన్నిటిన్

శా. నాకున్ మిక్కిలికోర్కి యున్నదియుఁ గాంతారంబు దర్శింప నా
నేకంబుల్ మృగపక్షివృక్షభుజగానేకంబులున్ దత్స్వభా
వాకారంబులు చూడగానగున యాయందంబు గంభీరమ
ప్రాకామ్యంబులు చూచి చిత్తమున నే భావంబు దీపించునో!

సీ. జీబులల్లిన వనీసీమలోఁ బులుల సిం
గముల కొట్లాడలు గాంచినపుడు
కొండలపైనుండి కురిసెడు సెలయేళ్ళ
సోనజల్లులవాఁక చూచినపుడు
అలపైని గొండకొమ్ములు తెల్లమబ్బులు
క్రమ్మిపోయెడువేళఁ గనినయపుడు
ఒక పెనుగాలి యుత్పాత లూగించుచో
గళవళంపడుకానఁ గాంచినపుడు

భీతిపుట్టిన నైనను భీతిలోనఁ
బ్రీతి తెలియక యును విడంబించుఁగాదె
యచ్చముగఁ జెడ్డవస్తు వీ యవనిఁ గలదె
మించి సర్వము సుఖదుఃఖమిశ్రితంబె

సీ. కలువపూవామోము రాఘవ! నీది వాడిన
చల్లనికరములఁ జాదఁగలను
తమ్మిపూవంటిపాదము నీది నొచ్చినఁ
దరణిబాష్పంబుల విరియఁగలను
సంపెఁగవోని నీ స్వాంతమ్ము గుఱుతించి
షట్పదదూరంబు సాఁగగలను
చేమంతివోని నీ చేతఃప్రసన్నత
శిశిరమంజులత స్పృశింపఁగలను
ఏట మున్గువానిని లేవనెత్తఁబోవఁ
గాళ్లకడ్డమ్ము తిరిగి రక్షకుని ప్రాణ
ములకుఁ దెచ్చెడి మూఢునిపోల్కిఁ గాను
తక్కినవి యాదు గాను సంస్థాపృరూప!

వ. అనిన జానకీప్రార్థనా ప్రత్యయాన్ప్రాబులె కందకుఁ గొట్టి గాఁ గుండు

చ ధరణికుమారి! నీయెడఁద దైన్యము దక్కుము నేఁడు రాజ్యపుం
బరువును దింపుకొంట పితృబద్ధమహాశము ప్రయ్యకుని కైఁ
వారునముఱూప! నీవు బరువా? తొలినాఁడు నగ్నిపుత్రిశపదాం
బురుహాసమర్చ వేదశిఖ ముట్టిననాఁడును బర్వ లేవుసూ

ఉ. నీ విటనున్న నాకును ననిచరణంబున నిన్నుఁ గూర్పి యే
దో విలయం ప్రశంకి యుఁడు దోషమనోగత బాధ లెప్పుడున్
నీ వరుదేగ మార్గమున నీ పదుబాధకు బాధ నెప్పుడున్
ధీనిధి రెండుబాధలను దేవిసనఁ గ్రహియింప నుందునే?

గీ. అనిన మైథిలి మొదలిడు దైన నగును
రెండవది బాధ కాదు సుకీర్తిరాఘు!
నిన్ను వెన్నాడి చను నాకు నెన్నఁగ యది
కలిగినంగద! బాధయ్యెఁ గలుగు నీకు

సీ. చిఱుగాలిపొరధూళి చెమ్మటజిగి నద్ది
యందవహా మైపూఁత ననుసరించు
తైలసంస్కృతిరహితమ్ములు ముంగురు
లభ్యంజనానంతరార్ద్రములగు
పచ్చికబయళులఁ బండియుండుట రత్న
కంబళాసీనతా కాంతి తెచ్చు
నటవీర్ఝరీనీర మానుట నారికే
ళాంబువుల్ త్రావినయట్లు పోలుచు
ప్రభు! భవత్సన్నిధానసంభావనాని
రంతపులకితదేహకు రామ! నాకు
నాకలియు దప్పి తోఁచునా! యన్యబాధ
లింకఁ బ్రాణులకున్ ధర నేమి కలవు?

క. ననుఁ గొనిపోకుండిన నీ
వనీస్థలమునుండి తిరిగివచ్చినవేళన్
జనకసుతార్థము వెదకుచుఁ
జనెదవు కౌబేరమగు దిశావీథులలో

మ. అని బాష్పప్రళయో[1]ద్రదృష్టి యయి సద్యఃప్రాణనిర్యాసనా
జనితాశంకమొగాఁగ నున్న ధరణీజాతం గవుంగింటఁ బూ
నిన శ్రీరాముఁడు జానకీనయనకాంతిన్ సద్యఉద్భూతవ
ల్గనమా ప్రాణనితాంతశక్తిఁ దొణుకన్ గాంచెన్ ద్విధాభావుఁడై

శా. ఓసీ! ఓసి! లతాంగి! నాదు కొనవ్రేలుద్వాహవేళన్ గృతా
భ్యాసస్పర్శగఁ బూనువేళకునె నాప్రాణంబు నీప్రాణముల్
సీసంబై యొకపోఁతగాఁ గరఁగెఁబో ఛేదింపఁ డంకంబు లే
దే సీతా! త్రిదివంబుకూడ వెలలేదే! నాకు నీ వున్నచో

శా. ఈ కాంతారము లేలపోయెదనె తన్వీ! కష్టపెట్టంగ ని
న్నాకుంబిందెను దండ్రిమాట మృషయా నన్నట్టి భీ చేతనే
గా కెచ్చోటను ధర్మనిష్ఠుఁడను నే నావంత ధర్మచ్యుతిం
గైకోఁజాలను సీతతో నడవిదాఁకం బోదు ధర్మార్థమై

1. ఉద్రము = ఆడనిపిల్లి.

క. అస్వాధీనము దైవ మ
హా! స్వాధీనుండు తండ్రి యుజ్జనమున వే
డ్కో స్వాంతవ్యభిచరణాధు
రాస్వీన్నుఁడు వ్యర్థచారి ప్రారంభించున్

గీ. తండ్రిమాట యారాధించు తనయునకును
నల త్రిలోకీగతంబు భయంబు లేదు
దానమానయజ్ఞమ్ములు దక్షిణాలును
బితృసమారాధనకు బోల్కిఁ బ్రోలేదు

గీ. వెలఁది! మాతాపితృపరాయణులకు స్వర్గ
లోకగోలోకములు బ్రహ్మలోకమైనఁ
గృచ్ఛ్రములు గావుసూవె తల్లి వెంటఁ
దల్లితండ్రుల వెంట సాధ్యము త్రిలోకి

శా. నీకష్టంబుల నైన నొప్పుకొనెదన్ నీరంధ్రకాంతారసీ
థీ[1]కైదర్యవిశాలపత్రముల నిద్రింపఁగ నిగ్రంపనో
గా కిచ్చోటన నేను దన్న త్రుటిలోఁగా బ్రాణనిష్క్రమనో
గ్రాకారంబున నున్న నిన్ను నిఁకువంగాఁ జాలనే మైథిలీ!

శా. నావెంటన్ జనకాత్మజాత కలదో, నారాచమార్గంబునన్
నావింటం దగు మూఁడువన్నెలును గాంతారవ్యథాక్లేశముల్
పూవుందాకులు నాకు, భూమిసుత నా పుణ్యాగభృత్స్నిగ్ధ
ఘ్రాణ్యాస్యం గను నేత్రకాంతి వెలుఁగుం గల్పించు నా త్రోవలో

వ. అని పలుకుచున్న ప్రాణపతికిఁ దొంత మెల్లన పదలించుకొని జానకీదేవి
ప్రస్థానానుకూల సర్వధనవిచయదానక్రియాప్రవృత్తమానస యయ్యె

ఉ. అంతకుమున్న దీనుఁడయి యచ్చటఁ జేరిన లక్ష్మణుండు నీ
మంతిని సీతకూడ వనమంపెలి పోవు మకృతిఁ గాంచి యా
క్రాంతనితాంతదుఃఖపుభరంబున మ్రాన్పడి యాయమ నా
నింతయు నేరరాక యెద యెంతయు బర్వ్వను తేల్చి కిరచన్ ౬౩

---

1. కైదర్యము = పేకచెట్టు.

ఉ. అన్నకు దోయిలించి ప్రభువా! ననుసైత మనుగ్రహింపుమీ
వెన్నున వత్తు మీ నిదుర వేళల మేల్కను వేళలందునన్
గన్నుల వత్తు లుంచుకొని కాచెదఁ జూచెద సర్వసౌఖ్యముల్
నన్నును గొంచుఁజన్న రఘునందన! మీకును గాసియుండదున్

ఆ. పరమభక్తులయినవారల యెడఁదలో
నమరులకును భద్రమైనయట్లు
నెడఁదతోడ దేహమెల్ల నాయది మీ య
ధీన మధికభద్రతానిధాన!

శా. అన్నా! పొత్తులలోనఁగూడఁ బసిపాపై యుండునప్పైనన్
నిన్నుంబాసి మఱొక్కచో నిదుర పోనేపోన టా నన్ను నీ
నిన్నుం బాయఁగఁజేయకే మసృణచాంద్రీవాహినీసత్కృపా
సన్నద్ధాంశుమనోజ్ఞనేత్రయుగళా! సద్భాతృభావోన్నతా!

మ. అనయంబున్ బెదతల్లిపోల్కికిని కాదా జానకీదేవి వం
తునకున్ నిన్విడిరాఁగ నేమి ప్రతిపత్తుల్ చెప్పెదన్ నీకు నై
నను గొంపో నొకతల్లిగర్భమునైనం బుట్టలేదోయి నా
తనధర్మాచరణప్రవర్తక! సుమిత్రాపుత్రప్రాణాధికా!

క. మీముందు నడచుచున్నను
నేమూల ననర్థచయము లింతయు ముట్టం
గా మిమ్ము వెలచుశిష్యా
సాత్వుగ్రీన్ సేవచేతుఁ జాపాంతమునన్

మ. ప్రతిషేధోక్తుల కున్ముఖత్వమును సంపాదింపకే హేతుసం
గతియేదో యొకయిష్టకల్పనము ప్రేక్షా[1]చాతురీవశ్య మా
నతులా మాదృశభక్తపాలనము చింతాదూర ముద్యోగసం
గతిగాఢాగతవా నిమేషకృతి మేఘశ్యామలాంగచ్ఛవీ!

శా. తల్లిం గోసలరాజపుత్రిక సుమిత్రాదేవి రక్షింపనుం
జెల్లున్ నాకన, వేయిమందిదగు గాసిం దీర్చి రక్షింప భా ౭౦

1 ప్రేక్షా=బుద్ధి

స్వల్లీలాకృతు లామెల్గిఁజు సహస్రగానుసంభూతసం
వల్లీలాకృతు లామెల్గిఁజు, నగంబా కాదు సాకేతముల్

ఉ. అమ్మలు జెగ్గిలన్ భరతుఁ డంచు యధర్మపురాజ ! నీకు నా
నమ్మక మేమొ యుండదు? గాసిసు గాభరించు ప్రపం
చమ్ముగఁ జేసెనేఁ దిది వచ్చి, గాసికె మ్మలేమిమిం
దమ్ముఁడు నేఁడు సాయపడ ధమ్ము మృగ్యపు తాండవించెదున్

క. ప్రత్యక్షము బంధుత యా
ప్రత్యక్షము స్నిగ్ధ మైత్రి గానబ్బుఁ గనీ
గత్యనుమతి బలవ ద్వైర
మత్యుత్తమ మైత్రిభావ సంభోరాశీ!

ఉ. అత్తటి గాధిసూనుఁ డయి యంబరగస్థి ప్రవహించు వేళ నే
మొత్తని యూహ మ్రోఁగు ... యత్రదాన మా
మొత్తని యూహ కిపుడు ... సేయునా నాదు రాక, లో
కోత్తరధర్మమార్గచరణోజ్జ్వలదీప పూతభావనా!

వ. అనిన శ్రీరామచంద్రుండు తమ్ముని బ్రేమగన్నులతోఁ గవుఁగి
లించుకొని

గీ. అమ్మతోఁ జెప్పి నీభార్య ననుమతింపఁ
జేసి రావోయి సౌమిత్రి, సీత కోలె
నూర్మిళయు వత్తునన్న నే నొప్పికోను
పురము పురమెల్లఁ గదలిపోవుదుమె కుఱ్ఱ!

వ. జనకునిమహాయజ్ఞంబున వరుణదత్తంబులు రౌద్రదర్శనంబులు ధనుస్సులును నభేద్యకవచంబులును నక్షయతూణీరంబులును హేమభూషితములుగలవియు సూర్యవిమలములు ఖడ్గములును రెండు రెండు గొనిరమ్ము, నీకోసమె యుంచెదను నన, యత్నమున నిదిగో వచ్చితి ననిపోయి యామె యంతఃపురంబునఁ దల్లిం గానక కౌసల్య యిండ్లకుఁ బోయిరని పరిచారికలు చెప్ప విని సంతసించి కౌసల్య గృహంబులకు మెల్లన నేఁగి యచ్చటఁ దల్లులకు నమస్కరించి నిల్చుండినఁ గౌసల్య యిట్లనియె

క. ఏమోయీ! నాయన మీ
రామునిబడి నీవు నటవిరాజ్యము పోవం
గా మము వీడం దలంచితె?
నీ మోమది క్రొత్తపోల్కి నెగడెడుం గుజ్జా!

క. మమ్మేమి చేసిపోదురు
తెమ్ముండు నన్నయును నొక్కదారిమనస్సుల్
మిమ్ముల్ మాకడుపులం బడం
బమ్మిన బమ్మకు నెఱుంగంబడవలె నెల్లన్

చ. అనిన సుమిత్ర యిట్లనియె నక్కడ రాముని కానకేగుటల్
తనవరయుగ్మమం దొకండు తా పొనరించిన కైక దానిలో
నసమ్మతి మూండు కోరినది నాకొడు కింకొకరుండు సీత మూం
డనునది, రాజనీతినిశితాదృతి యాయమకున్ స్వభావమే

ఉ. ఇతండును రామభద్రుండును నెప్పుడు నిద్దఱు కారు, వారిలో
నితం డిటనున్న రాముండును నిచ్చటనున్నటులే, వరంబు ని
ర్గతఫల మెట్టులో నితండు రామునియంత విచాపశీలి యా
సతి నినుంబోలె నేవిషయచర్చయు మాలినదా? నిజంబుగన్

క. కడుకొని యిద్దఱ మిద్దఱం
గడుపునం గనువఱకె వీరు కానకు బిడ్డల్
కొడుకా! చనిరావోయీ!
యడుగుమనుట యెట్లు నీవు నడుగుట యెట్లుల్

వ. కౌసల్యాదేవి శ్రీరామభద్రున కెన్ని మంగళాశీస్సులు చేసె వాని
నన్నింట నీవును సీతయు భాగస్వాములన్నం గౌసల్య,

ఆ. సీతకూడం జనునె సీత బ్రహ్మజ్ఞాని
జనకరాజుపుత్త్రి సర్వమృదువు
నామెయొడలు నోర్చునా యింతకష్టమ్ము
చెట్ట మెంత నేను జేసినానొ?

వ. అని మూర్ఛాగతయై సుమిత్ర శుశ్రూషింప మేల్కని యిట్లనియె

ఆ. సీత వచ్చెననుచుఁ జెప్పలేదే నాకు
రాఘవుండుకూడ రాచనినువె:
గూఢరాజకార్యగోపనంబులఁ దల్లు
లైన ధరణిపతుల కకట! వెలియె

క. అన లక్ష్మణుండు తల్లీ!
నినుఁ జూడఁగ వచ్చునటకు నిజముగ తన్మేజా
తను గాంచ లేద యాయన
జనకజ యాపైని రామచంద్రుని నడిగెన్

క. అటము స్నేహమైనదా నే
నటకుం జనినప్పు డామె యాసన్నమృతి
స్ఫుటమూర్తియగుట యాయమ
యటవీగతి కొప్పికొనుట యన్నయు జరిగెన్.

వ. అనినఁ గౌసల్య శోకాలాపపమ్మిశ్రిత చషూప్రశంసాముఖ యయినఁ దటివేచి లక్ష్మణుండిద్దఱతల్లులు చరణాభివందనమొనరించి సెలవుఁ గైకొనిపోవువేళ సుమిత్ర

గీ. సుతునివంకను నొకచూపు జూచెఁ గొడుకు
తల్లిచూపును నెడఁద భద్రముగ్రపఱుప
నొక్కయనుమతి యొకదైన్య మొక ప్రశంస
నున్నితంబుగఁ దోఁచె నాచూపునందు

వ. అంత సౌమిత్రి యూర్మిళాభవనంబున కేగి

చ. తన యసృగర్ధ్యముల్ పరిచితంబులు పావనముల్ వ్యపేతకా
మనములు సంచితేంద్రియసమాజములౌ నొక సాధువాహినీ
వినమితమైన సంచలనవీచికలం జన నూర్మిళాగృహం
బునఁ దనభర్తృభావమును బొందియుఁ బొందకయుండె నచ్చటన్

ఉ. ఊర్మిళయున్నచోటు నొకయుగ్మలి చెప్పఁగ లక్ష్మణుండు నా
ధర్మగృహంబుఁ జేరి యట భార్య నిమీలితనేత్రయై మృగీ
చర్మమునందు నుక్కఁగని చానయు వెంటనె కన్నువిచ్చి హా
సోర్మిపవిత్రనేత్ర యయి యుత్సవభావము గోచరింపఁగా

ఉ. లేచి సమర్ఘ్యపాద్యవిమలీకృతవారి శిరోగ్రవీధికన్
రాచి సమీపధాత్రిని గరంబులు మోడ్చి గృహీతభక్తిశే
ఖాచరమ్యాకృతిన్ నిలువఁగాఁ బతి యిట్లనె నోసి యోగినీ!
యాచితభారమైనయది యంతయునైనది యెంతచెప్పితో

క. కైకమ్మ వరముకోరెను
శ్రీకాంతుఁడు వనములందుఁ జేరనె కోర్కెన్
భూకాంతాసుతయును దా
నై కాంతారము పోవనై యాసించెన్

శా. నేనుం బోవుచునుంటినే యడవికిన్ నీవిట్టు లౌనన్న దే
చానా! యక్షరశఃఫలాకృతిఁ గనెన్ సౌమిత్రి కాంతారవీ
ధీనైస్త్రింశకతాస్వరూప మిక నాదేశింపు, నేనింక ల
క్ష్మీనారాయణసేవ యేపగిదిగాఁ జేయంగ నో నూర్మిళా!

గీ. చెలువ యూర్మిళ మఱల నాసీనయయ్యె
మఱలఁ జొచ్చెను బూర్ణసమాధిలోనఁ
గూరుచున్నట్టి సౌమిత్రి కూరుచుండి
యున్నయట్లుండియే తన యొడలు మఱచె

మ. ఉరకన్ జ్ఞానపథంబులన్ దిరిగె నేవో నూత్ననిర్మాణమై
ఖరిఁ గాంతారమునందు లక్ష్మణుఁడు రాకాజ్యోత్స్నలో నూరకే
తిరుగన్ వెంటనురా బలాతిబల లాదేశించు గాధేయస
త్కరుణామూర్తులు క్షుత్పిపాసలను నిద్రాదేవి శాసించుచున్

క. ఆ దేవత లిద్దఱు ని
ద్రాదేవిని గికురువెట్టి త ద్రక్షితుఁడౌ
నేదీప్తమూర్తినో యవ
సాదించిరి తోడియ, స్త్రశస్త్రులబలిమిన్

ఆ. అంత నొడలు తెలిసె నాతని కూర్మిళ
కనులు తెఱచె నామె ననియె భర్త
మొదలు తెలిసెఁగాని తుది నెఱుంగ ననంగ
నోయి స్వామి యంచు నూర్మిళయును

ఉ. యోగిజనౌఘసంసదుదితోజ్జ్వలసత్ప్రథమానతార! నీ
యీ గురుసత్కృపాకలిత నేనొక చెప్పెడుదాననా యనన్
సాఁగిన పిన్ననవ్వులపిసాళితనంబున లక్ష్మణుండు నే
నేగెదనంచు లేచె హరిణేక్షణ భర్తృవసంబు ముట్టుచున్

క. నీ విచ్చిన సత్కరుణా
శ్రీవైభవ మొప్ప నీదుచిత్తమునందే
నే వెలయుచుండు నిత్యము
భావస్థిర విప్రయోగపద్ధతిఁ గనునే?

ఉ. లేమయు భర్తయున్ గవుఁగిలించి రొకళ్ళ నొకళ్ళు బాహులన్
శ్రీమృదుదేహవల్లులు స్పృశించిరి నవ్వులు నవ్వి రచ్చముల్
కామన లేద యున్నదియుఁగావలెఁ జిత్రము కర్మయోగులౌ
నే మహితాత్ము లాప్రభువు లీగతి నంటియు నంట రన్నటుల్

వ. అంత.

సీ. ఆయసవల్లిమాలాన్యోన్యసంశ్లిష్ట
ఘటనాపటిష్ఠమౌఁ గవచ మొప్ప
లేలిహానాననాలీఢజిహ్వామహా
ఘోరనబాణతూణీర మొప్ప
పార్శ్వబంధితమృత్యుబద్ధభ్రుకుటితీక్ష్ణ
చండోగ్రచంద్రహాసంబు మెఱయ
పీనోన్నతాంసాగ్రపీఠికాగాఢప
రిష్వక్తకోదండ రీతి యెసఁగ
చేత వేఱ యొక్కొక్క కౌక్షేయకంబు
కవచకోదండ తూణీరకములు వెలయ
నొక్కగుఱ్ఱము నెక్కి యింకొక్కదాని
కళ్ళెమును బూని తెచ్చెడుఁ గరణి వచ్చి

క. సౌమిత్రి యన్నవదినెల
ప్రేమామృతమధురదృష్టివీచీడోలా
సామోదమూర్తి తత్పద
తామరసంబులకు మ్రొక్కి దయా వీక్షింపన్ ౧౦౫

గీ. రాముఁ డిట్లనె నా ధనరత్నములును
సంపదయు బ్రాహ్మణుల దానసంచయంబు
సేయ బహ్వాశ్రితుల కీయఁ జిత్తమందుఁ
దలఁచుచుంటిని వనికి వెలలకమున్న

క. మననేత్తమ్ము సుయజ్ఞుఁడు
మునిలోకేశ్వరు వశిష్ఠపుత్రుం డార్యుం
డును బ్రాహ్మణోత్తముఁడు వేఁ
జని యాతనిఁ దోడి తెమ్ము సద్భక్తి మెయిన్

ఆ. అనిన లక్ష్మణుండు చని యగ్నిహోత్రగృ
హంబునందుఁ గని సుయజ్ఞు మ్రొక్కి
యోమహాసఖ్యుఁడ! యన్నయును బిల్చుచున్నాఁడు
నెట్టు లున్న నున్న నట్టు లరుగ

క. విన్నావో! ల్లేదో తన
యన్నను నీ యనుఁగునేస్త మరిగెదరు వనీ
సన్నద్ధు లగుచు నిను ర
మ్మన్నాఁ రప్పగించి యఖిలము చనఁగా

వ. అనిన నజ్ఞాతవృత్తాంతు నాశ్చర్యశబలితవదను ననుగమితు సుయజ్ఞు
మధ్యేమార్గంబున నెఱింగించుకొంచు వచ్చిన

గీ. అతని మొగమున నూత్నశోకాంబుపూర్ణ
మైత్రిభాండమ్ము పగిలెడు మాద్రిగాఁగ
నున్న రాముఁడు మందహాసోర్మికలను
బరువు వారించి భాండమ్ము భద్రపఱచె

క. నీతోఁ జదివితి మఱియున్
నీతో నాడితిని నీకు నాకును దేహా
తీత మైక్యము నావియు
నీతవి సంపదలు నిన్నుఁ జెందుట వలయున్

వ. అని నిరుద్ధబాష్పక్లిశ్యమానకాంతివదనునందు సుయజ్ఞునందు ౧౧౩

సీ. హారాంగదములు కేయూరము లూర్మికల్
మెల్లన మిత్రుని మేనఁ బెట్టి
సీతయొడ్డాణంబు చేత నేళ్ళలమధ్య
మార్చి యియ్యది నీదు తొయ్యలికని
పరిభోగసాక్షి యీ పర్యంక మిద్ది యా
స్మాకీన మిద్ది యా స్తరణవీర
మివి బహురత్నసంభవములు నీ పర
మ్మని చూపి యాతని కప్పగించి
రాముఁ డిట్లనియె సుయజ్ఞుఁడా! మదీయ
మైన శత్రుంజయమ్ము మహాగజమ్ము
మఱి సహస్రగజంబులు మామకీన
ములకు నీ వనకారి నీ వూటనుంచ

గీ. అనఁ బెగుల్చుక యేదో మాటాడఁబోవు
సఖున కెడ మీయకుండ లక్ష్మణునిఁగాంచి
నీ వగస్త్యుని గౌశికు నెమ్మిఁ దెమ్ము
తనపురంబున బ్రాహ్మణోత్తములు వారు

చ. అనిన మెయిళ్ళపైఁ జనియగ్గిగ లక్ష్మణుఁడేగి తెచ్చె వా
రిని రఘురామమూర్తి యురరీకృతభక్తిని వారి కిచ్చినన్
మణులును గోసహస్రపుసమాజము బంగరు వెండి యంతయుఁ
జనుచును బ్రాహ్మణుల్ కడువిష్ణులు దీవన లెన్నొ యిచ్చినన్

వ. శ్రీరామచంద్రుఁ డంతఁ గౌసల్యాదేవి కాశీర్వాదఁ బైత్తిరీయాచా
ర్యునకుఁ దనయుగపంబును స్వర్ణంబులును గౌశేయాంబరంబులును
చిత్రరథ [illegible] వస్త్రంబు [illegible] పాత్రాంబర వస్త్రములను
గరికాలాపులు [illegible] పులును గా మంచ
లోనివెయ్యలును గాక వారి నిత్యస్వాధ్యాయశీలురని యనలసులని
మహాపురుషసమ్మతు లని వెయిగిరిసెలధాన్యంబును రెండువందల
గిత్తలనుగూడ నిచ్చి దక్షిణగా వేయియావులు మఱియు నిచ్చి
కౌసల్యాదేవి నాశ్రయించియున్న మేఖలులయిన వటువులకుఁ గౌసల్యా

యిష్టమువచ్చినట్లు బ్రాహ్మణుల కిమ్మన్న సౌమిత్రి యేగి పెదతల్లి చేత నిప్పించువేళ నామె యిట్లనియె

గీ. వాని పట్టాభిషేక వేళానితాంత
దానసంతోషచలితహస్తంబు బదులు
వాని కాంతారగమనవేళానితాంత
దానగత దుఃఖచలితహస్తంబు నాది.

వ. అంత శ్రీరామచంద్రుండు

సీ. తనవంకఁగాంచి యెత్తిన కన్నుదోయి వం
చుచుఁ దప్పుచేసినచొప్పుగాఁగ
కన్నీరుతుడ్చుకోఁగా సిగ్గు పొందుచు
నపరాధము చేసినట్లుగాఁగ
వెలికివచ్చెడు నేడ్పు బిగ్గఁబట్టుచు సమా
జమున నాగరకుల చాడ్పుగాఁగ
నిలువఁజాలక యల్లె నేలఁ గూలంబడు
చక్షులసంధులు ద్రవ్వినట్లుగాఁగ
నెంతొ బలవంత పెట్టి గ్రహింపఁజేసి
నట్టికానుకల్ గొని సేవకాళి యేడ్వ
రాఘవుఁడు వారితోడ ధైర్యంపుమాట
లాడి యిట్లనె శాసించునట్లుగాఁగ

శా. ఈ నా గేహము నేను వచ్చువఱకీ కిట్లే యుండఁగా నొన యే
రేర్విఁ దా రిట నేపనిం జరుపరా దిచ్చోటనుఁ లక్ష్మణా
స్థానంబందున నంచు నంతఁ గని కోశాధ్యక్షుఁ దెప్పించుచ న్
నానాద్రవ్యపురాసు లిచ్చె ధరణీనాకాలయశ్రేణికిన్

క. ముసలులకున్ బాలురకున్
గొసరికొసరి విఱుఁగఁద్రొక్కుకొనున ట్లిచ్చెన్
వెసవెస నా ధనరాసులు
మసలినచోఁ జాల వెన్నిమాసములైనన్

వ. ఆ సమయంబున

ఆ. త్రిజటుఁడన్నయట్టి ద్విజుఁ [illegible] సం డొకు
పచ్చమేనివాఁడు బహుగుణ [illegible]
తన కరానఁ గట్టు త్రవ్వ్ [illegible] బూని
యుఱక నెపుడు తిరుగుచుం [illegible]

ఆ. ఉంఛవృత్తినాఁడు నొక్క [illegible] తన భార్య
కడకువచ్చి పిల్లగాండ్రఁజూపి
పడుచు, లేమిచేత వంగి [illegible] యవి
భర్తతోడ నిట్లు పలి [illegible]

క. నామాటను విని [illegible]
దేమూలనో [illegible]
రాముఁడు నలువురు [illegible]
రామలకం బట [illegible]

క. లనఁ జనుఁగులను [illegible] యు
ల్లనఁ దనువున నిట్లు [illegible] లా [illegible] ను మ వా
రిని వీరి నడిగి కోసల
మను నయోధ్యయు రాఘవనృగృహము [illegible] ప్రాపించెన్

క. భృగువో యంగిరసుండో
మొగమునఁ గత్యులను దాఁటిపోనఁగి నెవ్వం
డొగచేఁడును బ్రతీహారియు
చిగురుకవాటమునఁ జూచెఁ [illegible] రాముఁన్

క. కని నీవేనా రాముఁడ
వనదను బహుపుత్రకుండ నయ్యా! యుంఛం
బునఁ బిల్లల [illegible]
ననుఁదోలెను నాదుభార్య [illegible] నీ కడకున్

క. ననుఁ గాంచు మనఁగ రాముని
కును నవ్వె యెల్లధనము [illegible] వులు దానం
బును బొందె మున్న యొక మిగి
లిన ధావులమంద, వారందలించెద వినుమా!

ప్రస్థాన

క. తోలుకచన నీవొకఁడవు
జాలెదవేఁ దోలికొంచుఁ జనుమన్న ద్విజుం
డాలె నిటు నట్లు పోవుచుఁ
దూలించెదు వానివెంటఁ దూలుచుఁ బడుచున్

సీ. చినిగిన దోవతి సిగ్గెడలింపఁగాఁ
దోకొంచుఁ జెంగులు దోపికొంచు
తలకుఁజుట్టిన చీలికలువాలికలగుడ్డ
జాఱఁగాఁ జంకలో సర్దుకొంచు
త్రవ్వఁగోలయుఁ గఱ్ఱు ధరణి జాఱిపడంగ
నవి వంగి తీసికో నాగికొంచు
మెడక్రిందఁబోసిన వెడఁగుచెమ్మట డొంగి
విడినకచ్చెలతోడఁ దుడిచికొంచు
హాళికొలఁదియు నెల్లప్రాణాలతోడ
వెలుచుకొంచును జనిచని వెక్కసపడి
యుస్సురని రోఁజుచును సరయువునయొడ్డు
చేరి యటఁ జాఱిపోవఁగాఁ జేతికఱ్ఱ

గీ. విడివడిన మంద యొకదాని వెడలకుండఁ
దోఁకలెత్తుచుఁ బర్వులెత్తునవి కొన్ని
యాలవెనుకలు మూఁజూచునవియుఁగొన్ని
క్రుమ్మకొనుచు నొండొంపు నేగునవి కొన్ని

గీ. అంతఁ గఱ్ఱలేక యదలింపనుఁ లేక
గొడ్లత్రొక్కిడందుఁ గుతిలపడుచు
తోడుకు కాళ్ళక్రిందఁబడి నలిగిపోయెడు
ముసలిఁజూచి రామమూర్తి కరుణ

వ. పశువులఁ దదాశ్రమంబునకుఁ దోలించి యిట్లనియె

గీ. కోపమా యిట్లుచేసె నీ కుఱ్ఱరాచ
వాఁడటంచుఁ బరాచిక మాడినాఁడ
నంతియే క్షమియింపుమయ్యా! త్వదీయ
తేజము దురాసదంబును దెలియకొఱకు

క. ఒకవేయియాల నీవొక
కొకిబికికట్టఁగొని తోలికొంటివిగానీ
వికరముగ మందపాలకు
లొకయేఁబదిమంది బ్రాహ్మణోత్తమ వింటే!

గీ. వరుస మనుమలుఁ దాతలు పశుచువాండ్రు
ముసలులును నవ్వులాటలు ముసలవెట్లు
కోపపడకుము నీవేది కోరె దింక
నేది యడిగిన నిజముగా నిత్తు నన్న

క తనవెనుకనె వచ్చిన యం
గనకోఁ ద్విజుగాను గామఁ గాంచి సహస్రం
బును గోవులు చాలును నా
కని దీవన లొక్కవేముగాఁ గురిపించెన్

మధ్యాక్కర.
అంత నతర్పితుం డొక్కఁ డక్కడ నగుపింపఁబోఁడు
చింతాదరిద్రుండు ధనము చేరలఁ జేర్చి దోసిళ్ళ
వంతులుగా నిల్లుచేర్చి బడలనివాఁడును లేఁడు
కాంతారగమనవేళా ప్రకామరాఘవదానబుద్ధి

వ. అంత నొకవేళకు శ్రీజానకి రామునితో నిట్లనియె

క. తనపాలిపుడమి కిసురై
వనమేగెడు రాచబిడ్డ బహుహాస్యరస
మ్మున కింతఁగ వశుఁడే నా
తనికంటెను మంచివాఁడు ధరణిఁ గలుగునే?

ఆ. అపుడు భూమిజాత యన్నదమ్ముల యిద్ద
ఱియు ధనుస్సులకును బ్రేమఁ బసుపు
పూసి కుంకుమమున బొట్లిడి పూవులు
మాలలుగను గ్రుచ్చి వ్రేలవేసి

శా. సాధుప్రాజిత యా సలక్ష్మణధరాజాతుండు శ్రీరాముఁడున్
సాధారణ్యము తోఁచు వేసములతో సాకేతహేలాపురీ ౧౪౪

వీధీమార్గమునందుఁ దండ్రిఁగని యూవేదించి పోవంగఁ దా
నై ధర్మాచరణప్రవర్తకుఁడు మందాకూతి నేతేరఁగన్

మ. కుసుమాలంకృత రామలక్ష్మణ ధనుఃకోటీనిరాఘాట రూ
పసమున్మేషిత సాధువేషములు తోఁపన్ బౌరభావంబులం
దెసఁగన్ మానికులంబుపై నరుగునో యేమో మరుండంచుఁ దో
డెసలారన్ రతియున్ వసంతుఁడని యూహింపఁగఁ బ్రేమాబ్ధులై

శా. నానాపూర్వజనుర్మహత్త్వములు పండన్ నేటికా రాజసం
స్థానాంతఃపురవీధికాంతరమహాసౌధాంతరాంతస్సరు
ద్రాణీమూర్తి ధరాత్మజాతయును నేత్రద్వంద్వసంప్రీతిగాఁ
గానంగాఁబడెఁ బూర్వసుప్తసుకృతాకారంబు మేల్కాన్నటుల్

ఆ. గొడుగులేక కాలినడక వచ్చెడువాని
పడతితోడ నడచి వచ్చువాని
చిన్నితమ్ముచేత సేవింపఁబడువాని
నూరుచూచె మేడ లొడ్డువిఱుగ

శా. ఓసీ! నీవెపుడేని వింటివటవే యుర్వీన్ మహేతండ్రియే
నీ సర్వోజ్జ్వలసద్గుణాంబుధి సుతున్ నీరంధ్రకాంతారసం
వాసార్థంబని పంపఁగా మఱియు నోవామా! సుతుండన్న నో
సీ! సాధ్వీ! సుతుఁడా? త్రివిష్టపఫలాశ్రీప్రాజ్యరూపంబుకా!

క. అక్రూరుడు సుశ్రుతి సా
నుక్రోశుఁడు దమియు శమియున్ శీలియు నీ
వక్రత్వ మెట్లు పట్టెనో
చక్రభ్రమణంబు సర్వసంసారంబున్

ఉ. దక్షుఁడు రామచంద్రుఁ డరుదారఁగఁ దా నొకరుండె యీ ప్రజా
వృక్షపుమూలమయ్యె జనులెల్లరు బోదయుఁ బంగ సాధుసం
ధుక్షణమొప్పు కొమ్మలును నాల్కొను రెమ్మలు పూలుపిందె లీ
వృక్షపుఁబాటు చెప్పవలెనే యిక మూలమె తప్పిపోవఁగా ౧౨౦

క. మనతోఁటలు దొడ్లును రా
ణినిఁ గేకయపుత్రి నేలనీ! వని మనముం
జనుదము రామునితో మన
మన జానకికంటె సౌకుమార్యముకలమా?

సీ. దూలాలకునుబట్టి వ్రేలాడు గబ్బిలం
బులును గంధర్వాంగనలునుగాఁగ
పందికొక్కులు త్రవ్వి పాడుచేసినయట్టి
గాదెలు సౌధసంఘములు గాఁగ
పెద్దపక్షులు రాత్రివేళల నేస్వేప
నేప్పులు గానసాహిత్యములుగ
తూఁగాడు సింహశార్దూలాది మృగములు
నూల్కొను నాత్మబంధువులు గాఁగ
పాడున కిపోను సాకేతపట్టణంబు
స్వర్గముగఁ గాఁనె యనుభవించంగనిమ్ము
కైకయీదేవి, మనమెల్లఁ గదలిపోవు
దము మహాత్ముఁడు రఘూత్తంసు వెంట

గీ. అని యనేకవిధంబుల నాడుచున్న
జనుల మాటలు వినిపించికొనకయుఁగొంక
మెల్ల నేగుచు భూమీశుమేశలసిను
జేరె శ్రీరాఘవుఁడు నవిత్రీప్తబుద్ధి

చ. మనలు సుమంత్రునింగని సుమంత్రుఁడు రామునిఁజూచినంత వె
క్కసపడి బాష్పముల్ కనుఁగ్రమ్మఁగ వెక్కుమునంత వచ్చి చీ
రచెఱఁగుఁదాపి వెన్నిమగ, రాముఁడు తాత! భవాదృశుండు నీ
రసపడునా? యుగంబులు ధరాచరితంబు నెఱింగినట్టిదై

చ. అనిన సుమంత్రుఁడోయి శిశునా! నినుఁదమ్మని పంప రాజు చే
కొని యభిషేకవార్త కనుకొంటిని నీవని కేగుదోసమం
దున నొక యింత నాకుఁ గలదుర్ ననుఁబంపఁగ నేల? యేల నే
నును జనుదెంచినాఁడనని నొవ్వనాడిన రామచంద్రుఁడుర్ ౧౫౫

ఉ. నవ్వి సుమంత్రుచేయిఁగొని నాకును దీనను గానిపింపదే
త్రొవ్వ సదావసంతసుమనోహరమైన వనంబుఁజేరఁగా
నెవ్వఁడు నేల నొవ్వఁపడ? నే నరుదెంచితినంచు తేని వా
క్రువ్వము వెంటనే సెలవుగొందును తండ్రిపదాబ్జసన్నిధిన్

చ. వెడలి సుమంత్రుఁడున్ వగపు వీడి ధరాపతిఁజేరి మ్రొక్కి రా
ముఁడు తన వెంట లక్ష్మణుఁడు భూసుతరాఁ జనుదెంచె స్వామి! నీ
యడుగులు మ్రొక్కవచ్చె నన నా వచియించిన వాడిమిం దడం
బడి ధరణీశుఁడంత బరిపాలితదుఃఖము మోము నెత్తుచున్

శా. వాగర్థాఖిలచాతురీవదన! రావచ్చున్ సరే లక్ష్మణుం
డాగోదూర ధరాత్మజాతయును నేలా వచ్చె? రానిమ్ము రా
నీ! గాలంబున నేల గ్రుచ్చెదవు గుండెల్, రాము రమ్మన్మ, కా
దాఁగంబోలును సర్వ మంతిపురి రమ్మన్నా! సుతుంగాంచఁగన్

క. ఒక కౌసల్యకె వాఁడు కొ
డుకా! మఱిఁగనలకును గొడుకె యందఱకున్
సుకృతంబుగదా యిందఱు
సకియలకుఁ గొడుకు రామచంద్రుఁడు కంటే

క. ధరణీనాథుల భార్యల
సరి మున్నారేఁబదుండ్రు చానల రాముం
డరిగెడు వనములకును మీ
దరిసెన మిప్పింప ధరణిధవుఁడుం బిలుచున్

క. అని మంత్రి తోడితెచ్చినఁ
గనుగొలుకులు నుప్పతేల్చగా వచ్చిరి వా
రును మంత్రింగని యిప్పుడు
చనుదెమ్మని చెప్పుమనియె జనపతి రామున్

వ. అంత సుమంత్రువెన్నున వచ్చిన రామచంద్రుని గాంచి లిప్తలో

మ. నవచామీకరరత్నభూషణవిహీనంబైన రూపంబు పా
ర్థివచిహ్నంబులుమాలియున్ మొగము తృప్తింబొల్చి సామాన్యమా
నవునింబోలిన రాముఁరూపు కనినంతన్ జెనికిన్ గైకకొ
న్న వరంబందలి సర్వమర్థము సమంతాత్స్ఫూర్తి భాసించినన్ ౧౬౩

ఆ. రాజు మూర్ఛవోండె రాముఁడు లక్ష్మణుం
డవనిపతిసిఁ జేరి యాదుకొంచు
సేదదేర్చి పాదసేవ చేసెడు వేళఁ
గనులఁదెఱచి ఱేఁడు కాంచి రాము

పంచచామరము.
సబాష్పనేత్రుఁడై కరాన సంస్పృశించుచున్ సుతున్
సబాంధవంబుగా వనంబు సంచరింపనెంచితే?
సుబాహుతాటకాసమీకశూర! శైవచండచా
ప బుధ్న పాటనోగ్రపాణి! బంధుజీవలోచనా!

మ. అనినన్ రాముఁడు లేచి నిల్చి పితృపాదాంభోజముల్ తాఁకి వ
చ్చిన యచ్చోటి ధరాగనాథునిమహాసీమంతినీమండలిం
గని కైమోడ్పొనరించి మీఁదు సెలవుం గైకొంచుఁ గాంతార మే
గను వాంఛింతు ననుగ్రహింపుఁడిదె యాజ్ఞాసాధు లాశీస్సులన్

శా. నాతో నన్ననుబోని లక్ష్మణు సున్నషన్ నావెంటఁబంపింపఁగాఁ
జేతంబందుఁ గృపానుకూలమనస్సిఁ గాంచ నెంచెదన్
తాతా! నావెనువెంట వీరగుఁగిఁ గాంతారప్రతీచీనమా
ర్గాతివ్యాప్తియు నాకుఁదోఁచదు ఘనారాజైన సౌమిత్రితోన్

వ. అనిన సీతాలక్ష్మణులు రాము సంపలి కృతస్నానతో రాజునకు రాణు-
లకు నమస్కరించిన దశరథుండు రామలక్ష్మణులంగాంచి యిట్లనియె

శా. బహుమానీంద్రముఖంబులన్ నిను మహోపాటవీజాలసం
దహానుండంచును వింటి నన్ను యువతీతాత్పర్యమోహాంధు ని
గ్రహముంజేసి సమస్తధాత్రియు నిదే కైకొంపు కోదండస
న్నహానంబందున కోసలం బఖిలమైనన్ మిమ్మటం జోర్చునే?

గీ. క్షితిపతినిఁగూడ దుష్టు శాసింపవచ్చు
నిజము పితనైనఁ గుటిలు దండింపవచ్చు
మున్నుసుకృతి యిప్పుడు మాఱిపోయి యఘము
సేయువానినినైన శాసింపవచ్చు ౧౭౦

శా. ఇంకన్ మీరో! మహాధనుఃప్రబలసాహిత్యాంబురాసుల్ నిరా
తంకుల్. కౌశికదానయోగ్యులు ననున్ దండించి యీ ధాత్రి ధ
ర్మాంకంబొప్పఁగ నేలుకోఁదగును శౌర్యాంకంబు దీపింప నే
వంకన్ వంకరె పుట్టకుండనగు సర్వత్మామహామండలిన్

వ. అనిన శ్రీరామచంద్రుండు శివ! శివా యని చెవులుమూసికొని,

క. ఓయయ్య! యేమిపాపము
మీయెడఁగల దైనఁగాని మేమా మిమ్మున్
మాయురె! శాసింతుము! క
ట్టా! యయ్యకుఁ గొడుకు లెంత యైరో ప్రేమన్

క. చనక యదోషస్థానం
బున దోషము చూచి యనుఁగుపుత్రుల మనసుల్
గోసెద***పల్కెదవును మా
వినయంబు పరీక్ష సేయు విధమా! తండ్రీ

క. ఈనలసిన వరములు నీ
వీ వాయెను చాలకాలమేగిన దడిగెన్
నీ వీకతప్పు దీయక
యే వెడఁగో తా నసత్యమీఁదును దండ్రి!

క. జనకుఁడు శాపింపందగుఁ
దనయుల శాసింపకుండఁ దనయులె చేయం
జనుఁ దండ్రి మాటఁగాదను
ప్రణష్టచేతనుఁ డసత్యభాజి యెవండో?

ఉ. కాదని యొక్క మహార్యమునఁ గైవిలుబూని నినుంజయింపఁగా
నోఁదిన నిన్నుఁ గెల్వనగునో సురరాజుకుఁ దోడుపోయి వ్యా
పాదితఘోరదానవకబంధనిబంధితదీప్త శౌర్యరే
ఖాదళితారిలోకవిముఖస్థలితానతసర్వధైర్యునిన్

క. ఏతండ్రి నాకు దైవమొ
ప్రాఁతిగ నాతండ్రిమాటఁ బాలించెదఁ దా
నే తండ్రిమాట సేతునో
యాతండ్రియె పలదటంచు నాడిన నైనన్ ౧౭౫

గీ. అనిన రాజు మూర్ఛనందిం రాణులు
నొక్కపెట్ట సొద మొర్గిడంగ
నావురన్న రాముడవనీపతిని జేరి
సేదదేర్చి తొడను శిరము జెర్చి

వ. తండ్రీ! నీవు ధాత్రిం బాలించిన నటునదినేండ్లయేండ్లు నం దటువదవ పాలు వేయి, దానం బదవపాలు నంద, వంచలో నేడవపాలు పదు నాలుగేండ్లు

చ. ఇదియొక పెద్ద కాలమని యేటికి దుఃఖపడంగి గానలోం బదియును నాలుగేండ్లు గనివచ్చెదం గన్నును మూసి తెర్చున య్యదనున వచ్చి మీమ్మ్రుపదార్చున నిప్పుడ నౌదు నేను వ చ్చుదనుకం జిన్నతమ్ముడును క్షోణిని జక్కనచూచుచుండెడిన్

శా. పంపంగావలె ధర్మకార్యకృతికై వారింప రాదట్లు వా రింపన్ వారిక వీరికన్ దొరంగు సత్ఫలంబు ధర్మంబు వా రింపంజూచిననైనం దాన జరుగున్ బ్రాత్యా! యద్దాన వా రింపజూడకయుంట మానపులకున్ శ్రేయంబు కాదా మతిన్

మ. అనినన్ భూపతి దుఃఖభారవివశుండై గద్గదస్వానియై నిను వారింపంగరాదు పొమ్ము తనిన్ నీభార్యతోం దమ్మతో నిను నాన ఖిల్ల తమ్ముల టశానికంధ తేజప్రభా కణసమ్మృద్ధముగాగి సర్వాంషధరతోశీలు కాచుండంగాన్

క. ఏతండ్రి నీకు దైనమొ
యేతండ్రి నిన్నున్ ననాళ కేగుమనియెనో
యే తండ్రి చెప్ప నాగవ
యా తండ్రియె మఱల నాటంచును జెప్పన్

వ. అని రాజు పాఱల మూర్ఛాగతుండైన

గీ. ఆత్మజాతుని రాము మర్యాంగనలన
నర్ధన ప్రశతీకృతెలైనకొన
లాత్మజాతలు తత్రత్యలైరా
లొక్కపెట్టున రోదించి రిస్పులిఋగ

గీ. అపుర! యోయయ్య రామయ్య! అపుడు నీవు
మాకడుపులందుఁ బుట్టని శోకమయ్యె
మాకడుపుఖలందుఁ బుట్టిన శోకమయ్యె
నిపుడు నటియేమి బిడ్డవోయీ! కుమార!

ఆ. రాజు మూర్ఛపొందె రాణులు మూర్ఛిల్లి
రంత మూర్ఛ పొందె నా సుమంత్రుఁ
డంతిపుర మదెల్ల హాహాకృతంబయ్యెఁ
గైక యొకతె తాయికరణి నిల్చె

చ. కడకును నందఱుం దెలివిఁగాంచి సుమంత్రుఁడు పెద్దయూరుపుల్
నిడివిగఁ బుచ్చి దంతములు నెట్టన పీడనచేసి కోపపుం
బడలున మూగిపోవుచును బద్ధశితభ్రుకుటీ గళస్వనం
బడరఁగ కైకయిం గని నిరంతరవిశ్లథహాసుఁ డిట్లనెన్

గీ. నీవు రాజునుగాని వనీనితాంత
వీధులకుఁ బరిప నిన్ను శపింప మింత
లజ్జను బతిఘ్ని వగుదు కులఘ్ని వగుదు
వంతె యిదియేమిచేసితి వబ్బరముగ

గీ. ఇందుఁ జచ్చెడువారు లే రెవరుగాని
యిందు సుఖపడువారు లే రెవరుగాని
అపుర! సుకుమారశిల్పినీ! యంబునిధిగ
భీరు నక్షోభ్యుఁ బతినెంత వెట్టినావు?

క. నీకొడుకే కానీ ధా
త్రీకాంతుఁడు, రాము వెంటఁ దెరలుదు మేమున్
నీకును గొడుకునకును గై
కా! కట్టంబెట్టికొమ్ము క్ష్మా సకలమ్మున్

క. ధరణి నిను మ్రింగ నోరుం
దెఱువదు బ్రహ్మర్షివాక్యదీపితశిఖా
సరణియు నిన్నంటదు నీ
పరమాఘం బెంత గట్టిపడినదొ కైకా!

ఉ. తెచ్చిన వేపమొక్కకును దేనియపోయుము చేదుమానునా?
మెచ్చటఁబుట్టె నా గుణమె? యెవ్వఁడెఱుంగడు నీమతల్లి నా
మచ్చరి మూఁడుమూర్తులను మాకయి పుట్టితి రాఘువాన్వయా
భ్యుచ్చయహేతుకేతువవు మూర్తిమదాపదమోఘవైఖరీ!

వ. నీతండ్రి కెవ్వఁడో వరదుండు సర్వభూతరుత[illegible]నంబు చెప్పె నతం
డొక్కనాఁడు శయ్యాగతుండై యొకపక్షిరూఁగ విని నవ్విన మీతల్లి
యదియేమిరో చెప్పుమని కూర్చుండె చెప్పినఁ దండ్రికాపద,
చెప్పనివోఁ జూచుచుంటిమిగదా! నీకు, [illegible]. దాన నీతండ్రి
యామెం బరిత్యజించి మనోనిని[illegible] [illegible]

క. ఆతల్లి బిడ్డ నంగన!
మాతంబడి పుట్టుచంద్రము [illegible], భూప[illegible] యే
రీతిఁ దలంచునో చేయుము
భూ[illegible]మిది నీదుఁగ[illegible] [illegible]

ఉ. ఎయ్యదిగాని [illegible] [illegible] [illegible] మీ
[illegible] [illegible] [illegible]
యయ్యవపుల్ రఘూ[illegible], [illegible] [illegible] నా
దయ్యములు[illegible] [illegible] [illegible] [illegible] యుత

గీ. అని సుమంత్రుఁడు సాక్షేప[illegible]
ముగను బతిమాఱఁ [illegible] మో[illegible]
లేదు కదలిక కోపము[illegible] [illegible]
లేదు వదన[illegible] [illegible] సుంత

ఉ. నమ్మిక కోపభారమునఁ [illegible] [illegible] గాని నేంటికో
నిమ్మెక సమ[illegible] [illegible] [illegible] నయోధ్య భూప్రజల్
సొమ్ములు నాహ[illegible] [illegible] సుంగ్రము లెల్లయ
శ్వమ్ములు [illegible] [illegible] రాముని వెంటఁబోవఁగా

చ. అడవి యయోధ్యయా మతియు [illegible] [illegible] వలుల్లసిల్లఁగా
గడుకొని రామచంద్రుఁడు సుఖంబుగ నర్వవి ముండఁగ[illegible]
విడు విడు క్రూరదానవిని వేడుకొ[illegible] [illegible]యగల్గునే శిలం
బిడిచినఁ బాలుకాఱునె కృపీటముఁబూఱునె యో సుమంత్రుఁడా!

మ. చని సాకేతపురంబు సర్వము మదాజ్ఞాబద్ధమై రాము వె
న్కను బోఁగావలెనంచుఁ జెప్పుము పురాణంబైన యీరాజధా
నిని నేఁబాడుగఁ బెట్టెదన్ బురుగుగానీ నిల్వరా దిందు నే
ధనముల్ ధాన్యములెల్ల రాముబడి కాంతారంబుపోవుంజుమీ!

చ. అనినను రామచంద్రుఁడు కృతాంజలియై వరమిట్టు లిత్తురా?
యనయముగాఁగ నిట్లొసఁగ నయ్యదియున్ వరమౌనె! యిట్లుచే
సిన మృషకల్గుగాని వరసిద్ధి జనింపదు తండ్రి! నామృషా
పనయన సర్వయత్నమును వ్యర్థము సేయకె నిన్ను వేడెదన్

శా. నాకున్ రాజ్యముపైని గోర్కి యిసుమైనన్ లేదు సౌమిత్రియున్
బోకీ జానకియున్ బురాప్రణయులై మోమోటమింబెట్టి రం
తేకానీ సకలంబు వీడెదను నే నీ మైథిలింగూడఁ దం
డ్రీ! కాదన్నను నాకు, సేవ్యమొకఁడే నిక్కంబు ధర్మంబగున్

శా. ఈధర్మంబును జేయ సాయపడెఁదా నెంతో కృపారాశి యా
సాధున్ నాపినతల్లిఁ బట్టికొని యీ సాధింపు లీకోపముల్
బాధల్ వేల్ బెదరింపులున్ నిజము నాప్రాణంబు దుఃఖించెడున్
సాధారణ్యము ధాత్రి యిద్దియు విశేషంబౌనొ యీ నాకునున్

క. అని కైకపాదములకున్
బ్రణామ మొనరించి తల్లి! బాధపడకు పు
త్రునికతమున నగుబాధలు
జనని సహింపకయ యేరు సైరింతు రనన్

గీ. ఇంతవఱకును భూపతినెంతవఱకు
వరము కోరినదో మాటపలుకు లేక
యూహాయును లేక శిలవోలె నున్నయట్టి
కైక రాముఁడు కాల్తాకు దాఁకఁ దెలిసి

క. కాలూనిన పులకలు మైఁ
గ్రాలంగా రాము నెత్తి కౌఁగిటఁగొని భూ
పాలుం గని యనునుంజనుఁ
ద్రోలె వనికె నగరుఁ డక్లై త్రోల్తుము రామున్

మ. ప్రవసింపంజనువేళ నేన్గులును గుఱ్ఱంబుల్ ధనంబుల్ ప్రజల్
నవలాలుర్ వెనువెంటఁబోవుదురగో యన్నన్ రాజు భీయదంచుఁ గ
న్నొవలన్ నిప్పులుగ్రక్కె నంతట సుమంత్రుండున్ విచిత్రంబు రా
ఘవుఁడున్ ప్రమొక్కుట యామెపుల్కలోదనన్ గాంగింకెకిం బట్టిటల్

గీ. ఇంతవఱకు మాటాడని దిపుడు మాట
లాడుటయు నందు నిట్లు మాటాడుటయును
జూచి దిగ్భ్రాంతిఁ గని యగ్నసూక్ష్మతావి
వేచనాప్రతారితుఁడు 'నూ' వెట్టి నిలచె

వ. అంత సిద్ధార్థుఁ డనువాఁడు వృద్ధుఁడు మహామాత్రుఁడు రాజున
కిష్టుఁడు కైకయితో నిట్లనియె

క. అసమంజసుఁ డసమంజసు
డు సగరుఁడున్ వెడలనడచుడున్ దోసఁగేమీ?
పొసఁగిన వెలఁగల ముత్తెము
నిసుఁగగు రాముండు చన వనిన్ దోసఁ గదియున్

క. రాముని కసమంజసునకు
నేమీ! దీఁగా! యతండు నీ యయోధ్యా
గ్రామీణుల శిశువుల సర
యూమధ్యమునందు ముంచుచుండ నదయుఁడై

ఆ. పుడమి గోలవెట్టఁ దొడఁగినరాజును
వెడల నడచె వానిఁ బుడమినుండి
పుడమి గోలవెట్టఁ దొడఁగునో నేఁడును
వెడలనడప రాముఁ బుడమినుండి

ఉ. కందును లేని జాబిలియుఁగా రఘురాముఁడు నాఁడెఁడున్ వనిం
జెందుట యేమికారణముచేతొ! వచింపుఁ వచించి పంపు నీ
యందునఁ బైనిగల్గు శుభమయ్యది చెప్పుము సర్వభూప్రజా
క్రందన మప్రతిష్ఠయునుగాక లభించెడి దేమి యీవయిన్

మ. అన సిద్ధార్థుఁడు, రాజు కైకఁగని నీ వంగీకరింపంగఁబో
వును నీమోముగఁజెప్పుచున్నయది యో పుణ్యార్థ్యమార్గస్థితీ ౨౧౧

'వని! నే రామునితోడఁబోయెద ధరణ్ బాలించుకో నీవు నీ
తనయుండుంన్ సితతారకావిమలచంద్రంబైన కాలంబునన్

వ. అనిన శ్రీరామచంద్రుఁ డిట్లనియె

క. నిస్సంగునితోడ మరు
ద్విసునితో మృదుపధానవిభవునితోఁ జే
తస్సంతోషము రాఁగను
స్వస్సౌఖ్యములేద వనిఁ బ్రచారమునందున్

గీ. పశువుపోయినంతఁ బలుపుకై యేష్చిన
పగిది నడవివెంటఁబడి చనుచును
గొడుగులేదు నాకుఁ బడవాలు లేఁడని
వగచు బుద్ధిలేనివాఁడు వాఁడు

క. నాకేటికొను నక్కఅలే
దాకలములు మేయువాని కన్నియునేలా?
చేకోను నారచీరలు
నాకిప్పింపుము ద్విషజ్జనప్రళయాగ్నీ!

గీ. వెనుక మందర జాగ్రత్తపెట్టినట్టి
నారచీరలు కేకయధారుణీంద్ర
దుహిత శ్రీరామచంద్రుచేతులకు నిచ్చి
ప్రీతమతిఁబోలె నివ్వి ధరింపుమనియె

క. చీచీ యను తత్రత్యుల
వాచాస్వన మొక్కసారి బాహిరిలెన్ రా
కాచాంద్రీచిక్కణహా
సాచరణము రాము వదనమందున దోఁచెన్

వ. అంత శ్రీరామలక్ష్మణులు తమ జిల్గువల్వ లూడఁదీసి యా ముదుక
గుడ్డలు ధరించిన

గీ. చను.కిరాతి పన్ని చన్నట్టి వలఁగాంచి
లేటిపోలె బెదరి బోటి సీత
నారచీరఁగాంచి నాథునికోపంబు
మానుకొనియె మేను మ్రానుకొనఁగ

చ. అది గని రాజుకన్నులు జలార్ణవమయ్యెను నైక రామునిన్
వదనమునందుఁ దీవ్రమగు నైఖరిఁ గాంచెను రాముఁడంతటన్
బెదరుట కాద యీవలువఁ బెట్టుటెఱుంగమి యంచుఁ దానుగాఁ
గదియుచుఁ బట్టుచీరపయిఁ గట్టెను సీతకు నారచీరలన్

ఉ. సీతను రామచంద్రుఁడును [illegible] యుచుండఁగాఁ
జేతము సొమ్మసిల్లి నృపుచేఁ యలందఱుఁ [illegible] లెత్తిన
న్యాతిథి! కోడలా! రఘువరాన్వయదీప [illegible] ర్తికా!
నూతనభార్గవీ! యనుచు నూల్కొ [illegible] రోగన మాచరింపఁగా

శా. అందొ [illegible] రామచంద్రుఁగని యయ్యా! చిన్నిరామయ్యా! మా
యందున్ నీకును గౌరవంబుగ [illegible] లనం
బందున్ బూన్పుము [illegible] నీ [illegible] త్యాధ్వం [illegible] భంగంబులే
డెందున్ [illegible] లోఁ దిరుగ [illegible] న నో బాల [illegible]

శా. నిన్నుంజూడఁగ నోచ [illegible] నదియుఁగానీ! యో [illegible] నీమాఱుగాఁ
గన్నుంగమ్ముల ని [illegible] గాంతా [illegible] గొంచుఁబో
కున్న నీవును రాజువే నన [illegible] దొ [illegible] ంకు మానొ [illegible] తీ
ర్చ నన్నులొ [illegible] యు [illegible] ని [illegible] సుమీ యిచ్చోటన్

ఉ. [illegible] న్నులకర్వతీర [illegible] గాంచు [illegible] యొ [illegible] న [illegible]
చిన్నికుమార! యంచు నిన [illegible] లేక యొప్పారన్
మున్నిపు డీ ప్రయోజనము [illegible] ని [illegible] టలా [illegible]
బున్నముకట్టె దాసిఫలముంబలె గోడలి నిందయుంచుమా!

సీ. ఈతల్లి మెదు [illegible] న చేసు [illegible] నీ
కిసలయంబులు కాంతి [illegible]
యీబిడ్డ కన్ను [illegible] మొ [illegible] మ్ము [illegible] ని [illegible]
విమలపద్మమ్ములు [illegible]
యీబాల పలుకు [illegible] సి [illegible] గిన [illegible]
పరభృతల్ [illegible] బొ [illegible]
యీనాతి [illegible]
సీతసౌదామినుల్ [illegible]

ఈమే వనంబున గౌరవం బెక్కె నీవు
పోవుచుంటివో యా వనంబునకు సిగ్గు
చేటు సీతను గొనియేగఁ జెల్లునోటు
సీతఁగొనిపోకుమోయి యో చిన్నికుఱ్ఱ!

వ. అంత వశిష్ఠుండు సీతకుఁ గట్టుచున్న రామునిచేతిలోని చీర లాగి
కొని యిట్లనియె.

క. ధరియించు నారచీరల
నరుంధతి, ధరాత్మజాత కవి కట్టఁగరా
దరయఁ జెఱిసగముగా నీ
దరిద్రతాస్థితి పతివ్రతాలోకములక్

వ. అప్పు డరుంధతి యిట్లనియె

ఆ. తూఁక మయిదుమళ్ళ తొమ్మిదిమూరల
నారచీరఁ గట్టినావె సీత
కామె మోయలేద యందు మున్గియపోవుఁ
గాళ్ళ కడ్డముపడి కదలలేదు

ఆ. అనుచుఁ బొంగివచ్చునట్టి దుఃఖము మ్రింగి
కోప మడరఁ బిడుమికూఁతు నడవి
కంపువారలను శపింపఁగా దొరకొని
మఱల మనసు నెల్ల మార్చికొంచు

గీ. తిరిగి రాముఁడు వచ్చెడువఱకు నేను
మీ గడపఁ ద్రొక్క నని చెప్పి యేగెనంత
నఖిలఋషిలోకమూర్ధన్యుఁడగు వశిష్ఠ
దేవుఁ డిట్లనెఁ గైకేయి తెన్నుఁగాంచి

క. సౌమిత్రికంటె భక్తుఁడు
రామునకుఁ భరతుఁ డతఁడు రాజ్యముఁగొనునే?
నీ మెవ్వరమును లేనిది
యీ మహిమెల్లయును నీవ యేలఁదలచితే? ౨౩౬

చ. భరతునిఁగంటివీ వతని పాలన పెంపక మెల్ల నీ కడన్
జరుగుట కిష్ట మింతయును జాలక కేకయరాజు తానుగా
జరిపెను, గంగిగో వతఁడు శాంతుఁడు దాంతుఁడు సద్గుణుం డసో
దరుఁ డని ద్రోసిరాజనఁడు ధారణి నీవయి యేలు టొప్పిదన్

శా. బ్రహ్మక్షత్త్వముకోరి గాధిజుఁడు సంబాళించుకోలేక తా
జిహ్మత్వంబున బిట్టుకోపమున రాఁజెన్ మత్సరశ్రేణి న
బ్రహ్మణ్యంబుగఁ జంపె నప్పుడును గోపంబేదిలేన్ నేఁడు నీ
జిహ్మప్రక్రియఁజూచి కోపమును నా చిత్తంబునం దేఁచునో?

క. అని బిగియఁబట్టికొని మో
మున సర్వజగదేకమూర్ధన్యుఁడు పో
యినఁ దొలఁగి రాజు కైకయిఁ
గని యిట్లనె వెల్లమొగము గంటుపడంగన్

శా. హీనన్యాసిని! శ్రీవశిష్ఠముని మాటే పట్టులేదాయెఁ బో
నీ! సీమంతిని సీత నీవరమునన్ నిల్వంగ నేలా! దయా
శ్రీసామాన్యము కోరెదన్ సున్నవ వనీసీమన్ ప్రవేశింప నా
[illegible] నది యొక్క [illegible] నవలవే యాయుష్మన్మాన్యాన్వయా!

చ. జనకుఁడు శ్రీవశిష్ఠులును [illegible] నిజం బొక [illegible] నాకు, నా
జనకుఁడువచ్చి నా తనయ జానకిఁ జూపుమటన్న నేమిచే
యనుగలె నేను సీత కుసుమాభశరీరయు ముక్కవచ్చులా
రనిదియు సీత నాయెడల రాముని కంటెను భక్తురాలునూ!

ఉ. ఈ సుషమా [illegible] ము నిట్లనె కాంచి విమోహితాత్మ యా
యాసముపొంద నీయె [illegible] ని తానకి తెవు న్యగ్ర స
న్యాసిని లోలెనె తినుగునా వనసీమను గశ్చభూమగా
[illegible] యేఁగుటగాక కానదున్

క. నీ కిచ్చిన వరమందున
నా కోడలు లేద యామె నారలుకట్టన్
నా కిష్టమ్మును లేదది
కాక జనకదుహిత నార కట్టను వలదున్ ౨౮౩

క. ఏ యపకృతి చేసినదే
మో యాసురి! నీకుఁ గోడ లుగ్రవనతరు
చ్ఛాయలకుం బంపించెదు
నీయడిగిన వరమునందు నెగడెనె సున్నవయ్యెన్

ఉ. నీమొగముం గనుంగొనిన నిక్కము పాపముకల్గు నంచు నిం
దామతి రాజనన్ ధరణినాథునిఁగైకొని రామచంద్రుఁడో
స్వామి! వృథాశ్రుధారాసరణి పల్కెడు కైకయి జానకిన్ వనీ
భూమికిఁ బోకతప్ప దని పుచ్చెనొ జానకి తాన కోరెనో!

చ. ఒగిఁ బినతల్లి యగ్రసుతు నొక్కని కానకుఁ బంపు మన్న దే
నుగఁ జనుచుంటి నీనిజము నూల్కొనఁజేయఁగఁ బోకతప్పదున్
మిగిలిన వీర లిద్దఱును మేమయి వత్తు మటన్న మూఁడురె
ట్లగు నెడబాటుదుఃఖమునయందునఁ దొట్టటిపాలె యామెకున్

శా. నీకున్ మిక్కిలి యిష్టమైనకొడుకే నీ కోడలింగొంచుఁబోఁ
గైకేయీకృతమంచుఁ జెప్ప నగునే కానిమ్ము నేఁబోయెదన్
నా కాంతారనివాస మెంతవఱ కన్నాళుల్ కృపారాశివై
యా కౌసల్యను నాదుతల్లిఁ గనవయ్యా! సూర్యవంశోత్తమా!

శా. న్నాపై నాసలనెల్లఁ బెట్టికొని యిన్నాళుల్ మనెన్ దల్లి నే
నో పోవంగను నయ్యెఁ గానకు వియోగోగ్రానలజ్వాల మా
లాపీతాకృతిఁ గాకయుండ బహువేళారక్షఁ గావింపవే
యాపై నే నరుదెంచి నీకరుణ ప్రాణాంతంబు పాలించెదన్

క. అటుఁ గైకేయికిఁ దగిలిన
దిటురాజున కైనఁ దగిలె నిద్దఱును శిలా
స్ఫుటమూర్తులు కాఁగా నం
తట రాముఁడు వారికిం బ్రదక్షిణ మొప్పన్

ఉ పోవుచు నున్న భూమిపతి మూర్ఛ నెఱింగి సుమంత్రుఁగాంచి తా
నా వనమందుఁ గాల్నడకనై చననే చను నీయయోధ్యలోఁ
బోవునొ తానుగా నడచి భూపతి కాఁగలవాఁడు తాను వీ
డావలిదాఁకనే రథమునందునఁ గైకొని దించిరాఁగదే ౨౫౦

చ. కొని పదునాలుగేండ్లవఱకున్ సరిపోయెడి పట్టుచీరలున్
మణులును భూషణంబులును మైథిలికోసము పెట్టి పంపుమా
యనిన సుమంత్రుఁడన్నియుఁ దనంతన తెచ్చి వినీతుఁడౌచు రా
జునకును దెల్పె రాము వనిఁ జొచ్చెడు వేళకు నెల్లరేడ్వఁగాన్

శా. కౌసల్యాసతి ముద్దుకోడలి వెసన్ గౌఁగింటికిం బట్టి బా
హాసమ్మార్జన మాచరించి మృదుమూర్ధాఘ్రాణముంజేసి త
ల్లీ! సీతా! నను నీవునున్ వదలిపోవే! నేను నేకాకినై
నాసీతా! మఱి మీరువచ్చునవఱకైనన్ బ్రాణముల్ నిల్తునే?

ఉ. లోకమునందుఁ గామినులు లోలుపబుద్ధులు పెన్మిటిన్ వృథా
వ్యాకులపెట్టుచుందురను నవ్వియుఁ గానలె నివ్వి కావలెన్
నాకనుచున్ సగౌరవమనంబున భర్తను గాంచలేరు! యా
పోకిళులందుఁబోకువె యభూపతియా పతియం దశీలవై

ఉ. భర్త కుబేరుఁడైన వెలభామిని కైవశి గౌరవించుచున్
భర్త దరిద్రుఁడైనఁ బరభామిని కైవశి నీసడించుచున్
ధూర్తలు భర్తృసౌఖ్యమును ద్రోతురు సుళ్ళగు పెద్దగంగలో
ధూర్తవు కాకు రాఘవునితోడిది ఛాయగ సంచరింపవే!

క. నాబిడ్డ సుగుణఖని ధ
ర్మాబద్ధజటానిటాలుఁ డంటియ కానీ
శ్రీబంధుర సాకేత
త్మాబంధుజ్యేష్ఠుఁ డైన శౌర్యము కలఁడే

సీ. వనిలోన నేరి తెచ్చిన కందమూలముల్
చిదుకుమంటలపైనఁ జిముడనీక
దారి నేగెడు వేళ ధరణీంద్రుకథలతోఁ
బువ్వైనమనసును నొవ్వనీక
చెట్టునీడల బడలొంది నిల్చిన వీఁచి
పయ్యెదఁ జెమ్మట పట్టనీక
యేదో కావలెనని యెడదను నెఱపి యె
ప్పుడు వనీదూరముల్ పోవనీక

కొంచుకొనవమ్మ భర్తను గాంత! నీవు
తరుణివని కాక యాతని తల్లివంచు
నూహ పెంచితివేని నాయుక్తు లెల్ల
నాచరించుటకెల్ల సమర్థ వగుదు

ఆ. తల్లి కడుపు చూచుఁ దరుణి వీఁపును జూచు
పురుషుఁడైన నింటి కరుగుదేరఁ
దరుణివోలెఁగాక తల్లిపోలిక నీవు
చాన! యెల్లవేళ సాఁకుకొనుము

చ. తనకు సుఖంబులేద యరుదారఁగ సౌఖ్యములేద భర్తకే
వనితయు గట్టువాయయిన వచ్చెడి దేమిఫలంబు శ్యామలా
ననయయి ధూర్తతాఫలము నల్గురినోళ్ళఁ బడుక వధూనికా!
ననుఁ గన్గొనవె దైవత మనం బతి కానను సంచరింపుమా!

వ. అనిన సీత యిట్లనియె

గీ. నీ కొడుకు సాలభూజంబు నేను లతను
నీ కొడుకు హొన్నువీణియ నేను తీఁగ
నీ కొడుకు వార్షుకాభ్రంబు నేను మెఱుపు
నీ కొడుకు సూర్యదేవుండు నేను వెలుఁగు

క. అతఁడు కులాలుఁడు మెత్తని
క్షితిమృత్తును నే నతండు చివురాకు సమీ
హితనైగనిగ్యమును నే
నతండు దైవంబు భక్తురాలను నేనుక

చ. పతియు జలంబు నేనును ప్రవాహము రాఘవుఁ డాకసంబు నే
నతమృదుగీతి నింద్రుఁడగు నాయన నేను హవిస్సు వేదముల్
సుతుఁడు స్వరంబు నేను రఘుశూరుఁడు తా రసమూర్తి స్థాయి నే
నతనికి నాకునైన యవినాస్థితి దుస్థితి పొంద దెప్పుడుక

గీ. ఈ శరీరమ్ము లురలి మే మెప్పుడైన
నొక్క ద్రవ్యమ్ముగా నగుటున్న దేమొ
యూ మహాస్థితి నర్థించి యంబ! నీవు
పెంపవే సాదుదీవనపాట పాడి

క. ఆ వేళయందుఁ గౌస
ల్యా వైదేహీ సమార్ద్రలలితకపోల
వ్యావల్గద్బాష్పఝరీ
ప్రావృట్సంగమము పొల్చెఁ బావన మగుచున్

ఉ. కోడలిఁ గౌఁగిటం బొదివి కోసలకన్యక యామె కంఠమున్
వీడక దుఃఖమొంద రఘువీరుఁడు తల్లినిగాంచి "యమ్మ నీ
కోడలు వే ధరాపతి వియోగశుచాపరిదీనుఁ జూచుకో
గాడిన గుండెతో ధరణికాంతుఁడు విశ్లథచిత్తుఁ డౌనొకో

శా. అమ్మా! తండ్రిని వేయికన్నులను నీవై చూడకున్నన్ నితాం
తమ్మున్ గైకయి సేవఁ గైకొనని యీ ధాత్రీశుఁ డేమౌనొ ధ
ర్మమ్మేమ్మేలా కయికోవు భర్తకును బుత్రప్రేమయే యెక్కువా!
యమ్మా! పుత్రునికంటెఁ గోడ లధికంబా! చిత్ర మీ దుఃఖముల్

ఆ. నీవు స్నుషను వదలలేవు నీ స్నుష నిన్ను
వదలుగాని పతిని వదలలేదు
పతియు మిమ్మునెడసి వనమును పంపెఁడు
నిద్ర యాఁకలి కొక్క రవ్వగిందు"

క. అనినట్టి కొడుకుమాటల
కును గోసలరాజకన్య కోడలి విడసి
ల్చిన రాముఁడు మాతృప్రద
క్షిణంబుచేసి జనకునకుఁ జేసె వినతిన్

మ. నలివెచ్చార్పులు పుచ్చుచున్ నిలుచు మున్నాఁ గేబదుగ్రీనస్త్రీ
తలభృద్భార్యల కెల్లఁ గేల్మొగిచి యో తల్లుల్ మదజ్ఞాతముల్
కలుగన్ వచ్చును నేను చేసినవి నిక్కంబైన దోషమ్ము లా
వలనన్ నన్ను క్షమించి దీవనలఁ బంపం బోలు నంచాడినన్

ఉ. అందఱు గొల్లుమన్నను ధరాధిపుఁడున్ సుతుఁ గాంచి రాఘవా!
యిందుకె కేగుదెంచెదవె యెప్పుడొ యప్పుడు తండ్రిఁ గాంచలే
విందన నా వియోగసహనేంధను నా రఘురామమూర్తి నా
యందున నింతనిర్దయుఁడ వయ్యెద వేల నటంచు మ్రొక్కుచున్

వ. రాముఁడు తల్లులందఱకుఁ బ్రదక్షిణించి సుమిత్రాదేవి హస్తంబు నెత్తి తన చెక్కిలి నాన్చుకొని

క. అమ్మా! నే నింకెవ్వరి
నమ్మను సాగరగభీర నమ్మెద నిను మా
యమ్మయు క్షణమైనను నీ
సమ్ముఖ మెడఁబాయకున్కి చను భద్రతకై

మ. అని కైకేయి పదమ్ములందుకొని నీ వాశీస్సు లీకున్నఁబో
వ నటన్నన్ విని తల్లి మూర్ఛగని లిప్తందేరి పోవోయి నీ
వనముల్ నాకొడు కిందు రాజగును నీ బాహాధనుఃక్రూరమా
ర్గణముల్ సేయు నుపద్రవంబున మహాకాంతారముల్ ఘోషిలున్

గీ. నిరభిమానను నిర్లజ్జ నిర్భయాత్మఁ
జేసితివి నన్ను సర్వసన్న్యాసినిన్ వ
నిన్ జనుముర! సవతితల్లిని నను న్శ
పించి సవతితల్లిగనె చూపించినావు

క. నా యాశీస్సు లవేటికి
నోయీ! రఘురామ నీకు నున్నవి చాలున్
నా యాశీస్సులు భరతుని
కై యివి నినుఁబోలె నాతఁ డగుటకు రామా!

వ. అనిన నందఱుఁ జీచీ యనిరి, రాముండు తల్లి చివరిదాఁక రక్షించుటకు సంతసించె నంతఁ బాదాభివందన మాచరించిన కొడుకుఁగాంచి సుమిత్ర యిట్లనియె

మధ్యాక్కర.
ఎఱుఁగుము రాము దశరథుడే యని యే నని సీత
నెఱుఁగుము వన మయోధ్య యని యెఱిఁగి పోయెదవేని పొమ్ము
కలఁదలేటికి నీలమేఘకాంతాపఘనుఁ డైన రాము
మఱువకు సౌదామనీసమశరీర మెఱువకు సీత

సీ. తలపైఁ జిరత్నరత్నసమూహకాంతిచ్ఛ
టాహేమమయ కిరీటమ్ముతోడ
రత్నకంకణసమారాధితహస్తాగ్ర
చలితలీలాసరోజమ్ముతోడ
నూత్నకింకిణి కుంకుమకాంచి మేఖలా
కలనాత్త జఘనభాగమ్ముతోడ
శంఖసుందరగళస్థల లంబమాన ము
క్తామణీహారసంతతులతోడ
నిఱుదెసఁ రామలక్ష్మణు లిద్ద ఱొలసి
తుండములువోని ధనువులతోఁ నొప్ప
రక్తిమెయి సుమంత్రానీతరథముమీఁద
జానకీదేవి గజలక్ష్మిసరణిఁ బొలిచె

సీ. త్రయ్యర్థ్యమున స్వరితానుదాత్తములచే
దీపించెడు నుదాత్తదీప్తివలెఁ
సత్వరజోగుణసంసేవితంబైన
లీనతమోగుణ రేఖపోలె
నీశాన్య మాగ్నేయ మిఱుదెసఁ బలిసిన
ప్రాచీదిశాకాంతి శరముపోలె
నాదివరాహదంష్ట్రాగ్ర శేషాహిఫ
ణాగ్రభూషిత వసుంధరయుఁబోలె
వ్యాపిత నారద తుంబురు ఋషినిపంచి
కాసమాధిషేవిత సామగానవిద్య
పోలె శ్రీజానకీదేవి పొలిచె నంత
ప్రభుతమెయి సుమంత్రానీతరథముమీఁద

సీ. సింహముహాక్షు సంసేవ్యమానోభయ
పార్శ్వహిమాలయప్రభుకుమారి
యానంద సత్పనాథానూన సుస్థితి
ప్రథమానచిత్కళాప్రథమరేఖ

మత్స్య కేతన మధుమాస సేవాస్వీకృ
తిప్రౌఢకళ రతీదేవిమూర్తి
వీరరౌద్రరసనసావిష్కార మోదాఢ్య
చరమభాగస్థ యుత్సాహకళిక
బుద్ధ్యహంకార యుగళాత్త మధ్యభాగ
నిహిత మనఇంద్రియంబున నెగడు తెలివి
రాణమెయి సుమంత్రానీతరథముమీఁద
జానకీదేవి సర్వభూషణయుఁ బొలిచె

సీ. కామధేను విషాణక్రమఫాలస్థలీ
మధ్యస్థ మందమా మచ్చు విరిసి
శివజటాకుటి భాలశీతాంశు కొమ్ముల
నడిమి సుధారేఖ విడిలఁబౌటి
అవపతంతోర్ధ్వమ్ములగు సూర్యరశ్మల
నడిమి చల్లన్నిత్రోవ బెళఁగుచూపి
మహితమార్గములు కర్మజ్ఞానములలోని
యోగముద్రారేఖ సాగుదేటి
రామలక్ష్మణ సహిత ధరాతనూజ
మూర్తిగా వచ్చినట్టులు పొలుపుగాంచె
రాణమెయి సుమంత్రానీతరథముమీఁద
పృథులము సుమంత్రచోదితర థముమీఁద

వ. కదలిపోవు రథమ్ము వెంటఁబడి తత్రత్యులయిన జను లిట్లనిరి

క. రథము మేఘాలపై సుమంత్రా! సుమంత్ర!
తోలుకొని పోకుమోయి పంతాలుపట్టి
పదియు నాల్గేండ్లలో సుంతభాగమైన
నింత నెమ్మదిగాఁ దోలితేనిఁగాదు

క. అంతిపురమ్ములో నప్పుడులే దిప్పు
డైనఁ జూతుము కన్నులార సీత
రాజోట నపుడు చేరఁగరాద యిప్పుడైన
రామచంద్రుని దగ్గరగ నిలుతుము ౨౮౪

ఒగి లక్ష్మణుండును మా యూహా ప్రకారమ్ము
చనుఁ బట్టుదుము పరిష్వంగ మతని
రాజు కాకున్నట్టి రామునకుం జూపు
దుము మాదు నిజమైన విమలభక్తి
రథము మేఘాలపై సుమంత్రా! సుమంత్ర!
తోలుకొని పోకుమోయి పంతాలుగాఁగ
బండిచక్రాల క్రిందను బడి యసువులు
వదలు పున్నెమునే మాకుఁ బట్టనీవా?

ఉ. రాముఁడు పోవుచుండె నని రాజును రాణులు లేచి ద్వారపుం
భూమికి వచ్చిరన్ ధరణీపుండును బుత్త్రునిఁ గాంచి శ్రీనని
స్వామివి! తండ్రిమాట పే నననుమతి సమ్మతిచూపువాఁడ! యే
లా మృదువయ్యె నీ మనసు లాగునుబో! కఁగి వంపుఁ బోవలెన్

గీ. నన్ను వదలిపోకు నా తండ్రి యని చాచి
బాహుయుగము కూలఁబడియె రాజు
వల దటన్న మూఁడునందల యేఁబది
మంది రాణులయును మనసు లురల

వ. అంతఁ గౌసల్య

ఉ. ద్వారముదాఁటిపోయిన రథంబును బర్వునఁబోయి చేచ
క్రారము లాచిపట్టుకొని యంబుడదేహా! మజీవ పోయినన్
దీరని బెట్ట నాయెడఁదఁ దచ్చిన నెంపిలితీర్చువా రహో!
యేరిర? పుత్త్రికా యనుచు నేర్చిన గుండెయఁ గృష్ణకూలినన్

గీ. పదువండల సైనికు లీటె లెత్తి
నిలచినట్టుల రాణుల నిగుడు హస్త
ముకుళములుపోల్చి యచ్చటిభూమి యెల్ల
బోలిచె వేదనావధి యుద్ధభూమి పోలె

గీ. రామునకు గుండె కరుగదు రాజుఁ గాంచి
రాణులంగాంచి కరుగదు రాముగుండె
తల్లిఁగౌసల్యఁ గనినైనఁ దల్లడిలఁడు
తోలు మరదం బటంచును దొందరించు

ఈ. పోయినఁ జచ్చిపోయెదము పోవఁగనీము రథం బటంచు వా
పోయెడు పౌరులం దొలఁచిపోవఁగ రాదు రథంబు రాముఁడున్
దూయఁగ గుంపునన్ రథముతోలుమటంచు వచించు మంత్రియున్
జేయియు రాక తోలుటకుఁ జిత్రముపోలికఁ బగ్గ మూనుచున్

ఆ. ఉగ్రఘుంఘుచేత నొరగి వెన్కకుముందు
తరలరాని జంటతాళ్ళ వోలె
వల దటన్న ప్రజల పద మన్న రాముని
వలన నొప్పె మంత్రిబాహుయుగము

వ. అంత రాముండు రథం బవతరించి తల్లిని సేదదేర్చి తండ్రిదగ్గరకుఁ
గొనిపోయి యిరువురకు నమస్కరించి యిట్లనియె.

క. యతియును మృతుఁడును లోకపు
గతివారలు కారు వారికై చింతాసం
గతి యేల్లఁ గన్నవారికి
యతినయముకదా సజీవుఁడై యుండుటచే

క. సంసారులు మీరలు ని
స్సంసారుఁడ నేను నేమి సంబంధము ప్ర
ధ్వంసము పొందిన భోగరి
రంసామతితోడ మీకు రామునితోడన్

క. మీ రెవ్వరు నే నెవ రె
వ్వారికి నెవ్వారు విమూఢభావనకాకన్
స్వారాజ్యవిమతుఁడౌ నను
నీ రాజ్యము లోభపెట్టునే యింకఁ జనుఁడా!

చ. అని రథ మెక్కినన్ మొగములందున శోకము లొత్తిగిల్లఁ బు
త్త్రుని వెలివేగునేత్రములతోఁ గనుచున్ నిలుచుండె రెల్లవా
రును రథమున్ సుమంత్రుఁడు నిరూపితధర్ముఁడు తోలుకొంచుఁబో
యెను బురవీధి భూరి గగనేందిరకున్ వెలిగందపూఁతఁగా ౨౯౭

చ. తమ కనుచూపుమేర యగదం బసు దాఁటునుదాఁకఁ జూచి నే-
త్రములకుఁ జూపునందని పథం బరసెంబసుబట్టి నంతలోఁ
గ్రమమున నందఱుం దెలిసి క్ష్మాపతి 'హా! యతి! హా సుపుత్ర! హా
విమలయశోనిధీ!' యనుచు వెక్కి స్మృతిం మఱచెం శుచామతిం

ఉ. అందఱు రాజు నాదుకొని యంచలివేదికఁ జేర్చి రంత రా
జుం దెలివొంది శోకమునఁ జుట్టునుగల్గిన వారిఁజూచి న
న్నిందుల కేలఁ జేర్చితిరి యే నట వీధిని ధూళిలోపలం
బ్రమందుదు రాముపోయిన పురంబున నే బ్రదుకం నిజంబుగన్

క. అటువంటి కొడుకు పోఁగా
నిటు రాయివిధాన బ్రదుకు నేనే మనిసిం
గటగట! యీ ప్రాణము లెం
తటి తీపో! సిగ్గులేని నాకుం గనుడే!

చ. అనిన సుమిత్ర యీ యశుభ మాడఁగ నేటికి వీడ్డ రాముఁడుం
వనమున కేగినం దిరిగివచ్చును చెప్పు భయంబు లేదు నా
మనుజవిభుండ నీ వనినమాట నిజంబునుగాదు వాఁడు-పో
యిన వనసీమనుండి యతు లెవ్వరు రారు పునఃప్రయాత్రకై

క. వాఁ డెందుకువచ్చును నే
చూఁడించితి వానిగుండె శూలం బగ్గిం
వాఁడిమి యిడి నేఁ దండ్రిని
వాఁడు కొడుకు తండ్రిఁ గాంచవచ్చును మఱలం

వ. అంత మఱల మూర్ఛాగతుఁడైన రాజును కౌసల్యాకైకేయులు చెఱియొకవైపు పట్టుకొనఁ గైకేయిగా స్పర్శచే ఝుంఝూస్పృష్ట పార్శ్వమైన కోడెత్రాఁచు మలఁగి కసిగాటుకొనినట్లు రాజు చేయి విదలించి

శా. నన్నుం ముట్టకువే నిశాచరనథూ! నా మేను నీ స్పర్శచే
మున్నే రాక్షసమైన దింక నయినం ముట్టంగరాఁబోకు మ
గ్గిన్నిన్నైతె చనునో భవత్కరసదాశ్లిష్టంబు పాపచ్ఛటా
సాన్నిధ్యంబున రాక్షసత్వము హృదచ్ఛస్రోతసుల్ పట్టునో ౩౦౬

ఆ. నాకు నీవు లేవు నీకు నేనును లేను
నన్ను వదలిపోవె మిన్ను నాగ!
యంచు మఱల మూర్ఛ నందు నంతకు రాము
రథము ధూళికూడ రాదు కనఁగ

ఉ. లూనదృశాంబువుల్ నగరులోనికి రాణులు కొంచుఁ జన్న భూ
జానివి రథ్యలం జనెడు జానకినాయకు బండితో నయో
ధ్యానగరంపు భూప్రజలు దవ్వఁగఁబోవుచు దీనవాక్య సం
ధానముగాఁగ రొప్పుచుఁ జనన్ బరువెత్తెడు వారలై చనన్

సీ. అధరపర్యంతమ్ము నరుఁగుఁదెంచిన తియ్య
తేనెగిండి కరంబులోన జాఱె
పరమపదంబు సోపానంబు పైమెట్టు
వఱకు వచ్చిన కాయఁ బాము కఱచె
షడ్రసోపేత భోజనమ్ముకై కూర్చున్న
యప్పుడు దుర్వార్త యరుగుదెంచె
పట్టాభిషేకార్థ భద్రగజారోహ
వేళ నేనుఁగునకుఁ బిచ్చియెత్తె
మునుపు సాకేతప్రజలు చేసిన యఘంబు
కైకయీదానవీమూర్తి కట్టివచ్చె
మా పయినిఁ బ్రేమచూపితి ఱేపు మాపు
నభినయ మటోయి స్వామి యటంచుఁ జనఁగ

క. రాముండును నా ప్రజపైఁ
బ్రేమంబున రథము నిలిపి ప్రియమునఁ బలికెన్
మీ మీ ప్రేమము కానీ!
నా మంచితనంబు లేదు నాయనలారా!

శా. ఏనున్ రాజునకున్ గుమారుఁడనె యట్లే కైకయీపుత్త్రుఁడున్
దా నెవ్వాఁడునుగాని భూమిపతి శాస్త్రంబుల్ స్మృతుల్ తీర్చు మా
ర్గానంబోవున, యెట్టిఁ డైనఁ బెడమార్గం బేల పట్టున్ ? మఱిన్
దానై పట్టిన, గోష్ఠివోయి రె బుష్టుల్ దండింపరో పౌరులున్ ౩౧౯

ఉ. రామునియందు మీకును దిరంబగు మోహము కల్గెనేని నా
ప్రేమము గైకయీసుతు నరిందము సద్గుణవారిరాశి ప్ర
జ్ఞామతి మీఁదఁ జూపుఁడు ప్రజల్ తను నింతఁగఁ జూతు రన్న చో
నామృదుబుద్ధి మీ యెడల నట్టె చరించు ధ్రువాభిమనోజ్ఞమై

ఉ. అట్టులకాక రాజ యని నట్ట వినిశ్చితబుద్ధి మీకు నా
పట్టునమాత్ర యుండినను బల్కిన శాసన మాచరించెదర్
గట్టిగ నెవ్వఁడున్ భరతుఁ గాదనరాద యయోధ్యలోపలన్
బట్టిన వ్రాతంబు నగవ లుని యాజ్ఞయ మీకు నాకునున్

చ. అఱువదివేల వత్సరము లావలి చల్లసి యెల్లినీడ నం
దఱు సుఖనుండి యాధరణినాథుని యీ తుదినాళ్ళలోన నిం
దఱు నలుపంపు కారణమునన్ వ్యజియించి కృతఘ్నులౌదురో
చిఱుతుక మొక్కవైకి గదువ చేసిన చేసినమాశ్కి నక్కటా!

వ. అని వారిం బంపించి మునులఁ జోవుచుండఁగా నెవ్వరో గధ మ్మాకృపు మాపుమున్న పెద్దఘోషము వినిపించ నెవ్వరిచే చూడఁగా

సీ. వాజపేయచ్ఛత్ర వైభవంబులతోడ
సార్వభౌములవోలెఁ జనెడువారు
నవరత్నకర్ణకుండలదీప్తులతోడ
వేల్పులకైవడి వెడలువారు
సితవిభూతిచ్ఛటాంకితఫాలములతోడ
నీలలోహితులనా నెగడువారు
ఊర్జితశ్వేతయజ్ఞోపవీతములతో
యజ్ఞపూరుషులట్టు లలరువారు
కరగృహీతాగ్నిహోత్రశిఖాకంప మొప్ప
వృద్ధభూమీసురలు గుంపు లెనసి వచ్చి
చోసి తురగంబులారా! సీతాసమేతు
సమరనుగు రాముఁ గొనిపోవ నగునె

ఉ. రామునిచే నమస్కృతులు రామునిచుట్టును జేరి లక్ష్మణ
స్వామిని మధ్యసీమ నొసి జానకినిం బతిఁజెంత నిల్పి రో ౩౧౧

భూమిధరాత్మజాత! వనిఁబోవుచు మమ్మును వీడిపోయెదో
...ముఁ జెప్పకుండ మము నేటి కయోధ్యను డించిపోయెదో?

చ. స్మృతివిహితప్రవర్తనునిఁ జెప్పి ధరాపతిఁ బంపితో ప్రజా
తతి మము నెట్లు పంచెదవు తండ్రి! దివానిశ లెల్ల మా హవి
ర్గతి వని నమ్మి వేల్చెదము కానలనున్న ఋషిప్రకాండ మూ
ర్జిత మని మా తపస్సులు వరించుట లెల్లను రిత్తయౌనొకో!

ఉ. పుట్టకపుట్టినాము రఘుపుంగవ! నీదు నయోధ్యలోన మా
పట్టిన స్రుక్స్రువంబులకుఁ బట్టిన జిడ్డు తమోఽపహంబుగా
ముట్టెను బ్రహ్మలోకమున మూర్ధము కోసలరాజకన్యకుం
బట్టివి నిన్నుఁబట్టి మము భ్రష్టులఁ జేయకు మింతలోపలన్

సీ. ఇతరనానాధిదైవతములఁ దోలఁగించి
సామవాక్స్తోభలఁ జనిన నీవు
అమర నపాంవపాత్రప్రముఖులఁ ద్రోపెట్టి
ఋక్ఛిరస్సులఁ బ్రసరించు నీవు
ఆహవనీయజుహ్వాగ్రభాగంబుల
నఖిలయజుఃఫల మైన నీవు
శాంతిపౌష్టికహోమ సంపదర్థ్యంబుల
మఱి యథర్వంబులై వెలయు నీవు
అక్కటకట! యాస్మాకీనమైన దగు ను
పాసనాసర్వమునయందుఁ బట్టి నిలిపి
యిపుడు నినుఁ బోవనిత్తుమో యేము కూడ
నిన్నుఁబడి వత్తుమో గమాపన్నమూర్తి

వ. అనిన శ్రీరామచంద్రుండు వారికి నమస్కరించి యిట్లనియె

సీ. నే రాచనగరున నిలచి మీ యిండ్లల
సామవాక్స్తోభలఁ జనితినేని
నే రాచనగరున నిలచి మీ యిండ్లల
ఋక్ఛిరస్సులఁ బ్రసరింతునేని

నే రాచనగరున నిలచి మీ యిండ్లల
నఖిలయజ్ఞఫల మైతినేని
నే రాచనగరున నిలచి మీ యిండ్లల
మఱి యధర్మంబులై మలతునేని
రాచనగరున నున్న సన్నాచి మీ యు
పాసనావీధి మీయిండ్లఁ బట్టనైన
వనములందున్న నన్నెలఁ బట్టరాదు
కరుణఁ జూడుఁడు బ్రాహ్మణాగ్రణులు మీరు

క. లోకము గతానుగతికము
నాకుం బ్రియు లంచు మిము వనంబున వెంటం
గైకొనిపోయినఁ జూడుఁడు
సాకేతం బెల్లవచ్చు జన దననశమే!

వ. అనిన బ్రాహ్మణు లెల్లరు నోసలు లగదలి చెమ్మటలు తుడుచు
కొంచుఁ బోయిరి

మ. రథముంబోయె ధరాపరాగపటలీరాజద్వితానంబు తీ
ర్చె ధరిత్రీసతి కూఁతునల్లునెడఁ జేర్మిఁ గాఁగ పర్వంబులుర్
బృథుకర్ణంబులు నిక్కి యెత్తబి సెపూల్ సెట్టంగ ధూళిచ్ఛటా
విధమున్ దెచ్చిన నీడలన్ విడిసె నుర్వి నాగవల్లీవనుల్

ఆ. మఱల వెనుకఁదోఁచెను రథచక్రధ్వాన
మశ్వహేషలుఁ గళలాడు సడులు
వెనుకనుండి ధూళి విరిసి ముందుకు సాగి
యూగు మంచుఁ జేతు లాచినట్లు

శా. క్రీడామిత్రులు రాజపుత్రకులు సాకేతావనీభాగవీ
చూడారత్నము లాత్తదైన్యవదనుల్ జాతిప్రధానప్రథ
త్వ్రీడామ్లిష్టవచోనిగుంఫనులు వెన్వెంటన్ సమీపించి మా
టాడంజూడక తోడుగా రథములన్ సాకూతిఁ బోసీయఁగన్ 3.౨౩

గీ. తన రథమ్మాఁపె రాముఁడు తారుకూడఁ
దమరథమ్ముల నాపిరి దశరథాగ్ర
సుతుఁడు స్యందంబు డిగ్గినఁ జూచి వారు
తమరథమ్ములు డిగ్గి రుత్తములు కడఁక

క. ఒక్కొక్కరిఁ గౌఁగిటఁగొని
చెక్కులఁ జేతులను నిమిరి స్నేహం బనఁగా
నిక్కరణిది మీవచ్చిన
మక్కువ నా శీలమందు మణిముక్కగదా!

మ. అరయన్ నట్టబడి మీరు వచ్చిన నయోధ్యారక్ష సేయంగ నె
వ్వరు కోదండులు? వృద్ధభూమిపతి మీపై నాసతో నుండు నా
ధరణీశుండును, నేను లేక సముదాత్తప్రౌఢ బాహాధురం
ధరులౌ మీరును లేక యిప్పటిస్థితిం దానెంత దుఃఖించునో ?

శా. అస్మన్మిత్రులు మీర లుండి రను ధైర్యంబూని నేఁబోయెదన్
సస్మేరాననుఁ డౌచు, నేటికి భవత్సన్మైత్రి యిట్లె మహో
పస్మారం బయిపోయె నా శపథ మేవారేని నిందింపరా
దో, సన్మిత్రత్వ్యుజ్జ్వలధీకు, లేఁ జనుటలో నున్నట్టి సౌఖ్యంబులన్

ఉ మీరలు నాకు నిక్కముగ మిత్రులయైన నయోధ్య కేగుఁ డా
ధారముకంటె రాజునకుఁ దా భరతుండును మంచివాఁడు నా
పై రహియెల్లయున్ భరతుపైనను జూపుఁ డతండు రాముని
ట్లే రహియించు, స్నేహమదియెల్లయుఁ గూడి చరించుటేకదా

క. ఒక్కొక్కనిమిత్తముచే
నొక్కొక్కరితోడఁ గలసియుందుము నదియున్
మక్కువగాఁ గనిపించును
చక్కని గుణములను గూడ సంధానించున్

వ అని వీడ్కొలిపి వారిని బంపించిన

మ రథముం బోయె సుమంత్రచాలితకశారావంబు నశ్వంబులున్
పృథునేత్రంబులు ప్రత్తికాయలవలెన్ విస్ఫారగా విచ్చి విం
చు ధరాధూళిఖురాగ్రధూననధురాక్షోదంబుగఁ బోవ వే
పథునున్మస్తకలగ్ననీడజగరుత్ప్రాతాగ్రశంసత్వరన్ 333

చ. జలముల నల్లనౌచుఁ దమసానది వచ్చెను గాంచి రేక లం
చలముల నల్లనౌచును నిశాసతి వచ్చెను వచ్చి వాహినీ
జలముల నుర్వులై మెఱయుఁ జాల్గొన జాలక నలిరంగుగా
మలఁచె ప్రవాహవారి కుసుమంబు లవెల్లను నల్లకల్వలై

మ. తమసాపశ్చిమతీరసంజ్వలితకాంతారవహ్నిలో నున్న నా
తుములుం జీకటిముద్దలం బలె వనీపర్ణంబు పిండీకృతో
గ్రము దోషాకృతి [illegible] ప్రాహ్ణ-జన
క్రమ మేపారఁగ [illegible] ంబరున్

వ. అంత శ్రీరామచంద్రుండు [illegible] గాంచి [illegible]

ఉ. ఈ నది [illegible]
[illegible]
[illegible]
[illegible]

చ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

చ. నిజముగఁ దమ్ముఁడా! మఱియు నీవును [illegible] యున్నచో
నజగరసింహవ్యాఘ్రహతులౌనని యూరకి కొంటి నే విదే
హజఁ బరిరక్షసేయుటకు నౌకనొ[illegible] నీ [illegible] సాయమై
ప్రజయొక వాఁడు సాయమయె, రాముఁడు నిక్కముగాఁ గృతార్థుఁడే!

వ. ఈ రాత్రి నేను మంచినీరము పుచ్చుకొని మాత్రము పరుండుదునని
సుమంత్రుం గాంచి

క. తాతా! శ్రమయిచ్చితి నీ
కేతావునఁ గలదొ నేవు నీ గుఱ్ఱములున్
వే తోరహత్తు బడలిన
వే తేరుట నీరువెట్టవే దయ ననుచున్ ౩౮౧

గీ॥ అందఱును సాంధ్యకృత్యము లాచరించి
దొర్గ నశ్వంబులకు నీరువెట్టి మంత్రి
యేటియొడ్డునఁ బెరిగి మోకాటిలోతు
పచ్చికందున మేపి కప్పడము కప్పి

చ. చివురులు నాకులేర్చి నునుసెజ్జ ఘటించి సుమిత్రబిడ్డ రా
ఘవునకు సీతకున్ వినయకంపితహస్తుఁడు కొంతదూరమం
దవనిని దాను మంత్రియుఁ గరాగ్రధనుష్కుఁడు నుండి యన్నగా
రు వదినె నిద్రపోవగ నిరూఢరఘూత్తమభక్తిభావుఁడై

క. ఆ రాత్రి రాత్రియెల్లయు
శ్రీరాముని సద్గుణాలిఁ జెప్పుచు నుండెన్
దూరప్రాచీముఖసిం
దూరతిలకమైన తరణి తోఁచెన్ దానై

ఆ. ప్రాచి వెలుగురేక వాటినయంతన
మేలు కాంచి తూరుపేలు కాంతి
మొగుడుకనుల రామమూర్తి కాంచుచుఁ దమ్ము
తోడనున్ సుమంత్రుతోడ ననియె

సీ. పసుపుపచ్చనిరంగు పల్లరేకల చివ
ళ్ళవుఁ దెల్లగన్నెరుపువులు విరిసి
పసపుఁగుంకుమ సాముపాళ్ళుగాఁ జల్లిన
తీరైన బంతిపూనారు వోసి
మొగ్గయై విరియుసొంపునఁ బైని పసరాకు
వాలించు నెత్తుకల్వలను బూఁచి
యెఱుపు క్రమమ్ముగా విఱుగట వేఱురం
గుల ముద్దమందారములను జూపి
మల్లికలును జేమంతులు చల్లినట్లు
మఘవసౌధప్రఘాణసంపత్తి నెఱపెఁ
బ్రాగ్దిశాదేవి పతిమీఁది వలపుకోలఁదిఁ
బోవునో పోదో పతి నగిఁ బోవునేని?

ఉ. ఈతమసానదీపరిసరస్థితిఁ గర్కురవాసులం ప్రిదల్
చేతములందు మేల్కొనరు శీఘ్రముగాఁ దమసానదీజలం
బాతలఁ జేరినన్ జనపుంజములెల్ల మేల్కనిరాఁగ విఘ్నమం
పాతము లేకయుండఁ బొంచి త్వరితాత! రథంబు కట్టవే!

చ. అనిన సుమంత్రుఁడున్ రథమునందున యుగ్యములన్ ఘటించి రా
మునివచనంబులన్ రథము బోవఁగ నిచ్చి యుదఙ్ముఖంబుగా
జనులఁ భ్రమత్తులన్ సలుపఁ బెక్కగ నావలఁ బెట్టి చాటుకై
కొని చనుదెంచి యాగవుఁ గూడ సనీతరథంబు సేయఁగా

సీ. సాగి గిట్టలలోతుజలములో నొక్కువ
వెనుకాడి నీళ్ళలు నిరియఁ గమ్మ
తూఁగి మోకాలిలోతు జలంబులందున
ముంగాళ్ళఁ జిమ్ముచుఁ బొంగలించి
వంచిన ముట్టెలపై మీఁదకు నీటాల
బుస్సలఁగొట్టుచుఁ బోవ ద్రోచి
జలసిక్తపృష్ఠదేశము లుబ్బ నిగనిగ
లాడఁ గండరముల నక్కుపఱచి
యున్నమితమూర్ధమధ్యనము జ్వాలం బు
పట్టుకుచ్చున దుమికిన నారియుడు
లవఘుళించి శిరశ్చాలనావరీణ
ములను దమసను జనె సశ్వములు బిరాన

ఆ. అట్లు ప్రజలు తెలియనట్లుగ నీరాన
పాటి రేవునందు దాఁటి నిముస
రథము పోవు వంక రాముని గాంగ
వడి నయోధ్యనుండి వచ్చు జనులు.

మ. తమసాతీరమునందు రాఘవుఁడు నిగ్గింబోవ నచ్చోట ని
ద్రముగాఁ బ్రస్తుత రాముఁసిం గనుఁగొనకచ్చిన్ రఘుస్వామి మా
రము తోఁ తెంచినవాఁడు బాష్పమునను చేరంబిల్చికొంచేగు నం
చమరన్ రాతిరియెల్లయున్ నడచి వారచ్చోటికిం జేరఁగన్ ౩౪౧

ఉ॥ రాముఁడు లేఁడు బండి కనరాదు సుమంత్రుఁడు కానిపించఁడు
భామపతివ్రతామకుటదామము జానకి లేదు, లక్ష్మణ
స్వామి భుజాగ్రిలగ్నధనుషంబగు మూర్తియు జాడలేదు శ్రీ
రాముఁ డహో వియత్పథపురాగతిఁ గానను జేరఁబోయెనో?

సీ. ఈ రథచక్రంబు లిందాకఁ జనుదెంచి
యిటఁ జాలునాగిపోయిన దిదేల?
యిట బండివిప్పెఁ ద్రొక్కటమైన గుఱ్ఱాల
యడుగులు కనిపించు నడచినట్లు
జీబైన యిచటి పచ్చిక తలల్లేవు గు
ఱ్ఱాలు మేసినవి కాబోలు నిచట
నిది గిదిగో స్వామి యిచ్చోట నిద్రించె
నాకుంజివ్వరుసెజ్జ యమరియుండె
దేవి జానకి యిట్లు నిద్రింప, భర్త
తల్లితొడమీఁదఁ దలయిడెఁ దాను స్వామి
శిరసుమోపిన యిచ్చోటి బరువులేదు
ఎచటి కేగిరో! యింతలో నిట్లుగాఁగ

క. ఇదె యుత్తరాభిముఖముగ
గదలినది రథం బయోధ్యఁగానీ చనెనో?
వదలిన యయోధ్యకుం బో
వుదురా? శుభమంచు నిట్లు పుచ్చిరి రథముఁ

చ. మనరథ మేమియైనయది? మావులు తేనికి వేల్పుతేఁ డొసం
గినయవి మింటిపైఁ జనెడు కృత్రిమవాహము లే వనంబునం
జనియెను స్వామి? నమ్మినప్రజం ద్యజియించుట యంతగుండె మొ
త్తనగలసామి చేయఁడు కదా! మనపూర్వకృతంబె యిట్టిదా

సీ. ఏగుఁడు మీరెల్ల నే నయోధ్యకు నేగి
కనుగొందు జాడ బ్రాహ్మణుల నడిగి
విరహినై ప్రాయోపవేశంబు చేసెద
నేనిందు మీరింటి కేగవచ్చు, 3 గీ.

తమసానదీజలాధఃపంకమున నేను
గలసిపోదును నేను గదలిరాను
అమ్మ జానకికైన నల్లంత దయ యుండఁ
బడదొ నెమ్మది బండి నడుపు మనఁగ
బిడ్డలకుఁగూడఁ దమపేర్లు పెట్టుకొన్న
మనల నిటుసేయుటయు న్యాయమా ప్రభువుల
కంచు నల్లాడిపోయి ప్రజాళి తమస
యొడ్డునన్ బెద్దపొడుగునం దూఁగి చూచి

సీ. స్వాధ్యాయమున స్వామి వసియించు నందురు
నవి నేర్వ విప్రుఁడనైనఁ గాను
వింటికొప్పున స్వామివిభవంబు కలదందు
రే వింటిమొగనైన నెఱుఁగనైతి
సజ్జనహృదయసంచారి రాముం డంద్రు
సద్వస్తు వెట్టిదో జాడ యెఱుఁగ
నింతటి త్యాగియహీయుండు
త్యాగ మింతైన నభ్యాసపడని
వదలిపోయెను సామివెంబడిఁ
తప్పిపోవక పోయెదు దారినెఱుఁగ
వ్యర్థముగ నేర్చి యేమిలాభం బటంచు
నానటిల్లిరి బిట్టయోధ్యాజనంబు

సీ. నేను గైకనుసుమీ కానకుఁబంపితి
రాము నన్ బంపంగ రాద మీకు
రాజును నేను మీరాముని ననికిఁ బం
పించితి నన్నుఁ బంపింపఁజూడుఁ
డేను దైశ్యుఁడను మీ యేగిన రాముని
వని బాధపెట్టెద నను హరింపఁ
డేను గైకయి కోరు నే కో
నస్త్రదాస్యవిధాన మాచరింపుఁ

శేను రఘురాజులెత్తిన దైన సత్య
వాక్యపాలనా వ్రతమును వ్రతము వోలె
గానిపింతునె గ్గాని రక్కసిని నేను
నన్నుఁ జంపుఁడటంచుఁ గొందఱు వచింత్రు

సీ. ఈ తమసానది ఎంతటి ద్రోహిని
దీన్నిని బట్టి బంధింపుఁ డంచు
క్షోణి చక్రంబులగుర్తు మాయముచేసె
నిది భూతధాత్రియా నెట్టులనుచు
నతఁడు నంతర్హితుం డౌటకు నెడమిచ్చె
నాయెడ నిది నల్పి వేయుఁడంచు
నీమాయ యిది గతయామినీదేవిది
యేమానో ఘటిల రానిమ్మటంచు
విరహసంజనితోన్మాదవిభవకృత్తులు
సాధుసాకేతపురనివాసంబువారు
నట్టివెదకుచు వెదకుచు గట్టుపుట్టఁ
బట్టి యిలుదారి విడి పరిభ్రమణ సేయ

గీ. రామునిరథంబు తీవ్రధారానితాంత
గమనమున నేగునట్టి యుగ్యములతోడ
సర్వజనులశోకంబులు సర్వజనుల
కోరికలు నందనట్లు దూఁకుచును బోయె

ఉ. వీలయినంతవట్టునకు వీరుఁడు రాముఁడు మంత్రితోడుతన్
దోలుము బండి యూళ్ళ పెడఁద్రొక్కుచు నంచును జెప్పెఁ బత్తనీ
జాలము వీధులన్ రథముఁ జయ్యనఁబోవఁగ రాదు నెమ్మదిం
దోలిన గుంపులై ప్రజలు త్రోవ యొసంగరు దీనవాక్కులై

క. మాయూరు పాడువెట్టెద
మో యయ్యా! యడవి సేసి యుండుమ యిచటన్
మీయయ్య నేమియందుము
మాయయ్యను నిట్టు లడవి మఱి పట్టింపన్ ౩౬౨

శా. ఓసీ! కోసలరాజ్యలక్ష్మి! త్రప లేదో! నీకు, నిర్భాగ్యురా
లా! సీతాపతి నీదుభర్త యగునం చారాటపడ్డింతె
దే! నీమాటిది, వాంఛకున్ బుర్రటిలోనే సందుకొట్టెన్ మహే
ష్వాసుండౌ రఘురామరక్ష తన కేలా వట్టు నిర్భాగ్యకున్

గీ. ఓయి! రఘురామ! నీదర్శనోత్సవమ్ము
దినదినమ్ము సాకేతభూజనుల కళ్లు
మాకు లేకున్న నేమాయె మాకుఁగన్న
యోధ్యతోపాటు నీ విప్రయోగనహిని

సీ. అంభోధరమ్ముల యందున్న నలుపులోఁ
గోమలత్వంబెల్ల గుర్తెరించి
యిందీవరమ్ముల యందున్న నలుపులో
స్వాదుతాగుణమెల్ల జాలించి
హరినీలరత్నంబు లందున్న నెలుగులోఁ
నైగనిగ్యంబెల్ల మాగుదేర
తాపింఛపల్లవశ్రీ పొందు లుగిలోఁ
చక్కనాత్వంబెల్ల మక్కళించి
మాకు మాగుండెలందున్న ...
శారదీదీప్తులను వెదజల్లుచుండి
యెదుట సాక్షాత్కరించెడు వదనుమేను
నేటి కొక్కమాటే చూడనేమి మేము

శా. నీవెంటం జనుదెంతు నంటకును ... ! భీతియయ్యెంగదా
నీవెంటం బడిరా నయోధ్య నుజికానీ ... లంకకున్
నీవెంటంబడి వత్తునన్న నెవరేని వచ్చిరో! నుజికిన్
నీవాల్లభ్యముప ట్టయోధ్యకు ...

సీ. స్వాహావధూపతిజ్వాలాముఖంబుగా
వల్లంత నేతిబొట్టంచనీము
కోదండలస్తకోత్పాదిపృషత్కంబు
నంగుళం బంత మే రరుగనీము

స్వాపతేయం బెంత సమకూరు నంతయే
చిఱుచిల్లిగవ్వంత పెరుగనీము
సర్వధురీణ మ్ఘటుముఁ జావడిని విప్పి
యఱ్ఱుపైనను గాడి నాననీము
జడతపస్వులమై రఘుస్వామి నీవు
వచ్చునంతకు నిద్ది మా వ్రతము వినుము
వ్రతము నీయది నీది, మా వ్రతము మాది
వ్రతము భంగించుమని చెప్పరాదు కాదె

చ. అనుచును గోసలప్రజలు నాడెడుమాటల నాలకించుచుం
జనుచును రామచంద్రుఁడు ప్రసన్నముఖాబ్జుఁడు లోకమందు భూ
జనము లొకొళ్ళొకళ్ళపరిసంగతిచే నలవాటుపడ్డ భా
వనమునఁ జేసి శోకములపాలగు టెంచుచుఁ బోవుచుండఁగా

క. గోసలములు వెనుకఁబడెన్
బేశలసితవారి వచ్చె వేదశ్రుతి యన్
శ్రీశైవాలిని శివజల
కోసలములఁ దరగలొత్తుకొంచుం జనుచున్

వ. శ్రీరామచంద్రుం డందు స్నానమాడి కోసలధాత్రికి నమస్కరించి సెలవుగైకొని

సీ. శరద్భృతుస్వామి యే సంయమికడ నేర్చె
నదులకై తెలిచీరనాగరకత
కాశికాపతి వింధ్యకలితశిరోనతి
నియతిమై నేయమి నిత్యవిరహి
ఉప్పుమళ్ళయ్యె మహోదధి యేమహా
యమిసూర్యకరనిపీతాంబు వగుచు
నెల్లతల్లుల కుగ్గులిడ వాంఛితంబయ్యె
శిశులకై యేయమిజీర్ణశక్తి ౩౨౧

యంయ నా [illegible] [illegible]

చం[illegible] [illegible]

యా ముని [illegible]ంచు దిశ [illegible] యు [illegible]

ఆ ముని వసించుదిశ [illegible] యు [illegible]

క. తూరుపు పడమరలందున
వారక యుత్తరమునందు [illegible]ము [illegible] వో
శ్రీరామచంద్రుడ [illegible]
యా రథముం ద్రిప్పె [illegible]

మ. అరదం బేగను నేగ [illegible] కల్లోల[illegible]
గరరాడ్దానిని [illegible] భా
స్వరగోపీజనబాలమో[illegible] వా[illegible]రాం
తరమం దాద్రి[illegible] యే[illegible] దాటుచో

మ. మఱియుంబో జను [illegible] యూరకాపోతశో
కరుతిస్వానము[illegible] ని [illegible]
కరదాకంపిత [illegible]
మురువౌ వాహిని యం[illegible] దాని సల్లానియై

ఉ. ప్రాకటమైన [illegible] దేశము [illegible] పూర్వ ని
త్యాకున కచ్చెబో [illegible]
శ్లాకడ కోసలేతరమహా[illegible], య[illegible] కోసల
త్పాకడముట్టి రాము [illegible] విల్పుమం చనె

క. తనమాటలును రథాంగి
స్వనములు శ్రవణగలియ రామచంద్రుడు [illegible]
గని యట్లనె సౌమిత్రియు
జనకజయును విను[illegible] సమో[illegible]మున

చ. వని [illegible] [illegible]
గని మఱి వారికి [illegible] ను [illegible]
చని సరయూతటీ[illegible]
పానచరణంబు గాంతు [illegible] ౩౨

మ. సరయూకాననరమ్యదేశమృగయాసంతోషముం బాయ దా
దర మైక్ష్వాకుజుమి నాదుగుండె కని యంతన్ దాను సాకేతపుం
బురికిన్ నిల్చుచు నాభిముఖ్యముగ రాముం డిట్లనెన్ 'దల్లి' యో
పురి! నిన్ వీడెద నమ్మ! నాదు కయిమోడ్పుల్ వీని గైకొంగదే

సీ. సాకేతశృంగాటకాకీర్ణమృదువాయు
వీథీవిహారులౌ వేల్పులార!
సాకేతసౌధరాజప్రాంతరక్షణా
ధీనమనస్కులౌ త్రిదశులార!
సాకేతగృహదేవతాకోటిభూతోప
లాకారబద్ధులౌ నమరులార!
సాకేతరాజ్యలక్ష్మీకామినీగోప
వీరావతారులౌ విబుధులార!

మఱల వత్తును వత్తును మఱల వత్తు
వత్తు మీయందఱకు బలు లిత్తు మఱల
మఱచిపోకుడీ నన్ను మమతఁ జేసి
యిన్నినాళ్లలు మన్నించుచున్న నన్ను

వ. ఈలోపున వేదశ్రుతిగోమతిస్యందికాతరణంబు సేసి యచటఁ జేరిన కొందరు సాకేతవాసులు కోసలప్రజలు శ్రీరామచంద్రుం గాంచి దుఃఖించుచుండ వారితో నిట్లనియె, 'నయ్యలార! మీ ప్రేమ నాయెడఁ గోసలంబులు దాటె, నని వారికిఁ బ్రదక్షిణించి నమస్కరించి మీరింక మఱుఁగుడు, నాయాన, యని మగిడించి రథముత్రోలించిన ధనధాన్యవంతులయు దానశీలురయుఁ గోసలంబులు, నకుతశ్చిద్భయంబులు గవ్యంబులు చైత్యయూపసమావృతంబులు నుద్యానామ్రవణోపేతంబులు సంపన్నసలిలాశయంబులు తుష్టపుష్టజనాకీర్ణంబులు గోకులాకులసేవితంబులు నగు కోసలంబులు, లక్షణవంతులగు నరేంద్రులయు బ్రహ్మఘోషాభినాదితులగు బ్రాహ్మణులయుఁ గోసలంబులు వెనుకఁబెట్టిన

మ. క్వచిదష్టాపదవర్ణసైకత క్వచిద్గంభీరపాథస్కయుక్
క్వచిదుద్భ్రాంతవిహంగసంహతి క్వచిత్కాశప్రసూనాచ్ఛయుక్

క్వచిదాసీతతుషారశీతల క్వచిత్క్రమస్వరవ్యాప్తయుః
క్వచిదాకాశవిశాలభావకృతదృక్తాత్పర్యకృప్తాత్మయుః

సీ. ఈవారి శ్రీమహాదేవజటాటవి
సింగురు చిల్బుక వచ్చు మొగలిరేకు
ఈజల హైమతద్వాకుభూజనుల యశఃప్ర
కాశపాథస్తటాకంబు కియ్య
ఈవారి రత్నాకరేంద్రహేలాన్వృత్తి
వ్యాలంబి యుత్తరీయంబుచుంగు
ఈజలమ్ము మహోఘకృంతనకృతిచిహ్నం
తన మహాసుకృతంపుతరువు వేఱు
ఈయమ త్రిలోకీ జను మూఁడుపాయలకును
దుదలును మొదళ్ళు వెలియని విదితవారి
యీనది నిరంతసుకృతనాహిత్య రేఖ
సకలదైవతములకు నాధారకంబు

వ. దివ్యయు శివశోభయయు నిశ్చలయు ఋషినిషేవితయు శ్రీమంతమ్ము లవిమార్గస్థములైన యాశ్రమములచేత నలంకృతయు సకాలమున హృష్టలైన యచ్చరలచేత సేవితయు దేవదానవగంధర్వకిన్నరులచే నుపశోభితయు దేవాక్రీడశతాఢ్యయు దేవోద్యానశతాయుతయు దేవార్థాకాశగవిఖ్యాత దేవపద్మినియు జలాఘాతాట్టహాసాంగియు ఫేననిర్మలహాసినియుః క్వచిద్వేణీకృతజలయుః క్వచిదావర్తశోభితయుః క్వచిత్స్తిమితగంభీరయుః క్వచిద్వేగసమాకులయు క్వచిద్గంభీరనిర్ఘోషయు క్వచిద్భైరవనిస్వనయు దేవసంఘాప్లుతజలయు నిర్మలోత్పలసేవితయు క్వచిదాభోగపులినయుః క్వచిన్నిర్మలవాలుకయు హంససారససంఘుష్టయుః జక్రవాకోపకూజితయు నొప్పుచుండు నా చెట్లచేతః బూలదండలచేత నలెః బ్రకాశించుచు, వికసించిన కలువతమ్ములచేత నేత్రములు విప్పినట్లు చూచుచు, బూవులదుమ్ముచేః గప్పఁబడి గంధపూరితచేతనలెః బరిమళించుచు, స్వచ్ఛమై నిర్మలమైన జలముచేతః జేతనద్రమః బూనినట్లు ప్రకాశించుచు సేనుఁగులచేత సేవింపఁబడుచు భూషితురాలైన మహాలక్ష్మీసన్నిభయుః బుష్పఫలకిసలయగుల్మ

ములచేత నొడ్డునను శింశుమారనక్రభుజంగములచేత జలములను
రమ్యయ్యునైన

సీ. ఒకవేట షోత మీా యుజ్జ్వలవారి నా
యకమణి యయ్యామృతాంశుమాళి
ళి, రత్నాకరమహితపాథశ్చట,
న్యగ్రోధపత్రశయానుఁడైన
స్వామి పాదాంభోజసన్నిధిదేశభా
మిళితపాథశ్చట, మేరుపూస
తరగలో స్ఫటికసంతానంబు నేకైక
మా స్ఫటికంబు ముక్త్యర్ఘ్య హేమ
సోధసోపానసంతతి, సాధువారి
కాంతికిరణమ్ములును నొక్కొకంబు నఘుపి
శాచసంతానధూతికశావిచిత్ర
లనక్రీడ మా త్తరతూపతాక

వ. అయిన• గంగానదిని శృంగిబేరపురదిశావ్యాప్తంగాంచి యందఱును
రథంబు డిగ్గి నమస్కరించి శ్రీరామచంద్రుండు సుమంత్రునితో
నిట్లనియె

శా. ఆ మూరంబునఁ బత్రపుష్పకిసలప్రాలంబిశాఖానత
ప్రాదుర్భూతనితాంతమోహనసుమారచ్ఛాయమా గార చె
ట్టాదిత్యాంశులఁ గ్రమ్మరించు నట ఛాయాభూమి విశ్రాంతిఁ గా
లూదన్ వచ్చు నసింత నుం దనుచు హాసోద్యన్ముఖాంభోజుఁడై

ఉ అచ్చటినుండి చూడ దివిజాపగయంతయుఁ గానిపించు నే
నచ్చట నెన్నొసార్లు మృగయారతి వచ్చిననాళ్ళ నిల్పి సం
పచ్చయవారివేణి త్రిదివప్రసాదదర్శనమోదవారిధిం
జొచ్చితి నందుఁ బోద మనుచుం జనెఁ దమ్ముఁడు మంత్రి తోడ రాన్

ఉ. శ్రీదయితుండు రాఘవుఁడు చేరినయంతన మెల్ల నింగుదీ
పాదపశాఖలున్ మృదులనాయునతమ్ములు రామశీర్షకా
స్వాదరభానరమ్యములు స్పర్శనముం బొనరించె, రాముఁడున్
బాధపశాఖికాకిసలపత్రములన్ స్పృశియించె మెల్లఁగాన్ ౩౮౮

ఆ. రథమువిప్పి యశ్వరాజిక నీర్వోసి
చెట్టువేఱునందుఁ గట్టివేసి
మంత్రి తమ్ముతోడ మహిజాతతో [illegible] రాముఁ
డున్నచోట నిలచియుండె వచ్చి

శా. అంతన్ రాముఁడు మంత్రిఁ గన్గొనుచు [illegible]
ప్రాంతంబెల్ల నిషాదుఁడౌ గుహునిచే [illegible] నానస్సు స
న్మెంతో నాతఁడు నన్నుఁ జూచినను బో[illegible] నీ[illegible]
శ్రాంతిం గాంతుమ యిచ్చటన్ మిత్ర [illegible]

క. అను నంతలోన గుహుఁ డం
జనుదెంచెను మంత్రిసమితి జ్ఞాతులు నృపుల్
తనవెంటరాఁగ రఘురా
మునకును సగ్ఘ్యమ్ము [illegible]

చ. మొగిఁ [illegible] రఘురాముం [illegible]
మ్మగ కన్గొనలలోఁ [illegible] [illegible]
మ్మగ శ్రీరాము [illegible] మునిగానం [illegible] యో రామ! నా
మొగసా[illegible] జనుదెంచి [illegible] నేల్ముల్ [illegible]

ఆ. ఏ[illegible] యతిథివచ్చె నిం[illegible] నా[illegible]జ్య
మెల్ల నీది నీకు నేఁ[illegible]
నలయు నవ్వి యవ్వి [illegible] రామ!
యేమి [illegible] కాఁడో! యీ[illegible]

శా. నీకెన్నాళ్ళకు నింత ప్రేమ కలిగెన్ నీ[illegible]
నీ కాంతారపునేల [illegible] భగవా! [illegible] మా[illegible]
రా! కాయంబును గోసి యిచ్చెదను నీ [illegible]
య్యాకంథాదులు బో[illegible] ఘ[illegible]

మ. అనినన్ రాముఁడు కౌగిలించు[illegible] నేనా [illegible]
గని దేనిప్పుడు మును[illegible] గా [illegible]
గనుమీ తాపసవృత్తి [illegible] గాలూదిత[illegible] నీవు నా
కును గల్పించెడి యెల్లసేవలును నీ గుణ్యాలకుం జేయుమీ ౩౯౫

గీ. రాజచిహ్నమ్మదెల్ల గుఱ్ఱాలయందె
కలద యిప్పు డనఘ గుహుం డలఁతపొంది
యశ్వముల సేవకులకునై యప్పగించి
ముకుళితాంజలి రాముని మొగముచూడ

శా. రాముండిట్లను నోయియోయి సఖుఁడా! ప్రాణంబులో మైత్రి నీ
కేమో యిట్లనిపించు నయ్యదియుఁ బోనీ! నీకుసౌఖ్యంబ? భృ
త్యామాత్యుల్ భవదాజ్ఞసేయుదురె? నన్నాలోచనం జేయుదే?
శ్రీమజ్జాహ్నవి దారువాహమున నీ సేమంబు మన్నించునా?

గీ. అడవిలోఁ జెట్లుకొట్టి గంగాంబువారిఁ
దేల్చి పరదేశములకు నందిచ్చు నీకు
స్థపతి యను పేరువచ్చిన సరణిఁ జూడు
మనుచు నవ్వె రాముఁడు గుహు నలఁతఁ దీర్చి

క. అని యెల్లరఁ గన్గొని యి
ట్లని రాముఁడు సంజ యెఱ్ఱనై త్రిదివనదీ
వనములు పుష్పింపించెను
జనకసుతా వేణిఁ గుసుమసంతతి చెఱివెఁ

సీ. బాహాటనటనీలలోహితానతపాద
కంజాతమాణిక్యకాంతి చెదరి
విధురనాట్యక్రియావివృతధూర్జటిజటా
జూటారుణచ్ఛటల్ పేటురేఁగి
క్రమ్ముదెంచిన సాంధ్యరాగంబునం దను
రాగమ్ము పొంమ టబ్రమ్ముకాదు
శివజటానిస్స్రుతదివిజాపగావారి
పులకితహ్రాదజలాభోగ యగుచు
నని రఘూత్తముఁ డిట్లనె నవ్వును గాని
నేను భోజనముం జేయఁబోను నేటి
రాత్రి కొంచెము మంచితీర్థంబుమాత్ర
మానియుంగును దక్కిన నూటచూడు ౪౦౦

క. అని యుత్తరీయమును బుజ
మున నైచుక గాంగదూరభూమిని రేవుం
డిన చోటునను జలప్ర
ర్పన సేసి వినీతి సాంధ్యజపకృతమతియై

చ. పఱచిన యుత్తరీయమునఁ బ్రౌఢసమాధినిమగ్నుఁడైన, సో
దరుని సుమంత్రునిన్ గుహుఁడు తత్పరమార్థ మెఱుంగలేక మా
నసమునఁ గారణం బడుగఁ జాలక వారలవంకఁ గాంచుచున్
దిరిగి రఘూత్తముం గనుచు దిప్పరమై చనఁ గాలమంతయున్

చ. స్వయముగ నేగి లక్ష్మణుఁడు జాహ్నవివారిని దెచ్చినన్ జపా
త్యయమున రాముఁడా జలము నాని ము[illegible]ఘాసధాత్రిపై
శయనముపొందె నన్న పవసారసముల్ సెలినీట్లకక్కి సీ
తయుఁ బతివద్దనున్నతఱిఁ గన్నుఁగు గొంచెను ప్రహార మేగుచున్

చ. గుహుఁడును మంత్రి లక్ష్మణుఁడు కూ[illegible] సమస్తము వార లిద్దఱున్
గుహునకుఁ జెప్పఁగా గుహునకున్ మది తల్లడమంది హుంకృతి
స్పృహాయును [illegible]మాన్పి నశించి యూహయు మోము దీనతా
వహముగఁ జాలసేపు నిలువంబడెఁ జెక్కిన రాతిబొమ్మనా

ఉ. చాలి క్రమక్రమమ్మునఁ [illegible]
గాలమునందుఁ దొల్లిటి వికారము గాంచి గుహుండు లక్ష్మణున్
బాలయు [illegible]నాఁడవు నిశాసమయంబున జాల మీఱె నీ
[illegible]లిఁ బరుండ సెజ్జ యిదియుం గొని తెచ్చిరి నాదు సేవకుల్

శా. నీవాక్కుండవు సన్నిహోఁబడి వినీనిర్వ్యా[illegible]నావు నీ
సేవాభావన నాకు నచ్చినది నాచిత్తంబులో రాముఁడే
దేవుండై ననిపించు నీ కతులనే దీపించు నీ నా మనో
భావం బా[illegible] నున్నది [illegible]యశా!

క. నా యెఱుఁగని సందులు [illegible]
వీ యడవిని జానకీ మేగుని రాముల్
వేయిగనుల నేఁగాతును
నీయలసటఁ దీర్చుకొనుము నిద్రాసక్తుండై

మ. ఒకరాముండు భుజింపరామి నుదమాత్యుల్ నీవు నేనెల్ల వా
రికి నన్నంబు రుచింప దీ నిశ హిమారిజ్వాల మస్మత్ప్రవ
త్కకదంబంబున జంతుపక్షిభుజగీ ద్వైతేయపీడాదిమో
చక మానట్లు చరింతు నీ విచట విశ్రాంతిం గనంగాం దగున్

వ. అనిన లక్ష్మణుం డిట్లనియె

సీ. సకలధర్మముల కాస్థాన మీ నా యన్న
యీయనకంటె మహానుభావు
రాలు మా వదినె నా రన్నమ్మ లేకుండ
నునుమెత్తపఱుపులం గనులమూయు
వారు, నా రీ గతి పచ్చిక నేలపై
నిద్రింప నాకుఁగానీ తలంపు
మన్నంబు రుచియించునా! నిద్రవచ్చునా!
సాకేతముననున్న జనములెట్టు
లుండిరో! తండ్రి జీవించియుండునోక్కో?
తల్లికౌసల్య యేరీతి తల్లడిలునో?
యెవరు జీవించియుండిరో యెవరు రాము
నీ యెడరు నోరువక చచ్చిరో యెఱుంగ

క. ఆ యంత యయోధ్యను మఱి
మాయమ్మ సుమిత్ర యొకతె మది ధైర్యమునన్
జేయూంత యగుట కందఱ
కాయెంబో తండ్రి యేమియై యుండెనునో?

ఉ. వద్దని నేలపీడఁ బరువా! తన కేమియుఁ బట్టనట్లుగా
నిద్దురపోవు నన్న, ద్విగుణించిన యీ పెనుశోకమంతయున్
ముద్దగవచ్చి నా దయిన మూర్ధమునందుఁ గూరుచుంౘె నే
హద్దునులేక నిద్దురయు న్నాఁకలి నా కవి యెప్పుడో చనెన్

మ. సయిదోడుండన మందుమో! భరతుండున్ శత్రుఘ్నుండున్ నేను న
న్నయు నెట్లుందుమొ యట్టులుందురు దురంతంబైన యీ హేతుసరి
చయ మేమైత్రికి నెట్టి భంగము ఘటించం జూచునో యీ వ్యథా
మయమై నాయెద యొక్కత్రోవఁ జన దంబావంచనావిఘ్నమైరగ౩

గీ. గాధితనయు నపారమహా [illegible]
జెడినలోకమ్ము నిది నలసెన ని[illegible]
జేయఁగల్గుదు నైనను జేయలేను
యింతకంటెను దుర్గతి యేమిగలయు?

వ. ఎవ రెన్ని చెప్పినను వినఁడ [illegible] కాంతారవాసదీక్షితుఁడ ననిన,
గుహుం డింకను నేను జేపు నారాజ్యంబు స్వీకరింపి యుండుమనుమని
యడుగవలయుననుకొంటినిగాని, నీ నిశ్చయము చెడఁగొట్టఁగూడ
కుమ, యిదమిత్థ మని యాయన మనస్సు నిర్ణయింపలేకున్నచున్నంత

క. ఇద్దఱు నిశ్వాసములను
నిద్దఱమానముల [illegible] యాఫ
లోద్దామన [illegible] వ్యాస
దద్దయు [illegible] గడచి [illegible]

సీ. అరుణజలజ [illegible] కాంతిసరణి [illegible]
సీతకొప్పునఁ [illegible]
గాషాయవల్కలకాంతి [illegible]
భూసుతమై మేలిముసుఁగు [illegible]
గండిన యెఱ్ఱనికరణి రాముని [illegible]
రమణిపాదములఁ బారాణివోలె
బాలసూర్యోదయప్రభ లింగుదీపాద
పమ్ము కొమ్మలనుండి [illegible]
తడియెఱుంగక యెఱ్ఱని [illegible] చేలు
సస్యమునుబోలి పచ్చిక [illegible]
రామచంద్రుఁడు తమ్ముఁ జేరంగ బిలచి
యమరనది దాటఁగా [illegible] జెప్పె.

క. స్థపతి యమాత్యులతో న
త్రపుకానులలో సమాన [illegible]
కృపునావను గొనిరమ్మని
నిపుణునిఁ దండేలు రమ్మనియు వచ్చియుగర్వ

సీ: ఎప్పుడప్పుడు మెఱుఁగెక్కించి రంగు తా
జాతన మ్మొప్పు నేజాపటాలు
జాటుకట్టను నూర్చి చక్కఁగా శుభ్రమై
పోనుపడఁజేసిన యనిమిత్తట్టు
నటునిటు నావ యూఁగాడకుండఁగను గ్రో
[illegible] వేసినట్టి లాతాలబిగువు
నమరముట్టునం దందమ్ముంచిందు ని
ర్మాణమ్మగల భద్రమైన గడియుఁ
గలుగు నావను స్థపతియాజ్ఞాధురీణు
లాట్లుబొంతాలు ముడితీసి కేటులాగి
రాటు తేలిన తండేలు ప్రభుతఁ బూన్చి
శీఘ్రముగఁ దెచ్చి రేవున సిద్ధపఱుప

ఉ. అంత గుహుండు రాముఁగని సాశ్రువిలోచనుఁడౌచు రుద్ధకం
ఠాంతరుఁడౌచు నో ప్రభువ! యంచు, ననంతర వాక్యమాడ లే
కెంతయు నావ వైపు కరమెత్తుచుఁ జూపిన రాఘవుల్ దయా
వంతులు శ్రీ ధనుఃకవచబాణములం గొని యెక్కఁబోవఁగాఁ

గీ. ఓయి! రఘురామ! నన్నేమి సేయు మనెద
వనె సుమంత్రుఁడు, రాఘవుఁ డతనిఁజూచి
రథము తోలుకపోవయ్య రాజధాని
కింక నడచియె పోదు నే నెల్లత్రోవ

చ. నెఱినెఱిఁ గత్తివేసినను నెత్తురుచుక్కయు లేని మోముతో
విఱిగిన యెల్ల శోభయగు వీటికిఁ గాటికిఁ బోయినట్లుగా
మఱియును నన్నుఁ బొమ్మనెదో మానవనాథుని వాని ప్రేయపుం
గఱితను జూడఁ బొమ్మనెదో కాలుని మృత్యువుఁ జూచినట్లుగా

చ. ఒకఁడొకఁడున్ సహస్రసమ లుర్విని నేలిరి సూర్యవంశనా
యకు లట నొక్కరొక్కరికి నైతిని మంత్రిని వారి దుఃఖముల్
సుకములు వారుగా నగుచుఁ జూచితి నిప్పటి నీవనంబు పో
కకును సుమంత్రుగుండెవలె గాడదు పూర్వము నాకు రాఘవా!

క. మీనాయనమ్మ యింపుమ
తీనిర్వ్యాజంపుఁజావు దెప్పరమే యై
యీ నీ వనీవిధురని
ర్యాణంబుం బోలె నాకు నందక పోదుల్

చ. అది కృతమాదిఁ బెంచితిని యాశలు నిప్పుడు నీకు బండిలో
లెద నని సర్వజన్మవిమలీకృతిఁ, బాపుబంకి తోలితిన్
మదవతి కైక నీవనముమాటకు నేనును బండి తోటకున్
ప్రదరము నల్లెఁ తాడువలెఁ బట్టితి నీ వని త్రోవఁ బగ్గముల్

ఉ. నీ వనమేగు నుత్సవము నెక్కొనగాఁ బ్రభ కట్టినట్లుగా
నో విభు! యీ రథం బిటనె యుంచును మావులు వేల్పువీటికిం
బోవును నేను నన్ను బడి ముంగ్లను గంచెల నీదుల్యాదెదన్
నీ వలదన్నమాట వినచేరను నేరఁ బురంబుపోవఁగా.

మ. ఇనవంశాంబుధిచంద్రమా! శశికళాహీనం బమావాస్యయా
మినియుంబోలిన యీరథంబుపయి సామీ! నేనునై గుఱ్ఱగూ
బనుగాఁ బోయిన నయ్యయోధ్య ప్రజ నాపై తాలురువ్వన్ నసుం
గొనవే నన్ను సుమిత్రగర్భముగఁ జేకోవే దయాభావనా!

మ. అది నీకిష్టము లేదయేనిఁ ప్రభు! నే నగ్నిప్రవేశంబు చే
సెద గుఱ్ఱంబులతో మఱీ రథముతో సిగ్గేది సాకేత మే
గెద నన్నట్టిది కల్ల, నే నచటఁ గైకేయీముఖాంభోజనం
పదఁ గాంచంగల యోర్పు లేదుజుమి యప్పా! నాకు నిక్కంబుగా

గీ. అని శ్లథాంగుఁడైన తనమంత్రిఁ గనుగొని
రామచంద్రుఁ డంతఁ బ్రేమమీఱ
నవ్వి యతని బుజమునం జేయివైచి ద
గ్గరకు లాగి యిట్లుగాఁగ ననియె

శా. తాతా! లక్షలుగాఁగ నబ్దము లనంతంబౌచు దుఃఖంబులున్
జేతోవీధి నెఱుంగ నేత్రములు వీక్షింపగనై వచ్చి నీ
చేతోవీధిని నాగ దేమి హృదువౌ చేతంబు నీయందు, నే
వాతీర్థంకర! సూర్యవంశతరణిప్రాకర్ణధారాకృతీ! ౪౩౦

శా. నీకున్నాయెడ నింత ప్రేమకలిమిన్ నే మున్నె యూహించితిన్
నా కాంతారనివాస మన్నఁ బదియున్నాళ్లేండ్లు నే వచ్చెదన్
నీకుం గోర్కితీరఁ దోలుదువుగానీ మద్రథం బింతలో
శోకంబేటికిఁ జిక్కఁబట్టుకొను మాశ్రుప్రోత్థ మీశోకమున్

శా. నేఁడా? పుట్టినదాది వేఱొకఁడు బండిందోలలేదొక్కఁ డె
వ్వాఁడుం దోలిన నెక్కలేదు ప్రియమొప్ప న్నేనునున్, నేను నీ
వాఁడన్, జోదితమైన నీరథము నా భద్రంబగున్ నీవు నా
తోడన్ వచ్చినఁ గాలితో నడచి నాతో బండిలేకుండఁగాన్

గీ. నీవు నాతోడ వచ్చిన నేను రథము
నెక్కి యేగితి నందురు నక్కటకట!
రథము నేమైన్యో నెఱుంగరాక రాజు
మించి మనియందఱన్మృతి శంకించుఁగాదె!

శా. నీ వగ్గిం జొఱ నేను జొచ్చెదను మంత్రిశ్రేష్ఠ! నీప్రేమకున్
నావైదగ్ధ్యములేమి సేయకు ధరానాథుండు నీకోసమై
నా వార్తాశ్రవణంబు గోరుచును నున్నాఁడింట నీవేగి గం
గావారిం దరియించుటా నృపునకుంగా నీవు విన్పింపవే!

క. వినిపించి వత్తువన్నను
వినిపించిన పైని ధాత్రివిభుఁ డేమౌనో
చనుదెంచిన భరతుఁడు త
ల్లిని నేమనునో మతీవు లేక యుదెట్లో?

శా. ధీవృత్తిం గను మింత మద్వననివృత్తిన్ రాజ్య మెట్లుండునో?
నీవుం గోసలముల్ త్యజించిన మహానిర్వ్యాజసేవాకృతీ!
యీవేలేండ్లులు నిన్ను నమ్ముకొనికాదే యెల్లయిక్ష్వాకులున్
తమ్మవాల్లభ్యము గాంచిరింక ధరణీశత్వంబు నమ్మయ్యెదున్

సీ. రఘువంశశాబ విూ రాముండు నీకు భా
వంబున నంత దైవంబయేని
నిక్ష్వాకువంశ మింతింతలోఁ గాంచుట
ప్రళయంబు నీ విష్టపడవయేని

నా వచ్చులోపల నాతల్లి నాతమ్ము
లుదితసౌఖ్యులుగఁ గోరెదవయేని
పదునాలుగేండ్లు నవిదప నీరాజ్యమ్ము
నే నేలుటయు నీకు నిష్టమేని
నీవు నాతోడ రారాదు నీవు రథము
తోడ నగ్నిని జొఅరాదు తోలికొంచుఁ
బొమ్ము రథము నయోధ్యకుఁ బోకయున్న
మేదినీపతిమీఁద నామీఁద నొట్టు

వ. అని శ్రీరామచంద్రుఁడు గుహునింజూచి

శా. గోటందీర్చెదునట్టి యల్పపుఁబనిన్ గొడ్డంట నాతండ్రి దా
మాట న్నిల్పఁగఁ దీర్చుచుంటి రఘువంశం బిట్టి మర్యాదచేఁ
బాటింపందగుఁగాదె నే వనముపోవన్ తైలసంస్కారచ
క్రాటత్వం బదియేల కైశ్యమునకున్ గాంతారవాసాళికిన్

శా. సాధుశ్రేష్ఠులు సన్మునీశ్వరులయోజన్ మేము వల్లె జ్వా
వీథుల్ కట్ట శిరోజసంతతి తపస్విత్వానుకూలంబు న్య
గ్రోధక్షీరము తెమ్ము క్రొన్నిగనిగల్ కోరాడు కేశంబులన్
బాధం గాంచఁగఁ బోదు మీ యునికితోఁ బాత్రంబుగా దేగగన్

వ. అని గుహుఁడు తెప్పించిన మఱ్ఱిపాలతో నన్నదమ్ము లిద్దఱు తలలు
జడలుకట్టించుకొని శ్రీరామచంద్రుండు సుమంత్రుని గుహుని
గాంచి నవ్వి

గీ. అడవిలోన నే గింజలు పుడికి తెచ్చి
వదినెగారికిఁ దలనూనె వండఁగలఁడొ
తాను సౌమిత్రి నాకును దనకు నింక-
సరి శిరోజసంస్కారకష్టములు లేవు

వ. పైని నీ నునుపారు తలకట్టులతోఁబోయిన నచటి ఋషు లేమను
కొందురని

శా. తాతా! యోయి సుమంత్ర! వచ్చెదము, మిత్రమ్మా! గుహా! రాజ్యపున్
నీతిన్ పీడక కోశసైన్యములు మంత్రిశ్రేణిరథాధురా
స్థితిం జూచుకొనంగనౌ మఱువకే చేతంబునన్ నన్ను నే
లా తూష్ణీంకృతి నవ్విహామ్మనుఁడు హేలాధర్మలగ్నాత్ముఁడై

వ. అని సౌమిత్రిం గనుంగొని

శా. ఆరోహింపఁగఁ జేయు మీవదినె ముందా పైని నీ నావ నీ
వారోహింపుము నేను వచ్చెదను దర్వాతన్ సుమంత్రుండు బా
ధారేఖన్ వెలలించు మోమున నిరంతస్నిగ్ధచిత్తుండటం
చారాటంపడ నేల? వచ్చితిమి కాదా! తాత! మే మింతలో

గీ. అని సుమంత్రు నూరార్చెడి యంతలోన
లక్ష్మణుఁడు తల్లి నెక్కించి పక్ష్మచలన
మృదుదృగంతమ్ములన్ రాము నెగచి చూచి
తాను నావపై నెక్కె యుంజానమూర్తి

క. నవసంతోషవిశాలన
మవయవములఁ దోప రాముఁ డధిరోహించెన్
కువకువల పైపికంటుల
కవ ప్రాంతమహీజశాఖికల బిట్టులియన్

శా. దిగ్భ్రాంతి న్నిలుచున్న మంత్రిని గుహున్ దీప్తాచ్ఛహాసోజ్జ్వల
దృగ్భ్రేమంబుగఁ జూచి నావఁ జనఁగా నిమ్మంచుఁ జేవీచె స
మ్యగ్భ్యాకుంసునివోలె మంత్రిగుహులం దల్లంతఁ గంచున్ జటా
రుగ్భ్రాజిష్ణువు రామచంద్రుఁడు సుధారుజ్మండలీహాసుఁడై

గీ. గడల నొద్దున ద్రోయఁగాఁ బడిన నావ
నిలువుగాఁ దీర్చి నీటిలోపలను దూఁకె
పడవయమరముచేఁ జీల్చబడిన నీరు
సగము వజ్రాయుధపుటంచు జిగి నెలర్ప

గీ. అనిమిత్తట్టునఁ గూర్చుండి యంబుజాక్షుఁ
డాత్మపాదంబులన్ జలమందుఁ గడుగఁ
దా సహస్రసహస్రవత్సరము లేగ
వెలసె నదె విష్ణుపాదోద్భవీత్వరేఖ

మ. ప్రజసర్వాశుభపింజనార్థము యత్రప్రాణప్రయాణానుకూ
లజపంబుం బొనరింప రాఘవుఁడు హేలాయానమా భద్రసా
మజముంబోలె గమించె నావ, విలసన్మందాకినీదుర్వారదూ
రజకల్లోలనితాంతకర్శనతుషారశ్రేణి వీక్షించుచున్

ఆ. సీత, నడిమిపాయఁ జేరఁగాఁ బడవయుఁ
గడక నంజలించి, గంగతల్లి!
సగరరాజపుత్రసర్వదోర్బలఖాత
వేణిమార్గ! యమ్మ! వేల్పువాక!

ఉ. ఈ రఘుపుత్త్రు లిద్దఱును నేను నరణ్యనితాంతవాసముం
బూరితి సేసి భద్రముగఁ బూర్ణమనోరథవృత్తి నింటికిం
జేరెద మేని మ్రొక్కెదను జేరలఁ బాయస మిత్తు నీకు హా
లారస మిత్తు నీకుఁ బలలంబు నొసంగెద నీకు వాహినీ!

శా. వెయ్యావుల్ ధరణీసురావలికి నర్పింతున్ గటాక్షింపవే
నెయ్యం బప్పును బైడి యన్నమును దిన్పింతున్ దయంజూడవే
ముయ్యేరా! భవదీయతీరనివసత్పుణ్యాశ్రమస్థుల్ ఋషుల్
దయ్యంబుల్ సకలంబు వారలకు సంధానింతుఁ బేయోబలుల్

గీ. చిన్ని కలశంబులందున నిన్ను నించి
యమ్మ! రఘురాజపూజాగృహంబులందు
శ్రీసహస్రనామార్చన సేతు నీకు
నీకు దయచూడనమ్మ ధునీమతల్లి

ఉ. ప్రోడలకంటెఁ బ్రోడయు నరుంధతి సర్వపవిత్రతాజగ
చ్చూడమునన్ సనాతనవిశుద్ధవిభూషణ మామెఁ బోలె ని
న్నాడెద నెప్పు డామెవలె నంత దయామతిఁ గాంచనమ్మ యీ
కోడలి నీవు గూడఁ గయికోఁగదె యీ వనవాసనిష్కృతిన్

క. అన గాధాకల్లోలచ
లన డిండీరజలజాతలాలితకింజ
ల్కనిభృతహాససితాకృతి
ధునీమతల్లి యొలికె వసుధువులు నసంబుల్ ౪౧౮

ఉ. అంతట నావ నిల్చె దివిజాపగదక్షిణతీరమందు సం
భ్రాంతుఁడు లక్ష్మణుండు దిగి భద్రఁ బ్రజావతి డించె రాముఁడుల్
స్వాంతము జానకీశ్లథవిచారము సేయుచు డిగ్గి వణ్య మొ
క్కింతయు లేని నావికుల నెంచి విలోచనసాధు రేఖుఁడై

ఉ. వారలఁ గాంచె వారలును భక్తిగృహీతనవాంజలుల్ ద్రుగం
భోరుహసన్నుతభావులయి మ్రొక్కిన గట్టున, దారిఁ జేరి చే
తోరథమూని తో ననుజుతో వచియించెను లక్ష్మణా! పథం
బారయ ముందు ముందుఁ గలుషాకృతి భద్రముఁగాఁగఁ బోవలెన్

ఆ. నీవు మున్నునడుము నీవెంట జానకి
నడచు వెనుక వత్తు నడచి నేను
వెనుకనుండి యెట్టి విలయంబు వచ్చిన
మీకు రక్షగలుగు గాక కుత్తు

ఉ. ఉందురు మానవుల్ చనెడు నూళులఁ గానల నెల్లదారి లే
కుందురు నీవు ముందుచను మూర్విజ నిన్నుఁ బడివచ్చు వెన్క నే
నుందు నిఁ వెల్లరక్షయును నొప్పెడుగావుత సీత కే పరా
స్కందియు సీతదగ్గరకుఁగాఁ జనఁనీయక చూడఁగావలెన్

చ. వలదని యెంత చెప్పినను వచ్చిన యా యబలాట మెల్లనుం
దెలియును నామె కే వనగతిం బదముంచును బోయి సాధున
స్యలలితవత్సదేశములు సాగి జలేజహితుండు సంజయె
ట్టులు పచరించువేళ కొక రమ్యమహీజముఁ జేరి యచ్చటన్

వ. విడిసి యొకవరాహమ్ము నొక ఋశ్యంబు నొక పృషతంబు నొక
రురువు వధించి యగ్ని వెల్చి వండి క్షుత్తుఁ దీర్చికొని సౌమిత్రి చెట్టు
క్రింద బాగుచేసి యాస్తరణయోగ్యంబుగాఁ జేయ నందుఁ గూర్చుండి

సీ. వెనుకకుఁ దిరిగిపోయిన దివాకామినీ
పటుదీర్ఘతర కేశబంధ మనగ
తరుముక వచ్చు నక్తంమూర్తి యగు భల్లు
కస్వామి లోమసంఘాత మనఁగ ౪౬౫

పచరింపఁజను వనీవాససంగతమహా
క్లేశదుర్దేవతాలీల యనఁగ
నుండలుకట్టి పైనుఱుకు నాశ్రితవృత్తు
నవదళశ్యామలచ్ఛవి యనంగఁ
గ్రమముమీఱి గాఢాంధకారములు బలిసి
సన్నచిదుకుల మంటల జ్వాలచేతఁ
గొంత తొలఁగుచు మఱలను గొంతగ్రమ్మ
కొంచు వచ్చెడు నెడ నుస్సురంచు స్వామి

గీ. ఓయి తమ్ముఁడ! యీగడ్డురేయి తండ్రి
యెట్టిస్థితిలోన నుండెనో యింటివద్ద
నిచట వెలిగ్రమ్మ చీఁకటు లింటివద్ద
నెంత లోఁగ్రమ్మెనో తండ్రి యెడఁదలోన

మ. ఒక మూన్నాళ్ళకు మున్ను సర్వము సుఖజ్యోత్స్నామయంబైన తే
నికిఁ నీ లోపున నెట్టిచీఁకటులు నిండెన్? దండ్రి నేనన్న నా
రక యంతంత నస్రువజంబు విడుచున్ బ్రారబ్ధకర్మంబు చి
ట్టకముల్ దాటఁగ నేరికౌనట లఘిష్ఠం బెల్ల సంసారమున్

శా. నాకున్ లో దిగులయ్యెడున్ దలఁచుకొన్నం దండ్రివృత్తాంత మా
కైకేయీవరదాసు లైతిమికదా! కాదన్నచో నీమృషా
కాకోలం బెటు మ్రింగనౌ, శివులమా? కా దేను భూజాత యి
ట్లే కాంతారముపోదు మీవు చనరాదే తండ్రి రక్షింపగా?

గీ. తండ్రి యీ దుఃఖవార్ధిమధ్యమునఁ దెప్ప
కొయ్యవలె నీవు నే నందుకొను లేక
ప్రాఁతచెక్కల యుడుపంబు పగిది విరిసి
పోవునో యను భీతి యుద్భూతమయ్యె

శా. ఏ నేమో తన చేతికందితి నటం చెంతేనియుం దండ్రియున్
దా నింకన్ సుఖమందవచ్చు నను చింతం దల్లియున్, నా వనీ
స్థానంబేగుట నేమియైరి జననీసౌఖ్యంబు పోఁబెట్టి నే
నైనం బుత్త్రుఁడఁ బుత్త్రికం జుమి తనూవ్యాలగ్నదుఃఖాకృతిన్ ౪౭౦

సీ. భరతుఁడు లేకుండఁ బట్టాభిషేకంబు
. సేయ వాంఛించుట క్షితిధవుండు
నీయెడ నెద్దాంరాజకీయ మున్నదటంచు
గొందఱన్నను ననుకోనువచ్చు
భరతుఁడే యున్న నీ పాపపుబండితో
లెడిదాన నైక తోలినను సాగఁ
గలదె! యింతకుఁ దండ్రిగారి యీ తొందర
యింతచేసిన దింక నెంతయగునొ?

పిన్నతల్లి సుమిత్రపైఁ బెట్టివచ్చి
నాను మా యమ్మభారంబు నన్ను వదలి
యీవు గృష్టామేగి తల్లిని భూవిభునిఁ గ
రంబు ప్రేమ్ముడి నాదుకోరాదటయ్య?

ఉ. అమ్మ ననుంబలెన్ నిను నిరంతము గన్గోను నీవ యామెకున్
సమ్మెఖమంధు నున్నను విషాదము పొందదు నామె నేమి నై
కమ్మయుఁ జేయఁజాలదు సుఖంపడుఁ దండ్రియుఁ దద్ద నామెదన్
గ్రమ్మిన బర్వు త్రోపువడుఁ గానకు జానకిఁగొంచుఁ బోయెదన్

చ. భరతుఁడు వచ్చి నేలఁ దొలిపార్థివులట్లుగ నేలునందువా?
భరతుఁడు వచ్చి ప్రేమ పెనుపారఁగఁ దల్లిని గాంచునందువా?
భరతుఁడునేని శీఘ్రముగ వచ్చిన నోరిమిఁగాంచు దండ్రి న
ల్వుర నొక్కఁడైన లేక సుతలోభముమై పిత యేమి కావునో?

వ. అని యుస్సురనుచున్న యన్నంగాంచి సౌమిత్రి నీవులేని యయోధ్య చంద్రుఁడులేని శర్వరి, నీవులేని కోసలమ్ములు కలువలేని సరస్సు, అయినను

గీ. వెన్నెలయు నీడ చంద్రున్ని విడి యొకింత
యుండఁబోనట్లు నేనును నుర్విజాత
నీవు లేనట్టిచో నుండనేరమయ్యె
దము రఘూదన్వదుదితశీతలనవాంశు!

వ. ఒక్కయయోధ్యయె కాదు, స్వర్గమైనను నీవు లేనిది నేనుండ-నన,

శా. తూష్ణీంభూతులు నన్నదమ్ములును జేతోమగ్నులై మానరో
చిష్ణుల్ ధాత్రిశయానులై నిశి చరన్ శ్రీరామచంద్రుండు ని
స్తృష్ణామానసుఁడున్ సుషుప్తిఁగనె ధాత్రీజాత నిద్రించె ధీ
జిష్ణుండై యనుజుండు చాపకరుఁడై సేవించె వారిద్దఱన్

సీ. పలితపూర్వోషఃప్రభామృదుస్పర్శచే
శిశిరాదిధవళిమశ్రీ వహించి
యుదితమనాగపరోషశ్ఛవిక్షిప్తి
శిశిరాంతశుష్కతాస్థితి నెసంగి
సముషఃప్రభాతమధ్యమకాలభాస్వృష్టి
కిసలాంకురంబుల పసరు నెఱపి
బాలసూర్యోదయపాటలాంశుచ్ఛటఁ
బల్లవారుణనవప్రభలు చిమ్మి
యాకసము లక్ష్మణువిలోచనాంతములును
సమర సాద్యంతశిశిరవనాంతమట్లు
చెలువు గులుకంగఁ దూరుపుసీమయందు
బ్రధ్నరోచిఃప్రతానంబు పల్లవిరిసె

ఉ. అంతఁ బునఃప్రయాణకలితాత్ములు రాఘవయుగ్మ మా తరు
ప్రాంతధరిత్రి వీడి దివిజాపగతో యమునాంబుసంగమం
బెంతయునైన తావునకు నేగఁ దలంచి వినూత్నమౌ వనీ
సంతతిఁ జొచ్చిపోయిరి విచాలితకాననజంతుసంతతిన్

ఉ. లీలన్ నాడు కుందెలులు లేళ్ళను బెంపుడువానిఁగాంచెఁ గా
నీ లలితాంగి జానకి వనీమృగసంతతిఁ జూడరామి ను
ద్వేలవినోదభావపదవీగతమానసయై మనోజ్ఞరే
ఖాలసమానచంక్రమణక్రమతనూమృగరాజిఁ గాంచుచున్

మ. అటవిన్ మార్గము లేక గోవితతిపాదాఘాతమే మార్గమై
విటతాటంబుగఁ బడ్డకొమ్మలు ధనుర్విస్ఫారకోటిం దెమ
ల్చుట సౌమిత్రియుఁ బోవఁజొచ్చిరి వనీసూనప్రియామోదని
ష్కుటభావంబున స్వామి చెప్పుచుఁ బువుల్ చూపించుచున్ గ్రొత్తలన్

శా. పశ్చాద్దేహము నెల్ల లంఘనవిధాపారాయణత్వంబునన్
నైశ్చల్యంబున ముద్దుగా నెఱపి చన్నన్ లేళ్ళు భూజాత పె
ల్లాశ్చర్యం బెసలార నా సొగసుచే నాకృష్టయై యూగుచున్
బశ్చాదాగతు భర్తతోఁ గలసి సంభాషించుచుం బోవుచున్

మ. కెలనన్ దూరవనీమహోదరదరీకే కానగాకోరవం
బులు ఋక్షర్క్ష్యలులాయసంతతిగళోద్భూతస్వనంబుల్ వనిం
దిళమై జిమ్మను స్వల్పకీటకృతనిధ్వానంబు కాంతారవీ
థులలో రాత్రిరి కాని రాతిరి మనోదుర్వారమై యొప్పఁగా

వ. అంత పెద్దదవ్వుపోయి యాలకించి శ్రీరామచంద్రుండు

చ. అలనలఁదల్లి యింటిపనులందు నిమగ్నతఁ జూడకున్నచో
నెలుకలుక్కురి కడ్పునను నేడ్చుచు నాపయిఁ దల్లివచ్చి ప్రే
మలొలుకఁ బోలొసంగ మృదుమంధరమంజులమైన సన్నచా
రలుగను బీటులో గురగురన్ జననో శిశుకంఠమట్లుగాన్

క. వినిపించెడు నది యమునా
ధునీత్రిపథగావిమిశ్రితోయస్వనమౌ
నన సీత మెల్ల వెనుకకుఁ
జని రామునిఁగాంచి సన్నసన్నగ నవ్వెన్

గీ. లవలి పంగకొమ్మ లలితపార్శ్వంబునఁ
గూరుచున్న చిలుకకూనపగిది
రెండునదులు కలసియుండిన యచ్చోఁ బ్ర
యాగ యున్న దచట నతిపవిత్ర

గీ. అది భరద్వాజముని యాశ్రమాంతరం బ
టంచుఁ జనఁ జనఁ జాలదవ్వయ్యెఁ ద్రోవ!
విపినమున నూరు కడు సమీపించికాని
యారియునికి గ్రహింపగా నేరరాము

శా. హాస్తాస్ఫాలనధూతపక్షిహరిణవ్యాళంబుగా నేగి వి
ధ్వస్తాఘుండగు శిష్యసంవృతభరద్వాజున్ మునీంద్రున్ శిరో
న్యస్తప్రాంజలు లౌచు ముగ్గురును బాదాంభోజముల్ తాఁకినన్
స్వస్తివ్యాహృతి మౌని శీర్షములు సంస్పర్శించుచున్ వారలన్ రగ

గీ. ఓయి రఘురామ! వచ్చితివా! యిదోయి
స్వాగతము కన్నతండ్రి! సుస్వాగతమ్ము
వ్యాజరహితమ్ము నీతండ్రి వనికి నిన్ను
నడఁచువార్తలు మేము విన్నాము కుఱ్ఱ!

శా. ఏటుంబోటరి! మీరు వత్తురని మీకిచ్చోఁ గుటీరమ్ము నే
ర్పాటుం జేసితి నింద యుండుఁడు వనీవాసంబు సర్వంబులం
దాటుంబోటును లేక మత్పదసపర్యానిష్ఠ నిందుండు మం
చాటీకంబగు సర్వప్రేమవిగళద్వ్యాహార మేపారుచున్

మ. అనినన్ రాముఁడు కోసలప్రజలు నా ప్రాణంబులం దీను నీ
వనిలో దగ్గరగాఁ గనున్న దినముల్ వత్తుర్మఱిన్ నన్నుర
మ్మని సాకేతమునన్, క్షమించుఁ డనఁ గట్టా! యరచు నమ్మని రా
మున కర్ఘ్యమ్ము నొసంగి శిష్యతతిచేఁ బూజింపఁగాఁ జేయుచున్

మ. పౌరి మూన్నాళ్లుగ నీవు వత్తు వనుచున్ బున్యాశ్రమంశే మఱిన్
మఱి యీ పల్లియ పూరిపాక లని యాత్మన్ గన్న మోదంబు రూ
పఱె, నీయిష్టము మీకుటీరమున నప్పా! మీరు మీయిష్టమౌ
వఱకే యుండుఁడటంచు సర్వమగు సంభారంబుఁ జేకూర్చుచున్

క. మునిపరమేశ్వరు నాదర
మున నాతిథ్యమున మఱచిపోయిరి రాముం
డును లక్ష్మణుండు ధాత్రీ
తనయయుఁ దమ పడినబాధ దారిపొడుగునన్

వ. ఆరాత్రి భోజనాంతమున మునివచ్చి వారితో వనవాసగమనహేతూప
న్యాసంబు దక్కఁ దక్కిన యెల్లలోకంపుసంగతులు పలుకరించి
చిత్రచిత్రకథాశ్రావణంబు చేసి శ్రీరామచంద్రుండు దూరమైన
యడవిలోఁ దమకు నివాసయోగ్యం బెచ్చట నని యడిగిన నిట్లనియె

క. ఇచ్చటికిని బదిక్రోసుల
ముచ్చట యట చిత్రకూటభూమీధర మా
పచ్చనిగిరి మీ యునికికి
నచ్చినయది నాకు నవఘనశ్యామలుఁడా! ౪౯౬

ఉ. ఆ గిరిపైఁ దపస్వులు మహాత్ములు, మేనులతోడ వేల్పువీ
డేగినవారునుం గలర యచ్చట మౌనులు, హవ్యకవ్యల
క్ష్మీగరిమంబు కల్గినది చిత్రవిచిత్రమృగాభిరామరే
ఖాగురువైన యీ నగము కన్నులపండువు జానకీపతీ!

క. మీ రేగునప్పు డగ్గిరి
దారిం జెప్పెదనటంచుఁ దా ముని చన్నన్
వారికిఁ గన్నులఁ గూరుకు
కూరుకవచ్చినది తెప్పకొన లత్తుకొనన్

చ. పొరి మఱునాడు రాఘవుఁడు పోయెద మంచన మౌని వారితో
నరిగి వటుతోడ వ్విదియ యధ్వము సంగమధాత్రిఁ జేరి యీ
సురనదిశాఖికన్ వదలి సూర్యసుతాతటమున్ గ్రహించి మీ
రరుగుఁడు మీకుఁ గన్పడు మహావట మాతలియొడ్డు నందునన్

క. అట దాఁటవలయు యమునా
తటినిం బ్లవ మొండు ఛిన్నదారుకృతమునన్
ఘటియించుకొని, ప్రశస్తము
వటవృక్షము దానిసేవ ఫలియించుఁజుడీ!

మ. అచటన్ గ్రోసెడులోనఁ గన్పడు నరణ్యం బొండు జంబూమలి
మ్లుచకాంతిప్రథమానమై చను వెదుళ్ళన్ రేగులన్ రావులన్
రుచిమత్కాననమందుఁ గన్పడెడు పెంద్రోవం జనన్ దారిదా
రి చనన్ నూటిగఁ జిత్రకూటమునకున్ శ్రేయోనిధానాకృతీ!

ఆ. అనిన సెలవు తీసికొని చన్న జానకీ
రామునుండి కనులు రావు మునికి
విభుఁడు దూర మరిగి వెనుదిర్గి చూచిన
నుఱక యట్లె చూచుచుండె మౌని

మ. అమృతస్వాంతుని మౌనిఁ గాంచి రఘువంశాంభోధిచంద్రుండు మో
దమృదుస్యందనమైన గుండియ బురస్తాద్భ్రాతు సౌమిత్రితో
నమరన్ జూచితె తమ్ముఁడా! మునికి నేలా! యింత ప్రేమంపు సం
ద్రముగా నింకను జూచుచుండె మన మన్నన్ మెత్తగా నెంచెడిన్

క ఈ మునుల మంచితనములు
సౌమిత్రీ! వేల్పువీటిసంభారమ్ముల్
రాముం డెంత పొనర్చియు
నీమునుల ఋణంబు తీర్చ లే డెట్టిదమా

మ. అనినన్ జానకి వారి యాశ్రమ మయోధ్యాగ్రామసామీప్య మ
య్యె నటన్ రాముఁడు నీకు నచ్చినను నీ విందుండు మమ్మా నిసి
న్నను బూఁబొత్తుల నుంచు నన్న సతి కన్నుంగొనల్ వాఁడిదే
రిన కాంతింగని భర్త, నేఁ జనెద మీరేయుండుఁ డంచాడినన్

శా. పోఁబో దూరవియత్తటీవిపులతామూర్ఛాలతాహేతువై
శ్రీబంహిష్ఠము నాకుపచ్చగిరి వచ్చెన్నాగ న్యగ్రోధమా
లాబద్ధాఖిలశాఖమై కనబడెన్ శ్వేతశ్రేయసంబెల్ల శో
త్రాబద్ధం బయినట్లుగాఁ బ్రమదముద్రావాహినీమూర్తియై

శా. ఆ సౌందర్యముఁ బట్టలేక పతిసంవ్యానాంచలం బూని సీ
తాపేమంతిని శ్రీ రఘూత్తముని చెంతంజేరి భర్త్సింపనీ
ధీసాధిష్ఠకరంబుగా నడచెఁ దద్వృక్షంబె వీక్షించుచున్
గాసారాగతమోదబాష్పవితతిన్ గైఁ ద్రోయఁగా నేరకన్

శా. చేరంజేరఁగ నమ్మహానటము పక్షిశ్రేణినిష్యూతజనాం
భోరాశిప్రకటస్వనంబుగ సుతృప్తిల్ రాఘవుల్ సూర్యక
న్యారోధోఽధ్వముఁబట్టి చేరుకొనుచున్ న్యగ్రోధపున్ నూటియా
మేరన్ వాహిని దాఁట నెంచుతఱి సౌమిత్రిం గనుంగొంచునన్

గీ. రాముఁడనెఁ జిన్న తెప్పఁ దీర్పంగవలయు
మునిమహేంద్రుఁడు మనకుఁ జెప్పినవిధాన
నిప్పు డనునంతలోపల నెగువనుండి
యొకఁడు తెప్పను ద్రోయుచు నేగుదెంచె

గీ. మనమె తెప్పను నిర్మించుకొనవలెనని
చెప్పెనే మాని, యొచటిదీ తెప్ప యనుచు
ననుకొనుచు నుండ నావికుఁ డరుగుదెంచి
రామలక్ష్మణులకు భక్తిఁ బ్రాంజలించి ౫౦౦

ఉ. అట్టె కనంగఁ గూఁతయిడుచుంతటి దవ్వునయందు నేటి పై
తట్టున బ్లోయిపల్లె నవతామరసేక్షణ! నాదుపట్టు, మి
మ్మిట్టుల ద్వార్ఛవేయుమని యేలికయా గుహుఁడంపెఁ గూయి మా
పట్టున రేయి కందినది వచ్చితిఁ బ్రొద్దుటఁ దెప్పఁగట్టితిన్

శా. మీబంగారపుబొమ్మకై యిచట సామీ! పీటఁగాఁ జేసితిన్
మీ బాణంబులు విల్లు తీసికొని సామీ! రండు రండన్నఁ జూ
డాబద్ధాంబరులై రఘూత్తములు తోడంబోయి! తండేల! యో
యీ, బంగారపుబొమ్మగా దిదియు నా యిల్లా లనన్ రాముఁడున్

ఆ. నవ్వె నాటవికుఁడు నవ్వెను జానకి
యతఁ డొళ్లింగి యేమి యమ్మవార!
పురములోని పసపుముద్ద నవ్విన దంచు
గిట్టకములుగాఁగఁ జెలఁగి చెలఁగి

క. శ్రీరాముఁడు ధాత్రీసుత
చీరలు భూషణము లెల్లఁ జేర్పించి తరిన్
దారెక్కిన సౌమిత్రియు
శ్రీరాముఁడు, తెప్ప యమునిచెల్లెలిఁ గడచెన్

వ అట్లు నావ యమునానడినీట నున్నపుడు సీత నల్లనినీరు దోయిలించి
యిట్లనియె

క. ఓ తల్లి! నీవు నల్లని
చేతోహారమూర్తి వట్లు శ్రీరఘురాముం
డాతత మేఘశ్యామల
చేతోహారమూర్తి! యొక్కచెట్టుఫలంబుల్

చ. నవజలజాప్తవంశపతి నాపతి, వారల యింటి యాడుబి
డ్డవు మఱి నీవు నీదగు నెడందఁ గృపామతిఁ జూచి యల్లరా
ఘవులును నేను భద్రముగఁ గాననవాసము దాఁటివత్తుమే
నపునవు నీకు వేయిబలు లిత్తును గంగకు నెట్లొ యట్టులే ౫౧౭
శిల

క. మీయింటిగోడలను ద
లీ! యీప్రార్థనపథం బళీకముగాఁగం
జేయకుము పిన్నదమ్ముని
శ్రీయుతు రఘురాము నీవు చేకొనఁగదవే!

వ. అంతఁ దెప్పయెక్కుపట్టి ముగ్వురును నవతరణశ్రద్ధామతు లైనంతలో

మ. తడఁ బ్రాంజలులు గుప్పిటంగొని యెటో దాఁటించె వారికి నిషా
దుఁడు రాముం డీటు చూడలే దతఁడు తోడ్తోఁ దెప్ప స్రోతోగతిం
బడి తాఁ గిట్టునఁ దిర్గుచుం జనియె శ్రీపద్మాక్షుఁ డా ర్యామచం
ద్రుఁడు తమ్ముంగని యక్కజంపడుచు నన్నుం జానకిం గాంచుచున్

క. నీ వేమో దేవతవని
భావించెను వాఁడు గుహుని పరమస్నేహ
శ్రీవైదగ్ధ్యము నేమని
భావింతునటంచు విఱుఁగఁబడి నవ్వంగా

వ. ఆయన నవ్వఁగాంచి సీతాలక్ష్మణు లిట్లనుకొనిరి

చ. అడవిని జొచ్చుటాదిఁ బ్రభు వచ్చటి దైన యుదాత్తతాగుణం
బుడిగెనొ? కైతవంబయిన యూళ్ళల నాగరకత్వభావ మన్
దొడుఁగును బుచ్చెనో? ప్రకృతితో నొక్కఁడై పసివానివోలెఁ గ
న్పడుఁ గుహనామనుష్యకృతనాగరబంధము లూడ్చినట్లుగన్

వ. అంత యమునాతీరారణ్యంబునం బడిపోయి న్యగ్రోధంబును

గీ. ఆత్మనుండి సముద్గతం బైన మనసు
మఱల నాత్మాభిముఖముగా మలచునట్లు
లవనినుండి సముద్గతం బైన పెద్ద
కొమ్మలూడలు ధరఁ జొచ్చుకొన్నయోగి

మ. తన యాకందునె సామి క్షీరనిధి నిద్రాసక్తుఁడై చొచ్చెనో
తన పండే గ్రహియించిరో ఋషులు వేదాంతాళిబీజాంకురం
బని సృష్టిప్రథమాన హేతుక ముపన్యాసంబునన్ నాఁగ భా
వనకుం దృష్టికి బ్రేఁగుగా నగు సదాబ్రహ్మాండమూలాకృతిన్ గిన్

మ. ద్విజసంసేవ్యతఁ జంద్రమండలగతోర్వీజంబొ యీమఱ్ఱి నూ
ర్యజకున్ వారివినీలకాంతులను దా నప్పించె నీమఱ్ఱి ప
ద్మజసృష్ట్యాదికి మూలభూతమగు నీమఱ్ఱిన్ నిషేవించు సా
మజముఖ్యాఖిలజంతుసంతతి త్రయీమాహాత్మ్యవారాన్నిధిన్

మ. భువి నీమఱ్ఱినిఁ జూచి స్పర్ధఁగొని జంబూవృక్ష మాసేవ్యమా
నవినూత్నాచ్ఛఫలంబులన్ వెలసికొన్నన్ గాని యీచెట్టు పం
డువలెన్ సంజల మెట్టినై వెలయనో నో యవ్వి? నానాశిఖా
వివృతంబై శివనూళివోని పెఱయుర్వీజంబె లేదెచ్చటన్

వ. సశిఫాళంబై యర్ధక్రోశాధికంబయిన యా మహావటప్రదక్షిణంబు
సేసి సీత

గీ. ఓ మహావటరాజ! నీ పుర్వి నెల్ల
నాక్రమించినగతి ధాత్రి నాక్రమించి
యున్న జలజాప్తవంశమహోదధి నవ
చంద్రమస్స్వామి రాముని సాకుమయ్య

ఉ. ఈ వనవాసనిస్తరణ మీవును మాకు ననుగ్రహింపవే
యో వటరాజ! మా తిరిగియూరికిఁ బోయెడువేళ నీదు శా
ఖావృతమైన నీడల సుఖింపడు ప్రాణులకున్ మహాబలుల్
పూవులు పండ్లు నిత్తు దయఁ బ్రోవవె మత్పతి మానిసన్నిభున్

క. అనుచున్న భూమిజాతం
గని రాముఁడు ప్రేమమెల్లఁ గందనగాయం
ధునివోలె నెక్కఁ దన త
మ్మునిఁగని యిట్లనియె హాస్యముగఁ బ్రేమమునన్

మ. మన కెల్లన్ శుభమైనవాక్యములతో మన్నించుటే తాను వ
చ్చినలాభంబుగఁ జేయు మీవదినె దాక్షిణ్యంబు నాసించుచున్
జనుమీ ముందర దారితీయు మనినన్ సౌమిత్రి ముందేగినన్
జనకక్ష్మాసుత ధ్యానమగ్న పతివాచారీతి యోచింపకే ౫33

క. తనమటదీ వేంటఁ జనుచుఁ
చనునది తా నెఱుఁగకుండఁ జను చున్ వటరా
జనుగూర్చి యింక నీగతి
యనుచుండెను రామచంద్రుఁ డచ్చెరువందన్

గీ. భూమిజాతుఁడ వీవును భూమిజాత
నేను, సౌదర్యమర్యాద నైనఁ బూని
మన్మనోమహేశ్వరు వనమండలీని
వృత్తి పాలింపు మాదివశేంద్ర! నీవు

మ. మివులఁ దవ్వుగ నేగినఁ దెలిసెఁబో త్మోజాత రాముంఁడునుం
బువులుం బండ్లు నొసంగి క్రొత్తలు వనీభూజంబులంజూపె లం
ఘువిధామోహనదేహజంతువితతిఁ గాన్పించి సీతాజనో
వ్యవథాశోషణ మాచరించి తతనిశ్వాసంబుఁ జేకొంచునుఁ

వ. చాలదూరము యమునాతీరముం బట్టిపోయి తీరవనంబు వదలి మహారణ్యంబుఁగాంచి భరద్వాజులు చెప్పినత్రోవఁబడి యారాత్రి యొకచోఁ గడపి మఱలఁ బ్రయాణంబులుచేసి చిత్రకూటప్రాంతా టవిం బ్రవేశించి జానకీమనఉల్లాసంబుఁగాంచి శ్రీరామచంద్రుంఁడు నానావిశేషంబు లుపన్యసించుచు

సీ. యాావనప్రారంభ మందలి యా కేకి
తోఁకలో నొకకన్ను తోఁచెఁజూడు
పొదవోలెఁ గట్టి యా పూఁచిన జీడిమా
మిడిఁ జూడు తెలిమునుం గిడినయట్లు
మూడునిల్వుల దీర్ఘముగఁబట్టి నా తేనె
తుట్టె నగ్గిరి కాఁచినట్టు కనుము
చందమామనునుండి జారిపడ్డదియేమొ
శశ మిద్ది తుట్టున జారిపోవు
కొండ పెనుడొక్కలో దాఁగుకొయన్నట్టు
లీ గిరీంద్రమ్ము కొమ్ములమెత్తు చూడు
బల్లపఱపుగనున్న యా పచ్చయడవి
యవనిధరపులిందేంద్రు శయ్యాస్థలంబు

సీ. కూఁతకు బదులైన కూఁతగా వాకొను
వాకంబు జరుపు నీ కేకియుగము
కారండవోద్వాత్తకలితకూజనమంటి
షట్పది పచరించు సన్నతరము
నీళ్ళాడునాళ్ళ పండెనో నీడనిర్మాణ
మున నటబ్యావృత్తిఁ జనుఁ జకోరి
యీ ముదికొంగ మిథ్యార్థ్యాధ్యకల్పన
నిక్కి యీపడెలోన నిలుచు లేచు

పైనిఁ దామరపూఁజెర్వుఁ బట్టి జాలు
వారుణీ ముర్మురల సెలయేఱు వగ్గి
వలెను ప్రష్మాసనంబుండి బ్రహ్మబిందు
వుల వెల్వార్చెడి మనదారి తెలుపునట్లు

శా. శ్రీరాముండును నంతఁ దమ్ముఁగని లక్ష్మీ! యీవనంబుం బయః
పారీభూతము సాధునిర్ఝరపరీపాకంబు నానాలతా
రారాజిత్ఫలబుద్ధి, మూలఖని, సుగ్రాసంబు, జంతుప్రతా
నారామంబు నివాసయోగ్య మిట నున్నంజాలు నిక్కంబుగన్

శా. భ్రాజన్ముక్తిపథప్రవిష్టులు మునుల్ వాసింతు రిచ్చో భర
ద్వాజుల్ చెప్పిరికూడ నిం దునికి సర్వశ్రేష్ఠమం చిచ్చటన్
భ్రాజిష్ణుల్ మునిరాజు లుండిరట వాల్మీకిన్ విలోకింత నూ
తేజస్సింధువు చిత్రకూటగృహి కాదే మున్ను విన్నట్లుగా

క. అని నాకుజాతు నాశ్రమ
మునఁ జని పేరులను జెప్పి ముగురు నమస్కా
రనిభృతి నిల్చిన నమ్ముని
కనుదమ్ములు విచ్చి చూచి కాంచి రఘుపతిన్

క. కూర్చుండుఁ డంచు స్వాగత
చర్చన్ మఱి పలుకఁడాయె నమ్ముని రాముం
డర్చితుని మౌని వీడ్కొని
యర్చిష్మత్తేజుఁ డనుజు నరసి మృదూక్తిన్ ౧౭౩

శా. గండూషించెను తేజముల్ పలుకు బంగారమ్ముగా మాట లే
కుండెన్ మానియు నేలవచ్చిరనఁ డిం దుండుం డనం డంచు రా
ముండున్ దమ్ముఁడు వెన్కకుందిరిగి సభ్రూదృష్టి వీక్షింప శ్రీ
నిండారన్ మునిలోకమాళి కనుచుండెన్ వారినే హంసనే

గీ. మఱలఁజని రాఘవులు పుట్టమానిఁ జేరి
స్వామి! నమ్ముఁ గాంతారవాసంబుఁ జేయఁ
బంపె మాతండ్రి పదునాల్గువత్సరములు
చిత్రకూటాద్రి నుండ వాంఛింతు మేము

మ. అనినన్ నవ్వెను మౌని నవ్వినను వా రాశ్చర్యలగ్నాత్ములై
చని శాలాబహిరంతధాత్రి మఱలన్ శాలాంతరం బేగి యుం
దున యోగ్యస్థలిఁ బర్ణశాల నొకఁడున్ నూత్నంబు నిర్మింప మా
మన సెచ్చోటను గట్టుమందు రనినన్ మౌనీంద్రుఁ డల్లంతనన్

ఉ. లేచి గిరీంద్రపార్శ్వవిమలీకృతధారుణి నొక్కచోటునన్
బ్రాచిముఖంబుగా సలిలభవ్యగృహాదులతో విశాలశా
లాచతురశ్రరేఖలు నిలాస్థలి గీసి యొకింతమాటలే
కే చనఁజొచ్చె జానకి మునీంద్రపదంబు నమస్కరింపఁగా

శా. బిడ్డా! లెమ్మని మౌని ధాత్రితనయాప్రీతాస్యనీరేజమున్
గడ్డంబుం గొని యెత్తిచూచి కనులంగన్నట్టి యాచూపు నీ
రడ్డంబై చనఁ బిల్లలేడి బెళుకా నక్షిప్రసారంబుగా
నుడ్డీనార్చిరిరంమదంబుగ నెదో యూఁగాఁడిన ట్లొప్పఁగా

క. ఆ చూపుతోడ జనకజ
ప్రాచీనమహర్షియందుఁ బ్రకటపూర్వాప
ధ్రీచీనంబుగఁ బితృభా
వాచలితంబైన బుద్ధి నవలంబించెన్

వ. అంత లక్ష్మణుండు భిన్నయోగ్యదారుఖండంబులు తెచ్చి చెట్లపట్టను దెచ్చి నారదీసి స్తంభమ్ములు దూలంబులను వాసంబులు యథాపరిమాణం బేర్పఱచి గృహంబు నిర్మించి మిడతనల్లి గోడలకుఁ బెట్టి మంటితో మెట్టి కప్పుగాఁ డేకాకులు నీఁతాకులు నారికేరపత్రంబులు వెట్టి పైనలికి సిద్ధంబుచేసిన రాముండు తమ్మునితో నిట్లనియె ౫౫౦

మ. మఱియుంబో గృహదేవతాయజనకర్మం బాచరింపంగ నే
మఱకన్ గైకొని రమ్ము కృష్ణమృగమాంసం బన్ధి వాల్మీకి భూ
సురునిం బిల్వుము యాజ్ఞికంబునకు వాక్యస్థున్ మహామౌనిఁ బ
త్పరిచర్యాపరిణామసర్వశుభ మభ్యర్థించి తోడ్తో ననన్

సీ. స్నాతుఁడై నియతుఁడై సంగ్రహంబుగ సర్వ
స్రౌతావసానికసమితిమంత్ర
ములఁ జేసి వాల్మీకిముని వచ్చి తాను స
మాప్తాంగ మగు లక్షణాత్తమైన
కృష్ణమృగమ్ము దోలించి నిష్టప్తమ్ము
ఛిన్నశోణితము సంపన్నమైన
యగ్నిలో వేల్పించు నాపైని శ్రీరామ
చంద్రుండు తన కిష్టసకలదైవ
తముల యజియించి సర్వోత్తమము గృహప్ర
వేశముం జేసె నంతట విభుఁడు వైశ్వ
దేవబల్లు లిచ్చి శ్రీమహాదేవవిష్ణు
బలులు ఘటియించి ఋషిదయాపాత్రుఁ డగుచు

ఉ. సంశమనీయవాస్తుపరిసంగతమంగళముల్ ఘటించి సా
రాంశముగా జపప్రయతుఁ డౌచును మాల్యవతీతరంగిణీ
సాంశుజలంబులం దరిగి స్నానముచేసి యథుప్రతానికా
సంశమ ముత్తమంబు బలిసల్పి రఘూత్తముఁ డాత్తధీకుఁడై

క. తనయాశ్రమమ్మునందునఁ
బొనరించెను చైత్యములును బొలుపగు వేదుల్
కనుకని యాయతనంబులు
వనరుహహితకులుఁడు రామభద్రుఁడు వెలుచన్

ఉ తావులు గుమ్మనన్ బువ్వులదండలు వన్యసుమాళి వేల్లు నీ
ల్లావులు తేర వండి పలలంబులు నెల్లప్రదేశతర్పణ
శ్రీవిధిగా బలుల్ నెఱపి చెల్వముగూర్చి సమస్తభూతచే
తోవశహోమముల్ జపము తోరముగా రచియించె శ్రద్ధమై

వ. అంత గృహప్రవేశంబుచేసి

క. మాల్యవతీస్నానంబు న
మూల్యము సౌమిత్రిసేవ భూతనయాసౌ
శీల్యంపుగృహిణితనమును
బాల్యంబగు బ్రహ్మచర్యపరమవ్రతమున్

క. మేల్చిందు నెడద నగ్గిని
వేల్చుటయును వగ్గుతబిసిపిండును వినుచున్
గొల్చుటయును బ్రామినుకులు
క్రోల్చుటయును నీమ మూఁదుకొని నిల్చుటయున్

సీ. వైదేహిఁచని మాల్యవతివద్దఁ దడసిన
సనుజునిఁ జూచిరమ్మంచుఁ బంపు
లక్ష్మణుం డడవి నాలస్యంబు చేసిన
ప్రభువు దండడిఁ దానె బయలుదేరు
తాను లక్ష్మణుఁడు నిద్దఱై యున్న వైదేహి
సౌఖ్యమ్ము‌ను విచారచర్చ సలుపు
నుర్విజతోఁ దానె యొంటరిగా నున్నఁ
బరిహాసశృంగారపరతఁ జొక్కు
ముప్పూరొకచోటనుండిన భూమిపతియు
సుఖముగా నుండెనా? తల్లి సుఖము గలద!
భరతుఁ డరుదెంచెనా? యేమి జరుగు నచట
నని సహస్రశఊహాభవ్యత భజించు

క. తా మచ్చోటనె యుండిరి
తామే సంసారమెల్ల తమరు నయోధ్యా
స్వాములె యగు ఁటదో లీ
లామాత్రముగాఁగ రామలక్ష్మణసీతల్

శా. ఆ చైత్యంబులు నావితర్దికలు తా మా హోమకుండాదులున్
వీచీసంచలసమ్మదాక్షములుగా వీక్షించి వైదేహితో
నా చక్కందనమూడు లక్ష్మణునితో నాయాయిచోట్లన్ మతే
మో చేయన్ వలె మార్పులంచుఁ బలుకున్ బ్రోల్లాసియై రాముఁడున్

ఖండాంతము

గీ. ఎది విని, మనోజ్ఞభావనాహేల పట్ట
రానిదానో ముక్త్యాలధరాధిపునకు
నిద్ది ప్రస్థానఖండ మద్రీంద్రచాప!
ప్రథితవిశ్వనాథకవీంద్ర వాక్కలాప!

చ. కదలఁగరాని కన్మొగుడు కాలమునందున గుండె లోపొరల్
గదలెదుగాని నిల్పుకొనఁగా నిలుపోపఁగఁజాల నేమి యె
ల్లిద మిది నందమూరిశివలింగముగాఁ గనిపింతు పోదువుల్
బదపద వెండికొండకునె వచ్చెద నీ విట నిల్వలేనిచో

ఖ రి ణి.

సమూహావ్యావల్గద్ద్విజసరిదంచజ్జలపృషత్
సమాజోద్యన్మౌళి ప్రకటితకృపాస్పర్శనతనూ!
అమేయాత్మజ్యోతిః ప్రసృతసకలాజాండవిభవా!
ప్రమాకృత్యానీతాక్షరకదళషడ్భాసితమనూ! ౨౧౩

మునిశాప ఖండము

క. శ్రీసచ్చిత్సంసర్గ
వ్యాసర్జనభూతలోకపరిణతిదేహా!
ప్రాసంగ్యవాహా! గౌరీ
హ్రీసామగ్రీవిశిష్టశృంగారోహా!

చ. లూనదృశాంబువుల్ నగరులోనికి రాణులు కొంచుఁ జన్న భూ
జానిని, రాజు మూర్ఛఁగని చాలయు దవ్వుగ నల్లెయ్యుండి తం
డ్రీ నిలుమంచుఁ దాఁ గలవరించుచు నుర్వులు గ్రక్కుచున్ దినాం
తానతసూర్యబింబజరఠాంశుల యెఱ్ఱనివెల్గు తగ్గుచో

చ. స్మృతిఁగని కన్నువిచ్చి యతసీకుసుమాభశరీరుఁడైన రా
ముతనువు నిగ్గలెల్ల నివిపో చనుదెంచెను రాముఁడేడి యం
చతితరమైన కోర్కె చన, నచ్చటివారలు స్వామి! యిద్ది గా
ఢతమము లెల్లఁ గ్రమ్మను గడంగెడి తీరదె ప్రొద్దుక్రుంకెడిన్

గీ. ఇంక నిచ్చోటఁ గొడుక? మీనాంకమూర్తి
రాము నరద మీవలఁకుఁ బురంబుదాఁటి
యెంతదవ్వైనఁ బోవచ్చునే యనంగ
రాజు నే నేగవలదంటి రాము నడవి

ఆ. తండ్రిమాట కడుగుదాఁటఁడు రాముండు
నేను వలదటన్న నేల యేగెఁ
దండ్రిమాట కడుగుదాఁటునే రాముండు
నేను బొమ్మనంటి యేగినాఁడు

శా. అయ్యో! చీఁకటి క్రమ్మెఁబో శబరకన్యానీలగండచ్ఛవిన్
దయ్యంబుల్ విరఁబోసికొన్న జడలై తా రాముఁ డీ చీఁకటుల్
కయ్యల్ కోసిన నల్లవెల్లిఁబడిపోఁగా నేర్చునా? తండ్రి యే
మయ్యెన్ రామునకున్ బృషత్కపథబాహ్యంబైన శత్రుత్వమై ఇ

శా. మోకాల్మ్రందికి జాఱు కేలుగవయుఁ బొంగారు నంసంబులున్
శ్రీకళ్యాణవితర్దివక్షము శ్రవశ్శ్రీకారపర్యంతరే
ఖాకల్పం బన్నఁ గన్నదోయుఁగని వన్యావీథిఁ గండ్లున్న పు
ణ్యాకారం బఖిలంబు చూఱఁగొనరో యాహా! పుళిందోత్తముల్

ఉ. వేలుపువీటియేలికకుఁ బెద్దయు సాయముగాఁగ మెచ్చి తాఁ
దోలినయట్టివే కలవు తొంబదిలక్షలు కోట్లు జాతి గు
ఱ్ఱాలవి నాదు సాఁపడిని రాముఁడు కాల్నడ నేగునే వనీ
లీలయుఁగాఁగఁ దిండికిని లేని యనాథుఁడు పోయినట్లుగన్

మ. అగు బంగారపువీణపై మధురరాగాలాపనన్ మేలుకో
నగు నా తండ్రి గిరీంద్రకందరరవద్వ్యాఘ్రోగ్రగర్జారవా
నుగజాగ్రత్స్థితిఁ గాంచునో మొగుడుఁ గన్నుల్ విప్పి వైదేహి భ
ద్రగతిన్ నున్నదో లేదో చూచుకొని యంతన్ నన్ను నిందించునో?

చ. మణిపిడి నెమ్మికన్నులు నమర్చిన మారకతంపుబిళ్ళ పీ
వనఁగొని పీఁచినన్ నిదురపట్టని నాయన తీవ్రఝుంఝులున్
బెనచిన గుమ్ములౌచుఁ బెనవెట్టెడు కాననవృక్షశాఖికా
జనితసమీరపాతములసందడిఁ జక్కఁగ నిద్రవోవునో?

శా. హార్యక్షంబుల శ్వాపదంబుల దురంతారావభీతిప్రదా
హార్యప్రాంతమహాటవీకలుషశయ్యావీటి వైదేహి, యా
దీర్యత్కంటకబాధ కోర్చికొని నిద్రించున్ మరాళీగరు
న్మర్యాదావధిసాధుశయ్య నిదురింపన్ లేని క్రొమ్మేనితో

చ. దశరథుఁ డన్న పేరుగల దానవుఁ డేమి కృతంబుఁ జేసెనో
విశదపురాజనుస్సులను, వీనికిఁ గోడలులేదు బిడ్డలే
దశనివచోదురంతకుఁ డనాగసుఁ బుత్త్రినిఁ బంపెఁ గానకున్
బ్రశమితకాముఁడౌ కొడుకుఁ బండితసత్తముఁడైన వానికిన్

ఉ. గాధిజుఁడంత దైవ మడుగన్ సుతుఁ బంపఁగ నొప్పుకోను లే
దీ ధర నే నహో బ్రదుక నెట్టులు?, రాముని విప్రయోగపుం
బాధ భరింపఁజాల సుకుమారుఁడు రాముఁడు మూఁడుప్రొద్దులన్
సాధువు వాఁడు నా కనులఁ జాదినఁ గందపుఁబూఁత కాపుటన్ ౧౩

శా. ఈ యంతఃపుర మల్లదానవిదికాదే! యిందు నన్నుంచి రే
లా! యే నేగెదఁ గోసలాత్మజగృహం బచ్చోటికింగొంచుఁ బొం
డా యోషిన్మణి రాముఁ గన్నకడు పాహా! యామె భాగ్యంబు కా
దే! యోగీశ్వరువంటి బిడ్డఁగనె మాహేయాపయఃకల్పునిన్

వ. అనినఁ గాంచుకీయులు రాజుఁ గౌసల్యాగృహంబులు చేర్చిన

గీ. సాధురామలక్ష్మణఫల స్తబకహీన
మవనిజాపుష్పవల్లీసుహాసరహిత
మైన యా గేహ మన్న యుద్యాన మరసి
మనసుచెడి భూమిపతి తోటమాలివోలె

ఉ. పోడిమి దీవనల్ నెఱపి పుత్త్రుఁడు రాముఁడు గేహదేహళిన్
వీడినయంత నల్పముగఁ బెట్టిన యింటి యలంకృతుల్ మఱిన్
దోడనఁ దీసివేసి నెదతోడి విషాదముచేతఁ దల్లి, యా
పాడయినట్టి గేహమును బార్థివుఁడెల్లెడఁ గాంచి కాంచుచున్

శా. ఆక్రోశించెను బాహులెత్తి విభుఁ డాహా! రామ! నాబిడ్డ! క
ట్టా! క్రూరుండగు నైనఁ దండ్రిపయి నిట్లత్యంతవైరంబు భూ
చక్రంబందున నీవుగాక మఱి యే సంతానమో చూపుఁ? గా
మక్రోధోపహతున్ ననున్ వదలి రామా! యెంత శిక్షించెదో?

ఉ. ఆ యెవరో యదృష్టముగలట్టిరు వేఁగుల జాజిపూఁతన
వ్వై యెసలారు రాముని ముఖాంచితకోమలమందహాసచం
ద్రాయితకాంతిఁ జూచెదరు రాముఁడు కాననవీథినుండి సీ
తాయుతమూర్తి సర్వజగదాభరణం బరుదెంచువేళకున్

గీ. నాకు లే దా యదృష్టంబు నాకు లేదు
కైకయనియెడి విషభుజంగమ్ము విసపుఁ
బూఁత నిగనిగల్ కల సన్నమొలకకోఱ
యాకుజా పదునైనట్టి నాకు నేల?

వ. అంత నింటిలోనికిఁ గౌసల్య దివ్వె తెచ్చిన రాజుల్కిపడి

క. ననుఁ బాము కఱచె దివ్వియఁ
గనినంతన విసము మస్తకంబున కెక్కెన్
గొనిపొండు దివ్వె దివ్వియఁ
గొనిపొండీ యంచు రాజు కుంచుకయున్నన్

శా. కౌసల్యాసతి రాజు నానుక భుజంగశ్రేష్ఠదంష్ట్రావిషం
బాసీమాంతము నాకు నెక్కినది రాజా! నీకుఁ గాదన్న, భూ
మిాశం డెవ్వతె వీవునా, సతియు నేనెవ్వర్తనా? కాననే
చ్ఛాసంసారికి గామలుబ్ధకప్రసూజన్మఁ కిరాతింజుమీ!

మ. తొలిజన్మంబున నేను బోయెతను నాతో రాఘువాంతఃపురం
బులకుఁ వచ్చెను పాడుజన్మ, కొడుకుల్ పోవఁ వనీభూమి తా
వలె నిందుంటివి భీటవెట్టుకొని నా భాగ్యంబు నాబిడ్డలం
బలె దుష్టంబయిపోదు సంపదుదితప్రాసాదవాసంబునై

శా. నన్నుంజూచినఁ జూడకున్న ధరణీనాథా! నినుంబట్టుకే
యున్నన్ నింత పగేల నాపంయిని నా యున్నట్టి సర్వంబు నా
మిన్నా గెంటిన దేమిచేయుదును భూమీనాథ! నిన్నందునా?
యన్నఁ నా పసివాంఢ్రునుం దిరిగి రానై యున్నదా! చెప్పుమా!

సీ. బహుధానిరాదృతిభాజనంబై బిట్టు
చీఁకట్లు క్రమ్మె నాజీవితంబు
లోనికి నీకృపాస్థానమై చనుదెంచె
నొక యింద్రనీలరత్నోపలంబు
ఆ మహారాజు బ్రహ్మణ్యుండు జనకుని
కడుపు చల్లఁగను మాఘువతశకల
మునకు జోడించెను ముక్తాసరోలక్ష్మి
ముగ్ధాంశుచిక్కణమూర్తి నొకఁడు
తాను నా దుస్థితికి జాలిపూని యీ సు
మిత్ర తాఁ గన్న మాణిక్యమృష్టశకల
మొకఁడు జోడిచ్చె నా నీలమునకుఁ దుదకు
నొక్కమణి లేక చీఁకట్లు పిక్కటిల్లె

క. ఈ గ్రుడ్డిదీప మొక్కం
డుగ్రంబగు తోడుగాఁగ నుంటిని నా యీ
వ్యగ్రంబగు జీవితశా
ఖాగ్రంబునఁ బండ్లు పండి యంతర్హితమై

ఉ. ఓలము మూలముట్టు చెడి యొక్కరి నన్న పనేమి లేదు ము
క్కాలము తన్నె నమ్మికొని గాఢ యతాత్మను ధ్యానమగ్నతన్
జాలఁగనున్న దైవమును జాలి తలంపఁడు వాని స్వామ్మి నా
మూలమునన్ మఱేమి చెడిపోయెను గర్మకు వాఁపు నమ్మినై

ఉ. మా వధు వామె యన్న యొకమాటకె దీటగు నెల్లలోకముల్
కోవల ముత్తె మా జనకుకూఁతురు రాఘవు లింటివెల్లు వ
న్యావిలయంబు లేలునో సనాతని తల్లి యరుంధతీకృపా
శ్రీవిభవంబు కోడలిని జెందును గావుత మాశిషంబుగా

క. బిడ్డలు వనవాసంపుం
గడ్డు గడచి మఱల తల్లిగడ్డం ద్రొక్కం
బడ్డప్పుడు వారలచే
నొడ్డుంబట్టెదన? యంతయున్నదొ? నాకున్

శా. అయ్యయ్యో! యిదియేమి వ్రాసినది నా యాస్యంబునన్? గుండెలోఁ
గయ్యల్ గోసిన దుఃఖవాహినియు నీ కౌసల్యాజీవంబులన్,
వ్రయ్యంజేయదు సాగరాభిముఖమై వారించ దేమందు నా
యయ్యల్ కాననదుఃఖవార్ధిఁ బ్రళయంబై పోదురో! యేమొకో?

క. నాతండ్రి మఱలవచ్చును
తాతల యీనేల మఱలఁ దానేలు నన్
జేతంబు పుట్టదాయెను
సీతా! సీతా! యిదెంత సేగే, తల్లీ!

వ. అని నిరవధికదుఃఖసాగరతరంగ తాడనాంతర్హితధైర్యయైన కౌస
ల్యతోఁ బాటు దశరథుండు వసనంబు కన్నులఁ బెట్టికొని కుములు
చుండ సుమిత్ర పట్టపురాణిని విడఁదీసి యిట్లనియె

క. ఆహా! యేమిది యశుభ
వ్యాహారము లాడె దిద్ద రాల్మిగలు బళీ
యోహరిసాహరి నొకరొక
రూహాలపై నూహ లల్లి యుఱక తపింపన్

మ. తనకుం బుత్త్రుఁడు ప్రాణమం చెఱిఁగి చింతామగ్నుఁడౌ భర్తఁ గై
కొని వేరీతులఁ దేర్చుకో నగుట లేకుండెన్ సరే! నీవు పొం
గిన దుఃఖంబున గ్రుంగిపోయిన నృపున్ గేలూఁది యెవ్వారు తే
ర్చను బాలింపను చేయగల్గుదురు ధైర్యం బూనవమ్మా సతీ!

ఉ. చివ్వకుఁజాలు బిడ్డ వనిఁ జేరినవాఁ డఁట చేతకానివాఁ
డెవ్వఁడొ పోయినట్లు నెగులేటికి? రాముఁడు బాలుఁడం చహో
నొవ్వకు! బాలుఁడే యని మనోగతినుండును దల్లివాట, వాఁ
డెవ్వఁడు? వాని కేమిభయ? మేగిన త్రోవన వచ్చు స్వామియై

చ. సుతుఁడనుకోకు! సూర్యులకు సూర్యుఁడు బ్రహ్మల బ్రహ్మ యెల్ల దే
వతలకు దైవ మా కొడుకు వానిని నగ్ని స్పృశింపలేఁడు భూ
తతతి కుమారునందు వినతంబయి భక్తి సపర్య సల్పు నా
పతికడ నున్న భూసుత కపాయము రాఁ బనియేమి! చెప్పుమా

మ. తొల్లిధర్మంబున బద్ధుఁడై చనిన పుత్త్రుంగూర్చి దుఃఖింపఁగా
వలెనా? నిన్నునువంటి శీలవతు లా బాలుండు సత్యవ్రతుం
డలఘుం డచ్ఛయశఃపతాక శశిసూర్యంబైన కాలంబు మె
చ్చులమేరై పదిదిక్కులందు నెగిరించున్ గాశకాశప్రభన్

శా. శౌచాంభోనిధి రామచంద్రు నుడికించన్ లేఁడు సూర్యుండు శ్రీ
వీచీగంధవహుండు రాఘవుని సేవించున్ నభస్వంతుఁ డ
ర్చాచర్చిక్యనవాంశుసంతతి సుతున్ జంద్రుండు సేవించు వ
న్యాచక్రాటులు రామువింటికొపిరెన్ గాంచంగ లేరింతయున్

చ. మృధమున దానవేంద్రునిఁ దిమిధ్వజపుత్త్రునిఁ జంపినందుకున్
విధి దయచేసినట్టివి నవీనమహాస్త్రములున్ సుబాహుని
ర్మథనకృతంబు గాధిజుని మన్ననఁ జేకుఱనైన యస్త్రముల్
బృథులభుజాప్రతాపు రఘువీరుని నిత్యముఁ గొల్చుచుండెడిన్

క. ఆతని కీ యిల్లెల్లో
స్ఫీతవనంబులును నల్లె బిడ్డ కరగతం
బై తనరు విల్లుఁగాంచిన
భీతిం జరియించు భూతవితతులు తల్లీ!

శా. నీకుం నాకును లేదుగాని పసివానింగాంచు భాగ్యంబు వాఁ
డా! కాంతారపథోచ్చలద్దితిజరాడ్వ్యాపాదనోదారబా
హాకోట్యాకృతి నిస్తరించి వనవాసానేహమేతెంచు నిం
దాఁకం వాడని పూవువోలె క్షితికన్యాభ్రాతృసంయుక్తుఁడై

ఉ. జిష్ణుని మానికల్పు కుశచీరధరుం బదరీవనిం మహా
విష్ణువు తాపసాకృతిని వెల్గెడునట్టుల వెల్గువాని ని
స్తృష్ణునిఁ గన్నెత్తి కనరే ఋషిపుంగవులెల్ల నందు భ్రా
జిష్ణునిఁ గాంచుచుం దపముసిద్ధినిఁ గాంచిన మూర్తి నెంచుచుం

శా రాజై రాముఁడుపోవ లక్ష్మణుఁడు మార్గంబెల్లఁ గోదండవ
ల్లీజాగర్యుఁడు తీర్చు ధర్మమయవల్లీమూర్తి భూజాత సీ
రేజాతాత్ముఁడు భర్తతో సుఖముగా శృంగారలీలావచః
కూజాసంశ్రవణాత్తకుట్టమిత యాకుంబిందెగాఁ బోయెదుం

శా. ఆ రాముండును నిల్లెవచ్చుచు నయోధ్యాపౌరస్నైతాంజనం
బై రోమాంచము పుట్ట నీయఘుగులం దల్లంత నోత్తుంగా బయః
పారావారము పోటుకొగ్గినటులం బట్టాభిషిక్తుం డగుం
శూరుండౌ సుతు ముంగురుల్ తడిపె దాశూద్గారిబాష్పంబులం

వ. అనుచున్న సుమిత్ర మాటలకుఁ గన్నకడుపు కావున మదిమఱుఁగు
వడ్డ శ్రీరామచంద్రకళ్యాణానేకగుణంబులును వాని స్వామిత్వం
బును దెరతీసినట్లై కౌసల్య యోరిమింగాంచె

క. జనపతి యది మొదలాఱగు
దినములు నిదురింప లేదు తిన లేదును బ
ల్కను లేదు శయ్యపై న
ట్లనె పండుకొని తెలికన్నులం గనుచుండుం

క. కౌసల్య పలుకరించిన
భాసురముగఁ గనుల నామె వంకకుఁ ద్రిప్పుం
గౌసల్య దుఃఖపడినను
ద్రాసంబవు గనుల సర్వదైన్యము నింపుం ౪౯

క. ఏ వ్యక్తియైన లోనికి
రా వ్యక్తచ్ఛవులు కనుల రా వీక్షించున్
దా వ్యక్తి యద్ది కాదని
లో వ్యసనం బందినట్లు లోఁగొను జూపున్

క. బలవంతంబుగఁ దాఁ గో
సలకన్యక నోరు దెఱచి శర్కరిలపయ
స్సులఁ బోయఁగ మ్రింగక కో
సలసుత దుఃఖపడ మ్రింగు సాధ్వముగన్

గీ. అంత వినఁబడె నంతఃపురాంతవీధి
గలకలము తోడుపాటుగాఁ గదలిపోవు
వేళ రామ్మునిఁ గొంచేగి వీఁడు వచ్చెఁ
జూడు రాముఁడు లేకుండ సూతుఁడనుచు

ఉ. ప్రాణములెల్ల గుప్పిటను బట్టుక, వచ్చు సుమంత్రుఁ డన్ ప్రతీ
క్షాణశితాక్షికిన్ సుతవిచారకుఁ బట్టపుదేవి కేమిగాఁ
దాను వచించునో యనుచు ధారణినాథుని భార్య లన్న దుః
ఖానతవాక్యవైఖరియు నంతిపురంబునఁ జెల్లరేఁగఁగా

చ. అనుపదమున్ మహాశనివిహారహరాన్మృతిఁ గోరికొంచు లో
నెనిమిదికక్ష్యలన్ గడచి యెచ్చట ఱేఁడు కలండొ యచ్చటం
జని గదిముంగటన్ నిలువ క్ష్మాపతి కన్నులు విచ్చి చూచి యొ
క్కనినె సుమంత్రుఁ, ద్రిప్పికొని కన్నులు, కన్నుల నీరుగార్పగా

ఉ. వంచిన కన్నులన్ గొలికిపట్టులఁ దెట్టెలు కట్ట నీ ర్వమీ
పించి ధరాపతిన్ మనసు ప్రేఁగున మాటయురాక తన్నెఱిం
గించుక దోయిలించి యొక క్రేవ నిలంబడు మంత్రినామమున్
వించు స్మృతింజెడెన్ నృపతి బిట్టుగ రాణులయేడ్పు లొత్తుగా

క. పతితల తొడపై నిడికొని
సతి కోసలరాజతనయ "చనుదెంచెను దు
ష్కృతి కార్యకరణ మొనరిచి
హితముగ మఱి పల్కరింపవేలా మంత్రిన్ ౫౫

క. నీ పున్నెమాయె మఱి యే
దో పల్కుము దుఃఖ మెట్లు లుడుగును గైకే
యీ పర్యంతము నీ భయ
మా పడతుక లేద యిందు నవనీనాథా''

క. అని తానుగూడ మూర్ఛం
గనెం బట్టపురాణి దారఘట లాగు బెబ్బ
పెను వగపు సూర రోద
స్వనమున నంతిపురియెల్లఁ జనె నమవసయై

ఉ. మోహమునందుండి తేరిన నృపుండును మంత్రిని రామచంద్రవా
హాహనమైన కన్నుల నతంబుగఁజూచిన మంత్రి పుత్రగా
ఢాహుని శోకవహ్నికృతహింగులదేహునిఁ దల్పచాలితో
ద్వాహుని డగ్గఱెన్ బ్రియసుతప్రవియోగమహోపనాహునిన్

ఉ. మానవనాథుఁ డిట్లనె నమాత్యుని నానన దైన్యరేఖికా
స్థానవిషాదయోగపలితాయితభృత్యుని రామభావసా
నూనసుతీవ్ర తేజితమనోధృతచైత్యుని మార్గధూళి సం
తానసమావృతాపఘనదానమహాఖిలలోకజాత్యునిన్

క. ఉల్కాపాతము పోలిక
నూల్కొను కోపమున లక్ష్మణుం డే మనియెన్
చుల్కన నాయెడద రివరి
వల్కన శిక్షింప నెపుడు వచ్చెద ననియెన్

చ. అనిన సుమంత్రుఁ డోయి ప్రభువా! పరమర్షిసమానశాంతభా
వనులగు నీ కుమారకులు పల్కెద రెట్టుల నట్టు లట్లు నీ
యనుమతి నేగుచున్ రఘుకులాంబుధిచంద్రుఁడు రామచంద్రుఁ డే
మనినను నీదు సత్యవచనాభిరతిన్ మఱి మెచ్చుచే యనెన్

క పృథుమతి సౌమిత్రి నిలిం
పధీకుఁ డతఁ డన్నగారి మాటయె యెపుడున్
వ్యథలేక యన్న చను వీ
వధచింతాసరతచిత్తపథుఁ డెల్లపుడున్

సీ. హా! రామ! హా లక్ష్మణా! హా స్నుషా! యంచు
నాఱుదినమ్ముల కవనినాథుఁ
డేడ్చుచుండినఁ జూచి యెల్ల యంతఃపుర
మఖిలదుఃఖమున సౌఖ్యమ్ము కొంతఁ
గనియె భూపతి మంత్రిఁగాంచి రాముం డేమి
యనియె రథం బెట్టు లవతరించె
జనకజ రథము డిగ్గినవేళ నూత్నభ
యాకంపితాంగిని నాదుకొనెనొ

తాను రాముఁడు, నాదు సంతాన మడవిఁ
బట్టినది దిక్కుమాలి యే చెట్టునీడఁ
బట్టినది యేమి తిన్నది బడలి యెంత
తిట్టిపోసినదో నన్నుఁ దెలుపుమయ్య

శా. తా నిచ్చోటికి నాదుకొన్నది సుమిత్రాదేవి కౌసల్యనున్
బ్రాణోన్మాథనవేళ నన్నటు సుమిత్రాపుత్ర్యసంతాన సు
శ్లేనా రాముని సీత నాదుకొనునా? యీ పెళ్లిపెద్దల్ పు
త్రాణవ్యగ్రులు కాక యీవటి కయోధ్యారాజు లేమాద్భుపో?

శా. తోడ్తో నిద్రయుఁ దిండిలేక కులబంధూ! నిన్ను దర్శింపగా
నేత్రుల్ లోనన లోన రాఘవకులశ్రీగాథ నాలిఁ ప నే
వద్తుల్ గన్నుల వెల్లిగా వగపె నింపంగాని నిన్నెగ్గలే
కేత్రుల్ జానకిపోవ రాదనుచుఁ గానీ మాటలేకుంటినే

చ. అనిన సుమంత్రుఁ డిట్లనె ధరాధిప! రాముఁడు లక్ష్మణుంపునున్
జనకజ నీపదంబులకు సల్పిన చెప్పినవౌ నమస్కృతుల్
కనుకని వేలు, తల్లులకుగాఁ బొనరించిన వాక్కులక్షు చె
ప్పినయవి చెప్పుకుంటి నొకవేయి నమస్కృతు లిచ్చె నీకహా!

శా. ఆ విద్యానిధి సూక్తిమంజులధురావ్యాహారబాహాటలీ
లావైదగ్ధ్యము నే నశేఽ తలలు వేయైయున్న శేషాహియున్
భావం బింతయు బీరువోకనుకరింపన్ లేఁడు, నాస్వామి నా
దైవం బా రఘురాముఁ డన్నయవి చింతాకంత వాక్రుచ్చెనన్ ౬౭

శా. నీకై యిట్లనె నేమి పూర్వసుకృతానీకంబొ సత్కీర్తిమా
లాకంఠాభరణుండవైన నిను నే నర్థించితిన్ దండ్రిగా
నా కీ జన్మమునందుఁ ద్వద్విమలపన్నాళికయుగ్మంబునం
జేకోవే ప్రణతుల్ సహస్రములు రాజీవాప్తనంశాగ్రణీ!

చ. కొడుకు వనంబు చన్న యొకకొంతొక శోకముచేత, జిన్నత
మ్ముఁడు చనుదెంచుదాఁక వగపుంబడి రాజ్యము చూడకుండ మీ
రుడుగకుఁ డాత్తధర్మలు మహోనిధు లార్జితసత్యవిత్తముల్
విడువుఁడు పుత్రదుఃఖము వివేకపథుల్ చన రా పథంబునన్

శా. తల్లింగూర్చి యుపన్యసించె నిటులన్ ధాత్రీశుఁడున్ దుఃఖపున్
వెల్లిన్ మున్గిన నీవు నట్లె యయినన్ బృథ్వీమహాకార్య మా
పల్లొలంబగు నీకు రెండవును సేవ్యంబుల్ ధరానాథునిం
బెల్లోర్వ న్వాలె నిత్య మగ్నిని హవిఃక్రీతుం బొనర్పన్ వలెన్

ఉ. నీ కొడు కిట్లె వచ్చు మఱి నీచరణాంబుజసత్ప్రణామరే
ఖాకమనీయుఁడౌ వగచి కందకు నీవును దండ్రి యచ్చటన్
శోకమునంద నా కడవిచోటులలోన శుభంబుగాదు మీ
ప్రాకటమైన యచ్చటి తపస్సుఖభావన నాకు శ్రేయమా

ఆ. అనుచు నిట్లు చెప్ప మనియె సుమిత్రతో
తల్లి! నీవు నాదు ధైర్యమెల్ల
నీవు లేకయున్న నే వనంబేగెడు
వాఁడఁగాను తల్లి వదలిపెట్టి

చ మఱియును నీకుఁ జెప్పమనె మానవనాయక! దుఃఖ మందకే
భరతుఁడు చిన్నవాఁడవని పాల్యము పెద్దయు బర్వ నీవు మం
తురులును వానిఁ జక్కనగుఁ ద్రోవను బూన్పను,గావలెన్ వృథా
విరహము పేనగుండె యనిపించుకొనన్ మనుజుం డధీరుఁడై

చ. మఱి మువ్వురైన తల్లులు సమానమె యాదుర యెంతచూచినన్
భరతున, కెవ్వఁడో నృపుఁడు వాఁడఖిలంబునఁ ద్రాసుముల్లు దు
ర్భరమగు శోకభావమునఁ బట్టి మరెవ్వరు కైక నేమి యం
దురో యనరాద యామె ననుఁ దోలద కానన మేనె పోయితిన్

వ. మఱి సౌమిత్రి యిట్లన్నాఁడయ్యా మహారాజ! ౨౫

గీ. తండ్రి లేఁడును నాకును దల్లి లేదు
తమ్ములును లే రయోధ్య లే దమ్మలికకు
నాకు సర్వమ్ము రామచంద్రప్రభుండె
నాకు దైవమ్ము రామచంద్రప్రభుండె

గీ. సివముగొని తల్లి రాజ్యమ్ము చేసి పెట్ట
నెంచదును నాకు వలదు రాజ్యేందిరయును
రామచంద్రపదధ్యానరమ్యమైన
చిత్తమున నన్ను వేఱ స్పృశింపఁబోదు

శా. నాప్రాణంబులలోని ప్రాణమగు నన్నన్ దండ్రి యీ రీతిగా
నే ప్రారబ్ధమొ తండ్రికిన్ మఱలఁ దానీ సామి యూహోవసా
నప్రేమాస్పదుఁ డిల్లె పంపెఁజుమి కాంతారమ్ము నా కోపమున్
దీప్రంబై దహియించుచున్నయది నన్నే నన్నె తా నెంతయేన్

ఆ. ప్రాయ్యిదాఁటి వెలికిఁ బోయెశుమంటపై
నీళ్లు చల్లినట్లు నీలమేఘ
సుందరుండు నన్ను సూత్రవేష్టనకళా
సూరి యెడద కండెచుట్టు నాది

ఉ. ఊఁడొనరించెఁ దప్పులను రెండిటిఁ దొల్తటి దాచరింపఁడే
న్నేఁడిది చేసియుండఁడు పునీతమతిన్ యయుమేధవేళ స
ప్రమాడభియోగ్యపుత్రజరరెంబగుఁ బాయస మొక్క-ముద్దగా
మూఁడవభార్యకే యొసఁగిపోయియ యుండిన నింతయానొకో

మ. తొలుతన్ నా మనసెంత యుమ్మలికతోఁ దూఁగాడనో యంతపిం
గల నా కేల నటంచుఁ జల్లపడుఁగాకన్ (బాకు)ధాజ్వాల యి
ట్టలమైయుండిన నేమి యయ్యోదిదొ క్ష్వేడాక్రూర మానేఁత యీ
తల నేలా వచియింప గోరన యయోధ్యాశోభనం బింతయున్

ఆ. ఏల కోరవలయు నా లోకలోకమో
హాతిరేక కారణాతి వేల
చలదిరమ్మదాభ శాలీనమూర్తినిఁ
జెలఁగి యన్న నిట్లు చేసినపుడు

క. అని ఝంఝ కొండగుహాలో
నన జొచ్చి వృథాప్రభమిన్ స్వనంబును మఱి చ
చ్చినరీతి నూరకయ యుం
డెను సౌమిత్రి పతయాళుడింబమువోలెన్

ఉ. దోయిడికంట రాఘవవధూమణిమాలిక భర్తవంక గాం
గేయశలాక క్రొంజిగులు క్రేవలఁ గ్రమ్మఁగఁ జూచు లోచన
వ్యాయతి నిట్టగా మఱఁదివంకను గాంచె నుతేమి చెప్పలే
దాయమ తల్లి నే నడుగనైనను లే దపు డెట్టు లుంటినో?

గీ. ఒకడు మాత్రము జ్ఞాపకమున్న దతఁడు
లందుఁ గ్రొత్తగ జలపుట్టినట్టి చెలమ
యయిన రాముని లక్ష్మణుఁ డాని నిలచి
యతఁడు పడకుండఁ బట్టుకొన్నట్లు కలదు

వ. అనిన రాజు హాహాకారమ్ములు సేయఁ గౌసల్య వానకాలంబు మలు
సంజవోనికన్నుల నశ్రు చూడ, రాజు హా రామ! హా లక్ష్మణ! హా!
జానకి! యని మంత్రింగాంచి

శా. ఇంకం జెప్పుము యింకఁ జెప్పుము ధరాభృల్లోకపాలోన్నత
త్వంకాలంబగు నాచరిత్రము వ్యలీకంబైన రామాటవీ
న్యంకుప్రస్థితవర్తమానములు మూర్ధాన్తిత్తోష్ణాంశుమీ
నాంకుండై తెలియెల్లి లేని ప్రభునై యీ పోవు వాపోవుటల్

ఆ. మంత్రి చెప్పె నంత మఱి పాఱ్ఱెచ్చెను
గుహుఁడు వారు పులచుకొనిరి జడలు
వేల్పుటేఱు దాఁటి వెడలినారు ప్రఘూగ
ముఖము పెట్టి జాలి మొగము పెట్టి

శా. నాకన్నుల్ జలసంభృతంబులుగఁ గన్నా నా జలాపూర్ణ నే
త్రాకారంబులు మిన్ను చేసొనని దీర్ఘాకారముల్ గాఁగ బా
హాకోదండుఁడు లక్ష్మణుండు చనె ముం దాపైని భూజాత భూ
మీకన్యామణి వెన్క రాముఁడును సోమింపన్ వనీమార్గముల్ గన్

మ. అనినన్ రాజు చిరంతనుండగు సఖుండౌ నీవు నిన్నాళ్ళు నా
వనటన్ గొంచెము మంచిమాట వినిపింపంజేసి తేమంటి ల
క్ష్మణుఁడున్ రాముఁడు ముందువెన్క దెసలం గాయంగ మాతల్లి మ
ధ్యను దా నేగినఁ దండ్రు లిద్దరును గోదండోగ్రనారాయణుల్

క. ఆ యిద్దఱ నడుమను జను
తామ్రయోషాప్రియకుమారి స్మరహరనేత్ర
శ్రీయుగ్మమధ్యగత శు
షామ్రయతద్భ్రుగ్రేఖ ముంద యరిగి దహించున్

మ. అనినన్ బ్రెగ్గడ రామభద్రదశరథలత్వ్యంబౌను ముల్లోక మా
తని ప్రాణాంతరదీపవర్తియగు సీతాదేవి యెందున్న నే
మని, గంగాఘరతీరగాము లగు వారల్ ప్లేగఁగాఁ జూచి చూ
పునకుం దాటిన శూన్య మ్మొగని యో భూపాల! నే నేమనన్

చ. పరమశివుండు రాముఁ డనువాచము పెట్టిన యొట్టుఁజేసి నే
నరథుఁడనౌచు నగ్నిఁజొఁఆఁజాలక వేలుపుటేటఁ బ్రాణముల్
తొరఁగను లేక నీ రధము తోలుకవచ్చెదనంచు నెంచినన్
దురగము లొక్కముందడుగు తూఁగవు నా కళ బద్దలైననున్

వ. ఒకవేళ రాముండేమైనఁ గబురంపునేమో యిందు రెన్నాళ్ళుండు
మని గుహుండు చెప్పిన నట్లే యుంటి యా రెన్నాళ్లలో రాముండు
భరద్వాజాశ్రమంబుఁ జేరుటయు నచటినుండి బయలుదేరి చిత్ర
కూటాభిముఖంబుగాఁ బోవుటయు యమున దాఁటుటయు గుహుని
వేఁగులవలనఁ దెలిసికొని

సీ. ఓ మహారాజ! నీయూళ్ళలో, నీళ్ళలో
జెఱువులందున నొక్కచేప లేదు
భూలోకమఘవ! నీ నేలలేఁబూలలోఁ
దోఁటలందున నొక్క తేటిలేదు
పృథ్వీశ! నీరాజ్యవీథిలో వీధిలోఁ
బురములందున నొక్క పురుగు లేదు
ప్రభు! మీరు చను నసివాళ్ళలో బీళ్ళలోఁ
బసిమి మేసెడు నొక్క పశువు లేదు

చిన్నికోడలితోడ రామన్నవదలి
వచ్చుచున్నట్టి నాదు దౌర్భాగ్యముఖము
పరిహరించిరో! నాదు సేవకతపోంశమ
బృథ్వీపతి! యెంతగాఁ బ్రతారించినావు?

శా. స్వామీ! నీవగు కోసలంబులును నీ సాకేతముల్ వేణ్యధో
భూమిన్ రంధ్రము గల్గి వచ్చిన జలంబుల్ సర్వముం బీల్చుకో
నై యుండేగని పెద్దవాగువలెఁ దానల్లంతటన్ వచ్చు న
ట్లే మాయంబయి పోయినట్లు కనరాదే చారిగాఁ జూచినన్

సీ. హవ్యకవ్యాదిపయఃప్రాణవీధి మా
హేయి తా నీచుకపోయినట్లు
వాలినగిరి కొప్పువడి గుహాముఖముల
సుడివడి మునులింక్లు జుణిగినట్లు
వటదలు నిదురలోవచ్చి తీసినఁ జూడఁ
బ్రొద్దుట సని బీడుపోయినట్లు
నిలువునఁగాచి పండిన తియ్యమామిడి
భుగ్నవాత్యలఁ బడిపోయినట్లు
లోయి రాజ! నీయూళ్ళెల్ల నుస్సురనుచు
దాగుకొనుచును మస్తకదఘ్నపంక
లీనమగుచును జెదరి తూలినఫలంబు
నగుచుఁ జన నీదుకొంచు నే నరుగుదేర

ఉ. బిట్టగు కోపశోకముల వీధిమొగమ్మును జూపకుండ నే
పట్టుల నిండ్లలో నోదుగఁ బౌరులు నిర్జనవీథులందు నా
కట్టిన బండిరాఁ దలుపుకంతలఁ బిల్లలుచూడఁ బాపపుం
గట్టెలబండి దానిఁ గనఁగా వల దంచును దల్లు లాడఁగన్

సీ. ఉదయకాలంబుల నుర్వీసురగృహాప్ర
ఘాణంబులన్ బలుల్ కానరాని
మధ్యాహ్నవేళల మహితాశుశుక్షణి
జ్వాలాశిఖాధూమ్య జాడలేని

సాయంసమయభైక్షచరణనివృత్తపా
రాశరిశ్రేణి మార్గానఁబోని
ప్రొద్దుపోఁ్ఝునవేళ ముఖరవిపంచీమి
లత్కామినీగీతిలవణి లేని

వినమితోపస్సులను వటువీరకంఠ
ప్రీవరస్వానపర్యాయవిధము లేని
యూళ్ళ పెడపెడ్డఁబడి క్రుద్ధయుగ్యములను
నా యదపు సుంత పట్టమి నడుపుకొంచు

సీ. వడిసెలతో నొక్కవని తె మంచెల లేదు
సర్వపక్షులయథేచ్ఛమ్ము పొలము
పాలుతీసెడు నట్టివారు లే రుక్కండొధ్ను
లైన నైచకులకు నమితబాధ
తొంగిచూచిన యెట్టి తోయజాక్షీముఖం బ
తైలసంస్కృతశిరోజాలిముంపు
చెట్లు చెట్టున మాడి చెడిన పండ్లనఁగ శా
ఖాస్థితమూకపూకలికులంబు
ఒక మహాఘోరుఁ డైంద్రజాలికుఁ డెవండొ
రవిలి మంత్రించి చన్న పురాళివోలె
నైన నీ యూళ్ళలంబడి యరుగుదెంచి
నాఁడ నీగుజ్జములు భిన్నభ్రములుగ

సీ. నిర్జనసాకేతనిభృతవీథుల నేఁడొ
యొకఁడు పుల్కసునకట్లుదరి తొలఁగ
శవము త్రోవను గొంచుఁ జనగాఁ బరిహరించి
నట్లు తల్పులు మూయ నందు నందు
మఱియు నీయూరి కమర్యాద యని బండి
దిగి కళ్లెములు చేతఁ దివిచికొంచు
ముట్టెలఁజను నుర్వీతట్టెల కుదుపలు
మేననెండిన నెండి మెత్తుకొనఁగ ౧౦౧

యుగయుగమ్ములు నాపాడు నోడలి నెత్తు
రుల జీరించిన సేవానిరూఢభావ
మదుముకొనలేక నినుఁజూడ నరుగుదెంచి
నాఁడ రఘువులబానిన నడక చెడక

వ. అనిన రాజు నాలంబంబు చేసిన యింటిమాలంబు గోలె విఱుచుక పడి సుమిత్రాకౌసల్యాబాహుచతుష్కాలంబంబు హొంది మఱల సేద దేరి యిట్లనియె

క. ఏ యేలిక యే ప్రెగ్గడఁ
జేయింపనిదాని నేను జేయించితి నీ
చే యంతృభావదోషం
బాయెను నీయందు సేవనాఘఫలంబై

గీ. సేవకుఁ డఘంబు రాజాజ్ఞఁ జేసెనేని
నా యఘఫలంబు సేవకు నంటఁబోదు
పారలౌకికశిక్ష నీవలన లేద
యైహికంబగు దుఃఖంబు నంట దెట్లు

ఉ. నీ పరు దెంతువంచు మఱి నీవలనన్ విని రామమూర్తి యా
త్రావచనంబు లోపయిని బ్రాణములం ద్యజియింతునంచు నీ
త్రోవన చూచుచుంటి నిక దోసమునెట్టకు నాదుపైని నీ
సేవకు నీఫలంబు దయచేసితి నంచును బ్రియ్యవెట్టకే

ఉ. నా సుఖమందుఁ బాలుగొనినావును దుఃఖపుభోగ మెట్లు పోఁ
ద్రోసెదు? రాముఁ గాననపుఁద్రోవఁబడన్ దిగఁబెట్ట నీకుఁగా
వ్రాసిన దేరి కే పగిది వ్రాసెనొ యేమని చెప్ప! సద్గతిం
బాసినఁ జెప్పరాని వరపాలన యెవ్వరికీయూహ చెప్పుమా!

ఉ. బద్ధులు రాఘవాన్వయనృపాలురు కోసలసర్వభూప్రజా
బుద్ధి కటంద్రదు నే నడిగి పుచ్చితినే రఘురాముఁ గానకున్
విద్ధమతిన్ ననుం దోలఁగఁబెట్టి రఘూత్తముఁ దెచ్చికొందు స
న్నద్ధుఁడ నేను మృత్యువదనంబును జేరఁగ శిక్ష నాకదే ౧౦౭

శా. నన్నుం గైకొనిపొమ్ము రాముకడకుఁ నాతండ్రి నాకందునా?
యిన్నాళ్ళన్ని వనీప్రయాణములు పోయెం జిత్రకూటంబునం
దున్నాఁడా! వని నెట్టికోనదరిలో నున్నారో కన్గోకయే
యన్నా! వచ్చితి, వానిఁ గాంచుటయు నౌనా! నాకుఁ బ్రాణాలతో

క. మీ రందఱు నే నేమో
శ్రీరాముని విప్రయోగచింతామతి నం
చారోపింతురు రాముఁడు
దూరగుఁడా నాకు నెడదతో వసియించుఁ

ఆ. వాఁడు నాకుఁ గొడుకుకాఁడు తండ్రినిగాను
నేను వాని కింక నేల చింత
మీరు వాని ప్రజలు మీరాజు రాముఁడు
మీకు మీకు నేమి మేర కలదొ?

సీ. హారామ! హాలక్ష్మణా! హాసుమిత్రా! యంచు
నాభిస్థమగు శ్వాసనంబు వదలి
దశరథుం డిట్లనె దానవి కైకయీ
వరగాథమును బాష్పవర్ధితంబు
నిశ్వాసపవమాననిత్యవర్ధితతరం
గమ్మును మంథరాగ్రాహ మవని
తనయావియోగలంఘనవేలమును నైన
రామశోకకృపీటరాశి నన్ను
ముంచివేయుట లేదు నా మొగముఁజూడు
మనుచు నున్మాదచిత్రదుఃఖాంబురాశి
మునుఁగుచుండిన భూపతి మొగము గాంచి
మంత్రి చింతాంబురాశినిమగ్నుఁ డయ్యె

వ. అంతఁ గౌసల్య యిట్లనియెఁ దాత! సుమంత్ర! శ్రీ వశిష్ఠులతో
పాటు నీవును నంతఃపురప్రవేశయోగ్యసాధుచరణుండవు, నిన్నుఁ
వచ్చినను దప్పు లేదు, నన్ను రాముఁ డున్న యెడకుఁ దీసికొనిపొమ్ము

శా. నా తండ్రిం గవుఁగింటఁ జేర్చికొని యెన్నాళ్లైనదోయీ! మఱిన్
నా తల్లిం జనకాత్మజాతఁ గని యెన్నాళ్లైనదోయీ! మఱిన్
నా తాతంగని లక్ష్మణుర్ మఱియు నెన్నాళ్లైనదోయీ! బళీ
చేతం బియ్యది నాది రాతిదివలెన్ శీర్ణంబుకా దింతయున్

చ. కలఁగిన రాజు భర్తయనుగాఁడును భార్యనుగాను నేను బి
డ్డలకడ కేగి యుండెద నిటాలజటాలులవద్దఁ గొండలో
యలకును బోరుగాక వనియందునఁ బుత్త్రుల నెంతమంది త
ల్లులు కనలేదు నే నొకతె లోకువయైతిని గాక సృష్టిలో

శా. ఏ నిం దుండను గొంచుఁబొమ్ము వనికిన్ హేలాసరోజాతమా
లానేత్రాంసులఁ గన్నబిడ్డల వనైలావల్లరీజాలశా
లానిద్రాగతులం ద్యజించి మణిమాలాసౌధతూలాచ్ఛశ
య్యానిద్రం గనలేను బ్రయ్యుపడలే నా రీతి నిద్రించుచున్

వ. అనిన సుమంత్రుం డిట్లనియె

క. నీ కేలమ్మా శోకము
నీకొడుకును గోడలును వనీదేశమునం
దే కాఁటియ పడియెద రని?
మాకన మామాట వేఱు మహారాజ్ఞిమహిషీ!

గీ. వయసువచ్చిన కొడుకు లెవ్వారు తల్లి
నంటుకొనియుందు రది దుఃఖ మనుట లేదు
అతఁడు ఱేఁడైననేమి వేఁడైననేమి
తల్లితనమున నది కొంతయును గాదు

మ. ఇఁక సీతావిషయంబునం దనినఁ దల్లీ! రాముతో నున్న సీ
తకు లీలాకరకర్షణత్రుటితరుద్రప్రౌఢకోదండల
స్తకపన్యాకృతియైన సీతకుఁ బత్రిద్రాఘిష్ఠదోస్సీరరే
ఖకు నీ సీతకు నేమి భీతి? గతదుఃఖా! పిచ్చి నీ కేటికిన్

ఉ. ఆ రఘురామచంద్రుఁడు మహాటవి కేగిన భూమిజాత నె
వ్వారిటఁ బట్టికొగలరు భర్తకు దగ్గరనున్న సీతకున్
నీ రమణీయసౌధములు నీదగురాజ్యము నీవు నెల్లరుం
జేరువ నున్న యట్లె యొకసేగియు సీతకు లేదు కానలో   ౧౨౦

క. యోషిన్మణి కార్తస్వర
భూషణములు లెక్కసేయఁబోదు ప్రసవమం
జూషాకృతి పూవులతో
వేషము తీర్చికొనుఁగాక ప్రియ మా యమకున్

చ. అరదముపోవునట్టి సమయంబున నేనును లక్ష్మణుండు ని
ర్భరమగు దుఃఖమానముల బాధను బొందుచుఁ బోవ నామె యా
తరువును జూచి యీ సుమవితానముఁ గాంచి మ తే మృగంబునో
యరసి యదేమియం చడుగు నాత్మవిభున్ మఱదిన్ స్పృహోజ్ఝనై

చ. సుమములు వాడిపోవుటలు చూచితి జేపునకున్ శిరీషప
త్రములును వాలుసంజలకు వ్రాలుటఁ జూచితి నెల్లయైన జీ
వములు దివంబునన్ నడిమిభాగమునం దపియింపఁ జూచితిన్
నిముసముఁ జూడలేదు ధరణీసుత యించుక కందిపోవుటల్

సీ. అడవిలో నడచినయప్పుడైనను దల్లి
చిఱికాళ్ళఁ బారాణి చెఱుగలేదు
కోసయెండలు తలన్ గుప్పుచున్నను నైనఁ
గోడలివదనంబు వాడ లేదు
బడలికయెంత చొప్పడినఁ జెమ్మటపోసి
చిఱుతకుంకుమబొట్టు చెఱుగలేదు
వడలారి రివ్వునఁ బారదోలినను జా
యల గందపుంబూఁత యార లేదు
తల్లి డయ్యుదు చిఱునవ్వువెల్లి మొగము
నందుఁ దొలఁగదు తల్లి కేమమ్మ తల్లి!
జానకీభీతి నీకవసరము లేదు
కడుపుగూర్చిన బెద రపితకంటె లేదు

గీ. అన్నకన్నను సౌమిత్రి యధికమైన
శ్రద్ధ వదినెపై నీఁగను వ్రాలనీక
కరశరాసనవల్గువల్గనసమావృ
తాఖిలదిశంబుగా రక్ష నాచరించు

వ. అనినఁ గౌసల్య యేడ్పుడిగి నిజమా? నన్నోదార్చుటకుఁ జెప్పు చుంటివా? యన సుమంత్రుం డిట్లనియె

క. పోడిమి చెడి పరలోకము
జాడలయందునఁ దెగించి చన్నానా! యీ
నాఁడున సీతావిషయం
బాడక యాడక యబద్ధ మాడఁగవలెనా?

గీ. అనినఁ గౌసల్య యోదారియును గళంబు
సన్నగా' నోయి రామయ్య! జానకమ్మ!
బిడ్డ! లక్ష్మణ! యని చిన్నిపిల్పు లొప్ప
దైన్యభావంబునం దింత తఱుఁగఁబోదు

వ. అంత నీలలోహితలోహితజటాపాటలంబులు సంధ్యారాగంబు లొత్తి గిల్లి నీలకంధరకంధరాశ్యామలంబులు సాంధ్యతమస్సు లావరించి ధృతసితచీరకాంతులందు మాత్రము చాలక యష్టాపదవర్ణ దేహ లైన యంతఃపురస్త్రీల ముఖమండలంబులను గనిపింపనీక గొంతు గురగురలు మాని సౌధవలభికులాయకుహరప్రవిష్టపారావత దేహంబులందుఁగూడ నలుపెక్కించి యుద్యానసరోవారిఁ బొరాడు రాజహంసశిశుపక్షంబుల యందు ముదురు లేఁతరంగుల భేదంబుఁ జూపి విషాదపరిమాయమానపంజరశుకీముఖపిధానంబుఁ జేసి దుఃఖ రేఖానిరస్తపాదమంజీరలైన పరిచారికలందు మౌనంబువహించినట్లు రాజదుస్థితిభావనిరాజ్ఞప్రాజ్ఞప్రసముజ్జ్వలదీపికాపరిహారమున రాజ సౌధకోణకోణంబుల మలఁగి మలఁగి చీఁకట్లు క్రిమ్మంగుద మనియు ప్రాణచలనభీతంబులై యోసరిల్లు చందమ్ముగ్రన మసల సుమంత్రుండు తనయింటికిం జనియె నంత కౌసల్య రాజుతో నిట్లనియె

సీ. నీ బిడ్డ లడవిలో నిభృతహంసీగరు
న్మృదుశయ్యలందు నిద్రింతురేమొ
తపనీయశిల్పోపధానంబులను దలఁ
మోపి సౌఖ్యమ్ముగ్రక్రమ్మ్ముదురో యేమొ ; ౧౩౦

కనకవిపంచీని కాయస్వనత్సాధు
గీతికావితతిఁ జొక్కెదరొ యేమొ
పరిచారికాకృతప్రౌఢహాస్యవ్యంగ్య
భావసంగతి సుఖంపడెదరేమొ
జాలికాలంబమానస్రజచ్ఛవులను
గృతసమాచ్ఛాదనమునఁ దగ్గింతురేమొ
ముసరుకొనివచ్చు నిద్దురముంపుచేత
నడవిలోన భవద్దయాహతులు రాజ!

క. నానారసభక్ష్యసదా
నూనకృతాహారులై వినూతన కేళీ
మ్లానులు ఫీబిడ్డలు వ
న్యానివహాసుఖంబులఁగ గృతార్థులు నీచే

మ. ప్రభు! నీచేసిన యీ మహోపకృతిచేఁ బ్రహ్లాన్నులై బిడ్డల
త్క్షుభితుల్ ఱొమ్ములమీఁదఁ జేతులిడి కూర్కొంగాంతు రానందవ
ల్లభసుస్వప్నము లెన్నొ కాంచెదరు భల్లాకప్తసర్వావనీ
విభులై రాజ్యము సేయునట్లు సకలోర్వీసేవలం గన్న! యల్

ఉ. అక్కట! రామభద్రుఁ డొకఁ డావలఁ దాఁ జనుదెంచి యెప్పుడో
ద్రక్కిన కూటి కాసపడు నైవడిఁ దమ్ముని యేలు నేలఁ దా
నెక్కను సింహపీఠ మపు డేమగుఁ దమ్ముఁడు? తమ్ముఁడన్నచో
నొక్కఁడు వాఁడుగాని దయయుండఁడు నీకృతి యెంత మేలొకో!

సీ. ఇతరమృగమ్ముచే హతమైనమాంసంబు
నిక్కి కన్గొనదు కంఠీరవంబు
ఒకసారి మున్న యుచ్ఛిష్టోపయుక్తము హావి
స్సును వాడఁ డొకసారి సోమయాజి
యన్యపుంలగ్నచిత్తాంభోజయగు కాంతఁ
దాఁ బెండ్లియాడఁ డౌదార్యశీలి
యితరకవీంద్రదగృహీతభావంబుఁ దా
నందఁడు పరమప్రియమైన సుకవి

రాముఁడరుదెంచి భరతదోర్దండగదవనిఁ
బరసతీబలాత్కారదుష్ప్రతిభు బోలె
తాను గైసేసికొనఁడు నీ కైనవరము
జీవితాంతంబు సుతు వనసీమ యునికి

చ. పడఁతికిఁ గాలమందుఁ బతి, వార్ధకమందున బిడ్డ, యిద్దఱుం
జెడినను బంధుసంతతిని జెందును నాకును జూడ మూటనుం
జెడిన విధాన మయ్యె నృపశేఖర! మీ ఖరమైన జిహ్వయే
చెడనిది నీ కృపాగుణవిశేషము శేషము నుంచె నా కిదే

మ. ఒక యే కాంతకొ! చేసికొన్నపతి ముక్తోత్కంబుగా బెండుతే
లికగాఁ జూచిన మామగారయిన జాలిం బొందునో యత్తగా
రికినే నక్కటికంబు గల్గునొ జతారి! నాకు నాఛిన్ననా
టికె యా పోడుములెల్లఁ దీరెను బరిప్లిష్టోషకు న్నాకహా!

శా. నాకున్ గూఁకటియైన నేర్పడక మున్నన్ నీకు నభ్యాగగా
జేకొన్నా రజరాజు లా శ్వశురదాక్షిణ్యస్వరూపంబులో
నాకారంబును గట్టుకుండ నిచెడెన్ బ్రాణప్రియామిత్రపయో
గాకీర్ణంబగు గుండెతోడన ప్రయాగాంబుప్రవాహార్ద్రితై

ఉ. తా జనకుండు మెచ్చిన నితంబిని నేనును నాకు నట్లుగా
నే జరిగెన్ సమస్త మది యెప్పుడు నిన్నన లేదు, రత్ననీ
రాజనయోగ్యలోచనుని రాముని నా హృదయాభిరామునిన్
రాజయి కాన కంపెదు వరంబున వంచనఁ జన్ను జేతువే

ఉ. సత్వముగల్గు కైకకును జానకు భర్తకు నాకృతాభిషే
కాత్వము నేను కోరితినె? కావలెనేనియుఁ దీసికొండు శో
కత్వరమాణమద్హృదయకంధికిఁ గట్టను గట్టు! నా మన
శ్చత్వర మగ్గిపెట్టకుము తమ్మిపతి! యంజలి పట్టి వేడెదన్

శా. ని న్నేమన్నను దప్పులేదు మఱి కానీ! భార్యయై భర్తనే
మన్నం దప్పని, బిగ్గ నేడ్చుచును శయ్యం జిక్కి కైదోయితోఁ
గన్నుల్ కప్పుచుఁ గంధరాబిలపక్షోద్గార్యాశుకోదన్వనా
పన్నం గోసలరాజకన్య ధరణీపాలుండు కైకొంచునుణ్ ౧౮౦

మ. అవునమ్మా! రఘురాముతల్లి నను నేమన్నన్ సరే తప్పు లే
దవురా! నీ యనకున్కి నీదు సుగుణంబయ్యెన్ హృదంభోజసం
భవదుఃఖమ్మును వేలయేం డ్లదుముచున్ బల్లెత్తి మాటాడ వీ
నవదుఃఖమ్మును నోర్వలే వనుట యైన న్నీ గుణాంబే సుమీ

శా. ఇన్నాళ్లోర్చితి వింతయోర్చుకొన లేకేపోతి వీ సంజ నా
యన్నా! దేహము నాత్మ రెండు విడిగా నైయుండె నాలోన నా
త్మ న్నిన్నంటుకయుంటి విచ్చటను గాదా! రాముఁ డా నేన యా
సన్నుండై భవదీయగర్భగతశాసం బేల చేసెన్ సతీ!

ఉ. తీవ్రము గాఢమౌ ప్రణయతేజము నా జనకుండు నేకప
త్నీవ్రతుఁ డా మహాప్రభువు తెచ్చిన కోడల! చిన్నచూపుగా
సువ్రతురాల! నిన్ను మఱి చూచితినన్నది కామరోగదే
హవ్రణమే భవత్ప్రశమితాత్మ కగౌరవభావ మయ్యెనా?

శా. చాలా! యెవ్వఁడునేఁ బురాబహుజనుస్సాంయాత్రికత్వంబునన్
దా నిత్యాగ్నియు నిశ్చలాత్మకుఁడు ప్రాణాయామనిష్ఠుండునై
ఊనాథుండునునైనఁ బైజన్మపునన్ లో నేకపత్నీవ్రతుం
డౌ నా పూర్వపుజన్మలందు నియతం బై లేదు తద్ధర్మమున్

గీ. తండ్రి తెచ్చిన భార్యతోఁ దనయుఁ డెవఁడు
తృప్తుడై యుండు నిశ్చలధీకుఁ డేతఁడు
తొల్లిట బహుజన్మల గృహస్థుండు వాఁడు
మలచుకొనినట్టి యింద్రియములు గలాఁడు

చ. శ్వశురులయందు లేదని విచారము పొందెదు పిచ్చిదాన! నీ
శిశువయిపుట్టె లోకముల నేగిని మాన్పెడు రామచంద్రుఁ డా
శిశువును నీకుఁ గాదగిన చెట్టదినంబుల లేకపోయెనే
వశమయి పోతి మిద్దఱమ్మ వానికి నావిధికిన్ బిసాళికిన్

ఉ. ఇంటను స్వర్గలక్ష్మివగు నింతికి నీకు దొసంగు చేసితిన్
గంటికిఁ గామవుంబొరలు గ్రమ్మెను, జేయను లేదటంచు నే
నంటినె? నీ మహాశుగుణాపహరుండను నీదు నిందయుం
బొందెను సర్వయోగ్యుఁడను చాల్తుక! దానికి లేదు దుఃఖమున్ ౧౮౭

చ. పతి సతి కెన్నఁ దైవమగు భర్త కృపాళువొ నిర్దయాత్ముఁడో
సతి మఱి యందుఁ ద్వాద్రుశ ప్రసన్నతమాలిన ధర్మలోకముల్
గతిచెడిపోవు, నండగొని కాదట నిన్నును బట్టి సత్పతి
వ్రత మను భావ మిచ్చుటను రాఘవు లంతిపురంబులందునన్

వ. నన్ను క్షమింపుము ప్రసన్నవు కమ్మని రా జంజలిఁబూని కౌసల్యా ప్రసాదనంబుఁజేసిన నాయిల్లాలు పతిపాదంబులు స్పృశించియాయన యొమ్మన నాని యేడ్చి పతికరపరిమార్జితశిరోజయై యిట్లనియె

సీ. నీధర్మనిష్ఠయు నీ సత్యవాక్యాల
నవ్రతనిత్యతైక్ష్ణ్యంబు స్వామి!
యే నెఱుంగుదుఁగాని యీ వేళ నాబిడ్డ
యేఱునాళ్లల వనంబందు నునికి
యేఱుయుగంబుల ట్లాత్మలో వ్రేఁగెక్కి
యోర్వఁజాలకపోతి నుర్వినాథ
శోకకోపమ్ములు చూడఁగా నొకయత్తు
తద్వశమైన చిత్తంబునందు
ధర్మసత్యభావంబులు తలఁగిపోవు
ధైర్యము సహస్రధావిశ్లథంబుఁగాంచు
శోకదాసిని నానాల్క నాకు మీఁఱె
నన్నుఁ గైకోవె ధర్మసనాథ! నీవు

చ. అదయుఁడ నీవు నాదెస నటం చనినా నది మిథ్యయం చెఱుం
గుదు దయలేనివాఁడ వనుకొందునె నాకడుపుఁ ఫలింపనోఁ
గొదమను నీవుగాని కయికొన్నవిధంబున నీ మనోంతరం
బాదిగిన నాదెసం గలుగు నుజ్జ్వలమా దయ బుద్ధి కందునే?

క. నేనే నీవును నీవే
నేనును నాబిడ్డ నేను నీవును నిన్నున్
నే నన్నది నా బిడ్డకుఁ
బో నీకును నేను గాకపోవుట కాదే!

– – – –   గోతి

వ. అని యన్యోన్యాభితర్పణులగు నయ్యాలుమగలు సంగమవారి యొకఁడొకఁడు ప్రవాహవేగంబునఁ బోఁడుచుకొని మఱల వెనుకకు లాగి సమ్యక్సిద్ధిఁ గాంచి నట్లుండ రాజు కునికినట్లు కునికి కన్నులు తెఱచి యిట్లనియె

సీ. జాబిల్లి వెల్గులు చాళ్ళుదున్నిన మింటఁ
దిమిరపుంజం బరుదెంచినట్టు
లానందధామ మైనట్టి నాయెడఁదలో
గాఢాంధదుఃఖరేఖలు చెలంగె
నచ్చరల్ మైడాలు విచ్చువేలుపువీట
దితిజసంతతి క్రమ్మఁ దెంచునట్టు
లతనిపట్టాభిషేకానందపులకిత
మైన యెడంద శూన్యత భజించె
నట్టి యపవర్గలక్ష్మి తా నరుగుదెంచు
నంచుఁ దెఱచిన గృహకవాటాంతరమున
మృత్యుదేవత చొచ్చినరీతిగాఁగ
నతివ! పొలుపఱె నా జీవితాంగణంబు

ఉ. పుణ్యమొ పాపమో సుఖమో మతిదుఃఖమొ మంచొ చెడ్డయో
మున్నుఁ బొనర్చినట్టిది ప్రభుస్థితిఁ గాంచిన దైన కర్మముల్
వెన్నున వచ్చునే తొలఁగఁబెట్టగ సంసృతిబద్ధమానవుం
డెన్నడు చాలఁడే డనుభవేచ్ఛయె జీవికి లక్షణంబుగా

గీ. గొడ్డటల్ మావి నఱికితి దొడ్డిలోన
మోదుగునఁ బ్రేమతో నీళ్ళు పోసినాఁడ
నీ వసంతమాసాంతమం దేను ఫలము
లెట్లు లభియించు నని ధ్యేష్చి యేమిఫలము?

ఉ. యౌవనవేళ సంతతిఫలాగమభావన చుల్కనైన యా
హావిలవేళ సంతువిషయంబున శ్రద్ధయులేని సంచల
ద్భావముచే నపత్యపరిపంథినిమిత్తకకర్మఁ జేసి యీ
నా వయసప్పుడా కృతమునన్ ఫలమందుట యెంచు నున్నదేఁగాఁ?

ఉ. అప్పుడు క్రొత్త నేర్చితి శరాసనవిద్యను శబ్దవేధి నా
కప్పుడు మిన్ను మన్ను కన నైనదె? పుత్త్రుఁడు శబ్దవేధిగాఁ
గప్పెను నాదుకన్నులను గర్మయుఁ దప్పకవచ్చె నేటికిన్
దప్పకవచ్చుఁ గర్మ నియతంబగు నెప్పటి కల్లనాటికిన్

మ. నినుఁ బెండ్లాడను లేద యప్పటికిఁ దన్వీ! నేను నాతండ్రి న
న్నును జేసెన్ యువరాజు వర్షఋతు వన్యూ! మిన్ను మన్నేకమై
చను దెంచెన్ స్తనయిత్నుమూర్చ్ఛితగర్జాభర్జనాభీలమో
హనమై యూకసముల్ వశం బలరె ధారానీతసూత్రాకృతిన్

సీ. శంకావహద్గౌరశంపాభరదములు
గుట్టలందున నేన్గుగుంపు దిరుగ
దిగినట్టి వానకాళ్ళుగ దూరగతతాళ
వృక్షముల్ వాగ్షకశ్రీ వహింపఁ
బొదవెన్క నే జంతువుంబోయినను వనీ
చ్ఛన్నత శార్దూలశంకపొడము
గిరిదరీధాతుకచ్చురమైన నదివారి
సర్వజంతువులును జప్పరింప
నెట్టి ధ్వనియు స్పష్టమ్ముగా నేర్పరింపఁ
బాచిబండలవోలెఁ గప్పలును బచ్చి
కలును మొలిచిన పల్వలంబులను బిట్టు
నుదరి మొరయుచు పీలు లేకుండఁ జేయ

సీ. నిత్యసంధ్యాభ్రాంతినిబిడవనీవీథిఁ
బవలె శార్దూలముల్ బయలు దేఱ
గిరిధాతువుల నేల దొరలివచ్చిన కొండ
చిలువలవలె ప్రోదిచులు స్రవింప
నకులాయబలిభుజంబులు వృక్షశాఖాగ్ర
ముల వానలోఁ దపస్సులను నెఱప
గాఢమేఘావృతాకాశమ్మనను దిక్కు
తెలియక తరణి నిశ్చలత పొందఁ

బ్బీన మొఱ్ఱుళ్ళు దున్నలవలెను నచ్ఛ
భల్లములవలె మనుబిళ్ళవలెను ద్విరద
ముల విధమ్మున నాకాశమున జరింప
నాకు మృగయాభిలాష మనంబు దగిలి

ఉ. కైవిలుంపూని యుంపపొదిఁగట్టి రథంబున యౌవనోదయ
శ్రీవిభవంబునన్ గలవరించుచు నేర్చిన శబ్దవేధియో
గ్యావసరంబు నిద్రదియనికాయపుఁజేఁతకు లోఁగిపోయి తీ
వ్రోగ్రరుమైన వన్యసరయూతటినీతటవర్తి నౌచునున్

చ. నలుదెసలం దిరుల్ బలిసినం గనుపింపద రాత్రి గడ్డుగా
బలిసెను నీరుద్రావుటకు వచ్చిన దున్న నొకండు చంపితిన్
గళమున గుల్లువెట్టి యదిగాని పదాహతిఁ దీరవల్లికా
వలి సడిచేయఁ జచ్చినది బాణపథంబున గుర్తుపట్టితిన్

మ. పదునైనై గుండియ యేమిచెప్పుదుఁ గళాప్రాచుర్యలోభంబు పో
వదు తా నొక్కట వేఱ రావలె వధింపంగావలెన్ బిట్టున
న్నది ప్రాణంబున కాసయై పెనచియున్నన్ సజ్యకోదండదా
రదనారాచవినిర్గమాధ్వమతిధారావ్యగ్రకర్ణుండనై

ఉ. నన్నునిమూతి కుండను వెసం జలమందున ముంచు నవ్వడిం
జన్నది బిట్టు దప్పివడి సామజ మొక్కఁడు తొండ మూఁది కై
కొన్నవిధాన వారి యదిగో నిశితోజ్జ్వలబాణలక్ష్యనం
బున్నత నల్లైత్రాడు విద్రువన్ బెడకొప్పున దాఁక నేసితిన్

కో. అదివఱ కెవ్వనిఁ గఱవని
కోదమయయిన త్రాఁచు వినవుఁగోఱ విధానన్
మదలఁ జనిన యంపఱయా
మదగజ మనుకొన్నచోట మల్లచఱపుగాన్

చ. హితతమురాల! రామజననీ! మదనాగవిదారిఘోరఘీం
కృతి బదు లేమి వింటి 'నిది కేవలమైన యధర్మ మీ శరా
హతి ననుఁ జంపునెవ్వఁడో యుదాన్నని నేనును వాని కేమిచే
సితి నతఁ డెవ్వఁడో నెపుడు చేసితి నెవ్వనికైన నెగ్గుగా?' ౧౬౭

చ. అపు డెటులుంటి నిప్పు డెటు లట్టులనుంటిని మృత్యుదేవతా
విపులముఖాభిముఖ్యగతి వెక్కస మాచును, దేరుకొంటి నే
నపుడు శరాభిపాతమగు నయ్యెడకుం జనుచుంటి నేను దా
రిపోడుగునం దదీయ మురరీకృతదుఃఖనిహన్యమానుఁడై

ఉ. ఆకులు దుంపలుం దినుచు నన్యవసూత్కరవాంఛ లేక ని
ర్వ్యాకులచిత్తతం బరులయందును మత్సరభావ మేది చె
ట్లాకులు పట్టలుఁగా వసనమై మను నన్నును జంపు నేమి లా
భాకృతికోరి యా మెవఁడొ యక్కట నిర్దయబుద్ధి యేటికో?

ఉ. ఈ జడ లట్టకట్టఁ దపియించెడు నన్నును జంపి యేమి కాం
తాజగ మెల్ల బావుకొను? సాధులు మెత్తురె దీని? ధారణీ
రా జిది విన్న వానికి శిరస్సును నిల్చునె? ధర్మభావచే
తోజుడు నేలు నేల, జటులుండిన నిర్భయవృత్తి పోయెనో?

మ. తను వే నాటికి నైన నీ శరముచేతంబోలె నౌదానికై
వనరం మత్పితృమాతృపాదయుగసేవాధర్మవిచ్ఛిత్తి క
ల్గిన యీ జన్మముతోడ యీ తనువుపై లేదింతయుం గోర్కి నా
చను ధర్మార్థ్యము ప్రయ్యె నా చను భవిష్యల్లోక మేలాటిదో?

శా. నన్నుం జూచుక యంధులయ్యు మనఁగా నాతల్లియుం దండ్రియున్
నన్నుం జంపినవానిచేత మృతిఁ గన్నా రమ్మయు న్నాన్నయున్
నన్నుం జేయిఁయుఁ గాలు జీవనమునౌ నన్నుం వదీవారికై
చన్నం రాని నను దలంచి గళితాశాజీవు లేమాదురో?

గీ. అనుచుఁ జన్నంత సేపు విన్నట్టి నాకుఁ
బొలతి! పై ప్రాణములు పైనిబోయె నను ను
వ్వట్టికట్టియవలె మునిపట్టిఁ జేరి
చూచితిని నాఁడు నేఁడును జూచినట్లు.

ఉ. జటముడి వీడలేదు ముఖసంగతతేజము మారలేదు లే
నిటలమునందు మ్రాత మవి నిల్చెను రెండవు స్వేదబిందువుల్
పటుతరబాణఘాతవినిపాతమహాస్రము పంకవిశ్రమై
ఘటుతనువెల్లఁ గ్రమ్మినది వానినిఁ జూచితి నే వధీమణీ! ౧౨౪

ఉ. జటముడి వీడలేదు ముఖసంగత తేజము మారలేదు లే
నిటలమునందు మాత్ర మవి నిల్చెను రెండవుస్వేదబిందువుల్
కటకట రాఘుభద్రుఁ డవికారుఁడు కానన మేగువేళ సం
కటపడు నన్వటూత్తమునికైవడి సాధుజనాగ్రయాయియై

ఉ. చూచుచు నన్ను నమ్మునికిశోరుఁడు నీవచు నన్నుఁ దీవ్రనా
రాచముతోడఁ గొట్టితివి ప్రాణమునందున సాధువైన నేఁ
గాచితినెట్లు నిన్ను వనరాజిఁ ద్యజింపను మున్ను, నిన్ను నేఁ
జూచినదైనలేదు వివశుండను జెప్పుము నాదుదోసముల్

క. నీ కపకృతి చేసితినా
నా కదిచెప్పు మదిచెప్పు నాకని యడుగన్
వే కన్నులు దీన్నములై
యాకోమలవదను నేమి యందును జెపుమా!

ఉ. ఏ మనుజుల్ బెగుల్కొని యేనును నిక్కముగాఁగ నీవు న
న్నేమియుఁ జేయలేదనిన నెంతయు నూర్పును గొంచతండు తా
నామెయి నిద్రమేల్కని ఘటాంతరమందున వారిఁజూచి నీ
రేమియు లేమి శైవలిని కేగి జలంబును దెచ్చిపెట్టవే!

క. అని ననుఁ బంపిరి తండ్రియు
జననియు నను నిద్రలేపి జనుపాంథులు లే
వను లేరు ముసలివారలు
-నేను దెంచితి నిటకు నీవు చంపితి నన్నున్

చ. నను నెదిరో మృగం బని మనంబున నెంచితివేమొ యన్న, నో
నని గజపానవిభ్రమము నందితిఁ జేసితి నిట్టిపాపముల్
జనువునఁ దీరరాని దన, జాల్మని నన్నును జూచి నీవుచం
పినయది నన్నుఁగాదు విన్ము వృద్ధుల నా యల తల్లిదండ్రులన్

మ. టవళిం బంపితిగాని నన్నెదురుచూడంజూడ నన్ బిల్వ నే
మవు నాతల్లియుఁ దండ్రి వారి తపమేలా సాగు? నీపాటికే
రవులున్ శోకము, దప్పి నాల్కతడియారన్ మత్ప్రతీక్షాదురం
తవిధామ్లానమనస్కు లేమగుదు రన్నా! నన్నుఁ గన్నారఁగాంగంగ

ఉ. ఇద్దఱుచీఁకు లిద్దఱును వృద్ధులు వార లొకళ్ళొకళ్ళకుఁ
దద్దయు నేమి సాయమగుదారియు నున్నది పెద్దకొండకొ
మ్మద్దరి వ్రాల నిద్దరి కలట్టిది యేమి పొనర్చు నయ్యయో!
మద్దురితంబు మత్పితృసమర్చనసువ్రత మెల్ల నాటెపో

క. ఇక్కాశికిని మాయాశ్రమ
మొక్కఁడు గట నెదురుచూచుచుందురు నను నీ
వక్కడికిఁబోయి చెప్పుమ
యిక్కరణిని నైన వన్ను నెఱుఁగని పితలఁ

ఉ. నీ వయిపోయి చెప్పినను నిన్ను శపింపరు, కోప మారు సం
భావనగాఁగఁ జెప్పుము, ప్రమాదమువచ్చిన యెట్టివారికిఁ
నీనలె దుఃఖసంభృతుని నేర్తురె తిట్ట, నెఱుంగ కేదియో
నీవును జేసినావు, ధమనిజ్వలనోగ్రశరంబు తీయవే!

మ. తనుమర్మంబుల వేధ చేయుచును బాధాదుస్సహం బయ్యెడిఁ
నను రక్షింపు శరంబు లాగు మన నన్నా! నిన్ను నీరీతిగాఁ
గొనిపోదుంజుమి వారివద్దకన, నాకుఁ వద్దు నన్నిరిగద
ల్చిన నా ప్రాణముపోవు, బాణము పెకల్చెం బ్రాణమూలంబులన్

శా. వారుఁ నన్నును జూతురేని మరణావస్థాగతుఁ దుఃఖపుఁ
వారాశిం బెనురుఘుంఘు పుట్టినటులౌ వద్దచ్చోటుంగొంచుఁబో,
నారాచంబును దీపివేయుమనుచు న్నాకన్నులం బ్రహ్మహ
త్యారేఖాగతదుఃఖరేఖఁగని యాస్థాలోచనాబ్జాతుఁడై

వ. అప్పటికె డగ్గుత్తికవడుచున్న గొంతుతో నేను బ్రహ్మహత్యయునుం
గాను, శూద్రయండు వైశ్యాపత్యమను, బ్రహ్మహాననరేఖాదుఃఖమ్ము
పడకుమని బాధకుఁ దాళలేక యమ్ముం దానే పెఱికికొనఁబోవ నే
నా శల్యం బపనయించితి నతండు నవికారుండు విచేష్టుండైన నా
నెత్తురు కడిగి

ఉ. హంస త్యజించి చన్నదగు నా చిఱువెచ్చ కళేబరంబు నా
యంసమునందు వేసికొని యాతని చెప్పిన పుంతవెంట ని
స్స్వసరణుల్ సుతాగమనసంగతనేత్రబిలుల్ శరీరని
ర్మాంసులునైన యామునికుమారునితండ్రిని దల్లిఁజేర్చితిఁ. ౧౮౮

క. నా కాలిసవ్వడిఁ విని
యా కోఁచలు తండ్రి! నీవురా! మసలితి వే
లా కూలంకష రేవున
నీకై యెదు రెదురు చూచి నిలచితి మిచటన్

క. నీ నిలుచు త్రోవ వెదుకను
రానైనం గన్నులేక రాలేము కదా
మా నాయన! నీరిటు తె
మ్మా! నాలుక పిడుచకట్టె మిహికాస్వర్మా!

ఉ. ఇంతకు నిందు టేఁగని యీఁతలుగొట్టుచు నుంటివేమొ నా
పొంతను దల్లిపొంత మతిఁబుట్టినో కొండొక చిన్నియల్క—? మా
సంతస మెల్ల నీవె కద, జన్మకృతార్థత నీవ! పల్కరా
వింతయుఁ దండ్రి! నీవ యిటు లేచిన మాబ్రదు కేమి కావలెన్

చ. అని కురరీవిలాపములయట్టులఁ బల్కిన యత్నతో గృహీ
తనిభృతవాక్యుఁడై దశరథక్షితినాథుఁడ నేను, గాను మీ
తనయుఁడ, వానకాలు నృపదర్పణశీలము వచ్చి వేటకే
గిన మృగయావ్యథామతిని గేవలశబ్దవిఘాతలోభినిన్

ఉ. తోరము మాటువెట్టికొని దూరమహీరుహశాఖయందు స్తం
బేరమదీర్ఘహస్తవినిపీతమహాసరయూజలధ్వనిన్
వారణమంచుఁ గొట్టితిని బాణనిపాతము వెంట దానవధ
ర్మారభమాణ మిద్ది యని రమ్యకుమారగళస్వనంబుగా

ఆ. అంతయెత్తు చెట్టునందున్న నే ధాత్రిఁ
గూలి యొడలు దులుపుకోను లేక
మీ కుమారుఁ జేయు నాకైతవక్రియా
కథన మెల్లవించుఁ గదలివచ్చి

శా. మీకుం గన్నులు లేవు మీ బదులుగా మీబిడ్డ మీప్రాణ మా
శోకాకారము నేను జూచితి నసృక్కూల్యాలాకృతాపాథయా
స్పృష్టిరున్ ద్యక్తఘటున్ ముఖావికృతుఁ బ్రస్విన్నాఙ్గంతఫాలున్ బిత్రు
ప్రాకామ్యవ్రతలోపదుఃఖవచనప్రాంభరమ్యాననున్ ౧౯

క. నీ కే యపకృతిఁ జేసితి
వాఁకొనుమని యడిగినాఁడు పరమపితృసప
ర్యాకోమలాత్మ! నీవా!
నాకా! నీకది పొనర్చు నను పెదఁ గలదే?

ఉ. లొగ్గిడి శబ్దవేధిగతలోభముఁ జెప్పితి, నింతయేస్పి యీ
యగ్గివలెన్ దహించు శర మాతల లాగు మటన్నఁ గాదు నీ
మ్రగ్గెడుఁ దల్లితండ్రులకు మామకపాపము ప్రాణశేషమున్
దగ్గరకైనఁ గొంచుఁజనెదన్ దుదిచూపునకైనఁ జేసెదన్

మ. అనినం జంపుట బాధవెట్టుటకు మేలంచాడ నమ్మూర్ఛిల్లితిన్
వనిఁ గ్రొన్నెత్తురుకంటె మొత్తసరయూవారిన్ భవత్పుత్రు గం
డిని ప్రక్షాళనచేసి మీరటకు రానేలేరటం చప్డు, వె
చ్చని మీతండ్రికళేబరం బిదిగో యంసంబందు నేఁ దెచ్చితిన్

గీ. అనుచు వారల యొడులందు నతనినుంచి
వారి వ్రేళ్లను గైకొని బాణపాత
మైన గాయంబునందున నంతటన్ స్పృ
శింపఁజేసితి వారు నిస్పృహులుగాఁగ

క. నే నిటకు వచ్చి చెప్పుట
గానీ నా మంచితనము గాదు కుమారుం
డే నీవు పోయి చెప్పుము
మా నాయనకున్ శపింప మతి పుట్టదనెన్

క. నీరలు మీఁదగు దుఃఖాం
భోరాశిని మున్న యొలుకఁబోసికొనుం డే
దూరము పోవను శోకముఁ
దీరిన యాపైని నన్నుఁ దిట్టుఁడనంగా

ఉ. మ్రాన్పడి చీఁకుదంపతులు రాయిడిఁ దాళుకోనంగలేక హా
చొన్పితి మమ్ము నారకపుశోకపులోకమునందు నంచునుం
గన్నునఁగొట్టితె చెఱకుకాండముకైవడి నీవ వచ్చి యీ
నన్నుల మాటఁదెచ్చితివి నారస మీవె వెలార్చినట్లుగన్ ౨౦౩

మ. సురనాథుం డెవఁడేనిఁ దాఁ దెలిసి వానప్రస్థునిం జంపినన్
సురనాథుండయినన్ ద్రివిష్టపపదచ్యుత్యావిలుం డౌను గా
పరమై మౌన్నిని జంపఁ దచ్చిరము భూపా! సప్తధా ప్రీలు నీ
పరమాజ్ఞానకృతం బిదే బ్రదికిపోవంజాలి తీ నాటికిన్

ఉ. నీయెడ నా కుమారునకె నిక్కపుజాలి జనించె నీవుగా
నాయెడ వచ్చి చెప్పగ మనంబున నెంచవయేని నీ శిర
స్సాయెను వేయిముక్కలు దయార్థివి వచ్చితి బిడ్డఁదెచ్చినా
పీ యెడ్డ కేమిచేయుదు సరే పొనరించితి వజ్ఞతామతిన్

వ. అని కుమారుని శవంబుపైఁబడి తండ్రీ! పలుక వేమిరా! యిప్పుడ కద నీరు తెత్తునని, పోతివి. నీవే బ్రదుకైన మమ్మేమి చేసితివి. దూరే త్యుండ వని, సరితోషించుటకైన లేకపోయెగదర నాయనా! యీ పరిష్టమైన యశనిపాతంబుచే వలె నైతివి. అయ్యో! నీవు చేతి కొందిచ్చుచుండ నీ కరమ్ములో మృణాలనాళంబులో తెలియఁజాలక కన్నులులేని మేము నీ కరంబులే పట్టుకొని వానికే సంతోషించి తిమి గదోయి. అయ్యో! తండ్రీ! సూర్యోదయమైనదా? అగ్ని సంధానంబుఁజేయుము, నీ యధ్యయనవిపంచీనాదంబు చెవులఁ దవ్వు లుట లేదేమి? నేడేమి పాపము వచ్చినది. అయ్యో! నీ తల్లినెట్లు పట్టుకొందును? గొడ్డుఅచిన ట్లుఱమచున్నది. అప్పుడే యమసదనాభి ముఖంబుగ నెంతదవ్వు పోయితివి. కొంచె మాగుమోయి, మేము కూడ వచ్చుచుంటిమి.

క. నే యమునితోడఁ జెప్పెద
మోయయ్యా క్షమింపు మితఁడు మాతృపితృసప
ర్యాయుక్తుఁడు నిష్పాపుఁడు
నీయెడకుం గొంచుఁబోకు, నీరజతనయా!

క. నిహతుఁ డొక క్రూరకర్మ
ప్రహతుండై యుద్ధవీథి బాణహతులమై
విహరించు వీరులంబలె
విహర్షియోగ్యుండు స్వర్గవీథుల సితఁడున్

గీ. రాచజోదులు సంప్రహారంబులందుఁ
బిక్కచూపక నిలచి నిర్విషయమార్గ బ
తాపరాసులు హతులయి తారు నే గ
తిం జనెద రాగతిం జను తిష్యవదన!

గీ. సగర శైబ్యులును జనమేజయుఁడు నహుషుఁ
డును దిలీపుఁడు నిక్ష్వాకుఁడును రఘుండు
దుందుమారుఁడు పుణ్యసందోహు లే గ
తిం జనెద రా గతిం జను తిష్యవదన!

మధ్యాక్కర
స్వాధ్యాయనిరతులు సర్వసాధులు ధర్మదానకుశలు
లధ్యేషణారమ్యు లనఘు లవనిపు లాహితాగ్నులును
సాధ్యతపోవంతు లెల్ల చన్నైన సాధులోకముల్
నధ్యాపకులు పోవునట్టి యమృతలోకాళి నీ వేగు!

మధ్యాక్కర
ఏకపత్నీవ్రతు లమృతు లే లోక మే లోకము క్ష
మాకోటిదాత లే లోకమహితు లా మహితలోకములు
నీ తాల్మిఁ బోవకుం దుదిని నిలుచుత నిభృతుఁడై గురుని
యాఁకలో నిలుచు శిష్యుని గతాధ్వమ్ము లగుత నీకైన

క. అకుశలగతిం జనరు మా
మకాన్వయులు నీవునైన మాబంధువ వా
సుకృతనిభృతలోకంబుల
కకృష్ణపథచారి! చనుముర్రా! మా తండ్రీ!

చ. అని జలముం గ్రహించుచుఁ బ్రియాత్మజుఁ బుణ్యజగత్ప్రయాణవ
ర్ధనమగు సంప్రవృత్తిఁ జనఁ దాపసి విశ్రుతుఁడునుక్ బుభుక్షుతో
మనుకువగాఁగ మింటను విమానమునం గనిపించి తండ్రితో
ననియెను మీకుఁ బుత్త్రుఁడఁ గృతార్థుఁడనం చని దోయిలించుచున్

ఉ. లోలుభమైన యీ మహితలోకము లేగెద మీదయార్ద్ర రే
ఖాలసమాన వైభవసుఖంబున మీరును మీ మహాతపో
హేల మదార్తలోకముల కే చనుదెండని శ్రీ విమానకో
త్తాలపథంబునం జనియెఁ దండ్రియు నట్టన గొంత తేరుచున్ ౨౧౪

వ. కొడుకునకు మిగిలిన కర్మ సమాప్తంబుఁజేసి నన్నుఁగని యిట్లనియె,
రాజా! నీవు నన్నింక వదలిపొమ్ము, తెలియక చేసితి వనుకొమ్ము, నన్నొక్క బాణంబుతో నపుత్రికునిఁజేసితివి. తెలియకచేసిన యీ కర్మ నీకు బ్రహ్మహత్య లేదు. నేను నిన్ను క్షమించినను నీకర్మ నిన్ను క్షమించదు

క. నీవును నావలెనే పు
త్రావిలశోకమున నంతనుండెదు నానా
జీవుల నానాకర్మల
నావల నానాఫలంబు లంటియయుండుŕ

ఉ. ఇట్టులె పుత్రునింబ కిన యేడ్వద మేగక కాలుసేయి లే
నట్టి మనుని భరింపఁగలయట్టిఁ డెవండన నేను మీకు మీ
పట్టివిధానం జేతు నన పల్లన నవ్వి మునీంద్రుఁ డిట్టి నీ
యట్టిఁను పాప మే కృతమొ యమ్మనఁదాఁకితి మశ్ను తాసువుŕ

క నీకర్మ బలీయంబగు
నీ కిరుణాహృదయఫలము నెక్కొని మృతియుం
గాకయ పోవదు కానీ
నీ కొడుకువియోగ మొకఁడె నీకుఁ గతింపౌ

వ. ఓయి! కాదు సేసెద నందువు, నీవురాజవు, లోకారాధనము దీనికన్న నీకు గొప్పధర్మము, అటపీదారుకాష్ఠచితిఁ జేసిపెట్టుమన నట్లే చేసి
చితికి నేనే యగ్గివెట్టితిని, ఆ మునిదంపతులు స్వర్గారోహులైరి

ఉ. అమ్మునిదంపతుల్ తతచితాగ్నిశయానులు నాఁడునుŕ బ్రదో
షమ్మన నీప్రదోషమున సంస్మృతివచ్చెను నాకుఁ గర్మపుం
జమ్మను భావసంగతివిశారద మా ఫల మూనువేళకుŕ
గ్రమ్మిన దీ శ్లథాపఘనకంపము నన్నును జేత నూనవే!

ఉ. ఆ పదునాల్గువత్సరము లౌటది యేమియొ? కార్తికాచ్ఛరా
కాపరిపూర్ణచంద్రదమలుకాకృతి రాముని నవ్వుమోము నే
నోపికఁ జూచుటేమొ? యదియున్నదె? యెక్కడిమాట? మానిదా
శాపము వచ్చి నాదు నసుసద్మముముంగిట నిల్చియుండఁగా ౨౨౧

ఉ. లోకములో నయోగ్యపథలోలుపచిత్తులనైనఁ బుత్రులం
బోకడ పెట్టరే, నిగమమూలసుశీలుని సాధులోక త
ర్షాకృతి నల్లకల్వజిగులా నునుగన్నుల వెల్గుబిడ్డనుం
బోకడవెట్టితిన్ సకలపుణ్యపథంబులు బాహిరించితిన్

క. రాముని తల్లికి నీకును
సౌమిత్రికి జనని కల్ల చానకు మీకున్
నా మగనితనము చచ్చిన
దా మగువకు నేను భర్త నాదానవికిన్

మ. పడతీ! యిన్నిదినాల కేను ఋషిశాపం బొం డబద్ధంబుగా
నెడఁదం గాంచితి పుత్రహేతువుగనే మృత్యుప్రతిక్షిప్తుఁడై
చెడగాఁ దిట్టెను మౌని, కోడలివనీసీమం బ్రవేశించుటం
జెడితి న్మానికిఁ బుత్రశోకమతిఁ దోచెన్ సుంత వ్యత్యాసమున్

మ. మునిశాపంబున లేవ యింద్రియఘటామూర్చాలతల్ సుంతక
న్నును గన్పింపమి దేహకంప మిదియు న్నాల్గోన్న పొంద్యమ్ము నా
తనులగ్నంబుగ నుండె నివ్వి మృతియున్ దా విప్రతీపక్రియా
జనితం బీదృశమై ఘటించునొ మునీశబ్రాహ్మ్యాతిక్రాంతిగా

క. నా కొడుకులు నా కోడలు
నా కాననసీమనుండి యరుదెంతురు నీ
వో కౌసల్యా! వారికి
వాకొను మీ చెప్పునట్టి వచనము లెల్లన్

శా. తాఁ గౌసల్యయు విస్మృతిం గను సుమిత్రా! చెప్పు నీవైన నే
రేఁగుంబట్టనొ వ్రాసిపెట్టుకొనుఁడీ! శ్రీరామచంద్రుండు వ
న్యాగోలోమిని బోలు జుంజుఱుతలం దావచ్చు సాకేత మా
జోగిం జెప్పుము నేను జెప్పితినటంచుం బొల్లులేకుండఁగన్

ఉ. ఓరఘురామ! నీవు ఘటియొక్కఁడు జన్మము గోరదేని శ్ర
ద్ధారతిఁ జూడు కామగుణదాసునిఁ దండ్రిని నెన్నుకోకు దు
ర్వారవచోనిబద్ధు బహుభార్యునిఁ దండ్రిని నెన్నుకోకు మీ
తీరని తండ్రిమాటఁ గడతేర్చెదు శాంతము లేక యుండుమీ! ౨౦౫

శా. తండ్రీ! రాఘవ! తల్లి! జానకీ! సుమిత్రానందనా! లక్ష్మణా!
పుండ్రేక్షుప్రదరాసనాభతనుసంభూతద్యుతిప్రేంఖణుల్
గుండ్రాగ్గుంపియఁ గల్గు తండ్రిపయి మీకుంబ్రేమయుం గల్గునా!
వేండ్రం బెక్కిన మీరు నాపయిఁ గ్రుధావిష్టాత్ములా చెప్పుఁడీ!

ఉ. ఏనును నేకభార్యుఁడను నింకొకజన్మమునందుఁ దండ్రినై
దానును నాకు బిడ్డఁడయి తారసిలంగలఁడా? రఘూత్తముం
డేనిపు డాచరించిన సుహృత్ప్రతికూలనికారనిష్కృతి
త్రాణము నాచరించుటకు దైవము నన్ దయతోడఁ గాంచునా?

ఉ. ఏనొక వ్యర్థజీవిని మహేశ్వరమై చను తేజ మిల్లు గ
ర్భానికి వచ్చి నన్ను దయఁబట్టెను, స్వామికి నెంత చేసితిన్
దానును సిగ్గులేక మఱి తారసిలు న్నను బిడ్డఁడై కృతా
జ్ఞానిని స్వామి కైకొనుట సాకుట యుఱ్ఱడునె దుఃఖతప్తునిన్

వ. హా రామచంద్ర! ప్రత్యూషఃపవమానసాధుసంచలితమృదునీరజాత
కందళదళాభిరామలోచన! హా! రామభద్ర! కార్తికపౌర్ణమాసీ
స్వచ్ఛజైవాతృకామృతసుధామండలముఖమండల! హా! రఘువంశ
నారాయణా! దోరగ్రసమవర్తిచండకోదండవినిర్గామితైకపృషత్క
విదారితానేకయాతుధానమండల! హా! ప్రతాపవిస్ఫురచ్ఛ్రవస!
త్రిస్సప్తవారకృతరాజలోకనిర్ధూమధామజామదగ్న్యమహాప్రతాప
గృహీతశిష్యచూడామణి! ఓయి! యోగీశ్వరేశ్వరుఁడైన జనక
రాజునియల్లుఁడ! ఓయి! రెండవబ్రహ్మమైన వశిష్ఠముని యనుంగు
బిడ్డ! ఓయి! స్త్రీలోకచారిత్ర్యాకృతి యరుంధతమ్మ ముద్దుప్రోద్దుల
వచ్చి చూడకుండ నుండ లేని యమృతమూర్తీ!

గీ. కూన! నీతండ్రి ననిపించుకొన్న భాగ్య
మిదియు నా ప్రాణముల కెదురెక్కి కూల
మున్ద్రుజమ్ముగ నున్నది ముసరుకొనియె
జీవితప్రఘూణ మ్మొరుల్ చెక్కినట్లు   ౨౩౩

గీ. అంతఁ జీఁకట్లు బలిసినయట్టి బలుపు
కలుపుదీయని వరిచేనుకరణి బలిసె
మలుపు తిరిగిన కాళిందిజలము లలము
కొన్న నడిపాయ విసు రొడ్డుకొట్టినట్లు

సీ. ఉరగఫూత్కారవిషోగ్రవహ్నిజ్వాల
లలమి క్షీరాంభోధి యసితమైన
రాహుగ్రహోగ్రదంష్ట్రామూలనైల్యంబు
లొలసి చంద్రజ్యోత్స్న మలినమైన
నగ్నిగృహీతసమీపగేహజ్వాల
లారగ్వధకిసాలయములు పొదువ
బ్రహ్మహత్యాసమాపతితాఘపంకంబు
బహుమహోక్రతుకీర్తిఁ బొడుపఱుప

నెట్టులుండునో నృపుమన స్సట్టులుండె
నెట్టు లుండునో యిరులు పెల్లేచి రాజు
నంతిపుర మట్టులుండె ఘోరాంధకార
నిబిడసాకేత మట్లుగా నిండె నిరులు

శా. ఆనాఁ డగ్నిమ గాఢరాత్రమున నే ప్రాణంబు స్తంభించెనో
యే ముగ్ధానలరేఖ చల్లవడెనో యే మన్ను మన్నయ్యెనో
యే మింటం బరిణాహ మంటుకొని సాహిత్యమ్ము కోల్పోయెనో
యానాఁ డగ్నిమ వంధకారములు రాజాంతఃపురంబందునన్

ఉ. విద్ధసమస్తజీవమయి వెక్కసమై చన రాత్రి, మందురా
బద్ధము భద్రఘోటకము పార్శ్వగవాక్షసమాగతోష్ణ
దుర్బద్ధనవాంశుపుంజమును ముట్టియఁ ద్రిప్పి విభీతనేత్రమై
బుద్ధివిహీనకాంతిఁ బ్రసరించెను గన్నుల కోసలందునన్

శా. ప్రాచీసంగతపింగలోజ్జ్వలదుషఃప్రారంభరేఖాద్యుతి
ప్రాచీనాగతభద్రజీవులు కృతిప్రారంభసాకేతపీ
ఠీచైత్యాంగణసుప్తయజ్వలు పరాధీనాసువుల్ నేటికిన్
శోచిష్కేశునకున్ సకాలనతిదీక్షుల్ కారు నిద్రాహతుల్ ౨౩౮

శా. సాకేతంబున నాఁటి వారము పయిన్ స్వాధ్యాయనాదామృత
ప్రాకామ్యంబు తుషస్సుబాలతరణిప్రాలేయశీతాంశుమా
లాకోణాంచల్లమంజుసంచలితకల్యం బల్లనన్ వచ్చి, పూ
రేకల్ విచ్చి మనస్సుఁజొచ్చి వరనారీనూపురారావముల్

క. బారెడు ప్రొద్దెక్కియు రా
జారూఢాంతఃపురంబునందున మేల్కో
లేరెవ్వరు జాగన్ని
ద్రారూఢులు నెల్లరును శ్లథాంగులవోలెన్

గీ. వట్టి యాచారధాసులు వందిమాగ
ధులును మాత్ర చిరంతనస్తోత్రములను
నెఱప నలవాటుకొలఁదిఁ బంజరశుకాది
పక్షులును, ముక్కులాడించెఁ బలికినట్లు

వ. అంత సౌఖశాయనికులును శ్రీ వర్షధరులును నీ వారముదినము
లట్లె యేగుదెంచిరి, పరిచారికలు స్నానార్థము జలంబును నగురు
కస్తూరికాదిద్రవ్యంబులును నీ వారముదినము లట్లె యారక
యాయత్తపఱచి యుండిరి, సర్వాభిహారికకర్మయు నైవేద్యము
కాని భోజనపాత్రవలె నిత్యమువలె నట్లె యుండె

సీ. అదియు సూర్యోదయం బైనదా యైనది
కుఱుచయెండలు మేన గ్రుచ్చుకొనెడు
నీ సూర్యకిరణంబు లింతింత చిన్నవి
నడిమిని విఱుగక నద్దపఱచు
రక్కసచీఁకటి నిక్కిన ముండ్లివి
తుదలు తెల్లనయాచుఁ బొదలుగాని
యివి సూర్యకిరణమ్ము లే యన వీలు లే
కున్నది, యానిన నున్నదియ్యో
నైన నఖశిఖాపర్యంత మమితకంప
మానసలై కాములు ధరాజానిశయ్యా
కడకు బొట్టనవ్రేళ్ళపై నడచిపోయి
కనిరి దృక్తైక్ష్ణ్యమది క్రమక్రమము హెచ్చ ౨౮౩

26

ఉ. ఈ గతరాత్రి పాడుకల లేమికలల్ సకలంబు వచ్చె స్వ
ప్నాగతమైన దుష్ఫలము ప్రాప్తమ యైనది యంచు లోపలన్
సాగిన భావముల్ వెలికిసాగవు నాలుకఁబట్టి కాని య
ట్లే గుఱుతింపనై చనియె లేమల మోముల సర్వవార్తయున్

క. వెనుకకు వ్రాల్చిన బొమ్మలొ
యన నిలచిరి రాజుఁజూచి యంగన లయ్యం
గనలం గనుగొని భూపతిఁ
గనుగొని వారిఁగని రాజుఁ గని యల్లంతన్

చ. అతితరభీతిమగ్నహృదయాంతర పట్టపురాణి తైలసం
స్కృతిరహితావదాతసువికీర్ణనవాలకలన్ విలోచనా
గతిఁ దొలగంగఁద్రోచి సుతు కానన మేగిన దుఃఖబాష్పసం
తతికతితారుణారుణధుతంబులఁ గన్నుల నింపె బాష్పముల్

క. హేమంతప్రాతర్హిమ
ధామంబయి తెల్లుపూవు తనుకుచెడిన య
ట్లామెయి సుమిత్ర కన్నులు
భీమచ్ఛవి పొల్చి గ్రీష్మవేళంతములై

గీ. లిప్తలో సర్వమోషావలీనిలీన
గళతలినశబ్ద మెల్లను బిలము వెడలి
దే యభిజ్ఞ ప్రాణంబుల కెక్కానొక్క
మెల్ల యంతఃపురంబును గొల్లుమనియె

ఉ. ఇద్దఱు రాణులున్ వసుమతీశ్వరు శీతలదేహయష్టిపైఁ
బెద్దయు నార్తిమైఁబడి నిషీతమహార్ణవదుఃఖబాష్పలై
బ్రద్దలుగాఁగనై పడిన భాండములై హృదయాంతరాంతరా
పద్దురితాంధకారబడబాజ్వాలనోద్గతధూమరేఖలై

చ. ధరణిపుఁ డున్నయట్టి గది దాఁటి విరోదననిస్వనంబు ని
ర్భరమయి సౌధసౌధమును బట్టి ధరాపతిసర్వగేహబం
ధురమయి బిట్టుతోఁచిన వినూతన మాపద వెంబడిన్ మహా
సరసిఁ బతంగసంతతులు సారెకుఁ గూసెడునట్టు లేచినన్. ౨౪౦

ఉ. అంతట మంత్రులెల్లరు ధరాధిపుగేహము లేగుదెంచి వృ
త్తాంత మెఱింగి యశ్మనిభృతాకృతులై పరతంత్రలోచనో
పాంతపరిస్రవద్వ్యధుర బాష్పకదుష్ణజలప్లవుల్ దృశా
ప్రాంతవినీలిమల్ నిలచినట్టిరు నిల్చినయట్లె యుండఁగా

క. హెగ్గడికత్తెల బెత్తపుఁ
బగ్గంకుల్ నిలువఁబడియెఁ బరిచారకులున్
బిగ్గగొనలేని యేడుపు
లుగ్గడ ప్రెగ్గడలయందు నూరుకొనంగన్

వ. అంత మూర్ఛాప్రాయమై సర్వభావనాసంస్తంభహేతువైన మొదటి దుఃఖతరంగమ్ము కడచినఁ గౌసల్య పతి మేనిపైవ్రాలి యిట్లని దుఃఖించె

క. నా కప్పఁజెప్పిపోయిరి
నీకొడుకులు నిన్ను మఱి వనీభూములనున్
సాకేతమ్మును జేరిన
యాకడకును నేమి చెప్పమందువు నన్నున్

శా. ఆ తీవ్రవ్రతపాలకుండగు సుతుం డయ్యయ్యొ యేతెంచి నా
చేతోదోషముఁ జెప్ప నీ మృతికి రాజీవాక్షుఁ డేమందునో
యా తీవ్రవ్రతుఁ గాననంబునకు నీ వంపించినా వంచు సా
మీ! తప్పించితి నీదుప్రాణ మని వాఁడేమైననుం బల్కెడిన్

క. ని న్నిన్నేండ్లకు నంటిని
నిన్న నొకటి పొల్లుమాట నీ వది మదిలో
న న్నెఱపి యింత చేసెద
వన్నది నే నేరనైతి నయ్యా! స్వామీ!

శా. చేతస్సర్వపధానుశాసకుఁడు రాజీవాక్షుఁ డా బిడ్డ తా
నీతిం జెప్పెను గాదటే కొడుకుకంటెం భర్తయే ప్రేయుఁ డం
చా తాత్పర్యము నేనెఱింగితిని రాజా! నీవు నీ రీతిఁగాన్
జేలోవీధిని, వాని కాననమె పొమ్చెంబయ్యె నీ కంటెనున్ ౨౧౭

ఉ. ఏఁచిన కైకయందుఁ గల యొగ్గునఁ బట్టపుదేవి నంచు నీ
వై చనుదెంచినా విటకు నక్కట వచ్చినవాఁడ విచ్చటన్
దోఁచదు నీకు నిందునికి తోరపుఁగిన్కను నింతల్లోన నే
లా! చన నేమిచేసినదయా! నను నీ సతి యొక్కమాటకున్

క. ఆ కొడుకుతండ్రి వౌదువు
నా కొంచెపుమాట కింత న్యాయమె చేయన్
నీ కౌసల్యయటన్నన్
నీకుం గల గౌరవమ్ము నిండెనె? స్వామీ!

మ. అనయోక్తుల్ పది కైక చెప్పిన నృపుం డాలించి తా నూరకుం
డును దత్ప్రీతికి రాఁడు నా గృహము నన్నుం గాని కన్గొన్నఁ గ
న్గొనలం దోసముఁజెప్పికొంచు భయముగ్నుం డై మహాశ్వాసనం
బున నాయందున గౌరవంబు నెఱపున్ భూమీశుఁ డిట్లయ్యెనో!

ఉ. ఏ నిటనుంటి రామజననీ! యని నన్నును బల్కరింప వే
లా నృప! కాకపోయితినటయ్య! మఱిప్పుడు రామతల్లి, నా
కాననవాసితల్లిని సుఖంబుగ నుంటిని పెద్దకోడలన్
నే నిటనుంటిఁ గన్నులను నెత్తి కనుంగొన వేమి ధాత్రిపా!

మ. తొలి దైవంబ! మఱెంత చేసితివి! పుత్రుం డన్న పుత్రుండు నా
వలఁ గాంతారముఁబట్టి యిప్పటికినిన్ బావమ్ము కాలేదు లో
పలనే యిట్టులఁ జేసి తేమి కరుణాపర్యంతముల్ నీదుచేఁ
తలు వేఱొక్కనృపాలవంశమున లేదా? నీకుఁ దాత్పర్యమున్

మ. ధరణీనాయక! పెద్దభార్య యిదిగో తా దుఃఖముంబొందె శ
ర్కరిలక్షీరముగాని నోర్తెరచి వేకైకోవె! యారార! శ
ర్కరిలక్షీరపుగిన్నెయే పగిలెనా? కౌసల్య ముంజేసె నే
దురితం బా దురితంబు సర్వమును నీతో నిండెనా! భూమిపా!

మ. అసిధారావ్రతుఁడైన రాముఁ డిపుడేలా రాఁడు తాతా! సుమం
త్ర! సమూహ్యాఖిలవేత్తృపారిషదతీర్థా! మాకుఁ దండ్రీ! వశి
ష్ఠ! నరే! రామునిఁగొంచుఁ దెండు సముపోఢంబైన యత్యాహితం
బు సమస్తంబును జెప్పి తెండు రఘురామున్ వీతకామున్ సుతున్

వ. అంత నసంస్కృతశిరోజాత, సితసిచయధారిణి, నిరంతరవదబ్బాష్ప ఝరవిదూషితారుణలోచన, ప్రాణసహితయయ్యుఁ బ్రాణరహితఁ బోలినయామెను నిరస్తసమస్తభూషణ, ముఖంబునందు మాత్రము కుంకుమంపుబొట్టుకలది కైకేయీదేవి, రాజును రాణిని డగ్గఱుటకు భయపడుచునున్న యామెవంకఁ దనచూపు మఱలగాఁ గౌసల్య య్యాక్రోశించి యిట్లనియె

క. ఓయమ్మా! కైకమ్మా
నీ యాడినమాట ఫలము నెక్కొనెఁ గంటే
మాయురె! నీతోపాటు ధ
రాయోషయుఁ గూడ విధవరాలయ్యెఁగదే!

క. నీకోర్కె నిండినది మఱి
నీకన్నులు చల్లఁబడియె నిఖిలధరిత్రీ
శ్రీకరిగమందు వేలఁగ
నాఁకొని యూరేగనమ్మ! యో కైకమ్మా!

శా. నాకేమీ! పతితోడ నగ్నిచితిపైనన్ బ్రగ్గెదన్ నీవు నీ
యాకారంబును భర్తృహీన మగు సర్వాశాప్రపంచంబు న
స్తోకశ్రీకత బాపుకొంచు మఱి నీతో వచ్చు నీధాత్రి, వ
ల్లీకోదండమహీజమూర్తి కొడుకే లేన్ గానవా నీకమున్

ఆ. నీదు నసుఁగుబిడ్డ నీరజాతాక్షుని
నతని నీవు నడవి కంపినావు
నాదు ననుఁగుభర్త మేదినీనాథుని
జాగి నేనుగాని చంపినాను

శా. నీ పుట్టింటనె యుండె నీకొడుకు తన్వీ! యెల్లకాలంబు నీ
వా ప్రేమం బఖిలంబుఁ జూపితివి నీలాంభోదమాలాచ్ఛవి
క్షేపాకారుఁడు రామచంద్రుడయి, నీచిత్తంబు నీరీతి ని
క్షేపంబై చనుదెంచెఁ జూడఁగదె నీచేతన్ ఫలం బెట్టిదో? ౨౭౦

ఆ. అతివ! నీవు చేసి నట్టి జోగులమైతి
మిందఱమును మఱియు నిందఱమును
నిట నయోధ్యలోన నట మిథిలాపురిఁ
దెఱవ! నీదు కరుణ దీర్ఘగామి

చ. జనకుఁడు నల్వపుత్త్రికలు ప్రసన్నరసాకృతి నేను బల్కఁగన్
విని కడునెయ్యపుంగరిమ వియ్యపురాలని నాక చెల్లెలై
చనినటు జూచు, యోగిజనసంసదురోమణి కిట్లు చేసితీ
గనుకని నిన్ను నే సవతిగాఁగొని దానవవంశజాతనై

క. నా బన్న మేమి చెప్పుదు
నా బిడ్డల మేలుజూచి నా కన్నులలో
నేఁ బోసికొంటి నిప్పులు
నా బాములకెల్ల నిన్ను నాటం బలుకన్

వ. అనిన బిగ్గ నేడ్చుచుఁ గైకేయి పోయి కౌసల్యాపాదంబులు పట్టుకొని
మొగం బెత్తి కౌసల్యవంకఁగంచు విధురకంపనూనాధరాధరయై
యక్కా యని నేత్రంబుల గ్రమ్మిన బాష్పంబుల దృష్టిరోధంబుగాఁ
జూచిన నొక్కముహూర్తంబు దిగ్భ్రాంతురాలై పట్టపుదేవి

ఆ. కూరుచున్న యాకె కూరుచున్నట్లుగా
నిలువు నిలువుగాఁగ నీరసించి
భర్తమీఁదనున్న పాణియుగ్మము నెత్తి
లేమఁ గైకఁ గౌగిలించుకొనియె

క అక్కాచెల్లెం డ్రిద్దఱు
నొక్కరొకరు కౌగిలించి యురియుచు నున్నన్
బ్రక్కన సుమిత్ర కన్నుల
ప్రక్కన యానందరేఖ ప్రజ్వలితముగా

చ. ఒక నిముసంబులోన నటనున్న జనంబులబుద్ధియందు మ
ప్పికవడి యంతలోన ననిపించెను బట్టపుదేవి కైకయున్
సుకినలు వేలయేండ్లుగ నసుగ్రవజహార్దము కల్గి యెంతో మ
చ్చికకలవారలై పొరువుఁజెందక యుండిరటన్నయట్లుగా ౨౨౨

చ. ఒక నిముసంబులోన నటనుండిన యెల్లజనంబు బుద్ధిలో
నకటకటా! పురాకృతమహాదురితం బదిగాక యిట్టి కై
కకు మఱి యిట్టి యూహ యెటుకల్గెను గానన మంపు నూహ దీ
పికయయి నిర్లయూహ యనిపించెను సాధుమనోవశంగతిన్

వ. అంత నడిమింటి వైదూర్యసౌధదేహళీరవికాంతోపలతాడిత ఖురాగ్రమ్ములు సప్తాశ్వహరులు సకిలించినట్లు వట్టియాకసంబున నెగురుచు నెందువెదకిన నారఁబోసిన వడ్లు కానరామి బంగరు పిచ్చుకలు క్షుధార్తములు కిచకిచలాడె, సాకేతనగరీశృంగాటకమ్ముల నిస్తిలకులై యల్పపరిధానులైన జనమ్ములు రహస్యంబులాడినట్లు రాజశరీరదహనసంస్కార మేమి యని యాడుకొనఁ జొచ్చిరి, కైకేయీకౌసల్యాసమాగమవార్తాశ్రవణసంజాతకౌతూహల లయిన యుత్తమస్త్రీలు సందుగొందులఁబడి రాజాంతఃపురపశ్చాద్ద్వారంబుల నంతిపురికిఁ బోవుచుండిరి. ఆతపత్రప్రతారిత బలిభుజంబు లొండు రెండు తా మాశ్రయించిన నింబవృక్షశాఖ వదలి కూయుచు నన్యశాఖకుం బర్వెత్తె, పురంబున నగ్నులు లేవు, పసివాండ్రకుఁ జద్దియన్నములె లేవు, తలలుదువ్వి నీళ్ళుపోసి తిలకంబులు వెట్టి క్రొత్తపరికిణీలు కట్టి కన్నెపిల్లల దినము ముస్తాబు చేసెడుఁ దల్లులు రాజాంతఃపురవార్తావ్యాప్రియమాణలై కూతుండ్ర వంకన చూడలేదు

ఉ. ఉగ్రమయూఖతప్త సరయూసరయాంబుతరంగరంగ వా
యుగ్రథితాంబుజాతశిఖరోన్నతపత్రము లెల్ల రాజవం
శాగ్రియసూర్యదుఃఖవిముఖాకృతిఁ జేసెఁ జివళ్ళుమాడి వా
రిగ్రసమానబాష్పమిష రేసె నళిప్రకరాంతదృష్టులన్

గీ. రాజులోఁ బ్రాణములు ధర్మరాజు, రాజు
నుండి తొలగింప నెంతగా నుసురులేఁడో
రాజు వెలిప్రాణములను భార్యలను రాజు
నుండి తలఁగ మంత్రుల కంత యుసురు లేదు ౨౮౧

ఉ. మంతురు లల్లనల్ల బతిమాలి విరక్తివచస్సు లాడి నీ
మంతిను లెల్లరన్ దుదకు మానవనాథుని వీడిపోవఁగా
నెంతగఁ జేసినన్ వదల దింతయుఁ బట్టపుదేవి మంత్రు లూ
హాంతరమేది నిల్వఁ దుద కా యమఁ జేరి సుమిత్ర యిట్లనెన్

క. అక్కా! యీ మోహమ్మే
యక్కజమైనది నృపాలుఁ డరుదెంచునె యీ
ఫక్కి దురపిల్ల దేహము
ముక్కచనున్ సుంత గాలిపోయినయంతన్

ఉ. మేనులవీడి జీవులు గమింపరు పున్నెపులోకముల్ మఱిన్
మేనులకైన సంస్కృతి శమింతురు ప్రేతములైన జీవు లా
మేనులు ధూళిమగ్గుచుఁ గ్రిమిగ్రసితంబులయిన్న నారకా
స్థానము వ్రాసె జీవులకు దాని నెఱుంగవె నీవు రాణివై

చ. పలుకఁడు రాజు చూడఁడును బార్థివుఁ డించుకయైన నిన్ను నా
పలికెనుఁ జూచువాఁడు తనపద్ధతిఁ దానుగ నేగె నల్ల యా
పలికెడివానిపై వలపు పల్కని యీ వెడమృత్యుపైని నీ
వాలుకఁగఁ జేసినన్ వెడఁగవో పయికార్యము లెట్లు సాగునో?

మ. వనితంబై చను నీదుశీలమును నీ ప్రాజ్ఞత్వముం జూచి యే
మన లేరీ మతిమంతు లిప్పటికి సూర్యాంశుల్ వియద్వీధిచుం
గున నిల్పక యొడ్డిగిల్లఁబడె నీకుం గల్గు భారంబు నీ
కనుటే లేదిఁక రాజధానిబహుధాకార్యంబు లెట్లౌనొకో?

గీ. రాజు లేఁడ యిపుడు రాజుబిడ్డలు లేరు
భరతుఁడిల్లు తిరిగి వచ్చుదాఁక
పట్టమహిషి వీవు పాలింపకుండిన
నేమి కావలయునో యీ యయోధ్య

వ. అని తాను గూడ దుఃఖాందోళిత యగుచుఁ జెప్పిన సుమిత్రచేత
రాణి యోసరిల్లఁ జేయఁబడిన మంత్రులు రాజునకు సంస్కారమ్ము
చేసి తైలద్రోణికానిక్షిప్తం గావించిన రాణు లెల్ల ద్రోణికచుట్టుం జేరి

మ. తనపై జేసికి నెప్పుడో తగిలెఁ జిత్తం బంతఁ బెండ్లాడెఁ గూ
డునకుం గుడ్డకు నైన రాఖలము నేఁడో మేము కౌసల్యతో
డను దీపైతిమి భర్తృహీనతకుఁ గంటంజూడఁగానైనఁ ద
ప్పను భూమీశుని భర్తయంచు దురితాభీలత్వ మేపాటిదో?

ఉ. మా కడుపందుఁబుట్టని కుమారుని రాముని గన్న మేము రా
జా! కడుసంతసించితి మయా! నిను భర్తఁదలంచి కానకుం
బోకడమైన రాఘవుని పుత్రవియోగజదుఃఖహేతువై
మాకును నేఁటి నీచనుట మానసముం దహియించుచుండెడిన్

ఉ. ఏ యొకనాఁటిదో వలపు నెంచి నిరున్ స్మరియించుకొంచు నీ
వేయిదినాల కొక్కపరి విచ్చెదు క్షేమమొకండకోసమై
మా యెద బెల్లఁగాచుకొని మన్ననచేసిన నీవు పోయినన్
బోయెను బొమ్మ దూరమగు భూమి వెలింగెడి వెల్గుసైతమున్

శా. మాలోఁ గొందఱ నీవు కానుకలుగా మన్నించి తాక్రొత్తలో
నీలోభంబున మా మెఱుంగులను నిండెం బ్రాతవడ్డంతలో
నీలోగిళ్ళను మేము నందఱము గానే యుంటి మట్లయ్యు భూ
పాలా! మిక్కిలి మాయఁజేసితివి సౌభాగ్యం బయోగ్యంబుగన్

చ. లలితగుణుండెడు మా బ్రదుకులన్ గడతేర్చునటన్న బిడ్డఁగా
నలకును బంచితీవు నయిన న్నిలుపోవక పోయి తేమికా
వలయును మేము నీ యనుఁగుభార్యయుఁ గైకొను తొల్లి భర్తచే
వెలియిడెఁ బుత్త్రిచేత వెలివెట్టును నేఁడు సమర్థ యన్నిటన్

మ. పసపుంగుంకుమ చెడ్డ మా మొగములన్ బాలుండు రాముండు దీ
పసము స్మేరమనోజ్ఞహాసవదనప్రారబ్ధమర్యాదుఁడై
యసకృన్మోహనమూర్తి వ్రేలెడు నృపాలా! నీవు నీ పుత్త్రుఁడున్
మసలంగాఁ జన దూరదేశముల నేమైపోతి మే మిచ్చటన్

క. అని తైలద్రోణికపై
నునిచిన చేతులను బిట్టు నుస్సు రనెడు వా
రిని గని కౌసల్యాసతి
యనియెను మీ రేల దుఃఖ మందఁగ నిట్లై

మ. మును సంభోగమునందు నేఁడు కరుణన్ భూపాలసంబంధమై
చనె మీ కెట్టులొ విప్రలంభ మదియున్ సందీప్తమే నాకునున్
మనుజాధీశుని మీరు నేను బ్రతికింపన్ లేము మీ కేల భీ
తినిఁ గాంచన్ బతియున్నయప్పు డెటులో దీపించు నశ్లే సతుల్

ఉ. మీ కడుపందుఁ బుట్టెఁ డని మేకొను దుఃఖము రామచంద్రుఁ డే
లా? కమలాననల్! మఱియు నాతఁడు పుట్టఁడు పుట్టెనేని నీ
కాకయు లేకపోయెడిదికాదె మఱిన్ భరతుండు రామచం
ద్రాకృతి మీ కెఱింగెదరు తాఁ జనుదెంచిన యంతలోపలన్

వ. సమాశ్వాసిల్లుఁ డనిన నందఱును గించిల్లజ్జావనతవదనలై భర్తృ
వియోగదందహ్యమాన లగుచున్న, రాజస్నేహితులందఱుఁ గొడుకు
రాక తేనిదహనం బంగీకరింపమి చీఁకట్లుపడి రాత్రి సమీపించె

క. అంతఃపుర మంతఃపుర
మంతయు నిశ్శబ్ద మగుచు నపుడప్పుడు సీ
మంతినుల ముసుగు సన్నని
గొంతుల యేడుపులు ముసురుకొనుచున్నవియై

క. పెకలింపఁబడిన మణిదీ
పికలై యామ్రుడముతోడఁ బెట్టిన దివ్వేల్
మకిలిపడి కొడిఁగట్టిన
నొకరును గొడితీయువార లొప్పర యింటన్

క. తగ్గికొని ప్రమిద లంచుల
నిగ్గొనం దివ్వె లేరు నెగసన త్రోయన్
మొగ్గమిని బ్రమిదలోపల
నగ్గికణంబులుగ వత్తు లారెఁ జిఱుపొగ

వ. అట్లు యామినీదేవి బహుప్రయాసపడి తెల్లవాఱిన

సీ. పరమేశ్వరిస్తుతిప్రకటవాచారూఢి
• దైనందినమ్ము మేల్కొనునైన
సాకేతవాసులా జనము లాప్రొద్దుట
హా! రామచంద్ర! హా! హా! నృపాల

చంద్ర! యంచును సన్నసన్న యేడుపులతోఁ
దేలికసిద్దురల్ మేలుకొనిరి
సరయూనదీతటరసాలవనీకిసా
లయనీలగుచ్ఛంబులఁ దనంతఁ

జాటుచేసికొని హరిదశ్వశిశుబింబ
ముదయపర్వతశిఖరమ్ము వదలలేదు
వలసపోయిరో సాకేతవాసు లన్న
ట్లట్టి వీథులఁ దరణి యల్లాడె వచ్చి

ఆ. రాజు నిన్నఁ బోయె రాముఁడు వన మేగె
భరతుఁ డింతవఱకు మఱలలేదు
రాజ్యభాగమున నరాజకత్వాకృతి
కలికిఁ గొంత యాసకలిగె సుంత

సీ. చేటులవలె నైన చేతులతోఁడ వి
ద్యున్మాలికి బర్జన్యుఁ దోలువాఁడు
దున్నినచాళ్ళ విత్తులు చల్లు పిడికిలి
మించుఁ బుర్వులను బట్టించువాఁడు
తండ్రిని బుత్రుచేఁ దరుణిచే భర్తను
సిగ్గఱ నెదిరింపఁజేయువాఁడు
నయథార్థతకును బట్టాభిషేకముచేసి
బుజుగణంబు నధఃకరించువాఁడు

నిష్ప్రయోజనముగ నిండోలగంబులు
తీర్చువాఁడు సిలుగుకూర్చువాఁడు
రాజ్యభాగమున నరాజకత్వాకృతి
కలికిఁ గొంతయాస కలిగె సుంత

సీ. తాను హింసాకృతియై నవ్యయజ్ఞసం
స్కృతమేషవధము దూషించువాఁడు
యజ్ఞకర్తలచేత నాహితదక్షిణల్
పెడఁగ నపహరింపఁ జేయువాఁడు

వృత్తివిద్యలు నాట్యవిద్యలు కులకర్మ
లగుట హాస్యంబున నెగుచువాఁడు
పదుగు రొక్కటఁగూడి పలికిన ననుమాన
పడి శిక్షఁ బరిహారపఱచువాఁడు

సతులయందుఁ బ్రగోత్తస్వాతంత్ర్యములు తెచ్చి
కులవివక్ష లెల్లఁ గూల్చువాఁడు
రాజ్యభాగమున నరాజకత్వాకృతి
కలికిఁ గొంతయాన కలిగె సుంత

సీ. ఆశ్రమధర్మముల్ వ్యత్యస్తముగను వా
నప్రస్థమేగ వనంబు చెఱచు
ధనవంతులను దోచుకొను పేదవారికిఁ
గుఱ్ఱియు వెన్నంటుకొనును, బద్ధ
ఘంటలు కుంజరఘటలు విషాణులు
షాష్టిహాయనములు చనవు పత్తి
నీవీథులందుఁ బండితులైన శస్త్రాస్త్ర
ధారులు ధాత్రిమధ్యమున లేరు

వణిజు లెల్లరను సభాపరాధీనత
నితరదేశములకు నెగుచుచుండు
తేజు తొలఁచువాఁ డరాజకత్వాక
కలికిఁ గొంతయాన కలిగె సుంత

సీ. కామమ్మె దేవతాకారమ్ముగాఁ గొల్వఁ
జేయువాఁడు తపస్సు మాయువాఁడు
తనసేన శత్రుసంతతిచేత నోడింపఁ
జేయువాఁడు మహస్సు ద్రోయువాఁడు
వేదవేదాంగార్థవితతి నిర్మూలింపఁ
జేయువాఁడు మనీషఁ దీయువాఁడు
ప్రోది నానాదేవతాభూషణానేక
పరిపాకకృకవాకువాక్కువాఁడు

పూలు వ త్తరువులు పూతగంధంబు ల
నాగరకతయంచు సాగువాఁడు
రాజ్యభాగమున నరాజకత్వాకృతి
కలికిఁ గొంతయాస కలిగె నంత

సీ. నదులలో నీరు వనంబున గడ్డియు
నమ్మించి భయముచేయంగలాఁడు
అమృతమాహేయీ పయఃతోయము మేర్పడ
గోవుల పొదుగులు కోయువాఁడు
నగ్నిహోత్రమున ధ్వజాకృతి ధూమమ్ము
నిండ్లలోఁ గనిపింపనీనివాఁడు
నిదినాది యని యెవ్వ రేనియు ననుకోను
వీలులేకున్నడఁ గల్పించువాఁడు

చేపలనుబోలె నొక్కరిచేత నొకరి
నుర్విజనులను దినిపించు నుక్కలుండు
తా నరాజకత్వాకృతియైన కలియు
హాపురుషున కయోధ్యపై నాస కలిగె

గీ. నాస్తికులును వైతండికుల్ నగ్నమతులు
ప్రభువుచేతను శాసింపఁబడక భావ
మునకుఁ గల్పింపఁబడక భూమిని జరించు
కలికి సాకేతమునయందుఁ గలిగె నాస

శా. చేతస్సర్వప్రధానుశాసకుఁడు ప్రాక్సృష్టిప్రధామూర్తి ధా
త్రీతీర్థంకరమాళి సర్వజగతీస్థిత్యుజ్జ్వలద్భావనా
స్రోతస్సాగరరాజు స్వామియు వశిష్ఠుం డా వశిష్ఠుండు సా
కేతంబందున యోగదండవిధుతిక్రీడాప్రచండంబుగన్

క. అదలించెఁ గలిని గలియును
మదవిహ్వలధూర్తహాసమార్దంగికుఁడై
పొదలంబడి పోయె స్పృహా
భిదాగదమ్ము పరిహాసవృత్త్యభినీతిన్

వ. అంత మార్కండేయ మౌద్గల్య వామదేవ కాశ్యప కాత్యాయన
గౌతమ జాబాలిప్రముఖు లెల్లరు దీర్చిన పరిషత్తునకెల్లరును జేసిన
విన్నపము లందికొని శ్రీవశిష్ఠదేవుఁడు తా నిట్లనియె.

క. జనకస్మృతి వచించియు రా
మునిఁ దేజాలమ యతం డమోఘవచస్కుం
డనృతచ్ఛాయాహరగుఁ
డును బిత్రువాచాధురీణుఁడును గావుటచే

క. కావున భరతుని గొనిరా
నే వలయున సూర్యవంశ మీమనరఘురా
మావృతమతిలోభముచేఁ
దావల మగుటా? మృషాపథంబున కకటా!

క. వేఁగులఁ బుత్త్రేంతము భర
తాగమనార్థం బనంగ నందఱు ఋషులున్
వాగంగీకృతిఁ జూపిన
శ్రీగురుదేవుం డయిన వశిష్ఠర్షి వెసన్

వ. సిద్ధార్థుఁడు విజయుఁడు జయంతాశోకుఁడు నందనుఁ డనుచారుల
రావించి యిట్లనియె

క. మీ రిం దున్నట్లుగఁ జని
తేరవలయు భరతరాజు ధృతిజవనములన్
గూరిచినలఘురథంబుల
మీ రాకఁ బ్రతీక్ష బ్రతినిమేషము మ్రాకున్

ఉ. లెస్స మొగాలఁ జింతయను లేశముతోఁ చఁగరాదు దేహాళీ
నిస్సరణంబునందునవె నిల్చినవానిని నిల్చినట్లు వ
ర్చస్సుము పేతుఁ దీసికొని రమ్మని నాదగు నాజ్ఞగాఁగ శ్రే
యస్సులు చెప్పి తేవలయు నానలిత్రపతివాక్యవేదులై - ౩౧౯

సీ. మీ పురోహితుఁడును మీ మంత్రులును మీఱర
లాడుమ లెస్సగా నసిగిరంచు
నే మెఱుంగ్గనుగాని యేదియో యవసరం
బైనట్టి పనియున్కి యాడిరంచు
శ్రీరాఘవుని వనీసీమ యాత్రయుఁగాని
పెసరబడ్డంతయు వెలికిఁబోవ
నీకుఁడు జనకుని మృతిమాట జరుగనే
లేదనుకొండు ప్రహ్లాదముఖులు
నొపదలుగఁగొంచుఁ గేకయాధిపునకు భర
తునకుఁ గౌశేయములును భూషణము లొప్ప
నడ ననంతరిత ప్రయాణములఁ బోయి
రండు భోరత్నరాజును గొనిరండు వేగ

మ. అనఁ బాథేయము గట్టికొంచుఁ జని దివ్యాశ్వంబులం దెచ్చి పూ
న్చిన తేరుల్గొని నాల్గు మాని సెలవుం జేకొంచుఁ గౌశేయభూ
షణముల్ భద్రముగల్గఁగా ముడిచి హేషాసూచిశీఘ్రప్రధా
వనవాంఛాహయసంతతిం బఱపి రావ ర్త్స్వననాన్ననలః

వ. సాకేతంబునకు దూరాన వ్రేలాడుచున్నట్లు గనిపించుచున్న పడ మటిదిశంగల తాళ్ళకు నుదీచీదిశగాఁబోయి మాలినీనదిందాటి హాస్తినయందు గంగానదీతరణంబుఁజేసి పడమరకుమళ్ళి కురుజాంగలముననుమగాఁ ద్రొక్కి పాంచాలమ్ముకలు ప్రాపించి కార్యవశద్రుతగమనులు సరస్సులయు నదులయు సౌందర్యమ్ముఁ గాంచుటకు నాఁగక ప్రసన్నోదకయు దివ్యయు నానావిహగసేవితయు జననివాసతీరయునైన శరదండానది నధిగమించి యట నొడ్డున నున్న సత్యోపయాచనము దివ్యమైన వృక్షమ్ముఁ జేరి ప్రదక్షిణించి పునః పునః ప్రణామమ్ము లాచరించి కులింగాపురంబు జేరి పైని నభికాతంబు పోయిరి

గీ. అంత నభికాత మెగి యనంతరమున
బోధిభవనంబునం దుండి పుట్టినట్టి
మహితపుణ్యాంబు వగు నిక్షుమతిని దాటి
రా మహానది యొడ్డునయందు ఋషులు

వ. అంజలిగృహీతవారిమాత్రభక్షకులు వేదపారగు లా ప్రభువులకు దూరమునుండియే నమస్కరించుచు బాహ్లికదేశములలో నుండి పోయి సుదామపర్వతముం జేరిరి.

క. ఆ పర్వతమ్ము శిఖర
వ్యాపృతహారచూడమై యధోఽక్షజపాద
శ్రీపరిణతచూళీమై
దీపించె శిరస్స్రవన్నదీనిర్ఝరమై

వ. చని విపాశాశాల్మలీనదులను త్రోవకంబుకొని పాంథతృషాపనో దార్థనిర్మిత బహుదీర్ఘికలును తటాకములు పల్వలములు సరస్సులు నటవీపథంబుల సింహవ్యాఘ్రమృగద్విపంబులును దాటి

గీ. ముట్టెలను హయాళికి నుర్వు తెట్టెలుగను
గట్టె చిద్రుపలు చిద్రుపలుగాఁగ ధరణి
భుక్తపుణ్యులమైన జీవులు వియత్తు
వదలి పడుఁ దారలట్లుగాఁ బడుచునుండ

క. గుఱ్ఱమ్ముల దేహమ్ముల
వఱ్ఱులగుచు స్వేదబిందుపటలియు నొండొం
డొఱ్ఱితిరిగి యొఱపిడిచేఁ
గొఱ్ఱులవలె నుర్వుకట్టుకొని పోవంగా

ఆ. జీను క్రిందనున్న సీరయుఁ దడిసి ము
ద్దయ్యె మునిగి తానమాడినట్లు
లట్టులయ్యె వార లదలించి గుఱ్ఱాలఁ
దోలుచుండి రెదలు తూలునట్లు

క. పతికార్యగతపరార్థీ
నతఁ డామును దాముగాక నానాదేశ
వ్యతికర మతిక్రమించుచు
జితత్వర గిరివ్రజంబుఁ జేరిరి పెలుచన్ 330

గీ. రాజహితమెంచి నృపకులరక్షణంబుఁ
దలఁచి కులపరిగ్రహానముదాత్తమతులు
విజయసిద్ధార్థనందనుల్ విమలమతులు
సాధుమతి జయంతాశోకసహితు లగుచు

చ. తలపులు కంటికాంతిసుపథంబును బొందకయే యహేండమా
నులు చని సన్నచీఁకటులు నూల్కొను వేళకుఁ గేకయాధినా
థుల నృపగేహముల్ దరిసి తోడన రాక నెఱుంగఁ బంచి రు
జ్జ్వలమతులై ధరామఘవసద్మములందునఁ జేరునట్లుగన్

గీ. అప్పటికె ప్రొద్దుపోయిన దవుట వేగు
లురకగొని రమ్మని వశిష్ఠు లూదిపలుకు
టను బల్కుకుట నిద్రాగతుఁడైన భరతు
మేల్కొల్పు లేదు సంబంధమ్మృదుజనంబు

మ. రఘువంశాంబుధిపూర్ణచంద్రుఁడు తమిస్రాపశ్చిమానేహ మం
దఘభూయిష్ఠము స్వప్న మొందుఁగని క్లిష్టాత్ముండు తోడ్తో వ్యథా
లఘునిద్రాగతి మేల్కనెన్ మఱియు మేల్కన్నన్ గతస్వప్నపా
రిఘఘాతంబులు మానలే దెడఁద నారించెన్ భయక్రాంతిచేన్

చ. కనులకుఁ గట్టినట్లు కలఁ గన్పడుఁ దండ్రి విశీర్ణమూర్ధజుం
డును వెనుకొండకొమ్ము నడిదొంకున వ్రేలుచు గోమయహ్రదం
బునఁబడి తేలి దోసిటను బూనిన గిన్నియనుండి నూనె గై
కొని తెగద్రావుచున్ గనులకోసలు మూఁతవడంగ నవ్వుచున్

చ. నలఁకువ బిట్టుగా వెకిలినవ్వులు నవ్వుచు నువ్వుపిండి ము
ద్దలు తినుచుంబడెం గుతకుతం దలక్రిందులుగాఁగ మున్ని న
ట్టులు మఱి సాగరాంబులు కడుంగడు నింకిన యట్లు నిండు జా
బిలి ధర జారి పడ్డట్టులు పెల్లగు చీఁకటి క్రమ్మినట్టులున్

ఉ. పట్టపుటేన్గుకొమ్ము గునపంబుల బ్రద్దలుకొట్టినట్లు హాఁ
బట్టుమెఱుంగుజ్వాలల శుభంకరుఁడై చను దక్షిణాగ్నిపై
మట్టిని జల్లినట్లు మహిమండలి నాకులు పూలు పిందెలున్
వట్టిన చెట్లు మ్రోళ్ళు కనుపట్టిన యట్టులు తల్లక్రిందులై

మ. పెకలింపంబడి పెద్దశైలములఁ గప్పెన్ ధూమసంతాన ము
ర్వీకళత్రుం డగు తండ్రి నీలవసనావిస్ఫారదేహుండు వా
లికఁ గార్శ్యాయసవీరికాగతుఁడు నోలిన్ నీలదేహాంగనా
నికరప్రావృతుఁడై హసించునటులన్ నిండెన్ దృశావీథిలో

క. ఎఱ్ఱని చీరలు తాలిచి
యొఱ్ఱనిమైపూఁత లొప్ప నృపుఁ గ్రోధముచే
నెఱ్ఱ కనుసెరల దానవి
జఱ్ఱున లాగెను శిరోజసంగతి యెడలన్

మ. ఖరయుగ్యంబురథంబునైఁ జనియె నాఁగన్ దక్షిణావీథికిన్
నరనాథుం డిది యెల్లనుం గనియె స్వప్నంబందు యోజించినన్
భరతుం డా కల సర్వముం దలచి బీభత్సంబుగా నా మనో
తరమం దాఁగను లేకపోయెఁ బితృజాతంబైన వృత్తాంతమున్

ఉ. ఆరఁ బురానుభూతివిషయంబులు బుద్ధినిగూఢగాఢసం
స్కారముచేత స్వప్నములుగాఁ జనుదెంచు నటండ్రు, నీదృశం
బారభమాణమై చనినయట్టిది వృత్తము వాంఛనీయతా
దూరము దీనికిం దొలుత తోఁచదు జీవుని సేకరించుటల్

ఉ. ఈ యఖిలానిలాధ్వముల నెల్లను నిండిన ప్రాణశక్తి తా
నై యొకఁ డొక్కవేళ సకలావరణంబు ధ్వనించు, నెక్కడో
స్వీయము నేకదేశ మగు వృత్తము నొక్కఁడు నన్యదేశ మం
దాయెడ జీవలక్షణసమీపతఁ గల్గిన చోటులందునన్

శా. ఈ కాలాకృతియైన జీవునకు ముందే లేదు, తా వెన్క లే
దే కాలంబును నొక్కఁడై చనుట నీ వృత్తంబు ము న్నైననున్
గాకన్ వెన్కను నైన నిక్కవముగాఁ గావచ్చు నీస్వప్న గా
థాకల్లోలిని జీవవాహిని నిరంతాంభఃప్రవాహార్ద్రియున్

ఉ. ఏ యశుభంబు తండ్రి కగు నే మగు శ్రీరఘురామమూర్తికిన్
శ్రీయుతుఁ డన్నగారు నొకసేగిని గాంచునె, రామచంద్రబా
హాయమితారి తండ్రి కగునా యశుభం బని, కాదయేని నీ
పాయనిదైన పాతుకల వచ్చిన యా ఫలమేమి, చెప్పుమా! ౩౮౪

శా. ఒక్కొక్కప్పుడు స్వప్నముల్ మనసధారోద్వేగసంకల్పవృత్తిన్
జిక్కంబట్టవు నిశ్చితార్థముల వ్యాఖ్యించంతాభరాత్తోహసం
స్పృక్కుల్ తండ్రికి మేలయంచుఁదలఁతున్ శ్రీరాముఁ డాగూపదో
ముక్కుమ్మాకృతి వాని కేల కలుగుంబో! యకళ్యాణముల్

చ. అని యనుకొంచునున్న సమయంబున వేగులరాక బందుగుల్
చని వచియింప స్వప్నమును జారులరాక పరస్పరాహతిం
జని భరతుండు శీఘ్రముగఁ జారులసన్నిధి కేగి రాత్రి వ
చ్చినయది యింతదాఁక ననుఁ జెప్పరు మంచివివేకు లంచునున్

ఉ. శ్రీరఘురామచంద్రునకు సేమమె యంచన సేమమే యనన్
ధారణినేత సేమ మటె తండ్రి యటన్నను సేమమే యనన్
దోరపుటూర్పు విచ్చి భరతుం డనె నిద్దుర లేపరాదటే
వారక యింతదూరమున వచ్చిన సేమముకంటె నెక్కువా?

శా. తల్లుల్ సేమముగాగ నుందురె యయోధ్యావాసు లానందధూ
ర్వల్లీమాలము శ్రీవశిష్ఠుల తపోవర్ధిష్ణులేయన్న సం
ఫుల్లస్వాంతులు వేగులందఱును బెంపుం గాంత్రు నీ రాకచే
నెల్లన్ మేలగు శ్రీవశిష్ఠులును స్వామీ! నిన్ను వే రమ్మనెన్

సీ. అడిగిరి నీ సేమ మఖిలమంత్రులు, పురో
హితులు, వశిష్ఠులు నెన్నియేని
వస్త్రముల్ నగలును పంపిరి నీకును
నీతాతగారికి నేమిధర్మ!
నిన్ను నిల్పినవాని నిల్పినయట్లుగాఁ
గొంచురమ్మనియె నెక్కువఁగ స్వామి
బ్రహ్మసూనవాని మార్తండవంశార్ణవ
శ్వాశ్వేయసక్షీరసగోత్రమూర్తి
కడఁగి తొందఱకల రాజకార్య మేమి
తాను జతగూడెనో చెప్పనైన లేదు
వేగులము మేము నడిగిన వెక్కసంబు
నిదియు జాగింతయును సహింపదు కుమార!

వ. అనిన భరతుండు శత్రుఘ్నునం దిరిగి వృద్ధరాజుకడకుం బోయి 'తాత! తాతలు వశిష్ఠులు దూతలం బుచ్చిరి నేను మా యూరుపోయెద' ననినం గైకేయుండు దౌహిత్రు నాలింగనంబు సేసి శిరసు మూర్కొని ప్రయాణంబు సమకూర్చి మనుమనికి వేయి రుక్మనిష్కంబులుం బదు నాఱువేలు గుఱ్ఱంబులు విశ్వాస్యులయిన మంత్రులను నేనుఁగులను రథములకుం గట్టిన వేగరులగు ఖరంబులను బసిపట్టిపోయి పొదల లోని వ్యాఘ్రంబులం గోఱలతో వెలికిఁ ద్రవ్వ నడుముసన్నని జాగి లంబులను గానుకలిచ్చిన భరతుఁడు తాతగారియు మేనమామయు సెలవుఁ గైకొని రథారోహణంబు చేసిన్న గైకేయుండు భరతుని చేయి రథస్తంభంబు పట్టుకొనిన దానిపైఁ జేయివైచి యిట్లనియె

క. విను కన్నతల్లి కైకయి
నినుఁ గనుటం గృతార్థురాలు నిక్కమ్ముగ నా
యన! నీ తండ్రిని నడిగితి
నని చెప్పుము వేల్పుసేన కండగునతనిన్

ఉ వీరులు రామలక్ష్మణులు పెద్దయుఁ దాతలు తాతలంచు నం
జేరిన వీడిపోవరు నిశీథచరాఖిలధూమకేతులన్
వారిని నేనుగా నడిగినానని చెప్పుము కానుకలందునన్
వారికి నున్న వయ్యవియు వారికి నా యవి యంచు నియ్యవే!

మ. అని శత్రుఘ్ను రథంబునుం దరిసి బిడ్డా! త్రోవ భద్రంబు చూ
చిన యే వస్తువుఁ జూడకే భరతుఁడున్ జింతించుకొంచుండు లో
నన తా నెప్పు డెదో సమస్తమును గంటం గాంచుచుం బొమ్ము పం
చిన యీ కానుకల నీవి నీవు గొనుమా శీఘ్రం బయోధ్యాపురిన్

క. అన నన్నదమ్ము లిద్దఱుఁ
జనిరి జనీనస్తలాప్రసారణిమృదువా
సన లేచు పుంతత్రోవన్
గణగణరథనేమినిస్వనంబులు సెలఁగన్

వ. అట్లు ప్రాఙ్ముఖంబుగాఁ జనిన రథంబులు పూలుదండ గ్రుచ్చినట్లున్న తరంగమ్ములచే నన్వర్థాభిధ సుదామానదిం దాటి యేలాధ్యానగర

సమీపమందు స్రోతస్సు లెదురుతిరిగి వెడల్పెక్కి యొడ్డులు ఘోరమ్ము చేసికొన్న శరద్రూనది నుత్తరించి యపరపర్వతమ్ములు ప్రాప్తించి చెకుముకిరాళ్ళతో నిండి ప్రవాహవేగపరస్పరఘట్టన జనితాగ్నికణములచేత నంతఃశతఘ్నికవోలె నున్న శిలావహా వాహినీని స్తరణంబుసేసి మహాపర్వతంబులు గమించి చైత్రరథాభిముఖంబుగాఁ జనియె, గంగాసరస్వతు లిఱుప్రక్క స్రవించెడు పథంబున రమ్యాతాహ్లాన్నుఁడైన రాచకొడుకు వీరమత్స్యదేశంబులందు భారుండమను వనంబుఁ బ్రవేశించె నంత యమునానదిం దాటె, నాయమున యసమశిలాపథంబునఁ గొండలోయలలోఁబడి పోవుచుఁ బ్రతిపదంబు ప్రపాతవేగంబున నిలువకయుండె నచటఁ గులింగ యను మాఱుపేరున వ్యవహరింపఁబడుచున్న యా నదీ నీరమ్మున దిగిన గుఱ్ఱంబులు కొన్ని చలిచేత బిగుసుకొనిపోయి కొన్ని భూతావిష్టములవలెఁ బ్రకంపమానము లగుచున్న నడవి కట్టెలు తెచ్చి యగ్నిచేసి వానికి శైత్యాపనోదంబుఁ జేసి యందు విడిసి వంటలుచేసికొని యారగించి తజ్జలంబులు కుంభంబుల సేకరించుకొనిపోయిరి, అచ్చటి త్రోవ మహారణ్యమధ్యగామి; భరతుఁడచ్చో నిముసమాగక బలంబులు తఱుముకొంచు వాయుదేవుం డాకాశమున నేగిన ట్లేగె, నమ్మహారణ్యం బతిక్రమించి ప్రాగ్వటంబని విశ్రుతంబయిన యంశుధాననగరంబునందుఁ దరింపరాని భాగీరథిందరించి పైని కుటికోష్ఠికానదిని బలములు దాటించి ధర్మవర్ధనమైన తోరణంబు కుడినగమునందుఁబోయి జంబూప్రస్థముం జేరె నంత వరూథ మను ముచ్చటమైన పల్లెఁజేరి దాని నానుకొనియున్న పూఁదోటయందు మజిల విడిదిచేసె నచట బయలు దేరి తూర్పుదిక్కుగాఁబోయి యుజ్జిహానానదీతీరప్రియకతరూద్యానములుసేరి శడిమిష్టామంజువాసనల మఱిగి మజిలని మత్తాశ్వంబుల మత్తవారణంబుల ముందుండి తీయించి యుజ్జిహానం దాటె; దారిపొడుగునఁ దీర్థంబులు సేవించుకొంచు నితరములైన పెక్కు కొండవాగులు దాటు నేడఁగొండలఁ బెఱిగిన గుఱ్ఱాలచేతఁదరించుచు ఘాస్తిపృష్ఠకమను గుటికయు నతివర్తించి లౌహిత్యనగరంబునఁ

గవీవతీతరణంబుసేసి యేకసాలంబున స్థాణుమతిని వినతమున గోమతిని దాటి కళింగనగరంబున వనంబు ప్రాప్తించి యలసిన వాజుల నూడందీయక యారాత్రియెల్లను ప్రయాణంబు చేసి యావనంబు దాటి యరుణోదయవేళ

సీ. రిపుశతఘ్నిమహాగ్నిరీఢావినిర్దగ్ధ
ధూమసంపిహితమౌ దుర్గమట్లు
శిల్పికృతశ్యామలాల్పమృన్నిర్మిత
క్రీడాగృహసమాజకేతువట్లు
ఝుంఝూవినిర్ఘాతిసంఛిన్నసర్వప
త్రాల్పశాఖమ్మౌ మహాగమట్లు
మఱి రాఁజి రాఁజి క్రమమ్ముగాఁ జల్లాఱి
యసితమై చను నిటుకామమట్లు

చిఱుత వెలుఁగులలో దూరసీమయందు
చలియుఁజప్పుడు లేక నిశ్చలముగాఁగ
నున్న సాకేతపురిఁజూచి యుల్లమందు
భరతునకు నల్ల కదలించు పగిది నయ్యె

సీ. అంతటిపట్టణం బందు వేఁగునన్నైన
నవ్వాడియెంతైన దవ్వువచ్చు
ప్రాతరధ్యయనసంఘాతిరీటస్వనం
బనిలాఢ్య మెంత దవ్వైనఁబట్టు
గ్రామబహిఃప్రదేశామలకోద్యాన
ముల యందు గతయామినుల శయించి
నిరతం బుషఃకాలనిర్గతవృద్ధరా
జన్యరథంబుల జాడలేదు

రుద్ధకంఠసమాయాతరూక్షశోక
రావ మది యుండియుండి దూరంబునందు
నీలపిట్టలు కూసిన ట్లేగుదెంచు
సరయువున సన్నగాలులు చల్లిచినట్లు

ఉ. వట్టివిభూతిపండువలెఁ బాండురమై పొలుపేది యున్నయా
పట్టణముర్ గనుంగొనుచుఁ బార్థివసూనుఁడు సూతుతోడఁ దా
నిట్టులనెన్ గనుంగొనఁగదే మనపట్టణ మెట్టులుండె దూ
రాట్టమనోజ్ఞకాంతి కనరాదు పురాసమయంబులంబలెన్

శా. నాకై వార్తను బుచ్చి యప్పటికినైనన్ వత్తు నన్నట్టినా
శ్యాకోట్టాగ్రమునందు నిల్చి జనకుం డధ్వంబు వీక్షించుచున్
నాకుం దోతురు మున్ను సేవకులు మున్గా వచ్చి గ్రామాంతమం
దా కైసీడల కన్నులం గనరు నేడై యింతగా డగ్గఱన్

చ. పరిచిత మెన్నియైన తడవల్ మును నేనును దాతగారిదా
పురముననుండి వచ్చుచును బోల్చుట పట్టణవీధియానసిం
ధురతరుణీపదాంబుజవినూతననూపురఘంటికారవం
బూనసి శకుంతరావముల నూదుట తా వినరాదు నేటికిన్

మ. బహుజన్మల్ గని నేటి కీ రఘుపతిభ్రాతృత్వమొప్పన్ సుఖా
వహమౌ జన్మముఁ గాంచి తృప్తికను నప్పాటన్ బురావేళలన్
స్పృహతో నిచ్చటఁ గుందురుమ్మలఘుసంప్రాప్తాగురుద్రవ్యభూ
మ హారాత్తాడనధృత్వరీముళరిరంసం గందు, లే దిప్పుడున్

గీ. దోషరహితంబుగాఁగ నింద్రుడు జయంతు
వెడలనడచిన యప్పటి వేల్పువీడు
జోడుగా నున్నది యయోధ్య చూడఁజూడఁ
దోలుమా రథంబును గశాఘూర్ణ్యహముగ

గీ. అనుచు శత్రుఘ్నునింగల్పికొని నిమేష
మాత్రమున నయోధ్యారాజమార్గఘనక
వాటసామీప్యమున కేగి ద్వారముల్లె
తెఱచి రేమెల్లఘుండిన శీరుజూచి

శా. ద్వాశ్శోభాపరిహీణమై నవహరిద్రాకుంకుమానీతభా
నిశ్శేషంబుయు లంబమానసుమవేణీరంగవల్లీయవీ
యశ్శాలీనత తోఁచి గుజ్జములు ముంద్వై యేగ నిర్వాంకలన్
దోశ్శాలుల్ భటరాజి నిల్వరు పురీదుష్ప్రచారంబుగాన్ 3౬౮

ఉ. రేసి పథంబునం బరిహరింతురు కొందఱు దీనమూర్తులై
మానసరదృష్టిపాతమున మన్ననజేతురు కొంద రెవ్వరో
కోసలనిల్చుచుఞ్ నృపునకుంబలె వంగి నమస్కరింతు రా
యానము పొందుచుండ్రు కనినాతన కొందఱు పోరులెంతయుఞ్

చ. కలితకవాటముల్ సుబలికర్మవిహీనము లార్తమూర్తులు
త్పలదళమాలికానిరహితంబులు తోరణముల్ నవాగురూ
జ్జ్వలతరధూపవర్జితవిషణ్ణములుఞ్ భుజికర్మ లేకయుఞ్
వలఁకువగాఁ గుటుంబిభవనంబులు తేజు తొలంగి కన్పడెఞ్

సీ. దేవాలయంబులు దీపధూపవివర్జి
తంబులు, శిఖరహీతంబులయ్యె
యజ్ఞగోష్ఠులు, పూవులంగళ్ళు సుమదరి
ద్రంబులు, విరహితధనము లయ్యె
రత్నాపణములు, పౌరజనంబు పరిదీన
మూర్తులు, విఘటితభోగములయ్యెఁ
జైత్యంబులందు, నిస్వనమాధురీరేఖ
ఘనశకుంతంబులఁ గానరాదు

తరుణశుకశారికాదిపంజరములెల్ల
దాచుకొనిరి పౌరులు గృహాంతరములందుఁ
బ్రొద్దు బారెక్కి గడపల ముగ్గుకట్టి
పట్టి తీసినయట్టి పాపానఁబోరు

ఆ. వెనుక వీథులందు వెసులుబాటుండదు
యడుగుదీసి మఱల నడుగుపెట్ట
నా యయోధ్య మనిసు లందఱు వలసపో
యిరో మనసులయందు నిడిసిచనిరొ!

శా. విఘ్నానేకవిదారితాంతరుఁడు పూర్వోధీమహోదారతా
నిఘ్నాంతఃకరణుండు సంచలదరత్నిప్రవస్థఘాతంబు హ్రా
ద్ధఘ్నుండై చనురీతి సందియము లుద్దండంబుగాఁ బోయి శ
త్రుఘ్నజ్యేష్ఠుఁడు తండ్రి రాచనగరం దుర్వాలె వాయుత్వరన్ వెళ్ళె

క. పిలచినఁ బలికెడు దిక్కుం
గలుగని యా రాచనగరుఁ గని యశనిశిఖా
జ్వాలనమునఁ జూడినట్టులు
వెలవెలనగు మోముతోడ వెక్కస మగుచున్

చ. ఒరిపిడి నెట్టకేలకును నుస్సు రటంచును లేచి కాళ్ళులున్
విరిగినయట్లు తల్లిగృహవీధుల దారిని బట్టిపోయె డ
గ్గరిన జనంబులైనఁ గనఁగా మదిపుట్టక యే విపత్తు చే
కురినదో రాజు రాజగృహకోటిని దాటి నిగూఢుఁడౌటకున్

ఉ. తాఁ జని యాగతిం గనిన తల్లిగృహంబులుకూడ దీనతా
భాజనమై యొకింత కనుపట్టని సేవకులైన ముంగిటన్
రాఁజెడు శోకవహ్ని గృహరాజిఁ బ్రవేశమునంది తల్లికై
యోజనఁనొక్కయొక్క గది నుండినదో యని చూచి చూచుచున్

చ. తుద కొక చావడిన్ జరరతోయదసన్నిభమైన దుప్పటిన్
గదిసిన మోహముగా ధరణిఁ గాయము తూలఁగ నున్న తల్లి స
మ్మదమునఁ గాంచి యామె పదమండలి శీర్షము చేర్ప నెవ్వరో
కదిసినజాడ తోఁచి మఱి కైకయి కన్నులువిప్పి చూచుచున్

సీ. హా! ధరణీశ! హాహా! దైత్యమథన సౌ
రచమూప్రణీతపురస్స్యభాగ!
హా! కైకయీప్రాణ! హా! కైకయీసమా
రబ్ధదుస్తంత్ర నిరస్తప్రాణ!
హా! హా! యనుచు బిట్టు నావటిల్లి యొకింత
కా దుఃఖపుంబొంగు నాఁచికొంచు
నాయనా! కబురంపనారటోయీ నీకు
నెవరుపంపి రటన్న నేనెఱుంగ
నుఱుక రమ్మనినట్లు నన్ గలిపి తెమ్మ
టందు పంపిరి కాబోలు నేల పోయెఁ
దండ్రి? యే వ్యాధివచ్చెను? దండ్రిఁజూడ
నైన నే నోచుకోఁబోతి నంచుఁ గొడుకు ౩౨౮

చ. జనకుని దుఃఖభారవివశంబగు గుండియతోడి రామచం
ద్రుని గనకుండ నాకిచటఁ దోఁచ దటంచును బిగ్గనేడ్చి లే
చిన సుతుఁగాంచి కైకయి విశీర్ణహృదంతర యోయి యోయి నా
యన! నినుఁజెప్ప రెవ్వరును నయ్యది నేన వచింపఁగావలెన్

గీ. శ్రీవశిష్ఠులు నన్ను శిక్షించుటకును
నీకు నిజమైన వార్త నందింపలేదు
తల్లి యని యింతకున్ మున్ను తాల్చినట్టి
యడుగు లంటినచేతులు కడిగికొమ్ము

చ. అనుచునె కైకయీవదన మందునఁ దైన్యము కన్నులందునన్
గనలును దేహమందునను గంపముఁ గల్గి తనంతఁ దాను గా
దనినటులన్ వచించె సకలావని నీకయి చేసిపెట్టితిన్
గొని ధర యేలికొమ్ము తనకుం బ్రియమైనది రాచబిడ్డకున్

చ. ఇలపయి రాచవానికి మఱెవ్వరు లేరు జఘన్యుఁడైననున్
బలయుతుఁడైన రాజ్యపరిపాలన వానిది రాజ్యలోభవి
హ్వలమతి కాని రాచకొడు కాతఁడు రాజకుమారుఁడా! ధరా
వలయగతోగ్రలోభము ధ్రువం బగు భూప నృపాలకోటికిన్

చ. కలిగిన రాచవానికిని ఖడ్గమువంటిది నీతి, నీతిచే
గెలిచిన గెల్పు ఖడ్గమున గెల్చిన దానికి లొచ్చుగాదు దో
ర్విలయమహాప్రతాపశిఖి శ్రీప్రభుఁ డా రఘురాముఁ గత్తితో
గెలువను రాదు, నీవునయి గెల్చితి రామునిఁ దల్లి నీతిచే

చ. అనయము రాచవానికిని నన్నలు లేరును దండ్రి లేఁడు మె
త్తనియెదతోడి రాజనుఁడు ధారణికిన్ దనకున్ సహస్రయో
జనముల వాఁడు, బంధుజవిషాదము పుట్టినరాచబిడ్డ పు
ట్టను దగుఁ బాఱులింటనో! కడంకను మూఁడవజాతియింటనో

చ. ఉరకయ తండ్రిపోయె నని యుమ్మలికంబున వంతగూరినన్
దిరిగియు రాఁడు తండ్రి యరతింజని ప్రేళ్ళకు నందుచున్న యు
ర్వర నొకమాఱుగాఁ దతకరంబును జాచి గ్రహింపకుండ బి
త్తరపడి తాఁకఁబోయినను దవ్వగుఁ జేతికి నందకుండనున్ ౩౮౧

ఉ. కాదని తండ్రిదుఃఖమునఁ గమ్ములు వార్చెదవేని గుండెకున్
శ్రీదివిషజ్జగచ్చరణశీలిని తండ్రిని నీకు నాకునున్
ఖేదము చూపు గుత్తగొను ప్రేమమునం గననౌట ధైర్యసం
పాదనచేయు మీ యెడఁదపండిన పున్నెపుఁబంట మాన్యమై

శా. ఈ రాజ్యంబును గాని నీవు కొనినన్ హేలాధనుశ్శ్రీకళా
పారావారుఁడు రామచంద్రుఁ డిసుమంబ బట్టించుకో, డాశ్రవ
ప్రారూఢాకృతి వానిపక్షమునఁ జెప్పంగల్గుదున్ రాజ్యల
క్ష్మీరంహఃపరికృప్తి నీ తెగువ సంలీఢంబుగాఁ జేయుమీ!

గీ. అనిన భరతుఁడు శ్రీరాముఁ డవనినాథు
ననుఁగు నైన జ్యేష్ఠాపత్య మాతఁ డేల
దీనిఁ బట్టించుకోఁబోవఁ డైన నేను
బోయి కనుగొందు ననఁగఁ గైకేయి నవ్వి

సీ. కొనిః యెందుఁబోయి కన్గొందువోయీ! ధరా
జాని నీ తండ్రి నిస్సంశయముగ
వలదని యనఁడు శ్రీపతి వనీవాసంబు
సలుపఁబోయెడు నిమేషములయందు
నన్నుచోఁ జాలు నటంచు మీ నాయన
మోమునందున బిట్టు మోము పెట్టి
చూచి చూచి నిజంబు, చూఁడిపోయినది నా
గుండియ కాలుష్యకుధరమనని
నన్నుఁ దిట్టుటయే కాని నలిననేత్రు
రాముపల దనఁ డాయె శ్రీరామమూర్తి
వనము లేగి యీనాటికిఁ బక్షమయ్యె
బాలుఁడా! నేటి కిది కృష్ణపక్షనవమి

గీ. అనిన భరతుండు శ్రీరాముఁ డడవి కేల
నేగె జనకుండు నుఱికి నిన్నేల తిట్టె
ననినఁ గైకేయి యిట్లనె నట్టు లసుగు
ముట్టిపడివచ్చుఁ బుట్టు పూర్వోత్తరంబు

క. అది యెప్పటిమాటో ము
న్ను దైత్యసంస్ఫోటవేళనుఁ శ్రీపతి యొ
ప్పిద మగు తేజమ్మది బ
ల్లిదమై కౌసల్య పవ్వళించదు బరుపై

ఉ. అప్పటిమాట నీ జనకుప్రాణము కాఁచితి నేను రాజునుం
దెప్పిరి నన్నుఁ గోరుమనె దిట్టరి కోర్కులు రెండు కోర్కెలే
దెప్పుడు నాకుఁ గాదనిన నెప్పుడొ కోరెద వెండి యంటి నా
యప్పుడు నిప్పుడైనయది యా యిరుకోర్కుల వేళపాటుగా

శా. నీపై నాకును లేనిప్రేమ యది నిండెఁ మంథరాదాసికిఁ
నీ పల్యంకిక దానిపల్లకి యటే నీకోస మాకోర్కులఁ
వ్యాపింపించితి నీవు రాజగుట యొం డా దైత్యసంహారగా
ధాపాండిత్యసముద్రమూర్తి చనఁ గాంతారమ్ము రెండై చనఁ

మ ఒకయేడా! పదునాలుగేండ్లు మఱి నీ పుర్వీమహారాజ్యముఁ
మొకమోటం బనిలేక యేలుకొనుమీ భూపాలుఁడా దుఃఖవా
రికదంబంబులు నేళ్ళుకట్టి సుడులై రీణత్వముంబొందే నా
యన! శ్రీరాఘవ! లక్ష్మణా! జనకజా! యంచుం బరిభ్రాంతుఁడై

క. అన భరతుఁడు తండ్రియు ల
క్ష్మణా! జనకజా! యటంచు సంతాపం బే
లను బొంద రామచంద్రుఁడు
చన రామా యంచు వగవఁజనుగా కనినఁ

ఉ. కైకయి బిగ్గగాంచి తుదికన్నుల, ధాత్రిని నీకు నేలు ధీ
శ్రీకత కల్గు రాముఁడు వసింపని నీదు నయోధ్యలోపలఁ
గైకయి కాక జానకియుఁగైకొని లక్ష్మణుఁడుఁ వసింతురా?
యాఁకున నీనెలుఁ వదలి యాకని యందునటోయి భూమిపా!

క. ఆ లక్ష్మణుండు లేమియె
మేలగు శ్రీరామునంత మేలు కలఁడు వాఁ
డాలీఢచాపలస్తక
మాలాజ్వాలాశరాళి నున్నించునటే!

ఉ. చక్కగ సీతకున్ ధృతియొసంగను నక్కఱ లేదు లక్ష్మణుం
డొక్కెడనుండియుండి యెదియో ప్రళయంబును జేయు నన్న భీ
యక్కఱ లేదు కోసలములన్నియు జన్నియపాలుగాఁగఁ బైఁ
జిక్కనిమిన్నెగోడల్ కలఁక చెందని వన్నియ నారగింపుమా!

మ. నిరతంబున్ ననుఁబెంచి నావలన సంతృప్తిం గనన్ లేదు మం
థర నీవై ధరనాల్గుకొంగులు మఱింతన్ బట్టినన్ బందిరిన్
దిరుగంజల్లఁగ నీ విహారమగు ధాత్రీమారపర్యంత సా
గ్రరశీతానిలధూతమందవిచలద్ఘోరాలకామోఘమై

మ. అన దిగ్భ్రాంతిని బొంది నిల్చి భరతుం డా మాట లాలించుచున్
దన లోగుండియ స్పందనం బఱిన నంతన్ మాట జిహ్వాగ్రమం
దున యత్నంబునఁ దెచ్చికోలుగ నన్ ద్రోణీపరిస్పర్ధిలో
చనుఁడై గ్గొంతుకలోన నుండవలె శుష్కంబై పెగల్పంబడన్

ఉ. పేరిమి నిన్నుఁ దల్లియని పిల్తున యింతటి గాలిమాట నా
పేరున నేలకట్టితివి పెద్దయు రాముఁడు పత్రమైనచోఁ
దోరవు నేను నీనెయగుదున్ విడియా కగునంత ధూర్వహా
త్వారభమాణమై చనెడు నంతటి చిక్కన లేదు నా యెడన్

క. నే నెఱుఁగ లేన వైతిని
మానసమందొక్కడదియు మఱి యడిగెద ని
న్నీ నీవు చెప్పువైఖరి
నానంబట్టను ద్వదీయమగు వాగ్రీతిన్

మ. నను నిందించెదొ సంతసంపడెదవో నామేలు నేరీతి కో
రినదా చుండెను నీ యెడంద రఘుమూర్తిన్ రామచంద్రున్ నిజం
బునకున్ గానకుఁబంపు నంత పగ యీ బువ్వంబు నీ కెట్లు తోఁ
చెను శ్రీరాముఁడు నీదు లోచనపురస్కృత్యానమద్దీపమై

ఉ. పుట్టినపాటనుండి ననుఁ బొందదు నీదగు ప్రేమ యూరకే
యుట్టిపడెన్ విచిత్రముగ నున్నది, మైనను నీవు నా కహో
పట్టముగట్టి తిప్పటికిఁ బట్టునకుం జనుదెంచెఁ దల్లిలో
గుట్టగు ప్రేమ, మైన నిదిగో ధరయేటి కహో త్రిదండికిన్ ౪౦౦

క. నిను దూయరాదు కత్తిం
జనని వగుట దూసికొందుఁ జండతరాసిన్
నను నేన రాజ్యలక్ష్మీ
ఘనపరివేత్తగను నన్నుఁ గల్పించుటకున్

ఉ. మాటలఁబట్టి నీవు రఘుమండను గానకుఁ బంపుఁగోర్కి గుం
జాటన లేనిదానివలె నాడెదు మంథర వచ్చి పెద్ద ని
న్నాఁటి బలాత్కృతింబఱచి 'ఊఁ' యనిపించిన యట్లు చెప్పె దీ
మాటలు నమ్మ రెవ్వరును మంచితనం బభినీతిఁ గల్గునే?

శా. అస్వర్గ్యంబు నశిష్టపారిషదయోగ్యం బీదురూహంబు స
ర్వస్వప్లోషణ మెట్లు నీకుఁగలిగెన్ రాముం డసూద్యానవీ
ధీస్వాద్వీమయమూర్తి స్త్రీహృదయమే దివ్యం బనూహ్యంబు నూ
హాస్పైర్యంబు త్రిమూర్తులుం దెలియలే రన్నంత గాఢంబు నై

క. మన కాయువ్యము మఱియున్
మన కారోగ్యంబు గాగ మన్నించితిగా
ని నిరుపమానశుచాదీ
నను గౌసల్యను దలంచినావే చెపుమా!

శా. నేనే రాముఁడ నాయనే భరతుఁడున్ నీవే రఘూత్తంసుఁ గ
న్నా నం చెంచుము నేనుబోవలయుఁ గాంతారంబు నెట్లుండునో
నీ నానాపథగామియౌ మనసు పండెంగాని యాలోచనా
హీనత్వం బది యెంతదుష్టఫలమే నీముంగిటం ద్రవ్వెదున్

మ. అనినం గైకయి యిట్లనెన్ దగుదురా! యన్నా! మఱీ వేగి కా
నన మేమాదువు రామచంద్రుఁడనినన్ బ్రబ్ధాంశు తేజోవినూ
తననారాయణమూర్తి శాసితపమస్త్రప్రాణి నీ వేగు టా
లేనిదా నేగుట యొక్కఁడా? భయసముద్రంబయ్యె నీమాటలున్

గీ. అనిన భరతుఁడు నీమాటయట్టులున్న
దిన్ని కంతులు గోసితి నెఱుఁగ నింత
బాధ నా కంఠికోసినప్పటి విధాన
నన్నయట్టుల మఱి రాముసందు ప్రేమ

శా. ఇందాలస్యము సేయరాదు మఱి నే నిందున్నచో నెల్లరున్
గందుంబల్కెదరేమొ నాపయిని భాగస్వామినింజేసి నీ
ఛందప్రక్రియ, నేనుగాఁగఁ జని కౌసల్యాగృహంబుల్ ననుం
బొందంజాల్ను నీదు వంకరతలంపుల్ నాగఁ బ్రార్థించెదన్

క. నీ కడుపున నేఁ బుట్టితి
వాకొనరాదొక్కమాట పాపిష్ఠులనన్
వాకొన వచ్చునటందురు
గాకా మార్గంబు నాకుఁగా నేల ధరన్

శా. ఏ పాపంబును నీవు చేసితివొ యా యీ సర్వనిష్కారమున్
నా పాలంబడె నేను నీకడుపునం జన్మించు దోసంబుచే
శ్రీ పద్మాక్షుఁడయైన రాఘవుని నే సేవించెదన్ బోయి వాం
ఛాపృశ్నింబలె నన్ను శ్రీపతి తలంచన్ రాద యేనాటికిన్

మ. ఒకమార్గంబునఁ జూడ నీదగు దురుద్యోగంబు నా మేలుకో
రకఁ గోరెంజుమి సర్వకోసలధరారాజ్యంబు పాలించు స్వా
మికి నాభక్తిభరంబు తోఁచెడిదె కామింగాక యీ నేలకే
లిక వీవే యని స్వామిఁదెచ్చెదన యోలిం భక్తి దీపింపఁగన్

శా. నీతోఁబల్కుటకూడఁ బాపముగ నిండెన్ నా మనోవీధి న
య్యో' తల్లింబడి యిట్టులున్కికి సమస్తోపాస్యులౌ దేవతల్
నా తాత్పర్యమునెంచి నాయెడ క్షమానాందీకరుల్ గావుతన్
జేతంబెల్లను బెద్దతల్లి వగపుం జింతింప సంప్లుష్టమౌ

గీ. నేను రఘురామునంత ధన్యిని నిజంబ
కాను నేనేమి యెవ్వఁడుఁ గాఁడు నేను
వనికిఁజనుటన్న నీకెంతో బాధయయ్యె
నే! మహాధన్యి పోవలెనేమి చెప్పుము

చ. తనకొడుకన్న తీపి యదె దానికిఁ గోసలభూమినాథుకూఁ
తునకయును లేదొ చంచదపతోకకు స్వర్గవిరక్తైనసుండఁబో
మును శతమన్యుఁ డొక్కపరి భాగతుఁడై చనుచుండ గోరువె
చ్చనివగు బాష్పముల్ తనువుచాదినఁ దాఁ దలయెత్తిచూచుచున్

గీ. కనె నడుమువంచి తలవాంచి కదలరాని
తోఁకకుచ్చుగ బాలేందుధూర్తహాములఁ
గనుల నీర్గార్చుచున్నట్టి కామధేను
నంత మఘవుండు తల్లి! యే మమ్మ! యనిన

చ సురభి వచించె నో నముచిసూదన! సర్వజగంబుఁ దిం కిక్
గరిసెనమైన యీసురభికానుపుకాక మఱొండు లేదొ దు
ర్భరమగు నీ త్రిలోకపరిపాలన మందున నౌను గాదు నా
జరుగదు నిర్దయత్వ మనుజసంతతి చేయుట యట్లు చూడవే

సీ. రెండుజాముల యెండ మండిపోవుచునుండెఁ
గాడి విప్పఁడు పంటకాపతండు
జతబక్క యెద్దుల సంతరించి బిరాన
నాగేలు తానేల సాగఁదీయు
నటితిపుండై కాడి రొంటిపిడిచాలక
ముసరుకొం చీఁగలు ముద్దిచేయుఁ
బొడిచెడు నురిసినపుండైన పృష్ఠభా
గమ్మునఁ బెనుములుగఱ్ఱతోడ

నాదుబిడ్డలకైన యింతటిది పాటుఁ
జూచి నాకంటినీళ్ళలు స్రోతసులుగఁ
బాఱె నేమందు ననెఁగాదె, పట్టరాద
తల్లిశోకంబు బిడ్డల త్రచ్చుఁజూచి

గీ. తల్లివేలుపుగిడ్డిసంతాన మపరి
మితమ యేకైక దేశసమ్మితము పుత్ర
దుఃఖ మాగను గాకున్నఁ దోర మేక
పుత్రదుఃఖమ్ము కౌసల్య పూను నెట్లు

శా. ఇన్నాళ్ళాయమ రామచంద్రవిరహాహేయవ్యథాఖిన్నయై
యున్నంజూచెడి దిక్కులేదు చని నేనోదార్చెదన్ దల్లినా
యన్నం దెచ్చెద వానికిం బ్రతిగ నేనై పోయెదం గాననం
బెన్నన్ దద్విరహాంబు నేఁజని ప్రభుం డ్వేతేరునల్లంతకున్ ౪౧౯

మ.. అసినం గైకయి కాంతికనన్నల సుతుం బ్రాలంబముక్తాచ్ఛవిం
జనఁగా లోచనకాంతిఁజూచి మహీరాజ్యంబందు వైరాగ్యమేఁ
చిన నీకుం బదిలంబ రాముఁడు వనీసీమన్ నివాసంబు కోం
గునఁదాస్సైఁ ముడికట్టె ముల్లెవలె నీకున్ వచ్చునా? చూచెదన్

ఉ. తెచ్చెదవేని నామనసు దెప్పరమైనది సంతసంబునం
దచ్చెరువొప్పఁ జూచెదన యాతనిఁ బొమ్మనఁ దీక్ష్ణదృష్టియై
పచ్చివిసంబు వెట్టితివొ ప్రాణము మళ్లనియట్లు నింతగా
మచ్చరమేల పూనితివి మామకసోదరభావదుర్వ్యథన్

గీ. నువ్వుగింజంత ప్రాణము నూతిలోనఁ
బడినఁ బగ్గము మెడఁ జుట్టువడిన నగ్గి
సోకినను బోవు నింతటి నూడుకొనెడు
రక్కసతనంబునకు మేలురాశి చావు

శా. హాహా! నీకును వేయిదండములు నా పుత్రత్వమున్ బ్రేతపీ
ఠీపర్యంతము నన్నుఁదోలినది సాధీయున్ రఘూత్తంసు వ
న్యాపర్యంతము యాశ్రయించెద నటం చాకైకయీపుత్రుఁ డు
ర్వీపర్యంతము పోవు వేగగమనవ్రీడావిధూతిం జనెన్

మ. చని కౌసల్యాగృహంబు ముంగిట మనశ్శంకాసమేతుండు ని
ల్చి నిమేషం బొక లిప్తలో నెద పెకల్చెన్ శంక శంఖావదా
తనివేశంబగు నాయెడందఁ గొని పాదద్వంద్వమం దుంచెదన్
నను మన్నించద యేల తల్లి యుని వెంటన్ లోనికింబోయినన్

శా. శ్రీరామున్ మును గర్భవీచికను బాల్చెన్ నేఁడు హృద్వీచికన్
శ్రీరాముం ధరియించెనా వెలుఁగుతోఁచెన్ మోమునందుం బయః
పారావారతరంగరేఖవలె శోభం గన్న కౌసల్యా దే
వీరీణాస్యను గాంచి పాదసవిధక్షోణీప్రణామంబుగన్

శా. భూమిం బిట్టుగఁ జేపకట్టుగఁ బడెంబో నారికేరంబునా
నోర్ష్మమెదూకము నూడిపడ్డదనఁ దా నుద్విగ్న కౌసల్య భీ
షీమూధాక్షులఁ జూచి నీ వెవరవో యీ లెమ్ములెమ్మన్నఁ దద
ల్లీ! నీబిడ్డఁడ నేమిచేసితిని తల్లీ! యిట్లు గుర్తింపకన్

గీ. అనిన భరతుని గొంతులోనన వెలుంగు
రామచంద్రుని గొంతుజీరను నెఱింగి
నాయనా! వచ్చితివటోయి! నా యనుంగ
లెమ్మటంచును సుతుం గౌగిలించె రాణి

చ. తొడపయింజేర్చి తాం గరంబు దువ్వి మొగమ్ము స్పృశించి కన్నులుం
గడలుకొనంగం బ్రేమ నుబుకంబును బూనుచు మోముజూచి యె
ప్పుడు చనుదెంచినా విచటం బుట్టిన నన్ని యెఱింగినావె త
క్కొడవలె నయ్యె నిచ్చటను క్రిందును మీదునుగాంగ నన్నియున్

క. మీ తాతగారు సేమమె
నీతిచెడిన రఘువులిండ్ల నెక్కొనువార్తల్
మీ తాతలిండ్లం దెలిసెనె
చేతోరీథావిధావిశేషము లకటా!

వ. అనిన భరతుండు

శా. తల్లీ! తాతలు శ్రీవశిష్ఠులును వార్తన్ దాంచియే పంపి రీ
యెల్ల న్నాకును వారికిం దెలియరా దిచ్చోటి యీరద్ది యో
తల్లీ! నే నిటవచ్చి యీ సకలవార్తామూలదేవీగృహం
బుల్లాసంబునం బోయి వచ్చితిని దుఃఖోద్గారిబాష్పచ్ఛటన్

మ. అనం గౌసల్య యదేలరా యనుంగ! రాజ్యంబెల్లం బ్రాప్తించె నీ
కును నీతల్లి నృపాలనీతిధిషణాకూలంకషప్రక్రియన్
జనెంబో రాముండు వేఱుమాట యది యీ సంప్రాప్తమా సర్వధా
రణి నిక్షేపముగాంగ నేలుకొన వోరా! దుఃఖమేలయ్యెనాన్

. భరతునకు నీళ్లు గిఱ్ఱునందిరిగి కనుల
దొలుతం గౌసల్యతొడదిగి దోయిలించి
యమ్మ! నన్ననవలసినయట్టిమాట
యా యిది? యొకింత భేద మెంతయ్యె నీకు

శా. ఇన్నాళ్లింతయు మత్సరంపడను దల్లీ! రామునింగూర్చి నే
నెన్నంబడ్డ విధాన నీ కడుపునం దేనైన జన్మించియే
యున్న న్నన్నిటువంటిమాట యనెదో యోచెల్లి! కౌసల్యబి
డ్డ న్నే నంచును వచ్చు నోటికి వరిష్ఠం బాచు నా కెవ్వఁడున్ ౪౩౪

వ. అని ప్రక్క నిలంబడియున్న సుమిత్రం గాంచి

గీ. రాఘవాంతఃపురావలిరధికభావ
పాలనీ! యిట్టు లన్పింపవలెనె నీవు
కూడనుండి తల్లికి బిడ్డకూడఁ జేదు
వెట్టు కాలమ్మె మిక్కిలి బెట్టిదంబు

శా. ఏ యొక్కింతయు నీఁ డెఱుంగకయె తా నింతైన దవ్వేగునా
యీ యోషాకృతదుష్టనీతిపథమం చీ రీతి మీరే మదిం
బాయం బెట్టర యేని యెవ్వరియెదం బాయుఁ మఱీనింద స్వా
ధ్యాయం బై చను నేల సందియ మయోధ్యాసర్వమార్గంబులన్

గీ. ఇందుఁ బూచికపుల్లంత యెఱుఁగనట్టి
భరతునింగూర్చి సందేహపడెడువారి
కెఱుఁగనా నేను రాము లోకేశు నెట్లు
చూతునో వానియందు నా సూటి యేమొ!

మధ్యాక్కఱలు:
ఎవఁ డార్యుఁడగు రాముఁ డడవి కేగుట యెఱుఁగునో వాఁడు
తవిలి శాస్త్రానుగబుద్ధి తన్ను బొందని జోగి వాఁడు
నవసూతికను గోవుఁ బాదనాళంబునం దన్ని నిహతుఁ
డవు వాఁ డసాధుకృతి సుకృతాత్తలోకాళికిఁ గాక
సేవకుచే దుష్టకర్మఁ జేయించి చెడునట్టి వాఁడు
భూవిభుఁ బితవలె జనముఁ బ్రోవ నా భూమీశు ద్రోహ
భావంబునం జూచువాఁడు పడయు నే పాపంబుఁ బడయు
నే వాఁడు శ్రీరాముఁ డడవి కేగునో యెఱుఁగునో వాఁడు
క్రొవ్వి తాఁ బన్నులు గొంచు క్షోణిదక్షుఁడుగాక కఱవు
నివ్వటిలం జేయు ధారణీపతి నెగడు నే త్రోవ
నెవ్వాఁడు శ్రీరాముఁ డడవి కేగుట యెఱుఁగునో వాఁడు
త్రవ్వుకోఁగలవాఁడు వాఁడు తత్పాపరాశి యంతయును
బుష్పమా యజ్ఞదక్షిణలు మునులు చెప్పాట కడ్డదిడ్డ
మవ్వొత్తుగా నాడువాఁడు యుద్ధ్వాన ధ్యోర్ధ్వి నధర్మ
మెవ్వమిఁ జేసెడువాఁడు నోగియాను రొలసి యట్లగుచ
యెవ్వఁడు శ్రీస్వామి యడవి కేగుట యెఱుఁగునో వాఁడు ౪౪

క. నే నెఱిఁగి రామచంద్రుఁడు
కానకుఁ బోవుటకు నైనఁగాని విధుంరా
నూనవపదివ్యదర్శన
మానందధు వంత శత్రువా నా కకటా!

క. నే నెఱిఁగి రామచంద్రుఁడు
కానకు నేగుటకు నేను గ్రత్వర్థపయ
స్సానను గురూపదేశ
స్థానభ్రంశంబు వొందఁ దల్లీ! యింతఁ

ఆ. కాల నావు తగులఁ గాల్లాడ గురువును
జెలిమియందు ద్రోహచింత సేయ
నమ్మి యాడుమాట నడిపింప వీధిని
నెఱిఁగి నేను రాముఁ డెట్లు చనును

గీ. అయ్యో తల్లీ! కృతఘ్నుని నన్నయ ట్ల
క ర్త నన్నట్లు త్యక్తాత్ముఁ గలుషశీలు
నన్నయట్లుగ నంటివి యట్టివారి
యెఱుక రాముండు కానకు నేగుఁగాని

చ. అనయము దారపుత్రులు క్షుధాతురులై విలపింప మృష్టభో
జనుఁడగువాడు తుల్యకులసంపద మాలిన యాలు తెచ్చి సం
తునఁ గులకర్మకుం జెడిన దుష్టుఁడు వారలు రామచంద్రునిఁ
వనికిని బంపునూహగలవారలు త్రేతఁ గలిప్రచారకుల్

ఉ. శ్రీపతి కానకుం జను నెఱింగిన యాతఁడు యోగ్యగేహినీ
వ్యాపృతజీవితాధ్వమునయందున సంచ్యుతుఁడై యపత్యరే
ఖాపరిహీణుఁడై నడుమ నాయువు త్రుంచుక పోవువాఁడు వాఁ
డై పసివాండ్ర యంగనలయందున గొంతులు నుల్మి చంపెడుఁ

గీ. అని తనయదోషమతి నుపన్యాసగతి స
రోషమతిఁ జెప్పి కౌసల్య యాత్మశోక
భావసాగరవేలాశుభంకరుండు
భరతుఁ డాననదైన్యవిభాసికాఁగ

క. కౌసల్య కుప్పగూలి శి
శ్శూ! సంత్రాసంబు పొందకోయీ! నేనుఁ
నీ సముద్ధారఘనోభా
వాసమసౌభాగ్య మెఱుఁగనైతినొ యేమో!

ఉ. బిడ్డవు నిన్ను నేనడుగ బెట్టిదమా క్షమియింపుమంచు నే
ర్పడ్డ విచిత్రసంఘటన పాతుక భావఝరీనికృష్టనై
యెడ్డ చలించి యాడితినొ యేమొ యటంచును దోయిలించి చూ
పడ్డముగాఁక బాష్పఝరమై చదినోవ్యకురా! కుమారకా!

మ. మఱి మీ నాయనతోడ వేల్పమలు సంసారంబు నేఁజేసి నే
నెఱుఁగంబోనటె మీరు రాఘవులు తండ్రీ! యెట్టివారో వృథా
తెఱవల్ క్లిష్టవచోఽనుకూలమతినీతివ్యాకుల గ్లాని నా
నిఱుపేదైన మనస్సు పాటుచెడెఁ దండ్రీ! శోకసంఘట్టనన్

ఉ. ఉగ్రమయూఖమండలగతోజ్జ్వలతేజుఁడు శాంతిమూర్తి నీ
యగ్రజుఁ డిట్లు కాననములందునఁ బట్టిన గుండియన్ సైలై
వ్యగ్రతకన్న దుఃఖమున నాగక యంటినయా దయాపరా
యుగ్రమణీయసాధుతరమూర్తుల రాఘవులం దలంపకే

క. అన భరతుండును చిఱుబీ
తున నాయమ దోయిలించు దోసిలి విడఁదీ
సిన చేతులు చేతులలో
నన యుండఁగ దైన్యమిళితనయనుండయినన్

గీ. దగ్గరకుఁదీసి కౌసల్య బిగ్గ కౌగి
లింప భరతుండు గంధఫలీదళాభ
మైన కౌసల్య చేతుల నద్ది కనుల
నట సుమిత్ర పాదంబులయందు మ్రొక్కె

వ. కాంచుకేయులఁ బిలచి సర్వామాత్యులకు వార్త పుచ్చి మొగసాలఁ
గొలువుతీర్చి సభామధ్యమున నిట్లనియె ౮౫౬

క. నే నూరలేన యన్నయుఁ
గానలకుం జరుగుటాది కలిగెను ధరణీ
శానుఁడు జ్యేష్ఠాపత్యాశ
చానిర్గతప్రాణుఁడయ్యె సంక్లిష్టమతిన్

శా. నాకుం దల్లి యటంచుఁ జెప్పఁబడుఁ గాంతాదుష్టసంకల్పరీ
ధాకూటస్థుని గాఁగ నన్ జనము లాడన్ వచ్చు నట్లాడి నా
శోకోదర్భుధసామిధేను లయి మచ్ఛుద్ధాంతరంగంబు జ్వా
లాకుండంబుగఁ జేసిరన్ బ్రదుకు మేలా నాకు యోజింపుఁడీ!

క. మీ రంద ఱెఱిఁగినదియే
ధారణిపతి నన్ను నామెదగ్గర నుంచం
గోరకయ కాదె తాతల
యూరున ననుఁ బెరుగనిచ్చె నోగి నినాళ్ళన్.

చ. నిరతము నామె కే నెవరొ నిక్కము నాకును నామె యెవ్వరో
జరిగిన దిట్లు నేటికిని జంత ఘటించెను, సర్వధాత్రి మా
యిరువురి మధ్యఁ బొందిక రహించిన కైవశి నూహనేయ నా
శిరమున నోరుపెట్టికొని చెప్పిన నైనను విశ్వసింతురే

ఉ. బాహిరవోయె నీ భరతుభావ మటంచును నెవ్వరైన సం
దేహపడంగ నేల సమితిజ్వాలనోగ్రశిఖాధనుష్కుఁ డై
దేహునియల్లువానిఁ గొని తెత్తును మీకయి యిత్తు నాశర
వ్యూహము విత్తు నామె కుటిలోహాలు సర్వము ద్రెత్తు నెల్లెడన్

క. నే నడవి కేగు కొడుకును
దా నయి రఘురామమూర్తి ధారణి నేలం
గానైన కొడుకుఁ జేసెద
భూనాయకుముద్దుభార్య పొగులన్ వగలన్

శా. తా నిర్మించిన మట్టిసౌధము తనంతన్ నేల మట్టమ్ముగా
నైనన్ జూచి దివాంధమై యఱచుఁగా కాయమ్మ యాయమ్మ యెం
తైనన్ భగ్నమనోరథాకృతిని దానై చన్న నా దుఃఖలే
శానం బట్టదు నా యభాగ్యకృతదోషప్రాప్తనిందాచ్ఛటన్. ౨౬౩

చ. ఎవరికొ శోకమొక్కఁడుగ నెప్పుడొ వచ్చిన వచ్చు నిందయుఁ
దవులు నదొక్కఁడే పరిణతంబుగ రెండును నొక్కసారిగా
గదిసెను నన్ను దేనికయి కందుదు జ్యేష్ఠుని కానపోకకా?
యవనిపతిప్రణష్టబోధమునకా? జననీకృతకచ్చరానికా?

శా. స్వాధ్యాయాగ్నిహోత్రప్రచారణములం బ్రత్యాహమై సత్రియుఁ
విధ్యగ్నిక్రియుఁ బ్రత్యవాయమయి కావిఁ యాయజూకుండు తా
నధ్యాత్మార్థ్యమునందు విచ్యుతుడునై యంతం బరిభ్రాట్టు సా
న్నిధ్యం బందర యంత దుఃఖనిబిడాగ్నిజ్వాలికామాలకుఁ

క. అట్టులైన భరతుఁ గనుగొని
నిటాలఘటితైకయోగనిభృతాగ్ని మహా
వటలీల్లాకృతి శాంత
స్ఫుట తేజస్సు శ్రీవశిష్ఠముని యిట్లనియెఁ

ఉ. చాలును సర్వజంతుసహజం బగు దుఃఖము పట్టిపోకు ము
ద్వేలశుచాప్రతారణము దెప్పరమైనను దండ్రి పుణ్యలో
కాలికి నేగు కర్మ తొలి నాచరణీయము తైలకుంభముఁ
బ్రేలెకు తండ్రి! నీ వనుసరింపుము సద్యఉపేతకార్యముఁ

వ. అనిన మహాత్ము లెల్లరు నానీతతైలద్రోణికాపనీతరాజకళేబరు
లయిన భరతుండు నానారత్నపరిష్కృతు భూమిశయాను దండ్రిం
గాంచి

గీ. ఒక్కపెట్టున నఱచి యో యుర్వినాథ!
నేను భరతుండ నరుదెంచినాను దండ్రి!
యెంతదయ లేవు కానన మేగె నన్న
యని గతించితి నా హేతు వంది కాదు

ఉ. తాఁ బెద్దతల్లి యెంచిన విధంబున నీవును నెంచినావొ యీ
జీబుల్కొన్న సంఘటనచేసిన చేఁత లనూహ్యమయ్యెఁ దం
డ్రీ! బధిరుంబలెన్ నిలిచె దేటికిఁ బూర్వపుప్రేమ పోయె నే
నే బయకారి కాన యిది యెంతయు నిక్కము నమ్మవే ప్రభూ!

క. నిన్నడిగినా నటంచును
మన్ననగాఁ జెప్పు మనియె మా తాత! యిదిఁ
విన్నావో! యాయన మా
టన్న నీక్షి గౌరవంబు లవి యేమయ్యెఁ

శా. పాపం బేమనవచ్చుఁ దండ్రి మరణావస్థాగతుండై తో
నా పైపెచ్చునఁ దూలుచేఁ దులసినీళ్లైనఁ గళంబందు ని
ల్లే పోయంగను నేమి కర్మఫలమో యే నైన లేనే ధరా
నేపథ్యాభినవాభిరాముఁడును లేనే లేఁడు శ్రీరాముఁడుఁ

మ. మహనీయంబులు ప్రాణగుప్తములు ప్రేమస్థానముల్ రెండు నా
కహహా! యొక్కఁడు పోయి కాననములం దల్లాడు నీ యొందు నీ
విహలోకంబును దాఁటిపోయితివి తండ్రీ! వజ్రపక్షేయోగ్రదు
ర్గహవా దుర్గము శత్రుసైనికుల ఖడ్గవ్యత్యయం బైనటుల్

క. వచ్చెదను దండ్రి యొడిలో
మచ్చిక నిదురింతు నంచు మది నెంచిన నా
హెచ్చరిక తలఁపులన్నియు
ముచ్చిరఁబోయినవి యడవిమూలల యందుఁ

మ. ఒకనాఁ డారఘురామమూర్తి ననుఁ బ్రేమోద్గారినేత్రాంశుసే
చకుఁడై యిట్లనెఁ దమ్ముఁడా! ధరణిరాజ్యం బెల్ల నీవేలు మూ
రక నే నుందును నామమాత్రముగ నారా! నీవు సాకేతకా
తుకమై పోతివి తాతగారి గృహమందుఁ నిత్యవాసంబుగఁ

ఉ. తమ్ములమీఁద నా దొరకుఁ దార్కొను నచ్చపుఁబ్రేమతోడి హా
క్యమ్ముల నిట్లు పట్టునని యర్థ మెఱుంగఁగలేన మైతి నన్
గమ్మినయట్టి మందమతిగాని యథార్థవచస్కు వాని వా
క్యమ్ముల కాభిముఖ్యముగనై చనుదెంచు మహార్థసంతతుల్

చ. అని విలపించు రాజసుతు నంత వశిష్ఠులు చూచి య్యాయి నా
యన! గతమెల్ల యర్థమును నందున ఖిన్నులు కారు పండితుల్
కనుగొను ప్రేతకర్మవిముఖంబుగ నుండెన యిన్నినాళ్ళు నీ
వనలశిఖాప్రణీతసుకృతార్ఘ్యము చేయుము తండ్రిగారికిఁ ౪౭౭

వ. అనిన భరతుండును శత్రుఘ్నుండును చీరకొంగులఁ గన్నీళ్లు తుడుచు
కొంచు స్నాతులై వచ్చి ఋత్విక్పురోహితాచార్యప్రతానేక కర్మ
కలాపంబుల విచ్ఛిన్నాగ్నిహోత్రశాంతులును యాయజూకుఁడైన
రాజు నంత్యకర్మకుఁ హితంబులైన యనేకశిష్టకర్మలును గావించి
రాజకళేబరంబు శిబికారూఢంబు చేసిన

క. పదినాళ్లుగ లోఁగోసన
నదుముకొనిన శోకరావ మది పొంగి వియత్
పదమెల్ల నంతిపురమున
నదవదలయ్యెఁ విక్రుష్టమై హృదయంబున్

సీ. ఇన్నాళ్ళుగాఁ దలకు నూనె రాయక
నన్నచిట్లిన శిరోజముల తుదలు
మొగములపైఁ వ్రాల ముంజేతులం దోయి
లించి మోములు నావరించు హస్త
యుగ్మంబులన్ రాజు నువిదలు మూఁడువం
దలయేఁబదుండ్రు విహ్వలత బిట్టు
రోదింప భరతుండు స్రుక్కి వారికి దోయి
లించి యేడ్పులు నివారించి పట్ట
మహిషిని సుమిత్రనుం బతిమాలి యోర్చి
వేలు లక్షలుగాఁగను వెంటవచ్చు
పౌరసంతతిగా నంతఁజేరె సరయు
వునకు నుత్తరసైకతభూమియందు

గీ. చనిన భూమీశదహనసంస్కార నిత్య
కర్మలైనన్నినాళ్ళు నక్కట! యయోధ్య
యిసుము మంత్రించి చల్లిన యెడలఁ ద్రాఁచు
కదలికం బోలె దుఃఖనిష్కంపమయ్యె

చ. ఇటియుచు నిత్యకర్మఘటియించి దినంబును నన్నదమ్ము లి
ద్దఱుఁ జనుదేర నిండ్లకు విదారితమానస యై లతాంగియో
తెఱిలి విశాలరోదనము దెప్పరమై చన నిల్చి యున్న యి
ద్దఱు నిలుచున్న యట్లె నిరతస్రుతిబాష్పదృశాంతులై చనన్

చ. నవయుచు నట్లనే పదిదినంబులు చేసి దశాహకర్మ శా
స్త్రవిధిగ సల్పి యంత కృతశౌచుఁడు సల్పెను శ్రాద్ధకర్మలన్
నవమణులన్ ధనంబులు ననంతములై చను నాలమందలన్
గొనకొని యిచ్చె బ్రాహ్మణులకున్ మృదువాససముల్ మహార్ఘముల్

గీ. అంతఁ బదుమూఁడవ దినంబునందు సంచ
యనము సేయుచు భరతుఁడు నమితదుఃఖ
వేగతాపితుఁడై చితావిద్ధభస్మ
మూలమునఁ బడి బూదియఁ బూసికొంచు

ఉ. ఆవురుమూచుఁ దండ్రి! యిదియా పొనరించితి నన్ను రామచం
ద్రావృతదుఃఖవేగ విగతాసువనై వెలివెట్టినావు న
న్నానవల నేమిచేసితినయా! జగదీశ్వరిఁ బెద్దతల్లి నో
హో విభు! పక్షపాత మిది యొప్పునె జ్యేష్ఠకుమారునం దిటుల్

శా. పోనేపో నిక నే నయోధ్యకు వనీభూముల్ మఱిల్లె చనం
గానా నాకును నవ్విపోయెదరుగా శా మూఁక సాకేతదే -
శానేకాకృతు లేమిచేసితి వయా యన్నన్న నా గుండెలో
నానాధారము కత్తిచొన్పితి దురంతక్లేశసంబాధిగా

క. ఓ నా నయ్యా! తండ్రీ
యే నెలయుం దిరుగకుండ నేనో నాకై
నానాభక్ష్యమ్ములు భూ
పానిధు లంపెదవు తాతసదనంబులకున్

క. ఆ యంతప్రేమ యేమై
పోయిన దే నింక బ్రదుకఁబోవను దండ్రీ!
వే యగ్నిలోనఁ జొచ్చెద
మాయురె నా యంతరాగ్ని మండించదయే

మ. హిమవత్పర్వతమంత ధైర్య మది నా హృద్వీధి మున్నుండె ధా
త్రిమహీశానుఁడు నాదు తండ్రి కలఁ డంతే నంచు నా యెల్ల ధై
ర్యము నయ్యయ్యొ శ్మశానభస్మ మయి నా యం దింతగా భీతి న
ర్యము దుర్భేద్యత నాక్రమించినది యప్పా! యింక నేమాదునో?

మ. తోఁటల్ వారిన గుండెతో నగుచు శత్రుఘ్నుండు నాయన్న ద
గ్గఱి తా వెక్కుచు నన్ను నానుకొని దుఃఖ ప్రోథ వైశ్వానరం
బెఱియింపన్ మదియెల్లనుం గుములగా నెంతేని మంత్రుల్ వృథా
పఱియల్ వాక్యకుఁ డంచు సోదరులఁ జెప్పంజొచ్చి యోదార్చుచున్

చ. మఱి యిది బాగుగాఁ గలదు మానవనాథునిఁగూర్చి యిట్లు గా
సుఱిసిన రాజు నస్థి సరయూజలసంగతి యెట్లు గల్గు పె
ల్లుఱికినయెడందతోడి దనుకూలసురాలయనీతిగాదు క్రీఁ
డెఱుఁవగుఁ బ్రేతకర్మ మతితేఁకువ సేయుక తండ్రిగారికిన్

మ. అని శత్రుఘ్నుని నన్నగారి విడనీయన్ శోకపుంబ్రాగు త
గ్గిన నాయిద్ద అమాత్యసంభృతులు సాకేతంబు సంతఃపురం
బును జేరఁగడని రాజుస్థలు సురాంబుల్ సేస్తునం చూహ సే
సెను గైకేయిసుతుండున్నుం ద్రుతరథాసీనుండు నల్లంతలో

శా. శత్రుఘ్నుండు రథంబుఁ జేరఁజని నిశ్వాసంబులంబుచ్చి యీ
గోత్రత్రావగ్రహ మేల మాన్పరు ధనుష్కోటీవిరాఘాటచా
రిత్రుల్ శ్రీరఘురామలక్ష్మణులు వారీబన్నమత్తేభులై
ధాత్రీశానుని సత్యవాక్యవశతాతంత్రతంబు పాలించిరో

ఉ. ఆరయ నిట్లు చెప్ప సమయంబున బండి మొగంబు వెట్టు ప్రా
గ్ద్వారమునందుఁ గుబ్జయును గానఁగనయ్యె సమస్తభూషణాం
భోరుహాక ష్ఠదర్దురవిభాసిశరీరసమార్ద్రచందనో
దారవిలేపపంకపరిదర్పితసూకరమూర్తి యంతటన్

ఉ. కుట్టిన రత్నముల్ కలుగు గుడ్డలు చుట్టిన మద్దిమొద్దునాఁ
జెట్టుమొదల్ ధరిత్రిఁ బడఁజేయఁగఁ గట్టిన త్రాళ్ళవోలికం
బెట్టిన మేఖలల్ గలిగి పెద్దయుఁ జూచెడి వారికన్నుఁ తే
ల్గుట్టినయట్లు వచ్చె నొడ లూచుచు మంథర పెద్దరోలునా

క. సీ! పాడుముండ వచ్చెద
వా! పాపపుశకునపక్షి! యని ప్రతిహారుల్
దీపింప వెంపిబెత్తము
లాపన్మూలంబు దాని నదుముచుఁ ద్రోద్తో ౪౯.

చ. రఘువుల వంగసంబునను రాలిన దియ్యది తోఁకచుక్క యి
ద్ది ఘృతము కైకయీశిఖిపతిన్ మతిత్రోవల గుంటనక్క యీ
యఘమతి దీనిమోము జ్వలితాగ్నిని మాడినపెంకుముక్క తా
మఘు జనియించి పుబ్బఁబడె మాడును దీనితలంపు లన్నియున్

క. మా యంతిపురము పట్టిన
దీ యెనుఁబోతైన చీడ యీ ఢాకిని కై
కేయింబడివచ్చిన నాఁ
డే యెఱుఁగుదు మేదొ కొంప కెత్తు నటంచున్

మ. అనుకొన్నంతయుఁ జేసె బట్టుకొనుఁడా యంచున్ మహారజ్జుబం
ధనముం గైకొని దానిఁగట్టి మతిసుప్తంబైన కోపాగ్ని యె
ల్లను గుబ్జాగతదర్శనంబునను జ్వాలల్ రేఁగ శత్రుఘ్నుఁడుం
డిన యచ్చోటికి నప్పగించిరి వరాటీబద్ధనున్ మంథరన్

క. ప్రభు! సర్వపాపకర్మ
ప్రభవం బిది దీనిచేత రాఘవు లిల్లై
రభయతఁ జరించునే దుం
దుభివలె నై దీని గ్రుడ్లు తోడఁగవలయున్

మ. అన శత్రుఘ్నుఁడు శోకకర్పితుఁడు నేత్రాంతంబు తీక్ష్ణంబుగా
వన మేగెన్ ప్రభు వైన స్వామి పిత దుర్వారుండు నిట్లయ్యె శా
కిని నంతఃపురిఁగొంచు రండిదె పతంగిన్ యోగ్యశిక్షాపథం
బునకుం దెచ్చెద నంచుఁ బోయెను జనంబుల్ మంథరం గొంచురాన్

క అరదము తోలింపకయే
భరతుఁడు నిలఁబడియెఁ గుబ్జ బహురోదనదు
ర్ధరవార్షుకదర్దురని
ర్భరరవమున నింటఁ బెద్దరద్ది యొనర్చెన్

శా. ఆగగ్గోలున కెల్ల గుంపులుగ నై యంతఃపురీసర్వకాం
తాగుచ్ఛంబులు చేరఁ గేకయపురీతఃప్రాప్తకుబ్జాసఖుల్
వేగ క్లిన్నముఖాంతలై యఱచుచున్ విక్రాంతితో వచ్చి యీ
యాగం బెంతయు బాగు గాఁగలద కట్టా! కుబ్జ యెట్లయ్యెనో!

గీ. పాము చుట్టమ్ము పడగయుఁ బగయటన్న
ట్లామెతగ నుండె నేను కుబ్జావధంబు
జేపు మా యెల్లరియు మృగయావధంబు
నంచు నానావిధంబుల నాడుచుండ

శా. తా శత్రుఘ్నుఁడు రక్తనేత్రములఁ గాంతాపాళి వీక్షింప నా
క్రోశం బొప్పఁగ వారు మాకు గతిలేరో యెవ్వ రీ కోటలో
రాశీభూతకృపాత్మ కోసలసుతాప్రాలంబమును గాంతు మం
చాశంసుల్ చని రంతఁ గోపవివశుండై తాను శత్రుఘ్నుఁడున్

ఉ. మంథర జుట్టుపట్టుకొని త్రొక్కి స్థలి నీడ్చుచుఁ బోవుచుండఁగా
మంథర కాళ్ళఁ జేతులను మట్టసి యందిన సర్వవస్తువుల్
బంధురరీతిఁ ద్రోయుచును బగ్గముపాడుగఁ జేయుచుం జనున్
సింధురసత్వ దారి విరఁజిమ్మిన ముక్కలుగాఁగ నన్నియున్

చ్ఛు[illegible]గ తెల్లన్ నుసికాఁగ చీర చిరుగన్ నద్ధంబుగా దేహమున్
సిగలో వెండ్రుక లూడిరాఁ బరిగతస్వేదంబు త్రొక్కి యెల్లఁ దీ
ర్పుగనై కాలువకట్ట నీడ్వఁబడి నుర్వుల్ గ్రక్కు నా దాసి బి
ట్టుగఁ గైకేయిపురోధరిత్రిఁబడ నెట్టుంబొంది నిశ్చేష్టగాన్

చ. పెరికిన వాలుచేతఁగొని పెల్లగిలంబడు నీసు తెట్టుగా
భరతునితమ్ముఁ డిట్లనియె బమ్మెరవోయెద వేల చూడు నీ
దురితపుటల్లికన్ మొదటఁ దోఁచిన దారపుటుండ గొంతుక
త్తెర యిడెదన్ మఱుఁడ్డముగఁ దె మ్మెవరో కనుగొందు నిచ్చటన్

గీ. పాలు త్రావెదవా? లేక ప్రత్తివిత్తు
లం దినెదవా యటన్న శాంతిం దగి ప్రతి
దానికిఁ దలూఁచు రాముఁడఁ గాను నేను
సాఁగ రామాజ్ఞఁగట్టు లక్ష్మణుఁడఁ గాను

చ. భరతుఁడఁగాను ధీసహజబంధురశాంతిసమేతుఁడన్ మిమున్
దరిగొదఁ గత్తివాదర నుదారమనస్కలాఘ్యు రాముని
దిరిగి యయోధ్యవీథులకుఁ దెమ్ము, సుఖంబుగఁ గూరుచుండి యు
ర్వర సకలంబు భోజనపరంపర చేయఁగ నెంచుచుంటివో ౫౧౦

క. తిన్నది క్రక్కించెద దు
ష్టన్నిన్నును గుజ్జ నేను సాహోద్యముఁడన్
న న్నెఱుఁగరు మసకప్రుఁద్రాఁ
చ నీన్ని మీ యూహ లెల్లఁ జూడింతుఁజుమీ

వ. అంత శత్రుఘ్నుం డేగుటయు నంతఃపురగతదాసీజనంబు గొల్లు మనుటయుఁ గైకేయీపరిచారికలు కౌసల్యాగృహాభిముఖంబుగఁ బరుగెత్తుటయుఁ గాంచి భరతుండు రథంబు డిగి శత్రుఘ్నుని వెదకుచుం బోయి కైకేయిని నిందించుచు మంథరం జంపఁబోవు తమ్ముని వారించి యిట్లనియె

శా. ఓయీ! దాసిని జంపు టెంతపని? కాదో తల్లినిం జంపెదో
యే యే దుర్గుణముల్ కలట్టిదియొ కానీ! తల్లియే యాఁగదా
చేయంజాలక యూరకుంటిననె రాజీవాక్షుఁడౌ రామచం
ద్రాయత్తంబగు భావ మేర్పడదు భద్రా! చూడుమీ యింతకున్

క. కొనగోటి మీఁది పని రా
మున కియ్యది తలఁచుకొన్న మొగిఁ దూష్ణీంభా
వనిభృతుఁడై చనె నాగతి
వనీధరిత్రి కే తపఃప్రభాకృతమతియో!

క. ఈ మర్కటిచెలు లందఱు
ప్రామించుకొనంగఁ జనిరి పట్టమహిషికై
యా మాత యేమి యనునో
ప్రేమించెదుఁ దల్లి శత్రువితతుల నైనన్

క. రా పోదమని ప్రకోష్ఠ
వ్యాపృతహస్తుండు భరతుఁ డతనిం గొంచున్
వే పోయె గమనరేఖా
వ్యాపితకోపాగ్ని పథమునందు వెలుంగన్

క. చని తండ్రియస్థికలు కై
కొని పటుసంగమసుపర్వకూలంకషయం
దున నునిచి యథావిధిగాఁ
జనుదెంచె నయోధ్యకు మలుసంజవెలుఁగులన్ ౫౧౭

క. అయ్యో! సాకేతమునం
దొయ్యనఁ గుబ్జాపరాధవోల్బణవార్తల్
ముయ్యేటులు గావించును
దియ్యపడిర్రి జనులును గసితీరిన యట్లై

శా. భూమీనాథుని కీకసంబులు వియత్పూతాంబులం జేరెనో
యేమో! వేలుపువీట దుందుభిరవం బేపార నానాప్సరో
గ్రామానేకవినూత్ననాట్యసుపరీతోత్సవసత్సభాధ్యక్షుఁడై
భూమీనాథుఁడు పొల్చెఁ గోసలము లూర్పుంబుచ్చ నొక్కింతగా

క. అంతంత నెలయుఁ గడచెను
వంత కరుగగా నయోధ్య పౌరులు నిద్రా
శాంతిం గని రా నాటికి
శాంతమతియు భరతునందుఁ జను ప్రత్యయమై

ఖండాంతము

గీ. ఇద్ది మునిశాపఖండ మాహితసమస్త
జంతుతతికర్మపరిపాకసార్వభౌమ!
సత్యకవి వక్త ముక్త్యాలస్వామి శ్రోత
నేత మీవెల్ల చైతన్యనిభృతకళకు

చ. తెలిసిన మూఢులంచు జగతింగలరే కద వారిలోన ను
జ్జ్వలతరుఁడేను జంతుతతి జన్మలు భ్రాంతులు చావు లన్నియుం
దెలిసియు బిట్టుచీఁకటుల తెన్నున బొప్పెలు కట్టుచుండె నీ
వెలుతురులోనికిం గొనుచు వెళ్ళవె మాళిశశాంకరోచిషా!

రథోద్ధతా

తృప్తమైదుహితృప్రియా! ధీ
సుప్తసంవిదతిశుద్ధతత్త్వా
దీప్తతేజసనదీక్షియా! ని
ర్లిప్తభావవిమలీకృతత్వా! గీ౨౩



షాదూ ఖండము

క. శ్రీవిశ్వేశ్వర! దుఃఖిత
భావసముద్గతనిరాగభావైకలసనా!
కైవల్యవిఘటితజనా!
నీవారశ్లక్ష్ణశూకనిభృతశితతనూ!

సీ. ప్రాగ్దిశామృతసరోవారి మున్గిన వేల్పు
టేన్గు కొమ్ములు పైకి నెత్తె ననఁగ
మాఠరపింగళుల్ మార్తండ పారిపా
ర్శ్వగులు బెత్తంబులు పట్టి రనఁగ
నిరులఁ బైకొను విభాకరుసేన యర్ధచం
ద్రవ్యూహమును దీర్చి నడచు ననఁగఁ
దుదిదాఁకఁ బండిన పొదరేయి గేదంగి
పూ ప్రక్క రేకలు పొడిచె ననఁగ
నురలిచను సూర్యనారాయణోల్బణముఖ
చరమయామినీ మంటపస్తంభ మిట్లె
రెండుగాఁ జీలె నన నుషోరేఖ లొక్క
రెండు లవలీలతాగ్రిమశ్రీ వహించె

సీ. తూరుపుఁ బెండ్లికూతుకు వల్లెవాటు దీ
ర్చిన మధుపర్కంబుచెంగు లనఁగ
చేతికిఁ బైఁ జేర్చుచేయిగాఁ బ్రాక్కాంత
బుజము బూనిన కరాంబుజము లనఁగ
తూర్ణమందేహారతీదంష్ట్రి లూర్ధ్వప్ర
సారమ్ముగాఁ బైకి సాగె ననఁగ
గమలబంధుచ్ఛవి కామధేనువిషాణ
యుగ మంధకారంబు నూఁటు ననఁగ
భ్రాజ వటర పతంగాది భాస్కరులయు
బారిమదులును గూర్చున్న పంక్తిచిత్ర
మన నుషోరేఖ లొక్కరెం డాకసమున
నభయహస్తంబు లెత్తిన యట్లు పొలిచె

సీ. ఆగ్నేయ కౌబేర మగు దిశల్ హత్తిన
మేఘవాహను పాలి మేరగీత
లబ్జినీయావనప్రారంభసముపాత్త
మోహనస్త్రీప్రేమముగ్ధరేఖ
లాదిత్యయుగ్యమూర్ధాగ్రభాగోచ్ఛల
త్సితచామరప్రభాచ్ఛిన్నవీథు
లలయ కత్యంతీనుఁడగు సూర్యదేవుని
తీక్ష్ణకనీనికాదీప్తికుల్య
లనఁగ నుదయాచలాగ్రనిర్యద్ద్విరేఖ
లాకసము మూఁడు భాగమ్ము లైన యట్లు
చీల్చి పాలపరు లట్లు వేంచేసె మింటఁ
బ్రభువుమార్గంబునను సుష్ఠుపఱచు నట్లు

చ. మనసులనుండి మెల ననుమానము సర్వము జాఱిపోయె మో
హనచరణుండుగా భరతుఁ డన్నను నిష్ఠముకల్గి పౌరు లా
తని ధరణీంద్రుఁ జౌటకు నెదల్ మలఁచుక రాజవాక్యపా
లనమును గూడ కారణబలంబుగ నెట్లె మనస్కరించుచున్

ఉ. అంతట రాజకర్తలును నా పదునాల్గవనాఁటి ప్రొద్దుటన్
బంతున నాభిషేచనికవస్తువులం గొని రాజకార్యవృ
త్తాంతవిదుల్ వెసన్ భరతు నందున భక్తివినమ్రు లౌచుఁ దా
మంతట నంతటన్ ద్రుతకృతాంజలు లిట్లనఁజొచ్చి రుమ్మడిన్

శా. మా కెల్లం బరికాంక్షుగా దశరథక్ష్మాజాని భూమిప్రజా
నేకం బన్న మదద్విపంబు నడపెన్ నిత్యంబు సేనానియై
మా కాల్బంటుల వేల్పు సేననువలెన్ మన్నించె నా స్వామి దు
ర్ధీకంబై చను దైవకృత్యమునఁ జేరెన్ స్వర్గలోకంబులన్

ఉ. ఆ నరపాలమౌళి సుకృతాత్తమనోధృతి సత్యపాలనా
నూనవిధాపరిక్రముఁ డనుప్లవుఁ డీ సకలప్రజాలికిన్
వానిని గోలుపోయితిమి పార్థివలోకనియంత దత్సమా
ధానము నీ ధరావహనధర్మము శర్మదమార్గమర్మమై

చ. ఒక నెలనాళ్ళుగా సకల ముర్వి యరాజకమై వశిష్ఠమా
నికి బరువయ్యె మంత్రులును నెవ్వడిఁ బట్టినులేరు నీవు మా
వకయు నభీప్సితంబు మతి మన్నన చేయుము మీరు రాఘవుల్
సకలఘరావలాహకినిసర్గవివస్వమూర్తు లెంతయున్

సీ. ఆ తండ్రిపైఁబ్రేమ యేతాదృశంబు నీ
యందున్నగతి వేఱొకందు లేద
యా యన్నపై భక్తి నీయందు నెగడిన
రీతి యన్యమనోజ్ఞనీతి కాద
యా ధర్మవైఖరి సాధువై నీగుండె
హత్తినయది యచ్చక్రోత్తఫణితి
యా రాఘవుల నీతి సారధారావాహి
నీరూపముంగట్టె నీదు నెడఁద

రమ్ము దయసేయుమయ్య ! ధరాప్రజాళి
పడవవలె రేవునంగట్టఁబడియె రమ్ము
నీవు చుక్కానిఁబూనుము నిఖిలమంత్రి
జన మరిత్రంబులై పోతమును నడుపఁగ

సీ. తాతతండ్రులనాటిధాత్రి నీ చెప్పిన
యట్లుగా మసలు రవ్వంత బెసఁగ
దిక్పాలకులకుఁ గృత మెప్పుడో యప్పటి
నుండి మచ్చికపడ్డ యుర్వి చెక్క
కిటకిటలాడి పోవుటయయ్యె గడియకు
మున్నె శ్రీరాఘవభూమిపాల
పరిషన్మహామంటపంబు, లేవయ్య య
రుంధతీప్రాణేశరూపితావ

నీమహాపాలక ! దశరథాత్మమహేశ
తేజమా ! పూతజలములు తెచ్చి సిద్ధ
ఘటము లుంచిరి చిత్రశిఖండిలోక
మరుగుదెమ్ము మందప్రచారాభిగమన ! ౧౧

క. అన భరతుఁడు భక్తిఁ బ్రబద
క్షిణించి క్రైమోక్షి యాభిషేచనికం బ్రద
వ్యని కాయుంబునను ని
ట్లనె మీ రెల్లరును రాఘవాన్వయభక్తుల్

మ. అవు రాజ్యం బఖిలంబు రామునిది క్ష్మాపాపత్య మా స్వామి యీ
యవనీరాజ్యము దొంగిలింపు మని నన్నయ్యో భవద్వాక్యముల్
సవి నా కంతటి శక్తి చాలదు ప్రశంసావాక్యమై యొక్కటై
తవమూర్తిన్ నను తేనిఁబట్టినటు స్తోత్రం బేల పట్టన్ వలెన్

క. నే దాఁచలేదు వని నేఁ
బోదును రాముండు రాజ్యముం బొందు నటం
చీదారి నాది పదునా
ల్గీదినములు దీని నెవ్వ రెఱుఁగరు వించున్

ఊ. పట్టిన యాభిషేచనికభాండము లన్నియు బండ్లమీఁదికిం
గట్టుఁడు పోయి రాఘవుని గైకొనివత్త మయోధ్యయాఁతయుం
గట్టుకపోవలెన్ జటియుఁగాఁ జనె నెంతటి దవ్వు రాఘవుం
డట్టులె రాజుగాఁగ సకలాధ్వము నంతటిదవ్వు రావలెన్

ఉ. సర్వపదాతిసైన్యమును సర్వహయాళి యనేకపంబులున్
సర్వములున్ రథంబులును సర్వ మయోధ్యఁ గలట్టి సర్వముల్
ధూర్వహ మాచుఁ బోయి నవతోయదగర్భమ్ము దుచ్ఛటాస్ఫుటా
ఖర్వతనూమనోజ్ఞుఁ బతిఁ గైకొని తెత్తము యజ్ఞవహ్నినాన్

సీ. నా యాజ్ఞగాఁ జని యీయెల్ల మీరు భూ
మిప్రదేశజ్ఞుల దీప్రసూత్ర
కర్మకోవిదులను ఖనకుల యంత్రకు
లను యంత్రకోవిదుఁ స్థపతులఁ
గర్మాంతికుల వర్ధకశ్రేణి వృక్షత
క్షకులను గూపకారకులఁ వంశ
కర్మకారుల సుధాకారుల గొనిరండు
దండయాత్రకుఁ బోవుదారియందు

జతనపఱచినయట్టులఁ జనునుగాదె
యీ మహాజనమెల్లను నేగునేని
యనిన నా రాజకర్త లుద్యత్కరాబ్జ
యుగనమోవాక్కులై కన్ను లూడిపడఁగ

క. నీ వాక్కాండవును బ్రజా
భావమహాసాగరంబు పట్టినలోఁతుల్
భావంబున నెఱిఁగిన మే
ధావంతుఁడ వంచు సమ్మదంబునఁ బలుకన్

చ. భరతుఁడు నవ్వి యీదృశము భావము లోపలనుంచి ధారుణీ
వరుఁడవు గమ్మటంచు ననుఁ బల్కితి రీ వెడమాట పొందు నా
విరవిరఁబోయి వారు రఘువీరుఁడు చెప్పినయట్లు యాత్రకున్
దెరువును దీర్చు శిల్పకుల దేశములం జని యాజ్ఞ పెట్టిరన్

ఉ. తొమ్మిదివేల యేనుఁగులతోడి చమూగమనాభియోగ్యవ
ర్త్మమ్మనుగాఁగ శిల్పులు ముదంబున వెంటనె చేయఁజొచ్చి గే
హమ్ములు కూపముల్ నదులయందున వంతెనలున్ ఘటించి మా
ర్గమ్మున నెల్లనుం జదునుగా ఘటియించిరి సేనపోకకున్

గీ. అంత మఱునాఁడు సౌఖశాయనికు లరుఁగు
దెంచి భరతుని నిట్లు స్తుతించినారు
కోటముంగసాల కొడిమె నుద్ఘుష్టమైన
రిభేకాశంఖరావముల్ బోరుకొనఁగ

సీ. మీ రాఘవుల మహోదారశౌర్యచ్ఛట
జిష్ణుని రాజ్యలక్ష్మీపతాక
తనుపుగా నిద్రఁబట్టినదా మహాప్రభూ!
లలితసుఖస్వప్నములును గనిర!
మీ ధరానాథుల మేలియూహాలు సురా
•రామకామగవీ ధురావహములు
ప్రభు! నిద్ర—యన్నంత భరతుండు మేల్కొని
యీ యప్రశస్తకార్యేచ్ఛ మాన్చి

ఁడేను రాజుగాను మానుఁడు పొండంచు
వారిఁ బంపి శంఖభేరికాది
మధురవాద్యములును మాన్పించి నే రాజుఁ
గాన యంచు నింటిలోని కేగ

వ. అంత శత్రుఘ్నుం డన్నగారివిషాదం బెఱింగి యాయనఁ జూడఁ
బోయిన నతనిం గాంచుచు భరతుం డిట్లనియె

క. చూచితివా ! మనపౌరుల
రాచరికపునీతి నన్ను రాజుం జేయం
జూచెదరు రామచంద్రుని
ప్రాచుర్యం బపుడె మఱుఁగుపడినది మొదలన్

ఉ. తా నొక వేళఁ దల్లి యనుదారత నిట్టులఁ గోరెఁ గోరినన్
నేనుగ రాజు నౌదు నని నెవ్వడి నెంచెడి వీరు రాఘవా
[illegible]నపు భావముల్ తెలియుజాడ గనంబడ దేను వచ్చెదం
గాని సభాస్థలంబు మునుగాఁ జను నీవు నటంచుఁ బంపుచున్

మ. వడి సామాన్యపురాజపుత్రకునినేపథ్యంబు సైరించి గా
రుడరత్నప్రభమైన రాజపరిమత్రోప్పేష్ఠిశిరస్సింహాసీ
ఠి డాసంగై చన మోడ్చి పార్శ్వగతపీఠిం దాను గూర్చుండి తా
నఁడు కన్నెత్తి సభన్ విలోచనపథానంతాశ్రుసంబాధియై

ఉ. అంతట రాజధర్మవిదుఁడైన వశిష్ఠుఁడు వచ్చి రాసుతున్
జెంతను జేరి దూతలను జీరి వచించెఁ బ్రధానులైన వా
రెంతయు రార యింతవఱ కేగి వచింపుఁడటంచుఁ బంపె వా
రంతన వేగవచ్చిరి పురాంతరసర్వనృపాలకర్తలున్

గీ. బ్రాహ్మణోత్తముల్ క్షత్రియుల్ వైశ్యులును న
మాత్యులును గణవల్లభుల్ మఱియు వచ్చి
కూరుచుండిన సభ సన్నుకోరకములు
తొడుగు జాజిపొదంబోలెఁ దోరమయ్యె

ఉ. అంత వశిష్ఠమౌని కరమందునఁ బూవులతోడి పళ్లెరం
బెంతయు నాదరంబున వహించి వచించెను గైకయీసుతున్
వింతలు పుట్టెనైనఁ బృథివీమహాభారము మోయు శక్తిదు
ర్దాంతము మీరు రాఘవులు తాత! వహింప వలంతులి ధరన్

చ. దశరథరాజు సీతిప్రసృతస్థవిరుండు వశిష్ఠమౌనిధీ
వశుఁడయి మేలె వేల్పులకుఁ బట్టిన సేయయు మాన్చి భూప్రజా
నిశితవిమర్శ కందని మనీషఁ జనెన్ గద పూర్వరాఘవుల్
విశదముగాఁగఁ జన్నపదవిం జనె రేఖయుగాఁ దొలంగకన్

సీ. తెలియ రాజర్షిమండలిమౌళివైడూర్య
మణి, సమస్తాధ్యాత్మమహితభావ
చర్చావినిష్కృష్టసారసంవిజ్ఞాన
నిభృతమంజూషిక, నిత్యయోగి,
జనకుని యల్లుఁడని జానకీభర్త
యని చెప్పఁబడు రాముఁ డడవి కేగె
నాతని తరువాత నవనిరక్షాయోగ్య
తాలక్ష్మి నీయందుఁ దక్క లేదు
ప్రాకటగుణుండు నిన్ను నంగీకరించి
చనియె రాముండు నీతండ్రి సత్యవాక్య
పాలనము రామునకు నెట్లొ భరతునకును
నట్లె, యద్దాన నీవు రాజగుము వత్స!

ఉ. ఓలిన మౌని యిట్లనుచునుండఁగఁ గైకయిపుత్రుకన్నులం
గాలువలయ్యె బాష్పములు కంపితసుస్వరుఁ డౌచు నిట్లనెన్
మేలు విదేహజాపతిది మేదిని శ్రీజనకర్షి యల్లువాఁ
డేలిక దీని కే నెవఁడ? నిచ్చట నన్నుఁ బరాభవింపకన్

క. కైకేయి యేమి యడిగెనొ?
భూకాంతుం డేమి యొసఁగిపోయెనొ? దానన్
నా కేమి ప్రసక్తి? పయో
దాకారుఁడు రామభద్రుఁ డది యెఱుఁగుదునే

సీ. ఆకాశజలదమాలాకోమలాకార
నీకాశతనుకాంతి నాకు లేద
యెడిగిన యప్పుడ యాకసంబున మొయిల్
నింశించి యిట్లి బింబించుటకును
సాకారధర్మమేధా కేవలాకర్ష
కాకేకర్యా కాంతి నాకు లేదు
క్లిష్టధర్మార్థనిష్కృష్టార్థముల నెల్ల
నిభృతసూక్ష్మముల నందించుటకును
జ్ఞానసాగరమూర్తిని నేను గాను
భూప్రజాభావనదుల నిముడ్చుకొనఁగ
సర్వపరిషత్తునకు సహస్రంబు మోడ్పు
చేయి. రామరాజ్యంబు నాచేతఁ గాదు

చ. తనకును జేతకానిది వృథా తలపైకిని నెత్తికొంచుఁ దో
డ్త ఘటియిల్లు నించుక బెడంద కెడందకు లోఁగి మీరు మీ
రని మీముఁ గాళ్ళులుం గడుపులందునఁ బూనఁగ నేల నాకు ధా
రణి వల దేనుగాని రఘురామునకుం బదపద్మదాసుఁడన్

ఉ. ఈ పదునేనునా శ్లాఘినయించితినంచుఁ దలంచినారో యే
మో! పృథివీజనంబు ప్రియమొందఁగ నాయెడ రాముఁ డన్నగా
నా పయి, నేను దమ్ముఁడ నటంచను నూహయె లేదు నాకుఁ దా
నో పరముండు రాముఁడని, యొక్కఁడ జీవుఁడ నంచు నెంచెదన్

ఉ. అంతయు నట్టులుంచి యిదియైనను జూడుఁడు నేనుగాని యే
మంతటి నీచమానవుఁడనా! సకలాగమవేది వేదవే
దాంతవిశారదుండు చరితాఖిలధర్మపథుండు రాము శ్రీ
కొంతకుఁ గొంతయైన సమకూరిన దంచును నూహచేయఁగన్

క. నా తల్లి యెట్టిదైనను
జేతంబున నాదుతండ్రి సేవించినదే
నా తండ్రిఁబోలి పుట్టితి
చేతమ్మ సమస్తధర్మసేవానిధియై

మ. ఇదిగో చేతులు దోయిలింతు వనిఁ దా నె చ్చోట నున్నాఁడు రా
ఘవుఁ డాస్వామిపదాంబుజార్పణముగాఁ గై కొండు నన్నుర్ ధరా
ధవుఁడౌ రాముని బంటు నన్నుఁ బరిమత్సర్వప్రజల్ మేలుమే
లవు నన్నట్టి ప్రశంసవాక్యములు వర్షాంభోదగర్జం జనెర్

క. అవునోయి! బిడ్డ! మిక్కిలి
యవునోయి యటంచు వృద్ధు లాడుచు నతి
ప్రవదానందకదుష్ణాం
బువులై యద్ధావచోవిముగ్ధులు కాఁగర్

చ. వెఱల వచించె నిట్లు రఘుమండను గానలనుండి యింటికిర్
దిరుగఁగ దెత్తు నాపనియు దెప్పరమైనను నేను గానలం
దిరిగెద రాముతోడ గుఱుతించఁడొ నన్నును లక్ష్మణుం బలెర్
బారిపారి మార్గశోధకులఁ బుచ్చితి నింతకుముంగె యందఱర్

శా. సర్వాయోధ్యయుఁ బోవుచున్నది దిదృక్షాతీవ్రమై నాయెదం
బర్వెర్ శ్రీరఘురామునూహ పితృతఃప్రాప్తంబు దుఃఖాంబునుం
బర్వెంమాజ్వాలవక్త్రి) నన్నుఁ గనినం బాయుర్ మఱొక్కంటఁ బో
దర్వాచీనమనుండు నన్నుఁ గన కేలా నిల్చు నాప్రాణముల్

క ఓ యయ్య సుమంత్రా! మఱి
సాయంపడు మింత సర్వసాకేతమునం
దీయాత్ర తెలియఁజేయుము
యీ యుషసున బయలుదేరు టే వే చనుమా!

చ. అనిన సభాసదుల్ మగిడి రందఱు నిండ్లకుఁ దా సుమంత్రుఁడుం
జని భరతానుశాసనము చాటిన నింత మొగంబులై జనుల్
కనుకని నేను జెప్పితిని గాదటె కైకయిబిడ్డ రామచం
ద్రునిఁ గొని తెచ్చునం చనుచుఁ దూలిరి పట్టగరాని మ్మోదమై

వ. అంతఁ బ్రయాణసన్నాహమైన యా యూరున వీరపత్నులు భర్తృ
కవచఖడ్గంబులకుఁ బులికాపుపెట్టుచు, సారథులు పాథేయంబులు
మూటగట్టుకొంచు బ్రాహ్మణు లగ్నికుండంబులందుఁ బదిదినములకు
బిడుకలుపెట్టి యుముకతో బూదితోఁ గప్పుచు జనంబులెల్లఁ బది
నాళ్ల ప్రయాణంబునకు వలసిన యుడుపులు భద్రంబు చేయుచు

నెందుఁజూచినఁ దా మాయ త్రపడుచుఁ గాళ్లకుఁ జేతుల కడ్డమ్ము
వచ్చెడు బాలబాలికలఁ గోపించి యోదార్చువారు తమ కది
యందీయలే దిది యందీయలేదని భార్యలను గేకలువేసి బుజ్జగించు
వారు నొకవస్తువు దీయఁబోయి మఱియొకండుఁ గొనువారునై

చ. నిముసములో నయోధ్యయు వనీగమనంబున సిద్ధమయ్యె ను
త్తమహయయుక్తమైన యరదంబులు వేలకు వేలు పట్టలే
దమరవరూధినీచయమునట్టుల మిన్నున వైజయంతికా
విమలనవచ్ఛటల్ విరిసె వెన్నల నీనిన యిక్షువప్రమై

ఉ. అంతిపురంబులో భరతుఁ డందఱు రమ్మనె నొక్కరొక్కరుల్
సంతస మెంతొ లో నిముడఁజాలక యూరక మాటలాడుచుల్
వంతులుపోయి సిద్ధపడు వైఖరి నెవ్వొకం డెు మున్నుగాఁ
జింతితవస్తుజాలములు చేర్చుచు ముంగిట నిల్చుచుండగా

చ. మఱియును వేగపెట్టుచు సుమంత్రుని తెచ్చినబండి నెక్కఁగా
భరతుఁడుఁ దమ్ముఁడుల్ వెనుక బాడిని దల్లులు మువ్గు రెక్కి రా
దరమున శ్రీవశిష్ఠులు రథంబును బొమ్మ్యమునందుఁ జోపగా
జరిగె రథాళి వెంట బడి సైన్యము వచ్చె మహార్ణవాభమై

గీ. ఆ కదలిపోవు సైన్యంబునందు లక్ష
గుఱ్ఱములు పదివేల యేనుగులును రథము
లర్వదియువే లయోధ్యలో నచటఁ బిట్ట
మిగులనట్లుగ జనమెల్ల పెగిలి వచ్చె

వ. బ్రాహ్మణక్షత్రియవైశ్యులు నగసాలులు కుమ్మరులు సాలెవాండ్రు
కత్తులు సేయువారు ముచ్చెవాండ్రు అంపపుకోఁతవాండ్రు రోచకులు
వేధకులు దంతకారులు సున్నపుఁ బటివాండ్రు గంధద్రవ్యంబు
లమ్మువాండ్రు సువర్ణకారులు కంబళ్ళనేయువారు సంవాహకులు
వైజ్జులు చాకలులు కుట్టుపనివాండ్రు పల్లీజీవనులు గొల్లవాండ్రు
నాట్యవృత్తిచేత జీవించువారు పల్లెవాండ్రు నెల్లబండ్లమీఁదను
రథమ్ములమీఁదను నెక్కి యయోధ్య యయోధ్యయంతయు భర
తుని వెంబడించిన నందఱును మంచమంద ప్రయాణంబుల శృంగిబేర
పురసమీపగంగానదిం దరిసిరి ౫౦

చ. భరతుఁడు మంత్రులంగని విభావరి యిచ్చటఁ బుత్తమందఱుం
గరిసిన మందినారు నడకన్ మన సైన్యములెల్ల గంగకి
ద్దరితట మాక్రమించి సమతన్ శిబిరంబులు తీర్పఁజేయుఁడా
జరిమున రేపు దాఁటుద ముదారసుపర్వజగత్తరంగిణిన్

క. ఇటఁ దండ్రి కౌర్ధ్వదైహిక
పటుకర్మలు సేయుదుము సుపర్వాంభోని
ష్కుటతరణయత్నమునఁ జూ
చుట తగు మీరెల్లరును నుపోవేళబడిన్

చ. అని శిబిరంబు లేర్పఱచి యామినికిన్ విడియంగ సాగరం
బనఁ బెనునేలఁ గ్రమ్మికొని యశ్వగజాదుల రావఘోరమై
చనిన చమూవిడంబనము సర్వముఁజూచి నిషాదరాజు లో
నన నొక సందియంబొదవినన్ దన ప్రెగ్గడలందుఁజూచుచున్

శా. దుర్యోంబట్టిన యెట్టి కాంచనపుఁ జెట్టుం డెక్కెనో యీకష్టం
బయ్యారే! భరతుండు కావలయు సైన్యాంబింత యేలయ్యె నా
యయ్యన్ రాముని జాలదా? వనికిఁ దానంపించెఁబో యింకనుం
డయ్యుం జేయఁగ దండయాత్రఁ జడిరాఁడా! చూత మా సర్వమున్

ఉ. త్రైకొని లల్లి నా ప్రభుని గానన ధిక్రమాత్రఁ ఒఁడెసిం
దాఁకను నూరిలెఁడను బృదాకువు తా నరుపెంచి రాముని
జేకొనవచ్చెనేమొ గుహుచిత్త మెఱుంగఁడు గంగదాటి కా
దా కమలాక్షు రాఘవునిఁ దా స్పృశియింపగలండు దండిగా

ఉ. ఈతఁడు గంగదాఁటుటయు నేఁ గనుగొందును గాని మున్ను ద
చ్చేత మెజిగిరా వలయుఁ బెట్టతలంపున వచ్చెనేనియున్
సీతసమన్నసేనకు ధునింబడిఁ బెట్టెద నీటిపాఁతరల్
గోతులు త్రవ్వకుండ, ననుకూలత వచ్చెనయేని మంచిదే

క. అటునిటుఁ బదియోజనముల
వల గల పడవలెల్లఁ దండంబులుగా
నిటుచేర్చి పగులఁగొట్టెఁడు
పిటతాటంబుగను నేను బెట్టినయాజ్ఞన్

చ. అచట సుమంత్రుఁడాదిగలయట్టిరునర్ మన వైపువార లే
నచటికిఁ బోయికాని సకలార్థవినిర్ణయ మాచరింపలే
నచట నొకింత వేఱువిధమైనను వారిని బుత్తు లిప్తలో
నిచటను మీర లెల్లరును నే వచియించినయట్లు సేయుఁడీ

క. శూలంబుల పటుతరకర
వాలంబుల విషవిలిప్తబాణంబుల గం
గాలోలాంబుల నర్వా
గ్వేలము చేరంగరాద వెస నొక్కఁడునర్

వ. సర్వశబరకిరాతపుళిందవ్యాధమృగయులుబ్ధక సైన్యంబు తెల్లవారు
వఱకు నిచ్చట నుండవలయునని యాజ్ఞాపించి భరతున కుపాయ
నంబుగా నిప్పపూవుఁ జారపప్పు మత్స్యమాంసంబులు నేన్గు
దంతంబులును గైకొని యొంటిపగవమీఁదఁబోయి యాతలి
యొడ్డున దిగి కైవ ర్తకులతో మీరుపొంచు పడవ నీరొడ్డుననుండ
నీకుఁడు, వ్యవహార మననుకూలమైన నేన యీఁదుకవత్తునని వారిని
బలపించి

క. ఏమోయి దాశరాజా!
రాముం డ్రేతోవ నటవిరాజ్యముఁ జేరెన్
మేమును జనెదము మము ను
ద్దామాంబువును గంగ దాటించవలెన్

చ. ఎఱిఁగినవార లిట్లు మొగమెంతయు విప్పగ నాడుచుండ డ
గ్గఱిన గుహాననంబు బిగికొంతులు తగ్గక తెచ్చికోలు న
వ్వెఱుమగ మీఁదునాజ్ఞ యని యాఁడుచుఁదాను సుమంత్రుఁడెందు చే
కుఱునని వానిన్ వెదకికొంచును జేరె నృపాలదేశమున్

శా. తత్రత్యుండు సుమంత్రుఁడున్ గుహుని చెంతన్ రాక వీక్షించుచున్
మిత్రత్వంబున నీవటయ్య సఖుఁడా మేలయ్యె రా! రా! వనీ
యాత్రా రాముని వార్త లేమయిన నీ కామీఁద బ్రాప్తించెనా?
యత్రత్యుండొ రఘూద్వహుం డెఱిఁగినావా! తెల్పు మేలయ్యెడున్

చ. అన గుహుఁడా రఘూద్వహుని యందున వార్తకు నింతసేనతోఁ
జనెదరు మీరు మీ కెఱుఁగఁజాలరొ బద్ధజటానిటాలు రా
ముఁ గన నింతసేనయును బోవలెనా! వలెనేని నేను జె
ప్పను వలెనా? భయంపడియ పల్కుదురే జనులైన పార్థివుల్

ఉ. నావిని మంత్రి చిరగ్రస్ఫురన్ భరతుంగన వచ్చినాఁడు నా
భూవిభుతమ్ముని౦ గనఁగఁబోదువు రమ్మన దాశరాజు చిం
తావశుఁడై ధరాపతికిఁ దమ్ముఁడొ! తానెనఁడా ధరేశుఁడా
భూవిభుఁడేమొ కానలకుఁ బోయెను, యీయన వేనితమ్ముఁడో?

చ. మఱియును నాగకుండనెడు మంత్రుఁడు లోనికిఁబోయి కాంచుచుం
భరతుని దాశరాజటకు వచ్చెను లోనికిఁదెత్తునా యనం
భరతుఁడు తానుగా వెలికి వచ్చి గుహుంగని యోయి రామచం
ద్రరసితబుద్ధి! నీకొఱకె రా! మఱి రమ్మిటఁ గూర్చుండుమీ

మ. అన నాసీనత గాంచుచుం గుహుఁడు తానర్పించి యా యాయుపా
యనముల్ రాజప సేవ్య నీపదముల మింపై యుపాంశఁగా వచ్చె నీ
వనిజాతంబఖిలంబు కాయలును దుంపల్ మాంసముల్ మత్స్యముల్
గొని తెత్తుర్ భుజింపుఁడీ యవని మీకున్ సొంతముల్లేసుడీ

గీ. రేయి యిందుఁగడపి రేపు పోవచ్చును
మీ సమస్తచమువు మేలొ? యన్న
భరతుఁ డనియె నింతపాటి సైన్యంబున
కెట్లు నీవు సుఖము నేర్పరింతు?

శా. నేనెల్లప్పుడు తాతగారి గృహమందే యున్కి నీతో డిస్మె
త్రీనిశ్రేణిక కట్టెఁ దండ్రియును భ్రాతృజ్యేష్ఠుఁడున్ నీకు నెం
తే నేస్తంబులు నిన్ను నమ్మికొని కాదే వచ్చితిన్ వేల్పువా
గైనం దాఁటఁగ నన్ను దాశపతి యట్లా మంచిదే! యో ప్రభూ!

క. నా యాతిథ్యముగొని యీ
రేయి యిచటనుండుఁ డద్ది రేపటికథ కా
దా యన్న భరతుఁ డట్లే
నీ యాడినరీతిలోన నేస్తము లేదే!

చ. అనిన సుమంత్రుఁడుం గుహుని కయ్యెను సందియ మొండు రామభ
ద్రుని గన నింత సేనయును దోకొని పోవలెనా యటంచ చదే
మనసును విప్పి పల్కెడన మంత్రి మొగంబును జూచి కైకయీ
తనయుఁడు, తాత! యెల్లరియెడల్ తొలి నిట్టులెయాట యేలొకో ?

ఆ. అమ్మ మొకలు గుహునియందాఁక భరతుని
నెఱిఁగి కూడ నేలొ యెఱుఁగలేరు
సర్వజనుల హృదయసారసంబులు రాజ్య
వాంఛ మీఁదిబలము పట్టికొనియె

క. మది ధర్మయుక్తమైనను
మదిలో రాజ్యానుగతసమంచితమహిమం
బది మహిమమన్న భావము
పొదలుం వెలకట్టుచుం ద్రుమపో! యా కోలంలం

ఉ. లాగదు నన్నులంతియె వలంతియె రాజవుటన్న భావము
ద్వేగము లేదు నాయెడఁదఁ బ్రుద్భవహించుటయన్న రాజ్యలో
భాగతిఁ మనస్సునను ద్వారము లేదు మ జేమి సేతు మే
భాగురువైన రామునిపదాబ్జమె యుండిన యీ మనస్సులో

వ. అని గుహుని వంకఁ దిరిగి

ఉ. నన్నును వేఱుగాఁ దలఁచినం మది నించుక లేదు కోపముం
నిన్ను గుఱించి, యెచ్చటను నిల్చిన నెచ్చటఁ జూచినం సరే
యన్నయటన్న నింత ప్రియమాటకు నిక్కము నాదులోన నే
నున్నది నేన కానయితినోయి తెరించితి మీ మనస్సులం

క. ఆయేలికఁ దెచ్చుటకై
పోయెద నీ సేనతోడఁబో! నీవును రా!
నాయెద లోపలి భక్తిక
టా! యాననమందుఁ దోచదా! యని నాకుం

చ. అవునవు రాచవారి మొగమందునఁ గోపము ప్రేమ భక్తియు
న్నవు నెదలోనిభావములు నాటవు రేఖలటన్న దాశరా
జవినయమయ్యెనంచు బిడియంపడి నిక్కము సామి! సామి! పం
డవ్వుసుమి నీకుఁ బోలిక నెఱుందలు మాయవి కచ్చరంబులై ౨౬

శా. నీ వన్నట్లుగ మాకు రాజ్యములు లేనే లేవు నారాజ్యపుం
భావంబందునఁ బెద్దయూనకల దప్పా! త్రెంచుకోలేక యా
భావంబుంబడి వచ్చు నూహలబడిం బర్యాప్తమౌ గుండె తం
డ్రీ వైదేహిమనోహరుంబడి వనం బేలా చనన్ జెప్పుమా!

ఉ. ఆయన మెందయుండినను నంద వసింతు నటంచు బోవరా
దా! యిట దాశరాజ్య మొక యల్పము నా కధిక ప్రియంబుగా
నాయె నటన్నఁ దా భరతుఁ డాతనిఁ గౌఁగిటఁ బూని యూరడించెం
తాయుత! నిన్ను నేనెఱుఁగనాయెను బండినబుద్ధిశాలివిన్

చ. అనిన సుమంత్రుఁ డోయి గుహుఁడా! యదియేటి కబద్ధమాడ? రా
మునిబడిపోక యొప్పుఁడు ప్రభుండని నేను వచింప మానినా
వన; గుహుఁ డూరకే కనుల బాష్పములం గురియంగఁ గైకయీ
తనయుఁడు కూడ దుఃఖచలితంబగు గుండియచేత డస్సినన్

క. నాయేలిక! యేడువ కే
నీయెడఁ బొరపాటుపడితి నే నిదె యిపుడే
పోయి సమస్తము తీర్చెద
నా యాతిథ్యంబును బ్రతనకు నని గుహుఁడున్

ఉ. లాఁతిగ గంగయొడ్డున నిలంబడి కూసెను కూఁత యొండు సం
కేతము దానిలోఁగలదో గెబ్బున నాతలియొడ్డుసంప్రతీ
తాఁతరలాత్ములైన గుహులుజట్టు సమస్తము సర్వఖాద్యముల్
పోతము లెల్లనింపికొని మోదమునం జనుదెంచి రీతలన్

ఉ. ఆ గుహుఁ డాచరించిన మహాదరవైఖరి యానుకూల్యరే
ఖాగణనంబుగాఁ జమువు గట్టిగ రాముఁడు వచ్చువన్న చూ
పాగతి వానియిచ్చిన పదార్థములం బరితృప్తిఁ బొంది ని
ద్రాగతులైరి దాశపతి తా భరతుంగని యేగె నింటికిన్

చ. శ్రుతికటువైన యే వికృతరోదనమో స్వనమో శ్రవఃపుటం
బతికిన గుండె కొట్టుకొని యాగము కంపము పొందుఁ గైకయీ
సుతునకుఁ బాపపుం బలుకు చొచ్చినచోఁ జెవియందు బెట్టు దుః
ఖితుఁడగు రేయియెల్ల నుడికెన్ గుహుఁడందిన సంశయానకున్ ౬౫

సీ. క్రిందుగానుండి పైకిని దూసిపోవుచో
నెదురు రాపడి గఱుకెక్కినవియు
నీటెలవలె వచ్చి యెదురుగాఁ దాఁకుచో
మొనలయందున మొక్కపోయినవియు
నలగాలి కూఁగు నాకంచులఁ దునుగుచో
నిరుదెసలఁ మెఱుఁగెక్కినవియు
వడ్డమ్ముగా వచ్చి యాకుల మలయుచో
నిట్టునట్టుల నునుపెక్కినవియు
నైన తన లేఁత కిరణము లంబుజాప్తు
డింగుదీతరుపత్రమ్ము లెగచికొంచు
దన మహోకాశదీర్ఘయాత్రా ప్రయత్న
మునను సరిచూచుకొన్నట్టి పొలుపు తాల్చె

వ. అంత గుహుండు నింగుదీపాదపమూలశ్రీరామాయణప్రదేశం బులు భరతశత్రుఘ్నులకును దదంబాత్రయమునకును జూపించుచు

మ. ఇవి సీతాంఘ్రిపదాంకముల్ నిగమసాహిత్యార్థ్యఘట్టంబు లి
య్యవి వైదేహిమనోంబుజాంగజుని సంధ్యావందనార్చాకృతి
ప్రవణాంబై చనుచోటు లిచ్చటనె నిద్రంబోయె నాస్వామి రా
ఘవవంశార్ణవవీచిశారదికరా కావారిజాతారియుఁ

క. ఆ రేయికిఁ దండ్రి పయః
పారాయణ మాచరించి పండుకొనెఁ సే
వారతి సౌమిత్రి పదాం
భోరుహసంవాహనంబు పొలుపుగఁ దీర్చెన్

సీ. తల్లికిఁ దనచేయి తలగడ ప్రభువైన
తనకును దలగడ తల్లివక్ష
మట్లు నిద్రించి రా యయ్యయు నమ్మ య
ప్పటికి వారి సుషుప్తిభంగభీరు
లము నేను మంత్రియు లక్ష్మణుండును దూర
భూమికేగి రహస్యములుగ బిట్టు
గుసగుసలుగ నాడుకొంచుంటి మారాత్రి
వార లెల్లరు నిరాహారులుగనె

లక్ష్మణుండు మాత్రో మాటలాడుచుండి
యే యధిజ్యశరాసనుం డెల్లయెడల
మేలుకన్నులఁ గనుచుండె విభులు నిద్ర
పోవునెడ నన్నసవ్వడి పుట్టనీక

క. ఆ తమ్ముని దగు పరిర
క్షా తైక్ష్ణ్యమ్మది చతుర్దశమ్ములు నేండ్లున్
గ్రీతమతి రెప్పవాల్చడు
రీతిం గనరాద రక్షరేకుగ నుండెన్

శా. నేనంటిం బ్రభు! నిద్రపోగదవె యెంతే నైతి మూన్నాళ్ళుగా
నే నుంటింగద సర్వకాననదరీనీరంధ్రమార్గజ్ఞుఁడన్
బ్రాణంబందునఁ బ్రాణమైన ప్రభు నిద్రాదీక్షఁ బాలింతు నీ
వైనం జిట్టెడునీళ్ళు పుచ్చుకొనవైతం చాడ సౌమిత్రియున్

శా. నాకా నిద్దురవచ్చు? నన్న వదినెల్ నా ప్రాణము దేహమున్
సాకేతంబునఁ బచ్చమేడలను నంచల్ కేళిగా రాల్చుచున్
కీల్కల్ మెత్తగ నేకినట్టి పరుపందే స్రుక్కెనో మేనులం
బ్రాకామ్యమ్ముల నిట్లు నేల నిదురింపన్ జూచుచుం జూచుచున్

క. అని మఱియు నిట్టులనె నా
కు నన్నమైనను రుచింపకున్నది యిదిగా
కను నీటివద్దఁ దల్లులు
జనకుండును నేమియైరొ చన దూహింపన్

ఉ. వద్దని నేలపీడ బరువా తన కేమియుఁ బట్టనట్లుగ
నిద్దురపోవునంట పతి నెవ్వడి నా పెనుశోకమంతయున్
ముద్దగ వచ్చుచున్ దనదు మూర్ధమునందునఁ గూరుచున్నదం
టెద్దెసనైననుం దనకు నించుక కూరుకు పట్టకుండఁగన్

మ. సహుదోడుందనమందుమో! భరతుఁడున్ శత్రుఘ్నుఁడున్ నేను న
న్నయు నెట్లుందుమొ యట్టులుందురు దురంతంబైన యీ హేతుసం
చయ మే మైత్రికి నెట్టిభంగము ఘటించంజూచునో యీ వ్యథా
వ్యయమై నాయెద యెక్కత్రోవచనదం చాడెన్ లలాటోన్నతన్

శా. ఆ సౌమిత్రికి వచ్చుకోపము సముద్రాంభస్తరంగాభ మా
యాసంబైచని యెంతభీకరమొ పో టాటంత సౌమ్యంబు వ
స్యాసీమంబడి చన్న యన్నయెడఁ జింతారేఖ తత్కోపరే
ఖాసామగ్రి బిగించిపట్టినదిపో! కర్కైకన కళ్ళెంబుగా

శా. ఆ కోపంబును శోకముం బయిప్రవాహంబైననుం లోపలం
గైకేయీసుతునందుప్రత్యయము రేఖాస్ఫూర్తి దీపించెఁబో
నాకుంజూడ సరస్వతీనదివిధానం లక్ష్మణన్యస్త ధై
ర్యాకృష్టాత్ముఁడఁగాని లేనియెడఁ బో నా నేను స్వామింబడిం

చ. గుహుఁకథనంబు వించుఁ గనుకోసలయందున నల్లపావ లా
గ్రహముగ మూర్ఛితుండయినఁ గైకయిపుత్రుఁడునుం శుచాత్వరా
నిహతలు తల్లులుం నిలువనేరక పుత్రునిజేరి తేర్పఁగాఁ
దహతహపొందె నప్పుడు గతప్రను పట్టపురాణి యిట్లనెం

మ. నినుఁ జూపెట్టుక వెళ్ళబుచ్చెదను దండ్రీ! కాల మా బిడ్డలుం
ననుఁ దార్వైవెలిపెట్ట భాగ్యమిది యన్నా నాకు లేకుండఁ జే
యనుబోతే! నిను నొక్క వాఁడిపలుకే నాడంగ నానాఁడునే
డును నాగుండియ దాని నొవ్వనిడకుండుం గన్నులం విప్పరా!

ఉ. అమ్మయిఁ దానుగా దశరథావనినాథుఁడు పోయెఁదండ్రి నీ
క్రమ్మిన ప్రేమకుం నెలవు కాననమేగెను నీదునన్న నా
సమ్ముఖమందునం మిగులుచంద్రుఁడ వుంటివయా యయోధ్య రా
జ్యమ్మున కింక నొక్క ప్రశయంబును దేకువె కన్నువిప్పుమా!

క. మీ నల్లునన్నదమ్ములు
మా నాయన! నాకు నొక్కమతియాట నిజం
బైనను గనువిప్పుమురా!
ప్రాణంబులు నాకుఁగూడఁ బాటుం దప్పెం

గీ. అంత భరతుండు స్పృహదేరి యమ్మ యేదొ
పైత్యపుం రెమ్మగా వచ్చె భయము లేద
టంచుఁ గౌసల్య మెడనున్న హస్తములను
సడలఁజేయుచుఁ జూచి నిషాదరాజు ౧౦౩

శా. ఓయీ! నేస్తమ! లక్ష్మణుండు నెద నన్నూహించి యేరీతిగాఁ
ప్రేమోభావము కల్గియుంటకు మతిశ్రీ లేదు నాయందు సీ
తారామోషాపరిచర్య సాధువగు చిత్తంబైన సౌమిత్రికిన్
నాయందట్టి మృదూహ కల్గినదటన్నన్ లేద యాశ్చర్యమున్

క. ఆలక్ష్మణుండు నాకును
వేలగు జన్మలకు నప్పువెట్టెను గుహుఁడా!
ఏలా నాబరువు తనది
పోలికఁ దలకెత్తికొంచు మోయుచునుండెన్

మ. పదమా! యిన్నిదినాలు నాదు బరువుంబట్టించి మూర్ధంబునం
దది మోయించిన పాపమార్చి యది నేనై యెత్తికొందున్, ద్రయీ
విదుఁ డా రాముఁడు లేచి ప్రొద్దుటను దద్వృత్తాంతముంజెప్ప నీ
యెదకున్ వించును గత్తులంబొడిచినట్లే శిక్ష గావించెదన్

చ. అవలగుణుండు దాశపతి యంతట నాయెద నున్నయట్టి బ
ల్లెములను బుచ్చి నీయెడఁదఁ గ్లేశము పెట్టుమటందువంచుఁ జి
త్తము నిలువంగరాక కనుదమ్ములు గాల్వలుకట్ట నేడ్వఁగా
నమ్మృదుని దాశరాజు నట నందఱు దేర్చిరి నాంత్వనోక్తులన్

క. ఏమున్నది యీపైనను
స్వామియుఁ దెమ్మనియె మఱ్ఱిపాలను దెచ్చెన్
సౌమిత్రి తలలు నట్టలు
తామయి కట్టించుకొనిరి తత్క్షీరములన్

క. ఈ నాచేతులు నఱుకుము
నేనే దాఁటించితిని మహేశానజటా
స్థానభ్రశ్యద్వాహిని
కానఁగనే దాఁక వారిఁ గాంచితిఁ బోవన్

ఉ. తోడ సుమంత్రుఁ డుండెఁ దయతో నదియేదియొ వంకఁ బెట్టి నే
మూఁడుదినాల నాపితిని బొమ్ము సుమంత్రుని, కాదయేనియున్
గాఁడిన గుండెపై నదుపు కల్గను జాలక యొక్కవేళలో
వాఁడిశరంబుతోడ నెద వ్రచ్చుక యుందును దుఃఖవేదనన్ ౧౧౦

క.. మీ గురుతరశోకమహా
సాగరమునఁ దరగపాటిఁ జన్నది యిపుడీ
సాగుండియు, రాముని ప్ర
త్యాగమహాశాతటంబునం దాడినదై

మ. అనఁగైకేయిసుతుండు నోయి గుహుండా! యాలక్ష్మణుం డెల్లా నీ
వును నన్నైతివి రామచంద్రకథలోఁ బున్నాగ మా రామచం
ద్రునకుం బూవులు పూచినారు సుమి మీరుం మీరు; నేనింక రా
మునిదా నేలను దొంగిలింపమియె పోపో! నాగుణంబయ్యెడిన్

ఉ. అక్కఱలేని యీయువని నంబ ఘటింపఁగఁ జూచె నాకు నా
కక్కఱయైన రామకృపయందున వంచన జేసెఁ దండ్రి నే
నక్కడఁ దాతగేహముల యంగడి నమ్మదుబోతి మీరు మీ
రిక్కడ నాదు భాగమగు నీ పరిచర్యను సొమ్ముచేసికోన్

వ. అని శ్రీసీతారాముల శయ్యాభూతస్థలంబుల యొద్దకుఁజేరి తల్లులం
బిలిచి యిట్లనియె.

మ. ఇవి నా తండ్రిపదాంకముల్ నిగమసాహిత్యాధ్వఘట్టంబు లి
య్యవి వైదేహిమనోంబుజాంగజులు సంధ్యావందనార్చాకృతి
ప్రవణంబై చనుచోటు లిచ్చటనె నిద్రంబోయె నాతండ్రి రా
ఘువవంశార్ణవవీచిశారదికరాకావారిజాతారియున్

క. ఆరేయికిఁ దండ్రి పయః
పారాయణ మాచరించి పండుకొనెన్ సే
వారతి భరతుండు పదాం
భోరుహసంవాహనంబు పొలుపుగఁ దీర్చన్

మ. అనుచుండం గనులందునం జలములై యంబాత్రయం బోయి నా
యన! శ్రీరాముని పాదమొత్తితివి పైనాతండు నిద్రించె నీ
వును సీతారఘురాములున్ వనములంబోనైరి నీ సేవ న
చ్చెను మీయన్న మనోంతరంబునఁ గటాక్షింపంగ దేమమ్మలన్

మ. అని శత్రుఘ్నునిగాంచి యోయి శిశువా! యాయన్న కైపూని తో
డ్కొనిరా! పోదము గుండె యిందుఁ జెడిపోకుండన్ జనంగాఁగుం
గొనిరమ్మన్న నతండునుం భరతునిం గోదండలీలం బుజం
బునఁ గైకొంచును రాగదయ్యె శిబిరంబుం బోదమం చేఁగఁగన్

ఉ. ఆ పవ లెల్లనున్ భరతుఁ డంబుజనేత్రుని కాననాంతయా
త్రాపతయాళుమానసధురాస్రవ మందుచుఁ బెద్దతల్లి చిం
తాపరిదీనయాంచనమునన్ రవి వాలిన వేళ రాఘవా
లాపముఖుండుగా మెతుకులం దినె నాలుగు తల్లి పెట్టఁగా

గీ. కంచమందునఁ జేతులు కడిగినంత
తల్లి మెడకును జేతు లావేల్లనమున
వేసి దుఃఖించె మెడపైని వేసినట్టి
చేయి కౌసల్యమెడయందు శీతలముగ

ఉ. భరతుఁడు సంబరంపడిన వచ్చిన యట్టి యయోధ్య యెల్ల సం
బరపడు, లేబరంపడిన వచ్చిన యట్టి యయోధ్య యెల్ల లే
బరపడు, నా పవల్ మఱి విభావరి తద్భరతానురోధి బం
ధురమణి క్రిందుమీదునయి తూలిరి యేతము త్రొక్కినట్లుగన్

వ. అంత నొక యేకాంతం బరసి కైకేయి భరతునితో నిట్లనియె

ఆ. పరమధర్మతర్కపటువు రామునిబుద్ధి
లెక్కసేయఁ బోవఁ డొక్కఁడింత
భావమందుఁ గష్టపడునంచు నీ విట్టు
లైన యెడల నతని దేనె లేవు

ఉ. అన్నిటి కన్ని చెప్పి నిను నంపున యింటికి నీవునున్ వ్యథా
ఖిన్నమనస్కుఁడై యతని కేవలవాదముముందు నిల్వలే
వన్నయటన్న బుద్ధి హృదయంబున దాఁచు మఱింక రాజు నీ
వన్నను రాజగావు మఱియక్కఱ లేదును నీకు రాజ్యమున్

క. ఆ బిగువున నుండినచో
ధీబంధురుఁ డతఁడు కొంత దిగివచ్చును మే
ధాబంహిష్ఠుఁడు రాముఁడు
ప్రాఁబలుకులమీఁద నంత పట్టువై నిలుచున్

క. దిగఁద్రొక్కు మింత దుఃఖము
నెగచి మదీయాఘసర్వనిష్కృతి సలుపన్
దగుదునని యన్నమాటల
మొగమై నిల్వుము యెడందఁ బోకుము వ్యయమై

గీ. ఉన్నవాఁ డున్నయట్లుగఁ గన్నువిప్పి
భరతుడుం దల్లిఁగాంచి యంబా! యదేమొ
దాఁచియే చెప్పితివి సముద్రంబులోఁతు
తెలియరాదు కదా! మాటతీరునందు

క. నీ చెప్పినట్లుచేసెద
ధీచాతురి మఱల నీవు తెప్పింతువా వ
న్యాచారణు శ్రీరాముని
నీచాతురి కాదె యడవి కేగించినది౯

గీ. తాను కౌసల్య వచ్చెడులోన మఱల
భరతుఁ డాననగతదుఃఖభావరేఖ
విడిచియుండినఁ గౌసల్య యెడఁదలోన
సంతసంపడ్డిచనె నా ప్రసక్తి లేక

శా. ధారాత్కాండవధూర్జటిప్రసృత సంధ్యాదేవి రాగిల్లెఁ ద
ద్ధారారాగము నిర్ఝరాపగపయి౯ దారాడె గంగాంబయు౯
నీరంబు౯ విదలించె నెంతయు సపత్నీమత్సరత్వంబున౯
దీరంబందలి తమ్మిమోడ్పులబడి౯ ధిక్కారముంజూపుచు౯

శా. ఆరేయెల్లను నైకయీతనయుఁ డూహాప్రౌఢమార్గంబుల౯
ధారాభావనగాఁగ రాముని యయోధ్యానీతికి౯ భావమం
దేరీతి౯ మది చిక్కఁబట్టవలెనో యేరీతి వాక్కౌనువా
కారంభంబులఁ దీర్చగావలయునో యాలోచనం జేయుచు౯

గీ. అంత మఱునాటి ప్రొద్దున నరుగుదెంచి
గుహుఁడు భరతునిఁగని పిల్చికొని నృపాల!
వచ్చి మీరెద్దునందు నావలును నైదు
పంగలవి సిద్ధముగనుండె బయలుదేరు!

క. మీ యన్నదమ్ము లిద్దఱు
మీ యంబాత్రయము నాదు మేలిపడవపైఁ
బోయెదరు స్వస్తికాభిధ
నాయోడ శుభంబు మీకు నాణియ మగుత౯

వ అనిన స్కంధావారం బంతయు సన్నద్ధంబై యెడ్లతలత్రాళ్ళు
పడవలకుఁ గట్టి చేతఁబుచ్చుకొని కూర్చున్నవారు నాలతోఁకలు

పుచ్చుకొని యేఁబడినవారు రథంబులును బండ్లను పోలుల క్రింది
వఱకుఁ బడవలపై నెక్కించి తెప్పవేయువారు నెంతవరకు నీటి
లోనికి దిగని గుఱ్ఱంబుల నదలించి స్వారిగా దించి దిగిన తరువాత
నవతరించి తోడనీదుచుఁ బోవువారుఁ బడవలలో నలల తాఁకిడి
కొరిగినవేళ గగ్గోలుపడువారు గొన్నిపడవ లొడ్డిగిలి మునుగగా
ధీవరులచేత రక్షింపఁబడువారు నై

శా. ఆసైన్యం బఖిలంబు గంగఁజనగా నంబుప్రవాహంబు నా
యాసంబై యెదురెక్కి పై తటములం దంతఁ బ్రవాహంబులై
కోసల్ గాఁగను నోడయోడ నడుమన్ గుల్యాప్రసారంబు శై
లాసన్నంబగు నిర్ఝరాంబువుల వేగాభీలమై యేగఁగన్

ఉ. కర్దమమైన శైవలినికాండములం బడి డయ్యుచున్ బలీ
వర్దము లెల్ల బుస్సలుగ వచ్చుచుఁ గొన్నియుఁ గ్రొత్తయెడ్లు నీ
రార్దితముల్ తొలంగఁబడి యంతన యంతన నావక్రిందికిన్
దుర్దమముల్ మలంగఁబడి తొందరపెట్టెను నూతసంతతిన్

శా. ఆజానేయముల్ ధరిత్రిని ఖురవ్యాకృష్టిగా దున్నుటో
తేజం బెంతయు నీటిలోఁ జెదర భ్రాంతింబొంది సాసాధ్రుటీ
కూజానిర్గతవాయుధూతజలకిష్కుప్రాంతదూరంబుగా
రాజిల్లెం దల లెత్తి జూల్విదుచుచున్ రక్తాక్షముల్ ముద్దలై

ఉ. ఒడ్డునఁజేరు జంతువులు నుగ్రగతి మేను లహో విదుల్చుచో
దొడ్డ చలిం బ్రకంపమునఁ దూలుచుఁ గన్నులు ప్రత్తికాయలై
యడ్డముగాఁగఁ బార్శ్వముల యందునఁ జూచుచుఁ గొన్ని భీతి యే
ర్పడ్డ విధాన దూసికొని పాఱెఁ బడన్ దల త్రాళ్ళు గిట్టలన్

ఉ. ఏన్గులు నీటఁజొచ్చి జలమెత్తి కరంబుల జల్లులాడుచున్
మున్గుచుఁ దేలుచున్ జలసమూహము ఘోరతరంగపుష్టమై
మున్గల నావ లొడ్డిగిలిపోవఁగ మానిసు లంబుమజ్జనం
గన్గవ ముక్కులన్ విదిచి కంపము పొందగ నూపెరాడకన్

ఉ. మావటివాం డ్రదల్చుచును మత్తగజంబులఁ డీరదేశముల్
పోవఁగఁ జేయ నొడ్డునకుఁ బుచ్చిన యేన్గులు కొన్ని నీటికిం
బోవఁగనెంచ నంకుశపుఁ బోటుల వాని మలంచికొంచు నే
దో వెఱ్ఱబాసగాఁ దుదకుఁ దూగముగాఁ గొని నిల్పఁబెట్టఁగా ౧౪౦

సీ. చూడ ముచ్చటమైన యోడ, ముంగల నంచ
మోమైన యోడ, నిమ్మలను నంది
గంటలు మువ్వలు గలగలలాడెడు
నోడ, నున్గరంబళ్ల నొప్పునోడ
గుహునోడపైఁ దాను గూర్చున్న భరతుండు
గంగదాఁటెడుసేనఁ గాంచి కాంచి
బహుజంతువులయు స్వభావంబు పరికించి
జనుల నేరుపు చూచి చక్కనెఱిఁగి

మున్ను దేవాసురులు త్రచ్చుకొన్నకడలి
కూడ నింతటి శ్రమపడి యోడదనుచు
వేల్పుటేటిని క్షమియింప వినతిపెట్టి
యట్టె కన్నీరుగా గంగ కిట్టు లనియె

శా. మాపాలన్ దయకల్గునే యమున యా మా చెల్లెల్లన్ నీవు చె
ట్టాపట్టాలుగఁ బోవునంత దయ పుట్టన్ నీకు మాయందుఁ ద
ల్లీ పద్మాక్షుని రామచంద్రుఁ గొనిరాలేవా! కనీసంబు త
చ్ఛ్రీపాదాయుగమైన మాసెదఁ గటాక్షింపగదే! వాహినీ!

గీ. అనినఁ గౌసల్య భరతుఁడు వనమునందె
యుండిపోవునోయం చెద నుమ్మలికము
పొందెఁ గైకేయి భరతుని మొసరు దుఃఖ
మొత్తిగిలెనంచు సంతసంబొందె నెడఁద

వ. అంత వాహమ్ములయొడ శ్యారనిచ్చి హౌదాలును జీనులుగట్టి బండ్లు
కట్టి సర్వసంభారమ్ములు నెత్తి సైన్యంబు ప్రయాణంబునకు సిద్ధ
పఱుపఁటకు రాజవంశము గుహునావయందే యొడ్డుననుండి యంత
రథంబు లెక్కి బయలుదేరి

చ. తనరగ వత్సదేశములు దాఁటి మహాటవిఁ త్రోవఁబట్టిపో
యినఁ బృతనావిరావమున నింత ప్రయాగపుసంగమస్వనం
బును వినరాద సేనయును బోయి వికర్తనబింబమద్రిక్రుం
కె ననెడు వేళకున్ జనిరి క్రేవల ధూమపరీతదేశమున్ ౧౮౫

గీ. మది భరద్వాజముని యాశ్రమం బటంచు
నెఱిఁగి క్రోసెడు దూరాన నెల్లసేన
నుండ నియమించి శ్రీవశిష్ఠుండు భరతుఁ
డల సుమంత్రుండు నాశ్రమ మ్మరిగినారు

గీ. వ్యక్త మఖిలంబు బీజ మైనట్టిఁ డొకఁడు
నొక్క డవ్యక్తసకలమహోవిధాత
శ్రీవశిష్ఠభరద్వాజు లావృతాద
రామృతాత్ములు మృదుకంపితాంగు లగుచు

శా. ఓయీ! గాలవ! యోయికాశ్యప యిదో! యోగ్యాంబువుల్ దర్భలుం
వే యిండీ! పరమర్షిలోకసవిత్రుం డేతెంచె నర్ఘ్యంబు తెం
డీ! యీశానుఁడె వచ్చె నాశ్రమము మీరెల్లన్ మహర్షింగనం
గా యోగ్యావసరంబు వేచికొనుఁడీ! కంటే వశిష్ఠుల్ సుడీ

శా. ఈ ధాత్రీస్థలి రాజవంశములు లేవెన్నెన్ని యీ స్వామి తా
సాధిష్ఠంబుగ నై పురోధసుఁడు భాస్వద్వంశపుణ్యాంబుచే
నేధింపించునుగాక యే వికృతి లే దీస్వామి కానందచి
ద్వీథీదీపము నీడవారని మహాదీపంబు తా నొచునుౘ

ఆ. విధివదర్ఘ్యపాద్యవిభవంబు నెఱపి తో
నైనవాఁడు భరతుఁడంచు నెఱిఁగి
వడి ననామయంబు నడుగఁగా భరతుఁడు
మౌని యడుగుఁజేర్చి మస్తకంబు

శా. స్వామీ! మీకృపచేత మీతపనుచే సర్వంబు భద్రంబగున్
మీమేధ్యాగ్నులు శిష్యవృక్షమృగముల్ మే లేకదా యన్న సు
ద్దాముండై ముని యిట్లు వచ్చితివి నీ ధాత్రీసతీపాలనం
బేమింజేసితి రాముఁడైన వనమం దేగెన్ గదా! భూమిపా

మ. అడవింబట్టెను రామభద్రుఁడు సమస్తాశాంతమౌ నేల కీ
వొడయుండైతివి నీకుఁదక్కువ కొ యేలో వచ్చి తీలాగు కా
ల్నడ నీ సేనను దాఁచి వచ్చితివొ కాంతారస్థుఁడైనట్టి రా
ముఁడు నీపైఁ జనుదెంచునా యతనిపైఁ బోవంగ నీవీగతిన్

మ. మఱి నిష్కంటక మంతసేయవలెనో త్క్మ్రయెల్ల, రాముండు చే
కుఱునా! నీకును దల్లి నీతి సులభక్రోడంబు సాకేతముం
బెఱికాటంబుగఁజేసికొక చమువై పెల్బేర్బి పెల్లోర్తువా
కుఱుమట్టింబిగు నీ బలంబునను నా కోదండవేదండునిన్

శా. దిక్కాలంబులు పట్టకుండఁజనె భ్రాతృజ్యేష్ఠుఁ డా యన్ననే
ముక్కాలంబును నంటిపెట్టికొని వేపోవంగఁగాంక్షింతు త్రా
జిక్కంబోవఁడు నీకుఁజిక్కిన నహో చిక్కించుకోలేవు వాఁ
డొక్కండీ సకలంబునా పృతన వ్రేలో వ్రేలిగోరో సుమీ

ఉ. బిక్కమొగంబు పెట్టెదవు పేరిచి రామునిపైకి దండుపో
వక్కట మంచిబిడ్డఁడవ యాదువు మీ రఘువంశగౌరవం
బెక్కడ? నీచభావ మది యెక్కడ? రామునిరాజ్యపీఠమం
దెక్కఁగఁజేయఁ గోంచుఁజన నేగెదు నేను నెఱుంగుదుంజుమీ

మ. మిగులంగుఱిడియ గాడిపోయితికదా మీయింటి నీదాటకూ
న్నగడుంబుట్టిన నీవు సాత్వికుఁడ వేలా సేయు దా   నీ
సిగలోఁ బూవుగ నెంతు రాఘవుని దాసీవాక్యలోకనంబు మి
మ్మెగచేఁ రామునిఁ దెత్తువా యతఁడు నిందే నిల్వకుంకంజనేఁ

గీ. అని భరద్వాజమౌని యిట్లాడుచుండఁ
గీర్తిలోకంబులం బెల్లగిల్లఁబడియె
భరతు పుణ్యంబు కార్తికప్రౌఢచంద్ర
కాంతిఁ బెళ్లలు పెళ్ళలుగాఁగ దిరిగి

వ. అని మఱల భరద్వాజుం డిట్లనియె

శా. ఆ దూరంబున నేలయుంచితివి సైన్యంబెల్ల వే కొంచురా!
నీ దామోదరమూర్తి యన్న పఱునన్ నీ కున్న సౌహార్దమ
ర్యాదాభావముచేత నీమొదల నా కత్యాదరంబయ్యె నీ
యౌదార్యంబున కెల్ల యోగ్యముగ నే నాతిథ్య మిత్తుంజుమీ

క. ఈ బడుగుబాపఁడింతటి
యీ బంధురసైన్యమునకు నే మాతిథ్యం
బీబకు సంతానం బను
కోఁబోకుము సైన్యమెల్లఁగొనిరావయ్యా! ౧౬

సీ. కుశలతారాశి మీకుఁ బరోధసుండు ను
న్నాఁడే మఱియు నాయనకు నిరంత
నిర్వాతచిద్దీపనిభృతమూర్తికిని నా
నందంబు కదలని నవ్యకళిక
మా కట్లుకాదు మా మా దీపితానంద
ములు తరంగానేకపుష్టములగు
నఖిలలోకైకబ్రహ్మానందపరిధి మీ
యన్నయ యందింతటి దైన నీదు

నెదకుఁ బరితృప్తి కల్గె నా కేగు మింత
సైన్యమును దెమ్ము మారాడఁ జనదటంచు
నా భరద్వాజుఁ డగ్నిగృహంబుఁ జేరి
కలితనియతి స్వాహానమస్కారసరణి

గీ. సర్వతంత్రస్వతంత్రుఁ డా జటియుఁ బనిచె
విశ్వకర్మను ద్వష్టను వివిధలోక
పాలురను నదీనదములు బహుళకిన్న
రులను గంధర్వులను దేవతలను శ్రద్ధ

శా. సారంగీ! చనుదేవె! రంభ మఱి విశ్వాచీ! హిమా! మిశ్రకే
శీ! రోచిర్ముఖి! నాగదంతిక! ఘృతాచీ! హేమ! యో తుంబురా
రా! రా! వీణియఁ గొంచురమ్ము మధుధారావీథి! విశ్వావసూ
హేరాళంబు! హాహాహుహుల్ కదలిరండీ యోహరిణ్ సాహరిణ్

శా. రా! రా! సాదర మేదురావలితధారాసార మైరేయకీ
ర్మీరాసారమురావలీకలితనారీ! యిక్షుమాధ్వీరసో
దారా! సారససాంసాదరమహోదారా! సుధారాదరీ
హారా! హీరపరీతనీరమృదుబంధారూఢశారాంభసా!

శా. శారాకారమనోహరా! హంతురాసాల్లోకధీరాప్సరో
వారా! సౌరవిరించిలోకయువతీవారా! బిరాసన్ గృపా
వారాసుల్ చనుదెండు! సోమ! యిదిగో భక్ష్యాళి భోజ్యాళి చ
ఖూరమ్యంబులు కొంచురమ్ము వదిరల్ చోష్యాళి లేహ్యాళియున్

క. కోరికచెట్టా! కైకొని
రారా క్రొంబూలతోడి ప్రజములు దారా!
కోరికలావా! కైకొని
రారా! రసనామృతము సురాపేయంబుల్

శా. తానై దేవపురోధసుండగు భరద్వాజుండు శిష్టాస్వర
ప్రాణంబై చన నిత్యసిద్ధమగు మంత్రాహూతి వెట్టం బ్రవా
హోనన్ వే జనుదెంచి రాక్కొకరు ముగ్ధాకారరోచిశ్ఛటా
సానందాకృతి మానియంజలిపురస్సాద్దేశకాశచ్ఛవిన్

చ. మలయధరాధరోదరకుమారసమీరకుటీరవార మా
వలితముగాఁగఁ జల్లనయి వచ్చె దుషారసుమాభిషేకమం
జులములు క్రొమ్మొయిళ్ళు తలసూపె మనోహరగీతికారవం
బుల నర్మదెరిచి రచ్చరలు మోహనమోహనదేహవల్లరుల్

శా. ఘ్రాణంబందున బట్టుకొన్న మధుధారాదేవగాంధారగీ
తీనిస్వానపరంపరాపరిచయాంధీభూతచేతఃప్రవా
హోనీతేంద్రియసంచయాకులితదేహావిఘ్నధీపారవ
శ్యానన్ వచ్చెను దూఁగుచున్ భరతుసైన్యం బాశ్రమాస్థానికిన్

సీ. ఐదామడల్ల మేర సౌదామినుల సార
మౌ వెన్నెలలపూర మందమారఁ
జదునుగా నగు నేల శాద్వలంబులు నీల
వైదూర్యమణిజాలవలన మేల
మారేడు మొదలైన మహిజాతములు నూన
ఫలసమృద్ధి యనూనభరము నూన
నాచుట్టుగాఁ బారి యమరవాహినివారి
కనువిందొసఁగఁ దేరి కాంతు లూరి

సర్వతోభద్రములు గజశాల లశ్వ
శాలలును సభాసౌధముల్ శారవర్ణ
యుతము హరిచాపసన్నిభం బుర్వినాథ
భవనమును గన్నులకు సర్వవైభవముగ ౧౭।

చ. పరవశమైన మేనులను వచ్చి చమూసకలంబు దేవతా
సరసున మున్కలాడి పశుసంతతి నీటనుదోలి కడ్గి పె
న్నరదము లన్నియుం గడిగి యంతట భోజనశాల లేగి బం
ధురగతి సూదకుల్ మడుగుదోవతు లీయగ వే ధరించుచున్

సీ. చిన్నారితోడిమల పన్నీరుపూవుల
ననుపైన సన్నయన్నంబుతోడి
క్రొక్కారుతోంటల దక్కోలు వన్నెల
నలువైన వగు వ్యంజనములతోడి
నాసాబిలంబుల మోసాల కెదు రెక్కి
చను గుబాళింపు చోష్యములతోడి
బంగారురంగుల పొంగారు తావుల
సర్వవిధాల భక్ష్యములతోడి
రసన యొత్తగఁ బచ్చళ్ళపసలతోడి
కూడు మీఁగడ పెరుగులతోడి పాత్ర
పార్శ్వములను గంధాగురుప్రకటదివ్య
ధూపములతోడి క్రొత్తవిందులను గుడిచి

ఉ. ముత్తెపు భస్మమున్ దమలపుం గవటాకులు జాజికాయ జా
పత్తిరి యేలకుల్ నవనవల్ చికినీలును బచ్చకప్పురం
బుత్తమమైన కస్తురియు నొప్పగు కుంకుమపూవు సూచిపు
చ్ఛాత్తములైన చల్లమిరియాలు లవంగము లాదివస్తువుల్

మ. పొగలూ రెత్తెడు దేవతావిషయతాంబూలంబు సేవించి క్రొం
జిగురుల్ వెన్నెలవత్తులైన యువతుల్ శృంగారలీలారసా
నుగహేలాపరిచర్య గంధముల మేనుల్ పూయఁ గ్రీగన్నుఁ బ్రీ
తిగ జవ్వాదియు నత్తరుల్ పునుఁగు లందీయం గటాక్షించుచున్

ఉ. తీయని యూహలన్ బయలుదేరి సభాభవనంబుఁ జేరి గాం
గ్నేయమయాద్భుతంబు లగు క్రేవల పీఠముల న్నిషణ్ణులై
సోయగమొప్ప నున్నయెడఁ జొక్కులపైనను జొక్కు తెచ్చు గీ
తీయుగపత్త్రవిష్టు గుభుతించిరి కైకయిపుత్రు నంతటన్ ౧౭౫

సీ. తో నరుదెంచు మంత్రులు మందవాయుసం
చాలితతోరణమాలలట్లు
ము న్నరుదెంచు ధీప్లుతులు హెగ్గడికాంద్రు
మేలిరాచిల్క తేజీలవోలెఁ
గ్రేవల్ల నరుదెంచు పూవుఁబోడుల వార
ము సజీవతూణీరముల విధాన
వెన్నున నరుదెంచు వివిధసేవకులు వ
సంతర్తుపుష్పసంచయము రీతి

నంతమందికి భిన్నుఁ డైనట్టి తన్ను
దాను దెలిసిన పుష్పకోదండుఁ డట్లు
నడుమఁ జనుదెంచె భరతుండు నంత సభికు
లల్లె లేచి నిల్వంగ బద్ధాంజలు లయి

శా. అచ్చో నుండిన సింహపీఠికి నమోవ్యాపారమర్యాదగాఁ
బోచ్చెంబైచను ప్రాంతపీఠమున శ్రీమూర్ధుండు కూర్చుండఁగా
నుచ్చైర్నాదిములన్ రఘూద్వహజయవ్యాహారోక్తులన్ మాగధుల్
ముచ్చంబల్కిరి చేతికజ్జలతుదల్ మువ్వల్ దువాళింపఁగన్

సీ. ఒక్కజంత్రపుబొమ్మ రో యనఁ జనుదెంచి
విశ్వాచి పన్నీరు విరియఁజిమ్మెఁ
బూవు తేనియకాల్వపోలిక పుంజిక
స్థలవచ్చి పూలత్తరులను బూసె
నాకద్రుశాఖనా నాగవల్లీదళం
బుల చిల్క లందిచ్చె లలి ఘృతాచి
మలయదరీపవమానకుల్యాకృతి
వింజామరలు వీఁచె విప్రభోగ

యప్సరోవార మంగవిన్యాసభాన
మాననానామనోవినోదానతాన
నాత్తచిత్తాంతరానంద మవఘళింప
సేవఁ జేసిరి రాఘవశ్రేష్ఠునకును ౧౭౮

సీ. ఇది పాలమున్నీటి మొదలిలేఁగెరటంబు
తొలిచూలు కాఁబోలు తొంగివచ్చు
నిది వేలుపుల జన్ని మొదవుతో నొదవిన
కవల కాఁబోలు లక్కనము నెఱపు
నిది కోరుకుల చెట్టు నుదిరికొమ్మకును సై
దోఁడుగాఁ గాబోలు దూఁగియాడు
నిది యొక్క జడదారి పదునైన యెదజారు
కోర్కి కాబోలు పెక్కువలుచూపు

నన భరతశాస్త్రసర్వస్వరహస్య మిట్లె
పఱచినట్టుల నచ్చెరపడఁతులెల్ల
భరతు ముందున నాట్యసంపదలు చూపి
తెరలి రానందమున నెదల్ తేలిపోవ

సీ. అల వికుంఠమ్ము మహానందధామ మ్మ
చంద్రచంద్రికలును జయవిజయులు
సనకసనందాది సర్వర్షి సంఘమ్ము
శార్ఙ్గకౌమోదకీసహితమైన

యొక దివ్యతేజోమహావారిరాశిలోఁ
గళపెళల్గా మహాఃకళిక యొకఁడు
వెలువడి వైకుంఠవీథినిర్గతిమహా
స్సర్వలోకములను జారిజారి

యొక్కయాషాఢమేఘమ్ము నొఱపుతోడ
తాపసియుఁ జాపియైనట్టి రూపుకట్టి
నట్టి తేజోఽవతరణకథాంశ మొక్క
యప్సరోరత్నమాలిక యభినయించె

శా. అంతం దా నొక యప్సరోజగదుదారాంభోజపత్రాక్షి దృ
క్ప్రాంతమ్ముల్ తెలిడాలుగా మలఁచి గ్రీవక్ పాంచజన్యంబు వృ
త్తాంతం బొక్కటి యెత్తి భక్తిధవళంబైనట్లు సూచించె హా
స్తాంతప్రక్రియ దీసదం బభినయాశ్చర్యంబు దీపింపఁగన్ ౧౮౧

ఉ. ఆరని తమ్మిరేక యొకయచ్చర తాఁ గనకాంగిఁదొట్టి సం
చారముచేసి జాతు లుపజాతులు కోమలతీవ్రతీవ్రగాం
ధారనిషాదముల్ ఋషభధైవతముల్ పచరించి ప్రాణపుం
దూరపులోఁతుచెల్మలను దోడిన తేనియగాఁగ పాడినన్

ఉ. తుంబురుమౌని వీణపయిఁ దూలని సామవిభక్తి సుస్వరా
లంబనసర్వదైవతములన్ మదబంభరనాదసాధురూ
పంబులు కట్టె తీగపయిఁ బట్టిన వ్రేళ్ళులు పట్టుకుండ దూ
రంబుగఁబట్టి సన్నని స్వరంబుల నాకస మెల్ల నింపఁగా

శా. ఆరానోక్రమానమోహనస్వరవిధానానూనమై దేవగాం
ధారగ్రామవివాదిమూర్ఛనము చేతస్సర్వమార్గంబులం
దారూఢింజని నిండఁగాఁ బరవశత్వంబై శరీరాళి ని
ద్రారూఢిం జని రెచ్చటంగలరో తా రచ్చోటనే యెల్లరున్

క. భరతుఁడు శత్రుఘ్నుండును
నరిగి తమకు నైన యుటజమందున బ్రహ్మ
ర్షి రచిత దివ్యాతిథ్య
స్ఫురితజగన్నాథు రామమూర్తిం గంచున్

సీ. అప్సరోగీత రాగార్ద్రిత యొకయెట్టి
మంచు రేఁగురిసినమాద్రిగాఁగ
గతరాత్రి వంటయిల్గాడిప్రొయ్యలలోని
పొనుగటి గ్రమ్మ నిప్పుకలు గాఁగ
రే నప్సరఃపాళినృత్యవేళాస్రస్త
మాణిక్యకాంతులు మలసె ననఁగ
నలభరద్వాజుని యాతిథ్యభావది
వావేళ మలుసంజ వలిలు ననఁగ

నెచటకో పోయి యుప్పుడ యేగుదెంచి
యచటి కాననవృక్షంబు లచ్చెరువుగ
జూఁకఁ జివురుల తల లెత్తి చూచు ననఁగ
ప్రాలి తొలిసంజ యెఱ్ఱదనాలు విరిసె

వ. అంతనయోధ్య యంతయు మేల్కని యొకఁ డిదియేమి యీ వృక్ష
మూలంబు తలగడగా నిదురించితి నని, యొకఁడు బాపురే! యీ
శాద్వలంబున నిదురపోయితి నే పురుగైన ముట్టుకొన్నది కాదని
పలుమంది లేచి యొడళ్ళు దులుపుకొనువారును గొందఱు
మజ్ఝారే! విశ్వాచి! సెబాసు! ఘృతాచి! యను ప్రశంసా
వాక్యంబుల లేచి వట్టియడవిగాంచి దిగ్భ్రాంతి పడువారు గొందరు
రాత్రి యేమి భుజించితినో యింతవఱకరుగ లేదని నేలపైననే మసలు
వారును గొందఱు గతయామినీసమనుభూతసౌఖ్యలీలాస్మరణవశం
వదచిత్తులై నే నిచటు కదల ననువారును మరికొంద ఱున్మత్త
ప్రాయులును నై యుండ భరతుండు లేచి మునిఁ జేరఁజని నమ
స్కరించి నిలచిన భరద్వాజుండు

క. నా తీర్చిన యాతిథ్య
ప్రీతులై నీ సేనయెల్లఁ బ్రియమైనదె నీ
కా తీరు చెప్పుమన్నను
జేతోభక్తిప్రణీతసేవాంజలియై

చ. భరతుఁడు స్వామి నీమహిమభ్రాంతుఁడు మాదృశుఁడా వచించుటల్
సురలును సబ్బురంపడుచుఁ జూతురొ నీకృతి సర్వసేనయున్
మరులును గొంచు నీ యుటజమండలియందె నివాసముండు మం
దురు రఘురామదర్శనము త్రోవనె పట్టరు కృష్టచేతసుల్

శా. నాకున్ రాముని త్రోవఁ జూపఁగదె యన్నన్ మౌని మీరిట్టులే
నాకస్రోతసి సవ్యపుందటము వెంటన్ యోజనం బర్ధమున్
వేకాంతారముఁ బట్టిపోం డచటఁ గన్పించున్ లతానేకపు
ప్రాకారంబయి చిత్రకూటగిరి రామావాసతీర్థం బదిన్

క. ఈ రేయి కూడ నుండియ
పోరాదా యనఁగ దవ్వుపోవలె స్వామీ!
శ్రీరాముం జేమనునో
తీరిక లేదిఁకఁద నేమి తెల్పుదు ననిన్ ౧౯౧

చ. సరిసరి పొమ్ముపొమ్మని ప్రసాద మొసంగెను మౌని యంతలోఁ
దిరిగి ప్రయాణ మాట విని దెప్పరమై చనుగుండెలోని వే
గిరముల మౌని పాదముల క్రేవకు వచ్చిరి రాణు లంత ము
వ్వురు నడ్డుదెంచి మా నిపదపూజనతత్పరు లౌచు నిల్చినన్

శా. లజ్జాసంగతచిత్తుఁడై మొగము వాల్చన్ గైకయీపుత్రుఁ డు
ద్యజ్జాలీసుమహాసుఁడై ముని కుమారా! యెవ్వ రెవ్వారు వీ
రుజ్జం జేయఁగలేన చెప్పుమనఁ దా నొక్కింత గౌసల్యకున్
బజ్జ న్నిల్చి వచించె నా భరతుఁడున్ మౌనీంద్రుఁ గేల్మోడ్చుచున్

సీ. తాటకాప్రాణపాతాళనాగస్వామి
కైకయీప్రాణరతీపతాక
యలసుబాహుప్రాణహరణోగ్రనారాచి
మారీచగతకరుణారిరంసి
శైవకోదండల స్తకభావసంఛేత్త
హారిశరాసగ్రహాశాత్తశక్తి
క్షత్రియధర్మరతీవిలాసత్యాగి
తరుణవానప్రస్థధర్మరాగి

యేది యెందుకుఁ జేయునో యేది యేల
చేయఁడో యెఱుంగరాని దుర్జ్ఞేయచరణుఁ
డా ప్రభువు కన్నతల్లి యీయమ్మ సత్య
వాక్కు దశరథభూపాలు పట్టమహిషి

చ. తనకొడుకట్టు లయ్యడవిదారిని బట్టిన నేను వచ్చిన
ట్టి నిముసముం బడిన్ననుఁ గడిందిగ వాఁడుగఁ జూచు రామచం
ద్రునకును నాకు భేదమని తోఁచదు తల్లి యెడందలోన సా
మనసము చింత్త మింతటి యమాయకురాలగు తల్లి యుండునే?

వ. అని కౌసల్యాదేవిం గౌఁగిలించుకొని యామె కొడుకు మూర్ధా
ఘ్రాణంబు చేయగా నతఁడు సుమిత్రాపాదాంభోజంబుల యందు
నమస్కరించి యిట్లనియె ౧౯౬

మ. ఒకకౌసల్యకుఁ దోడుగా నగుటయుందో సర్వసాకేతబం
ధుకదంబాకృతిగాఁగనై మనుటయందో యన్నకు న్నాకు నో
త్తుక నెయ్యం బిడు పుత్రులం గనుటయుందో పేరు సార్థక్యమా
నకలంకాత్మ సుమిత్ర యీజనని క్షీరాంభోధిగంభీరధుర్

గీ. అని వచించి కైకేయి ముఖాబ్జ మందుఁ
జూచి చూపును మఱలించి చూడకుండ
మాటలాడక యుండిన మౌని నవ్వి
యీమె నీచెప్పకయ నాకు నెఱుఁగనయ్యె

సీ. అమరసాహాయ్యార్థ మరిగినయెడ దశ
రథభూమిపాలు సారథియుఁ దాను
ధర్మనీతిసంక్లిశ్యమానార్థముల వేళ
మహీపాలుని రహస్యమంత్రి తాను
శ్రీరఘురాముని చిత్రధనుఃకళా
ధృతిహేతుసూత్న గాధిఋషి తాను
సర్వదైవతఋషిసంతానకార్యసం
ఘాత(శ్రీ)సంధానకర్త్రి తాను

తనను బెంచిన ఋణము తీర్పను హృదంత
రాంతరప్రాణమగు బిడ్డ నడవి కంపె
మంథరాప్రార్థనము పొంటె మగువ కైక
యామె నీకు గౌరవనీయురాలు కాదె

చ. జనని విసంబు పెట్టినను సర్వధరిత్రియుఁ గాకయుండఁ జే
సినను లతాంగితో నెడముచేసిన నైనను నీకు నక్కౢతం
బున సిలుగుల్ సహస్రములు పుట్టిన నైనను బూజ్యురాలు నీ
తను వొసఁగెన్ జుమీ జనని దానికి నేమి యొసంగి యిత్తువో

గీ. ఖిన్నపడకోయి సర్వమ్ము కేవలముగ
భద్రతావారిరాశిగాఁ బరిణమించు
నఖిలము ప్రయాణసన్నద్ధమయ్యెఁ బోలు
పోయిరండు రామునిదయ పుట్టుఁగాక

వ. అని భక్తితాదులు ముందు సాగిపోఁగాఁ గ్రక్కేయు వెనుకాడి ముని పాదంబులకు నమస్కరించి చీరకొంగు కన్నుల కద్దమిడి వెక్కిన మహర్షి

క. ఓయమ్మ! యెందుకమ్మా
యీయేడుపు నీవు కోరి తెది, యది నీవై
చేయుటకాదే దేవత
లాయెడ నీయెడఁద నట్టు లాడిరిగాక౯

క. సకలము కర్మాధీనము
సకలము నియమితఫలంబు చానా! యిది యే
రికిఁ దెలియఁ బోవ దవ్వా
రికి ఫ్యాత్రము నీకృతి విపరీతార్థ మగు౯

ఆ. కర్మ చిట్టకములు కానసేరనివారి
కీ వాక కర్త వేమి యీశ్వరుండు
దుష్టకర్మయుతుఁడు తోఁచును లోకమ్ము
నజ్ఞతకును మాయయనుచు నెల్ల

క. దేవతలును, మానవులును,
దేవత లీ కృతికి నిన్నుఁ దెలతురు మనుజుల్
నీవిధములే నిందింతురు
నీవెయ్యది కోర దిండు నీవే కనుమీ!

వ. అని యోదార్చిన నామెయుఁబోయి పుత్రాదులం గలసికొన్న

శా. సైన్యంబెల్ల విదేహరాజతనయాసంసక్తచిత్తుండు రా
జన్యానేకపయూధనాయకుఁడు మోచాత్రప్రసూనాభిరా
మన్యస్తాగ్రమనోజ్ఞనాసుడు సుధామందప్రవంతీమనో
ధన్యుండౌ రఘురాముదర్శనసముత్సాహంబునం బోవఁగ౯

క. ఆ యేన్గులు గుఱ్ఱంబులు
శ్రీయుతుఁడగు రామచంద్రుచిత్తము గలవో
పోయెఁ బదునాళ్లనడకయు
నాయెడ బదినిముసములకు నంచించుగతి౯

మ. కెలనంగల్గిన తీవ లొడ్డిగిలు, మూకీభూతముల్ ఘూకముల్
సొలపుంగన్నుల జూచుచుం బరిహరించున్ మార్గముల్, గీరముల్
తెలుపున్ మార్గము మృగ్యుడైన పతి యీ తెన్నేగె నిట్టిట్లు రా
వలెనంచున్ సుకుమారరావకలనాప్రహ్లన్నచంచ్వాకృతుల్

క. పసిలేళ్ళు కంటికోసలఁ
బిసళ్ళయిన మందమందభీతిచలచ్ఛ్రీన్
వెసనులుకు వెనుకఁజూచును
గొన పచ్చిక కొఱుకు నాకుకొసలన్ రాఁచున్

మ. అతివేగంబున నేగు నేనుఁగులపై హౌదాలక్రిందన్ సమ
ద్యుతి బంధించిన మెత్తనైన పఱుపుల్ దేరంగఁ దద్దేహసం
గతముల్ కీకసముల్ నిషణ్ణులకు సంఘట్టంబుగాఁ దీవ్రచా
లితడోలాగతినయ్యెఁ బట్టుకొనునోలిన్ గట్టుత్రాళ్ళందునన్

క. గుఱ్ఱములు నెంతదవ్వును
జిఱ్ఱున వెస లాగివేయుఁ జిత్తములందున్
వఱ్ఱయిన రామభక్తిని
గుఱ్ఱములకు ముందు దూసికొందురు జనముల్

క. వైదేహీపరిచర్యా
పాదితసౌముఖ్యమైన వటరాజు చమూ
సాదిజనస్వేదజల
క్షోదముగాఁ బంచె శిశిరశుద్ధానిలముల్

మ. శివచూడాసితవీథినాగరకతాసీమంతరేఖాస్రవం
తి విలాసాంబుతుషారసంహతులఁ దోతెంచెన్ సురారామపుం
జివురుల్ పూవులతోడిదా చెలిమి వాసింపంగ సాకేతమా
నవధీభానవకాంతి తేమొగము ప్రాంతంబెల్ల దీపింపగా

క. మదకేకిసమదకేకా
పదదర్దరీమధురఘూర్ణనస్వనరేఖా
విదితమహాతీమనోభ్రమ
కొదమేరనె యల్లె చిత్రకూటము వచ్చెన్ ౨౧౬

గీ. అంత భరతుండు శ్రీవశిష్ఠాననంబుఁ
గాంచి యిట్లనె నోతాతగారు! చూడుఁ
డల భరద్వాజముని చెప్పినట్టి గుర్తు
లెల్ల సరిపోవుచుండెడు నీస్థలాన

సీ. రవితేరి నడిమి గుఱ్ఱము మెడవన్నె నీ
ప్రాంతమ్ము పచ్చిక రంగు మాత్ర
గిరిగహ్వరాభిముఖీన కేకావతి
స్వానమంద్రధ్వని సాగుదెంచెఁ
గావచ్చు మాల్యవతీవియత్పరిణాహ
మా దూరమునఁ బఱ్ఱులాడు చోటు
గిరిధాతుమండలీ కిర్మీరితంబైన
కొమ్మగు నిధి చిత్రకూట మనఁగఁ

దరులు మృగములు నూత్ననూత్నముగఁ దోఁచు
ధాత్రి సౌమ్యల్య మేమి చిత్రమ్ముగలదొ
యధిక సౌందర్యవిజ్ఞాత యన్నగారు
నిచట నిలుచుట కానిచో నేలఁ గలుగు?

మ. అని శత్రుఘ్నునిఁగాంచి యిట్లనె రిపుఘ్నా! నీవు మీయన్నఁ జూ
డను సాకేతజగత్పతిన్ మనము చూడంగల్గు నట్లీ చమూ
జనముం బుచ్చుము కాననాంతరజటిస్థానంబు లీ మూఁక చొ
చ్చిన గగ్గోలగు నప్రసన్నుఁడగునో శ్రీరాముఁ డాహేతువై

మ. సకలేశుండగుఁ గౌసలేయుని కృపాసర్వస్వసంపాదనా
ధికయత్నమ్మునఁగాక సేన వనవీథిం దాను బాదంబు నె
త్తక పాదం బిడరాదు తల్లియగు సీతాశ్రీవిహారస్థలం
బకటా! పావనతీర్థ మీ గిరిసమీపారణ్య మర్చ్యంబగున్

ఉ. చూచితివా! మృగీవితతి చూపుల వైఖరి రామశాంతిరే
ఖాచణముల్ విదేహసుత కాననవాసవిభుగ్నచిత్తరే
ఖాచణముల్ చమూవితతిఁ గన్గొని పాఱవు లేళ్ళు లక్ష్మణాం
సాచితచాపరక్షణకృతాధికధైర్యపయోధిగుప్తముల్ ౨౧౧

ఉ. పాతమునందుఁబట్టికొని బ్రధ్నగుణం బఱ మాలివహా గజా
నీతగళస్థశృంఖలల నెట్టగ బిట్టుగ ఘీంకృతిప్రణో
తాతిమహోగ్రవిప్లవమహోద్ధులు వన్యగజాళి, యే స్వప్రహో
రీతియొ మాలిమై యనుసరించెడుఁ బట్టపుటేన్గు నాగతిన్

సీ. తుండమ్ములెత్తి యుద్ధురబృంహితములతో
నిక్కు దంతములు పెండెములుగాఁగ
వివృతాస్యములతోడి విపినగజాళి మో
ములు నీరుతోడడి మోటబావు
లట్లుగా మెలచిన యల్పపుచ్ఛములుగా
నడచుఁగళ్యాణమండపము లట్లు
పథమెల్ల మనవెంటఁబడి వచ్చుచున్నవి
పత్నీసంసర్గభయము లేక
పట్టెయంబారితోఁబోవు నట్టి పట్ట
పేన్గువెంబడి వచ్చు నీయేన్గులెల్ల
బహుళశుభదాయిగా మనవచ్చుపనికి
సూచనము చేయుచున్నవినూ! రిపుఘ్న!

వ. అనిన శత్రుఘ్నుండు సేనయెల్ల నొకయెడ నడవిలోని విడిబయ
లున విడియించి యాశ్రమభద్రంబుగా నానపెట్టి చుఱుకైన వేగ
రులఁగొందఱ శ్రీరామచంద్రుని విడిదలను గనుగొన నియమించిన
నం దొకరుండు నొకచోఁ బసిమంచుకారు వేఁగునఁ దామరాకుల
కొలనుమీఁదవలె నొక చెట్లగుమ్ముపై హోమధూమేతరంబగు న
పొగకట్టుఁబోల్చిచూచి శత్రుఘ్నున కెఱింగించిన

క. భరతుఁడు విని సవనాగ్నిం
బరువడి పొగరేఖకట్టు వంటిల్లుపొగే
విరిసి పొగకట్టు గట్టును
బెరసిన గోధూళి మంచువేళంబోలెన్

ఉ. పచ్చనిదెల్ల యీయడవి వాడిన కొమ్మయు లేదు లక్ష్మణుం
డెచ్చట నెండువంటచెఱ కేగతిఁదెచ్చును బ్రాయ్యమండకన్
నిచ్చలు ధారణీతనయ నెవ్వగఁగూరునో మానులెల్ల రీ
వచ్చిన కీడు దూరపుశుభంబుగఁ జెప్పెద రేమిన్యాయమో ౨౧౬

వ. అని యావేగరిం బుచ్చి సుయజ్ఞుం బిలిపించి యిట్లనియె

ఉ. అన్నకు నీవుఁ బ్రాణముగదయ్య ! నిజంబుగ నాకుఁ బ్రాణమా
నన్న ననుఁ బమానముగ నాదృతిభాజనుఁ జేయగావలెఁ
నన్నయొకొలదు పుట్టినది జానకిదేవి మహాననంపుధూ
మోన్నతిఁ జూచి వచ్చె నొకఁ డూర్జితభూమిజపండచూడముఁ

క. నే ముందుగానె పోయిన
"నేమగునో ! నీవు పోయి యీసన్న నిజం
బో ! మనవాం డ్రందుండిరో
యేమో కనిరమ్ము రాముఁ డెఱుఁగకయుండఁ

ఉ. రామునితోడ నాకుముడి రాముఁ డయోధ్యకు రాఁడు నేను రా
నీ మునిపల్లిలోనె వసియింతును సేవకు నొప్పుకొనిచో
రాముఁడు లేళ్లనుం గలిసిరావా ! వసింతును వానితోడ నా
మోమును దేహముఁ మునులపోలికఁ జెందెనకాదె యింతకుఁ

సీ. ఈ తెలనాళ్లుగా నేకభుక్తింబులు
తనువుబిట్టగఁ గృశించినది చూడు
తైలమ్ము లేదు నిత్యస్నానములు తల
పెనుపుగా జడలు కట్టినది చూడు
అన్న రాకున్న నేమున్నది యీపాటు
గా వనిలో నుండిపోవవచ్చు
నందుకు సిద్ధమై యరుగుదెంచితి మఱి
యన్న కానంగ రాకున్న నింత

కంటెఁ దక్కువస్థితి యెట్లు గావలయును
శ్రీభరద్వాజమునిరాజు చెప్పె రాముఁ
డిచట నిలుకట్టెనని నీవ యేగి కనుమ
యన్న లేకున్న నుండు నీ వరిగితేని

వ. అనిన సుయజ్ఞుండు నవ్వి సరి యీచిత్రకూటమున లేకున్నను మీ
యన్నను నీకు జూపింపఁజాలితినేని నాకే మిచ్చెద వన భరతుండు
నీవన్నకిచ్చు చనవు నా కిచ్చుచుంటివి నేను నీకేమి యీఁగలుగుదు

ననిన సుయజ్ఞుండు పోయి యా పొగకట్టుతలకట్టు గల కానుగుల
పట్టునకేగి విమర్శించి నిశ్చయించి తిరిగి వచ్చి భరతునితో నిట్లు
చెప్పె

క. నీ మనసులోని తీవ్రత
సామీప్యమ్మునకుఁ దెచ్చె జనకదుహితృనే
త్రామృతవర్తిని దవ్వులు
తామయి తపసగ్గికోలఁది దగ్గరి కొగ్గన్

గీ. అనిన భరతుండు లేచి సుయజ్ఞుఁగౌఁగి
లించికొని నీవ యన్న యేలినసఖుండ
వన్నతోఁగూడి నీవు మాటాడినావొ
మావదినెగారునుం గనంబడెనొ నీకు ?

చ. అన ద్విజుఁ డెంత వైదికుఁడ నైనను నన్నకుఁ గానిపించికొం
దునె ననుఁ ద్రోసిరాజనిగదోయి వనంబుల కేగుదెంచె నా
కు నతనిమీఁద మిక్కుటము కోపము నాపలు కాదరింపడం
చును మును నీవు కన్పడుము చూచెద నాపయిఁ గోప మాఁగఁగా

ఉ. ఇప్పుడె కానిపించికొని యేమనువాఁడనొ నే నెఱుంగ నీ
కొప్పదు పైని నేఁగనుటయున్ మునుముందుగ నన్నుఁ గన్నులం
గప్పిన నూచిదృష్టియునుగా భరతుం డనె గుర్తుపట్టితే
చొప్పున వారలొక్కరును జూడకయుండఁగఁ జెప్పవే యనన్

సీ. అపుడు జానకి తాల్చినట్టి యాచీరయే
చెట్టుకొమ్మకు నారఁగట్టియుండె
కోటిసింహాసనక్రూరచాపంబు సౌ
మిత్రి దింకొక చెట్టుమీఁద వ్రేలు
పాణిగ్రహణవేళ వైదేహదత్తపా
ద్మామణిచ్ఛవి తోఁచె దూరమునకు
నన్యాదుర్లభవిదేహాత్మజారచితసం
గతరంగవల్లులు కానవచ్చె

మట్టిమిద్దెను నిర్మించి మాసమైనఁ
గడవ లేదును గోడల కిడినయట్టి
యండలండల్లుగాఁ బచ్చి యారలేద
కనఁగ నింకేమి గుర్తులు గావలయును ?

వ. అనిన-భరతుండు

ఆ. తల్లి ముగ్గుకట్టు దగ్గరనుండి నీ
కేమిగుర్తు చెలిమి యెంతలోతొ !
యలదుకనియె యన్న కంతటినేస్తమ్ము
నీ వనంగ శ్రీమనీష శరధి !

క. రాముని గనుగొని వచ్చిన
నే మిత్తు వటంటి కపిల నిత్తు నొకండు క్షి
ప్తామరధుని వృదుపయః
శ్రీమాధవి జాముజాము చేఁపెడుదానిన్

వ. అయోధ్యకుఁ బోయినంతన నీ యావు నీకుఁ దోలిపెట్టెద నన సుయ
జ్ఞుండు నేత్రోన్మీలనంబుగా నేమియేమి కపిల నిత్తువా! సాక్షాచ్ఛ్రీ
రామచంద్రునే యిప్పతి వన నిద్దఱుఁ బరిష్వంగ వేగధుతి పరస్పర
యజ్ఞోపవీతములు పెనఁగొనఁ దడసిన చిక్కు ల్విప్పుకొనిరి

గీ. అంత భరతుండు గుహువార్త నంపి యతఁడు
రాగఁ దనప్రక్క గూర్చుండ రానుఁ బనిచి
శ్రీవశిష్ఠులతో దయచేయుఁ డనుచుఁ
బంపి యా ముని రా గౌరవంబు నెఱపి

శా. తాతా! శ్రీరఘురామచంద్రుని సమస్తార్థ్యంబు దేశంబు ప్ర
స్థితంబయ్యె సుయజ్ఞుఁ డేగి కనివచ్చెన్ రాముఁ గాంచన్ సప
ర్యాతాత్పర్యముతోడఁ బోవలయుఁ గాదా! తల్లులన్ ముప్పురన్
నాతోఁ దేవర మీరు ముందరి గదన్ నాళీకజన్మాత్మజా!

చ. అని గుహునిం గనుంగొనుచు నయ్య! సుమిత్రమ! నీవుగాని రా
మునిఁ గనవచ్చినావుగద పో! మునుముందుగ నిన్ను ముందఱ జూ
చిన రఘురాము లిన్నమగుచిత్తము కొంత ప్రసన్నమౌ వనే
నును బయిఁగాంచ నా తలపునన్ సమకూడెడు మిత్రోవ యేర్పడున్

చ. ఉడిగినదా నయోధ్యయును సుర్విసుతాపతి కొక్కసారి క
న్పడ ధరణీకుమారి యెదవచ్చునొ యేమొ హరాత్సవప్రహాయుతిన్
గడు మును నీవు గన్పడిన గంగను జేరి యనంతరంబు చొ
ప్పడిన యయోధ్యగా నెడఁద భద్రత కల్గుఁ గ్రమాత్తభావమై

వ. అని గుహునిఁ బంపించి శ్రీవశిష్ఠులు తల్లులతో వచ్చిన తరువాతఁ
తాత మేము ముందుఁ బోయెదము, మీరు వెనుక రండని తాను
శత్రుఘ్నుఁడు సుయజ్ఞుఁడు సుమంత్రుఁడును బయలుదేరి గుహుని
యెడము చూచికొనిపోవుచు

సీ. తరులబోదెల వెన్క దాఁగి నవ్వుచుఁజూచు
ఋషిబాలకుల స్పృహాకృతులు గంచు
పల్లకీబొంగులవలెనైన దీర్ఘదం
తమ్ములు గల దంతితతులఁ గంచు
పరిచితి లేని నేపథ్యమ్ము గల తమ్ముఁ
గని లేళ్లుపొందిన కలఁత గంచు
తన మేను గని మేఘతాత్పర్యమున రాచి
కొనిపోవు నెమళుల తనుకుఁ గంచు

వెనుకనుండి సుయజ్ఞుండు విపినమార్గ
మిట్టు లట్లని యుపదేశ మిచ్చుచుండ
మును సుమంత్రునిబోనీక ముందు తానె
నడచుచుంబోయె భరతుఁడు కడిఁది శ్రద్ధ

క. నయవేది కొంత యేగిన
బయలున నదియే యటంచుఁ బలికె సుయజ్ఞుం
డయయో! తుద కిదియా శ్రీ
మయుఁడగు రాఘవుని యిల్లు మఱియం చులికెన్

చ. నలువుర మొక్కటేకడుపునం జనియించిన నింతయైన యీ
నిలయము పుట్టఁబోదు రఘువీరులకున్ రఘురామమూర్తికిన్
తెలి సికతాసవర్ణమగు తెచ్చిన చిక్కని రాఘవాన్వయో
జ్జ్వలతరకీర్తికిన్ నలుపుచార ఘటిల్లదు కైకబుద్ధిగా

అగా

శా. ఆలాగేలగుఁ గట్ట! యీ భరతు పుణ్యాధ్వప్రచారంబు ని
ష్కాలుష్యం బగు గీతలేదును బురాసంపాదితానేక పు
ణ్యాలిం జేసితి నేమొ యొక్కయఘసంధానంబు తత్పుణ్యస
ర్వాలీభఙ్గబగునట్టి దుష్క్రియ యొకం డజ్ఞాత్వవారాన్నిశన్.

చ. చొక్కున రామచంద్రమధుసూదను పర్ణకుటీరనైఖరిన్
జిక్కని భక్తితోడఁ బరిశీలనచేయుట రామచంద్రు నీ
షక్కికి లోన దుఃఖమును బట్టుట రెండును నైకకాలికం
బౌక మనోవిచిత్రచలనోగ్రతచే భరతుండు నూఁగుచున్

ఉ. ఈదృశమైన భారము సహింపుచుఁ గైకసుతుండు రామబ
ద్ధాదరదృష్టి యాచుఁ బురతస్థితవృక్షపథంబుగాక పా
ర్శ్వాదులఁ జూపులేక చన నల్లన వచ్చె విదేహకన్యకా
స్వాదురసావతారు రఘుసత్తము పర్ణకుటీరదేశమున్

గీ. అల సుయజ్ఞుండు చెప్పినయట్టి గుఱుతు
లెద్దుకగానైనయట్టి పుణ్యాశ్రమంబు
కనులయెద్దుటన వచ్చి సాక్షాత్కరించె
దీర్ఘశిశిర నిశాంతప్రాగ్దీప్తి యట్లు

మ. మణులుం భూషలు పట్టువల్వలు త్యజింపం జాలిచాలండు శ్రీ
జనకక్ష్మాక్షితిదత్తపాదుకఁ ద్యజించన్ దివ్యరత్నాంశువ
ల్గనసీరాజన క్షిప్తపాదయుగహేలాసేవనామూర్తి నిన్
గనులన్ దా నది కొట్టవచ్చెఁ దొలుతన్ గైకేయిగర్భాననన్

చ. కృతమణిశేఖరం బయిన కేవలదోషముచేతఁ బాదుకల్
నుతమతి పర్ణశాలకును లోనికిఁ గైకొనిపోఁడొ యేమొ పా
లితవనజాతభూతతతి క్లేశము పొందుచువచ్చు భక్తసం
తతికి న్వసంగనో ప్రథమదగ్నన మాయెడ నుంచుఁ బాదుకల్

చ. భరతుని గుండెలోన నలపాదుకలం గనినంతలో రమే
శ్వరుఁగననేగుతీవ్రతయు సన్నగిలెన్ సుఖలేశమయ్యె లో
నరయఁగ రామచంద్రుఁడన నగ్రజభావము కూడియుండు వి
స్ఫురిత మహానహంబునను శుద్ధము భక్తియె తోఁచుచుండెడిన్ ౨౧౯

సీ. ప్రభురూపకల్పనాప్రథము సద్యఃస్ఫుర
త్పాదాబ్జయుగకనత్పరమభూష
వైకుంఠమంగళద్వారదేహళీదత్త
మక్షితర్పణము దీపాంకురంబు
సనకసనందాదిసకలదేవర్షిదత్తల
తాంతమోహనతానిధాన
మంచితకుంకుమహారిద్రచందనా
లేపకిర్మీరితాశ్లిష్టవర్ణ
మంబుజోదరు పాదపర్యంతలంబ
మానవనమాలికాధోనిధానసూన
పరమమిత్రమ్ము మాస్వామిపాదుకమ్ము
మా యెడల సుప్రసన్నమై మసలుఁగాక

సీ. కమలామహాదేవి కాలిమంజీరము
హేయస్వనంబుల కెదురుకోలు
బృందారకానేకవినమచ్ఛిరోమణి
కోటీరములశోభగోపమూర్తి
నై దేహా[illegible]మోక్షవసమా
రంభణోత్సాహపర్యాప్తిరేఖ
మహీసుతా[illegible]హేమమయచీరకృతపరి
మార్జనాభోగసామ్రాజ్యశాలి
స్వామి యాగుప్తపార్శ్వసంప్రాపితకిణ
కలితతీక్ష్ణభ[illegible]ప్రభాఘనతపస్వి
పరమవైకుంఠవాసి యుపానహమ్ము
నకట! మన్మనోదారిద్ర్య మణఁచుఁగాక

సీ. ప్రభుపదాంకదరచక్రప్రభాముద్రిత
శిల్పరేఖాపరసీమ యగుచు
వైకుంఠమరకతోపలసౌధధారణీ
ప్రతిబింబబింబభావంబు నగుచు

శంకుశేఖరమణిచ్ఛవిమిషాదిపృదాకు
పరివృఢశ్రీప్రతిస్పర్ధి యగుచు
క్ష్మాసతీప్రభుపాదసంస్పర్శశృంగార
రసదూతిక్షౌమసత్రమట్టు నగుచుఁ

కేశవస్వామిమూర్తిసంకేతభూత
కుంజవాటీసుమద్వారకోణపాల
నామశివ్యాజనేత్రతీక్ష్ణంబు నయిన
పాదుకామూర్తి నాప్రాణపదము నగుత

మ. భరతుం డీగతిఁ బాదుకాస్తవపరత్వం బేచుఁ జిత్తంబుతో
హరివజ్రాయుధకామధేనుపరిసేవ్యప్రౌఢకల్పాగభా
స్వరునిం గాంచెను రామచంద్రు వనవాసక్లేశసంక్లప్తని
ష్ఠురరేఖాంకురిభిన్నగండతలపాండుస్విన్నవర్ణాననున్

ఉ. పాయని దుఃఖభారవినిపాతితచిత్తము విచ్చినట్టు ల
న్నా యని వచ్చె నా భరతునాస్యము వెల్వడి యొక్క కేక దై
తేయభటాగ్నపాణిగతతీవ్రకశాపరితప్తనాకమా
హేయి విలంబమానరసనేరితముం బొనరించినట్లుగన్

మ. తల దబ్బాటుగ రామచంద్రపదపద్మం బందునం గొట్టుకో
నిల సాష్టాంగముగాఁబడెన్ గనుల నీళ్ళెత్తి రఘుస్వామి వి
హ్వలపాదంబులు జొత్తుపాపలుగ హైమాసారపర్యాప్తమై
కలగంబారిన జంటతమ్ములవలెన్ గాఢీలకాశీతముల్

చ. భరతుఁడు వచ్చెనంచుఁ దన పాదతలంబుల వ్రాలె నంచు నా
భరతునిరాక లక్ష్మణుఁడు పల్కుటయున్ గుహురాకచేత వి
స్ఫురితము నౌటయుం దెలిసి మున్ను సమాగతుఁడైన తమ్మునిం
బరువడిఁ జూచినంతటన ప్రాణముసొక్కి యెఱుంగఁ డన్నయున్

ఉ. ఒకయెడ నేమిదోస మది యున్నది నాయెడ నీవు నాకుఁ జె
ప్పక వన మేల రావలయు వారల వీరలమాట లెక్కచే
యకయును నుండఁజాలమిఁ గటా! యెటు లయ్యెను నీకు దమ్మునిం
తకుఁగొనలేవు నీ యెడల నమ్మిక నన్నును నమ్మవైతివో ౩౦౮

చ. సరి యనుజన్ములందునను జాలని నమ్మకమైన నీవు మం
దిరమున నుండి లక్ష్మణుని దెచ్చితి వెట్టులు నీవు నాతఁడుం
దిరిగెద రొక్కగాట నది తెచ్చిన నమ్మకమైన నీవు నా
పరముఁడ వీ వెఱుంగుదువు పట్టవొ క్లేశము వేళఁ బ్రేమముల్

ఉ. నీ ధర్మంబును నీవు చూచుకొనఁగా నీ తమ్ము లే మాదురో
మా ధర్మంబుల మాట యేమి యగునో మన్నించితే? సర్వధ
ర్మాధీనం బగు నీదుచిత్తమున నేలా రాదు నామాట? సం
బాధంబై చను క్లేశవేళబడి లుప్తంబయ్యెనో మత్స్మృతుల్

చ. భరతుఁడు మోము నేలకును వాలిచి పల్కుచు నున్న వాక్యముల్
ధరణి పటాపటాకృతి ద్విధాపరిభిన్నత నందినట్లుగా
విరిసి కుటీరదేశమున విచ్చిన విచ్చిన కన్నుదమ్ములై
ధరణికుమారి బుగ్గలుగఁ దాల్చె సమాదరబాష్పబిందువుల్

శా. తా డగ్గుత్తికతోడ నిట్లనియె సీతాదేవి! యోబిడ్డ! నీ
గాడంబొచ్చిన గుండె యన్నయదియే కాదయ్యె దోసంబు సే
నాడంబాలకపోతి నిన్గుఱిచి తా నవ్వేళ నె వ్వారికిం
గూడంబట్టదు గుండె యొక్కసుడియా కూలంకషాధూతమై

మ. అనినన్ రాముఁడు తెల్వినంది యనుజుం బ్రాలంబబాహుద్వయిం
గొని నా తమ్ముఁడ! బిట్టు డస్సితివి నీకున్ నాకు ధర్మైక్యమై
చను ధాత్రీశ్వరువాక్యపాలనరిరంసాధీపరీపాటి నీ
కనఁగా నొక్కటి నాకు నొక్కటియె పిత్రాకారు లైనప్పుడున్

ఆ. తండ్రిమాట నేను దరలితిఁ గాంతార
వీథి కీవు పాల్యపృథ్వి వెడల
కుండ నుండవలయు నుర్వీశుఁ డనృతపా
పంబు నుంతయేని బడయకుండ

చ. జనకుల వీడి యిచ్చటికి సాగితి వేటికి! నీదు రాకకుం
జనకులు సమ్మతించిరె రసాపరిపాలనభార మెల్లనుం
జనకులపైని నుంచి వయసా కఁగువృద్ధులమీఁద నుంచి రాఁ
జనునటె నీకు నన్నుఁ గనజాలవటే సమయంబు తీరికన్ ౩౧౧

సీ. పావనరాజసూయావభృథస్నాత
 మేదినీపతి నశ్వమేధయజ్వ
 సత్యసంగరు విస్వామిత్రనికప్రాజిత
 భక్తి శుశ్రూషించి వఱలుచున్కి
 మైత్త్వాకనృపులపుణ్యంబు వశిష్ఠుల
 మన యుపాధ్యాయుల మనుజరూప
 జలజయోనినిఁ దపస్సంతాపితైనస్కు
 భక్తి శుశ్రూషించి వఱలుచున్కి

 నీ యెడల భద్రదమానె యగ్నియుఁ బితరులు
 దేవతలు తర్పితులఁట మంత్రిజనమందు
 నీతిపక్షితధాత్రి గణింతువే వి
 నిద్రుఁడవె యనపడతుణనియతిఁరాజ!

మ. నలుసౌ దోసమునందుఁ దీవ్రమగు దండంబుం బ్రయోగించి కా
 వలమాత్రోవను బోవుకావటవెయప్పా! యోగ్యకాలంబు నీ
 వలనే వేతనామిత్తే భృత్యులకుఁ దప్పంజూచినన్ వేళ వా
 రలు దూషించుట మంచికాదు ధరణీరాజన్యలోకానకున్ -

క. ఒకవేయి కన్నులను మా
 మకప్రాణము లెల్లఁబెట్టి మన్నించితి నా
 సకలధరిత్రియు జీవం
 తికాసమానంబు వృకుధృతిఁ బాలింతే?

గీ. అన్న! నేనును నీ కింత యన్ననైన
 నా శతానందమానీ నాకన్న నన్న
 గారు గౌతమస్మృతి మనకల్పతరువు
 రేఖ దాటవుగాదె తత్స్మృతిపథంబు?

చ అన భరతుం డహా! నృపతి నాశినయట్టుల నాడె దిందు నె
 వ్వనినిగుఱించి యీ చనిన ప్రశ్నము లెల్లను నేను రాజుఁగా
 నును నను నాడఁగావుదునన్ మఱి తండ్రిసుఖాంబుమాట యే
 మనుమనె దా ? రాపతియుఁ బ్రాణములన్ ద్యజియించె నెప్పుడో

ఉ. అప్రతిమానసత్యవచనాదరబుద్ధివి నీవు ధర్మమా
ర్గప్రణయంబు మిక్కుటముగా నరుదేరఁగఁగాననంబు, పు
త్రప్రణయంబు పెక్కువ ధరాపతి పోయెను నేల ఫీడ్చిలు
ష్టప్రముఁడైన నేఁ బితృవధప్రకటాఘపథంబుఁ బట్టగా

మ. తనపై దోసము వెట్టు తమ్ముని వచస్తాత్పర్యనైశిత్య మం
దినచిత్తంబునఁ దండ్రి చావు మదికిం దీపించి పెల్లుబ్బు నా
గినదో నాఁ జనువేళఁ గీర్ణవిచలత్కేశాంచలాస్యాంతదు
ర్దినరేఖానిధులైన తల్లులును ద్వారదేశంబునం దోఁచుచున్

క. ఓ యయ్య! యెంత చేసితి
మాయెడఁదలఁ జిచ్చువెట్టి మసలితి వయ్యా!
యోయయ్య! యంచుఁ దూఁగుచుఁ
బాయక రఘురాముపై నిఁబడి యేడ్వంగా

ఉ. వట్టియి వానవచ్చు నని భద్రముచేసిన చెర్వుకట్టలో
జిట్టున గండిదూసికొని చిమ్మనగొట్టమువోలె నీరముల్
మిట్టులఁ బాఱినట్లు తొలిమేరలు దాఁటి రఘుప్రవీరు పే
వట్టడలైన గుండియ ప్రవాహము గట్టెను దుఃఖనిస్స్రుతిన్

గీ. అట్లు తల్లులు దుఃఖించినంత సేపు
కుమిలి కుమిలి తల్లులయేడ్పు కొంత తగ్గు
వేళ రఘురామమూర్తి ప్రత్యేకొనివచ్చు
నెరియుగుండియ పెల్లఁదోప నిట్టు లనియె

గీ. వయసుమీఱని కన్న పసిపాపలము మేము
బ్రదుకుఁగాఁగ నీవు బ్రదికినావు
కనులఁదెఱువనట్టి కందుల మమ్మేమి
చేసి పోయినావు చెప్పు తండ్రి!

చ. దశరథరాజు బిడ్డ లని ధారణి మమ్మును గౌరవించు నా
దశరథుఁడీవు లేవనిన ధారణి మమ్మును జుల్కఁజేయదో
విశకలముం బొవత్రితిని వీటికి నొచ్చను నీదుగుండె స
ర్వాశతడిశాసుతాగపరివాహమనోజ్ఞపవిత్రతీర్థమున్ 3 ౨ 3

చ. కఠినపుగుండె వాని దనఁగా రఘురామునిఁ దప్పకల్గునే
శరతఁ బరిత్యజించి నినుఁ జంపితిఁ బంపితి స్వర్గవీథికిన్
లురదతిదుఃఖవారినిధిలోఁ బడి యిప్పుడు తీవ్రశోకజా
రరమగుఁ గుండె పట్టుకొనరాదు కృతాఘఫలంబు వేళకున్

సీ. ఇంక నేరో స్వర్గ మెగచు రక్తాసిమూఁకఁ
గొలిచప్పు లిడి కన్నుకొట్టువారు
ఏరీ! మహారాజు లారూఢమైన పు
త్రప్రేమగా మూర్తిదాల్చువారు
ఏ మయ్యెనో యింక భూమిలో సత్యవా
క్పాలనావ్రతతీక్ష్ణభావ మెల్ల
ఏమయిరో! యింక భూమిజాగౌరవ
మహిమ రూపైనట్టి మామగారు
అమృతమూర్తి బంధుజ్యేష్ఠుఁ డమలధర్మ
మూర్తి మాతండ్రిఁ జూపింపు డార్తిఁగూరి
వగచుచున్నాఁడు రాముఁడు వనము లెల్లఁ
బరమదీనంబుగాఁ బ్రతిధ్వనుల నీన

మ. మును నా చేసిన కర్మ యెంతబరువై పోయెన్ వ్యథాసృష్టిఁ దూ
లిన బుద్ధిన్ దుదిచూపుగాని మఱియున్ లేకుండగాఁ జేసికొం
టిని నన్నున్ విడి యుండలేక చనఁగా నీవో మహారాజ! నే
నును జీవించియయుంటిఁ బుత్రులును దండ్రుల్ చూడు మెట్లుందురో

చ. పితృవధపాప మేవగిదిఁ బేర్చును నీ దెస దాని నేను జే
సితిన! యనుంగుతమ్ముఁడ! ప్రహసీయుసి నాదగుబుద్ధి మారసం
గతవిషయంబులన్ దెలియఁగానక కానకుఁబట్టె వట్టి యూ
ర్జిత మగు వేగమరా మనసు చెందెడు నెల్లఫలంబు నిట్టిదే

ఉ. నా పినతల్లి కైకపయి నాటఁగఁబల్కెద రెల్లదోసమున్
నాపయిఁ బెట్ట రేల యది నాపయిఁ దండ్రిని జావవీడి వ
న్యాపథ మేగు నాపయిని నందఱు వారికి లోఁకువైన చో
శే పరినింద కెత్తుదుర యెత్తరు హా తినయట్టి చోటులన్ 3 అ

గీ. ఓము ! రఘురామ ! నీ యెల్లయుము మనస్సు
నిండెనా ! యార్ద్రకాశ్మీరనిభృతరమ్య
మాతృవదనాంబుజంబుల మాఱు హాస
శూన్యభస్మలిప్తాస్యముల్ చూచుచుంటి

మ. కృతినై యీ పదునాలుగేండ్ల పయి సాకేతంబు నేఁబోవ నెం
చితి నాలోపల నింతదాఁక యిపు డేచి త్రంబు నేమోముతో
బితృనాశాఖిలహేతువై చనెద నాపృథ్వీజనం బాత్మభూ
పతినింపంపెన సన్నయోధ్యకు సమీపంబైన రా నిత్తురే ?

క. ఏ మయ్యా ! మీఁరలు నా
యీ మోమును నట్లు చూతు రేలా ? ధాత్రీ
స్వామిమృతికారణం బవు
నామ ల్లడి వింతయయ్యెనా ! మీ యెదలన్

వ. అని శోకవేలాభూతుండైన కొడుకుశిరస్సు నెదకు హత్తి మెఁగమ్ము
నద్దిన కౌసల్య కవుంగింట రాముని దుఃఖము నిరాలాపంబై లో
పదుమఁబడినంత

ఆ. సీత చీరచెఱఁగు చేరిచి కన్నుల
వగపుపొంగు పైకి మిగులనీక
యుస్సురన్న రాము నుజ్జనముం జేసి
యత్త జనకదుహిత నాదుకొనియె

ఆ. ఏలనమ్మ తల్లి ! యీ రీతిఁగడుపుచె
ర్వయ్యె దీవు వచ్చి యడవియందె
వఱలు నైన నీదుభర్త నీ సర్వార
తౌధురీణుఁ డెందు సాకుచుండ

మ. కొడుకుం గోడలు నింటిలోఁ జిలుకయున్ గోర్వంకయై శోభ చూ
ప్పఁగా నుక్కిని జూచుభాగ్య మది భూపాలుండు నోచంగ లే
దుడిగెం గోర్కులు నాకు సర్వమును నీ వాక్కర్తవుం గంటినీ
దిడినం జూడఁగలేన తల్లి ! కృపలేదే నాపయి నీకునున్. 33౫

ఆ. నవసిపోకు మమ్మ ! నా మీద నొట్టమ్మ
తండ్రిపోయె నంచుఁ దనయుఁ డెంత
దీలుపడెడుఁ బతిని దేర్చుకోవలెఁగాని
యకట ! నీవు నిట్లులైన నెట్లు.

వ. అనుచుఁ దుఃఖావేశంబున మఱల నెత్తి

శా. ఆనాఁ డెప్పుడొ కార్తికేయుఁడు సుపర్వానేకసైన్యంబు ముం
దై నడ్పించెనటందు రాచమువ్వుఁ దానై మామ నడ్పించెఁ ద
ల్లి! నాదైవము భూమినాయకుఁడు నెందేగెన్ ననుంబట్టుకో
వే! నిన్నుం గనినంత నిల్చుటకుఁగానీ చాలనై పోయెదన్

వ. అన సర్వకుటుంబ మొక్కసారి గుదిగొఁజేరి గొల్లుమన్న శ్రీవశిష్ఠులు
సుమిత్రకడకుం బోయి 'యేమమ్మా! నీకుఁగూడ నిది న్యాయ మని
తోఁచెనా' యనిన నామె యిట్లనియె

గీ. ప్రభు! క్షమింపవె! యిన్నాళ్లుఁ బట్టుకొన్న
దుఃఖమది పెద్దకోడలిదుఃఖ మరసి
నంత బాహిరవోయె నా యదుపులేక
కోడలు సమస్తరాఘవకులపవిత్ర

ఉ. అన్నది యాగ్రకే మఱల నాగతి నేడ్చుచు నున్నఁదా సమా
సన్నవిచిత్రదుఃఖమయసాగరశుష్కత లేక మానిరా
జన్నల! కోటివర్గశతమైనను మున్ను పురోహితత్వమం
దెన్నడుఁ జేయవట్టి కృతి నే దయయో పొనరించె నత్తఱిన్

గీ. అవికృతంబైన బ్రహ్మమనోంతరాంత
రస్థసంకల్పసమనిస్తరంగశాంత
రేఖ తన జనిహేతుకశ్రీ వెలార్చె
యోగశక్తిని ధచ్ఛోక మొడ్డిగిలఁగ

సీ. రఘురఘువిదీర్ణవంశఘటాప్రపాతతీ
వ్రమ్ము గాధేయుకోపంబునాఁడు
ననితరదృష్టదీర్ఘచ్ఛోకరసమహా
వేల యిందుమతి దేవిమృతినాఁడు

స్వసుతశతోగ్రదుష్టహననకాలాత్త
మాత్మహత్యోహ పెల్లైననాఁడు
నల బ్రహ్మభూయ మందలి తనమూల
శాంతిని యోగప్రసారరేఖ

వెలువఱచనట్టి యాముని వెలువరించె
నంత రామాదులును హరాచ్ఛాంతదుఃఖు
లుక్కిరియు బిక్కిరై తేరి సొక్కికనుల
శ్రీవశిష్ఠాననంబు వీక్షించుచుండ

చ. ఇటులనె మౌని! నాయన! మహేశ్వర! మీ భరతుండు కర్మచే
యుట చనె నీవుచేయవలె నొప్పుగఁ బెద్దకుమారుఁ డీవు చే
యుటకయి వేచి నీజనకుఁ డుజ్జనసేయఁడు ప్రేతభావ మి
ప్పటికిని లేచిరండు సురవాహిని కెల్లను సిద్ధమై చనన్

వ. అంత మందాకినీతీరగాములై యెల్లరు శ్రీరామచంద్రుండు శాలా
తిపాతసమూఘవిశేషస్నానంబు లాచరించి నాభిదఘ్నప్రవాహంబు
నందు నిలచి దక్షిణాభిముఖుండై జలాంజలి నిచ్చి

శా. ఆ మందాకిని వీడి తండ్రికిని శ్రద్ధామోఘభావంబునన్
బ్రేవన్ దాను నివాపవారి యొసఁగెన్ ధృత్యున్నతాత్ముండు క
ర్మామేయోజ్జ్వలమార్గ మెల్లఁజని శ్రాద్ధాంశమున్నన్ స్వేదధా
రామిశ్రాంగుఁడు కొంచె మూర్పుఁగొని కర్మవ్యగ్రుఁడయ్యెం బొరిన్

గీ. నిస్తిలకశోకవదన దృష్టిభృతదైన్య
ధృతసమాసిక్తచీర భూదేవికూఁతు
రాత్మపతి కందియాయ సమస్తవస్తు
సమితి పితృకర్మఁ జేసె భాస్వత్కులుండు

ఆ. గారపండ్లగుంజు కలిపిన రేఁగుగు
జ్జుగను నైన యుండలుగ ఘటించి
ప్రియసుతుండు స్వామి పిండప్రదానంబు
జేసి యిట్టు లనియెఁ జిన్నపోయి

క. పురుషుఁడు యదన్నుఁ డగునో
యరయఁగఁ దద్దేవతలు తదన్ను లగుదు రం
దురు సర్వాత్మ పాలక
పరమేశా! భుంక్ష్వ! సత్కృపావారాశీ!

క. సౌమిత్రి జలాదులు తే
భూమీసుత వస్తుపమితిఁ బొందింపఁగ శ్రీ
రాముండు కర్మ చేయుట
యామెఁ గని తల్లు లెల్ల రార్తింబడుచున్

క. భూదానంబులు లేకయు
గోదానంబులును లేక కొంచు కటు పితృక
ర్మాదులు చేయఁగఁ దల్లులు
బోదల నఱుకఁబడు వృక్షముల పోలికమై

వ. కౌసల్య యిట్లనియె

శా. ఠీల్వా రాచరికంబు లేమిగతి పట్టీ రాజరాజేశ్వరుం
బిల్వన్ దర్శిఁడి రఘూద్వహుండు బదరీపిణ్యాకభోగార్థమై
వేల్పుంజన్న గురుండు స్వర్గపురిలో వేంచేసియున్నాఁడహో
చెల్వం బంచును గారముద్దరుచి విచ్చేయంగ వాంఛించెడున్

క. ఈ కొడుకో యింగుదిపి
ణ్యాకము తినఁ బిలుచు వచ్చు నతఁడు యదన్నా
ద్యాకారకభావస్థిరు
లా కొడుకుఁ బితయుఁ బరస్పరానుగచిత్తుల్

క. ఓ నా యనుంగుచెల్లెల!
యో నా యాదరువ! యోసి! యోసీ సుమిత్రా!
యీ నాకతమున నీవసి
వానికి నైతమ్ము కష్టపాటయ్యెఁ గదే

క. అక్కట! నా సంతానము
పెక్కులపైఁ బ్రదుకవలసెఁ బృథ్వీరాజ్యం
బెక్కడి దక్కడ వదలి వి
దిక్కులుగాఁ బక్కులట్లు తిరుగుట యయ్యెన్ ౩౯౬

శా. ఆజానూజ్వలబాహులై నునుజరీయంగీలపై రత్నము
క్తాజంఘాకరికాంశువుల్ చన శిరస్త్రాణంబులన్ జంద్రక
వ్యాజంబై రఘువీరభానము సమాఖ్యాతంబుగా భద్రముల్
తేజీ లెక్కన విహార మేగు సుతు లీ తీరైరి యీనాటికిన్

మ. శతదాసీపరిసేవ్యమానవిభవస్వారాజ్యరాజ్ఞీత్వభా
సిత, యిక్ష్వాకుల పెద్దకోడలు వనీసీమం బ్రవేశించి దు
ర్గతి గా కేమిది లేళ్ళకుందెలులదా క్రవ్యంబు తా వండునుం
బతికింపెట్టును దాఁ దినున్ మఱదికిన్ వడ్డించు నేమందువో ?

వ. అనుచుండఁ గర్మపూర్తియై ప్రొద్దువాటారువేళ కందఱును గుటీ
రమ్ముఁ జేరి నల్వురన్నదమ్ము లొకరి నొకరు కౌగిలించుకొని యింత
దుఃఖించి పితృశేషంబు భుజించువేళకుఁ బ్రొద్దుగ్రుంకిన

సీ. పుటపుట నల్పునల్పుగఁ గ్రొత్తకాటుక
పూఁతవోలిక సుంతపాటమరించి
పోతుపోతుకరఁడు పోలిక తిరిగిన
ట్లారెకోలయు లేక యవఘళించి
బరిగిబరిగి కాతు బయకారి దిక్కాంత
స్వారి వచ్చినయట్లు సందడించి
నసగూటి నస గూడునం జివ్వరేగిన
కామాంధ్యముంబోలెఁ గళవళించి

సంజ ముదురంగఁబోయిన చాలుకట్టు
నిరులు తోరాలుత్రొక్కిన చందిరుఁడు పాయ
పాయలుగఁ దీసి పెడపెడఁ బాయఁ జేయఁ
దలతెలుపు తిర్గి వరిచేనువలెను బడియె

క. శ్రీరామచంద్రసాధుకు
టీరాంగణవీథిఁ బల్లటీల్గాని జ్యోత్స్నా
పూరము రాఘవుని మనః
కైరవముం జల్లఁబఱచెఁ గలప మలఁదెనాన్

క. వైశాఖబహుళపక్షప
లాశంబులు మావితరువులన్ ముదురులు రా
గాశన్ మేసిన కోకిల
యాశాంతముగాఁగఁ గ్రోల్చె నదవదపడుచున్

సీ. కోకిలతోపాటు కుతకుత లాడిన
యెదతోడి భరతుండు నేఁగి తనదు
విడిదలఁ గనుమూఁత పడరాక తెలవార్చి
యన్న యగ్నులు సేయు నంచు నుదయ
కాలమ్ము, భోజనకాలమం చరసి మ
ధ్యాహ్నంబు, విశ్రాంతి నందు నంచు
మూఁడుజాముల వేళ, పోనిచ్చి కొంతప్రొ
ద్దుంకఁగాఁ జూచి తా నుల్లమందు
నిశ్చయము సేసి శకునంబు నిర్ణయించి
యన్నఁ గనుటకుఁ బోయిన నతనివెంట
నరిగె సాకేతజన మెల్ల నమృతవినయ
మూర్తులై మనోంబుజవిధుతార్తు లగుచు

వ. కుటీరాంగణరసాలవృక్షచ్ఛాయ ససీతాలక్ష్మణుండై కూర్చుండి యున్న రఘువంశపుణ్యంబుంగని యయోధ్యావాసు లెల్లరు జరర శారదజ్యోత్స్నకు సాష్టాంగపడిన పండిన వరిచేలవలెఁ బాటల కిరణజటాలుండైన యుదయసూర్యునింగాంచి కించిద్వికసితసహస్ర పద్మకోరకం బైన సరోవరంబుభాతిఁ బర్యాయాచరణంబు గావించిన

ఆ. తనకు నిత్యపరిచితం బైన పదివేల
యాననంబు లరసి నంత స్వామి
కదలిపోయి గుండెకదలికకోలఁది మీ
రెల్ల క్షేమమా మఱేమి యనుచు

చ. అక్కట! మిమ్ముఁజూచి యుగ మైనటు లున్న దయోధ్యయెల్ల నీ
చక్కికి వచ్చె నీ వనవశంవదచిత్తులి దేల మీరు నీ
చక్కని కాననంబు గిరిసానువనారుణకాంతిమంతమై
యొక్కడివారికైన నఁదన యెంతయు నందముచేతఁ బిల్చెడున్ ౩౯౯

క. అన రామచంద్రుఁ డెవరా
చిన లౌకికవాక్యసరణిఁ జిత్తము లగలన్
జన మెల్ల మౌనముద్రా
వినిభృతులై భరతువంక వీక్షింపంగన్

వ. వశిష్ఠసుమంత్రులను సుయజ్ఞగుహులును సంబ్రాంతయంబును యోగ్య ప్రదేశనిమగ్నుల భరతుండు గాంచి వారనివీరు వీరనివారు మొగములు మొగములు చూచుకొనుచుండ శ్రీరామచంద్రుండు భరతునింగాంచి యిట్లనియె

శా. అన్నా! మీదగుపద్ధతింగనిన నాయం దేదియో కార్యమై
యున్న ట్లున్నది యేదో చెప్పుటకునై యూహించినట్లుండె మీ
సన్నల్, నాదెస వీడికోలుకొని మీ సాకేత మేగంగ నై
న న్నిక్కంబుగ సంశయించెదరొ యింతం జెప్పఁగా వచ్చునే

క. ఏనును నిన్నిది యడుగం
గా నూహించితిని జడలుకట్టెం దల నీ
వైనను న్యగ్రోధక్షీ
రానన్ ముడిచితివె జుత్తు రఘుధాత్రీశా!

ఆ. తండ్రి మాటకై వ్రతంబు బూనినవాఁడు
కావిచీర లిట్లు కట్టవచ్చు
తండ్రిమాట కొఱకు ధాత్రి నేలెడువాఁడు
కావినారచీర కట్టరాదు

గీ. అనిన భరతుండు లేచి కృతాంజలి యయి
కరుణచూడుము నీ కయి కదలివచ్చె
నీ యయోధ్య సర్వంబును నిట్లె మఱల
రాజు లేకుండఁ దిరిగిపో రా దయోధ్య

వ. అనిన నంద ఱి ట్లనుకొనిరి

ఉ. ఎవ్వనికన్నఁ దక్కువ మ టెవ్వరు వాక్ప్రతివాక్యయాచనల్
పువ్వుల కన్న మెత్తనయి పోల్చును రత్నచయంబుకన్ననుం
దవ్వయిఁ బోల్చుఁ దత్కఠినతాగుణ మార్యమనస్సరోజముల్
బువ్వము తత్ప్రసంగములు పుట్టినచో వినసైన వేళలన్ 32

ఉ. అంత విదేహరాజతనయాపతి మందముగా హసించి వృ
త్తాంతము చెప్ప నార్ భగతుఁ డంజలి శ్రీరఘురామలక్ష్మణ
స్వాంతము లందునన్ దగుల నార్యులు మీరలు సర్వధర్మవి
శ్రాంతికినున్కిపట్టులు పరాక్రమవంతులు వేదవిత్తముల్

ఉ. త్యాదృశులైనవారి చరితాచరితంబులు ధర్మశాస్త్రమ
ర్యాదలు ధర్మశాస్త్రలు మహాత్ములు మీరలు కోపదుఃఖరే
ఖాదమనుల్ సమాశ్రితనికాయదయాగుణవర్ధమాను లా
సాదితభక్తకార్యఫలసంగతు లంతియ విన్నపం బనన్

వ. రాముం డి ట్లనియె

శా. అన్నా దమ్ముల మీ పొగడ్త లివియేలా! యేదో వక్తవ్య మో
యన్నా! తేల్చివచింపు మన్న భరతుం డట్లైన మేలయ్యె నే
నన్నం దమ్ముఁడ నైనచో మఱియు నాయం దింతదోసంబు లే
కున్నం జెప్పుమనంగ దోస మది లేదొక్కింత నీయం దనన్

చ. భరతుఁడు స్వామి నే నెఱుఁగఁ బోప మయోధ్యకు వచ్చుదాఁక నీ
జరిగిన దెల్లను న్ జరుగుచాటయె నాకు నెఱుంగరా దహో
గురువులు నన్ను కమ్మనిని కూరిమి మీఱఁగ నిన్ను ధారుణీ
వరునిఁ గసంగవచ్చితిని వచ్చినదాఁక నెఱుంగ నేమియున్

చ. పిత పరలోక మేగ నెదఁబెట్టిన దివ్వెవు నీవు కాననా
గతిఁగని యా యయోధ్యపురిఁ గాలిమదోస మెఱుంగ కేను జే
సితి సితచామరాభముగఁ జేసిన నీ సుకృతంపుఁగీర్తిఁ జే
సితి నలు పే నెఱుంగకయ చేసినపాపమునుండి పావవే

క. నా తమ్మునితన మదియును
చేతశ్శుద్ధముగ నీవు చెప్పితి వేనిన్
నాతో రావె యయోధ్యకు
సీతో ముడివెట్టికొంటి నిక్కము రామా!

గీ. తండ్రిచెప్పిన వినలేదు తల్లిచెప్ప
గురుఁడుచెప్పిన వినలేదు కొసకు భరతు
మనవి ప్రేమ నంగీకరించె నను కీర్తి
సాకవే నన్ను భక్తరక్షానిధాన

ఉ. నీ దగు పాలిసేలయును నీవయి యేలికొనంగ రావె! య
న్నా దయచేయు మంచు నిది ప్రార్థనసేసెదు గౌరవంబు న
న్నూనదగంజేసినట్టి వికటోగ్రము కల్పనఁ జేయువారి వా
పాదములందు నా నుతులు పట్టెద నీవు సమాదరించినన్

ఉ. తల్లి యొనర్చినట్టి కృతి తా రఘునాయకుఁ డిప్డు వచ్చినన్
దెల్లని కీర్తిరేకలను దెచ్చిన సత్కృతి, నీవు రానిచో
నల్లని దుఃఖరేఖలను నాటిన దుష్కృతి, నీవు చేసె దీ
యెల్లయు మంచిచెడ్డ లని యెల్లజగంబు వృథా తలంచెడిన్

గీ. అమృతమూర్తి! యయోధ్యపక్షమున నిన్ను
దోయిలించి ప్రార్థించెద నోయి స్వామి!
నేను తమ్ముఁడ శిష్యుఁడ నేను దాసుఁ
డను సమాశ్రితజనరక్ష కనువుపాలము

క. అని శ్రీరాముని పాదం
బునఁ గన్నుల నద్ది బాష్పములు కురియంగన్
దన తమ్ముని రాముఁడు కై
కొని బాహువులందుఁ జేర్చికొనియె నెడందన్

క. అని యిట్టు లనియె రాముఁడు
మన యిర్వురి కైన ధర్మమార్గంబులు పొం
దిన క్లిష్టతగా నాడెదు
పెనుపొందిన యన్నవిూఁది ప్రేమకతాన్

మ. అడిగెన్ దమ్ముఁడు నన్న తా నొసఁగలే దన్నట్టి వాదున్ మిగి
ల్చెడిరీతిన్ వచియించి తీవగుచు వాంఛింపంగ నేఁదీర్ప నే
నొడయండై చనన్ దదర్థమున, నేఁడో స్వామ్యమే తెలి యొ
క్కఁడ దాతృత్వపరాక్రమంబునను దుష్కీర్తివ్యథామగ్నుఁడై

చ. జనకుని శాసనంబునను సాగితిఁ గానన మేను, నీవునుం
జనకుని శాసనంబునను సాకుము ధారుణి, నీకు నాకుచో?
జనకునిమాట కాదనెదు బాల్యత, మేల్మికి నుక్కు పట్టగన్
జనకుని మాటనేఁత, కొనసాగెదు రాఘవవంశనీతియై

శా. ఈ ముల్లోకము నేలు రాచరికమేనీ వచ్చెఁబో తండ్రిమా
టే మన్నింతుము నేను నీవు, రఘువంశేషత్ప్రతిజ్ఞాన మీ
సామాన్యంబగు నీతి, రాఘవుల వంశంబందు జన్మింప నే
లా! ముఖ్యంబగు వంశధారణయె సేయంజాలమాయేనియున్

వ. ఇట్లు నిరుత్తరుండై భరతుండు నిరాశులై యితరులు తలలువంచి యుండ నస్తమయకాలంబై సంధ్యాగ్నివేళయై యందఱు లేచిరి

శా. ఆ రేయెల్లను నిద్రలేని భరతుం డాలోచనామార్గగం
భీరాత్మ్కుం డయి తెల్లవారిన నుషఃప్రేంఖాలసద్రజ్జువ
ల్లీరంజత్కిరణాలి యెట్టివడి యోలిం దెల్లనై వారమై
శ్రీరాముం గనవచ్చె నెల్లజనులున్ సేవింప మాత్రాదులున్

ఉ. నిన్నటి వోలికన్ సభయు నిండిన భక్తిని గైకయీసుతుం
డన్నకు నంజలించి మరియాద యొలుంగని నన్నుఁ దమ్ముని
మన్ననఁజేయుమీ మజల మానస మాఁగక వచ్చినాఁడనీ
వన్నది ధర్మ్య, ముత్తర మటంచు వచింపఁగ లేదు దానికిన్

శా. నీ కాంతారమురాక నా ధరణిఁ బండింపించుకొం టీద్యంబున్
భూకాంతుండును జెప్పె నట్లు జరిగెంబో, తండ్రి వాక్పాలనం
బే కార్యంబుగ సాగెఁబో, యిపుడు నీ వేతెంచినన్ దండ్రినే
నీ కాదన్నది లేదు నాపయి దయన్ నిండించినట్లౌఁగదే

ఉ. తల్లియొసరిగె నీ సకలధాత్రిని నాకును నీకొసంగితిం
జెల్లరె యన్నదమ్ములను జెందునె భేదము నీవయుండగా
నెల్లర మేము తమ్ములము యేలుదుమే ధర? యేలవచ్చునే
కల్లరిగాఁగనుం బిదపకాలమువచ్చెనో యీ యుగంబునన్

క. ఇది భ్రాతృధనము దీనిం
గదియించుకొనంగరాదు కాదే యనెదో
యిది భ్రాతది కానే కా
దిది యీ యీ నష్టము వచ్చె నింతియ కాదే

ఉ. ఆ పదునాలుగేండ్లపయి నంతయు నీదియ తల్లిగారి యీ
పాపముచేత నీనణుమ వచ్చిన భోగము నాది, నీవు ధా
త్రీపతి వౌట నాదగుధరిత్రి గ్రహించుట లేద యిచ్చితిన్
నీ పృథివీపతిత్వమును నీవ గ్రహింపుము నేటినుండియున్

ఉ. రాముఁడు రాజ యీ నడిమిరాచరికం బని లెక్కసేయ రీ
భూమిప్రజాళి నేలపువుబోఁడియు వాఁడియువత్తలయ్యె దుర్గ
శ్రీమహితాత్మ ! తా వ్యభిచరించునె నాయెడ ధాత్రి త్వద్గత
ప్రేమమనోజ్ఞభావపదవీనదవీయసి పెంపిఁకూఁతురై

ఉ. నీవును దండ్రిమాటపయి నిల్తునటంచుఁ బ్రతిజ్ఞఁబట్టి దే
భూవిభుఁడన్నమాట మతిపోయినమాట వయస్సుదాఁటి కా
మావిష్టచిత్తతన్ దెలియఁ గాడినమాట మహాత్ముఁడయ్యు ధా
త్రీవిభుచంద్రచూడుని మతిన్ బొరక్రమ్మిన దప్పిదో ప్రభూ !

గీ. తండ్రి నోరొప్పి చెప్పెనా ! తల్లిమాట
కులికి మానంబు పూనెనా ? యుర్వినేత
మనసు తా నంటియుండెనా మాటవెనుక
తండ్రివాక్పాలనమున నర్థమ్ము లేదు

క. మతిచెడి పలికిన పలుకున
కతికి చరించుట యబద్ధమా వర్తన మా
మతి సుస్థమైన యప్పటి
గతి దెలిసి చరించుట ఋజుగతి సర్వజ్ఞా!

వ. అనిన శ్రీరామచంద్రుం డిటనియె

క. నీ వప్పుడు లేవను బ్ర
థ్వీవిభు నాటిస్థితి నీవు విన్నది నేనో
భావమునఁ గనులఁ గన్నది
నీ వెవరో యన్న మాటనే యూఁదెదవా !

గీ. ఇది యధర్మమైన నే నప్పు డెవ్వరి
మాట వినను నీదు మాట వినను
ఇద్ది ధర్మమైన నే నప్డు వినకున్న
పాపమయ్యె నేమిఫలము వచ్చె

చ. వర మడిగెన్ భవజ్జనని పార్థివుఁ డిత్తునటన్న దిచ్చె నా
వరమును నీవు నేను బరిపాలనచేసినఁ దండ్రి యిచ్చిన
ట్లిరుదెసలన్ వరమ్ము ఫలియించినయట్టులు రెండుచోట్లఁ, గ
ల్లరి యగుఁ గాలమైనది ఖిలత్వము తండ్రికిఁ గూడఁగట్టుగన్ ౪౦౫

ఉ. నేలయు నా యపేక్షఁబడి నిన్ను నగౌరవదృష్టిఁ జూడఁగాఁ
జేలయె రాజుచేసెడిది పెట్టెడి దున్నదె ధర్మశాస్త్రముల్
మూలముగాఁ ద్రయీవిదులు మూర్తతపంబులు వృద్ధభూసురుల్
శీలమునందుఁ బాలనముచేయఁగ నేల తొలంగిపోవునే

ఉ. ధారణి యున్నను న్వదలి తమ్ముని జేరుటలోఁ బఠింవరా
శ్రీరమణీయకా ను ను చెప్పుట రూపకసాధువౌ నలం
కారపుమాట భిన్నంగుఁ గాలముదేశము వ్యక్తిఁ బొందెఁ బ్ర
త్వీరమణుల్ సహస్రము దెప్పరమై చను సంఖ్య కాదకే ?

క. కైకమ్మ నాకుఁ జేసిన
నేకోపకృతులను వాని కేను గృతజ్ఞ
త్వాకృతిగ వనము చేరితిఁ
దేకువ నా యమ్మఋణము తీర్చుటకలదే

కవికంఠభూషణము –

పోరపొచ్చె మున్న మన ముప్పురుతల్లులు ముప్పురున్ రమా
దరణీయమూర్తు లవదాతయశోనిధు లందు నాపఱున్
దిరమైన ప్రేమనియతిం జను వారలు వారిలోననున్
మఱియుం గడిందిగను మన్ననచేయున కైక కాదకే ?

క. మన పెద్దలు మన మంచికిఁ
బోనరింతురె యెల్లవిషయములు వాని నెఱిం
గనుజాల కెదురుతిరిగిన
జనుల కిహము పరము రెండు చచ్చున కాదే ?

చ జనకుని మాట పుత్రకులు సల్పుట ధర్మము, వేఱ యూహసే
సిన నొకటోన మెయ్యెడలఁ జెందదు, చూపనురాదు, ధర్మబు
ద్ధినిఁగన ధర్మమందు గుఱుతింతు వధర్మపుదృష్టి కెల్లయం
దును గనిపించుదోసము వినూతనబుద్ధికి మంచితోఁచునే

గీ. యదభిముఖముగఁ జెప్పిరో యల్ల దానిఁ
దదభిముఖముగఁ జూచిన ధర్మ మొప్పు
నపముఖంబుగఁ జూచిన నఖలదోష
ఖనులుగాఁ దోఁచు ధర్మసంఘాత మెల్ల

వ. అనినఁ జేసినవాదనయే మఱలఁజేయు దుర్బుద్ధివలెఁ గాక భరతుం
  డూరకయుండి యుఱక కన్నీరు గార్చుచు నిట్లనియె

సీ. పట్టుజీనులపైని పంచకళ్యాణిపై
  నీ వసుంధర స్వారిపోవు నీవు
  శత్రుంజయమ్ముపైఁ జామీకరవిమాన
  మెక్కి యయోధ్య నూరేఁగు నీవు
  ఆరుదెసలందుఁ గొల్వెచ్చు మంత్రులతోడఁ
  జాగుగా నృపసభ మేఁగు నీవు
  మృదునాగవల్లీసమీచీనగండభా
  గలు పరిచారికల్ గొలుచు నీవు
  కానఁ దిరిగెదు పోదుపు కాలిమీఁద
  వ్యాఘ్రసింహాసమూహమధ్యమునఁ బోదు
  నీకు వలసిన పరిచర్య నీవచేసి
  కొందు నీదు కృతజ్ఞతాగుణముపొంటె

సీ. నాయన్న! సుఖముగానే యున్నదా నూచి
  కాస్థాణుశకలశయ్యాస్థలంబు
  నా శ్రీరామచంద్ర! శ్రీవారమ్య మగునటే
  వ్యాఘ్రఘీకాసౌఖశాయనికరవము
  దశరథప్రియపుత్ర! తనుకుగా నున్నదా?
  తారకాకాశవితానసీమ
  ప్రభు! రుచ్యతాగుణప్రసవిష్ణువులో యేమొ!
  మహీకందమూలమాంసంబు లెల్లఁ
  జిప్పురుటూరున కెంతటి స్నేగివచ్చె
  తన్నుదీపంబునకు నెంత రాపు కలిగె
  ముంగురులల్లులు తమ ప్రియపుత్రుఁ గూర్చి
  యింత వగవగఁ బాప వ్మదేమి యయ్యొ

శా. చెట్టుంబెంచెను బెద్దదయ్యెను దిశాసీమల్ విడంబించె శా-
  ఖాట్టవ్రాతములోడఁ బూవు లని బంగ్లంచుఁ గనరానిచో
  జెట్టుంబెంచినవాని దుస్థితి యహా చెప్పంగ నేరీతి కా
  నట్టుల్ తోఁచెడిబో యయోధ్యతను! నీవై కానకుం జేరుటల్

సీ. ఒకతటాకంబులో నుదకంబు నూరుబిం
దెలు పోయి యున్నన్ని తెచ్చుకొనును
నీవు సరస్సు స్థానీయుండవును నేను
గన బిందెవంటివాఁడను మహాత్మ !
కల్లోలమాలాప్రకామమ్ము కాసార
మాలోని పదియంగుళాల మేర
నీరు పట్టదు బిందె, నీ మహాప్రతిభయుఁ
గాసారసదృశంబు, కడల కొత్తి
యెంత యిమిడించినను బొంగు లెత్తి దిశలు
వఱదలై పోవుఁ ద్రవ్విన పంటకాల్వ
లైన రాజ్యంబునం బ్రవాహములు కట్ట
వఱలఁబో దింతయైన నుపద్రవంబు

మ. అనినన్ శ్రీరఘురామమూర్తి మృదుహాసాంకూర మేపార ని
ట్లను, శ్రీరాఘవవంశరక్తగుణమర్యాదావిహీనంబుగా
ననదో తమ్ముడ నా దెసంగలుగు నీ యత్యంతమా ప్రేమ యి
ట్లనిపించున్ ధర యేలఁ జాలవటె నీ వైనన్ మఱెవ్వండునున్

క. కలిగిన వ్యత్యాసమ్మున
కలిగెడు హాని యెవ్వఁడిందు నొకప్రభు వేత్రో
వలెఁ బట్టించునొ యాత్రో
వలెఁ బట్టుదురు జనులు విధి ప్రభువన్నింటన్

చ. అల కనిపించనట్టిఁడు కృతాంతుఁడు జీవుల నోటిలోని పా
వుల వలె నిట్టటుల్ కదుపుఁ బోవును పొచ్చిన యాటపాటముల్
గెలుపుల వెంట జంతువులు కేవల మాతని యాటవస్తువుల్
తెలియనివానియట్లు పరిదేవన సేసెదు క్రొత్తయొగ్గులో

గీ. బ్రతికి యుండుట యొప్పటివఱకుఁ జచ్చి
పోవువఱకును మఱియేల చావుభయము
పండిన ఫలమ్ము ధర రాలిపడుటలోన
వగతురే లోకమందలివారు గాని

ఉ. జీవుల లిప్తలిప్తయు గ్రసించుచు నున్న దనీశ్వరుండు వీఁ
డీవల ప్రేమబంధములఁ గృష్టమతిన్ ముడివేసి యల్లికం
బ్రోవులు వానియంతఁ దెగిపోయిన నెవ్వఁగఁగూరుఁ దానఁగా
నావల పన్నినట్లు తన యావల నెవ్వఁడెఱుంగ నెంచెదర్

క మన యీ యన్నాదమ్ముల
తనమున మన మీశ్వరులమె యొ దాని విఘటనం
బున వగపు సనీశ్వరల
ఋణమే యిదియెల్ల మాయసంత కదోయీ!

మ. జలముంగాఁగిటఁ బూనినన్ నిలుచునా సంస్రావశీలంబు త
జ్జలశీలంబు గ్రహించినం గవుగిలించంజూడ వీ యెల్లజీ
వులు నానాఫలకర్మభోక్తలుగ నింపుంబొంది పోశార్థి వ్యా
కలు సంద్రంబునఁజేరినట్లు కని దుఃఖం బేటికో పొందఁగన్

వ. స్వస్వనియమితకాలైకదేశంబులైన జీవులకు యోగపద్యంబు యా
దృచ్ఛికంబు, కాలైకదేశస్థం బనిత్యంబు, కాలం బొక్కటియ
నిత్యంబు, అనిత్యంబైనది యున్న యట్లు భాసిరేచునేగాని నిజ
ముగా లేదు, లేని దున్నదనుకొని సీ యనుకొన్నప్రకారము
లేనట్లు కనిపించినంత వగవనేటికి? ఆ వగపు మనము తెలిసికొన
లేకపోయితి మనుట కైన గాదే! లేనిదానికై యెవ్వఁడు దుఃఖం
చఁదుగదా! లేనిది కల్పించుకొని యా కల్పన చెడిపోవుటకు
దుఃఖంచు వెఱ్ఱులుకదోయి యీ జనము

చ. ఒకవలలోఁ దగుల్కొనిన నుమ్మలికించి ఫలంబులేదు త
క్కొక వలత్రాళ్ళలన్ గొలుకగావలె నిట్టటు గొట్టుకొంచు నం
గకములు క్రొత్తత్రాళ్ళమెలికల్ పెనవేయఁగఁదూలినన్ నిషా
దకుఁ డరుదెంచుఁ గుక్కురవితానముతోడ స్వయంకృతాంతుఁడై

చ. పెనుపరిమాయ ముంతపొగ పెట్టిన యట్టులఁగ్రమ్మెధూమధూ
మనము ఘటిల్లు లోనిజ్వాలవంబున జ్వాలలుపుట్ట హవ్యవా
హనుఁడు జ్వలించుమార్గమున యాగములున్ విధులున్ ఘటిల్లె దా
న నిపుణుఁడైన నాంతరదనంజయుసాదుశీలానిగామునఁగా ౯౦౨

క. మనతండ్రి యాగనిత్యుఁడు
మన తండ్రి మనీషివరాళిమండనమణి యా
యన మృతికి మనము దుఃఖం
పను నవసీర మేమి లేదు పాలితధర్మా !

చ. అయిసది పుత్రనామ మన నా పనియేటికి రామశబ్ద మ
వ్యయపరమార్థలగ్నఫలితార్థము నాలుకతోడ రామరా
మ యనుచుఁ దాను జీవితప్రమాణముచేసిన యోగకర్మచే
నియమితమైన ప్రాణముల నీ జనకుం డరిగెన్ మహోగతిన్

ఉ. అమ్మహినేతకై వగవ నారట మేటికి నట్టి తండ్రిగ
ర్భమ్మునఁ బుట్టినందులకు బంధురమోదము కల్గె సత్యవా
క్యమ్మునయందుఁ దండ్రి మనకై నియమించెను సత్యధర్మమా
ర్గ మ్మది సేయఁగావలయుఁ గాని వృథా వగపొంద నేటికో

క. స్వైరత్వరాలఁ జేసెద
మాసక మనతండ్రియన్నమాటను మఱి నీ
వైనను జేసెదు తమ్ముఁడ
భూనాథునకున్ బితృఋణముక్తి కదోయీ !

చ. ఒగి జనకుండిటు లతా బ్రదికి యుండిన నాయనమాట కాదనం
దగుదుమె? తండ్రి లేఁడనుచుఁ దద్వచనంబు నిరాదరింపగా
నగుదుమె? పౌ మ్మయోధ్యకు ధరాధికపాలన మాచరింపు నీ
మిగిలిన నేత యియ్యది నిమిత్తము స్వర్గతి కిద్ది యొక్కఁడే

వ. ఇట్లు శ్రీరామచంద్రుఁడు ధర్మవేదాంతోపన్యాసంబుసేయఁ దదుప
దేష్ట యయిన శ్రీవశిష్ఠులకే క్రొత్తయనిపించె నంత భరతుం డిట్ల
నియె.

మ. ఇది దుఃఖంబిది సౌఖ్య మిద్ది ధరణీహేలామహారాజ్య మి
య్యది కాంతార మటంచు నెంచు నెవఁడో యజ్ఞానికిం గల్గుఁగా
కుమతియుం జీకటి, నిత్యకౌముది యెదం బొల్పారు నీవంటిజ్ఞా
నదరీగర్త నివాససింహములకున్ నాళీకపత్రేక్షణా ! ౪౩౪

ఉ. నీవు పరావరజ్ఞుఁడవు నీ వఖిలేంద్రియజేత వీవు ధ
ర్మావధిభూతుఁ డౌదువు త్వదన్యునిఁ ద్వాదృశుఁ గాంచలేము యా
త్రావనిసీమలో గులకరాళ్ళు నయోధ్యమణిప్రదీపముల్
గావలె భావమం దొకటిగాఁగను నీకు సదా రమాప్రభూ !

శా. నీ వేతాదృశుఁ డౌట నా యఘము నిండెంజుమ్ము నీభాగ్యమా
నీ విశ్వంభర దొంగిలించి యిఁక నున్నే సాధులోకాళినా,
కో వైశ్వానరమూర్తి! యీ దహానమధ్యోర్వి న్ననుం జంపకే
నీ విశ్వంభర నీవు తీసికొని పోనీ నన్ను నా వెంబడిన్

క. ఇది లీలఁగా నెఱుంగుదు
నది యీనాటికి వినిశ్చయంబై నది యె
య్యది యైన మొదట దొలఁగం
గదలించినయంత తెలిశా! నిలఁబెట్టన్

ఉ. ఓప్రభు! సత్యవాక్యనియమోగ్రత ధాత్రిఁ ద్యజించె దీవు ధా
త్రీప్రభుభావసంగతిదరిద్రము నాయెద, సేవకుండు రా
జై ప్రజ నేలఁబోయినఁ బ్రజాళియె రాజగు దాసుఁడై నృపుం
డై ప్రభవింత్రు లోకమునయందునఁ గారొక నీతి వెంబడిన్

మ. ఒకనీతింబడి రాజుగా నయినవా రుర్వీసతీపాలనా
వుకభావంబునఁ జిన్నిచిన్ని ప్రళయంబుల్ సేతు రా యెగ్గు నే
లకుఁ గావించెదు నంత తృష్ణ యెద నేలంబోదు నాయందు నీ
వొకఁడౌ దీ సకలావనీస్థలికి రావో! నన్ను మన్నింపవో!

చ. విమపక వాదనల్ మొదలుపెట్టినఁ దల్లియఘంబు, తండ్రి తా
నిడిన వరంబు, నీ మతిసమీహితసత్యపథంబు, నొక్కఁ డొ
క్కఁడు పదిబండ్లబర్వు సమకట్టును దర్కము తర్కమేల నా
బడిఁ జనుదె మ్మయోధ్యకుఁ గృపాగుణ మొక్కటి నీకుఁ గల్గినన్

ఉ. నీ వరుదే వయోధ్యకును నేనును బోవ, నయోధ్య పెద్దబీ
డై విలయంబుగ ల్గెడుభయం బది యుండవలెన్ నిజంబు నీ
కివల నాకు నేమి యగు? నీవు నృపుండవు నేను దమ్ముఁడన్
నీ వొక మాన్తి వేఁ బరిగణించెదు శిష్యులలోన నొక్కఁడన్ ౪౪౧

క.. సా కాశ్రయంబ యొక్కటి
నీ కాలుందమ్మి రమ్ము నిలుపుము నీ యి
ష్టాకారంబుగఁ జేయు మ
యా! కొంచెం మయోధ్యపట్ట మాడితి నంతే

చ. అని భరతుండు రాముని పదాంబుజయుగ్మము పూని నిశ్చలా
ననయనాబ్జయుగ్మఁ డయినన్ జలియించఁడ రాఘవుండు చూ
చిన జనమెల్ల రాఘవుని చేతమునిల్కడఁ జూచి మెప్పుపొం
దినదియు రామికిన్ వగపు నెక్కొన నైనది యయ్యె నంతటన్

వ. శ్రీరామచంద్రుం డిట్లనియె

ఉ. నీవచియించు మాటలకు నీ పొనరించెడుదాని కట్టులో
నీవ లగింపగావలయు నీకును నాదెసఁ బెద్దభక్తి యా
నీవును జేయనెంచవును నే ననినట్టిది భక్తిలోఁ దనూ
సేవ పిసాళియున్ ముదలసేతవయాళియు నూత్మదర్శనా!

చ. అప్పుడెపుడో ధరాపతికిఁ బ్రాణమునందున రక్షచేసెఁ జొ
క్కఁపుఁ దన నేరుపుంగొలదిఁ గైకకుఁ దాను కృతజ్ఞుడైన భూ
మిపుడు వరద్వయం బొసఁగె మేలెవరో పెడద్రోతు రిందులో
నపపథ మేమి యున్నయది యందఱు నిం దఱుమంగ బీట్టుగా

క. ఆ యడిగిన వరయుగ్మం
బీయకుగుటయా యటందు వేసీ! రాజే
యేయడుగుట యడుగునో యం
చాయెడ నూహింపఁ డేల యది యెంచితివే?

ఉ. అప్పుడు ప్రాణముల్ నిలిపినప్పుడు కప్పిన మోదరేఖలోఁ
జొప్పడుఁ బ్రేఁగు ముందు వెనుకఁ జూడనెనక్కఱ లేనియట్టి దీ
యప్పుడు ప్రాతవడ్డతఱి నేటికి నాలుక జారినా మటం
చొప్పుమి నెంచు నట్టిదియు నెయ్యది న్యాయ్యమొ నీవ చూడుమీ

ఆ. భావములకుఁ గ్రొత్త ప్రాంతలు పట్టించి
మెఱుపువిఱుపు లందిఁ మెలఁగరాదు
పొసఁ రులవిధాన భావముల్ నిత్యనూ
త్నములు తెలిసికొన్న తరముకొలఁది   ౪౪

చ. చెలువుగఁ జూడు మింకఁ బదిచెప్పకునా భరతుండు తల్లి క
న్నులబడి చూడ నాయమ మనోజ్ఞమృదూజ్జ్వలమందహాసపం
కిలసితగండభాగవినికృత్తసమావృతదైన్యరేఖయై
పలికె రఘూత్తముంగుఱిచి పాలిక లీరిక లెత్తినట్లుగన్

వ. ఓయి! నాయన! మీరఘువంశరాజుల ధర్మపరిషత్తులం దంతఃపుర
స్త్రీలు పలుకవచ్చునో యెఱుంగను గాని నా ప్రసక్తి యిందుఁ
గొంత కలదు గానఁ జెప్పెద

క. ఏ ప్రాణము రక్షింతురొ
యాప్రాణముఁ గొనగ నైన నడుగుదురే తా
మా ప్రాణరక్ష చేయుట
యే ప్రియ మది దాని నిచ్చు టేపాటిదయా?

గీ. ఇచ్చినది తీసికొనిరేని నిచ్చి రన్న
సంతసం బేల తత్కృతజ్ఞతయు నేల
నీ వొసంగినదానిని నీవ తీసి
కొను మనుటకంటెఁ దొలిఁ బుచ్చికొనమి మేలె

చ. తపములు చేసి రక్కసులు ధాతను గోరెద రంట యెల్లలో
కపువిలయంబు సేయుటకుఁగా నది ధాతయు నిచ్చునంట చో
క్కపుమతి మీరు బ్రహ్మవలెఁ గల్గిన వారలు సర్వరాఘవుల్
కృపకును హస్తపద్మనుచుఁ గేవల మున్నదె మీ కులంబునన్

గీ. అగ్ని నడిగెడి వరము నీ వాఱిపొమ్ము
గాలి నడిగెడునది నీవు కదలరాదు
వరము లీ రీతి నడిగెడివార లెవరొ
తవిలి యిచ్చెడివారు రాఘవులు గాని

క. ఇది వర మడుగుట కాదును
నిది యిచ్చుట కాదు నిచ్చి యిచ్చుట కాదున్
మదినుడియఁ దమ్ముఁ డడిగిన
పొదలిక మాత్రమ్ము త్రోసిపుచ్చుటయౌఁజూ!

వ. అనిన శ్రీవశిష్ఠు లిట్లనిరి   ౭౫౬

ఆ. పట్టు విడువు లేని పడతి! యా వరయుగ్మ
మేను గోరనంచు నేలయనవు
వేఁగి రెండువరము లుపసంహరించుకొ
న్నా నటంచు చెప్పినావు కావు

మ. అనినన్ శ్రీరఘురామమూర్తి యనుఁ దాతా! యేటి కాయమ్మ కా
దనినన్ మాత్రము కాకపోవునె, సరే యారీతిగా నాడు, నిం
తనఁ గైకమ్మయుఁ దండ్రి లేరిపు డహో తచ్చిత్త మేలాటిదో
కొనుమం చిచ్చినదే గ్రహింతురటవే కూలంకషప్రాభవుల్

వ. అనినఁ గైకేయి యిట్లనియె

ఉ. తెలిసినదా రఘూత్తముని తెన్నది రాముని తెన్ను; కన్నబి
డ్డల వనిఁబుచ్చు కీర్తిపన కక్కను నాకును దక్క రామచం
ద్రులదయచేత నాయెడఁద నూల్కొను దీపపువర్తిచేత లో
యలఁ బడి వచ్చు నాతనిరహస్యము నేను వచింప నేటికిన్

చ. అని సభ వీడి కైకచన నాస్యమునందున రామమూర్తి దుః
ఖనిభృతుఁడయ్యె నయ్యదనుగా నెది యాడిన స్వానుకూలమౌ
నని మది నెంచి రెల్లరును నాటవు పల్కులు నోటి కేరికిన్
జెనకిన నంతలోఁ బెరిగి సింహమ యానని స్వామి నెంచెచున్

గీ. సాహసించి యంత జాబాలి యిట్లనె
నోయి రామచంద్ర! యోయి స్వామి!
కైవసంబమైన భూమండలం బేల
వదలికొను నీకు వలసెఁ జెపుమ

ఉ. పుట్టిన దాదిగా మృతినిబొందినదాఁకను జీవితంబు, పై
తట్టున నేమియున్నదియొ దాని నెవండును జూడలేదు తా
మట్టుల నిట్టు లాడిరి యథార్థమొ కాదొ యెవం డెఱుంగు నీ
పట్టిన కొమ్మ కొమ్మ, పెఱవానికి నేటికిఁ బ్రాకులాడఁ గన్

ఉ. ఒక్కఁడు తండ్రి వీఁడు కొడు కొక్కఁడు జ్యేష్ఠుఁడు వీఁడు తమ్ముఁ డీ
యొక్కడిమాట లెవ్వనికి నెద్ది లభించునొ యద్ది వానికే
ప్రక్కల ధర్మ మంచుఁ దనపాలిసుఖంబును వీడువాఁ డహో
ముక్కిడి జీవితైకసుఖముల్ గికురించుకొనుం దనంతటన్ ౨౬౧

ఉ. చచ్చినమీఁద నెవ్వనికి సౌఖ్యమువచ్చును జీవితంబునం
దెచ్చిన సౌఖ్యమే సుఖము తెచ్చుట మంధరసౌఖ్యవాంఛఁ జేఁ
బుచ్చినజీవితంబె ఫలముం గనుఁ గానని వట్టిమాటముల్
ప్రుచ్చిరఁబోవ నేల నది ముష్టిప్రమాణము కాదు దలఁచినన్

మ. జనకుం డొక్కఁడు మాట యిచ్చెనట యా సత్యోక్తిఁ బాలించునం
ట, నయం బూరక గాలిలో నెగిరిపోనా యంచు వాదించినా
వునుగా వాత్తధరిత్రిభోగము సుఖంబుం బొంద కాయాయి ప
ట్టిన యూహల్ బడిపోవ నూరక యతెట్టెల్ కట్టునా సౌఖ్యముల్

మ. కడు సింహాసనమందుఁ గొల్వు కనుటో కాసంత భోగంబ? రా
యఁడవై కొమ్మలు తమ్ములుం గొలుచుటో యల్లంతసంపత్తె? యొ
క్కఁడవై యెల్లయుఁ బొందు రాజనియనంగా స్వల్పసౌఖ్యంబ? యొ
క్కఁడు యజ్ఞంబులు సేసి దీప్తి కనుటో కొంచెంబ? యీ ధాత్రిలో

క. దైవాద్యాప్రాప్తించిన
యీ వైభోగంబు జీవి యేలా వదలన్
గావలయు ధర్మ మనఁగా
నీవల్ల నీచెప్పు ధర్మ మెవ్వఁడు చూచెన్

క. అని నాస్తికవాదము చే
సిన జాబాలికిని గినిసి శ్రీరఘురాముం
డనఁ గను లెఱ్ఱసెరలుగాఁ
గను బింబాధరము చిటిలి కంపముపొందన్

క. ఏమయ్యా! సాకేత
గ్రామము మఱలింప నన్నుఁ గానీ యనెదో
నీమనసే యట్టిదియో
సామీచీన్యంబు పొసఁగఁజాలదు వినన్

చ. పురుషున కెల్లెడన్ విషయభోగమె ముఖ్యమయేని యావనం
బురలిన లేదు భోగ మదియుం గను బాల్యమునందు లేదు దు
ర్మరణము సర్వదా నిలుచు మానిసి మాటలు నేర్చు జంతువై
వరలుట కాదె ని వనిన వాదన వెంబడిఁ జన్నభోగికిన్

చ. ఇది సహజంబు జంతువుల కింద్రియసంచయ మెట్లులాగు న
య్యది పథమందు వేనిని మహానదివారి సముద్రమేగు నీ
వది యరికట్టి క్షేత్రములయందునఁ బంటకుఁ దెత్తు వట్లుగా
నొదుగునే బంట కింద్రియసమూహము నడ్డముకట్టి నిల్పినన్

మ. ఒదిగించుం బరలోకసౌఖ్యములు పెల్లూరించుచున్ సత్యధ
ర్మదయాశౌచములందు సత్యము సదారంభంబు సత్యంబునం
దొదుగున్ లోకములెల్ల నీశ్వరుఁడు లేఁడొక్కఁడు సత్యంబె యు
న్నది సత్యంబగు మాట యర్థము జగన్నాథంబు నిత్యంబగున్

మ. జనకుండెవ్వఁడు పుత్రుఁడెవ్వఁడు సమస్తంబైన యీధాత్రి పొం
దెను భోగింపు మనంగ నే పగిది పొందెం ధాత్రి, యాతండ్రి బి
డ్డను గానన్ ననుఁబొందె సత్యమిది యడ్డాదిడ్డముల్ పల్కినం
దనకున్ మోసముగాక నిత్యమగు సత్యం బేగతిన్ మాసెడిన్

మ. పరమైక్ష్వాకుపరంపరాగతపరీవాహానుసంప్రాప్తమౌ
ధర సత్యంబును బూని నేనును బరిత్యాగంబుఁగావించితిన్
భరతుం డైనను సత్యసంశ్రయముచే బాధింపఁగాఁబడ్డ యీ
తెరువై వచ్చెను సత్యహీనమతి చెందెన్ గ్లిష్టలోకంబులన్

వ. అని మఱియుఁ గోపంబున నిట్లనియె, సత్యధర్మపరాక్రమములు, భూతానుకంపము, ప్రియవాదిత్వము, ద్విజదేవాతిథిపూజనంబుఁ ద్రిదివంబునకు మార్గ మని పెద్దలు చెప్పుదురు, బ్రాహ్మణు లీమార్గమ్మున నుత్తమలోకప్రాప్తిఁ గాంక్షించుచున్నారు, ధర్మపథాపేతుని నాస్తికుని నిట్టి మార్గమునందున్న నిన్ను గ్రహించిన నాతండ్రి కర్మను నేను నిందించుచున్నాను, చోరుఁడెట్టివాడో బుద్ధుఁ డట్టివాఁడు, పండితుఁడు నాస్తికుఁడైన బుద్ధున కభిముఖుంబుగాఁజరింపడు, నీ పూర్వులు శుభకర్మలు చేసి సత్పురుషులైనందుకు మీకులంబున రాఘవుల యాశ్రయంబు కలిగె, నీ వీ యాశ్రయానర్హుండవు థి క్కన్న శ్రీరామచంద్రునితో జాబాలి యిట్లనియె

ఉ. కాలముచేత నాస్తికులు కాలముచేతన యాస్తికుల్ ద్విజుల్
కాలము చాలచెడ్డది ప్రకామతపస్సుమపేత! వట్టి నా
చాలపనంబుఁజేసితిని చయ్యన నీ వరుదెంతు వంచు ని
క్కాలము నాస్తికోక్తులకుఁ గల్పకకాలము నీవు రానిచో ౪౭౮

గీ. అనినఁ గోపమ్ము తఱుగనియట్టి రాముఁ
గని వశిష్ఠుండు పలికె సుఖంబుగాను
తాత! జాబాలి యెఱుఁగని ద్రాబ కాదు
నీ యుయోధ్యాభిగమనమనీవ గాక

ఉ. ఖాతిలమోదకామతము గాంచఁడు నీదు నయోధ్యరాశకై
పేదతనంబుగాని, పృథివీపతి జ్యేష్ఠకుమారుఁ డెప్పుడు
ర్వీదయితుండు కావలయుఁ బేరిమి నియ్యది నిత్యధర్మ మా
మోదితమైన ధర్మము ప్రభుల్ మనువంశనృపాలు రందురన్

క. ఈ లోకసముత్పత్తిక
థాలాపము వినుము తొలుత నఖిల ముదారాం
భోలోలతరంగమయం
బై లోకాలోకమధ్య మగుఁ బల్లముగా

గీ. ధృతి స్వాయంభువు బ్రహ్మ పోత్రిస్వరూప
మంది ముట్టెయతో మీఁటె నవనిఁ బైకిఁ
బ్రభుకరుణచేత సర్వచరాచరములు
తెర తొలఁగివచ్చినట్లుగాఁ దరలివచ్చె

వ. ఆకాశప్రభవుండు శాశ్వతుం డవ్యయుండైన స్వామికి మరీచి, మరీచికిఁ గాశ్యపుఁడుఁ గాశ్యపునకు వివస్వంతుండు వివస్వంతునకు మనువు, మనువున కిక్ష్వాకుఁడు జనించి మీ వంశము నేర్పడియె

శా. ఈ వృత్తాంతము నే నెఱుంగుదును బృథ్వీశాను లెల్లప్పుడీ
కోవన్ బెద్దకుమారునం జె యఖిలక్షోణీభరం బుంచి థా
త్రీవైరాగ్యముతోడఁ బోయిరి నియంత్ర జ్యేష్ఠుఁడా! నీ వొకం
డే విశ్వంభర వీడివచ్చితివి నేఁడే కాద యెల్లప్పుడున్

మాంధాత కిద్దఱుకొడుకులు సుసంధియు ధ్రువసంధియు సుసంధి పెద్దవాఁ డాయనయే రాజయ్యె నాభాగున కిద్దఱుకొడుకు లజుఁడును సువ్రతుడు నజుఁడు పెద్దవాఁ డాయనయే రాజయ్యెను

క. పురుషున కెవ్వని కైనను
ధరణి గురువులు ముగురు తల్లి తండ్రియు విద్యా
గురుఁడును వారలమాటలు
పరాభవించి మోసఁదున్ ధర్మంబులు గనఁడున్ ౮౧౭

శా: ఏ నాచార్యుఁడ మీ కులంబునకు నీ కేకాదు, నామాట నీ
వైనం జేసిన సద్గతుల్ చెడవు నీ కా వృద్ధ నీతల్లిమా
టైనం జేసిన సద్గతుల్ చెడవు నీ కాయిట్టి సాకేతగీ
ర్వాణుల్ పారిషదుల్ వచించుట పౌనర్భ దుర్గతిం జెందవున్

క. భరతునిది పేదగుండియ
భరతుఁడు మఱి సాధువైన బాలుఁడు ప్రేమన్
భరతుఁడు కోరినది సమా
దరించినన్ సత్యమైనదారియుఁ జెడునే ?

వ. అనిన శ్రీరామచంద్రుఁ డిట్లనియె

క. మె త్తని బలవంతముచే
జి త్తమ్మును బెసగునట్లు చేసెదు సామీ !
యె త్తిడికిఁ ద్రోవయని నూ
ఱెత్తుట వలెనా ? ప్రభూ ! యెదేనియుఁ జనునా ?

క. ఆ ముగ్గురు గురువులలో
సేవా చేయుమన నొక్క రిది వలదనినన్
స్వామి! ఘటిగొకరు, నీ నా
నా మార్గంబులను నెట్లు నడచుట కలుగున్

చ. చెడనిది నీ గురుత్వమును శిష్యత నాది, గ్రహించియున్న యీ
యొడలికి స్వామివై దశరథోర్వీపు డింతవయస్సు నుండియున్
గడిగెను రక్షరించెను ప్రకామతపఃఫల మిచ్చె నట్టి యా
యొడయని మాట కాదనఁగ నూరుపు నాడక నిల్చిపోయెనా?

గీ. అనిన భరతుండు తీవ్రమర్యాదుఁ డయిన
స్వామికి ననుగ్రహమ్ము లల్పములఁ బుట్టు
నా ? సుమంత్ర ! దర్భాస్తరణంబు వేయు
మంతియే స్వామిదయ ప్రతీక్షింతు నేను

మధ్యాక్కఱ :-
పరమదరిద్రుఁ డైనట్టి బ్రాహ్మణు వలెఁ గుక్షి మాడ
గురుసులై ప్రాణముల్ కనులకొలకులఁ గుదుపలైయాడ
చిరము కుటీరాంగణమునఁ జెడి ప్రతీక్షింతున యన్న
కరుణ యేనాఁటికిఁ దాను గలుగునో కలుగునో యంచు   ౪౯౨

గీ. అన్నదమ్ముల నిద్దఱ వల్లె చూచు
చల్లె నిలచె సుమంత్రుండు నంత భరతుఁ
డవున యీ స్తరణంబు నాకనుచు నేన
తీర్చికొందు నటంచును దీర్చికొనియె

వ. అట్లున్న భరతుంగాంచి శ్రీరామచంద్రుఁ డయ్యా! నన్నేమి
చేయుమనెదవు?

క. లేవయ్యా లెమ్మిక సాకే
తావని జని యేలికొమ్ము ధారణిపతి పోఁ
గా వట్టి మాట సేయకు
భూవిభుఁడుం బ్రతికినపుడు బొంకఁడు కాదే

మధ్యాక్కరలు:-
అక్కట బ్రాహ్మణుండైన ననురోధ మది చేయవచ్చుఁ
బ్రక్కల నీ వలె నిలచి ప్రకటమూర్ధావసిక్తుండు
నిక్క మీ గతి రాపుసేయనేరాదు నే రాను గలదె
మొక్కలంబగు ధర్మ మిట్లు భూపతి పోరచి వేడ

అనిన దర్భాస్తరణుండయ్యె యుండీ యనె భరతుండు
కని పౌరజానపదులను గన్నారు కాదె విన్నారు
జనపతిజ్యేష్ఠపుత్రకుని చనిన యాజ్ఞానిబంధనము
పొనరింపుఁడీ యేల మీకుఁ బొనరింపఁ బుట్టదు బుద్ధి?

వ. అంతఁ బౌరజానపదు లిట్లనిరి

చ. చివరలు నొక్కులై తనుకు చెందిన రేకలు గాఁగ, నెప్పుడో
తివుట కవుంగిలై మెఱుపుతీవియలోపలి సన్నవెల్గులుగ
నవురగు నీలిమబ్బె యొక సన్నని చిన్నరి కల్పవృక్షరూ
పవు సొగసారు రాముఁ గన వచ్చితి మంతియ మేము నిన్నదిగా

ఉ. కాదని యేదో చెప్పుటకుఁగాని రఘూద్వహులఁ డంత సాధుమ
ర్యాదుఁడు తండ్రిమాటపయి నాగతి నిల్చెడువాని నేగతిం
గాదనవచ్చు మాపురముఁ గావను రమ్మనఁజాలమైతి మా
హా దయమాలి ధర్మగుణ మారక మాయెడ లాచిపట్టెడున్

మ. అనినన్ రాముఁడు వించుచుంటివ కదయ్యా ధర్మసంపత్తు లా
డినమాటల్ నను వింటి రెండొదుగ గుండెంబట్టి యోజింపు మిం
కను లే! నీకె స్పృశింపుచున్నఁ గనులం గాంతుల్ పిసాళింప లే
చిన దర్భాస్తరణాగ్రలేశములతో జీరాడుఁ బ్రాకారమై

చ. జలమును స్పృశించి యిట్లనియె స్పష్టముగా భరతుం డయోధ్యలో
పలి పరిషత్తులార! నరపాలుని నెయ్యపుమంత్రులార! మీ
రలు వినుఁడీ! సరోజహితరాజితవంశసమస్తధర్మశా
ఖలకుఁ బ్రమాణ మీరు విశిఖానిభసాధుమతిప్రభానిధుల్

క. నే నడుగలేద రాజ్యము
నే నీయనులేద రాజ్య మీ తీవ్రవ్రతి
జ్ఞానిధి నెఱుఁగను భరతుఁడు
తానెవ్వర్ని తండ్రికాఁడు తల్లియుఁగాదుర్

గీ. వనములోనుండియే తీరవలయుఁ దండ్రి
మాటనేయనువలె నన్న మఱియు మంచి
దేను పదునాల్గుసమలును గాననంబు
నందు వసియింతుఁ దండ్రిపల్కాచరింప

మ. అనినన్ శ్రీరఘురామచంద్రుఁడును బిట్టాశ్చర్యమై కోసలా
వని పౌరావలిఁగాంచి యిట్లనియె భూపాలుండు తానిచ్చెఁ గై
కొనియెం గైకయు నేఁడు కాదనుట మాకుంగాదు తేఁడన్నఁ గా
దన మేలా? తొలిజేండ్లు చన్నవగుఁ బున్యార్థంబులం బోవుటల్

శా. నాకున్ మాఱుగఁ దానయుండెద నటన్నన్ దాని యేలా! మఱేఁ
డో! కాంతారమునందు నుండుటకు లేఁడో! పైడి కాసించి యేఁ
డో కాంతారముఁ ద్రాఁడో తండ్రికిని దేఁడో సత్యవాక్పాలన
ప్రాకామ్యంబుఫలంబు, మాఱునకు రారామాఱుగా నుండఁగన్

ఉ. జనకులు నన్నుఁ బొమ్మనిరి సత్యవచఃపరిరక్షచేయగాఁ
దనయులకంత యా జనకుదాని రుచించునయేనిఁ బుత్రకుల్
పోనరుపఁగావలెన్ మఱియుఁ బొమ్మనె నెవ్వని వాఁడు పోవు ని
న్నును జనుమన్న నేఁ జనుట నూల్కొనుటానొకొ తండ్రివాక్యమున్

శా. ఏతాదృగ్గుణశాలి మా భరతునం దింతైన లేశాఘపూ
రీతుల్ తోఁచవు మిక్కిలిన్ బితృవచఃప్రేయోధ్వసంచారి యు
ద్యోతంబైచను శాంతియిక్క యితఁడో హో నట్ట బలాత్కారసా
కేతాయాతునిఁజేసెఁబో పితృవచఃకీర్తుల్ వనీసంగతుల్

ఉ. ఈతనితోడ నే ధరణి నేలెదఁ గాననవీధినుండి సా
కేతమువచ్చి భూవిభుని కేవలసత్యముమాత్ర చేసితిన్
జేతమునందు దీనిఁ బరిశీలనగాఁ గని సత్యభంగని
ర్యాతనమార్గ మెప్పగిదినా నది చేయుఁడు మీరు పండితుల్

సీ. కడలిలోపలఁ బైతరంగములు ముందు
దూఁకు లో తరంగమ్ములు దూసికొంచుఁ
బోవు వెనుకకు నది యాటుపోటులేని
యాటుపోటులు కలుగు మహాంబురాశి

గీ. తాదృగాశ్చర్యచరితులు తమ్ముఁ డన్న
తత్ప్రసంగమహాశ్చర్యదర్శనార్థ
మరుగుదెంచిన యనిమిషు లఖిలఋషులు
భరతునింగూర్చి యీగతిఁబలుక నైరి

మధ్యాక్కరలు:-

ఓయి మహాప్రాజ్ఞ! యోయి యోయి లోకోత్తరచరిత!
ఓయి మహాయశ! యోయి యోయి సర్వోన్నతధర్మ
యీయెడ నీ తల్లిఋణము నీఁగి తా నెసగు మీతల్లడి
శ్రీయుతం బైనట్టి స్వర్గసీమఁ, దాఁ జెందె స్వర్గంబు

ఇంతగా సత్యపాలనము నీధాత్రి నెవ్వాఁడు చేయు
వింతగాఁజేసెదు నన్నవిధమును వినిచెద వేల ?
యింతతో రాముఁడే సత్య మెగచిన నెవ్వాఁడు మఱల
పొంతనే పోవఁడు సత్యమునకు నీ పుణ్యంబటన్న.

మ. తన పక్షంబున నాడుచున్న ఋషిసంతానంబు భక్తిప్రభా
ఖనులౌఁ గని యెలఁగాంచి రాముఁడు ప్రభుల్ కళ్యాణమూర్తుల్ చిరం
తను లీమాత్రపు మాటమైనఁ గొని యన్నారంచుఁ బాద్యంబు ని
చ్చెను వర్ఘ్యంబు నొసంగెఁ బ్రేమమెయి నర్చించెన్ సుధామూర్తియై

వ. అంత నెల్ల ఋషు లట్లుచేయుఁడట్లుచేయు డని తమదారిఁ దాము
పోయిన

మ. పసిపోవం ధనమ్ము మహానుల వచోభారంబుచేఁ గైకసూ
నుఁడు దీనాననుఁడై రఘూత్తముని తెన్నుంగాంచి నాతండ్రి యీ
యెడ లేఁడాయెను నాదుమాట చెడిపోయెన్ మీరున్ మీరు కెం
జడలై కట్టిన మాళివీథుల వనీసంచారమం దొక్కరై

సీ. పి వ నక్కఱలేదు పెట్ట నక్కఱలేదు
వారె వత్తురు ఋషుల్ వారె ధర్మ
పదమెల్లఁ జెప్పిపోవుదురు తామే, ధర్మ
మట్టిది యదిచెప్ప నట్టివారి
యధికార మట్టిది యట్లెకానిమ్ము రా
జిచ్చినమాట కానిమ్ము నేను
బోదు నంది గ్రామమునకు జటాభార
వల్కలధారినై వఱలుచుందు
ననిన శ్రీరాముఁ డిదియేమిరయ్యా యనుమ
తింతు వంశటన యనుమతింప వీవు
ధాత్రిచూచుట యేమయ్యెఁ దండ్రిమాట
సగముచేసెదు సేయవు సగము నీవు

మ. మనుయిక్ష్వాకులు కోసలంబయిన సామ్రాజ్యంబు సూర్యాంశలై
మనుధర్మంబునఁ దీర్చిదిద్దుటలు ధర్మంబయ్యె నీ విట్టు లే
గిన సాకేతము వట్టిబీ డవునురా! కేళీవచోమాధురీ
ఖని! యన్నన్ భరతుండు చిన్నగవు రేకల్ తమ్మియాస్యంబుగాన్

మ. తివుటల్ మాఁగిన గుండెయై చనిన ధాత్రీపాలనాధర్మ మిం
తవు నీయందునఁ, గాని నాయెడల లేశాకృష్టియున్ లేద నీ
యవనిన్ నీ చనుదెంచుదాఁక భవదాజ్ఞాయత్తుఁడై పాలనా
వ్యవధిం బట్టుమటన్నఁ బట్టెదన నీయందైన దాస్యంబునన్

ఉ. న్నాఁడవు డానో నీకు పదునాల్గవవ్రుల్ తిరుగాడు టప్పుడే
యూడిపడంగనున్ వలె నయోధ్యను మువ్వురు మీర లొట్టుగా
నాడిన నీ ధరావలయమందున నీకును మాఱుధర్మముం
జూడగ నొప్పికొందు మధుసూదన తేజము కౌలుగొంచునున్

ఆ. అనిన రామచంద్రుఁ డంగీకరించిన
భరతుఁ డిట్టు లనియెఁ బ్రభువ! చూడు
మొంటివాఁడ నేను నుర్వి నేలుట యెట్టు
లనిన నద్ది యేమి యనియె స్వామి

వ. అంత భరతుండు 'ప్రభూ! నీ వీ మణిశేఖరపాదూయుగం బధిరో
హింపు మన రాముం డధిరోహించె నవరోహింపు మన నవరో
హించె నవి నాహస్తంబులం దుంపు మనిన నుంచె; భరతుండు
వానిని శిరస్సునం దిడికొని స్వామీ! నీవు పదునేనవ యేట
మొదటినెల మొదటిదినమున నయోధ్యలో దర్శనం బీయకున్న నే
నగ్నిప్రవేశంబు చేసెద నది యంతియేకదా యన శ్రీరాముం
డంతియే యనె, భరతుండు సర్వాయోధ్యకు బయలుదేరుఁ డని
చేయి వీచి వెనుదిరిగిపోవ నారంభించిన

శా. సర్వాయోధ్యయుఁ గైకయీసుతునితోఁ సాఁగెన్ సుధాకాన్తికిన్
పర్వాంభోనిధి పోలె రాముఁడు దృశాపర్యంతతీక్ష్ణాంశుఁడై
మౌర్వీకల్పితచాపకోటియుఁ గుటీమంద్రప్రవిష్టుం డుధా
రార్వాక్షిప్తపయోధివీచివలెఁ దూఁగాడెన్ మనోవీధికన్

ఆ. జనకరాజదుహిత చనుచున్న బంధుల
వంక నొక్కకన్ను పర్ణకుటిక
వాటసీమ నొక్కవాలికకన్నుగా
నిలచియుండెఁ దెల్లవెలుచు కనుల

క. చనుచున్న ముగురుతల్లులు
చని యడుగులు నాల్గు తిరిగి జనకజఁ గని క
న్గొనలను నిండిన నీళ్లుఁ
జననేరరు మాటలాడఁజాలరు బరువై

ఉ. ఏమొయినైన పట్టిసిన మెట్టినకైవడిఁ బోవుచున్న నే
నామతానీయమండలమునం జెనుదవ్వయినంత నందుకో
లే మని సాగిపోయిరి హలీకృతదృక్కుల ధాత్రికన్యవ
క్షీమృదుసృష్టిపఙ్క్తి తెమలించుచుఁ బెళ్లలుపెళ్లలైచనన్

గీ. అగ్నిగృహమునందు నధివార్చి ధనువున
నారిగి యట్లు నిలచియున్న రాము
నెరస కరిగి య్యుపయె సౌమిత్రి యార్యుఁడా!
చిన్నవేళ నాకు సెల వొసఁగుము

చ. భరతునితో క్షమింపు మని పల్కి యిదే చనుదెంతునన్న ని
ర్భరముగ నట్లనే యనియె రాముఁడు, వెన్కను వచ్చుచున్న యు
ద్ధురగతి లక్ష్మణుం గనుచు దూరమునందున సేన యాగినన్
భరతుఁడు నాగె లక్ష్మణుఁడు వచ్చె నొకొక్కరు నిల్చి చూచుచున్

గీ. అన్న యేమైననుం జెప్పుమనియె నేమి
యనిన భరతుండు కాదుకాదయ్య నేన
వచ్చితిని నీవు సేనతో వచ్చునవుడు
సన్నధూళి మింటికిఁ దెరచాప యెత్త

శా. సేనాసంకులమైన రావము ధురాక్షేపంబుగా నాయువీ
థీనిశ్రేణిక నేము చూడు మనె ధాత్రీస్వామి, చెట్టెక్కి నీ
సేనాసాగర మేనుజూచితిఁ బురశ్శ్రీకోవిదారధ్వజం
బైనన్ నీ వని చెప్పిఁ జెట్టు దిగి యన్నా! యేమియుం జాడితిన్ ?

చ. భరతుఁడు సేనతోడ మనపైఁ జనుదెంచెడు దాడిగాఁగ ను
ర్వరసిరియందు ని న్నొడిచెఁ బాలసురాలగు తల్లి, వీని కు
ర్వర యది మాత్ర చాలదటె రామునిఁ జంపఁగ వచ్చుచుండె నీ
యిరవున వీని నేన వధియింతును తొల్లిటితప్పు దీరఁగా

మ. సెలవొక్కింత యొసంగుమీ చమువు రాశీభూతముల్ పెంటప్రో
వులుగాఁ జేసెద నన్న నేమనియె నా పున్నాగ మాభూమిజా
జలజాతార్యమమూర్తి పర్వరఘువంశప్రాణభూతుండు నీ
తలనే పుట్టెనె యిట్టియూహలు సమస్తప్రాణిలోకంబునన్

మ. అవు నిష్కంటక మేలి రాజ్యమును జేయన్ రాదు భూజాని తా
నెవఁడో వాఁడు, మరింతతప్పు కల దేమీ కైకయీసూనునం
దవిరామంబగు నీదుకోపమె మఱింతై యింతయై యేమి యే
మవునో యాగి గ్రహించు నోర్మి కనలేదాయెన్ విచిత్రంబుగా

శా. అన్నాదమ్ములయందు స్నేహములు లేవా లేశమాత్రమ్ము నా
కన్నన్ నీకు విరోధియా భరతుఁడా కాంతారపథంబెల్ల నీ
దన్నల్లే వచియింతు వాభరతుఁడేమై వచ్చెనో వచ్చి నీ
యన్నల్లే పొనరించునేని నపుడా నారీతి నూహింపఁగన్

క. ఒక తల్లి కడుపునం బు
ట్టకపోవుట యంత చేదొ డక్కిన యొకతం
డ్రికి నైన మేల్మిదగు పు
ట్టుక చాలదొ ప్రేమయది కడున్ సహజమయ్యేన్

శా. నీకంటెన్ భరతుండు నాయెడల నెంతే భక్తుఁ డీవార్తయున్
నా కంటెన్ దెలియంగలాఁ డెవఁడు చింతామగ్నుఁడై వచ్చున
న్నా! కైకేవి! ధరిత్రియం చడుగ నన్నా సాధువున్ నీ వహో
నీ కోదండముచేతఁ జెక్కెదవు చన్నే యిట్టియాలోచనల్

క. ఈపగిది నన్ను చెప్పిన
నోపి క్షమింపు మని యడుగుచుంటిని నాఁడున్
ఈపగిది నీకుఁ జెప్పుచు
నోపి క్షమింపు మని యడుగుచుంటిని నేఁడున్

గీ అనిన భరతుండు నేను ని న్నడుగవలసి
నట్టిది క్షమాపణమ్ము న న్నడిగె దీవు
నన్న! సౌమిత్రి! నీవు నాదైన భార
మెంత మోయుచు నుంటివో యెఱుఁగ లేవు

ఉ. అమ్మ సుమిత్ర యీ రఘుకులాఖిలభారము మోయుచుండె నా
యమ్మ యెఱుంగునా! తెలియనాడఁగ నామెకుమారుఁ డీవు మీ
యమ్మయు నీవు గేహములయందు వనమ్మునయందు సర్వభా
రమ్మును రామచంద్రవిధురస్థితి నంగత మూనుచుండఁగా

క. నీ వడుగరాని దిదియును
నే వినరానిదియు నన్ను యెదురుకనున్ ని
న్నే వేగు నీ ఋణమ్మును
భావిజన్మములను దీర్చువాఁడను సుమిత్రా ౫౪౦

ఆ. అనిన లక్ష్మణుండు నవు నవు నా కప్పు
డడితి నీవు నప్పుడడితి వీవు
ననుచు నవ్వుచు శిరసు నాడించుచుంబోయె
వెనుకనుండి యట్టె కన నయోధ్య

చ. భరతుఁడు రామచంద్రపదపద్మమునందున పీడికోలు ని
ర్భరముదమంది కైకొనినవాఁడును లక్ష్మణు నిట్టిపోకకుఁ
దెరలు తెరల్ తెమల్చికొని తేరినకన్నుల బాష్పవారి ని
ష్ఠురముగ నందె యింకిచనఁ జూచె నయోధ్య వనాగ్రమార్గముల్

క. ఆ పశువులు నింటి మొగం
బై పయనముచేయ నేల యదలుప నెవఁడో
యా పశువుల నదలుపఁగా
శ్రీపతి రఘురామునందుఁ జిత్తము కలిమిన్

ఉ. ఈజన మింత యింతవన మెప్పుడు దాఁటెనో సూటిగా భర
ద్వాజుని యాశ్రమంబు కనవచ్చెను వచ్చిన రాసుతుల్ భర
ద్వాజుఁడు చూచి రాఘవుఁడు వచ్చెనో యంచడుగంగ వచ్చె స్వా
మీ! జగదీశ్వరుం డని మునీంద్రునకుం గనిపించెఁ బాదుకల్

వ. అంత భరద్వాజుం డిట్లనియె

క. మీ యన్నదమ్ము లిద్దఱు
మీ యన్నాదమ్ము లననుమేయగుణమణి
స్థాయత్కిరణములు సుధీ
ధ్యేయులు ధరణీపురాణధృతికిటిమూర్తుల్

వ. మఱియు నమ్మహాముని యిట్లనియె

క. రాలేదా యన మఱియును
రాలే దన వీలులేదు రాముఁడు శిశిర
ప్రాలేయబిందుపాత
శ్రీలుబ్ధసుధాదయావశీకృతుఁ డగుచున్

ఉ. ఆయన రాఁడటం చెఱిఁగినా! యనఁగా నినుఁ బోవ నేల యం
చాయెడ నిన్ను నాఁప నను టాపిన నాఁగెదె నీవు నీవునుం
బోయినదానికిన్ ఫలము పుట్టెను, పుట్టిన యాఫలంబు ప్ర
ధ్నాయతమండలంబు వెలుఁగారెడుదాఁక శిలాక్షరంబుగా,

వ. మఱియు నమ్ముని యిట్లనియె

క. మా ఋషు లన్నను నీకును
మీ రామున కింత యింత మెత్తనితలఁపుల్
కూరుట వేదార్థము చే
కూరుట యాచరణమార్గకూలంకషమై

గీ. గంగయొడ్డున గుహుని పక్కణము కెలన
గుహుని దిగఁబడు మని కైకకొడుకు కాద-
యోధ్యవత్తు నటంచు గుహుండు తుదకు
గుహుఁడు వారలతోడన కూడిచనియె

చ. కనులకు దట్టమైన పొరక్రమ్మిన యట్టులఁ గానవై యయో-
ధ్య నిబిడఘోరసంతమసమై నరవారణఘోషహీనమై
వినమితవృక్షపత్రమయి వీథులఁ బుర్వు చరింపరాక చూ
చినఁ బురమెల్ల శప్తమయి చేటును బొందె వివర్ణమైనదై

వృషభగతి.

ఒకవంక గుడ్లగూబలు కను లుఱుక నులికి కూయుచు నున్నది
యొకవంక నెలుకలు త్రవ్విన యుముకగాదెల ప్రక్కకలుఁగుల
నొకయోగము కదలక మెదలక యులిపిరిగాలియు నోర్వరాక
చికిరపుఁ గన్నుల నిశ్చలమౌ బిడాలముల భీకరమైనది

పెరిగిన చీకట్ల క్రమ్మికకుఁ జేర్చిన రాతిరివలె నైనది
హరశిరశ్చూడావిభూషణ మమృతకిరణుని యనుఁగుపెండ్లము
తరుణి రోహిణి గ్రహాగ్రస్తత తనుకుమాసినయట్టు లున్నది
బెరసిన దుఃఖంపుఁబొంగులకు విడిలిన యంగకములు నైనది

ఉదవసానీయేష్టిఁ జేసిన యుపరి యజ్ఞాంగణము వోనిది
నదము నెండల కెండినట్టిది నాకబలికళ వేసినట్టిది
మొదలు నఱికిన పెద్దచెట్టయి మురిగిలింబలె బావురనునది
కదలు పడగకు బెత్తెడెడమున ఘూతమాఁ బెనుద్రాచువోనిది

లీనసౌదామనీజలదక్లిష్ట శ్యామల రేఖాకృతి
ఘూనపత్రకవృక్షావళీలులిత శైశిరవనాంతాకృతి
ప్రాణనిర్యాణానేహోవిభారహిత బాంధవముఖాకృతి
శ్యేనీచంచ్వాహతిపుష్టశీర్ణసంధి రాజిల వైఖరి

పరశురామప్రీతిఁ బొందిన పానశాలవిధాన నైనది
విరహితాఖిల వైణికస్వరవిధుర రేఖాధూత మైనది
తరుణికంకణకింకిణీస్వర తాళమానము నేదియున్నది
యరయ నష్టాపదవిభూషణు లైన పురుషులు కానరానిది

అచటి వాతాయనము లందున నగురుకోలకకుందురుష్క
ప్రచురధూమవిసారి రేఖావాసనావిరహితము నైనది
యచటి వాతాయనము లందున నాత్మేశ్వరభుజాగతచిబుక
లాంఛితలజ్జాల బాలగేహిను లూఁగి చూడఁగరాక యున్నది

[illegible] సమయంబులంబలెఁ దమ ముద్దుపేరుల మొదలి రెండ
క్షరాల్పలికెడు చిలుకపదుపుల సవ్వడియు ముంగిళుల వినఁబడ
దు, రామ! రామ! యీయయోధ్యను దొంగలుదోచుకొన్నారేమొ
ధరాఖండ మిక్కడి దుర్దైవతమ్ములు మోచుకొన్నారేమొ !

తాదృశంబగు నయోధ్యాపురిఁ దాను భరతుఁడు ప్రవేశించెను
తాదృశంబగు దుఃఖమయహృదిఁ దాను భరతుఁడు ప్రవేశించెను
తాదృశంబగు రాజసౌధము తాను భరతుఁడు ప్రవేశించెను
లోదిగుల్ మొగమందు దైన్యము లొంగిపోయిన యెడఁద భరతుఁడు

౪. మఱి యయోధ్య చూచినదాది మాట పలుకు
లేక హృదయసముద్భూతశోకభార
వివశుఁ డైనట్టి భరతుఁడు వెడలి వెడలి
శిరసుపైఁ బాదుకలతోడఁ జేరి నగరు

౫. రత్నసింహాసనంబున రామచంద్రు
పాదుకల నుంచి డస్సినవాఁడు వోలె
ధైర్యగుణ మెల్ల వదలి సంతాపలగ్న
విమృతవదనుఁడై దుఃఖించె వెక్కి వెక్కి

మ. కలగుండై పడియున్న కైకకొడుకుం గైకో సమాశ్వాసవా
క్యాల మిత్రావరుణిన్ సుమంత్రుఁగని నాకుండాఁక ! తాతా! ధరా
వలయేశుం డగు రాముఁ దెచ్చుకొను సౌభాగ్యంబు లేదాయె నా
తలనే కట్టెను దల్లిమాటబరువంతన్ దెచ్చి వంతంబడన్

ఉ. ఎచ్చటి వారలున్ రఘుకులేశుఁడు శ్రీరఘురామచంద్రునిం
దెచ్చు నిజంబుగా ననఁగఁ దెచ్చెడువాఁడును బోలెఁ బోయి తాఁ
దెచ్చెన రామచంద్రు నరుదెంచునొ రాముఁడు నంత తేలికై
పొచ్చెమునైన యీ భరతుపోయిన ధీరత యెల్ల నమ్ముగాన్

ఉ. వెక్కస మబ్బ! తెత్తు నని వెళ్లెను వెళ్ళినవాఁడు తెచ్చెనా?
యక్కట! తాను దేఁగలిగెనా! కలుగన్ రఘుదేవుఁ డందు వే
యొక్కఁడుగాఁడు తా నడవి నుండగ జన్మము నెత్తెనన్న యా
యెక్కడి సామి? యీభరతుఁ డెక్కడ? తెచ్చుట యెక్కడో ప్రభుల్

మ. తలపైఁ బాదుక లుంచి కాల్నడకతోఁ దావచ్చెనే గాని కో
సలముల్ తన్నును గాంచి యే మనుకొనన్ సంధ్యాచలస్నిరదా
వలిరేఖాపరిరంజితారుణజటాభారంబు నీ కావిశా
టులు రక్షించెను నన్ను వారల క్రుధాటోపంబు లోపింపఁగన్

సీ. ఈ యెల్లవిలయంబు మా యమ్మ చేసిన
దని యూమెనే యందునా? రఘూద్వ
హుండు నే నైపోయి యో స్వామి రమ్మన్న
నతఁడు రాడని యందునా? వనాంత
ముందు మీ రెల్లరు నాయన పక్షమే
యాడిరి మి మ్మందునా? కొడుకును
న న్నెంచని ధరిత్రినాథున్ని సత్యవా
క్యనిబద్ధుఁ బిత నందునా? యెవరిని
ననఁగ మీ రెల్ల గురుపద మఖలదోష
శీరమయ్యెఁ గనిష్ఠతావిధురజన్మ
మ్మనిన భరతుని సాంత్వనవ్యాపృతోక్తి
నల వశిష్ఠసుమంత్రులు నాదుకొనిరి

వ. అంతలఁ భరతుం డిట్లనియె ౧౬౫

క. ఈ పాదువడిన, సాధు
శ్రీ పాసిన, రామచంద్రమృదుతనుసుషమా
కూపారభఙ్గమేదిన
యీ పట్టణ మెవఁడుగాని యెవఁ డుండు నిటన్

గీ వెడలినాఁడయ్యా! భరతుఁడు వెడలినాఁడు
తెచ్చినాఁడయ్యా! భరతుఁడు తెచ్చినాఁడు
పాదుకావ్యాజమున రాజ్యభార మెల్ల
మఱలఁ దానే వహించెడు మాట నిజము

మ. పదమా! యోయిసుమంత్ర శ్రీరఘుపతిప్రౌఢోగ్ర తేజోభరా
స్పద మైత్ర్యాకనృపాగ్రపుత్రధరణిన్ సాకేతమున్ నిల్పుటా!
పదమా! పాదుక లిట్లు మోసికొనిపోవంగావలెన్ నాకుఁ గా
నిది సాకేత మిదేల పోవుదము నందిగ్రామమం దుండఁగన్

క. నే నిందుండను బదవ
య్యా! నందిగ్రామమునకు నచ్చట నార్యో
పాసనాముల్ భజియించుచుఁ
దా నయి యార్యుండు వచ్చుదాఁక సుమంత్రా!

శా. శత్రుఘ్నుండును నేను మే మిరుదెసల్ చామీకరోద్యత్సరుల్
వేత్రంబుంగొని చామరంబుఁగొని సేవింపంగ నీ పాదుకల్
ధాత్రీపాలన మాచరించు సముదాత్తప్రౌఢశంకూజ్జ్వల
ద్వ్రాత్తస్ఫారశిఖామణిప్రభలు నర్తింపంగ మత్సేవకున్

వ. అనిన మంత్రులెల్లరు నీకు మీ యన్నయెడఁ గల ప్రేమ కిది ప్రేఁగో
యని యనుమతించిన బాదూయుగాధోభాగఘట్టనమున నైన కిణ
ములు కుదురుగాఁ దలపై ననుమతించి శంఖభేరీపటహాదివాద్య
స్వనంబులు సాలంకారముఖాటోపానేకపంబులుఁ గళ్యాణపల్యాణ
రంజితమహాశ్వంబులు రథంబులు వెంటరాఁ గామకోటిప్రభావైఖరి
భరతుండు నందిగ్రామంబుఁ జేరి పాదుకాపట్టాభిషేకంబుఁ జేసి

శా. ఝుంకారాకృతి సామగానములతో శైవాలినీగీతికా
లంకర్మీణమనోజ్ఞనాదములతో లావణ్యరేఖానిరో
తంకంబై చను పాదుకాయుగముఁ బ్రోద్యత్సింహావీరమ్మునన్
శంకాపేతముగాఁగ నుంచి రఘువంశస్వామిగాఁ జూచుచున్ 426

సీ. మేలుకోవే స్వామి! మేలుకో నాస్వామి
గా యని వందిమాగధులు నగుచు
నస్వప్నసుఖనిద్రయైనదా భద్రమా
యంచును సౌఖశాయనికుఁ డగుచు
నేవేళ నే యాజ్ఞ యిచ్చునో ప్రభువంచుఁ
గొసకంట లాలాటికుండు నగుచు
ధాత్రిసంవహనవార్తలు వచ్చి స్వయముగాఁ
దెలిపెడు నభ్యమిత్రీణుఁ డగుచు

నంచితకరాభిమర్శనవ్యగ్రపాణి
కూర్కువేళకు సంవాహకుండు నగుచుఁ
బ్రోది నొకటయి యొకటి కాలేదా భరతుఁ
డావృతసుభక్తిఁ బాదుకాదేవతకును

సీ. ప్రొద్దుననే లేచి పులికాపు పెట్టును
నింబరసాభిషేకంబు సేయు
తడియెల్లఁ బ్రావార మిడి మార్జనము సేయు
భక్తితోఁ బీఠంబుపైని జేర్చు
సేవకుల్ తెచ్చిన పూవుల నర్చించు
ధూపదీపాదులతో యజించు
నలఁత సహస్రనామార్చన గావించు
నైవేద్య మిడిన యన్నమ్ముఁ దినుచు

ఊర్ధ్వసంవ్యానమును గటి కుగ్గగట్టి
నిలచి సాష్టాంగపడి నొసల్ నేలతాఁక
లేచి స్తోత్రమ్ములను బాడి లీన మగును
బరమభాగవతుండైన భరతరాజు

ఖండాంతము

గీ. ఇద్ది స్వామి! స్వాహాఖండ మిద్ది పరమ
మైన స్వాదువు నీ స్వరూపావగతికిఁ
బాదు చంద్రమౌళీశ్వరప్రభువు స్వర్గ
కీర్తివిజ్ఞాననిధియు మత్కృతతపస్సు

చ. అకట! ప్రతీపసంస్థితికి నైతిన యోగిని నాదుతల్లక్రిందుతీ
రు కెడపి తొల్లినాటిది స్వరూపజగత్తునఁ జేతనత్వ మో
డకయ క్రియాజగత్తున జడత్వము వైఖరి చేసిపెట్టవే
ప్రకుపిత శైలరాడ్దుహితృపాణినిమీలితలోచనచ్ఛవీ!

ఖరిణి.

హృదంభోజాతాంతర్ద్రవ మధురఝరీశ్రీకృతమహా!
సదాఽధర్మక్రీడద్దనుజపరిషజ్జాల్మకృతమహా
మృదూరీకృన్మాయాఘటితటవారిజ్వాలదిరం
మదోద్యత్కాసారాకలితసుషమామంజులరమా! ౫౮౧



అనసూయా ఖండము

క. శ్రీపతి వాణీపతి కృత
రూపాన్వేషణవిధానిరూపితతత్త్వా!
పాపవనీదవహనశిఖా
వ్యాపారమహస్క! శత్రుహా! విశ్వేశా!

సీ. చిత్రకూటోద్యానచిక్కణాతరుపత్ర
కాసితచ్ఛాయల యదుపువలన
నీలాంబుదోదరస్నిగ్ధమౌ రఘురాము
దీర్ఘతనూకాంతి తెగువవలన
త్స్మౌదేవతామూలగర్భశైశిరరేఖ
లలము జానకి కంటిహొద్దువలన
మాల్యవతీపయోమధురశైత్యవిమిశ్ర
మగు గాలిచాళ్ళల యరవవలన

నొడ్డుకొని యొడ్డుకొని సందు లున్నయెడల
దూసికొని నూదులంబలె మోసులాని
తరణిజరరాతపమ్ము లుద్ధురము లగుచుఁ
బర్ణశాలాంగణమ్ములఁ బారుదెంచె

సీ. పొరయించికొను నెండపొరలకుఁ బరిదీన
లోచనేందీవరాలులిత యగ్గుచు
నెఱి నొంటికాలిపై నిలచిన నిలుకడ
కోర్చి యొక్కొక కాలు మార్చుకొనుచు
గతదినమ్ముల యసంస్కృతి గరుకెక్కి ముం
దుకు సాగు కురు లెగద్రోచికొనుచు
తడినీళ్ళస్నానాలబడి యేకభుక్తముల్
బడి చిక్కిచను మేను బట్టుకొనుచు

దూరదూరమ్ము చన్న బందుగుల వంకఁ
గనులు సనసన్నగాఁ జేసి కనుచునున్న
మేదినీజాత్మఁ గాంచె సౌమిత్రి తిరిగి
పర్ణశాలకు వచ్చెడువాఁడు తాను

గీ. అరిగి లోనికి నగ్నిగృహంబునం ద
ధిజ్యధనుసున నొరిగి దృగ్గీప్తనిశ్చ
లత్వ మొప్పెడు సూక్ష్మహేలావిచారు
నన్నకుఁ బదాభివందనం బాచరింప

ఉ. తా రఘురామచంద్రుఁడును దమ్మునిఁ గాంచి విదేహజాతకై
శ్రీరుచిరంబులౌ కనులుఁజెందఁగఁ గన్గొని నాల్గువైపులన్
ధారణికూఁతునుం గనక తమ్మునిఁ గన్నులఁ బృచ్ఛచేసి శా
లారుచిరాంగణంబున నిలంబడి యుండఁగఁ గాంచె నేగుచున్

ఉ. బందువు లెల్ల రిప్పగిది వచ్చిరి వెళ్ళిరి దానఁ గ్రొన్నెగుల్
పొందిన గుండెయై తరుణి పోయిన దారినె చూచుచుండఁగాఁ
గొందలమ్మంది స్వామి యనుగుంజవరాలి మనస్సుఁ దేర్పగా
సుందర మొక్క-యూహ పొడసూపి వనింబెడపట్టి యేఁగుచున్

క. దూరముగా నేఁగి వనిన్
వా రేగిన దారిఁ దిరిగి వచ్చెను మృదుమం
దారూఢహాసవదనుఁడు
శ్రీరాముఁడు సీతతోడఁ జెప్పుచు వచ్చెన్

క. నిను వదలిపోయినా మని
యనుకొను చున్నార యత్తలందఱు నీనుఁ దో
కొనియైనఁగాని పోమే
యని వారల్లు వగచు చుండి రంభోజాక్షీ !

ఉ. అప్పుడు వారినవ్వులు చలాచలవార్నిధి ఫేనపుంజముల్
చప్పర మెక్కు- మల్లియల జాజులవెల్లని రేక విప్పు లౌ
యప్పటి వారికన్నులు నతానత ప్రాగ్గగనావలంబిసాం
ద్రాప్పతినీరదప్రథమదర్శనముగ్ధమయూరపింఛముల్

క. ఆలోలలోచనాంశులు
లీలాలంబితకరాంగుళీకము గాఁగన్
హేలాయానముగాఁ జని
కేలాసల్లకివనీనికేతోపేతన్

చ. కుటజలతాంతపాళి మెలగోలుగ సన్నని రేక లార్చి యు
త్కటముగ నవ్వెపోయ నెసకంబుగ నూగిసలాడు మల్లికల్
నటమదబంభరచ్ఛలమునన్ దెరు వడ్డగ వచ్చివచ్చి ముం
దటికిని వందమంది మఱదండ్రు పరాచిక మాడినట్లుగన్

క. మృదుమందహాసమున భూ
మిదుహిత మృదుపాణిలతల మేకొని తోలఁగం
గదియించుచుండ రాముఁడు
విదేహరాజ్యప్రచారవిభవముఁ గంచున్

వ. పోయి పోయి తచ్చిత్రకూటప్రత్యంతధాత్రి వెండివన్నెల నెత్తురు వన్నెల పసపుపచ్చని తొగరువన్నెల నెలరాలజిగుల గిరిధాతుదేశంబులఁ దిరుగుచు మావులు నేరేళ్లు లొద్దుగలు ప్రియంగులు పనసలు మారేళ్లు రేఁగులు మోఁకటు లూఁడిగలు నెమ్మిక్రమాఁకులు వెదుళ్లు నిప్పతరులు వెలఁగ లుసిరికలు మొదలయిన బహుపుష్పితవృక్షముల నడుమను బంతలను జూపి చెప్పుచుఁ బోయిపోయి

సీ. భర్తల యాజానుబాహుగాఢంబులు
తొంగలికన్నుఁగిళ్లు దుపికిలించి
రమణకవోష్ణాధరస్పృష్టిమధురచుం
బనము లర్ధంబునఁ బరిహరించి
నాథహేలాపాంగసాధుహస్తాగ్రచే
లాంచలాకర్షణయత్న మ్మోఁగి
విభుకరాగ్రసరోజవిధుతపయోధర
సమమైకసమయత జలదరించి
చిత్రకూటదరీకేళి సిద్ధసాధ్య
యక్ష కిన్నర కామిను లరుగుదెంచు
జానకీరాములకును లజ్జావిమిశ్ర
భక్తి నొడ్డిగిలన్ నతుల్ వట్టుచుండ ౧౪

మ. భరితేందీవరపుండరీకవిలసద్భాగీరథీగంధబం
ధురపాథోలహరీకిరీటమణిబంధుప్రౌఢడిండీరభా
స్వరసంభావ్యవహంబులై యనిలముల్ వచ్చెన్ ధరాకన్యకా
దరవక్షోంశుకబంధసంశ్లథనవ ర్తస్వేదసంస్కారముల్

ఉ. పెట్టిన వేదివోలెఁ దలపెట్టిన కోరికవోలికన్ శిలా
పట్ట మొకండుఁగాంచి రఘువంశమహేశ్వరమూర్తి తా జగ
త్పట్టపురాణికిన్ శ్రమము వాయఁగ నచ్చటఁ గూరుచుండి యి
ట్టట్టు చరించు చిట్లనియె నాననతైక్ష్ణ్యము కొంతతోఁపగన్

క. ఈ చిత్రకూటగిరి శో
భాచాంద్రీవాహినీప్రభావము మృదులి
ప్సాచారణకవృషస్యం
తీచార్చిక్యముల వన్నె దెచ్చిన దతివా!

గీ. తెలివ! యిదా కొండగువ్వగుత్తికలు తుంగ
ముస్త పులిగోరుచెట్టుల ముసరు తావి
యావి వదలెడు లోపలి ప్రాణములకుఁ
బరిహరించిన సౌఖ్యముల్ పాదుకొనఁగ

శా. ఏతత్సుందరకందరాంతరములన్ హేలామహేశాను లా
పాతోత్పాదితబ్రహ్మలోకులు మహావాచంయముల్ స్థాండిలుల్
చేత స్తన్స్తంభనమాతరిశ్వయము లత్యుత్పోతపూరుషుల్ స్పృహా
పేతుల్ నిల్తురె ప్రాగ్గహారజలముగ్విస్తారలోలాలకా!

వ. అని శ్రీరామచంద్రుం డొక్కముహూర్త మూరకుండి మఱల నిట్లనియె

క. నీవును మా సౌమిత్రియు
నా వెంబడినుండఁ జూచినావో లేదో
యీ విశ్వసర్వవైభవ
మావిష్కృత మైనయట్లె యతివా! నాకున్

మ. అనినన్ జానకి రామచంద్రుఁ గని హాసాంకూర మేపార ని
ట్లను సాకేత మదెప్పుడో తిరిగిపోమా! తాతపాదున్ వశి
ష్ఠునిఁ బశ్చింతు నరుంధతన్నపయి దచ్చుద్ధాంతరంగంబునం
దున నెద్దే ననుమానముం దగిలెనా తోరంబు నీ కంచునున్ ౨౨

క. నే నొకదానికిఁజూచితి
మానసమున వేఱుగాఁగ మన్నింతువు నీ
వైనను నా లోనను నీ
వైనను నీలోన నే నయారే! కానా?

గీ. నిముసనిముసమ్ము చూడక నిలువలేరు
నిన్ను నత్తలు మువ్వురు నిన్ను వదలి
వారు పోవఁగ వారల భాగ్య మెల్ల
స్వార్థపరురాలనై నేన యాచికొంటి

మ. కితవప్రక్రియ రామచంద్రుఁడు వరాంగీ! వ్యంగ్యసర్వస్వభా
రతి! నాలో మతి ఇట్టిలా! యయితి వౌరా! యన్న, భూజాత నా
మతికిఁ దాఁచుట చేతకాదనిన నీ మాత్రానికా కోప మం
చతివం గౌఁగిటఁబూని నవ్వులని యారార్చెం బ్రభుం డంతటన్

చ. నిశితగరుత్ప్రచాలనసనిస్వనభాస్వర దేవవాహినీ
శిశిరపృషత్పరంపరలు చిందుచు వచ్చెను బొంగు బొంగు రఁ
చసితమృణాలనాళశకలాంతరఘట్టనమూచివాక్కులై
దిశలు సితచ్ఛటాపరిణతిం గనఁ గ్రౌంచవిహంగసంఘముల్

సీ. నీ చేతిరాళ్లులు నా చేతిపూవులు
పట్టించి బలవంత పెట్టి సీత
నవ్వించికొన్నట్టి నాథునియెడ సుప్ర
సన్నమై ప్రేమాబ్ధి జనకదుహిత,
హృదయాళు నీలలోహితవహ్నికోష్ణీమ
మమృతాన్నకూలంకషాంబుమజ్జ
నాతిధౌతాపఘనాధికదర్పమ్ము
లీ క్రౌంచములు తెక్క లెత్తి నీరు

చిలకరించెదు మనపైనఁ జెల్లుగాదె
యింత దర్పము లైనను గృతసురాంబు
సేవనము చేయువారికి శ్రీవినీల
వారిధరముగ్ధమోహనాకార! యనిన

క. చెట్టాపట్టాలు పుడమి
పట్టియుఁ దాఁ బూని గంగపట్టెకుఁ జని నీ
రాట్టములు నీటిబెగ్గురు
పిట్టలు తల దాఁచుకొనుచుఁ బ్రియమున నునికిన్

శా. గాణేయత్వము దాటిపోవఁగను గంగాభిన్నకూలంబులన్
బ్రాణాయామము లూని కొందఱు శరీరక్లేశముంగూర్చి క
ళ్యాణాపేతముగాఁ గొందఱును భల్లాకప్రదేహుల్ వనీ
వేణీకంటకితోపబర్హులు మునుల్ వ్రేలాడుచుం గొందఱున్

ఉ. అన్నియుఁ గంచుఁ బోవుచు జనాఖిలదూరగ మొక్కరేవునన్
దిన్నెలుగాఁగ నొడ్డునను దీర్చిన రాలు గలట్టి చోటఁ బైఁ
జెన్నగు వారవాణములు చేరిచి యొడ్డున, నీట దూఁకి ర
మ్మన్న భయంబు నొందు జనకాత్మజఁ గేల్గొని లాఁగి వాహినిన్

సీ. మునుఁగుచుండిన భార్య మొగి నంసభాగంబు
నం దేనుఁగు మృణాళి మట్లు పూని
ప్రక్క నీదుచు నున్న భార్య నేత్రంబుల
హార్యక్షపతి శిశునట్లు గాంచి
పెనఁగుచుండిన భార్య పృష్ఠవంశోర్ధ్వమ్మ
న గరుడి యమృతమ్మునా గ్రహించి
వడిఁ గౌఁగిలించినభార్య నొక్కొక రాన
జారు బిడ్డను తల్లిసరణి నూని
చిన్నరి నయాటగా నీరు చిమ్మి చిమ్మి
లీలగా నీరములు పుక్కిలించి యుమిసి
పారిజాతనికుంజప్రవాహచలిత
వారిజాతసువాసనల్ వలచి వలచి

వ. తత్కాలవేగసమాయాతవివృతవదన నొక్కమొసలిం గాంచి శ్రీరామచంద్రుండు సీతాదేవి నొడ్డున దూరస్థశిలాతలంబున నునిచి పతితొందరఁ గాంచి యేమికారణ మని యడుగుచున్న యామె కేమియు లేదని సమాధానంబుఁ గావించి మఱల జలంబుఁ బ్రవేశించి

మధ్యాక్కర.

ప్రళయవేళాపరిభ్రమణ బంధురబ్రధ్నాత్మజాత
విలయగదాపాతవిధురవేగదర్వీకరపుచ్ఛ
కలితతాడనఘోరఘణితి గంగాంబుఘట లెల్లఁ గలఁచి
యలజడిం గావింప మొసలి యాతని నందఁగాలేక

మ. సుడిగుండంబుల నైనఁ ద్రచ్చుకొని చొచ్చున్ గ్రాహ మాభీలగా
రుడపక్షాంతవిశీర్ణఝుంఝుముగ నీరున్ బాణిపాదోరువు
ర్గడకాభీలవిఘూర్ణి మందరగిరిగ్రావాకృతిం జన్న రా
ముఁడు తత్ప్రాంతజలస్థలంబు దరియంబోఁగాక పెన్గాకయై

గీ. కొంతవఱకును బఱిఁ గలగుండు పెట్టి
దరియఁగానిచ్చెఁ బరివివృతంబు గాఁగ
నైనమోమున వచ్చు గ్రాహంబు రెండు
దవుడలను బాహువులు చాచి తివిచిపట్టె

గీ. అడ్డముగ నీదుచుండినయట్టి మొసలి
నిలువుగాఁ బడి తల్లక్రిందులుగను బడి
పార్శ్వములఁ బడి గగ్గోలుపడియు స్వామి
పట్టు తప్పించుకొనలేక పల్లటిల్లి

వ. ప్రాణపర్యవసానమైన ప్రయత్న మేదిన స్వామి దాని ద్రోసివేసిన
నది కొంత తెప్పిఱి యిట్లనె

క. మాటాడకుండ దవుడలు
వేటాడెదు సామి మనవి వినిపింపఁగ నీ
చోటి కరుదెంచి యెత్తిన
నోటికి గడవేసి తేమనుదు నా తండ్రీ!

చం. నినుఁ దినవచ్చినా ననుచు నీ వెద నెంచితి కాని స్వామి! నీ
వినుటకు దాఁచ విచ్చుకొని తెచ్చిన సర్వవియత్పదంబు చా
లునిధి ఖరుండు దూషణుఁడు లగ్నకవృత్తులు లంకలోన నీ
కును దల షైరభావమునకున్ ప్రభు! జాగరత! భద్ర మయ్యెడున్

చ. అని తల్లక్రిందులై మొసలి యంబుప్రవాహములోనఁ బోయినం
గని రఘురామచంద్రుఁడు నిశామదయామతి క్రూరజంతుదు
స్తనుత తద్ధీయసన్మతిపదంబు నెఱుంగను జేయరాని దం
చును విలపించె మానసవిశుద్ధిని దానికి ముక్తి గోరుచున్

వ. అంత విచారగ్రస్తుఁడై యొద్దునకుఁ జేరిన భర్తఁ గాంచి జానకీదేవి
యిట్లనియె

సీ. కడు మంచిబాగాయెఁ గాని యింకెప్పుడుఁ
గావలె నంచు నిక్కట్టు గాని
కొని తెచ్చుకొనఁబోకుఁ డని యింతసేపు నా
ప్రాణాలు ప్రాణాలలోన లేవు
తీరమ్మునకు వచ్చినా రనుకొంటిని
యింతలోపల మఱి యేగినారు
మఱల నేఁగుట యేల మ్రందిన మొసలికై
యింతగా వగచుట యేల మీకు

నంత జాలిగుండెయైనప్పు డది యెట్టి
జంతు వైన దానిఁ జంప నేల
కాని యంత నదియ తాఁ బైకివచ్చినఁ
దొలఁగనీయకున్నఁ ద్రోచు టొప్పు

మ. అనినన్ స్వామి వచించె నీ గతిని గంగానేకతీరంబులన్
మును లంబుల్ గొనఁబోదు రీమొసలి చంపున్ వారినం చెంచి దా
నిని దొరించితిఁ బాప మా మొసలికానీ! మంచి దీకానలో
దనుజుల్ పెక్కురు వారినిం గుఱిచి భద్రం బంచుఁ జెప్పెం జమీ

గీ. తాము తా మొక్క రొకరి నోదార్చుకొంచుఁ
బిడిచికొని గుడ్డలను నెండఁబెట్టికొంచు
నర్ధవివృతతనూకాంతు లానికొంచు
జానకీరాము లొకకొంత సంచరించి

ఆ. మఱలఁ జిత్రకూటగిరిశృంగకానన
సుమకుటీరములను జొచ్చి విచ్చి
యున్న నవలదండ లురములయందున
మాళు లందుఁ దాల్చి మంజులముగ ౪౫

మధ్యాక్కఱ:

తెల్లని యాసామి యసితదీధితి తెచ్చుకొన్నాఁడు
నల్లని యాతల్లి తెల్లననుపు మేన ఘటించుకొనియెఁ
జెల్లరె యిది హిమశైలశృంగాంతసీమ కాఁబోలు
నల్లదె చుట్టివచ్చెడిని నాకముగ్ధాంబుశైవలిని
భాగీరథీమృత్తు కాదు ఫాలస్థవహ్నినేత్రములు
శ్రీగంధి పద్మముల్ కావు శిరసునఁ జిన్నిచందురులు
యోగవిద్యామూర్తు లుమయు నుగ్రుండు నుద్గీథచాప
భోగాయతాంసులౌ శబరమూర్తి కాఁబోలు నీజంట

సీ. ఇరుదెసఁ బూలపందిరి ప్రాఁకఁ జేసిన
లీలఁ బ్రియంగువల్లీచయంబు
రంగారు ముంగిట రంగవల్లులు తీర్చు
రహిఁ భద్రదారుపరాగపటలి
పీతారుణసువర్ణధాతుసంతానంబు
పసపుకుంకుమతీర్చు భద్రసరణి
ద్వారస్థశుకశారికారమ్యమంజులా
హ్వానసౌభాగ్యమర్యాద కలిమి
ప్రభువు లరుదెంతురం చేరుపఱచిరేమొ
కేళిగృహ మన్నగతి సమాలోలచారు
తానిధానంబు శైలకందర మొకండుఁ
జెంగటం గాంచుచుం బ్రవేశించినారు

సీ. ఇట సోమకుండు త్రయీగ్రంథపటలిచం
క నిఱికి క్షారసాగరము నుఱుకఁ
జెనుచోటు యిచ్చట పెకలించి ముట్టియ
కొసముంటితో వార్ధిఁ గుద్దలించు
నిట సురాసురులు వాహినిలగ్నగిరిపాంత
గల్లపాణులు దైన్యకలితముఖులు
నిట్టకాఁబే లిందుఁ జట్టుప లెత్తిన
గరుడినాఁ బర్వెత్తి కాలుసాచు

నిట వరాహపాణిఘటితసోపానస
త్పాదధాత్రిఁ గొమ్ముపట్టి యెక్కు-
పోత్రి యిచ్చట్టు ముగ్ధధాత్రిఁ గాలంగాలు
పెనచి యెక్కలీలఁ బేర్చినాఁడు

సీ. వీణపై వాయించు విద్యాధరీపయో
ధరలగ్నమాళి విద్యాధరుఁ డిట
శయ్య దుప్పటి తీర్చు చారణీశృంగార
ధోరణీహృతదృష్టి చారణుఁ డిటఁ
గేళిగాఁ బరువెత్తు కిన్నరీపుచ్ఛాను
కృతినిఁ బట్టుప లెత్తుఁ గిన్నరుఁ డిట
సంభ్రమాసాధ్యయా సాధ్యాంగనాపరి
ష్వంగగాఢాకూతి సాధ్యుఁడిచట

నిట హిరణ్యకశిపు నెగచెడు సింగంబు
నిచట దైత్యు నెత్తినెక్కు వటువు
నిచట నేమి చిత్ర మిది యొక్క గొడ్డలి
విచ్చిపోవ శరము గ్రుచ్చుకొనియె

ఉ. గోడలలోపలం దొలిచి కూర్చినవా ప్రతిమాని వేశముల్
గోడల ప్రక్కలన్ సొగసు కుంచెలఁ దీర్చిన వర్ణచిత్రముల్
కూడిన ప్రేమతోడఁ గనుగొంచు ధరాసుత భాష్యకారుఁడై
యాడెడు స్వామి వాక్యముల నక్షుల విప్పుల నాలకించుచున్

చ. ఒకకథయేమి యెల్లకథ లున్నవి తా శిబి మేను దూఁచు మ
చ్చికయు, దధీచి వెన్నెముకఁ జేసిన కత్తియు, బిట్టురేఁగు తా
రకుని దురాగ్రహంబగు పరాక్రమఘాతముచేయు స్వామి వా
లికలగుఁ దూపులన్ జెదరి లేచిన దైత్యతనూమహాగ్నులున్

వ. మఱి యొక కెలనఁగల చిత్రపరంపరఁ జూచుచు జానకీదేవి యిట్ల
నియె ౫౩

సీ. నే నింత వ్రతచర్య నీకయి పూనలే
దుమ పూనినట్లుగా నుగ్గుకొలకు
నీవిల్లు నీచేతనే యుండె నిల్లె కా
నగవచ్చు నోహో పినాక మిద్ది
నీచేత భగ్నమా నాచాప మెటులుండె
నటచూడు త్రిపురసంహార మిద్ది
నా మిత్రివదనంబు చాయగాం దోంచు నీ
యన మెవ్వరో శరవణభవుండో

నాకు మెడ నొప్పివెట్టుచున్నది యనంగ
సీత, యీ ప్రతిమామాల శివునికథలు
చివరగలవయి పోయెనే చెలువ యంచు
క్షోణిసుత రాఘవుం డానికొనియెం బూని

మ. వినతాక్షీల్ల ధపక్ష్మ కేతకి రసాభృత్కందరాచిత్రద
ర్శనసుస్వేదజలాభిషేచనపరిశ్రాంతిన్ ధరాకన్యకన్
తన బాహుద్వయిం బూని కాననలతాంతస్వాదురేఖాసమీ
రణమార్గంబుల రామమూర్తి పరిచర్యామూర్తియై పొల్చుచున్

మ. ఒకచోటన్ బహువర్ణచిత్రితము కాంతూర్జస్వలం బక్షిగో
శకసంతర్పణశీలముం గని ప్రవల్లాతూశిలావేది యా
నుక యొక్కొక్కరు కూరుచుండి శ్రమ పోనూల్కొన్న వైదేహిక
న్యకకున్ రాముండు లత్తుకన్ దిలక మాస్యంబందునం దిద్దగా

గీ. నడుమను గురంటకలతాంతనవ్యసూక్ష్మ
కర్ణికాకృతి మృదుపిశంగచ్ఛవియుగ
దానిచుట్టుగ నరుణవర్ణానలంబు
గుండ్రరేఖయు మండలకుంకుమముగ

శా. శారువ్యాకృతరమ్యమై చనంగ రేఖామండలాంతాంశమా
లారమ్యంబుగ శ్వేతవర్ణమణిమాలారేఖగా వ్రాసి ఫా
లారూఢంబు చల్భ్రుపార్శ్వగము కళ్యాణంపు బొట్టుంచి శా
శ్రీరాముండు మెడన్ మలంచికొనుచున్ సీతాముఖం బెంచుచున్

చ. ఇటులనె నాకుఁ బెన్నెఱిక లేచిన మింటికి లేచిపోయి యా
వటికపురాయి చందిరునిపైఁ బులుగీసి గ్రహించి తెచ్చి నీ
నిటలము ఛూచుకో నెదుట నిల్పెడివాఁడను వెల్లనీర మ
య్యుటజము పొంత గంగమడుఁ గున్నది రమ్మని యిద్దఱేఁగుచున్

సీ. గంగమడుగునఁ దన తిలకంబుఁ జూచు
కొనుచు రాముని బుజ మానుకొనుచు సిగ్గు
పడుచు జానకీదేవి శోభాపయోధి
పాథబింబ్రతపావీథి పరిమళించె

గీ. అంత వారలు స్వాదులజ్జాభితృప్తి
వేళఁ గదలుచు నటనట విశ్రమించు
చచట నచ్చట నేగుచు నఖిలవనము
కైవసము చేసికొనునట్లుగాఁ జరించి

మ. శ్రమమార్గంబునయం దశోకతరుసంతానంబు వీక్షించి శ్రీ
సుమగంధానిలవీచికాతిథిజనస్తోమప్రియాహ్వాన సం
భ్రమపత్త్రంబును బాదచారణపథశ్రాంతుల్ తదుద్యానభా
గము విశ్రాంతికి నుక్కపట్టనుచుఁ బోగా ధాత్రి సర్వంబున్

క. చెవి జంపువోని కాడలు
నవతాటంకములవోని ననలును పున్నం
బివతాళించిన తావులు
నవనిఁ బఱపు పఱచినట్టు లయ్యెం గనఁగా

శా. కాంతామోహనకైశికాగ్రరచనాకాంతోర్ధ్వగోనందు న
త్కాంతమ్ముల్ పువులేరఁగాఁ దొడఁగినం గాకుత్స్థుఁడస్వాక్షి త
త్రాంతస్థమ్మగు నృత్యమూలగతచిత్రప్రౌఢపాషాణవే
ద్యంతంబందునఁ గూరుచుండె రఘువీరాబద్ధభావాబ్ధియై

ఆ. తల్లి కూరుచున్న తరుశాఖలందునఁ
గ్రోఁతి గాజొకండు కూరుచుండెఁ
గూరుచున్నయట్టి క్రోఁతిరాజుకు జాన
కమ్మఁగనిన సంబరమ్ము కలిగి

సీ. ఉటిమి పండ్లిగిలించి యుర్వ్యేలూఁచి శా
ఖాగ్రభాగమ్ము బాహాప్పళించి
కుప్పిగా నెగిరి లాంగూలసంస్ఫోటన
ప్రకటఘాతములఁ బత్రములు రాల్చి
యాదృచ్ఛికాపచయంబుచేసిన రెమ్మ
చప్పిదౌడలతోడఁ జప్పరించి
సాంద్రకేశములలోఁ జన గోళ్ళు పోనిచ్చి
కంపిత మ్మూరుభాగంబు గోఁకి

నగము కొంతమేర దిగి కొంతమేర ధా
రణికి దూఁకి జనకరాజు కూఁతు
ముందు నృత్యమాడ భూసుత భాసిత
భయవిమగ్నయయ్యె బడలిపోయి

ఉ. కెవ్వునఁ గేకపెట్టఁగ మృగీనయనాగతవీధి కంతగా
దవ్వుననున్న స్వామి కని తానయి శ్రద్ధగ నేరినట్టి యా
పువ్వులు జారఁగా విడచిపోయి శరాసనము త్తపాణియై
రివ్వున వట్టిచేత బెదరించెఁ బ్లవంగమసార్వభౌమునిన్

శా. గోలాంగూలమహేశ్వరుం డతఁడు గన్గోసల్ నిమీలించి దం
తాళీఘట్టనరావమేదురముగా ధాత్రీస్థలిం ద్రొక్కి- మే
ఘాలీఘంబగు గర్జగా శిరమునన్ హస్తద్వయింజేర్చి వ
న్యాలీలాధ్వమునం జనెన్ ధరణికన్యాభీతి పాయంజనన్

గీ. ఎంతో శ్రమపడి తా రచియించినట్టి
జానకిదేవి ఫాలస్థచంద్రరేఖ
వోని తిలకమ్ము స్వేదసంతానలహరిఁ
గరఁగిపోయినఁ జూచి రాఘవుఁడు తాను

మ. అవురా! వానర మొక్కఁ డిట్లనిన భీలాహమ్మునన్ రాచవు
ట్టువు నీకే తగునంచు వల్కలపటాటోపంబుగా జానకీ
నవఫాలంబున స్వేదమున్ దుడుచుచున్ నవ్వించుచున్ జాలు నిం
క వనీయాన మటంచు నింటికిఁ జనంగా నామె నొప్పించుచున్ ౭౦

వ. పర్ణకుటీరమేగిన వారికి సౌమిత్రి యేర్పఱచిన సర్వసంభారములు
ప్రమోదదంబులయ్యె, నతఁడుచేసిన పరిచర్య సౌఖ్యదాయిని యయ్యె
సౌమిత్రి, హారిణమాంసంబులు యజ్ఞపరిశేషంబులు సంభరించిన
నొక్కనాఁడు జానకి వాని నెండఁబెట్టుచుఁ జేత నొక్క పుల్లను
గొని పక్షుల నదలించుచు నున్నసమయంబున శ్రీరామచంద్రుండు
సీత తొడపైఁ దలచేర్చి నిద్రించుచుండె నప్పుడు

క. ఇంద్రుని కొడుకు కొక కాకము
రుంద్రగరుచ్చాలనోగ్రరూక్షము ఫేలా
సాంద్రామిషలవహరణా
తంద్రచలచ్చంచు వగుచు దర్పము మెఱయన్

గీ. ఎండఁబెట్టిన యామిషఖండములకుఁ
జొఱదు సీతాపయోధరశోణితంబు
రుచి మఱిగినట్లు లెడదయెఱచి గ్రహింప
ముక్కుచాచుక తల్లిపై మొనసి దూఁకె

శా. తా నట్టిట్టులఁ దూఁగినన్ బతికె నిద్రాభంగమా, హాస్తకా
ఘాతం బాయదు కాకి, భూమిసుతవక్షఃస్థానముల్ ముక్కునన్
దాస్నై జీరును బాసిపోవు ఖగ మా ధాత్రీసుతోరస్సుర.
క్తానన్ వ్రాఁకలుకట్టె దుష్టబలిభుక్చంచూపరిమ్లానమై

శా. తా వైదేహియు నెంత కొంచెము పరధ్యానమ్ముగా నున్న రే
ఖావిస్ఫోటముగాఁగఁ జేసి చను ధ్వాంక్షప్రతోటి, కాష్ఠాహతిం
జేవంబాయద, యంచెలంచెలుగ విచ్చేయున్ నటచ్చంచు ఖ
ర్గూవేధాకృతి తెక్కలన్ విద్రుమకొంచుర్ దుష్టకాకం బాగిన్

క. మొగమెల్ల మెత్తుపడియెను
జిగురుకనులు జేవురించె సీతకు రక్తా
నుగమై తడి చీరంటిన
నిగము గదిరి నిద్రలేచె నీశ్వరుఁ డంతన్

చ. చెదరి వివర్ణమై పొలుచు సీతమొగంబునుగాంచి యొమ్మనన్
మదిని మెత్తువన్నె తెలిముద్దఁ గనుంగొని స్వామి యేమి ఖి
య్యది యనఁ జేయిచాచి జనకాత్మజ పల్లకిబొంగువోని ము
క్కుద్రుచుచు వచ్చు దుష్టచర కాకము వంకనుజూపెఁ జూపినన్ ౭౭

చ. తన ప్రియురాలి బొమ్మ కరతామరసంబున నుత్తరీయముం
గొని వెనువెన్క రద్దుచును గోడిగ వచ్చెడు వాయసంబు ను
ష్షని యదలింప ధ్వాంక్షము మహాప్రభుపల్కును లెక్కసేయకే
జనకజపైకి వ్రాలి వరుసం జిఱుకండ యొకండు దీసెన్

గీ. బ్రహ్మదత్తవరంబుదర్పమునం గాకి
యూది వారించు స్వామిం గైకోదు గోదు
వోలె నంటుకయున్న, విభుండు కోప
ఘూర్ణితాక్షుండు క న్నెఱ్ఱ కొసగం జూచి

క. సామాన్యమైన కాకము
తా మనుజులపైకివచ్చి తాంకునె యిది యే
దో మాయకాకి దీనికి
నీ మాత్రము చాలదంచు నెఱింగినతోన్

క. విభుం డొక్క గడ్డిపోంచను
నభిమంత్రించుచు సకృత్త్వజాఖిలశక్తి
ప్రభవదురాగ్రహదారణ
విభాపటువు దానిమీంద విడిచెం గడకన్

త్రిభంగి:-

తొలంగి చనిన మఱి తొలంగియు చను, బడి తొలంగకనూటిగ
తానై చనం బోవున్ నూటిగం దానై
మలంగి వెనుదిరిగి మలసిన నెఱకలు మఱిగలగ నిప్పులు
చూపించిన రీతిన్ గప్పు నరాతిన్
దెలియక జనకజదెసం జను తెఱువును తికమక ధ్వాంక్షము
సీతన్ విడిపోవన్ బాణము పోదున్
విలవిల నెఱకలు విదుచుచు నలుగున వెఱచుచుం గాకము.
పోవన్ వెనువెంటం బాణము పోయెన్

క. తనవెంట వచ్చు బాణము
తనప్రాణముం గొంచుంబోదు తఱిమితఱిమి వెం
టనె వచ్చుం దోడ వచ్చియుం
ధనుంజాపదు చంపునట్లు ధార్ష్ట్యము చేయున్

క. పోనీ యూరక వెంబడి
రానీ యని యూరకుండరా దెఱకలలో
లోనం గప్పురెడు మాంసం
బైనన్ లోఁ గుమ్మవెట్టినట్లుగ నయ్యెన్

గీ. ఎండఁబెట్టిన మాంసంబు నిన్నిముక్క
లిట్లు ముక్కునఁ గఱచికొంచు చేగ నింత
చేటు మూడునె యట్లులచేతు నేను
బ్రహ్మదత్తవరంబుదర్పమున నేను

క. పెఱలవి నిక్షేపముగా
నెఱచి వలసినంత కొంచు నేగఁగ నేనో
కఱచితిఁ గ్రొత్తలు గడ్డిం
గఱచితిఁ దప్పకొనలేక కాండము నిట్టుల్

వ. నా కిట్లు కావలసినదే యని బ్రహ్మవద్దకుంబోయి

క. స్వామీ! యయోధ్యరాముఁడు
నామీఁదికిఁ బంపెఁ జూచినావా బాణం
బామ్రాది వీతిహోత్ర మ
హా మాత్రులవోలెఁ గావుమయ్యా! యనినన్

మణిభూషణము:

రాముఁడా! చనుము రామశరంబు లభేద్యముల్
హో! మహేమని తలంచితి భూమిసుతాపతిన్
రే! మృజాపథము నెంచితి దృష్టమతీ! ప్రభుం
డా మహాత్మునికి చేసితివా! యపకారముల్

ఆ. అన్నినఁ జనవువలన నైన ధైర్యంబెల్ల
నీటుగాఁగఁ గంటనీరువెట్టి
స్వామి కేశవుండు సాకునో యని పాల
యుదధి కేగి తెక్క లూఁచుకొనుచు

నదీప్రఘోషము:

పూని సామీప్యముం బొందఁగా రాకయే
నినాదఘోరాకృతి వార్ధిధానజీ
వనీయోగ్రభంగాళి వారించె విష్వ
క్సేనుండు వేత్రాగ్రవిస్పృత్వరుండునా

ఇంద్రవంశము:

ఆకాశమం దైనఁ గటా! చనన్ దరం
గాకీర్ణఘోరాకృతి యాడనీయకే
ఱేకైన ఱెక్కన్ వినికృత్తశక్తియై
కాకంబు విష్ణ్వాశ పోకారి పోవఁగా

క. సర్వాశాస్థానంబుగ
సర్వజ్ఞుఁడు చంద్రమౌళి స్వాంతమ్ము దవులన్
గుర్వాభీలముఖంబుగ
బర్వున్ ఱెక్కలవి యూడిపడునో యనఁగన్

ఆ. కాకపక్షకాంతిఁ గైలాసశిఖరంబు
మచ్చతోడి చంద్రమండలంబు
పోలె నుండఁ బోయి వ్రాలె ధూర్జటిపదాం
తికధరిత్రి మౌకలికపతత్రి

గీ. ఉర్వి నెల్ల కోర్కు లుడిగిన నైనను
నుడుగనట్టి దొక్కఁడు గ్రద! నిన్నుఁ
గూర్చినట్టి చివరికోరిక నేనిల్లి
యంటుకొంటి స్వామి! యఘార్పు మనిన

స్రగ్విణి:

ఓరి దౌర్భాగ్యుఁడా! యుర్వి వేఱొక్కఁడో
ర్వ్యేరిరంసాపథం బొందఁడా నీకదో
ధ్యారమాస్వామికా కాఁగకే తత్పదాం
భోరుహాం బూనుమీ పోయి జ్వాలాకృతిన్

ఆ. కాక మింత దవ్వు కానంత దగ్గర
లోన రామచంద్రు డోరగిలికిని
మున్ను నిలచి మండిపోయిన తరువాత
బూది యేమి శరణు పొందు ననఁగ

శా. చల్లారన్ దనమే నహో రఘుకులస్వామీ! రమావల్లభా!
మెల్లం బ్రాణము లీఁకి పట్టినవి గూ ల్చీపాటి కారుణ్యమా!
ముల్లోకంబులకున్ భవత్ప్రతిభయే ముందయ్యెఁ గందయ్యె నా
వల్లన్ బిచ్చుకకంబెఁ గొంచె మగుదుర్ బ్రహ్మాస్త్రమా! నాపయిన్

క. నీచేత వినాగ గరిక
పోఁచయు నాడదట యాడఁబుచ్చిన నిట్లా
వీచీపయఃపయోధి
శ్రీ చల్లార్పక తదగ్ని రేఖ! రఘుపతీ!

క. నీకాళ్లల్లకుం జేర్చితి
నీ కపకృతిఁ జేసి ప్రాణనిష్ఠ భయంబై
పోకారిన దుర్లజ్జా
నేకముగా! తండ్రి! వినయశిక్షాగురువా!

ఉ. ఈ దయ యేలనయ్య! ప్రభు! యిట్టులె గిల్లినఁ బోవు నా తలం
బాదులు కట్టి నీయెడల భక్తికి నిల్పితి వీ యిషీకమ
ర్యాదను వెంబడిం దఱిమిరా హరియింపక నేను జావగా
నీదయ లేదు ప్రాణములు నిల్పును నీదయ పాదుకొల్పుచున్

శా. మెల్లన్ రాముఁడనన్ సరే యవును లే! మే లయ్యెనైనన్ వృథా
భల్లాక ప్రముగాని నాదువ్రతముం బాలింపురా యన్న నా
మెల్లం బ్రాణము మేను నీయవియ నీయిష్టంబ యిందెద్దినీ
భల్లాక ప్రమహావ్రతాస్థలనసంబంధంబొ! కైకోఁగదే

శా. కన్నొక్కండు గ్రహింపవే భవదిషీకస్థానమై యన్న నా
సన్నాగ్నేయశిఖాగ్ర రేఖ నయనస్థానంబునం జొచ్చినన్
గ న్నున్నట్లుగ నున్న దగ్గిఁగొని రేఖాధూమ మేపారె మిం
ట న్నానాబహువాయుసారవదురంత క్లేశమై పొల్చినన్

వ. ఆ కాకంబు లజ్జాదుఃఖంబుల నమ్మ వారితో నిట్లనియె.

ఆ. తల్లి చన్ను గుడుచు దర్పంబు నాయందె
యేమి యయుందె యుండె నుర్వి మీఁదఁ
దప్పు లేదు తల్లి! దంతాల నొక్కిన
శిశువు బుగ్గ మీఁదఁ జిటిక పడదె

క. అది కాదు కాని తల్లీ!
యిది చెప్పుము గడ్డిపుల్లక యిది పై జగముల్
పధ్యించి త్రిప్పినే యు
య్యూదారచాపంబు స్వామి యూనుట యేలా?

ఉ. అంత యమాయకుండు నిజమాడినఁ గాఁడు ప్రభుండు తండ్రి కాఁ
డంతి ఘ తండ్రి పోలె నిపుడమ్మ యను భర్తయు గాఁడు తల్లి! తా
నంతయి భర్త పోలెఁ బ్రియమాడును నమ్మినదాఁక స్వామి! యే
క్కంతయు నీ సీ యెడఁద నేమఱకుండుము నిన్ను వేడెదన్

గీ. ఏకవచనం ... జాత్యేకవచన
మా వియద్వీథి జూడనే యమ్మ యనుచుఁ
దెరువునం జనె నయ్యేకదృష్టి నైక
దృష్టియై కులంబునవారి నెల్లఁ గూడి

వ. ఇట్లు దినంబులు గడచుచున్నంత

సీ. వైదేహిఁ గాంచి తపస్వికాంతాలోక
మమ్మ వచ్చైనదా యని యడుగరు
జానకీ యాశ్రమసరసునం దుండఁగా
మొగ్గి రేవునకును డిగ్గిరారు
రాఘవేశ్వరుని దూరమునఁ గాంచి తపస్వ
లతివలు గుసగుసలాడుచుంద్రు
సౌమిత్రిఁ గాంచి నిశ్చలవిస్తృతము లైన
కనుదమ్ము లేపారఁ గాంచుచుందు
రిట్టు లుండఁగఁ గారణం బెఱుఁగరాక
రామ్ముఁ డొకనాఁడు కులపతి ప్రథితగృహముఁ
జేరి వినతి వనామయ శ్రీవిధాన
మతనిచే నడిగించుక యనియె నిట్లు

శా. స్వామీ! మే మిటు వచ్చుటాదిగను మీ సర్వర్షి సంఘంబులున్
మీ మీ భార్యలు మేమటన్న యెడ సామీచీన్యమా భావవా
చాపంబున్ స్థితిఁ జూపుచుందు రిది యీ చన్నట్టి కొన్నాళ్ళుగా
నేమో మున్పటితీరు కన్పడదు స్వామీ! యేమి హేతుత్వమై

చ. పసిది వివాహమౌ మొదలు పాసి యెఱుంగదు నన్ను లిప్తయున్
గిసలయదేహ నే నడవికిం జనుదేర విదేహజాత సా
ధ్వసమతిఁ దాను వత్తు నని వచ్చెను గాదన లేకపోయితిన్
దోసఁ గదియేనియుం జనుని తోయ్యలియందు వచింపుఁడీ ప్రభూ!

ఉ. పావనమైన వంగసము వంగస మెల్లను బ్రహ్మవేత్తలౌ
కోవ జనించు నయ్యనఁగుకూఁతురు పెంపక మెల్ల నట్టిదే
శ్రీవినయాబ్ధి మీ యెడలఁ జేయుద యించుకయైన లోప మె
ల్లే వెలితైన ప్రమాదము ఘటిల్లినఁ జెప్పఁగదే మహాఋషీ!

శా. ప్రాణం బెల్లను ప్రేమచేతఁ జిగురింపన్ లోకమో! పాపో! సీ
సీ! నాకేటి కటంచు మమ్ముబడివచ్చెన్ దమ్ముఁ డా తల్లి స్వా
మీ! నిక్కంబు సుమిత్ర యోగ్యతమురా లేవంక మా వంశర
త్నానిర్వ్యాజమహోపకారిణియ యా సంతాన మీ తమ్ముఁడున్

చ. ప్రభు! ఋషులన్ననైన ఋషిపత్నులటన్నను వానియూహలో
నుభయుడిగమ్ములం దొదిగియున్న పవిత్రత కాలుసేతు లూ
ని భరితదీప్తిఁ బొల్చు నని నెక్కొను వానిదెసం బ్రమాద మొ
క్కభయము కల్గినం దెలియఁగా వచియింపుఁడు మిమ్ము వేడెదన్

గీ. అనిన నక్కులపతి యిట్టు లనియె నోయి
నాయనా! యెంతమాట యన్నావు, సీత
యేమి? సౌమిత్రి యేమి! నీవేమి? మీరు
ఋషులు కాకున్నఁగద పగ ఋషులయందు

క. మీరలు వచ్చిరి మా పా
లారూఢంబు లగు జోతు లారక నిల్చెన్
మీ రింక నున్న నిట సక
రీరస్వర్గములు సర్వఋషికులమందున్		౧౧౬

చ. ఖరుఁ డను రాక్షసుం డొకఁడు కల్గును మూఁడితిఁగొన్నమిత్రమై
తిరుగుచువాఁడు వాని గడిదేఱినబంటులు వాఁడు, నీవు నీ
తరుణియుఁదోడ నీ యనుఁగుతమ్ముఁడు వచ్చిన మీ ధనుఃపరి
స్ఫురణముఁ జూచి రక్కసులమూఁకకుఁ గన్నులు కుట్టెనో ప్రభూ!
గీ. జ్వరితు లైనఁ బ్రమాదంబు సంఘటిలిన
నువ్వుగింజంత వ్రతలుప్తి నివ్వటిలినఁ
గాంచి నియమముల్ సడలిన నేచి మునుల
ప్రాణముల్ గొందు రా ధూర్తరాక్షసాళి
శా. స్నానంబాడ నదీతటంబు చనినంతన్ వచ్చునొక్కండు గ్రా
హానన్ దాఁ బొలిమేరకోరదులచాయన్ వచ్చు నొక్కండు వ్యా
ఘ్రానన్ వాసనపట్టి వచ్చెదరు రక్షశ్శ్రేణి యాచారభం
గానన్ వారలఁ దట్టుకో నరిది మేఘస్విన్నదేహద్యుతీ!
ఉ. ఇచ్చట నూరు నెత్తికొని యేగఁగ నెంచుచు నుంటి మేము మీ
రెచ్చటి కేగఁగాఁ గలరొ యేమయి మిమ్మును డించిపోవఁగా
వచ్చెనటంచు మాయెదలు పట్టవు మే మిట నుంటిమంచు మీ
రిచ్చట నిల్లుకట్టుటయు నేమొ యిటంజను టేమి చెప్పుదున్
శా. ఓ స్వామీ! పదిసార్లు చెప్పితిని మీ రుద్యోతితానంతబా
హాసంపన్నులు వారి కేమి యని కష్టా! యీకులంబందు వి
శ్వాసం బూనఁగఁ జేయఁజాల విడిపోవంజాల రీ బ్రాహ్మణుల్
మీ సీతాపతిదీనమోహనదృశామిథ్యాభియోగంబునన్
వ. అనిన శ్రీరామచంద్రుం డిట్లనియె
గీ. మీరు నను వీడిపోవఁగా లేరు నేను
మిమ్ము విడిపోవఁగాలేను మీకు నాకు
నడుమఁ గాకుండఁ జేసెదు కడకనూపు
దితిజులను మిమ్ముఁగూర్చి సాధింతు నేను
చ. ఇది యెపుడో వచింపకయ యిప్పుడు చెప్పితి రప్పుడైన మీ
సదనము లెల్ల వీడిచనుసంగతి లే దఖిలంబు బండ్లపైఁ
గుదిగొన నెత్తిపంపి యిది కూడ దనన్ మఱి యిప్పు డేఁటు చే
యుదురు సరే యటంచును రఘూద్వహుఁ డేగెఁ గుటీరభూమికిన్

క. శ్రీరఘురాముని విడి చన
లేరు ఋషులు ఋషుల వీడ లేఁడు రఘుకులుం
డారని విశ్వాసస త్వగు
ణారామసదావిహారమగు బంధములై

వ. అంతఁ బదినాళ్ళకుఁ బెట్టిన మట్టిగోడలు మాత్రము మిగిలి పాటి
దిబ్బవోలె నున్న యాయూరుఁ జూచి శ్రీరామచంద్రుండు

గీ. తిరుగమూఁతగింజలును విదేహజాత
పోయి యడిగెడుఁ బారుగైనఁ బుట్టరాదు
ఋషులదారిని ఋషు లేగి రిషునహాయు
లేను దమ్ముఁడు జనకజ కేమితోడు ?

శా. పైగా నీ స్థలమా యయోధ్యకును దాపై మాకుటీరం బయో
ధ్యాగోష్ఠీగమనక్రియాపరిచితంబై వచ్చుచుంబోదు రా
వేగం బెక్కినయప్పుడెల్లఁ బ్రజ రావే యంచుఁ బ్రార్థింతు రా
నూగృధ్నుల్ మఱి యేటికో మమత నాకుం జిత్రకూటంబునన్

క. అప్పటికిఁ దృష్టిపడి చనె
నప్పుడో క్రొన్నెగులుపుట్టి యేతెంచి ననుం
గప్పిన రమ్మని భరతుఁడు
తప్పించుకొనంగ మఱలఁ దాఁ బ్రశయ మగున్

ఉ. ఈయెడ వీడిపోవుటయె యెన్నివిధంబుల నెంచిచూచినన్
శ్రేయము ధాత్రి ఘోటకకరిప్రకరోగ్రకరీమశచ్చరం
బై యిది వీడిపోవఁదగినట్టిది వీడుట యేమికష్టమా
మా యనుజుండు గోడలిడు మన్కొనకెక్కు డున్నది మామకీనమై

క. మా యమ్మ యిచట నున్నది
యీయెడ దుఃఖించినది యిదే స్మృతి పోని
యీయెడ వదలిన మఱచియె
పోయెదనాయంత వేగపుపుట్టిన వార్తల్

వ. అని చెంబు తప్పెలలు బుజాన వేసికొని ధనుర్బాణంబులు పూని
పనిబండ్లనిండ భరతుఁడు తెచ్చి వదలిపోయిన బాణాల మోపులు
కుటీరమున భద్రమ్ముచేసి తరువాత నాటవికులచేతఁ దెప్పించుకొన

వచ్చునని బయలుదేరి ముప్వురు నడచిపోయి కొంతదవ్వున నత్రిముని
రాజు నాశ్రమంబుఁ జేరి

చ. ముని యపు డాశ్రమమ్మునకు ముందు సమాధినిమీలితాక్షుఁడై
యునికిని నన్నదమ్ము లెదురొప్పఁగ సాంజలులై నిలంబడన్
జనకజ మౌనిరాజు కుడిచాయకు నించుక నొత్తిగిల్లి ని
ల్చిన మునికన్ను లింతఁ దెఱచెన్ గుడికంట మఱొక్కచంద్రుఁడై

శా. ఓయీ! నాయన! రామచంద్ర! శిశువా! యోలక్ష్మణా! తల్లి! సీ
తా! యెన్నాళ్లకు నత్రి యంచు ముని యింద్రైయుండె నొక్కండటం
చాయెన్ మీయెద నంచు నా దశరథుండై వచ్చెనో మౌనినా
త్రేయో భావము నొల్కఁబోసె ముని పారీధారలై వాక్కులన్

మ. మునిపాదంబుల వారి కేల్గుల మొగడ్పుల్ చల్లనౌ తాఁదు పెర
పునఁ బుల్కల్ చను మౌని కన్నుల మొగుడ్పుల్ కన్నుషైలన్ సాము వి
చ్చిన ఘాటత్వచ మంఁట నాస మొదలై చెల్వారుఁ బ్రేమంపు భా
వన వీచీమధురాక్షికాంతి పెరలౌ వాకల్ కపోలార్ద్రితల్

వ. తత్సమాగమానందపుఁగరళ్లయొక్క యెడము చూచి శ్రీరామచం
ద్రుండు సీతతో సీయన యెవ్వరో నీకుఁ దెలియునా యనఁ దల్లి
యిట్లనియె

క. తెలికంటివెలుఁగుముక్కో
మిలమిల లవు పచ్చిపాల మీఁగడతరకో
కలువచెలికాఁడు తెలిసెను
దెలిసెను మునికంటి చివరి తెలివెన్నెలలు

వ. అంత నమ్ముని యింటిగుమ్మము వంకఁ జూచి యోసి వృద్ధతపస్విని!
రా! రా! మీవులఁ బ్రాఁతచుట్టాలు వచ్చి రన నననూయాదేవి

సీ. ఎండి బెరళ్లు ప్రేడె త్తిన వంకర
నావిప్పుల్ల యుఁ బోని రమణగలది
సాయాహ్నకృతహోమసంగతాగ్నెయశి
ఖావిలగలిమములౌ కనులుగలది

సారిదిఁ బండిన మొక్కజొన్నకఱ్ఱల తుదల్
సోలు పొత్తుల తుదిజుత్తు కలది
మహితకార్తిక చంద్రమండలాభిముఖీన
తీక్ష్ణాంశుకిరణసందీప్తి కలది

ఫాలమున నిడ్డ కుంకుమప్రభలచేత
నాశ్రమాఖిలదిగ్వీథులందునను సు
మంగలీత్వమర్యాదాభిమంజులత్వ
మలముచున్నది ముసలిది యరుగుదెంచె

ఉ. ప్రేయములైన కందుళుకు పేరిచి జానకిఁ జూపి మాని య
మ్మా! యెవరో యెఱుంగుదువె యీ పసిదానిని సీత సీతయే,
యాయన యింద్రనీలశకలాకృతి మైథిలునల్లువాఁడు రా
రాఘవుఁ డిట్టందు వచ్చిరి, ధరాసుత నేమొయి నింకఁ జూతువో

క. అని రామచంద్రుఁగని నా
యన! మీజానకి సభక్తికాత్మాంబుజయై
యనసూయయానుశ్రూషా
కనధియ యగునట్లు చెప్పవలె నీ వనుచున్

మ. పదివేలేండ్లు మహోగ్రమైచను తపఃప్రారంభముం జేసి తా
ముది సెక్కముగ్గను గుట్టలంబడిఁ దపంబుల్ పున్నెముల్ గూర్చె ము
న్నొదవెం గర్వ్యో పదేండ్లు కొమ్మ పసరాకో ధాత్రిపైఁ జెమ్మయో
యది కన్పింపక చిన్కులేక జన మల్లాడెన్ రఘూత్తంసకా!

క. అపు డీమె కందమూల
మ్ము పురూపము సృష్టిఁ జేసె నమరులనదిఁ జొ
క్కపురీతి మలచె ఋషిలో
కపిపాసాపనయదీక్షగాఁ బదియేండ్లన్

శా. డింద్రై వేల్పుల కొక్కగడ్డువని పుట్టెన్ మున్నుఁ దా నప్పు డం
దం దాక్ష్యాపయోధి యీమె పదిరాత్రుల్ రాత్రి యొక్కండుగా
సంక్షేపింపఁగఁ జేసె నైనతనసుస్కారార్హ మీ జానకిం
బొంపాం దన్వయ చూచుకో వనములం బోవచ్చు నిర్భీతిగాన్ గరిట

మ. అనిన శ్రీరఘుమూర్తి సీతఁగని మా యమ్మంబలెం గానవ
చ్చును నీవేగి సపర్యగాఁ గొలువు మంచుం జెప్ప వైదేహి య
య్యనసూయాపదవీథిఁ గేల్మొగిచి నే నమ్మా! నమస్కార మే
జనకాధీశుని కూఁతురన్ దరణివంశస్వామికిం గోడలన్

చ. బొమికల మధ్య నత్తుకొని పోయిన యెండిన చర్మమైన పా
దములె భవత్తపస్సుసముదారతఁ జెప్పెడు, వ్రేళ్లఁ బార్శ్వభా
గములను నింతలింతలుగఁ గాచిన కాయలు నీవు కందమూ
లములను సృష్టిచేసిన మెలంకువ చెప్పెడునే తపస్వినీ!

క. ఓ వడిలుతపమ! నీదియు
సావిత్రి దరుంధతియు సర్వానేహో
భావనికషములు నామము
లావంకం గనుమ భర్తురాలి న్ననున్గన్

చ. అన ననసూయ జానకి ననామయమా! శిశువా! యటంచు నీ
పొనరుచుఁ జేఁత దేవతలఁ బోల్చిన సేఁత పతిం ద్యజింపకే
చనినది సౌఖ్యమో వగపొ చానకు భర్తయె దైవ మాతఁడున్
మనుజుఁడొ కాఁడొ ధర్మమహిమం బిది వారిధరాసితాలకా!

ఉ. ఎవ్వతె కామబుద్ధి హృదయేశ్వరుఁ గైకొనఁ బోక పొంగులా
జవ్వనమందె సౌఖ్యమతి చాదునొ దానికిఁ గామభోగముల్
క్రువ్వనొ క్రువ్వవో ప్రిదిలుకొన్నవయస్సు శరీరమై చనన్
దవ్వుల లోకమే మగునొ దాని కిరమ్మదకాంతిలోచనా!

క. ఆ చెప్పరాని కామిను
లేచెదు లోకములకైన నేగెద రే ధ
ర్మాచరణం బగు త్వాదృశ
లాచను స్వర్గము హరిద్రవామలచిబుకా!

గీ. పతి ననుసరింపు బతిఁగూడబట్టు పతిని
నించుకోవమ్మ పతిని బండించుకొమ్మ
శేఖనదిపద్మకలికాంజలీ! యటంచుఁ
దియ్య ఋషిపత్ని ఔమ్ముగదించె సీత

వ. వినయభరంబున జానకి ఋషిపత్నిపరిష్వంగము సన్నగా సడ
యిట్లనియె

శా. తల్లీ! ప్రేముడి నీవు నాదెస గుణాధానంబుఁ గావింతు ధ
ర్మోల్లాసం బని రామమూర్తి పురుషుం డొక్కండు వేఱొండు లేఁ
డెల్లన్ లోకములందుఁ దాదృశుఁడు నా యీ తద్వ్రతం బేమి నా
వల్లం దెచ్చు గుణంబు ధర్మము స్వభావం బన్న యర్థంబగున్

గీ. లేతజాబిల్లి వెలుఁగులపూఁతవలనఁ
జంద్రకాంతంబు కరఁగుట సద్గుణంబొ!
యద్ది దానిస్వభావంబ యమృతకిరణ
కిరణగతసాధుమథనంబు కేళిగాక

చ. తిరుగు గ్రహంబు లెల్లయును దీక్ష్ణకరుంబడిఁ జుట్టి వాని కిం
దరణిబడిం జరించుట యుదారగుణం బగునో? సదా దివా
కరపటుగోళశక్తిపరికల్పితచంక్రమణంబు తప్పకన్
దిరుగునుగాక యాగతి నధీనత మాలినవై క్రమంబునన్

సీ. మా మామగారికి మగువలు మూడువం
దలమంది రామచంద్రులకు వార
లందఱుఁ గౌసల్య లమ్మ! నీ యాశీఃప్ర
భావంబునను రామభద్రు నట్టి
పరమస్వామి కన్నట్టిఁడు మఱి వాని
మహితసౌందర్యంబుమాట యేల
తద్విరోధులగు దైత్యస్త్రీల కైనను
వానిఁజూచిన నిల్వనైనఁ గలుగు

నా! రఘుస్వామి శౌర్య మే మందుఁ దల్లి
యా మహాస్వామి సంపూర్ణుఁ డతనియందు
నను బతివ్రత యగుట గుణంబుగాదు
సద్వ్రతయ కాకపోవు టసంభవంబు

మ. చివురుంజెక్కిలిఁ గొట్టి మానిసతి యోసీ! యెంత బంగారుత
ల్లివె! నీ వేమి బెడంగుమాటలె! సుమాలీదంతమాలిద్యుతీ!
యువనీగర్భమ! నీదుమాటలకు నా యానందముల్ పొంగులై
నవి యవ్వాని ఫలంబు గోరికొనవే నా తల్లి! నీ కిష్టముల్ ధాత్రీ

శా. నైకంబుల్ కలవమ్మ యోసి పసిదానా! యర్జితం బైన వా
స్మాకీనంబులు సత్త్వపంబు లోక వాంఛం గోరు మే నిచ్చెదన్
నీకుం గోరిక లిచ్చునైనఁ దపమే నీలాంబుధారాధర
శ్రీకోలాహలదోహలాసితరుచిస్విన్నావకీర్ణాలకా!

చ. అన జనకాత్మజాతయుఁ గృతాంజలి యో పెదతల్లి! నీవు బి
డ్డను ననుఁ బాడుచేసెదుఁ గడంకను జూపకు నా తపస్సు వ
న్నను బొనరింపనిమ్ము నవనూతనమైన భవద్దయాగుణం
బును దప మాచరించుతఱిఁ బ్రోద్బలమై చనుఁగాక నాదెసన్

ఉ. నావిని మానిపత్ని చిఱునవ్వున నిన్నును బోలుదానవే
నీవును దల్లి! తా నయిన నీపతి తన్నునుబోలువాఁడు కా
నీ! వసుధాకుమారి! యెద నెక్కొను మోదముఁ బట్టలేను నీ
కే విధమైనదో యొకటి యింపు ఘటిల్లఁగఁ జేయనేవలెన్

గీ. ఇద్ది మైపూఁత యిది గంధ మిద్ది చీర
యిద్ది పూమాల యివియుఁ దల్లీ! మదీయ
సత్త్వపఃకల్పితమ్ములు సాధుశీల!
వీని గై సేసికొనవమ్మ వినయరాశి!

వ. అనిన జానకి యించుకంత లజ్జయు నించుకంత జాగునుగా లేచి యా మైపూఁతఁ బూసికొని యా చీరఁగట్టుకొని యా పూమాల మెడలో వేసికొని యా గంధ మద్దికొని కట్టిన చీరకొత్తకుచ్చెలల గుప్పిళ్ళుగా సర్దుకొని పాక్తాతనముగా ననసూయాదేవిపజ్జఁ గూర్చున్న నామె యిట్లనియె

క. ఈ పూమాలయు వాడదు
మైపూఁతయు జిలుగు సెడదు మధురాపాంగ
శ్రీపాలితలజ్జా! నీ
యేపు చెడదు చీర నలుగదే! నా తల్లీ!

క. ఈ గంధము ననననగా
శ్రీగంధమనోజ్ఞమృదుపరిమళరేఖల్
సాగి భవదీయపతి నా
సాగోళము నించుఁ జెలియఁజాలని తావుల్

చ. తెలియఁగరాక నీ పతికిఁ దియ్యము కల్గును రామభద్రు క
న్నులకును నీ తనూలతిక నూతననూతనమాధురీఝరీ
వలనమ్ముగాఁ గనంబడెడు వాడదు నీదెస భర్త్రప్రేమ య
ల్లలఁజనుదెంచు నప్సరసలాగునఁ దోఁచెడు వానికంటికిన్

క. అడవులలో వాఁగులలోఁ
బడి యస్పష్టంబుగాఁగ వచ్చెను వార్తల్
మృదుని విలువిఱచు కథ నీ
యొడయఁడు వినవలతుఁ జెప్పవో నా కనుచున్

క. నీ ముఖతశ్శ్రవణం బ
మ్మా! మఱి మఱి లేశశోయథార్థం బగుఁ గా
దా మృదుని విల్లు విఱచిన
సామి ఫలిగ దొరకె భాగ్యశాలిని వౌటన్

వ. అని కథ మొదలుపెట్టించు బుజ్జగింపుగాఁ జెక్కిలి నిమిరి చుంచు
దువ్వి! యే దమ్మా తల్లి! యనిన, జానకి శివధనుర్భంగమువఱకు
ఋషిపత్ని చీరకొంగును దరువాతఁ దనచీరచెంగున్ను జివరలు
సన్నగా మెలివెట్టుచు నిట్లనియె

సీ. శ్రీయాజ్ఞవల్క్యుల శిష్యులైనట్టి నా
జనకులు జనకులు జన్న మొకఁడు
వరుణు నుద్దేశించి ప్రారంభ మొనరించి
తన్మాత్రపృష్టిలాంగలీషాప్రసార
మొనరింపఁ జెళ్ళ లో నుర్వీచాళ్ళలభోనఁ
గెవ్వని నేఁ బెల్లగింపఁ బడితిఁ
గొట్టు సుంతయు గీసికొనకుండ ననుఁజూచి
సీతను గొని సంతసించెఁ దండ్రి

ఇది యయోనిజ యను విష్ణుపదము పదము
పొందగా నుత్తరీయపుఁ బొత్తిళులను
బట్టుకొని యప్పగించెను బట్టమహిషి
కమ్మ మొదకూడ నా యంచు హత్తుకొనియె

క. కన్నాఁడు నన్ను జనకుఁడు
చన్నిచ్చెను దల్లి కాని సాకెను నను జం
క నిచ్చ లెత్తుకొని పిన
నాన్న మఱాయనకు నేను ప్రాణము తల్లీ!

క. తనకంటె విల్లు బారెడు
నన పాత్రుఁడు రామమూర్తి వచ్చినఁ బిననా
యన చూచిన చూపులు ప
ట్టనురా పులకిత మణిగారుడంబులు విరిసెన్

వ. అంతఁ బెండ్లియాడు వచ్చిన నన్నుఁజూచి తండ్రి యిట్లనుకొనియె

ఆ. ఇంద్రుఁడైన మఱి యుపేంద్రుఁడైనను లఘు
వాడపిల్లఁ గన్నయట్టి తండ్రి
యంతవఱకుఁ దాను నప్రధృష్యుండై
నను ప్రధృష్యుఁడగును నాఁటినుండి

చ. ఒకనికి విత్తముండినను నుండదు విద్దియ రెండు నుండినన్
సకియకు నీడుజోడయిన చాయ కనంబడ దిద్ది యున్న నిం
టికిఁ బయికప్పుపై నిలచి నీలుఁగు నాతఁడు సాధుశీలుఁడై
యొకఁడు కనంబడం డదియు నుండిన శౌర్యపరాక్రమాబ్ధియై

క. బొమికలు ఒట్టిముకట్టును
గొమరత కనురూపవరుని గూర్చెదువఱకున్
గొమరిత యయోనిజ పరా
క్రమవంతుని సాధు నెచటఁ గైకొని తెత్తున్

వ. అని యెంచి స్వయంవరంబుఁ జాటించి వచ్చిన రాజలోకంబు నెదుట

చ. మును వరుణుం డొసంగినది పూరుషు లెవ్వరు వంపరానిదా
ధనువును జూపి శైవమును ధారణినాయకులార! దీని వం
చిన జగదేకవీరునకుఁ జేడియ నిత్తు నటంచుఁ జెప్ప న
మ్మనుజపతుల్ ధనుస్సున నమస్కృతులం బొనరించి యేగిరా

మ. బహుకాలంబున కేగుదెంచె ముని విశ్వామిత్రుండున్ దోడరా
దహరాకాశములోన వెల్గువెలుఁగై తా రామచంద్రుండు ని
గ్రహముం బొందిన శౌర్యభావము సుమిత్రానూతియున్ బూజితుం
డహరారంభమునందు మాని పితచే నమ్మౌని తా నిట్లనెన్ ౧౪౦

ఉ. వీరు కృశానురేతసుని విల్లును జూడఁగవచ్చినారు శౌ
ర్యారభమాణులై దశరథాత్మజు లిద్దఱు రామలక్ష్మణుల్
ధారుణినాథ! తెమ్మనినఁ దండ్రియుఁ దెచ్చెను విల్లు రాముఁడున్
హారమునందె విల్లుఁగని దూఁకెను జాపము మీఁది కంతటన్

ఉ. కైవిలుపూని నందఱకుఁ గన్నులు పైరులు గ్రమ్మె నత్తెనో
యా వలకాఁడు వంచెనో శరాసనమున్ శర మొత్తి పూంచెనో
శ్రీవియదధ్వ మెల్ల వివరించిన మోహనమోహనోగ్రశే
ఖావివృతస్వనంబునకుఁ గమ్మదనంబులె పూనె గుండియల్

వ. అనుచున్న జానకివంక ననసూయాదేవి ప్రణయమందహాసంబులోఁ దొంగిచూచు సన్ననిపరిహాసంబుగాఁ జూచిన జానకీదేవి సిగ్గుపడి ఋషిపత్ని మఱల బుజ్జగింప నిట్లనియె

గీ. తనకు నన్నిత్తునన్నట్టి తండ్రితోడఁ
దండ్రి పిలిపింపు మని చెప్పె దాశరథియు
నంతఁ బిలిపించె మాతండ్రి యత్తమామ
లును మఱందులు వచ్చిరి జననిభూత!

వ. మా యూర్మిళను మా లక్ష్మణున కిచ్చిరి, మా యూర్మిళ నాకంటె రెండుమూఁడునెలలు చిన్నది, మా పినతండ్రికూఁతుండ్రు మాండవీ శ్రుతకీర్తులను భరతశత్రుఘ్నుల కిచ్చిరి; మా యందఱ పెండ్లిం డ్లొక్కసారిగానే జరిగెను దల్లీ! క్షమింపు మన ననసూయ

క. తల్లీ! క్షమించు టేలే?
యెల్లజగంబేలుసామి యీ గతిఁ బతిగా
నొల్లిన నీ వెలఁదికి నీ
యుల్లాసంబుండ దదియు నొకతప్పటవే!

గీ. నేను బూర్వమె దీని విన్నాను నీ స్వ
యంవరకథావిధానంబు నైన నీవు
చెప్పగా విన నెంచితి చెప్పినట్టి
నీ కథ నూత్ననూత్నమై నించె ముదము

గీ. ప్రొద్దుపోయెను నీ వింకఁబోయి నీదు
పతిఁగలసికొమ్ము నా కగ్నిపనియుఁ గలదు
మీ కుటీరమ్ము నందున మీరు కూడ
నగ్నిపరిచర్య చేయుఁడటంచుఁ బంప

వ. అంత నత్రి తమ కేర్పఱచిన కుటీరమందు సౌమిత్రి సంధానించి కూర్పఁగా రామచంద్రుం డగ్నిహోత్రంబు నిర్వర్తించిన యనంత రంబు జానకి యి ట్లనియె

క. మన వైపున ప్రజ ప్రీతు ల
యిన సంతోసముకొలంది నిత్తును ధనముల్
గొనుమన్నరీతి ఋషిఋషి
వనితలు తప మిత్తు మంచుఁ బలుకుదురుసుడీ!

మ. అనిన్ రాముఁడు కొంపతీసి యనసూయాదేవిదా సత్తపం
బున నే యింతో గ్రహింపలేదుకద రామా పున్నాగవేణీ! యనం
గను వైదేహి విదేహరాజజ రఘుతెస్మభృత్సున్నహర్షన్ నికు భా
ర్యను వద్దంటిని నా తపంబు నను జేయంబొన్నవే యంటినా

క. రాముఁడు సంతోషంపడి
యేమో యచ్చరవిధాన నెసఁగెగ వనిన్
భూమీసుత యిక నింతే
శ్రీమునిపత్నీకటాక్షసేవాఫలమై

చ. అని తన గందపూఁత మొదలైనవి చెప్పిన రామచంద్రుఁడున్
విని యొకనాఁడు నీవయి నవీనగంబొసెద నాదు కంటికిన్
మునిసతి పొంగులో కరుఁణపుట్టుట కా కన సీత కాపురం
బునకును వచ్చినట్టితతిఁ బుట్టిన నీదు విరాగ మేఘమో

క. నా మొగమె చూడలేవే
యామెయిఁ గొన్నేండ్లు మఱల నటు జరుగ దటం
చేమో నమ్మక మక్కట!
'మీ మాటలు నమ్మరాదు మీకే మీకే

క. కాకమ్మా బిడ్డ మతిన్
వాకొనియే చనియె నమ్మవలదే తల్లీ!
యీ కాకుత్స్థు నటంచును
నా కది యెప్పటికి నుండు జ్ఞాపక మనినన్

గీ. అనిన శ్రీరాఘవుఁడు నవ్వి యంబుజాక్షి
యెందుకనియా! గ్రహించితి వామునీంద్రు
సతివ యిచ్చిన యంగరాగాదు లంచు
గ్రువ్వి ముసిముసినవ్వులు నవ్వుకొనియె

ఉ. అమ్మఱునాఁడు వారలును నత్రికడన్ సెలవొంది చిత్రకూ
టమ్ము సమీపదేశము విడన్ మదినెంచిరి యంతనంత ను
గ్రమ్మగు దండకాఖ్యమగు కాఱడవిం జన నెంచి రంతటన్
గ్రమ్మెను జీకటుల్ పరిసరమ్ములు కన్పడరాని చీఁకటుల్

సీ. స్ఫురితసత్త్వజిహ్వాజిహ్వోపరిక్షిప్తధా
రాకృత్తవత్సమా రక్కసివలె
హోమకుండోద్గతధూమమాలికయన్న
వోజమీ నూఁటిన వారిధివలె
వగ్నిస్ఫులింగమ్ము లన్న మిణ్గురులవె
ల్గులు చొచ్చెదుఁ దమాలకుంజమువలె
శిఖిశిఖాసంతానశితభల్లపరిలగ్న
మహితదేహంబైన మహిషమువలె.

వితతసౌదామనీపరివిద్ధపునరు
ధారసంక్రాంతకాలాంబుదంబువోలె
నొలసికొంచును విరిసికొంచుండె నార
నార రామాగ్నిగృహ మంధకారపటలి

సీ. ఇంగుదీనూనెతో నిడు మట్టి ప్రమిదెలో
పలి దివ్వె యెంతేనిఁ వ్రాఁకులాడు
డయ్యులేకాకుగొట్టముతోడ జానకి
హోమాగ్ని నెంతేని నూదుచుండుఁ
దడికలో నడలింపఁబడిన సందుననుండి
చుక్క లెంతేనియుఁ జారలాడు
నత్రిభార్యాదత్త మగు నంగరాగాదు
లులుప జగాజిగు లూలుకొనును

నయినఁ జీకట్లు తొలఁగిన యట్లె తొలఁగి
మవ్వుకొని యట్లెవచ్చును మఱల మఱల
మొండి వీ గడ్డుచీఁకట్ల మూలబలము
చెల్లె యుగము లైనను దునిసినది లేదు

చ. ఎగసన త్రోయు దివ్వె మిథిలేశునికూఁతురు నగ్నిమంటగా
సెగ లెగయించుఁబో నిదుర సెందగ నిమ్మని పొంచియున్న గో
డిగఁ గనిపించు వట్టి యవటీటపుచీఁకటి ఖందగాఁగ దు
మ్మెగసెడిరీతిగాని చరియించదు వీరపథానుయాయియై

క. హోమాగ్నితోడ వైరము
తా మసలిన యిరుల కింత తగనిది తేపో
శ్రీమన్నారాయణుఁ డా
తామరసాక్షుండు వచ్చుఁటటి నేమగునో? ౨౦౧

ఖండాంతము

సీ. మోహన మనసూయాఖండము జగదీశ!
యిద్ది, ముక్త్యాలచంద్రమౌళీశ్వరుండు
దీని విని యేమి ఫలము సాధించుటకును
గోరె నాయన కది సమకూర్చు సామి!

శా. ప్రోవా సర్వకవిత్వమర్మవిదుడన్ భూభృత్సుతానాయక
గ్రీవేయాకృతు శోభనాద్రిసుతుడన్ గానుణ్యమాధుర్యరే
ఖావిత్రిర్పతి వేంకటేశకవితాగంగాహిరణ్యాబ్జమా
లావైకక్షకమూర్తి సాధుసుజనాలాపప్రయుక్తాత్ముడన్

శా. నైకోద్రిక్తజనుర్నిమిత్తకము దేవః పుంజముల్ దానయో
ధ్యాఖండ మ్మిది సాహితీవిమలతీర్థం బార్పుతన్ వెండికొం
డై, కైలాసము నందమూరగుట మేలై, నీవు నీవై, యుమే
శా! కైలాసము కాదొ నీయెచట నున్నాచోటు విశ్వేశ్వరా!

ఉ. చేయగలన్ని పాపములు చేసితి ముందువెనుకల్ గణింపకే
చేయగనైన పుణ్యములు చేసితి నీదయగల్గుదాక దూ
ఖాయితమయ్యె నీజవిమరాత్మత, రామకథాప్రవృత్తి వే
శాయితిగాగ దేహ మవలంబన చేయును చాలు నో ప్రభూ!

ర్కుటము.

దలినజవారిజాక్షసురనాథమనోజ్ఞగవీ
పలలితభక్తలోకపరిసంగతకామగవీ!
విలసితసాధుతానిభృతవీక్షణసంభృతని
ర్మలతరరూక్షదృష్టిగతమానసయజ్ఞహవీ!

మణిమాల.

భంగాద్మలచూడా! బాణాసురహే
శృంగారవిరామా! నృత్యాహితకామా!
సంగీతరవృత్తీ! సంవ్యాపితకృత్తీ
సాంగాగమమూర్తీ! సాయుజ్యకకీర్తీ!

ఓం తత్సత్